సంపుటి–V, సంచిక 3
15వ శాసన సభ –సమావేశము–III
(రెండవ సమావేశం)

వెల : రూ. 26–00
20 జనవరి, 2020
సోమవారం (మొదటి రోజు)
(శక సంవత్సరము–1941
పుష్యం - 25)

ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపాలు

ANDHRA PRADESH
LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక
OFFICIAL REPORT

విషయ సూచిక

క్రమ సంఖ్య	విషయం		పేజీ నం.
1.	సభ ప్రారంభం (ఉ. గం. 11.00 లకు)	...	01–01
2.	ప్రభుత్వ బిల్లుల ప్రవేశం, చర్చ, ఆమోదం	...	01–207
	a. The Andhra Pradesh Decentralisation and inclusive Development of all Regions Bill, 2020.		
	b. The Andhra Pradesh Capital Region Development Authourity Repeal Bill, 2020		
	c. Government Resolution		
3.	సభ వాయిదా (రా. గం. 10.55 ని. లకు)	...	207–207

J.No. 83/20

ఆంధ్రప్రదేశ్ శాసనసభ
ప్రధాన అధికారులు

గౌరవ సభాపతి	ః	శ్రీ తమ్మినేని సీతారాం
గౌరవ ఉప సభాపతి	ః	శ్రీ కోన రఘుపతి
కార్యదర్శి(ఇన్‌చార్జ్)	ః	శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు
ఉప కార్యదర్శి	ః	శ్రీ ఎం. విజయరాజు
సహాయ కార్యదర్శులు	ః	శ్రీ పి.వి.సుబ్బారెడ్డి
		శ్రీ కె.రాజకుమార్
		శ్రీమతి ఆర్.వనితారాణి
		శ్రీమతి డా.వై.కామేశ్వరి
		శ్రీ కె.వెంకటేశ్వరరావు
		శ్రీ డి.జగన్‌మోహన్‌రావు
		శ్రీమతి కె. భారతి
		శ్రీమతి డి. విజయకుమారి
చీఫ్ రిపోర్టర్	ః	శ్రీమతి ఆర్.ఎస్. శైలజ

– – –

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

సోమవారం, జనవరి 20, 2020

* * *

(THE HOUSE ASSEMBLED AT 11-00 AM WITH THE HON'BLE SPEAKER IN THE CHAIR)

డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి **(DR. DOLA SREE BALA VEERANJANEYA SWAMY)(కొండేపి):** (మైక్ లేకుండా) అధ్యక్షా,............

మిస్టర్ స్పీకర్ **(MR.SPEAKER):** గుడ్ మార్నింగ్ చెప్పి మంచి జరగాలని కోరుకుంటాం. బ్యాడ్ మార్నింగ్ చెప్పేవారికి ఏమి చెబుతాం?

డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి **(DR. DOLA SREE BALA VEERANJANEYA SWAMY) (మైక్ లేకుండా) :** అధ్యక్షా, మేం మోషన్ ఇచ్చాం.

1. THE ANDHRA PRADESH DECENTRALISATION AND INCLUSIVE DEVELOPMENT OF ALL REGIONS BILL, 2020.

MR.SPEAKER: I shall now request the Minister for Finance, Planning and Legislative Affairs to move the motion for leave to introduce the Andhra Pradesh Decentralisation and Inclusive Development of all Regions Bill, 2020.

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING AND LEGISLATIVE AFFAIRS): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Decentralisation and Inclusive Development of all Regions Bill, 2020."

MR.SPEAKER: Motion moved.
Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Decentralisation and Inclusive Development of all Regions Bill, 2020."

(PAUSE)

The motion was adopted and the Bill was Introduced.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి **(SRI GORANTLA BUTCHAIAH CHOWDARY) (రాజమండ్రి గ్రామీణం):** (మైక్ లేకుండా) అధ్యక్షా, మేం మోషన్ ఇచ్చాం.

ఉ.11.10

(తెలుగుదేశం పార్టీ సభ్యులు తమ స్థానాల వద్ద నిలబడ్డారు)

2. THE ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY REPEAL BILL, 2020.

MR.SPEAKER: I shall now request the Minister for Municipal Administration and Urban Development to move the motion for leave to introduce the Andhra Pradesh Capital Region Development Authority Repeal Bill, 2020.

SRI BOTCHA SATYANARAYANA (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Capital Region Development Authority Repeal Bill, 2020."

MR.SPEAKER: Motion moved.
Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Capital Region Development Authority Repeal Bill, 2020."

(PAUSE)

The motion was adopted and the Bill was Introduced.

MR.SPEAKER: I shall now request the Minister for Finance, Planning and Legislative Affairs to move the motion for taking into consideration the Andhra Pradesh Decentralisation and Inclusive Development of all Regions Bill, 2020.

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE, PLANNING AND LEGISLATIVE AFFAIRS): Sir, I beg to move:

"That the Andhra Pradesh Decentralisation and Inclusive Development of all Regions Bill, 2020 be taken into consideration."

MR.SPEAKER: Motion moved. Now, discussion on consideration of the Bill.

(Interruptions from TDP Members)

డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి **(DR. DOLA SREE BALA VEERANJANEYA SWAMY)** (మైకు లేకుండా)ః సార్, మేము నోటీసు ఇచ్చాము.

MR.SPEAKER: I have seen your notice but as per the residuary powers of the Speaker I am rejecting this.

డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి **(DR. DOLA SREE BALA VEERANJANEYA SWAMY)** ః సార్, నోటీసు ఒకసారి చదవండి.

మిస్టర్ స్పీకర్ **(MR.SPEAKER)** ః చదివాను.

(శ్రీ నారా చంద్రబాబు నాయుడు మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలని కోరారు)

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి (SRI GORANTLA BUTCHAIAH CHOWDARY (మైకు లేకుండా): నోటీసు ఇచ్చాము. మాట్లాడటానికి అవకాశం ఇవ్వకపోతే ఎట్లా సార్?

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH): అధ్యక్షా, ఇది చాలా చారిత్రాత్మకమైన బిల్లు. ఆంధ్రప్రదేశ్ వికేంద్రీకరణ మరియు అన్ని ప్రాంతాల సమ్మిళిత అభివృద్ధి చట్టము, 2020లో salient features, Preamble చూసినట్లైతే ప్రధానంగా ఈ బిల్లును ప్రవేశ పెట్టేందుకు రెండు కారణాలున్నాయి. One is Decentralization of Governance and second is Inclusive Development of all Regions of the State of Andhra Pradesh. అంటే పరిపాలన వికేంద్రీకరణ మరియు సమ్మిళిత అభివృద్ధి అంటే 13 జిల్లాలను అభివృద్ధి చేసుకునేందుకు ప్రభుత్వం ఏవిధంగా చేయాలనుకున్నదంటే ఒకటి ప్రత్యేకమైన జోన్లు ఏర్పాటు చేయడం, రెండవది వివిధ రకాలుగా పాలన చేసే అధికార స్థానాలు ఏవైతే ఉంటాయో, ఆ స్థానాలను కూడా వివిధ ప్రాంతాలకు వికేంద్రీకరణ చేసి తద్వారా ఏదైతే objective ఉందో దానిని సాధించాలని ఈ బిల్లును ప్రవేశ పెడుతున్నాను.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRA BABU NAIDU): స్పీకర్ గారూ రూల్స్ ఫాలో కావాలండి.

SRI BUGGANA RAJENDRANATH: Statement of objects and reasons చూసినట్లైతే రాజ్యాంగం ఏదైతే ప్రభుత్వాల మీద బాధ్యత పెట్టిందో the State shall direct its policy, among other things, towards securing Inclusive Development of all regions of the State. సమ్మిళిత అభివృద్ధి అనేది ప్రధాన బాధ్యతగా రాజ్యాంగం ఏదైతే చెప్పిందో దానిని సాధించేందుకు ఈ బిల్లును ప్రవేశపెడుతున్నానని మీకు తెలియచేస్తున్నాను. ప్రధానంగా మూడు చాప్టర్లు చూసినట్లైతే దీనిలో ఒకటి జోన్స్ అంటే లోకల్ జోన్స్ ఏర్పాటు చేయడము. ఎందుకంటే ఏదైతే అభివృద్ధి, ప్లానింగ్ ఉంటుందో అది చక్కగా చేసుకునేందుకు, పద్ధతి పరంగా చిత్తశుద్ధితో చేసుకునేందుకు అవకాశం కల్పించేందుకు లోకల్ జోన్స్ ఏర్పాటు చేయడం. రెండవ చాప్టర్ జోనల్ డెవలప్‌మెంటు బోర్డులు అంటే జోన్స్‌ను అభివృద్ధి చేసుకునేందుకు ప్రత్యేకమైన బోర్డులు ఏర్పాటు చేసుకోవడం. ఇవి ప్రతీ మూడు, నాలుగు జిల్లాలకు కలిపి ఒక జోన్ మాదిరిగా ఆరోజు సమయాన్ని బట్టి, ఆ రోజు పరిస్థితిని బట్టి చూసి ఏర్పాటు చేసుకోవడం జరుగుతుంది.

Functions of the Zonal Planning and Developmental Boards – ఆయా ప్రాంతాలను అభివృద్ధి చేసుకునేందుకు ఏదైతే ప్లానింగ్ ఉంటుందో అంటే ఏదైతే ప్లాన్ ఏర్పాటు చేసుకుంటామో ఆ ప్లాన్‌ను జాగ్రత్తగా కోఆర్డినేట్ చేసుకుని సూపర్‌వైజ్ చేస్తూ దానిని అమలు పరిచే బాధ్యత కూడా ఈ బోర్డుకు ఉంటుంది. To secure and oversee అంటే అభివృద్ధి ప్రణాళిక ఏదైతే

చేసుకుంటామో దానిని జాగ్రత్తగా అమలు పరిచే బాధ్యత కూడా ఈ జోనల్ డెవలప్‌మెంటు బోర్డుకు ఉంటుంది.

ముఖ్యమైనది "to recommend and accelerate the pace of development"– అభివృద్ధి నత్తనడకన కాకుండా బాగా వేగవంతంగా చేసుకునేందుకు ఈ జోనల్ డెవలప్‌మెంటు బోర్డులు దోహదపడతాయని ఆశిస్తూ ఈ బిల్లును ప్రవేశ పెడుతున్నాను. రెండవ చాప్టర్‌లో **Seats of Administration**- పరిపాలనా కేంద్రాలుగా ఓవరాల్ ఆబ్జెక్టివ్ రాజ్యాంగంలోని ఆర్టికల్ **38** ప్రకారం ఏదైతే కేంద్ర ప్రభుత్వానికి దేశమంతా అభివృద్ధి చేసే బాధ్యత ఉంటుందో అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వానికి కూడా అంటే మన రాష్ట్రంలో 13 జిల్లాల్లో సమాన అభివృద్ధి అంటే సమ్మిళిత అభివృద్ధి చేసేందుకు మూడు **Seats of Administration** పెడుతున్నాము. ఒకటి **Amaravati Metropolitan Region Development Area**, అంటే ఈ ప్రాంతంలో ఇక మీదట ఏదైతే **Legislative functions of the Government** ఉంటాయో అవన్నీ అమరావతి నుంచి జరిపించేందుకు ఈ బిల్లును ఇంట్రడ్యూస్ చేస్తున్నాము. ఈ బిల్లు ప్రకారం అమరావతి లెజిస్లేటివ్ రాజధానిగా నియమింపబడుతున్నది. మనకు ప్రజాస్వామ్యంలో అతి ముఖ్యమైన పిల్లర్ లెజిస్లేచర్. చట్టసభలకు సంబంధించిన రాజధాని ఈ అమరావతి అని ఈ బిల్లుద్వారా తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, ఏవైతే ఎగ్జిక్యూటివ్ ఫంక్షన్స్ ఉంటాయో అంటే ఏవైతే ప్రభుత్వ పరిపాలనకు సంబంధించిన బాధ్యతలుంటాయో అవన్నీ కూడా **Visakhapatnam Metropolitan Region Development Area** ద్వారా అంటే విశాఖపట్టణం ఎగ్జిక్యూటివ్ కేపిటల్‌గా అంటే పరిపాలన రాజధానిగా నియమింపబడుతున్నది. మూడవ బాధ్యతగా ఏదైతే ప్రజాస్వామ్యంలో అతి ముఖ్యమైన జ్యుడీషియరీ ఉందో, జ్యుడిషియల్ బాధ్యతలు ఏవైతే ఉంటాయో అవన్నీ **Kurnool Urban Development Area** ద్వారా కర్నూలులో నియమించాలని ఈ బిల్లు ద్వారా ఇంట్రడ్యూస్ చేస్తున్నాము. కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేసుకునేందుకు కూడా మనం కోర్టు ద్వారా తగిన ఉత్తర్వులు, తగిన అనుమతులు పొందిన తరువాత **subsequent** గా కర్నూలులో ఏర్పాటు చేసి కర్నూలు అర్బన్ డెవలప్‌మెంటు ఏరియాను జ్యుడిషియల్ కేపిటల్‌గా నియమించాలని గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు ఈ బిల్లును ప్రవేశపెడుతున్నాము. అధ్యక్షా, ఇవికాక **"Establishments to be located"** అంటే **the seat of Legislature, Legislative Capital** ఇక్కడ అమరావతి. రాజ్‌భవన్, సెక్రటేరియట్ ఆఫీసులు అన్నీ విశాఖపట్టణంలో పెట్టాలని ఈ బిల్లు చెబుతోంది. అన్ని జ్యుడీషియల్ ఇన్‌స్టిట్యూషన్స్ ఏవైతే కోర్టులు ఉన్నాయో, ఏవైతే రెమిడియల్ మెజర్స్ ఉన్నాయో అవన్నీ కర్నూలు నుంచి పనిచేయాలని ఈ బిల్లు ప్రతిపాదిస్తున్నది. **Hon'ble High Court of Andhra Pradesh** అనుమతి పొందిన తరువాత అన్ని రకాలుగా రూల్స్ పాటించిన తరువాత హైకోర్టును కూడా ప్రధానమైన సీటు **Principal seat of Justice, High Court** కర్నూలులో ఏర్పాటు చేయాలని ఈ బిల్లు ప్రతిపాదిస్తున్నది. ఇవికాక మిసలేనియస్ అంశాలు ఏవైతే ఉన్నాయో ఈ జోనల్ బోర్డులకు సంబంధించి ఆర్థిక శక్తి ఏదైతే

అవసరమో, ఏవైనా రూల్స్ చేసుకునేందుకు అధికారాలు, ఏవైనా **overriding effects** ఇవన్నీ అమలు పరిచేందుకు ఒకవేళ ఇబ్బందులు కలిగితే ఆ **"Power to remove difficulties"** అన్నది కూడా పదవ పాయింటులో ఉంది. అధ్యక్షా, ముఖ్యంగా ఈ చారిత్రాత్మకమైన బిల్లు ఏదైతే ఈ సభలో చర్చకు తెచ్చామో ఈ బిల్లును ఆమోదించాల్సిందిగా ఈ సభను కోరుతున్నాను.

(కొంత మంది టిడిపి సభ్యులు పోడియం వద్దకు వచ్చి సభకు అంతరాయం కలిగించసాగారు)

(ఈ బిల్లును మేము ముందుగా స్టడీ చేయవలసిన అవసరం లేదా అని, పాయింటు ఆఫ్ ఆర్డర్ అని, మాకు అజెండా పంపించలేదు అని పోడియం నుంచి టిడిపి సభ్యులు శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు)

అధ్యక్షా, ఈ బిల్లు ఎంత ముఖ్యమైనదంటే ఒకసారి చరిత్ర చూడవలసిన అవసరముంది. మనం గమనించినట్లైతే మనకు రకరకాల పరిపాలనా విధానాలున్నాయి. ప్రజాస్వామ్య పాలన, నియంత పాలన, **despot** పాలన ఉన్నాయి. మనం ప్రజాస్వామ్య పద్ధతిలో ఉన్నాము. మనం ఒకసారి గమనించినట్లైతే పరిపాలన ఏ విధంగా జరుగుతున్నది, వికేంద్రీకరణ ఎంత అవసరం అనేదానికి మనం ప్రాచీన ప్రపంచం ఒక్కసారి చూసినట్లైతే గతంలో సామ్రాజ్యాలుండేవి. సామ్రాజ్యాల కింద రాజ్యాలుండేవి. రాజ్యాల కింద ప్రాంతాలుండేవి. ఎందుకు ఈ విధంగా ఏర్పాటు చేసుకున్నారంటే ఆరోజు పరిపాలన చేసేందుకు ఆ విధానం ఒక ట్రయాంగులర్ మాదిరి అనుకోండి, ఒక పిరమిడ్ మాదిరి అనుకోండి. పైనుంచి కింద వరకూ పరిపాలన విస్తరింపచేసేందుకు ఒక ప్రక్క ట్రయాంగులర్ మాదిరిగా జరగాల్సిన అవసరముంది. మరొకప్రక్క పిరమిడ్ మాదిరిగా జరగాల్సిన అవసరముంది.. అదేవిధంగా **colonial rule** బ్రిటీషు వలస పాలన అనుకోండి, ఇతర వలస పాలనలను చూసినట్లైతే అప్పట్లో కూడా సామ్రాజ్యం ఉండేది.

(తెలుగుదేశం సభ్యులు శ్రీ అనగాని సత్యప్రసాద్ వెల్‌లో సభాపతి స్థానం ఎదురుగా నిలబడి రెండు చేతులు జోడించి స్పీకర్ సార్ సేవ్ అమరావతి అన్నారు. ప్రతిగా గౌరవ సభాపతి కూడా రెండు చేతులు జోడించి మీ స్థానంలో కూర్చోండి అని సైగ చేశారు)

ఉ.11.20

సామ్రాజ్యం తర్వాత **colony** ఉండేది, **Colony** తర్వాత **province** ఉండేది, **province** తర్వాత **district** ఉండేది, **District** తర్వాత **Tahsil** అనేది ఉండేది. మనం గమనించినట్లయితే ఆ రోజుకు పరిపాలన, పన్ను వసూళ్లు ఈ రెండు చాలా ముఖ్యమైన అంశాలు. **colonial rule** లో ఉదాహరణకు మన భారతదేశాన్ని తీసుకున్నట్లయితే కొన్ని శతాబ్దాల పాటు మనం బ్రిటీష్ వాళ్ల పరిపాలనలో ఉన్నాము. ఎందుకు ఇది ముఖ్యమైన అంశమంటే, ఈ వికేంద్రీకరణ అనేది ఎక్కడ నుంచి వచ్చింది? ఈ ఆలోచన గానీ ఈ అవసరం గానీ ఎక్కడి నుంచి వచ్చిందనేది తెలియాలంటే మనం రెండు మూడొందల ఏళ్ల క్రితం జరిగిన అంశాలను పరిశీలిస్తే గానీ మనకు అది విడిగా కనబడదు. ఆరోజుల్లో కలెక్షన్ ఆఫ్

ట్యాక్సెస్ అండ్ అడ్మినిస్ట్రేషన్‌ను చూసినట్లయితే ఒకచోట పన్ను వసూలయ్యేది, కానీ ఖర్చు మాత్రం ఆ చోట మాత్రమే ఖర్చు చేయకుండా సెంటర్‌కు ఎక్కడికో పోయే ప్రమాదం ఉండేది. ఆ ప్రమాదం ఉన్నందువల్లనే మన భారతదేశంలో ఉన్న ఎన్నో ప్రాంతాలు వెనుకబడి ఉన్నాయి. పన్నుల రూపంలో మన దేశంలో వసూలైన కొన్ని కోట్లాది రూపాయలు మొత్తం ఆరోజు లండన్‌కు పోయిన విషయాన్ని మనం గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది.

కాబట్టి మొదటి నుంచి మనం గమనించినట్లయితే పన్ను వసూలైయ్యే ప్రాంతం ఏదైతే ఉందో, ఎవరైతే పన్నులు కడుతున్నారో, ఎవరైతే సమగ్రంగా పాలుపంచుకోవాలనుకుంటారో వాళ్లకు న్యాయం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. న్యాయమనేది జరగనప్పుడు ఆటోమేటిక్‌గా ఆ ప్రాంతం ఏదో ఒక రోజు అటానమిస్ కోసం తిరగబడిన కాలాలను మనం గుర్తుకు తెచ్చుకోవాలి. మనం బ్రిటీష్ వారి పరిపాలనను చూసినట్లయితే, పన్నులన్నీ భారతదేశంలో కట్టారు, ఆ కట్టిన పన్నులన్నీ తీసుకుపోయి యూరప్‌లో, యూ.కె.లోని లండన్‌లో వివిధ ప్రాంతాల్లో పెద్ద పెద్ద రాజమహల్స్‌ని నిర్మించారు. ఆ రోజు ఆ రాజమహల్స్‌ని నిర్మించేటప్పుడు ఇక్కడ భారతదేశంలో ఉన్న మన వాళ్లు కోరిందేమంటే, అయ్యా మాకు రాజమహల్ వద్దు, రాజమహల్స్‌కి వచ్చే అవకాశం మాకు లేదు, మాకు రావాలనే ఆశ కూడా లేదు, మాకు మా పొలాలకు నీళ్లు కావాలి, ఒకవేళ వర్షాలు లేకపోతే చెరువుల్లో నీళ్లు నిల్వ చేసుకోవాలి, ఆ నీళ్ల ద్వారా మేము పంటలు పండించుకోవాలి, మూడు పూట్ల మేము మా కుటుంబాలతోబాటు భోంచేయాలి అంతేతప్ప రాజమహల్స్ కావాలని మేము అడగటం లేదని కోరిన మాటను నేను గుర్తు చేస్తున్నాను. పెద్ద పెద్ద నగరాల నిర్మాణమనేది రెండుమూడొందల ఏళ్ల క్రితం కలోనియల్ రూలింగ్ టైమ్‌లో జరిగింది తప్ప ఈ మధ్య కాలంలో ప్రపంచంలో ఎక్కడా జరగలేదని తమరి ద్వారా సభకు తెలియజేస్తున్నాను. మనం ఎప్పుడు కూడా మంచి పరిపాలన కావాలని కోరుకుంటాము. అటువంటి మంచి పరిపాలనను అందించిన వాళ్లను మనం ఎల్లప్పుడు చరిత్రలో నిలిచిపోయే విధంగా గుర్తు పెట్టుకుంటాము. ఈ భారతదేశాన్ని ఎంతో మంది రాజులు పరిపాలించారు. కానీ మనం చాలా తక్కువ మందిని మాత్రమే గుర్తు పెట్టుకుంటున్నాము. ఆ విధంగా గుర్తు పెట్టుకునే తక్కువ మందిలో శ్రీకృష్ణ దేవరాయలు గారిని ఒక ఉదాహరణగా చెప్పుకోవచ్చు. ఈరోజు శ్రీకృష్ణదేవరాయలు గారి గురించి మనం గమనించినట్లయితే, ఎంతో మంది రాజులు పరిపాలించిన రాజస్థాన్ ప్రాంతానికి వెళ్లి చూసినట్లయితే, ఒక్కొక్క రాజ్యానికి పెద్ద పెద్ద ప్యాలెస్‌లు, పెద్ద పెద్ద కోటలు ఉన్నాయి. కానీ శ్రీకృష్ణ దేవరాయలు విజయనగర సామ్రాజ్యాన్ని దాదాపు 350 సంవత్సరాలపాటు పరిపాలించినా కూడా ఎక్కడైనా ఒక్క ప్యాలెస్ కూడా మనకు కనిపించదు. కానీ ఈరోజు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలలో మనం గమనించినట్లయితే ప్రతి ఒక్క చెరువు కూడా విజయనగర సామ్రాజ్యంలో నిర్మించబడిందని తమరి ద్వారా సభకు తెలియజేస్తున్నాను. అంటే దాని అర్థమేమంటే ఎప్పుడైనా ప్రజలు కోరుకునేదేమంటే – వారికి కావాల్సిన వసతులు, వారిని జాగ్రత్తగా చూసుకోవాలి, సేఫ్టీ ఉండాలి, సెక్యూరిటీ ఉండాలి, శాంతిభద్రతలు బాగుండాలని కోరుకుంటారు గానీ, రాజభవనాలు కావాలని ఎవరు కోరుకోలేదని

మనకు చరిత్ర చెబుతోంది. మనకు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జరిగిన పరిణామాలను గమనించినట్లయితే, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా మనం ఫెడరల్ స్ట్రక్చర్‌లో ఉన్నాము. ఆ ఫెడరల్ స్ట్రక్చర్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వానికి కొన్ని బాధ్యతలున్నాయి, రాష్ట్ర ప్రభుత్వానికి కొన్ని బాధ్యతలున్నాయి. రెండు ప్రభుత్వాలకు కలిపి కొన్ని బాధ్యతలు ఉన్నాయి. అందుకనే సెంట్రల్ లిస్టు, స్టేట్ లిస్టు, **Concurrent List** అనేది వచ్చింది. ఇప్పుడైనా పన్ను వసూలు విధానాన్ని మనం చూసినట్లయితే, ఏ పరిపాలన కూడా ఆదాయాన్ని బట్టి పన్నులను బట్టే ఉంటుంది కాబట్టి, మనం ఈ రోజు పన్నులను వసూలు చేస్తున్న పద్ధతిని గమనించినట్లయితే, రాష్ట్రానికి కొన్ని పన్నులను సొంతం చేసుకోవడానికి అధికారాలు ఉన్నాయి. అదే విధంగా రాష్ట్రానికి వచ్చే పన్నుల్లో కొన్ని **taxable**, కొన్ని **non-taxable** ఉంటాయి. **Tax revenue** ఉంటుంది **Non-Tax revenue** ఉంటుంది. అదే విధంగా కేంద్రానికి కూడా కొన్ని హక్కులు ఉంటాయి. ఈరోజు జిఎస్‌టి ద్వారా కేంద్రానికి వచ్చే ఆదాయాన్ని కేంద్రం కొంతేమో దేశానికి సంబంధించిన డిఫెన్స్, శాంతి భద్రతలు వగైరా కొరకు ఖర్చు పెడతారు. కొంతేమో రాష్ట్రానికి కేంద్రం ద్వారా పంపిస్తారు. కొంత మాత్రం డెవల్యూషన్‌గా డైరెక్టుగా రాష్ట్రానికి డబ్బులిస్తారు. అంటే అర్థమేమంటే ఈ దేశంలో ఉన్న ప్రతి రాష్ట్రానికి ఏ పన్నైతే పోతుందో, ఏ అభివృద్ధైతే వస్తుందో దాంట్లో సమానమైన భాగం ఉండాలనే ఆలోచనతో ఈ రోజు ఈ ట్యాక్సెస్ సిస్టమ్‌ను డెవల్యూషన్ సిస్టమ్‌ని ప్రవేశపెట్టారని మన రాజ్యాంగం ద్వారా గ్రహించుకోవాలి.

ఎందుకంటే ఇది కేంద్రానికి వర్తిస్తుంది, రాష్ట్రానికి వర్తిస్తుంది, జిల్లా పరిషత్తుకు వర్తిస్తుంది, జిల్లాకు వర్తిస్తుంది. ఎప్పుడైనాగాని రెవెన్యూస్ ఎవైతే వస్తాయో ఆ రెవెన్యూస్ ద్వారా – వికేంద్రీకరణ ద్వారా ప్రతి ఒక్క సామాన్యమానవుడికి ఆ పరిపాలనలో ఉండే మంచి గానీ, పన్నులు ఏవైతే కడతారో దాంట్లో ఉండే భాగం రావాలనే ఉద్దేశంతోనే మన రాజ్యాంగాన్ని ఈ విధంగా రచించారని మనం గమనించాలి. చరిత్రలో స్వాతంత్యం వచ్చిన తర్వాత, రాక ముందు కూడా తరచుగా ఏదో ఒక ప్రాంతము, ఏదో ఒక యాస్పిరేషన్‌తో ఉండేది. ప్రతి ప్రాంతం కూడా ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాల వారు మాకు కూడా అభివృద్ధి ఫలాలను అందించండి, మాకు కూడా పాలనలో ఒక భాగాన్ని ఇవ్వండి, మమ్మల్ని కూడా పాలనలో భాగస్వాములను చేయండని తరచుగా యాస్పిరేషన్స్ జరిగాయి. అభివృద్ధి విషయంలోగానీ, ఉద్యోగాల విషయంలోగానీ, సమానమైన అవకాశాలు ఉండాలనే విషయంలోగానీ ఎన్నో చోట్ల దేశంలో స్వాతంత్ర్యానికి ముందు స్వాతంత్ర్యానికి తర్వాత కూడా జరిగాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రను క్లుప్తంగా చూసుకున్నట్లయితే మొట్టమొదటిసారి ఆంధ్రులను పరిపాలించుకునేందుకు ఒక ప్రాంతము కావాలి, మనమే మన ప్రాంతాన్ని పరిపాలించుకోవాలని 1910లో మొట్టమొదటిసారి విజిబుల్‌గా ఆ కోరిక అనేది కనబడింది. తర్వాత 1912 నుంచి గమనించినట్లయితే ఆనాడు ఉన్న స్వాతంత్ర్య సమరయోధులు పెద్దలందరు కలిసి ఆంధ్ర మహాసభలను ఏర్పాటు చేశారు. అయితే ఇక్కడ ఇంకొక విషయాన్ని మనం గమనించాలి. వాస్తవానికి ఆంధ్రా అండ్ తెలుగు ఈ రెండు పదాలను చూసినట్లయితే, ఆంధ్రా అనేది పాత పదం, ఆంధ్రా అనే పదం వచ్చిన తర్వాత తెలుగు అనే పదం

వచ్చింది. అందుకని చరిత్రలో ఎన్నోసార్లు తెలుగు భాష మాట్లాడే వివిధ ప్రాంతాలు ప్రత్యేకమైన గుర్తింపు ఉన్నా కూడా, ఆంధ్రులందరూ ఒకటే, మనందర్నీ బైండింగ్ చేసేది తెలుగు భాష, కాబట్టి మనం కలిసి ఉన్నామని తెలియజేస్తున్నాను. తర్వాత మద్రాసు ప్రెసిడెన్సీలో మనం భాగంగా ఉన్నప్పుడు కూడా తెలుగు ప్రాంతమంతా ముందుకొచ్చి ఆరోజు..

(మూడు రాజధానులు వద్దు.. అమరావతే ముద్దు అని పోడియం దగ్గర నిలబడిన టీడీపీ పార్టీ సభ్యులు నినాదాలను చేశారు)

అధ్యక్షా, ఎంత అశ్చర్యంగా ఉందంటే చరిత్ర వినేందుకు కూడా వాళ్లకు ఓపిక లేకపోవడం ఆశ్చర్యంగా ఉంది. చరిత్రను కూడా విస్మరించి అల్లరి చేస్తున్నారు.

(ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని అని పోడియం దగ్గర నిలబడిన టీడీపీ పార్టీ సభ్యులు నినాదాలను చేశారు)

ఆ రోజు ఈ ఆంధ్ర ప్రాంతంలో జిల్లా స్థాయిలో దాదాపు 46 పోస్టులు ఉంటే అందులో 36 పోస్టులను ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన తమిళం, మలయాళం మాట్లాడే వాళ్లు ఉన్నారు కాబట్టి, మా ప్రాంతంలో ఉన్న పోస్టులను మాకే కేటాయించాలని ఆ రోజు ఆంధ్రులందరూ ఉద్యమించిన విషయాన్ని గుర్తు చేస్తున్నాను. ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువ శాతం పాఠశాలలో హెడ్ మాస్టర్లుగా, ప్రిన్సిపాల్స్‌గా అంతా ఇతర భాషల వాళ్లే ఉండేవాళ్లు. కాబట్టి మా ప్రాంతం, మా భాష, మా ప్రాంతానికి సంబంధించిన హెడ్‌మాస్టర్లుగా మా తెలుగువాళ్లే ఉండాలని ఆరోజు తెలుగువాళ్లు ఉద్యమించిన పరిస్థితిని కూడా ఒక్కసారి గుర్తుకు తెచ్చుకోవాలి. 1912వ సంవత్సరంలో ఆంధ్ర మహాసభలలో ఒక నిర్ణయానికి వచ్చారు. ఆంధ్రులకు ఒక ప్రత్యేక రాష్ట్రం కావాలి. మద్రాస్ ప్రెసిడెన్సీలో ఉండకూడదు, మనం ప్రక్కకు రావాలి, మన పరిపాలనను మనమే చేసుకోవాలి, తెలుగు భాషను మాట్లాడేవాళ్లే చేసుకోవాలని, మొట్టమొదటిసారి 1912లో ఉద్ఘాటించడం జరిగింది. ఆ తర్వాత మళ్లా Sub-Nationalism అనేది ప్రారంభమైంది. అక్కడ మళ్లీ ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వివిధ ప్రాంతాలుగా ఉన్న కోస్టల్ ఆంధ్రా అనుకోండి, రాయలసీమ ప్రాంతం అనుకోండి, వాళ్లందరు కూడా మేము వెనుకబడి ఉన్నాము కాబట్టి మా ఇంట్రెస్టును ప్రొటెక్ట్ చేసేందుకు, మమ్మల్ని safeguard చేయాలని అందరు గట్టిగా సమానత్వం కావాలని రెయిజ్ చేసి 1934లో రాయలసీమ మహాసభను ఏర్పాటు చేసుకున్నారు.

ఉ.11.30

సమానత్వం కావాలని 1934లో రాయలసీమ మహాసభను ఏర్పాటుచేసుకున్నారు. అయితే ఈలోపు సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్ జరిగాయి. ఆంధ్ర మహాసభ స్థాపించిన తరవాత సిల్వర్ జూబ్లీ సెలబ్రేషన్స్ 1934లో నిర్వహించారు. అప్పుడు ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్నవాళ్లందరూ కలిసి రాయలసీమ ప్రాంతం వాళ్లను కూడా మనం కలుపుకుని మనమంతా కూడా

మద్రాస్ ప్రావిన్స్ నుంచి ఒక ప్రాంతం తీసుకోవాలని అడగడం ఒకసారి గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే ఆరోజు రాయలసీమ ప్రాంతం వాళ్లు చెప్పడం ఏమిటంటే, అందరికీ ఆమోదయోగ్యమైన పరిస్థితి తీసుకురావాలని చెప్పిన తరవాత ఆరోజున జరిగిన ముఖ్యమైన ఘట్టం ఏమిటంటే శ్రీభాగ్ ఒడంబడిక.

(పోడియం వద్ద నిల్చుని ఉన్న ప్రతిపక్షసభ్యులు సర్వశ్రీ/ శ్రీమతి ఆదిరెడ్డి భవాని, వి.జోగేశ్వరరావు, ఏలూరి సాంబశివరావు, అనగాని సత్యప్రసాద్, డా. డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి, నిమ్మకాయల చినరాజప్ప, గద్దె రామ్మోహన్, వెలగపూడి రామకృష్ణబాబు, డా. నిమ్మల రామానాయుడు, కె. అచ్చెన్నాయుడు మరియు మంతెన రామరాజు (కలవపూడి రాంబాబు) ''జై అమరావతి, జైజై అమరావతి; ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని; అమరావతి రాజధాని నిర్మాణానికి భూములిచ్చిన రైతులకు న్యాయం చేయాలి" అంటూ నినాదాలు చేయసాగారు)

అధ్యక్షా, శ్రీభాగ్ ఒడంబడిక అనేది 16, నవంబర్ 1937లో మద్రాస్‌లో ఆంధ్రపత్రిక ఓనర్‌గా ఉన్న శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు గారి ఇంట్లో ఆరోజు పెద్ద మనుషులందరూ కూడా ఎవరైతే స్వాతంత్ర్యం కోసం పోరాడిన వారున్నారో, వారి సమక్షంలో అక్కడ కూర్చొని మాట్లాడుకుని ఒక నిర్ణయం తీసుకున్నారు. అది చారిత్రాత్మక నిర్ణయం అని చెప్పవచ్చు. ఎందుకంటే చరిత్రలో మనం ఎక్కడ నుంచి వచ్చినామని చూసుకుంటూ వస్తే ఆరోజు యూనివర్శిటీ ప్రధానమైనది. యూనివర్శిటీ అనేది చదువుకు, కల్చర్‌కు, లిటరేచర్‌కు, సోషల్ అప్‌లిఫ్ట్‌మెంట్‌కు తదితరవాటన్నింటికి కూడా యూనివర్శిటీ ముఖ్యమైనది. ఈరోజైతే చాలా యూనివర్శిటీలున్నాయి. ఆరోజు ఒక రాష్ట్రానికి ఒక ప్రావిన్స్‌కు అంతా కలిపి ఒక యూనివర్శిటీ ఉన్న కాలంలోనే వాళ్లు అడగడమనేది జరిగింది. మొట్టమొదట విశాఖపట్టణంలో ఒక యూనివర్శిటీ ఉండాలి. ఆ తరవాత అనంతపురంలో ఒక భాగం ఉండాలని ఆరోజు శ్రీభాగ్ ఒడంబడిలో మాట్లాడుకుని వారు నిర్ణయించుకున్న విషయాన్ని ఒకసారి మనం గుర్తుకు తెచ్చుకోవాలి. నీటిపారుదల విషయానికొస్తే ఆరోజు ఆ పెద్ద మనుషులందరూ కలిసి నిర్ణయించడం జరిగింది. రాయలసీమ ప్రాంతం చాలా వెనుకబడిన ప్రాంతం. ఎందుకు వెనుకబడిన ప్రాంతమంటే, ఉద్దేశపూర్వకంగా వెనుకబడినామని కాదు గానీ ఈరోజు వాతావరణ పరిస్థితి ఆ విధంగా ఉంది. భారతదేశంలో ఆ ప్రాంతం సెంటర్‌లో ఉంది కాబట్టి సెంటర్‌లో వానలు ఎక్కువగా పడవు. ఎందుకంటే ఒకవైపు ఈశాన్య ఋతుపవనాలు రావు, మరోవైపు నైరుతి ఋతుపవనాలు రావు కాబట్టి ఎప్పుడు కూడా ఆ ప్రాంతం **rain shadow** లో ఉండటం వల్ల రాయలసీమ ప్రాంతం అంతా వెనుకబడిన ప్రాంతమనే ఉద్దేశంతో ఆరోజున పెద్దమనుషులందరూ కలిసి ఒప్పుకున్న మాట. పది సంవత్సరాల పాటు అంటే ఆంధ్ర ప్రావిన్స్ ఏర్పడిన తరవాత పది సంవత్సరాల పాటు కృష్ణా, తుంగభద్ర, పెన్న నదులు ఉన్నాయి. ఈ మూడు నదుల మీద ఏవైతే ప్రాజెక్టులు నిర్మిస్తున్నారో ఆ నిర్మాణం అంతా కూడా రాయలసీమ ప్రాంతానికి మరియు నెల్లూరు జిల్లాకు ఉపయోగపడే విధంగా చేయాలని ఆరోజు ఒడంబడికలో తీసుకున్న ముఖ్యమైన నిర్ణయం. దానితో పాటు **Judiciary and Executive**

విషయంలో వికేంద్రీకరణ అవసరమని ఆరోజున అన్నారు. ఆరోజునే వికేంద్రీకరణ అవసరమని అన్నారు. ఇది 1937లో జరిగిన శ్రీభాగ్ ఒప్పందంలో భాగమనే విషయాన్ని మనం గుర్తుచేసుకోవాలి. నిజం చెప్పాలంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రాష్ట్ర చరిత్రలో ఒక ఫౌండేషన్ స్టోన్ మాదిరిగా మనం వేసుకోవాలంటే శ్రీభాగ్ ఒప్పందమేనని మనం ఒప్పుకోకతప్పదు. ఎందుకంటే శ్రీభాగ్ ఒప్పందం ద్వారానే వివిధ ప్రాంతాలన్ని కూడా కలిసి ఒకటే ప్లాట్‌ఫార్మ్ మీదకు వచ్చిన మాటను ఈరోజు ఈ సభ ద్వారా మీకందరికీ తెలియజేస్తున్నాను. ఆరోజు ఒక మాట అన్నారు. ఏమిటంటే ఏదైతే Executive functions కు సంబంధించిన అంశంలో ప్రస్తావించారు. పరిపాలనకు సంబంధించిన బాధ్యతలు ఏవైతే ఉన్నాయో అవి రాయలసీమలో పెడితే కోర్టు గుంటూరులోని కోస్తా ప్రాంతంలో ఉండాలి, ఒకవేళ ఇక్కడ కోర్టు రాయలసీమలో ఉంటే పరిపాలనకు సంబంధించిన విధులన్నీ కూడా కోస్తాలో నిర్వహించాలి. అయితే First choice రాయలసీమకు ఇవ్వాలని చెప్పి శ్రీభాగ్ ఒప్పందంలో వ్రాసుకున్న మాటను ఒకసారి ఈసభ ద్వారా మీకు తెలియజేస్తున్నాను. ఆ తరవాత ఎంతో మంది స్వాతంత్ర్య సమరయోధులు పోరాడిన తరవాత, స్వాతంత్ర్యం వచ్చిన తరవాత, అలుపెరుగని పోరాటం చేసిన తరవాత చిట్టచివరకు శ్రీ పొట్టి శ్రీరాములు గారు తన జీవితాన్నే త్యాగం చేసిన తరవాత మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడటం జరిగింది. ఆ ఏర్పాటు ఏ విధంగా జరిగిందనే విషయాన్ని నేను ఒకసారి మీకు గుర్తుచేస్తున్నాను. ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తరవాత, నిజాం హైదరాబాద్ స్టేట్ నందు మూడు భాగాలు ఉండేవి. హైదరాబాద్ స్టేట్‌లో తెలుగుభాష మాట్లాడే భాగం ఒకటి, మరాఠీభాష మాట్లాడే భాగం ఒకటి, కన్నడభాష మాట్లాడే భాగం ఒకటిగా మొత్తం మూడు భాగాలుగా హైదరాబాద్ స్టేట్ ఉండేది. అయితే నిజాం పాలనలో హైదరాబాద్ స్టేట్ ఉండేది కాబట్టి అక్కడ కూడా మొదలైంది. ఈరోజు చరిత్ర చదివితే ఆశ్చర్యమేస్తోంది. మనకు తెలియని విషయాలను తెలుసుకుంటున్నామనే ఆనందం కూడా అనిపిస్తోంది. 1920లోనే అక్కడ ఒక సభ నిర్వహించినప్పుడు దాని పేరు ఆంధ్ర మహాసభ అనే నామకరణం చేసినారు. వాస్తవంగా హైదరాబాద్ స్టేట్‌లో సభను పెట్టి ఆ సభ పేరు ఆంధ్ర మహాసభ అని పెట్టినారని నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అంటే ఆంధ్ర అనే పదం తెలుగుభాష మాట్లాడే వారందరికీ సంబంధించినది, వివిధ ప్రాంతాలు ఎన్ని ఉన్నా కూడా మనందరినీ కలిపింది తెలుగుభాష అనేదొక్కటే అని ఒకసారి మీ అందరికీ తెలియజేస్తున్నాను. ఆ తరవాత స్వాతంత్ర్యం వచ్చింది. హైదరాబాద్ స్టేట్ ఏదైతే ఉందో, ఆ నిజాం పాలన నుంచి మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరవాత 1952లో first popular Government అక్కడ ఎన్నుకోబడటం జరిగింది. అప్పుడు తెలంగాణ ప్రాంతంలో ఉన్నందుకు గానూ దాన్ని హైదరాబాద్ స్టేట్ అని అన్నారు. ఆ తరవాత విశాలాంధ్ర అనే ఒక డిమాండ్ వచ్చింది. తెలుగుభాష మాట్లాడేవాళ్లందరి కోసం కూడా ఒక ప్రాంతం ఉండాలనే ఉద్దేశంతో అప్పటి ప్రధానమంత్రి గారైన పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గారు జస్టిస్ ఫజల్ అలీ కమీషన్ పేరుతో State Re-organization Commission ఏర్పాటుచేయడం జరిగింది. కమీషన్ ఏర్పాటైన తరవాత అప్పటికే హైదరాబాద్ స్టేట్‌లో ఉండే తెలుగుభాష మాట్లాడే వాళ్లు ఎవరైతే ఉన్నారో వాళ్లు ఒకవైపున విశాలాంధ్ర కావాలని కోరుకుంటూ మరొకవైపు మా ప్రాంతానికి సంబంధించి మేం వెనుకబడి ఉన్నాం

కాబట్టి మాకేమి safeguard security ఇస్తారని ఆరోజున గట్టిగా మాట్లాడారు. తరవాత 20, ఫిబ్రవరి 1956లో ఢిల్లీలో ఇరు ప్రాంతాలకు సంబంధించిన పెద్ద మనుషులు కలిసి కూర్చోని Gentlemen Agreement చేసుకోవడం జరిగింది. జెంటిల్‌మెన్ అగ్రిమెంట్ ఏమని చెబుతోందంటే ఒకటి ఒక రీజనల్ కౌన్సిల్ ఉండాలి, ఆ తరవాత ఏదైతే ఆదాయం వస్తుందో తెలంగాణ ప్రాంతం నుంచి వచ్చే ఆదాయం ఏదైతే ఉందో అది ఆంధ్ర ప్రాంతం నుంచి వచ్చిన ఆదాయంతో పోల్చి చూసుకున్న తరవాత ఒకవేళ తెలంగాణ ప్రాంతం నుంచి వచ్చే ఆదాయం ఆంధ్రప్రాంతం కంటే ఎక్కువగా ఉంటే ఆ మిగులు భాగం ఆదాయం మరలా తెలంగాణ ప్రాంతం మీదనే ఖర్చు చేయాలని వ్రాసుకోవడం, అధికారం విషయంలో కూడా ఒకవేళ ముఖ్యమంత్రి ఆంధ్ర ప్రాంతానికైతే ఉప ముఖ్యమంత్రి తెలంగాణ ప్రాంతం నుంచి ఉండాలని, ఒకవేళ ఉప ముఖ్యమంత్రి ఆంధ్రప్రాంతం నుంచైతే ముఖ్యమంత్రి తెలంగాణ ప్రాంతం నుంచి ఉండాలని, even Home, Finance వంటి ముఖ్యమైన పోర్ట్‌ఫోలియోలు కూడా రెండు ప్రాంతాల మధ్య పంచుకోవాలని, అదే విధంగా ఏదైతే తెలంగాణ ప్రాంతానికి, ఆంధ్ర ప్రాంతానికి సంబంధించిన అనేక విషయాల మీద ముఖ్యంగా ఉద్యోగాల విషయంలో, చదువుకు సంబంధించిన విషయంలో, టెక్నికల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించిన విషయాలన్నింటిలో కూలంకషంగా మాట్లాడుకుని ఆరోజున 14 పాయింట్ల ద్వారా జెంటిల్‌మెన్ అగ్రిమెంట్ రీచ్ కావడం జరిగింది.

ఆ తరవాత మళ్లీ 1956లో ఫైనల్‌గా ఆంధ్ర స్టేట్ అనేదిగా ఉండేది ఆంధ్రప్రదేశ్‌గా మారింది. ఆ దశలో గమనించినట్లైతే 1969లో మరొకసారి తెలంగాణ ఉద్యమం మొదలైంది.

(పోడియం వద్ద నిల్చొన్న ప్రతిపక్ష సభ్యులు వారి వారి స్థానాలకు వెళ్లారు)

ఇవన్నీ నేను ఎందుకు చెబుతున్నానంటే గత వంద సంవత్సరాల చరిత్ర చూసినట్లైతే ఎప్పుడు కూడా తెలుగుభాష మాట్లాడే వాళ్లందరూ మాకు ఒక ప్రాంతం కావాలని ఒకప్రక్క చెబుతూ ఉన్నాకూడా ఆ ప్రాంతంలో ఉండే ఉప ప్రాంతాలేవైతే ఉన్నాయో ఆ ప్రాంతాలన్నీ కూడా ప్రత్యేకంగా మా safeguard ఏమి, మమ్మల్ని జాగ్రత్తగా చూసుకునే విధానమేమి, మేం వెనుకబడి ఉన్నవాళ్లం, మమ్మల్ని ఏ విధంగా చూసుకుంటారని నిరంతరం ఒక డిమాండ్ ఉండేది. ప్రతి పది, ఇరవై సంవత్సరాలకు ఏదో ఒక ఇన్సిడెంట్ జరగడమో, ఏదో ఒక upheaval జరగడమో, ఏదో ఒక turbulence రావడమనేది మనం గమనిస్తూ వస్తున్నాం. అయితే 1969లో తెలంగాణ ఉద్యమం మొదలుకావడం జరిగింది. ఆ సమయంలో ముల్కీ విధానాలు ఏవైతే ఉన్నాయో ఉద్యోగస్తులకు శాపంగా మారినాయి. దాని పట్ల ఒక సంవత్సరం పాటు వాళ్లు ఇబ్బందులకు గురికావడం జరిగింది. తెలంగాణ ఉద్యమం మొదలైన తరవాత అప్పటి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి గారు Eight Point Formula ను అమలుచేయడం జరిగింది. తెలంగాణ ప్రాంతానికి సంబంధించిన ఎన్నో అపోహలన్నింటినీ తృప్తి పర్చే విధంగా, అదే విధంగా ఆంధ్ర ప్రాంతానికి సంబంధించిన ఎన్నో అంశాలను అడ్రస్ చేసేట్టుగా Eight Point Formula దోహదపడింది. అయినప్పటికి కూడా తృప్తికాకపోవడంతో మరల 1972లో జై

ఆంధ్ర ఉద్యమం జరిగింది. ఆ ఉద్యమం ద్వారా మరొకసారి అప్పటి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి గారు Six Point Formula తీసుకురావడం జరిగింది. ముఖ్యంగా ఏవైతే జోన్స్ క్రియేట్ చేసినారో ఆయా జోన్స్ ద్వారా ఉద్యోగాలైతేనేమి, చదువులైతేనేమి, ఉద్యోగావకాశాలైతేనేమి వాటన్నింటినీ చేర్చి రీజనల్ కౌన్సిల్ ఏదైతే ఇంతకు ముందు ఏర్పాటై ఉందో, ఆ రీజనల్ కౌన్సిల్‌తో సంబంధం లేకున్నా, అవసరం లేకున్నా కేవలం జోన్స్ ద్వారా అందరికీ సమన్యాయం జరుగుతుందనే ఉద్దేశంతో Six Point Formula ను అమలుచేయడం జరిగింది. ఆ తరవాత జరిగిన పరిణామాలను గమనించినట్లైతే మనం ఏది చూసినా కూడా కంటిన్యూస్‌గా అర్థమయ్యేది ఒకటే. ఉప ప్రాంతాలు కచ్చితంగా ప్రతిసారీ పది, ఇరవై సంవత్సరాలకొకసారి ఉద్యమిస్తున్నాయి, ఏదో ఒక కారణంతో ప్రజలు డిమాండ్స్ రైజ్ చేస్తున్నారు, అసమానతలను తొలగించి సమానత్వం చేయమని కోరుతున్నారు. అవన్నీ జరుగుతున్నాయి కాబట్టి మనం ఒకటే గమనించాలి. వంద సంవత్సరాల చరిత్రను మనం గమనిస్తే తెలుగుభాష మాట్లాడే ప్రాంతాలు ఏవైతే ఉన్నాయో, ఆంధ్ర ప్రాంతం ఏదైతే ఉందో అక్కడ ఉప ప్రాంతాలు కూడా విడి విడిగా ఉన్నాయి. ఉత్తర కోస్తా ప్రాంతానికి రాయలసీమ ప్రాంతానికి పోలిక లేదు. రాయలసీమ ప్రాంతానికి కోస్తా ప్రాంతానికి పోలిక లేదు. అదే విధంగా కోస్తా ప్రాంతానికి ఉత్తర కోస్తా ప్రాంతానికి పోలిక లేదు. అన్నీ కలిసి ఉన్నాయంటే ఒకటే ప్రధానం. తల్లి లాంటి మన తెలుగుభాష వీటన్నింటినీ కలిపిపెట్టింది కాబట్టి ఉప ప్రాంతాలను కూడా జాగ్రత్తగా అడ్రస్ చేసి వంద సంవత్సరాల చరిత్ర చూసిన తరవాత మనకు అర్థమవుతుండేదేమిటంటే ప్రతి ఉప ప్రాంతానికి ప్రత్యేకమైన అవసరాలున్నాయి, ప్రత్యేకమైన ఇబ్బందులున్నాయి, ప్రత్యేకమైన కోరికలున్నాయి, ప్రత్యేకమైన **aspirations** ఉన్నాయి. అన్నింటికీ కూడా మనం సమన్యాయం చేస్తేనే, అందరినీ తృప్తిపరిస్తేనే పాలన చేసినట్టుగా ఉంటుంది కాబట్టి ఈరోజు ఈ ప్రభుత్వం ఇంత మంచి ఆలోచనకు వచ్చిందని నేను గర్వంగా మీకందరికీ తెలియజేస్తున్నాను. మీరు గమనించినట్లైతే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం geographically united. మనం కలిసే ఉన్నాం. కాకపోతే socio, economic comparison ఏదైతే మనకు సామజికంగా, ఆర్థికంగా, సాంస్కృతికంగా ఏది చూసినా కూడా దగ్గర దగ్గరిగా పోలిక లేదు కాబట్టి కచ్చితంగా మనం ఎట్టి పరిస్థితుల్లో కూడా అందరినీ సమానంగా చూడవల్సిన అవసరం ఉందని మీకు తెలియజేస్తున్నాను.

ఉ.11.40

గత ఇరవై, ముప్పై సంవత్సరాలు తెలంగాణా ఏర్పాటు కోరుతూ వాదనలను చూసిన తరువాత కేంద్ర ప్రభుత్వం జస్టిస్ శ్రీకృష్ణ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఆ కమిటీ ఏర్పాటు ఉద్దేశం ఏమంటే తెలంగాణా ప్రాంతం వెనుకబడి ఉందట అది నిజమేనా జాగ్రత్తగా పరిశీలించండి తెలంగాణ ప్రాంతం విడిపోవడం ద్వారా లాభనష్టాలు, కలిసి ఉండటం వలన వచ్చే లాభనష్టాలను పరిశీలించండి అంటూ ఆ కమిటీని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. కమిటీ ఇచ్చిన నివేదికను చూసినట్లైతే మాతా, శిశు మరణాల రేటు, తలసరి ఆదాయం, విద్యుత్ వినియోగం వంటి వాటిని పరిశీలించింది.

వ్యవసాయాధారిత, నీటిపారుదల వంటివి అన్నింటినీ పరిశీలించిన జస్టిస్ శ్రీకృష్ణ కమిటీ తెలంగాణ కాదు రాయలసీమ, ఉత్తర కోస్తా జిల్లాలు వెనుకబడి ఉన్నాయని ఆకమిటీ తెలియజేసిన విషయాన్ని కూడా ఇక్కడ గుర్తు చేస్తున్నాను. అనంతరం రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ జరిగింది అందులో భాగంగానే విడిపోయిన ఈ రాష్ట్రం అంతటా సమగ్రాభివృద్ధి, ప్రగతి మార్గంలోనూ ఉండాలి, రాజధాని నిర్మించడానికి ఒక మంచి స్థలం సూచించేందుకు ఆ కమిటీ ఏర్పాటు కాగా, శివరామ కృష్ణన్ కమిటీ నివేదికను బ్రీఫ్‌గా చూస్తే.. అసలు టెర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్‌ఏంటి అన్నది కూడా చూడాల్సి ఉంటుంది. ఈ రోజు సభలో ప్రవేశ పెట్టిన బిల్లులో కీలకమైన అంశం శివరామకృష్ణన్ కమిటీ రిపోర్టులో ఒక అంశం. ఆ కమిటీకి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన టెర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్ ఏంటి, అసలు వారు ఏ పద్ధతి ప్రకారం పని చేయాలన్నది.. The Committee was asked consider issues like, least possible dislocation existing agriculture system, preservation of local ecology, promoting environmentally sustainable growth, vulnerability assessment. అంటే ఎక్కడైనా ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా వ్యవసాయ భూములు కలిగిన ప్రాంతానికి ఇబ్బంది లేకుండా ఉండే చోటును సూచించమని శివరామ కృష్ణన్ కమిటీని కేంద్రప్రభుత్వం కోరితే ఆ కమిటీ ఇచ్చిన రిపోర్టులో 13 జిల్లాలను సమానంగా అభివృద్ధి చేయాలని స్పష్టంగా సూచించారు. ఎందుకు ఆ సమానత్వం అంటే గత చరిత్ర చూసినట్లైతే ఈ ప్రాంతంలోనే ప్రత్యేక వాదనలు వస్తున్నాయి అటువంటి వాదనలు రాకుండా ఉండాలంటే అన్నీ ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందాలి అని ఆ కమిటీ చెప్పింది. ఆ కమిటీ ఎక్కడైనా ఒక చోట అతి పెద్ద నగరం నిర్మించ వద్దు దాని బదులు పరిపాలనా కార్యకలాపాలను అన్నీ ప్రాంతాలకు విస్తరించండి అని చెప్పారు. అతిపెద్ద నగరం స్థాపించడం అడ్వయిజబుల్ కాదని చెప్పారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాలు చాలా వెనుకబడి ఉన్నాయని చెప్పారు. ఆ తరువాత కృష్ణా, గుంటూరు, గోదావరి జిల్లాల ప్రాంతాలు బ్రహ్మాండమైన వ్యవసాయక ప్రాంతాలు, పంటలు పండే భూములు, భారతదేశంలోనే అతి మంచి వ్యవసాయ భూములు అని చెప్పారు. దేశానికే ధాన్యాన్ని అందించే భూములను చెడగొట్టవద్దని శివరామ కృష్ణన్ కమిటీ చెప్పిందన్న విషయాన్ని తెలియజేస్తున్నాను. Any attempt to convert agricultural land into non-agriculture use. అంటే ఏదైనా వ్యవసాయక భూమిని వ్యవసాయేతర భూములుగా మార్పు చేయరాదు, అలా చేసినట్లైతే రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు అవకాశం ఇచ్చినట్లౌతుందని అందులో స్పష్టంగా చెప్పారు. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా కూడా ఈ ప్రాంతంలో పెద్దపెద్ద నిర్మాణాలు చేపట్టకండి అని చెప్పారు. శివరామకృష్ణన్ కమిటీ మరో మాట కూడా చెప్పింది అధ్యక్షా, ఉత్తరాంధ్రలో విశాఖపట్నం, రాయలసీమ, శ్రీ కాళహస్తి నుండి నడికుడి వరకు రైల్వే కనెక్టివిటీ ఇవ్వాలని చెబుతూ ఈ మూడు ప్రాంతాలను విడివిడిగా, ప్రత్యేకంగా అభివృద్ధి చేసుకోవలసిన అవసరం ఉందని చెప్పడం జరిగింది. శివరామకృష్ణన్ గారు మరో మాట కూడా అన్నారు అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ రాజధాని మూడు చోట్లా తన నిర్వహణ బాధ్యతలు చేపట్టాల్సిన అవసరం ఉంది, అవి అడ్మినిస్ట్రేటివ్ అండ్ గవర్నెన్స్, సోషియో అండ్ పొలిటికల్, ఆర్థిక రాజధాని గాను మూడు ప్రాంతాలకు విస్తరించాల్సి ఉందని చెప్పారు. వికేంద్రీకరణ చాలా

అవసరం, ఈ ప్రాంతపు గత చరిత్ర చూసినట్లైతే భవిష్యత్‌లో మరొకసారి తెలంగాణ వంటి వాదనలు రాకుండా ఉండాలంటే వికేంద్రీకరణ జరగాలని చెప్పడం జరిగింది. ఇంత డీప్ రిపోర్ట్ ఇచ్చారంటే ఈ ప్రాంతంలోని భూమి గురించి చెబుతూ, చక్కని పంటలు పండే వ్యవసాయ భూమిలో ఒక ఎకరం కూడా వ్యవసాయేతర అవసరాలకు ఉపయోగించి వృథా చేయవద్దని చెప్పారు. నిర్మాణాలు చేపట్టేందుకు సాయిల్ బేరింగ్ కెపాసిటీ విషయంలో అన్నీ ప్రాంతాల కంటే ఇక్కడ భూమి వీక్‌గా ఉంటుందన్నారు. అధ్యక్షా, బాధ్యత కలిగిన పదవిలో ఉండి కొందరు పదేపదే ఇక్కడ భూమి బాగుందని చెబుతున్నారు. వారు తెలియక సత్యదూరం అయిన మాటలు మాట్లాడుతున్నారా, తెలిసి కూడా మాట్లాడుతున్నారా అన్నది ఆశ్చర్యకరంగా ఉంది. హైదరాబాదు ప్రాంతంలో ఒక చదరపు మీటరు భూమికి 30 మెట్రిక్ టన్నులు బేరింగ్ కెపాసిటీ ఉంటే చెన్నై ప్రాంతానికి 12 నుండి 15 మెట్రిక్ టన్నులు, బెంగళూరు 25 నుండి 30 మెట్రిక్ టన్నుల చొప్పున సాయిల్ బేరింగ్ కెపాసిటీ ఉండగా ఈ ప్రాంతానికి మాత్రం ఒక చదరపు మీటరు భూమికి కేవలం 09 మెట్రిక్ టన్నులు బేరింగ్ కెపాసిటీ ఉంది. అధ్యక్షా, ఇందులో గమనించాల్సిన విషయం ఏమనగా కమిటీ ఏవిధంగా కేంద్ర ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు అవుతున్న ఈ రాష్ట్రానికి రాజధాని లేదు కాబట్టి రాజధానిని సూచించమని శివరామకృష్ణన్ కోరితే ఎక్కడైనా వ్యవసాయ భూములకు ఇబ్బంది కలగజేయరాదు అని టర్మ్స్ ఆఫ్ రిఫరెన్స్‌లో చెప్పబడింది. ఎక్కడా లేని విధంగా ఈ ప్రాంతంలో లక్షలాది మంది కూలీలు ఉన్నారు. అందులో భూమి ఉన్నప్పటికీ పనులకు వెళ్లే వారు, భూమి లేని కారణంగా పనులకు వెళుతున్న వారు ఉన్నారని వారంతా వ్యవసాయాధారతులే అని వ్యవసాయంపై ఇంతటి ఆదాయం సమకూరే వేరే ఏ ప్రాంతం భారతదేశంలో లేదు అని చెప్పిన శివరామకృష్ణన్ గారి కమిటీ నివేదికను విస్మరించి వేరే కమిటీలు వేశారు. State Re-Organization Committee దాని పేరు ఫజల్ ఆలీ కమిటీ 1955 Fazal Ali headed the States Reorganisation Commission that made recommendations about the reorganization of India's States. For his services to India, he was bestowed with the Country's second-highest civilian honour, the Padma Vibhushan, by the Government of India. ఫజల్ ఆలీ గారికి పద్మవిభూషణ్ ఇచ్చారు. ఆ కమిటీలో Hridya Nath Kunzru ఆయన Freedom FighterFazl Aliheaded the StatesReorganisation Commissionthat made recommenda tions about the reorganization of India's states. For his services to India, he was bestowed with the country's second-highest civilian honour, the Padma Vibhushan, by the government of India. Fazal Ali headed the States Reorganisation Commission that made recommendations about the reorganization of India's States. For his services to India, he was bestowed with the Country's second-highest civilian honour, the Padma Vibhushan, by the Government of India. ఆయనకు పద్మవిభూషణ్ ఇచ్చారు. ఆ కమిటీలో మరో ఇద్దరు ఎవరంటే Hridya Nath Kunzru ఆయన freedom fighter and Indian public figure. He was a long-time Parliamentarian serving in various legislative bodies at the Provincial and Central level for nearly four decades. He was a member of the Constituent Assembly of India (1946–50) that drew up the Constitution of India.[1] మూడవ సభ్యులు K.M. ఆయన ఎవరంటే ప్రొఫెసర్, Travancore లో జన్మించారు ఆయన ఒక న్యూస్ ఎడిటర్. ఆ తరువాత తెలంగాణ ఉద్యమం వచ్చినప్పుడు శ్రీకృష్ణ కమిటీ

BN.Narayanaswamy రిటైర్డ్ జడ్జ్ సుప్రీం కోర్ట్ అఫ్ ఇండియా ఆయన కమిషన్ ఏర్పాటు సమయంలో Financial Sector Legislative Reforms లో పనిచేయుచున్నారు. ఆ కమిటీ లోనే Vinod kumardugal పదవీ విరమణ చేసిన ఐఏఎస్ అధికారి, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా హోం సెక్రటరీగా పని చేస్తున్నారు. మరొకరు Ranabir singh ఆయన పీహెచ్‌డీ కలిగిన డాక్టర్ , నేషనల్ లా యూనివర్సిటీ ప్రొఫెసర్ ఢిల్లీ , Sri Abusale Shariff, International Food Policy లో Senior Research fellow , Dr.Ravindra kaur, professor, Department of Humanities and Social Sciences, IIT, Delhi. శివరామ కృష్ణన్ కమిటీ ఇది కూడా కేంద్రం ఏర్పాటు చేసిన కమిటీనే వీరు పదవీ విరమణ చేసిన ఐఏఎస్ అధికారి, Former secretary urban development. భారతదేశంలోనే Urban development లో one of the most renowned person ఆయన అధ్యక్షతన ఈ కమిషన్ వేశారు.

ఉ. 11.50

Sri K T Ravindran, Former Dean School of Planning and Architecture, New Delhi. Sri Aromar Revi, Director, Indian Institute for Human Settlements, అంటే హ్యూమన్ సెటిల్‌మెంట్స్ ప్రకారం మనమందరం బ్రతికే విధానాలు ఉంటాయి. Dr.Rathin Roy, Director, Indian Institute of Public Finance & Policy, New Delhi. ఇది చాలా మంచి ఇన్‌స్టిట్యూషన్. ఈరోజు కూడా ఎప్పుడైనా ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఫైనాన్స్ కోర్సుల కొరకు మేము వెళ్తుంటాము. Prof.Jagan Shah, Director, National Institute of Urban Affairs, New Delhi, మరి ఇటువంటి కమిటీలు వేశారు. 2014లో మాత్రం ఆనాటి ప్రభుత్వం ఈ కమిటీలన్నీ కాదు అని చెప్పి, అంటే శివరామకృష్ణన్ కాదు, రవీంద్రన్ కాదు, అరోమర్ రవి కాదు, డా. రతిన్‌రోయ్ కాదు, జగన్‌షా కాదు. అంతకుముందు కమిటీలు ఎటువంటివి? నారాయణస్వామి, జస్టిస్ శ్రీకృష్ణ, Vinod Kumar Duggal, Professor (Dr.) Ranbir Singh, Dr. Abusaleh Shariff, Ravinder Kaur, Fazal Ali, Hridya Nath Kunzru , Kavalam Madhava Panikkar Commission. కానీ వారు 2014లో నారాయణ కమీషన్ వేసుకున్నారు.

(సభలో నవ్వులు)

ఆ కమీషన్‌లో ఎవరెవరు సభ్యులుగా ఉన్నారనేది కూడా చదవుతాను. ఎవర్నీ తక్కువ చేయాలని కాదు. అంటే ఏ వ్యక్తినీ మనం తక్కువ చేయాల్సిన అవసరం లేదు. కానీ, ఏ పనికి ఎటువంటివాళ్లని మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నియమించింది? గత ప్రభుత్వం ఇంతమంది కమిటీ నివేదికలు ఇచ్చినా, వాళ్లు కొత్తగా ఒక సెట్ ఆఫ్ కమిటీ సభ్యుల్ని వేశారు. ఎందుకంటే, ఎటువంటి రాజధాని కట్టాలి, ఎక్కడ కట్టాలనేదానికోసం. దాంట్లో ఎవరెవరు సభ్యులుగా ఉన్నారంటే, శ్రీ పి. నారాయణ, Minister for Municipal Administration, శ్రీ వై.ఎస్. చౌదరి, Hon'ble Member of Parliament, Rajyasabha, Sri G. Jayadev, Hon'ble Member of Parliament, Lok Sabha, Sri Beeda

Masthan Rao, Ex. MLA, Kavali, Sri G.V.Sanjay Reddy, GVK Group, Hyderabad, Bommidala Srinivas, GMR Group, M. Prabhakara Rao, Chairman, Nuziveedu Seeds, Chintalapati Srinivasa Raju, Chairman, Peepul Capital and from Government side one Principal Secretary. అంటే అందరూ గొప్ప మనుషులే.

(ప్రతిపక్ష నాయకుడు శ్రీ నారా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ ఎయిర్‌పోర్టులు కట్టారన్నారు)

జి.వి. సంజయ్‌రెడ్డిగారు వ్యాపారస్తుడు, వ్యాపారంలో గొప్ప మనిషి, బొమ్మిడాల శ్రీనివాస్‌గారు జిఎంఆర్ గ్రూపు, ప్రభాకర్‌రావుగారు నూజివీడు సీడ్ చైర్మన్, పీపుల్ కేపిటల్ చైర్మన్ చింతలపాటి శ్రీనివాసరావుగారు. వీరంతా వ్యాపారంలో గొప్ప వ్యక్తులు. ఆ కమిటీ Terms of Reference లో ఉన్నాయి. Cost efficient construction అంటే అతి తక్కువ ధరలతో నిర్మాణం చేయాలి. ప్రస్తుతమున్న ఈ సభను చదరపు అడుగుకు రూ.10,000లు చొప్పున నిర్మాణం చేశారు. ఇది అతి తక్కువ ధర అన్నారు. ఈ సభను చదరపు అడుగుకు రూ.10,000 చొప్పున అతి తక్కువ ధరకు కట్టారని అంటున్నారు.

(సభలో నవ్వులు)

(అధికార పార్టీ సభ్యులు అడుగు నిర్మాణానికి రూ.10,000లు కాదు, రూ.12,000లు అని, షేమ్ షేమ్ అన్నారు)

ఇంకా చెబుతాను. Thereby preventing development on urban. వాళ్లు చెబుతున్నది.

ఇంకొకటి, Urban Planning Policies that promote vertical development along transport, thereby preventing development on urban. ఒకపక్కనేమో బ్రహ్మాండమైన కాంక్రీట్ జంగిల్ కడతామని వాళ్లే అంటారు, ఒకపక్క టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్‌లో మాత్రం కాంక్రీట్ జంగిల్ ఉండడానికి వీల్లేదని కమిటీ మెంబర్లు నివేదిక ఇచ్చారు. (కమిటీ నివేదికను సభకు చూపిస్తూ) శివరామకృష్ణన్‌గారు ఏమన్నారు? ఆయన ఇచ్చిన టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్ ఏమి? "ఎక్కడైనా గానీ వ్యవసాయాన్ని పాడుచేయరాదు, ఎకాలజీని డ్యామేజ్ చేయరాదు. పరిస్థితులను పాడుచేయరాదు. రైతు కూలీలు, రైతులకు ఇబ్బంది కలుగరాదు" దాని ప్రకారం ఆయన నివేదిక ఇచ్చారు. (నారాయణ నివేదికను సభకు చూపిస్తూ) ఇది వారు ఇచ్చిన నివేదిక అధ్యక్షా. అంటే, దీనివల్ల మనకు అర్థమయ్యేదేమంటే, వారికి ఒక ఆలోచన లేకుండా ప్యూర్లీ ఏదో ఒక ప్రత్యేకమైన ఇంటెన్షన్‌తో ముందుకుపోయారు తప్ప ఇది నిజం కాదు అని మనకు రుజువు అవుతోంది. ఇది గమనించిన తర్వాత, ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత గత వంద సంవత్సరాల చరిత్ర చూసి, ఈ ఉప ప్రాంతాలు ఏవైతే ఉన్నాయో, ఒకపక్క ఉత్తర కోస్తా, ఒకపక్క దక్షిణ కోస్తా, ఒకపక్క రాయలసీమ. ఇన్ని ప్రాంతాలు. ఒకపక్క తెలంగాణలో జరిగినవి చూశాము. కాబట్టి, అందర్నీ సమగ్రంగా అభివృద్ధి చేసి, అంతా కలుపుకుని పోయి, మనందరికీ రెండు, మూడు శతాబ్దాలు వచ్చినా, ఎప్పుడూ ఇబ్బంది కలుగకుండా

మన రాష్ట్రం ఒకటిగా ఉండాలి, ఇబ్బంది లేకుండా ఉండాలనే ఉద్దేశంతో ఒక ఆలోచనకు వచ్చి ప్రొఫెసర్ కె.టి. రవీంద్రన్‌గారి కమిటీ వేయడం జరిగింది. ప్రొఫెసర్ కె.టి. రవీంద్రన్‌గారి కమిటీకి ఇన్ని పేర్లు పెట్టారు. దాంట్లో కూడా ఎవరెవరు సభ్యులుగా ఉన్నారనేది చెబుతాను. దానిని కూడా ఈ ప్రభుత్వమే వేసింది. Prof. K T Ravindran, Former Dean School of Planning and Architecture, New Delhi. వాస్తవానికి ఈయన శివరామకృష్ణన్‌గారి కమిటీలో ఒక మెంబరు. శివరామకృష్ణన్ కమిటీ 13 జిల్లాలకు గాను 11 జిల్లాల్లో పర్యటించింది. ఆ కమిటీ ఒకపక్క పర్యటిస్తూ ఉంటే, సపరేట్‌గా నారాయణగారి కమిటీని గత ప్రభుత్వం నియమించింది.

(సభలో నవ్వులు)

అదేవిధంగా శివరామకృష్ణన్‌గారి కమిటీ సభ్యుల గురించి ఇప్పుడే చెప్పాను కదా. శివరామకృష్ణన్ కమిటీ నివేదిక ఇచ్చిన కొన్ని నెలలకే ఆయన క్యాన్సర్ వ్యాధితో చనిపోయారు. అంటే అర్థమేమంటే, క్యాన్సర్‌వ్యాధితో బాధపడుతూ, చికిత్స పొందుతూ మొత్తం 11 జిల్లాల్లో ఆయన పర్యటించారంటే ఆయన ఎంత గొప్ప వ్యక్తి అన్నది మనం ఒకసారి గమనించాలి.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

అటువంటి వ్యక్తి అధ్యక్షతన కమిటీ నివేదిక ఇస్తే, కనీసం ఆ నివేదికను అసెంబ్లీలో టేబుల్ చేసిన పాపాన కూడా పోలేదు.

(అధికార పార్టీ సభ్యులు మాట్లాడుతూ చంద్రబాబునాయుడుగారు దానిని డస్ట్‌బిన్‌లో వేశారన్నారు)

ఆ తరవాత ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత ప్రొఫెసర్ కె.టి. రవీంద్రన్‌గారి కమిటీని ఏర్పాటుచేయడం జరిగింది. ఒక్కొక్కదాని గురించి చెబుతాను. Prof. K T Ravindran, Former Dean School of Planning and Architecture, New Delhi. ఈయన శివరామకృష్ణన్‌గారి కమిటీలో ఒక సభ్యులు. Prof. Dr. Mahaveer, Phd, Professor of Planning, Dean Academic School of Planning and Architecture, New Delhi. Prof. H.M. Shivananda Swamy, Faculty of Planning and Director (Centre of Excellence in Urban Transport, Ahmedabad). Dr.Anjali Mohan, Urban and Regional Planner, III&T, Bangalore. Dr. K.V.Arunachalam, retired Chief Urban Planner, Chennai. Dr.A.V.Subba Rao, Environmental Expert Co-opted. అంటే దీంట్లో అందరూ పిహెచ్‌డీ డాక్టర్లు, ఒకరు అహ్మదాబాద్, ఒకరు ఢిల్లీ, ఒకరు స్కూల్ ఆఫ్ ప్లానింగ్ హెడ్. ఇక్కడ మనమేం పెట్టుకోలేదు కదా. గతంలో వారు రియల్‌ఎస్టేట్ వ్యాపారస్తున్ని ఒక సభ్యుడిగా, రైస్ మిల్లర్‌ని ఒక సభ్యుడిగా పెట్టుకున్నట్టు ఇందులో ఎవర్నీ ఆవిధంగా పెట్టుకోలేదు. ఎవర్ని పెట్టామంటే, (ప్రొ. కె.టి. రవీంద్రన్ నివేదికను సభకు చూపిస్తూ) మా చిత్తశుద్ధి ఈ కమిటీలో ఉన్న సభ్యులను బట్టే అర్థమైపోతుంది. అదేదో సామెత కూడా చెబుతారు. ఎవర్నో చూసి ఎవర్నో చేసుకోవాలని, అట్లా.

(సభలో నవ్వులు)

ప్రొ. కె.టి. రవీంద్రన్‌గారు ఒక నివేదికను ఇచ్చారు. ఆ నివేదికలో వారు కూడా ఇవన్నీ గమనించిన తర్వాత ఇన్‌ట్యూన్, అంటే శ్రీభాగ్ ఒడంబడిక నుంచి, ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన నుంచి, జెంటిల్‌మెన్స్ అగ్రిమెంట్స్ నుంచి, ఎయిట్ పాయింట్ ఫార్ములా నుంచి, సిక్స్ పాయింట్ ఫార్ములా నుంచి, శ్రీకృష్ణ కమిటీ నివేదిక నుంచి, శివరామకృష్ణన్ కమిటీ నివేదిక నుంచి ఇన్ ట్యూన్ ఉంది. అందులో "వికేంద్రీకరణ అవసరం" అని ఇచ్చారు. వికేంద్రీకరణ ఉంటేనే ఈ రాష్ట్రానికి మంచిది, ప్రగతి మార్గంలో ఉంటుంది, ఇబ్బందులు లేకుండా ఉంటాయి అని వాళ్లు ఇచ్చారు. కాబట్టి మూడు ప్రాంతాల్లో ఏదైతే విధుల నిర్వహణ ఉంటుందో అది చేయండి, ఎగ్జిక్యూటివ్ ఫంక్షనింగ్స్ ఒకచోట, లెజిస్లేటివ్ ఫంక్షనింగ్స్ ఒకచోట, జ్యుడీషియల్ ఫంక్షనింగ్స్ ఒకచోట అని వాళ్లు ఒక నివేదిక ఇవ్వడం జరిగింది.

మనం ఆధునికయుగంలో ఉన్నందున కొంతవరకు ఏమి జరుగుతుంది, బయటి ప్రపంచంలో కూడా ప్రభుత్వమే కాకుండా ఇతర టెక్నికల్‌గా సౌండ్ ఉండేవారితో తెలుసుకోవాలని ప్రపంచంలోని నాలుగైదు కన్సల్టింగ్ ఫర్మ్స్‌లో ఒక ముఖ్యమైన ఫర్మ్ "బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్" (బీసీజీ)ను ప్రభుత్వం ఒక నివేదిక ఇవ్వమని కోరడం జరిగింది. మన రాష్ట్రం ఆర్థికంగా భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 8వ స్థానంలో ఉంది. దాదాపు రూ.8కోట్ల స్థూలోత్పత్తి ఉంది. ఒక వ్యక్తి స్థూల ఉత్పత్తి రూ.1.6లక్షలు. దక్షిణ భారతదేశంలో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చివరి స్థానంలో ఉన్నాం. అప్పుల్లో మాత్రం బ్రహ్మాండంగా అందరికన్నా ముందు ఉన్నాము, అంటే మన రాష్ట్రానికి ఆదాయం తక్కువ, అప్పు ఎక్కువ ఉందని బోస్టన్ కన్సెల్టింగ్ గ్రూప్ నివేదికలో ఇచ్చారు.

2014 నుంచి 2019 వరకు గత ఐదు సంవత్సరాల్లో ఆదాయం తక్కువ ఉంది అప్పు మాత్రం బ్రహ్మాండంగా ఉంది అని బీసీజీ చెప్పింది. Per capita GSDP. అంటే ఒక్కొక్క వ్యక్తి స్థూల ఉత్పత్తి చూసుకున్నట్లయితే కర్ణాటక రూ.2లక్షలు, కేరళ రూ.2లక్షలు, తెలంగాణ రూ.2లక్షలు, తమిళనాడు రూ.1.9లక్షలుంటే, ఆంధ్రప్రదేశ్ మాత్రం రూ.1.6లక్షలు మాత్రమే ఉంది.

స్థూల ఉత్పత్తిని జిల్లాల వారీగా చూసినట్లయితే శ్రీకాకుళం, విజయనగరం, అనంతపురం, ప్రకాశం చాలా వెనుకబడిన జిల్లాలుగా ఉన్నాయి.

వ్యవసాయంలో స్థూల ఉత్పత్తి చూసినట్లయితే శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం, కర్నూలు, అనంతపురం, కడప, చిత్తూరు, నెల్లూరు, ప్రకాశం జిల్లాలు బాగా వెనుకబడిన ప్రాంతాలు.

వ్యవసాయ నీటిపారుదల బాగా అతి తక్కువ ఉండేది అనంతపురం, ఆ తరవాత ప్రకాశం, చిత్తూరు, కర్నూలు, నెల్లూరు, విశాఖపట్టణం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలు.

అతి తక్కువ ఎరువులు వాడేది అనంతపురం, విశాఖపట్టణం, చిత్తూరు, ప్రకాశం, విజయనగరం, శ్రీకాకుళం, నెల్లూరు జిల్లాలు.

మ.12.00

విజయనగరం, శ్రీకాకుళం, కర్నూలు, అనంతపురం, ప్రకాశం జిల్లాల్లో అతి తక్కువ లిటరసీ శాతం ఉంది. ఎటువంటి ఇండికేటర్‌ను చూసినా వెనుకబడిన ప్రాంతాలు, వెనుకబడిన జిల్లాలు ఉన్నాయన్న విషయం క్లియర్ కట్‌గా కనబడుతున్నాయి. ఏదైన ఒక గొప్ప నగరం కట్టాలనే ఆలోచన ఉంటే generating returns and investment, ability to fund investment, managing and mitigating the risks involved and appetite for long term value కమిటీ రిపోర్ట్ చెబుతోంది. పెట్టుబడి పెట్టిన తరువాత నగరం కట్టి, ఆ పెట్టుబడి పెట్టడం ద్వారా మనకు ఏమి ప్రయోజనం వస్తుంది, ఆ పెట్టుబడి పెట్టే స్థోమత మనకు ఉందా, పెట్టుబడి పెట్టిన తరువాత ప్రయోజనాలు తెలుసుకోడానికి లాంగ్‌టర్మ్ 30, 40 సంవత్సరాలు ఆగే ఓపిక మనకు ఉందా అనేది చూడాల్సిన అవసరం ఉంది, ఈ అంశాలను కమిటీ వాళ్లు కూడా ఒప్పుకున్నారు.

లండన్, సింగపూర్, ప్యారిస్‌లలో ఇంత ఆదాయం ఉంది అని గౌరవ ప్రతిపక్ష సభ్యులు గతంలో ఎన్నోసార్లు చెప్పారు, కమిటీ కూడా ఒప్పుకుంది. కానీ ఆ దేశాలు కొన్ని వందల సంవత్సరాల తరవాత అభివృద్ధి అయ్యాయి సింగపూర్ ఈమధ్యనే అభివృద్ధి అయింది. ఇవన్నీ పది, ఇరవై సంవత్సరాల్లో కట్టగలిగే నగరాలు కాదు.

గత ఐదు సంవత్సరాల్లో ప్రభుత్వం ఇచ్చిన గొప్ప నగరంగా గ్రాఫిక్స్ చూపించారు. బ్రహ్మాండమైన బ్రిడ్జీలు, బ్రహ్మాండమైన భవనాలు ఉన్నాయని చూపించారు. అమరావతి నగరం కట్టాలంటే ఒక లక్ష తొమ్మిది వేల కోట్ల రూపాయలు కావాలని గత ప్రభుత్వం అంటున్నది, గత ప్రభుత్వం చూపించిన గ్రాఫిక్స్ ప్రకారం నగరం కట్టాలంటే రూ.3,500 కోట్లు ప్రతి పదివేల మంది నివసించడానికి అవసరం అవుతుంది. గత ప్రభుత్వం చూపించిన దుబాయ్ లెక్క ప్రకారం చూస్తే ప్రతి పదివేల మంది బ్రతకడానికి రూ.30,000 కోట్లు పెట్టుబడి కావల్సివస్తుంది. అంత పెట్టుబడి పెడితే తప్ప నగరం కట్టడానికి వీలుకాదని రిపోర్ట్ చెబుతోంది.

జీరో పెట్టుబడి నుంచి కట్టిన నగరాలను చూసినట్లైతే గత యాభై సంవత్సరాల్లో ముప్పై నగరాలను కమిటీ బేస్‌గా తీసుకుంది. అనుకున్న ప్రకారం ముప్పై నగరాల్లో కేవలం రెండు నగరాలు చైనాలో షంజన్ నగరం, ముంబాయిలో ఉండే నవీ ముంబాయ్ మాత్రమే అనుకున్న జనాభాకు రీచ్‌అయింది. ఆ రెండు నగరాలు ఎందుకు అభివృద్ధి అయ్యాయంటే హాంకాంగ్‌కు ఎక్స్‌టెన్షన్ నగరం షంజన్, అలాగే బాంబేకు ఎక్స్‌టెన్షన్ నవీ ముంబాయ్ కనుక అభివృద్ధి అయ్యాయి. అమరావతిలో అలా కట్టడానికి కుదరదని రిపోర్ట్ చెబుతోంది. అమరావతిలో కూడా కట్టడాలను మొదలు పెడతాం అని,

జనాభా బ్రహ్మాండంగా పెరుగుతుందని గత ప్రభుత్వం చెప్పింది. అది రియల్ ఎస్టేట్ స్కీం మాదిరిగా ఉంటుంది. ఈనాడు రాజధానిని కట్టడానికి మొదలు పెడతాం, ఐదేళ్లు, పదేళ్ల తరవాత ఇంత జనాభా ఉంటుందని, ఆ జనాభా వస్తే వాళ్లు ఇంత ఖర్చులు పెడతారు, దానిలోనుంచి ఇంత ఆదాయం వస్తుందని, ఆ ఆదాయం వస్తే ఇంత పన్ను వస్తుందని చెప్పారు. జీవితం అంత సులభంగా ఉంటే ఇంతమంది ఎకానమిస్టులు ఎందుకు? నాలుగు పేపర్లు తీసుకొని సింపుల్‌గా రాయరా!

దుబాయ్‌లో పెరిగినంత జనాభా ఇంతవరకు ప్రపంచంలో ఎక్కడా పెరగలేదు. మామూలుగా రెండు శాతం పెరుగుతుంది. కానీ గత ప్రభుత్వ మాత్రం అమరావతి నగరంలో పది శాతం గ్రోత్ ఉంటుందని గతంలో రిపోర్ట్ ఇచ్చారు. పది శాతం గ్రోత్ అనేది ప్రపంచంలో ఇంతవరకు జరగలేదు.

From Indian Institute of Technology, Madras, BCG (Boston Consulting Group) has made some simulations. వరదలు వస్తే ఏ ప్రాంతం ముంపుకు గురవుతుందని, కంప్యూటర్‌లో లెవల్స్ చూసి దాదాపు అర మీటర్ నీళ్లు వస్తే అమరావతి రాజధాని ప్రాంతం ఏదైతే చూపించారో దానిలో దాదాపు డెబ్బై ఒక్క శాతం ముంపుకు గురవుతుందని, అదే ఒక మీటర్ దాకా నీళ్లు వస్తే డెబ్బై శాతం మునిగిపోతుంది, ఇది చాలా ఇబ్బందికరమైన పరిస్థితి.

బీసీజీ చాలా detailed report ఇచ్చారు, గత ప్రభుత్వం చెప్పింది year on year growth 10% increased, ప్రస్తుతం లక్ష మంది జనాభా ఉంటే వచ్చే సంవత్సరానికి లక్ష పదివేల మంది అవుతారని, ఆ పై సంవత్సరానికి లక్ష ఇరవై ఒక్క వేల మంది పెరుగుతారని లెక్కలేశారు. గత ప్రభుత్వం ఇచ్చిన గణాంకాల ప్రకారం As per the Master Plan, Amaravati is expected to reach population up to 1.5 to 2million and GDP of 80,000 to 1,20,000 by 2040. ఇప్పటికీ కొన్ని లక్షల జనాభా ఇక్కడ ఉండాల్సింది ఇంతవరకు లక్షా పదివేలు మాత్రమే ఇక్కడ ఉన్నారని రిపోర్ట్ చెబుతోంది. మాస్టర్ ప్లాన్ ప్రకారం ఇప్పటివరకు 1.25 మిలియన్స్ నుంచి రెండు మిలియన్స్ అంటే ఇరవై లక్షల మంది 2040 సంవత్సరానికి ఉండాలని, ఐదవ సంవత్సరానికి లక్షా పదివేల జనాభా మాత్రమే ఉన్నారని, అది అసాధ్యమని చెబుతున్నారు. రిపోర్ట్‌ను ఇన్‌ట్రికేట్‌గా, చాలా వివరంగా ఇచ్చారు. ఒక sample survey కూడా చేశారు. Temporary Secretariat gate దగ్గర మూడు వారాలు ఉండి సచివాలయం లోపలికి ఎంతమంది వస్తున్నారని సర్వే చేశారు. లక్ష మందిలో ఎవరు ఏయో పనులకు వచ్చారో వెరిఫై చేస్తే, స్థానిక సంస్థలకు సంబంధించి 35,000 మంది, డిపార్ట్‌మెంట్లకు సంబంధించి 26,000 మంది, పరిశ్రమలకు సంబంధించి 22,000 మంది, వ్యవసాయానికి సంబంధించి 8,000 మంది, విద్యకు సంబంధించి 8,000 మంది, టూరిజానికి సంబంధించి 3,000 మంది వచ్చారని తేలింది. Grievance and redressal కు ఎక్కువ శాతం ప్రజలు వచ్చారు. స్థానికంగా పిటీషన్స్ పెడితే అక్కడ పనులు కాకపోతే అటువంటి వారు 52 శాతం మంది వస్తున్నారు, 25 శాతం మంది రిలీఫ్ ఫండ్లకు ఇతర పనులకు, ఇరవై శాతం మంది మాత్రం ఎదో రెకమెండేషన్స్ కోసం వస్తున్నారని రిపోర్ట్

ఇచ్చారు. ఒక లక్ష మందిలో ఎంత శాతం మంది ఎటువంటి పనులకు సచివాలయానికి వస్తున్నారో చాలా స్పష్టంగా చెప్పారు. వందమందిని తీసుకుంటే అందులో యాభై శాతం మంది గ్రామాల్లో, మండలాల్లో, జిల్లాల్లో పనులు కాకుంటే సచివాలయానికి వస్తున్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఏమి ఆలోచించిందంటే ప్రజలు కష్టపడి, ఖర్చులు పెట్టుకొని ఇంత దూరం ఎందుకు రావడం, రిడ్రెసల్‌ను జిల్లా స్థాయిలో వికేంద్రీకరణ ద్వారా పెట్టాలని అనుకుంది. ఏదిఏమైనా మొత్తం సారాంశం ఏమంటే ఎటువంటి విషయాలు చూసినా కూడా రాష్ట్రం వికేంద్రీకరణ వైపు చూపుతుంది తప్ప కేంద్రీకరణ వైపు చూపడం లేదు.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బట్టి రాష్ట్ర అభివృద్ధి ఆధారపడి ఉంటుంది, దానిని ఒకసారి గమనిస్తే, దక్షిణ భారతదేశంలో ఏ రాష్ట్రంతో పోల్చినా మన రాష్ట్రం వెనుకబడి ఉంది. గత ఐదు సంవత్సరాల్లో వ్యవసాయంపై మన ఆదారం పెరిగింది తప్ప తరగలేదని మనం గమనించాలి.

2014-15లో రూ.13,776 కోట్లు, 2015-16లో రూ.7,000 చిల్లర కోట్లు, 2016-17లో రూ.17,000 కోట్లు, 2018-19లో రూ.11,900 కోట్లు రెవెన్యూ లోటు ఉంది, అంటే గత ఐదు సంవత్సరాల్లో ఇంచుమించు రూ.66,000 కోట్లు రెవెన్యూ లోటు వచ్చింది, మొత్తం లోటు రూ.1,40,000 కోట్లు ఉంది. కట్టాల్సిన అప్పు దాదాపు రూ.3 లక్షల కోట్లు ఉంది. ఇంత అప్పులు ఉంటే మనం గొప్ప నగరం ఎలా నిర్మించగలుగుతామో ఒకసారి ఆలోచించాలి.

అలాగే డిస్కమ్‌ల పరిస్థితులు చూస్తే **Southern Power Distribution Company, Eastern Power Distribution Company** లకు దాదాపు రూ.20,000 కోట్లు బకాయిలు ఉన్నాయి. ఇన్ని అప్పులు ఉంటే గొప్ప నగరం నిర్మించడానికి మనం సాహసం చేయగలమా? ఒకవేళ ఆ అప్పు తేగలమా? అప్పు తెచ్చి ఉన్న అప్పులను తీర్చగలమా? అప్పు ఇస్తారా? ఇవన్నీ కూడా ప్రశ్నార్థకంగా ఉండిపోయిన విషయాలు.

వ్యవసాయంలో ఇంచుమించు 35 శాతం నుంచి 40 శాతం దాటే పరిస్థితి ఉంది.సర్వీసెస్‌లలో బాగా వెనుకబడి ఉన్నాం. ఇవన్నీ చూస్తుంటే గొప్ప నగర నిర్మాణం నిర్మించడం కరెక్టా అనేది చాలా జాగ్రత్తగా ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే మనం వంద సంవత్సరాల చరిత్ర, వివిధ అంశాలు, ఎన్నో ఇబ్బందికరమైన వివిధ పరిస్థితులను చూశాం.

అమరావతి అనే ప్లాన్‌ను తేటతెల్లంగా చూసినట్లైతే నిజంగా బాధ కలుగుతుంది. అమరావతిలో భూములను ఏవిధంగా సేకరించారో చూస్తే ఎంతో ఆశ్చర్యకరంగా ఉంటుంది. దీనిని చెప్పాలంటే చాలా సమయం పడుతుంది.

మ.12.10

అసలు ఇక్కడ భూమి, భూసేకరణ గురించి చెప్పడానికి చాలా సమయం పడుతుంది. నేను వాటర్ తాగి చెబుతాను. (సభలో నవ్వులు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): మీరు(ఆర్థిక శాఖామంత్రిగారినుద్దేశించి) నీళ్లు తాగితే పర్వాలేదు. మమ్మల్ని నీళ్లు తాగించకండి.

(ప్రతిపక్షనాయకుడు ఇంకా నీళ్లు చాలా త్రాగాలి అని అన్నారు)

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH): ఇంత వినూత్నమైన ఆలోచనలు ఎలా వచ్చాయా అని మాకు ఆశ్చర్యమేస్తోంది. అసలు రాజధాని ఇక్కడ పెట్టాలనే ప్లాన్ చూస్తే, **chronology of events** చూస్తే 2014లో ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్నాం. ఒక పని నిజంగా మంచి హృదయంతో, మంచి ఆలోచనతో చేసి పొరపాటున దారి తప్పితే, ఇబ్బంది కలిగితే, అర్థం చేసుకోవచ్చు, ఇది మానవులకు సహజం. కానీ మొట్టమొదటి నుంచి ప్లాన్ వేసి, స్కెచ్ వేసి ఆ ప్లాన్ ద్వారా స్కెచ్ ద్వారా మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న 13జిల్లాలు నష్టపోయేటట్లు ఒక సంవత్సరం నష్టం కాదు భావితరాలు పర్మినెంట్‌గా నష్టపోయేటట్లు చేశారు. అసలు ప్రతిపక్షసభ్యులు మొదట ఏం చేశారంటే, ఇక్కడ కట్టబోతున్నాం, గుంటూరు అని తరువాత నూజివీడు అని, ఎక్కడెక్కడ పెట్టుబడి పెట్టే వాళ్లందరూ అక్కడకు వెళ్లి శబ్దం లేకుండా భూములు కొని సేకరించారు. 2014 జూన్ నుంచి 2014 డిసెంబర్ 31వరకు ఆరు నెలలు డిసెంబర్ 31 తరువాత అమరావతి ప్రాంతంలో రాజధాని వస్తుందని చెప్పారు. ఈ ఆరు నెలల ప్రాంతంలో ఏమి చేశారని చూసినట్లయితే దాదాపు గుంటూరు జిల్లా, కృష్ణా జిల్లా కలిపి 4070ఎకరాలని తేలింది, ఇంకా ఎంత ఉందో? ఈ 4070ఎకరాల్లో ఎవరెవరూ కొన్నారనే వివరాలు నేను ఒక్కొక్కటి చదివి వినిపిస్తాను.

(తెలుగుదేశం పార్టీ ఉపనేత శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు యాక్షన్ తీసుకోమని చెప్పాం కదా! అని అన్నారు)

(అధికార పక్ష సభ్యులు యాక్షన్ తీసుకుంటారని అన్నారు)

నాకు డౌట్ ఏంటంటే, వాళ్లలో(టిడిపి పార్టీనుద్దేశించి) కూడా చాలా మందికి ఐడియా లేదు. 4070 ఎకరాల్లో ఎవరెవ్వరూ ఉన్నారని చూస్తే, గౌరవ ప్రతిపక్ష నాయకులు అప్పటి ముఖ్యమంత్రి గారు ఇది ఇన్‌సైడర్ ట్రేడింగ్‌తోపాటు **breach of oath of secrecy** అంటే మనం ఒక బాధ్యత తీసుకున్నప్పుడు, మనకు తెలిసిన విషయం ఎవరికి చెప్పము అని ప్రమాణం తీసుకుంటాం. పూర్వకాలంలో ముఖ్యమంత్రి అనే వ్యక్తి తన పిల్లలకు కూడా **breach of oath** అవుతుందని, ఎవరికీ చెప్పేవాళ్లు కాదు. భూములు ఎవరెవరు కొన్నారనే వివరాలు నేను చెబుతాను. నారా చంద్రబాబునాయుడు గారు 14.22ఎకరాలు

కంతేరు గ్రామం తాడికొండ మండలంలో కొన్నారు. హెరిటేజ్ ఫుడ్స్ పేరుతో రిజిస్ట్రేషన్ చేసిన తేది 07.07.2014లో నాలుగు డాక్యుమెంట్లు, 27/3బి, 28/2ఎ, తేది 09.08.2014లో ఐదు డాక్యుమెంట్లు, మళ్లీ జూలై 2014లో మూడు డాక్యుమెంట్లు, మొత్తం 12 డాక్యుమెంట్ల ద్వారా కంతేరు గ్రామం, తాడికొండ మండలం సర్వే నెంబర్ 27/3బి మరియు 28/2ఎ 1ఎకరా15సెంట్లు కొన్నారు. సర్వే నెంబర్ 56లో 1ఎకరా 11సెంట్లు, 62/2బిలో రెండు ఎకరాలు కొన్నారు, సర్వే నెంబర్. 63/1లో 0.45ఎకరాలు కొన్నారు, సర్వే నెంబర్ 56లో 1.11 ఎకరాలు, 63/2బిలో 1.35 ఎకరాలు కొన్నారు, సర్వే నెంబర్.56లో 2.2ఎకరాలు 63/1లో 0.98ఎకరాలు, 27/3ఎలో ఒక్క ఎకరా,63/1లో 0.5ఎకరాలు, 63 /1 ఒక్క ఎకరా, మొత్తం కలిపి 14.22 ఎకరాలు కొన్నారు. ప్రభుత్వం జూన్‌లో ఏర్పాటైంది. చంద్రబాబునాయుడుగారు జూన్ 8వ తారీఖున ప్రమాణ స్వీకారం చేశారు. డిసెంబర్ 31న ఈ ప్రాంతంలో రాజధాని అని నోటిఫై చేశారు. భూములు కొన్న వివరాలు తేది 07.07.2014లో నాలుగు బిట్లు, 09.08.2014లో ఐదు బిట్లు, మళ్లీ జూలై 2014లో మూడు బిట్లు మొత్తం 14.2ఎకరాలు కొన్నారు.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి (SRI GORANTLA BUTCHAIAH CHOWDARY): (మైకు లేకుండా) అధ్యక్షా, హెరిటేజ్‌కు సంబంధించి రాష్ట్రంలో ఎక్కడెక్కడ భూములు కొన్నారో లిస్ట్ ఇచ్చారు చూసుకోండి.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH): లంకా దినకర్ వారి పార్టీలో ముఖ్యమైన వ్యక్తి. లంకా దినకర్ వారి అధికార ప్రతినిధి. లంకా దినకర్ తుళ్లూరులో భూములు కొన్నారు. వారు అమెరికా నుంచి వచ్చారు. వారు ఛార్టెడ్ అకౌంటెంట్‌గా చేశారు. వారు చాలా పాపులర్ ఫిగర్. తాడికొండ మండలం తుళ్లూరు గ్రామంలో సర్వే నెంబర్.488లో కొన్నారు, సర్వే నెంబర్. 2/బి1లో కొన్నారు. ఇంకా చాలా ముఖ్యమైనవి చెప్తాను.

7Hills Logistic Systems Private Limited పేరుపైన వేమూరి రవికుమార్ ప్రసాద్ నేరుగా పేరుతో కొన్ని భూములు, వారి బ్రదర్ పేరుతో కొన్ని భూములు కొన్నారు. వారు కొనుగోలు చేసిన తేది 21.11.2014 అంటే రాజధాని అనౌన్స్ చేయకముందు, వారు ప్రమాణ స్వీకారం చేసిన తరవాత, సర్వే నెంబర్ 71/1ఎలో ఒకఎకరా, తొమ్మిది సెంట్లు కొన్నారు, సర్వే నెంబర్ 97లో ఒక ఎకరా 49సెంట్లు, సర్వే నెంబర్ 79/3లో ఒక ఎకరా, సర్వే నెంబర్ 231/2ఎ, 2/32లో 3ఎకరాలు 13 సెంట్లు, సర్వే నెంబర్ 114లో రెండు ఎకరాల 14సెంట్లు, సర్వే నెంబర్ 111,114లలో ఒక ఎకరా, సర్వే నెంబర్ 263 లో ఒక ఎకరా 98 సెంట్లు కొన్నారు. వేమూరి ప్రసాద్ పేరుతో పెదఓగిరాల మండలం, వణకూరులోని సర్వే నెంబర్ 340/7, 383/9లలో మూడు చోట్ల కొన్నారు. ఇవిగాక, టిడిపి పార్టీకి ముఖ్యమైన వ్యక్తి మాజీ మంత్రివర్యులు శ్రీమతి పరిటాల సునీతమ్మగారు. అమరావతి రిజిస్ట్రేషన్ ఆఫీసులోని రికార్డుల ప్రకారం, ధరణికోట మండలం, అమరావతిలో సర్వేనెంబర్ 38/1నందు పిటర్

ఇన్‌ఫ్రా అవెన్యూస్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీలో డైరక్టర్లుగా ఉన్న శ్రీమతి పరిటాల సునీతమ్మ గారి కొడుకు సిద్దార్థ గారు, వారి అల్లుడు 2014 ఆగస్టు నెలలో ఆరుసార్లు, నవంబర్ నెలలో రెండుసార్లు కొన్నారు. అమరావతి మండలం, ధరణికోట గ్రామం, పిఆర్ ఇన్‌ఫ్రా అవెన్యూస్ ప్రైవేటు లిమిటెడ్ పేరిట ఒక ఎకరం, బలుసుపాడులో 88 సెంట్లు, మరలా పెదకూరపాడు మండలంలోని బలుసుపాడులో 24 సెంట్లు, మరలా బలుసుపాడులో, పిఆర్ ఇన్‌ఫ్రా పేరుతో 88సెంట్లు, నెమలికల్లులో వారి బంధువు వడ్లమూడి మౌనిక ఒక ఎకరం కొన్నారు. ధరణికోటలో వడ్లమూడి శ్రీ హర్ష వారి అల్లుడు, తుళ్లూరు వడ్లమూడి సుధాశారద శ్రీహర్ష గారి తల్లి కొన్నారు.

వారి దగ్గర(తెలుగుదేశం పార్టీ నుద్దేశించి) బ్రహ్మాండమైన ల్యాండ్ బ్యాంక్ ఉంది. శ్రీ జివిఎస్ ఆంజనేయులు గారికి సంబంధించిన భూవివరాలు మూడు నాలుగు పేజీలు ఉన్నాయి. ఇది చదవడానికి చాలా సమయం పడుతుంది. (సభలో నవ్వులు) మాజీ ఎమ్మెల్యే శ్రీ జివిఎస్ ఆంజనేయులు గారి కూతురు గొనుగుంట్ల లక్ష్మి సౌజన్య తేది 10.10.2014న మూడు సార్లు కొన్నారు. వెలగపూడి, ఐనవోలు, నేలపాడు, మందడం, వెంకటపాలెం, కొండమరాజపాలెం, హరిచంద్రాపురంలలో కొనుగోలు చేశారు. ఆ తరువాత జివిఎస్ ఆంజనేయులు గారి తండ్రి గొనుగుంట్ల రామాంజనేయులు పేరు పైన సుమారు 40ఎకరాలపైనే భూములు కొన్నారు.

మ.12.20

ఎకరా రూ.10కోట్లుపైన అని వాళ్లే చెబుతున్నారు. మొత్తం 4070 ఎకరాలు. ఎకరాకి రూ.10కోట్లు చొప్పున మొత్తం రూ40 వేల కోట్ల స్కామ్. వాళ్లు ఇచ్చిన మాస్టర్ ప్లాన్ ప్రకారం నా లెక్క ప్రకారం అది తొందర్లో ఎకరా రూ.20కోట్లు అవుతుంది.

(షేమ్, షేమ్ అని అధికారపార్టీసభ్యులు అన్నారు)

గౌరవ ప్రతిపక్షనాయకులు ఉన్న గెస్ట్‌హౌస్ యజమాని లింగమనేని రమేష్ గారు. ఆయన మంగళగిరి, కాజాలో తేది 21-07-2014న లింగమనేని ఇన్‌ఫోసిటీ ప్రైవేట్ లిమిటెడ్ పేరు మీద సర్వే నెం.368/B, మంగళగిరిలో సర్వే నెం.219/2 లో జూలైలో కొన్నారు. మనకు కనపడుతున్నది దాదాపు 80 ఎకరాలు. ఇక మనకి కనపడనది ఎంత ఉందో? ఒక పక్క ఎయిర్ కోస్తా వాళ్లదే. కొన్ని రోజులు ఫ్లైయిన్ నడిచింది. వాళ్ల రాజకీయ, ఆర్థిక పరిస్థితి బాగోలేదు కానీ ఆ సమయంలో ఎకరాలు, ఎకరాలు కొనుక్కుంటున్నారు. ఇది బినామీ అని అర్థం అవుతుంది. ఒక పక్క ఆర్థిక పరిస్థితి బాగోలేదు కానీ ఎకరాలు, ఎకరాలు కొనుక్కుంటున్నారు అంటే బినామీనే కదా. ఎవరికి బినామీ ఉంటారు. దీనికి పెద్ద మేధావులు కూడా అవసరం లేదు. ఐదో తరగతి పిల్లవాడిని అడిగినా కూడా చెబుతాడు.

నాకు తెలిసి టీడీపీ పాత ఎమ్మెల్యేలు చాలామంది ఏమనుకుంటుంటారంటే వీళ్లు 1500 ఎకరాలు కొనుక్కున్నారు మాకు చెప్పలేదే అని బాధ పడుతుంటారు అని నేను అనుకుంటున్నాను.

పిఏసీ చైర్మన్ పయ్యావుల కేశవ్‌గారు పయ్యావుల విక్రమ్‌సింహా పేరు మీద అక్టోబర్ 13, 2014న అయినవోలులో సర్వే నెం.48/3లో 3, నవంబరు,2014న సర్వే నెం 49/3 లో కొనుగోలు చేశారు. ఇంతమందికి ఎక్కడనుంచి వస్తాయి?

(పయ్యావుల కేశవ్ గారు మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని కోరారు)

ఇంకా ముఖ్యమైన సభ్యులు ఉన్నారు. ధూళిపాళ్ల నరేంద్ర. మధ్యలో కంభంపాటి స్వాతి. కంభంపాటి రామ్మోహన్‌రావుగారి కూతురు. జూలై, 30, జూలై 14 వ తేదీలలో నంబూరు, పెదకాకాని, కృష్ణాయపాలెం, మంగళగిరి. పుట్టా మహేష్‌యాదవ్ అంటే పుట్టా సుధాకర్ యాదవ్‌గారు అంటే మన మాజీ ఫైనాన్స్ మినిస్టర్ గారి వియ్యంకుడు. ఆయన ఎక్స్ టిటిడి చైర్మన్. జూన్‌లో తాడికొండలో కొన్నారు. సర్వే నెంలు 93/ B, 15/Bలలో కొనుగోలు చేశారు. పేర్లు చూస్తే వీళ్లు కంప్లీట్‌గా ఎంతమంది... ఎక్కువపేజీలు ఉన్నది లింగమనేని. ధూళిపాళ్ల నరేంద్ర మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల వీర వైష్ణవి 13 అక్టోబర్, 2014

(వాళ్ల అమ్మాయి తెల్లరేషన్‌కార్డ్ హోల్డర్ అని అధికారపక్షసభ్యులు శ్రీ కొట్టు సత్యనారాయణ అన్నారు)

అయినవోలు, తుళ్లూరు లలో కొనుగోలు చేశారు. అసలు నాకు తెలియక అడుగుతా విజయవాడ, గుంటురులోని వారికి ఎవరికైనా గానీ మందడం అనే ఊరు ఉందని తెలుసా? మందడం, వెంకటాయపాలెం, ఉద్ధండరాయునిపాలెం ఉందని ఇంత లోపలికి ఇక్కడ వ్యవసాయం చేసుకునే రైతుల దగ్గరకి వచ్చి జూన్,జూలై, ఆగస్టు నెలల్లో కొనుక్కున్నారంటే వాళ్లకి తెలియంది ఎలా కొంటారు? గుంటూరుకు, విజయవాడకు 30-40కి.మీల దూరం ఉంది. నాకు తెలిసి మంగళగిరి దాటి లోపలికి రైతులు, ఊళ్లలో ఉండే వాళ్లు తప్ప ఎవరు వచ్చి ఉంటారు? వీళ్లందరూ ఇంత జాగ్రత్తగా......... ఇవికాక బినామీలు ఉన్నారు. అంటే వేరే వాళ్ల పేర్ల మీద కొన్నారు. దీంట్లో ఎవరెవరు ఉన్నారంటే ముఖ్యంగా, ప్రధానంగా కనపడేది నారాయణగారు. ఎందుకంటే ఆవుల మునిశంకర్, రాపూరి సాంబశివరావుగారు, శ్రీ పొట్టూరి ప్రమీల, కొత్తపు వరుణకుమారి వీళ్లు బినామీలు. కొమ్మలపాటి శ్రీధర్‌గారు మాజీ శాసనసభ్యులు. ఆయనకు ఇక్కడ బ్రహ్మాండమైన ల్యాండ్ బ్యాంక్ ఉంది. కొమ్మలపాటి శ్రీధర్ గారు అక్టోబర్ 7, 2014లో. రిజిస్ట్రేషన్ ఆఫీసు నల్లపాడు విలేజ్ నేమ్ పోతూరు, పిచుకలపాలెంలో కొన్నారు. దాని తరవాత వేమూరి రవికుమార్ ప్రసాద్. ఆయన నారా లోకేష్ గారి బినామీ. ఈ విషయం ఎవరిని అడిగినా, డైరక్ట్‌గా సబ్‌రిజిస్ట్రార్‌ని వెళ్లి అడిగినా చెబుతారు. Without any hesitation చెబుతారు. వాళ్ల ల్యాండ్ దాదాపు వందల ఎకరాలలో ఉంది. ఇక్కడ కనపడేది 62 ఎకరాలు. ఆ తరవాత దివంగత కోడెల శివప్రసాద్‌గారు శశి ఇన్‌ఫ్రా పేరు మీద 17 ఎకరాలు కొన్నారు. అనంతపురంలో ఉండే పల్లెరఘునాథ్‌రెడ్డికి మందడం అనే ఊరు ఉందని ఎలా తెలుసు? పల్లె రఘునాథ్‌రెడ్డిగారు, పయ్యావుల కేశవ్‌గారు ఉండేది అనంతపురంలో ఇక్కడ మందడం, ఉద్ధండరాయనిపాలెం, వెంకటాయపాలెంకి వచ్చి భూములు కొన్నారంటే ఎట్లా తెలుస్తుంది? మురళీమోహన్‌గారు వచ్చి యార్లగడ్డ రవికిరణ్ పేరు మీద,

యార్లగడ్డ గీతాంజలి, యార్లగడ్డ నిఖిలాదిత్య మీద జయభేరి ప్రాపర్టీస్. జివి ఆంజనేయులు గారికి, బుచ్చయ్యచౌదరిగారికి, జాన్సీలక్ష్మీ గారికి బ్రహ్మాండమైన ల్యాండు బ్యాంకు ఉంది.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి (SRI GORANTLA BUTCHAIAH CHOWDARY) (మైకు లేకుండా): నేను సవాలు విసురుతున్నా. (బుగ్గన రాజేంద్రనాథ్ ఉద్దేశించి) నేను కొన్న డాక్యుమెంట్ చెప్పు. దమ్ముంటే రా. నాకు బినామీలు ఉన్నారని దమ్ముంటే వచ్చి రుజువు చెయ్యి. నేను వెంటనే రాజీనామా చేసి వెళ్లిపోతాను. దమ్ముంటే రా. నువ్వు రుజువు చేస్తావా? నీకు *** లేదు.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH) : ఆ తరవాత మూడవది ల్యాండ్ బౌండరీలు మార్చారు. బౌండరీలు ఎట్లా మార్చారంటే మొదట 2014-2015లో సుర్భానా జురాంగ్ అనే సింగపూర్ కంపెనీ వాళ్లకి ఇచ్చి జూలై 2015లో 3091 చ.కి.మీలకు ప్లాన్ వేశారు. 2016సంవత్సరానికి వచ్చేసరికి 2017 కి.మీలకు తగ్గించారు. ఎందుకు తగ్గించారంటే రూ..53వేలకు అంటే ఈ తగ్గించిన బిట్ ఏదైతే ఉందో.............

(ప్రతిపక్షసభ్యులు శ్రీ గోరంట్ల బుచ్చయ్యచౌదరి సార్ నా పేరు మెన్షన్ చేశారు. నాకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి అని గౌరవ సభాపతి స్థానం వద్దకు దూసుకువచ్చారు)

అయిపోయిన తరవాత మాట్లాడుదురు గానీ..

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER) : బుచ్చయ్యచౌదరిగారు మీకు అవకాశం ఇస్తాను కూర్చోండి. మీరు పదండి.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH) : అధ్యక్షా ఇక్కడ మేము బినామీ ట్రాన్సాక్షన్ గురించి మాట్లాడుతున్నాము. వాళ్లకి కావలసిన వాళ్లమీద ఉన్నాయని చెబుతున్నాం.

(ప్రతిపక్షసభ్యులచే తీవ్ర అంతరాయం)

ఈ 2017 చ.కి.మీల తగ్గించుకున్న తరవాత ఆ బిట్‌ను ల్యాండ్ పూలింగ్‌కు ఇవ్వకుండా.....

(నా పేరున ల్యాండ్ ఉందని ప్రూవ్ చేయండి నేను రాజీనామా చేస్తాను అని ప్రతిపక్షసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి అన్నారు)

అన్ని స్వీకరిస్తాం.

(ప్రతిపక్షసభ్యులచే తీవ్ర అంతరాయం కొనసాగింపు)

*** Expunged as ordered by the Chair

మ.12.30

అధ్యక్షా, నేను చెబుతున్నది బినామీ లావాదేవీల గురించి. అవి బినామీ ట్రాన్సాక్షన్స్ అవునా, కాదా అనేవి తరవాత విచారణలో తేలుతాయి. నా పేరు మీద భూమి లేదని ఎవరైనా చెబుతారు. వేరే వాళ్ల పేరుమీద పెట్టుకున్నారని నేను చెబుతున్నాను. భూసమీకరణలో ఇచ్చినవారికి ఎకరాకు వెయ్యి గజాల నివాస స్థలం, 450, 250 గజాల వాణిజ్య స్థలం వస్తుంది. కానీ వారు కొన్ని భూమి భూసమీకరణలోకి రాకుండా పూర్తిగా భూమి మిగిలేలా కొన్నారు. రింగ్ రోడ్డును కూడా వారికి అనుకూలంగా, వారు కొన్న భూములకు పక్కగా వెళుతుంది. రింగ్ రోడ్డుకు, వారి భూమికి మధ్యలో ఎవరూ ఉండకుండా వారి భూముల పక్కనే రింగ్ రోడ్డు వచ్చేలా ప్లాన్ చేసి కొన్నారు. హెరిటేజ్ కోసం కొన్న భూముల పక్కనే రింగ్ రోడ్డు వెళ్తుంది. ఇవి గాక వారు చేసిన మరో పెద్ద అంశమేమంటే లంక భూములు, ప్రభుత్వ పోరంబోకు భూములను ఇష్టారాజ్యంగా తీసుకొన్నారు. లేని లంక భూములను, పోరంబోకు భూములను, ప్రభుత్వ భూములను తీసుకొన్నట్లుగా చూపించి ప్లాట్లు తీసుకున్నారు. అనంతవరం గ్రామంలో 2.96ఎకరాల ప్రభుత్వం భూమిని భూసమీకరణకు ఇచ్చినట్లుగా చూపించి ప్లాట్లు తీసుకున్నారు. ఐనవోలు గ్రామంలో 2.96ఎకరాల పిఓటి కేటగిరీలో ఉన్న భూమిని చూపించి ప్లాట్లు తీసుకుదన్నారు. బోరుపాలెం, కె.ఆర్.పాలెం గ్రామంలో 6.46 ఎకరాలు, లింగాయపాలెంలో 153 ఎకరాల ప్రభుత్వ భూమికి ప్లాట్లు తీసుకున్నారు. నేలపాడు గ్రామంలో ఇదే పరిస్థితి. పిచ్చుకలపాలంలో తొమ్మిది ఎకరాలు, శాఖమూరులో మూడు ఎకరాలు, వెలగపూడి గ్రామంలో మూడెకరాల చెరువుకు కూడా ప్లాట్లు తీసుకున్నారు. వారు చాలా విన్నూత్నమైన పథకాలు సృష్టించారు.

అదే విధంగా అసైన్డ్ భూమిని వీరు కొనేందుకు వెళ్లారు. అది కొనుగోలుకు వీలులేనందున అసైనీలు తిరిగి మా భూమిని మాకు ఇవ్వమని కోరితే వాటిని తిరిగి ఇవ్వకుండా మరలా జీవోలు జారీచేసి ఆ భూములను శివాయి జమేదారీ భూములని చెప్పారు. వాస్తవంగా వ్యవసాయంచేసేవారు శివాయి జమేదారీలు అవుతారు. కానీ కొత్తగా భూములు కొన్నవారు శివాయి జమేదారీలు అవుతారా? అందుకు రెవెన్యూ చట్టంలో ఎక్కడైనా వీలుందా? శివాయి జమేదారీ కింద తప్పడు డిక్లరేషన్ చేసి దానిద్వారా వారు తీసుకున్న భూములు సుమారుగా 289ఎకరాలు. అబ్జెక్షనబుల్ ప్రభుత్వ భూములు అంటే చెరువులు చూపించి కూడా ప్లాట్లు ఇచ్చారు. బినామీ ట్రాన్సాక్షన్స్ చూస్తే చాలా గొప్ప పేర్లు బయటికి వస్తున్నాయి. సుజనా చౌదరిగారిది బినామీ ప్రాపర్టీ. అప్పటి అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్‌గారు 2014 జూన్ నుంచి డిసెంబర్‌వరకు వారి పేరు మీద, కంచికచర్లకు చెందిన ఇద్దరు అన్నదమ్ములు కృష్ణమూర్తి, శ్రీనివాసరాజు పేర్ల మీద ఇక్కడ భూములు కొని తిరిగి వారినుంచి భూములు కొన్నారు. ఈ విధంగా అన్యాయంగా భూములు కొని అమరావతి చాలా ప్రాశస్త్యమైనదని చెబుతారు.

నిజంగా 13 జిల్లాల అభివృద్ధి కోసం, అభ్యున్నతికోసం ఒకటి రెండు తప్పులు జరిగితే సమర్థించవలసిందే. కానీ వ్యాపార దృక్పథంతో ఇన్ని విధాలుగా చేశారు. లంకభూములు, ప్రభుత్వ

భూములు, పోరంబోకు భూములను వదలిపెట్టకుండా చివరకు ఎస్సీల భూములను కూడా వదలకుండా మీరు మాకు భూములు అమ్మకపోతే మీ భూమి సేకరణలో పోతుందని వారిని బెదిరించి వారినుంచి భూములు కొన్నారు. మంగళగిరి సబ్‌రిజిస్ట్రార్ ఆ భూమి అసైన్డ్ భూమి కాబట్టి రిజిస్ట్రేషన్ చేయనని రెండున్నర సంవత్సరాలు నాన్చితే చివరకు ఎస్సీలు మా భూమి తిరిగి మాకివ్వమని అడిగే లోపు ప్లాటింగ్ చేశారు. అమాయకులను బెదిరించడంతోబాటు ల్యాండ్ పూలింగ్‌కు వెళ్లిన తరవాత ఆ భూములను కొనడానికి ఒప్పందం చేసుకోవడం, తరవాత వారు తమ భూమిని తిరిగి ఇవ్వమని కోరినా ఇవ్వకుండా ఉండడం, ఆ తరవాత ఆ భూమిని కొన్నవారు భూసమీకరణకు ఇవ్వడం, ఆ తరవాత జీవోల ద్వారా రైట్‌ఫుల్‌గా చేసుకున్నారు. జీవో నం.585, 570 ద్వారా 300ఎకరాలకు పైగా భూములు కొని పూలింగ్‌కు ఇచ్చినవారి పేర్లు కూడా గత సభలో చెప్పాను. కొల్లి శివరాం, గుమ్మడి సురేశ్, బులుసు శ్రీనివాసరావులు లోకేశ్ బాబు గారికి బినామీలని అందరికీ తెలుసు. ఏ సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసుకు వెళ్లినా చెబుతారు. నిమ్మగడ్డ శాంతకుమారి, కాసిరెడ్డి పేరయ్య, ధూళిపాళ్ల పద్మావతి, ధూళిపాళ్ల సృజన, లక్ష్మీశెట్టి సుజాత, చిక్కాల విజయసారథి, చల్లా వెంకట హనుమంత విజయకుమార్, యాగంటి శ్రీకాంత్, పరుచూరి ప్రభాకరరావు, యల్లమట్టి ప్రసాదకుమార్, అంబటి సీతారాం, గొట్టిముక్కల వెంకట విజయహరి, వర్మ, పరుచూరి వెంకయ్య, యల్లమట్టి ప్రసాద్, గోగినేని సురేశ్, బడే ఆంజనేయులు, కొండయ్య, విజయ్, కాట్రగడ్డ చంద్రశేఖర్‌రావు, పొట్లూరి జయతి, లక్ష్మీశెట్టి సూర్యనారాయణ, పోలవరపు సోమశేఖర్, పోలూరి సుమంత్‌రావు, వెల్లంకి శ్రీనివాస్, లక్కాకుల పద్మ, జొన్నవోలు వెంకటేశ్వరరావు, బోయినపల్లి వెంకట నరసింహారావు, అంబటి సీతారామ్, మద్దినేని నవీన, మైనేని వీరాభాయ్, కోటి కృష్ణ దొరబాబు, పాలూరి సోమనాథరావు, పులి యోహన్, లక్కాకుల హరిబాబు, గాడిపర్తి శ్రీనివాసరావు, కేశబోయిన రమణప్రసాద్, ధూళిపాళ్ల వెంకటశివ పానకాలరావు, బులుసు వెంకటరావు, బొద్దులూరి సరళకుమారి, నిడదవోలు సాయిమేఘన, కోనేరు కుటుంబరావు, ధూళిపాళ్ల ఉమాదేవి, వెన్నంటి శ్రీకాంత్, సర్దార్ పాషా, కత్తి కృష్ణ, పిడకల శ్యాంసన్, మోటూరి రవిచంద్ర, పులివర్తి, దండమూడి, మేకా శ్యాంబాబు, ఇరిగినేని, తుమ్మల, రామినేని శ్రీనివాసరావులు 340ఎకరాలు కొన్నారు. కేవలం వారు, వారికి సంబంధించినవారు పెట్టుకొని దానిద్వారా చేసుకొన్నారని ఇంత స్పష్టంగా నిర్ధారణ అయినది. కానీ వారు ఈ ప్రాంతం గురించి, ఇక్కడ రైతుల గురించి వారు చెబుతుంటారు.

ఈ ప్రాంతంలోని 28వేల మందికి పైగా రైతులు 34వేల ఎకరాలకు పైగా కాంట్రిబ్యూట్ చేస్తే వారిలో 14వేల మంది ఇప్పటికే అమ్ముకున్నారు. ప్లాట్లలో కూడా ఎనిమిదివేల అమ్మకాలు జరిగాయి. దీనిని రియల్ ఎస్టేట్ వ్యాపారం అంటారా, రాజధాని నిర్మాణం అంటారా? ఇంత అన్యాయమైన పరిస్థితిలో పరిపాలన చేసినా అంతటితో ఆగలేదు. తర్వాత భూకేటాయింపులు చూస్తే వారిష్టం వచ్చినట్లు ఒక పాలసీ, పద్ధతి లేకుండా చేశారు. 2016 నుంచి 2019వరకు 125 సంస్థలకు 1646 ఎకరాలిచ్చారు. ఏడు కేంద్ర ప్రభుత్వ సంస్థలకు 69ఎకరాలు, 34 కేంద ప్రభుత్వ రంగ సంస్థలకు 180ఎకరాలు,

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సంస్థలకు ఏడెకరాలు, 12 రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలకు 87ఎకరాలు, 66 ప్రైవేట్ సంస్థలకు 1300ఎకరాలు, ప్రభుత్వ రంగసంస్థలకు, ప్రైవేట్‌వారికి ఏవిధంగా ఇచ్చారో ఒకసారి చూద్దాం.

మ.12.40

డిపార్ట్‌మెంట్ ఆఫ్ పోస్ట్సకి 5.50 ఎకరాలను ఒక ఎకరా కోటి రూపాయల చొప్పున 60 సంవత్సరాలకి లీజుకిచ్చారు. అంటే వారికి పూర్తిగా ఇచ్చేయలేదు. లీజుకి మాత్రమే ఇచ్చారు. ఇండియన్ నేవీకి ఎకరా కోటి రూపాయల చొప్పున 15 ఎకరాలు 60 సంవత్సరాలు లీజుకిచ్చారు. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (BIS) కి 30 సెంట్లను ఎకరా కోటి రూపాయల లెక్కన 60 సంవత్సరాలు లీజుకిచ్చారు. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (CAG) కి ఎకరా కోటి రూపాయల చొప్పున 17 ఎకరాలను 60 సంవత్సరాలు లీజుకిచ్చారు. సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (CBI) కి ఎకరా కోటి రూపాయల చొప్పున 3 ఎకరాల 50 సెంట్లు 60 సంవత్సరాలు లీజుకిచ్చారు. ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ (IGNOU) కి 80 సెంట్లు అంటే ఎకరా కోటి రూపాయల లెక్కన 60 సంవత్సరాలు లీజుకిచ్చారు. ఇండియన్ మెట్రలాజికల్ డిపార్ట్‌మెంటు (IMD) ఎకరా కోటి రూపాయల లెక్కన ఒక ఎకరాను 60 సంవత్సరాలు లీజుకిచ్చారు. Ministry of External Affairs for Videsi Bhavan కి రెండు ఎకరాలు ఎకరా కోటి రూపాయల చొప్పున 60 సంవత్సరాలు లీజుకిచ్చారు. ఇండియన్ ఆర్మీకి ఎకరా కోటి రూపాయల చొప్పున నాలుగు ఎకరాలు 60 సంవత్సరాలు లీజుకిచ్చారు. Railtel Corporationకి 60 సెంట్లను ఎకరా నాలుగు కోట్ల రూపాయల లెక్కన 60 సంవత్సరాలు లీజుకిచ్చారు. Zoological survey of India కి రెండెకరాలు ఎకరా కోటి రూపాయల చొప్పున లీజుకిచ్చారు. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్‌కి ఏడున్నర ఎకరాలు ఎకరా కోటి రూపాయల చొప్పున లీజుకిచ్చారు. International Centre for alternative dispute resolution కు ఒక ఎకరాను కోటి రూపాయల చొప్పున లీజుకిచ్చారు.

సెంట్రల్ గవర్నమెంటు పిఎస్‌యూలకి సంబంధించి స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాకు 3 ఎకరాల 30 సెంట్లు ఎకరా రూ.4 కోట్లు చొప్పున సేల్‌కి ఇచ్చారు. నేషనల్ బ్యాంక్ ఆఫ్ అగ్రికల్చర్ (NABARD) కు ఎకరా రెండు కోట్ల రూపాయల చొప్పున 4 ఎకరాల 30 సెంట్లు ఇచ్చారు. ఫుడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా (FCI) కి ఎకరా నాలుగు కోట్ల రూపాయల చొప్పున 1 ఎకరా 10 సెంట్లు ఇచ్చారు. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పోరేషన్ (LIC) కి ముప్పాతిక ఎకరాను ఎకరా నాలుగు కోట్ల రూపాయల లెక్కన ఇచ్చారు. ఆంధ్రా బ్యాంకుకు రెండున్నర ఎకరాలను ఎకరా నాలుగు కోట్ల రూపాయల చొప్పున ఇచ్చారు. ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్‌కి 40 సెంట్లను నాలుగు కోట్ల రూపాయల లెక్కన ఇచ్చారు. న్యూ ఇండియా అస్యూరెన్స్‌కి ఎకరా నాలుగు కోట్ల రూపాయల లెక్కన ఒక ఎకరా 93 సెంట్లను ఇచ్చారు. సిండికేట్ బ్యాంకుకు 1 ఎకరా 30 సెంట్లను ఎకరా నాలుగు కోట్ల రూపాయల లెక్కన ఇచ్చారు. హిందుస్తాన్ పెట్రోలియమ్ కార్పోరేషన్ (HPCL) కి అర ఎకరా, ఎకరా నాలుగు కోట్ల రూపాయల లెక్కన,

రైల్ ఇండియా టెక్నికల్ రైట్స్‌కి ఎకరా నాలుగు కోట్ల రూపాయల చొప్పున ఒక ఎకరా ఇచ్చారు. యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఎకరా నాలుగు కోట్ల రూపాయల చొప్పున 1.57 ఎకరాలు ఇచ్చారు. భారత్ పెట్రోలియమ్ కార్పోరేషన్‌కు 1.55 ఎకరాలను నాలుగు కోట్ల రూపాయల చొప్పున, ఇండియన్ బ్యాంకుకు ఎకరా నాలుగు కోట్ల రూపాయల చొప్పున 1.50 ఎకరాలను ఇచ్చారు. హడ్కో రీజనల్ ఆఫీసుకు ఎకరా నాలుగు కోట్ల రూపాయల చొప్పున ఒక ఎకరాను ఇచ్చారు. విజయా బ్యాంకుకు ఎకరా నాలుగు కోట్ల రూపాయల చొప్పున 1.55 ఎకరాలను, కెనరా బ్యాంకుకు నాలుగు కోట్ల రూపాయల చొప్పున అర్థ ఎకరాను, గెయిల్ ఇండియా లిమిటెడ్‌కు నాలుగు కోట్ల రూపాయల చొప్పున ఒక ఎకరాను ఇచ్చారు.

అధ్యక్షా మనం గమనించింది ప్రభుత్వ సంస్థలకు కూడా ఎకరా నాలుగు కోట్ల రూపాయల చొప్పున భూమిని ఇచ్చారు. లేదా ఎకరా కోటి రూపాయల చొప్పున ఇచ్చి 60 సంవత్సరాలకు లీజుకిచ్చారు. ఇప్పుడు ప్రైవేటు సంస్థలకు ఏ విధంగా ఇచ్చారో ఒకసారి చూద్దాము. VIT, AP కి 200 ఎకరాలను ఎకరా రూ.50 లక్షల చొప్పున ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వానికేమో 1.53 ఎకరాలు, 1.62 ఎకరాలు, 1.09 ఎకరాలు, ఎకరా రూ.4 కోట్ల చొప్పున ఇచ్చారు. కేంద్రానికి సంబంధించిన పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్స్‌కు ఎకరా కోటి రూపాయల చొప్పున భూమిని బదిలీ చేయకుండా 60 సంవత్సరాలు లీజుకిచ్చారు. కానీ SRM యూనివర్సిటీకి 200 ఎకరాలను ఎకరా రూ.50 లక్షల చొప్పున భూమిని బదిలీ చేశారు. అమృత యూనివర్సిటీకి ఎకరా రూ.50 లక్షల చొప్పున 200 ఎకరాలు ఇచ్చారు. ఇండో యుకె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్తుకి 150 ఎకరాలను ఎకరా రూ.50 లక్షల చొప్పున ఇచ్చారు. బ్యాంకులకు నాలుగు కోట్ల రూపాయలేమిటి, ఇండియన్ ఆర్మీకి, నేవీకి 60 సంవత్సరాలు లీజుకి ఎకరా కోటి రూపాయల చొప్పున ఇవ్వడమేమిటి వీళ్లకు ఎకరా రూ.50 లక్షల చొప్పున 200 ఎకరాలు ఇవ్వడమేమిటి నాకర్థం కాలేదు. బిఆర్‌ఎస్ మెడిసిటీ హెల్తుకు 100 ఎకరాలను ఎకరా రూ.50 లక్షల చొప్పున ఇచ్చారు.

(మెడిసిటీ సుజనా చౌదరి గారిది అని అధికార పక్ష సభ్యులు శ్రీ చెవిరెడ్డి భాస్కరరెడ్డి అన్నారు)

అధ్యక్షా, ఈ విధంగా చెబితే ఛాలెంజ్ ఛాలెంజ్ అంటారు. ఇది అందరికీ తెలిసిన ఛాలెంజ్. ఏమైనా అంటే ఛాలెంజ్ అంటారు. అధ్యక్షా, ఒకసారి చూడండి. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాకు 3.30 ఎకరాలను ఎకరా నాలుగు కోట్ల రూపాయల చొప్పున ఇవ్వగా, అమృత యూనివర్సిటీకి 200 ఎకరాలు ఎకరా రూ.50 లక్షల చొప్పున ఇచ్చారు. ఇది ఎంత అన్యాయం? దేశం కోసం పోరాడే ఇండియన్ నేవీకి మాత్రం నేరుగా అమ్మలేదు. ఎకరా కోటి రూపాయల చొప్పున 60 సంవత్సరాలు లీజుకిచ్చారు. నచ్చిన వాళ్లందరికీ outright sale 200 ఎకరాలు, 100 ఎకరాలు, 150 ఎకరాలు ఎకరా రూ.50 లక్షల చొప్పున ఇచ్చారు. అధ్యక్షా, ఇవన్నీ చేసి ఇక్కడ ఏదో ఇబ్బంది జరుగుతోందని చెబుతున్నారు. నచ్చిన వాళ్లకు పిపిపి మోడల్‌లో స్టార్ హోటళ్లకు, కన్వెన్షన్లు కూడా ఇచ్చారు. వరుణ్ హాస్పిటాలిటీ ప్రైవేటు లిమిటెడ్‌కు 4 ఎకరాలు ఎకరా కోటిన్నర రూపాయల చొప్పున ఇచ్చారు. ఇండియన్ నేవీకి 60 సంవత్సరాలు లీజుకి

ఎకరా కోటి రూపాయల చొప్పున భూమిని కూడా బేరం చేసి 1.53 ఎకరాలు ఇచ్చారు. మహాలక్ష్మి ఇన్‌ఫ్రా వెంచర్స్ నాలుగు ఎకరాలు, ఎకరా కోటిన్నర రూపాయల చొప్పున ఇచ్చారు. ఇంద్రాయణి హోటల్స్‌కు నాలుగు ఎకరాలు, ఎకరా కోటిన్నర రూపాయల చొప్పున ఇచ్చారు. నచ్చిన వాళ్లందరికీ హోటల్స్‌కు ఇచ్చారు. ఇవి చాలక కన్వెన్షన్ సెంటర్లకు ఇచ్చారు. అమరావతి కన్వెన్షన్ సెంటర్‌కు ఇచ్చారు. డెవలపర్ మాత్రం మరలా వరుణ్ హాస్పిటాలిటీకే ఇచ్చారు. దీనిని lease-cum-revenue share కి ఇచ్చారు. అమరావతి మెరీనా డెవలపర్ (కోస్తా మెరీన్)కు 8.34 ఎకరాలను lease-cum-reserve గా ఇచ్చారు. Fortune Murali Resort Hotel కి lease-cum-revenue share గా ఇచ్చారు. ఈ విధంగా విచ్చలవిడిగా ఎవరిదో సొమ్ము ఎవరో తిన్నారన్నట్లు ఎకరారెకరాలు తేవడము, భూమిని ఎవరికీ అర్థం కాకుండా కొనుక్కోవడము, లంక భూములను కొనుక్కోవడము, లంక భూములు స్వాహా, గవర్నమెంటు భూములు స్వాహా యజ్ఞంలో నెయ్యి పోస్తే స్వాహా అయినట్లుగా మొత్తం స్వాహా చేశారు. నచ్చిన వాళ్లకు ఎకరా రూ.50 లక్షల చొప్పున, ఇండియన్ నేవీకి ఎకరా కోటి రూపాయల చొప్పున, బ్యాంకులకు మాత్రం రూ.4 కోట్ల లెక్కన ఇచ్చారు. ఇన్ని రకాల అవకతవకలున్నాయి. ఇన్ని రకాల ఇబ్బందులున్నాయి. వీళ్లకే దేశభక్తి ఉన్నట్లుగా మాట్లాడుతున్నారు. అధ్యక్షా, అసైన్డు భూములను ఏ విధంగా అయితే కొన్నారో పాపం ఎస్సీ, ఎస్టీలకు ఏ విధంగా అన్యాయం జరిగిందో అర్ధమవుతోంది.

మ.12.50

ఇవన్నీ చూసిన తర్వాత ఒకటి అర్థమవుతోంది. చాలా దురదృష్టకరమైన పరిస్థితుల్లో ఈ రాష్ట్రం ఉంది. ఈ దురదృష్టకరమైన పరిస్థితులకు కారణమైన స్కాములను చూసినప్పుడు ఒక్కొక్కసారి భయమేస్తుంది. ఈవిధంగా చేసుకుంటూపోతే ఒక ప్రక్కనేమో ప్యారిస్‌ని కడతామంటారు, భూములన్నీ వాళ్లే తీసుకున్నారు, ఇష్టానుసారం భూములను ఇచ్చేస్తారు, ఇష్టానుసారం భూములను తీసుకుంటారు, అసలు దానికొక రూలు, రెగ్యులేషన్, చట్టం, ధర్మము, నీతి, నియమం, న్యాయం ఏమి లేకుండా పోయింది. ఏదేమైనప్పటికీ మనం ఒక్కటి గమనించాలి. రాష్ట్రంలో వెనుకబడిన జిల్లాలు చాలా ఉన్నాయి, ఏ ఏ జిల్లాలు ఎట్లా ఉన్నాయనేది మనం చూశాము. మనకొకటి అర్థమవుతోంది. ఎందుకంటే వాళ్లు ఇచ్చిన ఫైనాన్షియల్ కమిట్‌మెంట్స్‌ని చూస్తే ఆశ్చర్యమేస్తోంది. లక్షా 9 వేల కోట్ల రూపాయలతో ఏదో కడతారట, ఇంతవరకు రూ.5 వేల కోట్లను మాత్రమే ఖర్చు పెట్టారు. దాంట్లో బ్యాలెన్స్‌లు పెట్టారు. మొత్తం అప్పు చేస్తామంటారు. రాష్ట్రాన్నంతా అప్పులపాలు చేస్తామంటారు. మొదట్లో గౌరవ ప్రతిపక్ష నాయకుడు మాట్లాడుతూ నాలుగైదు లక్షల కోట్లు ఖర్చవుతుంది రాజధాని కట్టాలంటే అన్నారు. నాలుగైదు లక్షల కోట్లు అవుతుందా లేదా బీసీజీ వాళ్లు చెప్పినట్లు పదివేల మందికి కలిపి రూ.3500 కోట్లు గానీ ఇంకా ఎక్కువ కూడా అవుతుంది. ఏ విధంగా చేస్తారంటే మొత్తం అప్పు చేస్తామంటారు. అంటే రాష్ట్రంలో ఉన్న 13 జిల్లాలు అప్పు చేయాలి. వాళ్లందరూ అప్పు కట్టాలి. ఆ విధంగా అప్పు కట్టడం వలన మనం ఈ ప్రాంతాన్ని మాత్రమే అభివృద్ధి చేయాలి. ఆ ప్రాంతాన్ని అభివృద్ధి చేసినా మంచిదే సంతోషమే కానీ ఆ ప్రాంతం కూడా కాదు, ఇది కేవలం వాళ్లు మాత్రమే అభివృద్ధి చెందాలని

మొత్తం భూమినంతా వాళ్ల చేతుల్లో పెట్టుకున్నారు. ఫైనాన్స్ పరంగా చూస్తే యాభైవేల కోట్లు అన్నారు. ఎక్కడి నుంచి తెస్తారంటే హడ్కో నుంచి రూ.7500 కోట్లు, వరల్డ్ బ్యాంక్ నుంచి రూ.3200 కోట్లు, వరల్డ్ బ్యాంక్-2 నుంచి రూ.3100 కోట్లు తెస్తామని చెప్పారు. వరల్డ్ బ్యాంక్ వాళ్లు చూస్తే నాయనా మీదంతా చాలా గందరగోళంగా ఉంది మాకొద్దని వాళ్లు వెళ్లిపోయారు. హడ్కో నుంచి మళ్లీ రూ.12 వేల కోట్లు, బాండ్ల ద్వారా రూ.2వేల కోట్లు మొత్తం అప్పులమయం. ఈ అప్పుల మయంలో నుంచి ఖర్చు పెట్టి మొత్తం అప్పుల ఊబిలోకి రాష్ట్రాన్ని తీసుకుపోయి, పోనీ ఇంత అప్పు చేసి, ఆ అప్పును రాష్ట్ర ప్రజలంతా కట్టాలంటే ఎవరి కోసం కట్టాలి? దీని ప్రకారం చూస్తే మొత్తం వీళ్ల దగ్గర ఉన్న ఇరవై ముప్పై మంది కొన్నట్లున్నారు. ఎందుకంటే 28 వేల మంది రైతుల్లో 14 వేల మంది రైతులు అమ్ముకున్నారంటే ఎవరికి అమ్మారు? మనకే 4వేల ఎకరాలు కనబడుతోంది. ఇంకా ఎంతుందో తెలియదు. అంటే రాష్ట్రమంతా కలిసి అప్పు చేసి, ఆ అప్పుతో వీళ్లకు సంబంధించిన ఇరవైముప్పై మందిని మాత్రమే ధనవంతులను చేయాలంటే ఇది భావ్యమా అధ్యక్షా? ఇది చాలా ఇబ్బందికరమైన పరిస్థితి. ఎందుకంటే మిగిలిన రాష్ట్రం గురించి కూడా మనం చూడాలి కదా?

(అధికార పక్ష సభ్యులు ప్రతిపక్ష పార్టీని ఉద్దేశించి షేమ్.. షేమ్ అన్నారు)

మిగతా రాష్ట్రాన్ని చూసినట్లయితే, అసలు రాయలసీమ పరిస్థితిని చూసినట్లయితే 1952-53 ప్రాంతంలో అప్పుడు వచ్చిన కరవులను చూసినట్లయితే, ఎంత దుర్భరమైన పరిస్థితుల్లో ప్రజలు ఉన్నారనేది అర్థమవుతుంది. ఇప్పటికీ కప్పలకు పెళ్లిళ్లు చేయడం, గాడిదలను ఊరేగిస్తూ వానలు కురవాలని దేవుడికి మ్రొక్కుకోవడం ఇలాంటి దుర్భరమైన పరిస్థితుల్లో ఉన్నాము. అసలు అక్కడ సంభవించిన కరువుల పేర్లను చూసినట్లయితే – డొక్కల కరవు, పెద్ద కరవు, దాతు కరవు, దూడ కరవు, వలస కరవు, ముష్టి కరవు, ఇటువంటి కరవుల కాలంలో 1952-53 ప్రాంతంలో అప్పటి ప్రధానమంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ అనంతపురం ప్రాంతానికి వచ్చి ఏడ్చారట. పెద్ద పెద్ద భూస్వాములకు కనీసం గంజికి కూడా అవకాశం లేదే అని ఏడ్చి, నేను చేయగలిగింది చేస్తానని గంజి కేంద్రాలను ఏర్పాటు చేయమని ఆదేశాలిచ్చిన కాలాన్ని మనం గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఆ తర్వాత రాజస్థాన్‌లో జయ్‌శల్మీర్ తర్వాత చాలా తక్కువ వర్షపాతం ఉన్న ప్రాంతం మన అనంతపురం అన్నది ఒక్కసారి మనం గుర్తు పెట్టుకోవాలి. శ్రీబాగ్ ఒడంబడిక గానీ, ఉత్తరకోస్తాను గమనించినట్లయితే అసలు వాస్తవానికి ఏ ప్రాంతానికి పోయినా లేబర్ ఎక్కడ నుంచి వచ్చారంటే విజయనగరం, శ్రీకాకుళం పేర్లను చెబుతారు. అక్కడి నుంచి పాపం ఎందుకు వస్తారంటే, బ్రతుకుదెరువుకు అవకాశం లేక, ఉపాధి లేక, కష్టపడి పని చేద్దామంటే అవకాశాలు లేక వలస వెళుతుంటారు. చివరకు చేపలు పట్టే వాళ్లు కూడా శ్రీకాకుళం ప్రాంతం వాళ్లు ఎక్కువగా ఉంటారు. తమరి (గౌరవ సభాపతిని ఉద్దేశించి) సొంత జిల్లా గురించి ప్రత్యేకంగా నేను చెప్పాల్సిన అవసరం లేదు. ఎక్కడ శ్రీకాకుళం ఎక్కడ పాకిస్తాన్ అధ్యక్షా.. పాకిస్తాన్ వరకు పోయి అక్కడ పట్టుబడ్డారంటే ఎంత బాధాకరం. మన రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రిగారు జోక్యం చేసుకుని వాళ్లను విడిపించారంటే ఎక్కడి నుంచి ఎక్కడికి పోయినట్లు. ఏదేమైనా మనం ఒక్క విషయాన్ని

గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉంది. ఈ రాష్ట్రంలో అందరం కలిసిమెలిసి ఉండాల్సిన అవసరం ఉంది. అల్లూరి సీతారామరాజు గారి వంటి మహనీయులు వచ్చిన ప్రాంతం మీ ప్రాంతం అధ్యక్షా. కొర్ర మల్లయ్య గారు, అల్లూరి సీతారామరాజు గారు నివసించిన ప్రాంతం మీది. అటువంటి పరిస్థితుల్లో నుంచి ఈరోజు ఒకప్రక్క ఉద్దానం, మరోప్రక్క త్రాగేందుకు నీళ్ల లేని పరిస్థితులు అక్కడ ఉన్నాయి. మత్స్యకారులకు ఇబ్బందులు ఉన్నాయి. ఉపాధి లేదు. ఇంకా ఘోరమైన పరిస్థితులు పూర్తిగా మనస్సు కరిగిపోయే పరిస్థితులు కూడా ఉన్నాయి. బాంబే ప్రాంతంలో నడుస్తున్న ఒక వ్యభిచార గృహంలో కొంత మంది ఆడపిల్లలు పాపం పసిపిల్లలు, పట్టుబడి ఎక్కడమ్మా ఏది మీ ఊరని అడిగితే మాది అనంతపురం-కడప బార్డర్ కదిరి ప్రాంతం నుంచి వచ్చామని వాళ్లు చెప్పారంటే, ఎంత దారుణమైన పరిస్థితుల్లో మన రాయలసీమ ఉందో ఒక్కసారి గమనించాల్సిన అవసరం ఉంది. ఏదేమైనా మనం కలిసిమెలసి ప్రయాణం చేయాల్సిన అవసరం ఉంది. ఒక్కటైతే ఖచ్చితంగా చెప్పగలము. ఎట్టిపరిస్థితుల్లో కూడా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలనే ఆలోచన ఈ ప్రభుత్వానికి లేదని తెలియజేస్తున్నాను. ఏవైతే తప్పులు జరిగాయో ఆ తప్పులను, గత అయిదు సంవత్సరాల్లో జరిగిన తప్పుల గురించి ఈ ప్రభుత్వం మాట్లాడటం లేదు. మొత్తం గత శతాబ్దంలో, గత వంద సంవత్సరాలలో ఏవైతే తప్పులు జరిగాయో ఆ తప్పులను లెక్కేసుకుని సరిదిద్దుతూ, రాబోయే రెండుమూడొందల సంవత్సరాలలో కూడా ఈ రాష్ట్రం కలిసికట్టుగా ప్రతి ఒక్కళ్లు సంతోషంగా సుఖశాంతులతో సమానత్వంతో జీవించాలని ఈ ప్రభుత్వం పాటుపడుతోంది. గత ప్రభుత్వం చెప్పాచేయకుండా హైదరాబాద్ నుంచి ఇక్కడికి వచ్చేసింది. ఎందుకు వచ్చారని ఎవరైనా అడిగారా? అడగలేదు. ఆ రోజు మాత్రం పాపం అందరూ సపోర్టు చేశారు. ఏదేమైనా అందరం ఒకటేనని, ఇక్కడికి వచ్చిన తర్వాత వాళ్లకు కావాల్సిన ప్రతి పనిని చేసుకున్నారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా టెంపరరీ బిల్డింగులు కట్టుకున్నారు, టెంపరరీ రోడ్లు వేసుకున్నారు, అయిదు సంవత్సరాలపాటు అందర్నీ కరకట్ట మీదనే తిప్పినారు. ఎవరన్నా ఏదైనా సమస్య ఉందని చెప్పారా? ఇప్పుడు మనం చెప్పే ఏవైతే ప్రాంతాలు ఉన్నాయో, మూడు ప్రాంతాలను సమానత్వంతో ఇక్కడ ఒక లెజిస్లేటివ్ క్యాపిటల్ – రాయలసీమలో జ్యుడిషియల్ క్యాపిటల్– విశాఖపట్నంలో ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ అంటే ఎందుకు అంత భయపడుతున్నారు? విశాఖపట్నం ఏమైనా అరణ్య ప్రాంతమా? ఎంత అన్యాయంగా మాట్లాడుతున్నారు. అంత మంచి నగరానికి అభివృద్ధి రానివ్వండి. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, ఉత్తరకోస్తా ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. అందరం కలిసికట్టుగా ఉండాలని మనం తాపత్రయపడుతుంటే ఈరోజు వాళ్లకు సంబంధించిన పేపర్లో విశాఖపట్నం ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారు, నక్సలైట్లు ఉన్నారని రాస్తారు. అది ఎంత అన్యాయం. అంటే దీనికి ఎండ్ లేదా? ఇంత అన్యాయమైన మాటలు మాట్లడటం చాలా దారుణం. నిజం చెప్పాలంటే అయిదు సంవత్సరాల తర్వాత ఇప్పటికీ మనం బయటకు పోతే భోజనం సౌకర్యం ఇక్కడ లేదు. హైకోర్టు దగ్గరకు పోతే ఈరోజుకి అక్కడి క్యాంటీన్‌లో టీ సరిగ్గా దొరకదు. ఏదేమైనా రామారావుగారు అప్పుడు తాలుకా వ్యవస్థ నుంచి మండల వ్యవస్థను తీసుకొస్తే అందరం అప్రిషియేట్ చేశాము. ఈరోజు ఈ ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రిగారి సారథ్యంలో మనం గ్రామ సచివాలయం వరకు

తీసుకుపోతున్నామంటే పై నుంచి అధికార వికేంద్రీకరణ జరుగుతోంది. అందుకనే తెలుగు భాష గురించి మనం సగర్వంగా చెప్పుకోవాలి. శ్రీకృష్ణదేవరాయలు గారు ఏమన్నారు? మనకున్న రాజుల్లో గొప్ప రాజు ఏమంటారంటే "తెలుగదేలయన్న దేశంబు తెలుగు ఏను తెలుగువల్లభుండ, తెలుగొకండ ఎల్లనృపులు గొలువ ఎరుగవే బాసాడి, దేశభాషలందు తెలుగులెస్స" అని అన్నాడు, అంటే నేను తెలుగురాజును, ఇది తెలుగు ప్రాంతము, మొత్తం అందరికంటే తెలుగు వారు మంచివారని శ్రీకృష్ణదేవరాయలు చెప్పిన విషయాన్ని మనం గుర్తు పెట్టుకుని ఈరోజు మనం తెలుగువారమందరం కలిసిమెలిసి ఉంటూ భవిష్యత్తులో ఎటువంటి సమస్యలు లేకుండా ముందుకు సాగాలని, ఇటువంటి స్కాములు లేకుండా, సింగిల్ రోడ్లలో రావడం లేకుండా కొంత బ్రాడ్ మైండ్‌తో ముందుకెళదాము. ఏదేమైనా ఇంకొక చిన్న కథ కూడా నాకు గుర్తుకొస్తుంది. హనుమంతుడు లంకకు పోయినప్పుడు ప్రక్కవాళ్లు ఆయన్ని అడిగారట. తిధి నక్షత్రం ఏమైనా చూశావా నాయనా అని అడిగితే, నేను తిధి నక్షత్రం అవన్నీ ఏమి చూడలేదు, నేను కేవలం శ్రీ రామనామ స్మరణ చేసుకుంటూ వచ్చాను అదే నా ధైర్యమని చెప్పాడట. అదే విధంగా ఈ ప్రభుత్వం గానీ మన ముఖ్యమంత్రిగారు గానీ ఏ తిధి నక్షత్రం చూడకుండా ప్యూర్లీ ప్రజా నామ స్మరణ చేసుకుంటూ ముందుకుపోతున్నామని తెలియజేస్తూ ఈ బిల్లును సభ్యులందరు, గౌరవ ప్రతిపక్ష సభ్యులు కూడా సంతోషంతో సమర్ధించాలని, ఎందుకంటే ఆ ప్రాంతం నుంచి వచ్చిన గౌరవ సభ్యులు అచ్చెన్నాయుడు గారు కూడా పాపం ఆయన ముఖంలో మాత్రం లోపల ఉత్తరాంధ్ర మీద అభిమానం ఉంది కానీ బయటకు చెప్పలేకపోతున్నారు. కాబట్టి వాళ్లందరు ముందుకొచ్చి గౌరవ సభ్యులు బుచ్చయ్య చౌదరి గారికి కూడా ఒకటో రెండో ఉంటుంటాయి, బినామి క్రింద వచ్చినప్పుడు అట్లా వస్తుంటాయి, టెన్షన్ పడకుండా అన్ని జాగ్రత్తగా చూస్తామని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మ.1.00

MR.SPEAKER: I shall now request the Minister for Municipal Administration & Urban Development to move the motion for taking into consideration of the Andhra Pradesh Capital Region Development Authority Repeal Bill, 2020.

SRI BOTCHA SATYANARAYANA (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT): Sir, I beg to move:

"That the Andhra Pradesh Capital Region Development Authority Repeal Bill, 2020 be taken into consideration".

MR.SPEAKER: Motion moved. Now Minister shall explain the Salient features of the Bill.

(ప్రతిపక్షసభ్యులు శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి గారు వారి స్థానం వదిలి పోడియం వద్దకు వచ్చి స్పీకర్ సార్, వాళ్లు నా మీద ఆరోపణలు చేశారు, నేను సమాధానం చెప్పుకోవాలి కదా! అవకాశం ఇవ్వండి. నా మీద బురద చల్లారు, ఆ బురద కడుక్కోవాలి కదా, నాకు అవకాశం ఇవ్వండి అని అన్నారు)

MR.SPEAKER: I will give you an opportunity, Butchaiah Chowdary garu............ మంత్రి గారు మోషన్ మూవ్ చేసిన తరవాత మీకు అవకాశం ఇస్తాను. మీరు మాట్లాడండి. అవకాశం తప్పకుండా ఇస్తాను.

(ప్రతిపక్ష సభ్యులు శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి గారు పోడియం వద్ద నిల్చొని మరల మాట్లాడుతూ, స్పీకర్ సార్, I want to clarify it అని అన్నారు)

మినిస్టర్ గారూ, మీరు మాట్లాడండి.

శ్రీ బొత్స సత్యనారాయణ (SRI BOTCHA SATYANARAYANA): అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ చట్టం, 2014ను రద్దుచేయుటకు మరియు అందుకు సంబంధించిన మరియు ఆనుషంగికమైన విషయములను నిబంధించుటకైన బిల్లు ఏదైతే ఉందో దాన్ని పరిగణనలోకి తీసుకోమని కోరుతున్నాను. అందుకు సంబంధించి రెండు, మూడు విషయాలను చెప్పదలిచాను. ఈ బిల్లును సభ ముందుకు ఎందుకు తీసుకురావల్సి వచ్చింది, సి.ఆర్డీఏను రద్దు చేయవల్సిన ఆవశ్యకత ఎందుకు వచ్చింది అనే విషయాన్ని చెప్పదలిచాను.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): బుచ్చయ్య చౌదరి గారూ, మీకు అవకాశం ఇస్తానన్నాను కదా, అప్పుడు క్లారిఫై చేయండి. దయచేసి కూర్చోండి. మంత్రి గారు మోషన్ మువ్ చేస్తున్నారు, వారు మోషన్ మువ్ చేసిన తరవాత మీకు మాట్లాడే అవకాశం ఇస్తాను. దయచేసి కూర్చోండి.

(శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి గారు పోడియం వద్ద నిల్చొని సభలో ఉన్న సభ్యుడి మీద ఆరోపణ చేసినప్పుడు క్లారిఫై చేయడానికి ఆ సభ్యుడికి అవకాశం ఇవ్వాలి సార్, సబ్జెక్ట్ దాటి ముందుకు పోయిన తరవాత అవకాశం ఇచ్చినా ప్రయోజనం ఉండదు, మీరు next agenda కు వెళ్తున్నారు సార్. అవకాశం ఇవ్వండి. నా మీద బురద చల్లారు, ఆ బురద కడుక్కోవాలి సార్. అవకాశం ఇవ్వండి అని అన్నారు)

ఇది next agenda కాదండీ. This is also one of the subjects. మంత్రి గారు మోషన్ మూవ్ చేసిన తరవాత మీకు అవకాశం ఇస్తాను. మాట్లాడండి. దయచేసి కూర్చోండి. మీకు అవకాశం ఇస్తానని చెప్పిన తరవాత కచ్చితంగా మీకు అవకాశం ఇస్తాను. వెళ్లి కూర్చోండి.

(శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి గారు పోడియం వద్ద నిల్చొని I want to clarify, Sir, అవకాశం ఇవ్వండి. క్లారిఫై చేస్తానంటే ప్రభుత్వానికి పిరికి తనమా, ***ప్రభుత్వం, *** ప్రభుత్వం, *** ప్రభుత్వం, నా *** నొక్కుతున్నారు అని అంటూ నినాదాలు చేస్తూ సభా కార్యక్రమానికి అంతరాయం కల్గించసాగారు)

*** Expunged as ordered by the Chair

దయచేసి మీరు కూర్చోండి. మీకు అవకాశం ఇస్తాను. అప్పుడు మాట్లాడండి. I will give you chance. I will give you an opportunity, please sit down.

(శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి పోడియం వదిలి వారి స్థానానికి వెళ్లి కూర్చున్నారు)

మంత్రి గారూ, మీరు మాట్లాడండి.

శ్రీ బొత్స సత్యనారాయణ (SRI BOTCHA SATYANARAYANA): అధ్యక్షా, బిల్లులో పొందుపర్చినటువంటి అన్ని విషయాలను గౌరవ ఫైనాన్స్ మినిస్టర్ గారు కూలంకషంగా చెప్పడం జరిగింది. మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరవాత, భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడిన నేపథ్యంలో 1956లో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కూడా ఏర్పాటైంది. ఆనాటి గందరగోళ సంఘటనలలో ఒకటి మన రాష్ట్రమని కూడా చెప్పుకోవచ్చు. ఆ విధంగా ఏర్పాటు చేయబడిన రాష్ట్రం, 1969లో తెలంగాణా ఆందోళన, 1971లో జై ఆంధ్ర ఉద్యమం మరియు 21వ శతాబ్ది ప్రారంభంలో మరో తెలంగాణా ఆందోళనకు దారితీసిన సంఘటనలు రాష్ట్ర ప్రజలందరి ఆకాంక్షలను తీర్చలేదు. తదుపరి, ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని తెలంగాణా మరియు అవశిష్ట ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా విభజించడం ద్వారా ఉత్పన్నమైన సంఘటనలను, రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల ప్రజలందరినీ సాంస్కృతికంగా, మానసికంగా సంఘటితపరచడంలోనూ మరియు అభివృద్ధి ఫలాలను పంచడంలోనూ రాష్ట్రం విఫలమైందని తెలియజేశాయి. వాటినన్నింటినీ మనం పరిశీలించుకునే ముందు ఒక విషయం గుర్తించాల్సిన అవసరం ఉంది. ప్రాంతీయ అసమానతలు, ప్రాంతాలవారీగా ప్రజల అవసరాలు, వారి ఇబ్బందులు, వారికున్న సమస్యలను గత ప్రభుత్వాలు పరిష్కరించకపోవడం వల్ల, ప్రజల్లో గూడుకట్టుకున్న అనుమానాలను నివృత్తి చేయకపోవడమనేది జరిగింది. అందులో ఎవరికీ వేరే విధమైన అభిప్రాయం లేదు. అందులో భాగంగానే కొత్తగా ఏర్పాటైన మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి ఒక రాజధాని నిర్మాణం కోసమని గత ప్రభుత్వం ఒక చట్టాన్ని చేయడం జరిగింది. గత ప్రభుత్వ హయాంలో సి.ఆర్డీఏ చట్టాన్ని చేయడం జరిగింది. చట్టం చేయడం జరిగింది గానీ గత పాలకులు వహించిన నిర్లిప్తత, నిర్లక్ష్యం కారణంగా ప్రాంతీయ అసమానతలు ఏ మాత్రం తొలగిపోలేదు. చట్టాన్ని పకడ్బందీగా గత ప్రభుత్వం అమలుచేయలేదు. ప్రజల్లో గూడుకట్టుకుపోయిన మనోభావాలను తీర్చడానికి చేయవల్సిన ప్రయత్నాలు చేయకపోవడం ఒక కారణమైతే, పాలనా పరంగా ఒకే ప్రాంతంలో అన్నింటినీ ఏర్పాటుచేయడం వల్ల ఏదైతే మూడు ప్రాంతాలుగా విడి విడిగా ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధికి నోచుకోకపోవడం మరో కారణం. అటు రాయలసీమ ప్రాంతం, ఇటు ఉత్తర కోస్తా ప్రాంతం, కోస్తా జిల్లాలు ప్రాంతీయ అసమానతలతో గూడుకట్టుకున్నాయి. ఆయా ప్రాంతాల ప్రజల మనోభావాలను, అవసరాలను పరిగణనలోకి తీసుకోకుండా, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని కూడా బేరీజు వేసుకోకుండా గత ప్రభుత్వం అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందనే విషయం రాష్ట్ర ప్రజలందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ప్రజలకు ఒక ఆలోచన కూడా ఉంది. మన పరిస్థితి ఇంతేనా, మనం అభివృద్ధికి నోచుకోమా, జీవన ప్రమాణాలు పెరిగే అవకాశం లేదా అనే భావన ప్రజల్లో ఉంది. ఆర్థిక

పరిపుష్టి పెరగడానికి అవకాశం ఏ మేరకు ఉందనే ఆలోచన ప్రతి ఒక్కరిలో ఉంది. ఆ పరిస్థితి కనుచూపుమేరలో కానరాని పరిస్థితి ఉందనే భావన కూడా ప్రజల్లో నాటుకుపోయింది. అవన్నీ కూడగట్టుకున్న కారణంగానే మొన్న జరిగిన సాధారణ ఎన్నికల్లో మా జగన్మోహన్ రెడ్డి గారి నాయకత్వంలో వై.ఎస్.ఆర్.సి.పి. ప్రజల మన్ననలు పొందిన కారణంగా మా ప్రభుత్వం అధికారంలోకి రావడం జరిగింది. వాటినన్నింటినీ పరిగణనలోకి తీసుకున్న తరవాత, గత పాలకుల నిర్వాకాన్ని కూడా పరిగణనలోకి తీసుకున్న తరవాత రాష్ట్ర విభజన జరిగిన నేపథ్యంలో ఈ రాష్ట్రానికి రాజధాని నగరం ఎక్కడ ఉండాలనే విషయాన్ని పరిశీలించే నిమిత్తం ఆనాటి కేంద్ర ప్రభుత్వం శ్రీ శివరామకృష్ణన్ కమిటీని ఏర్పాటుచేయడం జరిగింది. ఇందాక పూర్తి వివరాలను మా ఫైనాన్స్ మినిస్టర్ గారు కూలంకషంగా సభకు వివరించడం జరిగింది. కానీ ఆ కమిటీ సిఫారసులను, కమిటీ పెద్దలు చేసిన సూచనలను ఏ మాత్రం, ఏ ఒక్కటి కూడా పరిగణనలోకి తీసుకోకుండా ఏకపక్ష నిర్ణయంతో ఆనాడు సభలో సంఖ్యాబలం ఉందనే కారణంగా ఇక్కడున్న ప్రాంతాన్ని రాజధానిగా గత ప్రభుత్వం గుర్తించింది. ఆ కోవలోనే సి.ఆర్డీఏను ఏర్పాటుచేయడం జరిగింది. తద్వారా జరిగిన అవకతవకల విషయంలో, ఆ ముసుగులో జరిగిన లోపాల విషయంలో క్షుణ్ణంగా ఈ రాష్ట్ర ప్రజానీకానికి గౌరవ ఆర్థిక శాఖ మంత్రి గారు తెలియజెప్పడం జరిగింది. ఈ నేపథ్యంలో అభివృద్ధి అంటే అన్ని ప్రాంతాల్లో జరగాలి, రాష్ట్రంలో ఉన్న పదమూడు జిల్లాల్లో అభివృద్ధి అనేది జరగాలి, ఆ అభివృద్ధి ఫలాలు రాష్ట్రంలోని ఐదు కోట్ల మందికి చెందాలి గానీ ఏ ఒక్క వర్గానికో, ఏ ఒక్క ప్రాంతానికో, ఏ ఒక్క సామాజిక వర్గానికో చెందకూడదనే అంశాలు కాకుండా అభివృద్ధి ఫలాలు ఐదు కోట్ల మందికి చెందాలనే ఒకే ఒక దృక్పథంతో ఈరోజున ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంది. అందుకు సంబంధించిన బిల్లును గౌరవ ఫైనాన్స్ మినిస్టర్ గారు సభ ముందు ప్రవేశపెట్టడం జరిగింది. దాన్ని సభ్యులు ఆమోదించవల్సిందిగా కూడా మీ ద్వారా వారు కోరడం జరిగింది. రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి చర్యలు తీసుకోవాలనే ప్రభుత్వ నిర్ణయం ప్రకారం సిఆర్డీఏ రద్దు విషయంలో ప్రభుత్వం ఒక కమిటీని కూడా ఏర్పాటుచేయడం జరిగింది. 24.12.2019న శ్రీ కె.టి.రవీంద్రన్ అధ్యక్షతన నిపుణుల కమిటీని ప్రభుత్వం ఏర్పాటుచేయడం జరిగింది. వారు పట్టణాభివృద్ధి నందు నిపుణులు. వారితో పాటు మరో నలుగురు సభ్యులుగా ఆ కమిటీలో ప్రభుత్వం నియమించడం జరిగింది. నిపుణుల కమిటీ నివేదికలను పురస్కరించుకుని ప్రభుత్వం బోస్టన్ కన్సెల్టెన్సీ గ్రూపు (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ వారికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కొరకు ఒక సమగ్రమైన అభివృద్ధి వ్యూహాన్ని ఏర్పాటు చేయడానికి మరియు ఒక వ్యూహాత్మక కార్యక్రమ నిర్వహణ మద్దతుకు ఒక రోడ్ మ్యాప్‌ను అభివృద్ధి చేయడానికై సదరు ప్రాజెక్టును అప్పగించడం జరిగింది. అంటే రాష్ట్రంలోని ఏయే ప్రాంతాలు ఏ రకంగా అభివృద్ధి చెందాలి, ఏయే ప్రాంతాల్లో ఏయే అంశాలపై దృష్టిసారించాలి, ఆయా ప్రాంతాల్లో అపరిష్కృతంగా ఉన్న సమస్యలేమిటి, ఆయా సమస్యలను ఏ విధంగా ప్రభుత్వం పరిష్కారం చేయాలనే విషయంలో ఒక కార్యాచరణ రూపొందించడానికి అవసరమైన బాధ్యతను బి.సి.జి. కి ప్రభుత్వం అప్పగించడం జరిగింది. ఆ రెండూ నివేదికలను ప్రభుత్వానికి సమర్పించడం జరిగింది. ఆ రెండు నివేదికలను ప్రభుత్వం క్షుణ్ణంగా పరిశీలన చేసి ఒక ప్రణాళికను రూపొందించాలనే ఉద్దేశంతో

ప్రభుత్వం మంత్రుల ఆధ్వర్యంలో ఒక హైపవర్ కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగింది. ఆ కమిటీలో మంత్రులతో పాటు ఉన్నతాధికారులు కూడా సభ్యులుగా ఉన్నారు. సి.ఎస్., డి.జి.పి. స్థాయి అధికారులు కూడా సభ్యులుగా హైపవర్ కమిటీలో భాగస్వాములుగా ఉన్నారు. హైపవర్ కమిటీ కూడా ఈనెల 17వ తారీఖున సిఫారసులను ప్రభుత్వానికి సమర్పించడం జరిగింది. గౌరవ ముఖ్యమంత్రి గారికి తుది నివేదికను హైపవర్ కమిటీ తరపున అందజేయడం జరిగింది. ఆ ప్రకారంగా చారిత్రాత్మక ఘట్టాలేవైతే ఉన్నాయో, ఏవైతే ప్రజల మనోభావాలున్నాయో అవి మరల పునరావృతం కాకుండా సమగ్రంగా రాష్ట్రాభివృద్ధి జరగాలి, ప్రజల మనోభావాలు దెబ్బతినకూడదనే ఒకే ఒక ధ్యేయంతో హైపవర్ కమిటీ ప్రభుత్వానికి కొన్ని సూచనలను కూడా చేయడం జరిగింది. ఆ ప్రకారంగానే రాష్ట్ర సమతుల్య అభివృద్ధితో పాటు అధికార వికేంద్రీకరణ జరగాలనే చర్యలతో పాటు సామాజిక, ఆర్థిక పురోగతి ఫలాలు అన్ని ప్రాంతాల్లోని ప్రజలకు అందించాలనేదే ప్రభుత్వ ఉద్దేశమని తెలియజేస్తున్నాను. ఆ కమిటీ క్షుణ్ణంగా పరిశీలన చేసిన తరవాత ప్రభుత్వానికి సిఫారసులు చేయడం జరిగింది. తద్వారా ఒక పరిష్కార మార్గం కనుగొనవచ్చనేదే ప్రభుత్వ ముఖ్యోద్దేశం. దానితో పాటు పరిమితమైన వనరులు, ఆర్థికపరమైన వత్తిడి వంటి వాటిపైన దృష్టిసారించి, ఆ వనరులన్నీ కేవలం ఒకే ప్రాంతానికి పరిమితం కాకుండా మొత్తం పదమూడు జిల్లాలకు అభివృద్ధి ఫలాలు అందాలనే విధంగా హైపవర్ కమిటీ ప్రభుత్వానికి సిఫారసులు చేయడం జరిగింది.

మ.1.10

దానితోపాటుగా పరిమిత వనరులు, ఆర్థిక వత్తిడులు, అందుబాటులో ఉన్న అవకాశాలన్నిటిని దృష్టిలో ఉంచుకుని వనరులన్నీ ఒకే ప్రాంతానికి పరిమితం కాకుండా 13 జిల్లాలకు అభివృద్ధి ఫలాలు అందాలని ఆ కమిటీ ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. ఆ ప్రకారం సీఆర్‌డీఏను రద్దు చేస్తూ అంటే సీఆర్‌డీఏకు భూములు ఇచ్చారు, భూములు ఇచ్చిన రైతులకు అన్యాయం జరుగుతుంది లేదా ఈ ప్రాంతాన్ని ఏదో చేస్తారన్న భావన కాకుండా రైతుల తాలుకా ఏవైతే ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలు కానీ, ప్రభుత్వ బాండ్లు కానీ ప్రభుత్వం చెప్పిన ప్రతీ మాటకు కట్టుబడి కార్యక్రమాలు చేయడమే కాకుండా అంతకంటే మిన్నగా లబ్ధి చేకూరాల్సిందిగా కమిటీ ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. ప్రభుత్వానికి భూమి ఇచ్చిన రైతులు ఎవరైతే ఉన్నారో, వారు చేసుకోడానికి వ్యవసాయ పనులు లేక ప్రతినెల పింఛన్లు పొందుతున్న వ్యవసాయ కూలీలు ఎవరైతే ఉన్నారో వారి పింఛన్లను రూ.5000/-లకు పెంచాలని, పట్టా రైతులకు ఇవ్వాల్సిన ప్లాటులను కూడా అంటే వారు అసైన్డ్ ల్యాండ్ ఇచ్చిన రైతు అయితే 800 గజాల ఇంటి స్థలాలు మరో 200 గజాలు వాణిజ్య స్థలాలు, పట్టా ల్యాండ్ అయితే 1000 గజాల ఇంటి స్థలం 250 గజాలు వాణిజ్య స్థలాలు ఇవ్వాల్సి ఉండగా అసైన్ ల్యాండ్ రైతులకు కూడా పట్టా రైతులతో సమానంగా ఇంటి, వాణిజ్య స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. వీటితోపాటుగా ప్రభుత్వానికి భూములు ఇచ్చిన రైతులకు కౌలు చెల్లిస్తుంది ప్రభుత్వం జరీబు భూములకు సంవత్సరానికి రూ.50,000/- మెట్ట భూములకు రూ.30,000/- ఇవ్వాలని గత ప్రభుత్వం నిర్ణయం

తీసుకుంది. వాటిని కూడా జరీబు భూములకు రూ.5000/- మెట్ట భూములకు రూ.3000/- పెంచాలన్న నిబంధన కూడా వారు పెట్టారు. గత ప్రభుత్వం నిర్ణయించిన విధంగా ఇప్పటి వరకు ప్రతి రైతుకు ప్రభుత్వం చెల్లింపులు చెల్లిస్తునే ఉంది. ఏ ఒక్కరికీ ఒక్క రూపాయి కూడా బకాయిలు లేకుండా ప్రభుత్వం ఇస్తునే ఉంది. ఆ చెల్లింపులు పది సంవత్సరాల కాల పరిమితి ఉండగా ఆ విషయాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకు రాగా వారు పెద్ద మనస్సుతో ఆలోచించి ఆ చెల్లింపులను పదిహేను సంవత్సరాల వరకు పొడిగించే కార్యక్రమం చేస్తామన్నారు. అంటే పది సంవత్సరాల తరవాత జరీబు భూముల కౌలు సంవత్సరానికి రూ.1.00 లక్ష అవుతుంది. అదే మెట్ట భూమి అయితే రూ.60,000/-లు అవుతుంది. ఈ మొత్తాలను మరో ఐదు సంవత్సరాల పాటు ఇవ్వాలని ఈ బిల్లులో చేర్చడం జరిగిందన్న విషయాన్ని తమ ద్వారా భూములిచ్చిన రైతాంగానికి తెలియజేస్తున్నాము. అధ్యక్షా, రాజధానికి భూములిచ్చిన వారి వివరాలు తెలియజేస్తున్నాను. ఒక ఎకరం లోపు భూమి ఇచ్చిన రైతుల సంఖ్య 19,970 మంది, ఒకటి నుండి రెండు ఎకరాలు వరకు భూములు ఇచ్చిన వారు 4,214 మంది, రెండు నుండి ఐదు ఎకరాలు వరకు ఇచ్చిన వారు 3,209 మంది, ఐదు నుండి పది ఎకరాలు వరకు ఇచ్చిన వారు 529 మంది, పది నుండి ఇరవై ఎకరాలు ఇచ్చిన వారు 264 మంది, ఇరవై నుండి ఇరవై ఐదు ఎకరాలు ఇచ్చిన వారు 23మంది, ఇరవై ఐదు ఎకరాలు పైబడి ఇచ్చిన వారు 17మంది. మొత్తం 28,203 మంది ఇచ్చారు. ఆర్థిక మంత్రి గారు తమ ప్రసంగంలో సుమారు 14వేల మంది రైతుల నుండి భూములు కొనుగోలు చేసి ప్రభుత్వానికి ఇచ్చినట్లు తెలిపారు. అంటే దీనిని బట్టి చూస్తే ప్రభుత్వానికి భూములిచ్చిన రైతులలో నిజమైన రైతులు ఎంత మంది ఉన్నారో తెలుస్తుంది. అయినప్పటికీ కూడా అందరకూ ఈ ప్రభుత్వం లబ్ధి చేకూర్చాలనే నిర్ధారణకు వచ్చింది. అవన్నీ ఎందుకు చెబుతున్నానంటే రైతుల ముసుగులో జరుగుతున్న రాజకీయాలు చూస్తుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలకు భంగం కలుగజేయాలని ప్రతిపక్షాలు ప్రయత్నం చేస్తున్న విషయాన్ని తమ ద్వారా రాష్ట్ర ప్రజానీకానికి తెలియజేస్తున్నాను. ఇందులో ఏ ఒక్కటి కూడా అపోహ కాదు వాస్తవమే. గుంటూరు, విజయవాడల మధ్య దూరం చూసుకుంటే సుమారు 30 నుండి 35 కిమీ.ల ఉంది. అమెరికా, లండన్, హైదరాబాద్ నుండి ఇక్కడకు వచ్చి వ్యవసాయం చేసుకోడానికి కాదు అధ్యక్ష ఈ భూములన్ని కూడా ఇచ్చింది. ఏది ఏమైనప్పటికీ కూడా ప్రభుత్వం అనేది నిరంతర కార్యక్రమం కాబట్టి ఈ ప్రభుత్వం కూడా కొనసాగిస్తుంది, రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం, అపరిష్కృతంగా ఉన్న సమస్యల కోసం పనిచేస్తుంది. ఇప్పుడే కాదు, గత ప్రభుత్వాల హయాం నుండి కూడా రాయలసీమ ప్రాంతం వారు కరువుతో బాధ పడుతున్నారు. నేను రాజకీయాల్లోకి వచ్చిన దగ్గర నుండి చూస్తున్నాను వారికి కావాల్సింది జేబులు నిండాలి, వారి పంట పండాలి. కరువు నెలకొని పంట నష్టపరిహారం చెల్లించాల్సి వస్తే అనంతపురం జిల్లాకు 80 శాతం నష్టపరిహారం అనంతపురం జిల్లాకే ఉంటుంది. కడప జిల్లాకు 20 శాతం ఉంటుంది. కర్నూల్ జిల్లాకు 15 శాతం ఉంటుంది. మిగిలిన జిల్లాలు అన్నీ జిల్లాలకు నామ మాత్రంగానే నష్టపరిహారం ఉంటుంది నేను పది సంవత్సరాలు మంత్రిగా పనిచేయడం ద్వారా చూశాను. తిరిగి ఇప్పుడు చూస్తున్నాను. ఈ కరవు సమస్య పరిష్కారం కావాలంటే నీరు కావాలి. ఆ నీరు ఇచ్చేందుకు గత

ప్రభుత్వం ఆలోచన చేయలేదు. అటువంటి అపరిష్కృత సమస్యలు పరిష్కారం కావాలంటే ఇటువంటి కార్యక్రమాలు చేయాలి. గతంలో డా. వైఎస్.రాజశేఖరరెడ్డి గారు చేపట్టిన కార్యక్రమాల వలన విజయనగరం జిల్లాలో కొంత మేరకు పంటలు పండుతున్నాయి. కమిటీ విశాఖపట్నంలో పరిపాలనా రాజధాని ఏర్పాటు చేయాలని సిఫారసు చేసింది. ఆ ప్రాంత వాసులుగా అభివృద్ధి అక్కర లేదా చెప్పండి, మాకు అక్కర లేదు వ్యతిరేకం అని ఆ ప్రాంత శాసనసభ్యులను చెప్పమనండి అధ్యక్షా. లేదా మాకు శ్రీబాగ్ ఒప్పందాలు అక్కర లేదు, రాయలసీమలో హైకోర్టు అక్కర లేదు అని చెప్పమనండి అధ్యక్షా.

(ప్రతిపక్ష సభ్యులు శ్రీ వెలగపూడి రామకృష్ణ మరికొందరు తమ స్థానంలో కూర్చొని మాకు మాట్లాడే అవకాశం వచ్చినప్పుడు చెబుతాము అధ్యక్షా అన్నారు. సభ్యులు డా.డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి తమ స్థానంలో కూర్చొని మాట్లాడుతూ భూములు కొన్నారు కనుకనే అన్నారు)

అధ్యక్షా, ఆ గౌరవ సభ్యులది ఏ ప్రాంతమో నాకు తెలియదు కానీ నాది విజయనగరం జిల్లా. విశాఖపట్నం కూడా నాకు పుట్టిన ఊరు లాంటిదే. నాకు కానీ నా కుటుంబ సభ్యుల పేరుతో కాని ఒక్క ఎకరం ఉన్నట్లు చెప్పమనండి నేను దేనికైనా ఒప్పుకుంటాను.

మ. 1.20

ఒక్క ఎకరం నాపేరున గాని, నా కుటుంబ సభ్యుల పేరున గాని, మా కుటుంబ సభ్యుల్లో ఎవరి పేరున్నా నేను దేనికైనా ఒప్పుకుంటాను. వాళ్ల నాయకుడు చంద్రబాబునాయుడుగారిలాగే అందరూ ఇలాంటి బినామీలు చేసుకున్నట్లుగానే అనుకొంటున్నారు ఏంటి అధ్యక్షా ఇది? ఇది న్యాయమా? మా సోదరుడు చెబుతుంటాడు పచ్చకామెర్లు ఉన్నవాడికి లోకమంతా పచ్చగానే ఉంటుందని. ఇది ధర్మం కాదు. ఇవాళ జరుగుతున్న కార్యక్రమం ఏ ఆలోచనతో చేస్తున్నారనేది ఆలోచించుకోవాలి. మీరు రియల్ఎస్టేట్ వ్యాపారం చేశారు కదా!

(తెలుగుదేశం పార్టీ ఉపనేత శ్రీ కె. అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ఇప్పుడు మాట్లాడుతున్నవన్నీ వాస్తవాలే, మీరు వాస్తవాలే మాట్లాడుతున్నారన్నాను)

నేను చెప్పేది నిజం, మీరు చెప్పండి. అధ్యక్షా నేను ఒక విషయం చెబుతాను. గత ఐదు సంవత్సరాలుగా అధికారంలో లేను. చంద్రబాబునాయుడుగారు గత ఐదు సంవత్సరాల్లో ఎన్నో చూశారు ఏదో చేద్దామని చూశారు. మరి ఎందుకు ఏమీ చేయలేకపోయారు? వారే గదా ఐదు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా ఉన్నారు. మేమైనా తప్పులు చేస్తే, మేమైనా భూఆక్రమణలు చేస్తే, లేకపోతే దురాక్రమణలు చేస్తే చెప్పాలి. మరి ఐదు సంవత్సరాలుగా ముఖ్యమంత్రిగా ఉండి ఎందుకు చేతులుకట్టుకుని కూర్చున్నారు? అంటే దానిని బట్టి అర్థమవుతోంది కదా!

(తెలుగుదేశం పార్టీ ఉపనేత శ్రీ కె. అచ్చెన్నాయుడు మాట్లాడుతూ వోక్స్‌వ్యాగన్ సార్ అన్నారు)

అందులో ఏమైంది? వోక్స్‌వ్యాగన్ కేసులో మొన్న కూడా చెప్పాను. నేను ఒక తప్పు చేశాను, అదేమంటే, శిబు సోరెన్ అల్లుడు వచ్చి చూశాడు. చంద్రబాబునాయుడుగారు రోజూ తిప్పుతున్నాడు కదా అందుకే ఆయన మంచివాడు అనుకొని నేను మోసపోయాను. చంద్రబాబునాయుడుగారితో తిరగడం చూసి నేను మోసపోయాను. అలాంటి *** పరిచయం చేస్తాడని అనుకోలేదు. ఎందుకంటే ఆయన ముఖ్యమంత్రి కాబట్టి అలా నేను అనుకోలేదు.

(తెలుగుదేశం పార్టీ ఉపనేత శ్రీ కె. అచ్చెన్నాయుడు మాట్లాడుతూ మీరు చాలా అమాయకులు కదా అన్నారు)

అమాయకుణ్ణి కాబట్టే మోసం జరిగింది. అచ్చెన్నాయుడిలాగా చాలా బలం, అంత బుర్ర ఉండుంటే మాకు బాగుండేది. కానీ మాకు లేదు. ఏ రకంగా దోచుకోవాలో మాకు తెలియదు. ఏ రకంగా లారీ ఇసుకకు రూ.10,000లు తీసుకోవాలో మాకు తెలియదు. మాకు తెలిసిందల్లా ప్రజలు మాకు అధికారం ఇచ్చారు, ఈ ఐదు సంవత్సరాల్లో మేము ఏమి చేయాలి, ఏ కార్యక్రమం చేస్తే శాశ్వతంగా చరిత్రలో మిగిలిపోతామో ఈరోజు ఆ కార్యక్రమాలు మా ముఖ్యమంత్రిగారు చేస్తున్నారు. మా ముఖ్యమంత్రిగారు చేస్తున్న కార్యక్రమాలు అవే.

(సభ్యులు బల్లలు చరిచారు)

కాదు అని చెప్పమనండి. నిన్న గాక మొన్న “అమ్మ ఒడి” కార్యక్రమం 48లక్ష మంది తల్లులకు ఇచ్చారు. ఎప్పుడైనా వారి ప్రభుత్వంలో ఆ ఆలోచన చేశారా? 43లక్షల మంది తల్లులకు రూ.6,400కోట్లు ఒకేసారి వాళ్ల ఖాతాల్లోకి జమ అయ్యాయి. ఎవరైనా చేశారా? ఎందుకు ఆయన చేయలేకపోయాడు? వారు సమయాన్ని అంతా వృథా చేశారు. ఆయన మాట్లాడతాడు. ఏదేమైనప్పటికీ కూడా, ఈరోజు మీరు చూస్తున్నారు.

(ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ కరణం బలరామ కృష్ణమూర్తిగారు అభ్యంతరం తెలియజేశారు)

***దగ్గర పెట్టుకోవడం ఏంటి? తప్పుగా మాట్లాడొద్దు. ఇది ఒక సభ. *** దగ్గర పెట్టుకోవడమేంటి?

(ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ కరణం బలరామ కృష్ణమూర్తిగారు అభ్యంతరం తెలియజేశారు)

నేను ఏమి అన్నాను? నేనేమీ అనలేదే. అధ్యక్షా, సభ్యులు గౌరవం ఇచ్చి పుచ్చుకోవాలి. ఆయనలాగా *** దగ్గర పెట్టుకోలేదా ఏంటీ? ఆయనలాగా మేమేదో *** చేసో, ఇంకొకటి చేసో రాలేదు. మేము నిజాయితీగా ఉన్న వ్యక్తులం. రాజకీయాల్లో నిజాయితీగా ఉన్న వ్యక్తులం. ఇవాళ అందుకే ఉన్నాం.

(ప్రతిపక్ష సభ్యులచే అభ్యంతరం)

*** Expunged as ordered by the Chair

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): బలరామ కృష్ణమూర్తిగారూ మినిస్టరుగారిని మాట్లాడనివ్వండి.

శ్రీ బొత్స సత్యనారాయణ (SRI BOTCHA SATYANARAYANA): ఏదేమైనా సరే, ఇవాళ ఈ ప్రభుత్వం, మా ముఖ్యమంత్రిగారు ఈ రాష్ట్రం తాలూక సమగ్రాభివృద్ధి కోసం, ఈ రాష్ట్రంలో ఉన్న 13 జిల్లాల అభివృద్ధి కోసం, ఐదు కోట్ల ప్రజల కోసం, ఒక వర్గం, ఒక కులం అని కాకుండా ఎస్సీ, బీసీ, మైనారిటీల అందరి కోసం ఇవాళ ఈ ప్రభుత్వం చేస్తోన్న ప్రతి కార్యక్రమం కూడా. నేను ఎందుకు ఇన్ని విషయాలు చెప్పవలసి వచ్చిందంటే, ఊరికే గంట నుంచీ చూస్తున్నాము. ఆయన జోలె పట్టుకుని తిరుగుతాడు. వైజాగ్‌లో రాజధాని ఎవరు అడిగారని అంటారు. మేము విశాఖపట్టణంలో రాజధాని పెట్టాలని అడుగుతున్నాము. ఎస్, వైజాగ్‌లో రాజధాని పెట్టాలని మేము అడుగుతున్నాము.

(సభ్యులు బల్లలు చరిచారు)

కాదు అధ్యక్షా. చంద్రబాబునాయుడుగారి ఉద్దేశం ఏమంటే, ఆయనకు జ్వరం వస్తే రాష్ట్రానికి జ్వరం వచ్చినట్టుగా. ఆయనకు ఆరోగ్యం బాగుంటే రాష్ట్రమంతా బాగున్నట్టు. లేకపోతే ఇంకెవరికీ లేనట్టు... మా ప్రాంతాన్ని బాగుచేయాలని మేము అడుగుతున్నాము. మాకు కావాలి. మా ప్రాంతం అభివృద్ధి చెందాలి. అది చేయమని అడుగుతున్నాము.

(రోడ్లు, భవనాల శాఖ మంత్రి శ్రీ ధర్మాన కృష్ణదాస్ మాట్లాడుతూ మా శ్రీకాకుళంలో రాజధాని కావాలని, కొంతమంది పశ్చిమగోదావరికి కూడా రాజధాని కావాలని మేము కూడా అడుగుతున్నామన్నారు)

అసలు రాష్ట్రం ఎందుకు విడిపోయిందనేది తెలుసా అధ్యక్షా? ఆరోజు ప్రతిపక్షంలో చంద్రబాబునాయుడుగారు ఉన్నప్పుడు స్వర్గీయ కింజరాపు ఎర్రంనాయుడుగారిద్వారా ఒక లేఖను కాంగ్రెస్ వర్కింగ్ కమిటీకి పంపించి రాష్ట్ర విభజనకు మేము సపోర్ట్ చేస్తున్నాం మీరు విభజన చేయండీ అని అడిగింది వారు కాదా? మొదట ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర విభజనకు ఏ పార్టీ లేఖ ఇచ్చింది? తెలుగుదేశం కాదా? మళ్లీ ఇవాళ అలాంటి పరిస్థితే తీసుకొస్తున్నారు. భగవంతుడు ఒక అవకాశం ఇచ్చాడు. ప్రజలు ఐదు సంవత్సరాలు ఒక అద్భుతమైన అవకాశం ఇచ్చారు. ఐదు సంవత్సరాలలో రాష్ట్రాభివృద్ధికోసం ఏమి చేయాలనేది ఆలోచిస్తున్నాము. గత ఐదు సంవత్సరాలు ఈ రాష్ట్రంలోని ప్రజలు మరచిపోలేని కార్యక్రమం ఏదైనా ఒక్కటి చేశారా చెప్పమనండి. ఇదిగో ఈ కార్యక్రమం చేశాం, ఇది మా పేటెంట్ అని చెప్పమనండి. అంతా మోసం, దగా. వీటితోనే జరిగింది గానీ ఇంకా ఏమైనా జరిగిందా చెప్పమనండి. ఏమీ జరగలేదు. కానీ ఇవాళ అలా కాదు. రాజశేఖరరెడ్డిగారు ఉన్నప్పుడు ఏవైతే కార్యక్రమాలు చేసి ఆయన చిరస్థాయిగా రాష్ట్ర ప్రజల్లో నిలిచిపోయారో, రాష్ట్ర ప్రజల్లోనే కాదు, దేశ ప్రజల గుండెల్లో నిలిచిపోయారు. నేనేదో చెప్పట్లేదు. “ఉచిత విద్యుత్” అనే కార్యక్రమాన్ని ఆరోజు పెడుతున్నప్పుడు “కాదు” అని చెప్పి అంతా వారు అపోజ్ చేశారు.

(తెలుగుదేశం పార్టీ ఉపనేత శ్రీ కె. అచ్చెన్నాయుడు మాట్లాడుతూ వైఎస్సార్ ఏమి మాట్లాడారో ఆయన వీడియోలను సభలో ప్లే చేయండన్నారు)

వీడియోలు వేయండి చూద్దాం. ఇవాళ నవరత్నాలు కార్యక్రమం పెట్టి ....

(అధికార, ప్రతిపక్ష సభ్యులు వాగ్వివాధం చేసుకున్నారు.)

(అధికార పార్టీ సభ్యులు ఎన్.టి.రామారావుగారికి వెన్నుపోటు పొడిచారు అని అన్నారు)

వీడియోలు వేయండి చూద్దాం.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): అచ్చెన్నాయుడుగారూ, జోగారావుగారూ కూర్చోండి, మంత్రిగారు మాట్లాడుతున్నారు.

శ్రీ బొత్స సత్యనారాయణ (SRI BOTCHA SATYANARAYANA): అధ్యక్షా, అచ్చెన్నాయుడుగారి గురించి మా సభ్యులు చెబుతుంటారు, మనిషి పెరిగాడు గానీ బుర్ర పెరగలేదు అని. మనిషి పెరిగితే కాదు. అచ్చెన్నాయుడుగారు రెండుసార్లు మంత్రిగా ఉన్నారు. ఆయన హయాంలో ఆయన జిల్లాకు ఏమిచేశారో చెప్పమనండి.

(తెలుగుదేశం పార్టీ ఉపనేత శ్రీ కె. అచ్చెన్నాయుడు మాట్లాడుతూ పిసిసి ప్రెసిడెంట్‌గా రాష్ట్రాన్ని ముక్కలు చేసేసి నువ్వు మాట్లాడుతున్నావా, మాట్లాడటానికి సిగ్గు ఉండాలి, మీరేం చేశారో చెప్పండి, డిస్కస్ చేద్దాం రండి అన్నారు)

మీ పార్టీ లేఖ ఇచ్చింది, చంద్రబాబునాయుడుగారిని అడగండి. మాట్లాడటానికి *** ఉండాలి. *** లేకుండా మాట్లాడుతున్నారు.

మిస్టర్ స్పీకర్(MR. SPEAKER): అచ్చెన్నాయుడుగారూ దయచేసి కూర్చోండి..

(అధికార, ప్రతిపక్ష సభ్యులు వాగ్వాదం చేసుకున్నారు.)

శ్రీ బొత్స సత్యనారాయణ (SRI BOTCHA SATYANARAYANA) : అది మా కర్మ. ఇలాంటి ప్రతిపక్షం ఉండబట్టి, మీ అందరిలాంటి నాయకులు ఉండబట్టి, మీరు తీసుకెళ్లి ఆ లేఖ ఇవ్వబట్టే ఇవాళ ఈ దౌర్భాగ్యం వచ్చింది. కథలు చెబుతారు.

(అధికార, ప్రతిపక్ష పార్టీ సభ్యులు పరస్పరం వాగ్వాదం చేసుకున్నారు)

*** Expunged as ordered by the Chair

అధ్యక్షా, ఏదేమైనప్పటికీ ఈ రాష్ట్ర ప్రభుత్వం తాలూక, మా ముఖ్యమంత్రిగారి లక్ష్యం ఒక్కటే. ఏ వర్గం, ఏ కులం, ఏ ప్రాంతం అని కాకుండా, సమగ్రంగా ఉన్న ఈ 13 జిల్లాలు, సమగ్రంగా ఉన్న ఈ ఐదు కోట్ల ప్రజానీకం అంతా కూడా చల్లగా, సుఖంగా ఉండాలని, వారి జీవనప్రమాణాలు మారాలి, ఆ ప్రాంతంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలు తీరాలి, వారికి కార్యక్రమాలు చేయాలంటూ, ఇవాళ రైతులు చేస్తున్నదానికి అందరికంటే భిన్నంగా ఇంకా వారికి ఎక్కువగా కౌలు ఇస్తూ, వారికి కూడా మంచి జరగాలని, ఈ పదమూడు జిల్లాల్లో ఈ అమరావతి ప్రాంతం కూడా ఒక భాగం కాబట్టి ఈ ప్రాంతాన్ని కూడా అభివృద్ధి చేయాలని ఆయన కోరుకుంటున్నారు. దయచేసి దీనిని అందరూ కూడా కన్సిడర్‌లోకి తీసుకోమని కోరుతున్నాను.

(అధికార పార్టీ సభ్యులందరూ బల్లలు చరిచారు)

మ.1.30

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ఈ సందర్భంగా గౌరవ ముఖ్యమంత్రి గారిని నేను రిక్వెస్ట్ చేస్తున్నాను. సభలో రాజధాని భూముల విషయంలో ఆర్థికమంత్రి గారు సభ్యులపై, బయటవుండే వ్యక్తులపై వాస్తవాలను, అనేక విషయాలను చెప్పారు. It's a document, which one cannot be denied. Whether it is a fact or not, ఇవాళ శాసనసభ ద్వారా అవి జనానికి వెళ్లాయి. వాటి నిజానిజాలను నిగ్గుతేల్చమని, దానిపై సమగ్రమైన, పకడ్బంది విచారణ జరిపించాలని సభ ద్వారా ముఖ్యమంత్రి గారిని ఆదేశిస్తున్నాను.

(ప్రతిపక్ష సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు. వైజాగ్‌లోని భూములపై కూడా విచారణ జరిపించండి అని ప్రధాన ప్రతిపక్ష ఉపనేత కింజరాపు అచ్చెన్నాయుడు గారు అన్నారు)

అచ్చెన్నాయుడు గారూ మీకు sense of humour ఉండాలి, ఈరోజు ఇక్కడ జరిగిన దానిపై మాట్లాడుతున్నాను.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

కూర్చోండి సార్, మీరు కూర్చోండి, ఏం మాట్లాడుతున్నారు? ఇవాళ సమస్య ఇక్కడిది కాబట్టి నేను ముఖ్యమంత్రి గారికి మనవి చేస్తున్నాను, దీనిపై సమగ్రమైన విచారణ జరిపించాలని కోరుతున్నాను.

SRI NARA CHANDRABABU NAIDU: (Without mike) You are crossing your limits, you are exceeding your limits, you are not right to give precedent.

(అంతరాయం కొనసాగింపు)

MR.SPEAKER: You are exceeding the limits, I am having every right to give the direction to the Government.

(Interruptions continued)

శ్రీ అమ్జత్ బాషా షేక్ బేపారి (SRI AMZATH BASHA SHAIK BEPARI): (మైక్ లేకుండా) సార్, చైర్‌ను డిక్టేట్ చేస్తున్నారు, ఇది మంచి పద్ధతి కాదు. తప్పకుండా సమగ్ర విచారణ జరపాలి.

(అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య తీవ్ర వాదోపవాదాలు చోటుచేసుకున్నాయి)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ఈ శాసనసభలో సభాపతిగా నాకు హక్కు ఉంది, who are you to question me, don't talk rubbish. Please sit down (Addressing the Opposition Leader). నాకు అధికారం లేదని మాట్లాడుతారా? Be in your limits. Don't dare to come out, you are exceeding limits.

(Interruption continued)

You are crossing your limits, విచారణకు ఆదేశిస్తే మీకెందుకండీ అంత ఉలుకు? Let the enquiry should go. విచారణ జరుగుతుంది. ఇవాళ శాసనసభలో బాధ్యత కలిగిన ఆర్థిక మంత్రిగా, శాసనసభా వ్యవహారాల మంత్రిగా బుగ్గన రాజేంద్రనాథ్ గారు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు, అది ఈ సభలో ఒక డాక్యుమెంట్. దీనిపై బయటి ప్రజలకు అనేకమైన ఊహాగానాలు ఉండవచ్చు.

(అంతరాయం కొనసాగింపు)

సమగ్రమైన విచారణ జరపమని ఈరోజు ముఖ్యమంత్రి గారిని, ప్రభుత్వాన్ని ఆదేశించాను, విచారణ జరిపి దోషులు ఎవరన్న విషయం తేలాలి. విచారణ జరిపించాలని ముఖ్యమంత్రి గారిని రిక్వెస్ట్ చేస్తున్నాను.

(వైజాగ్ భూములపై కూడా విచారణ జరిపించాలి అని ప్రతిపక్ష సభ్యులు అన్నారు)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (SRI Y.S. JAGANMOHAN REDDY): అధ్యక్షా, మీ దగ్గర నుంచి వచ్చిన ఈ ఆదేశాలు కచ్చితంగా అమలు అయ్యేటట్లు చేస్తాం.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

Legislative Assembly has got its own identity; it's a quasi judicial authority. ఆ అధికారం, పవర్ మీకు ఉంది. You are like a Judge, మీ దగ్గర నుంచి వచ్చిన ఈ ఆదేశాలు కచ్చితంగా అమలు అయ్యేటట్లు చేస్తాం.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

శ్రీ బొత్స సత్యనారాయణ (SRI BOTCHA SATYANARAYANA): అధ్యక్షా, సభలో జరిగిన చర్చల్లో ఆర్థికమంత్రి గారు కొన్ని విషయాలు చెప్పారు, దానికి ప్రతిపక్ష సభ్యులు సత్యదూరమైన విషయాలు చెబుతున్నారని అంటున్నారు. ఇవన్నీ కూడా రికార్డ్ అవుతున్నాయి, ప్రజలు కూడా గమనిస్తున్నారు. అధ్యక్షా, మీరు ఒక రూలింగ్ ఇచ్చారు. కొన్ని perceptions, అభిప్రాయాలు ఉన్నాయి, ఆర్థికమంత్రి గారు రికార్డెడ్ ఎవిడెన్స్ చెబుతున్నారు, దానికి ప్రతిపక్ష సభ్యులు కాదంటున్నారు. దానిపై సక్రమమైన, సమగ్రమైన దర్యాప్తు చేయాలని ముఖ్యమంత్రి గారిని తమరు ఆదేశాలు ఇచ్చారు.

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER) : సభాపతిగా విచారణకు ఆదేశించే అధికారం నాకు ఉందా లేదా చెప్పండి మంత్రి గారూ. ఈ విషయాన్ని గౌరవసభ తేల్చాలి.

(ఉందీ.. ఉందీ అని అధికారపక్ష సభ్యులు పదే పదే అన్నారు)

శ్రీ బొత్స సత్యనారాయణ (SRI BOTCHA SATYANARAYANA): అధ్యక్షా, 40 సంవత్సరాలు ఇండస్ట్రీ అంటాడు, మీకు అధికారం ఎవరిచ్చారు అని అంటాడు, నాకు అర్థం కావడం లేదు, దయచేసి రికార్డులను చూడండి.

(అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటుచేసుకుంది)

ఇతనికి (ప్రతిపక్ష నాయకున్ని ఉద్దేశించి) ఇక్కడ కూర్చోడానికి ఎవరు అధికారం ఇచ్చారు?

(Interruptions from Opposition Members)

MR.SPEAKER: I have every power, please sit down.

శ్రీ బొత్స సత్యనారాయణ (SRI BOTCHA SATYANARAYANA): ఆయన (ప్రతిపక్ష నాయకుడు) ఏ హక్కుతో సభలోకి వచ్చారు, ఏ హక్కుతో మాట్లాడుతున్నారు? సభాపతిపై, శాసనసభపై గౌరవం లేదు, అందరికంటే తానే అతీతుడని అనుకుంటున్నారు. మీకు పూర్తి సర్వాధికారాలు ఉన్నాయి. ఇటువంటి కార్యక్రమాలు జరుగుతున్నందుకు చాలా విచారం వ్యక్తం చేస్తున్నాను.

(తీవ్ర అంతరాయాల మధ్య మంత్రి గారి ప్రసంగం సాగింది)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): సభలో అనేక విషయాలపై చర్చలు జరిగాయి. ఇప్పుడే గౌరవసభ్యులు బుచ్చయ్య చౌదరి గారు ఛాలెంజ్ చేశారు, వీటన్నింటిపై నిజానిజాలు నిగ్గుతేల్చండని ముఖ్యమంత్రి గారిని ఆదేశించాను. ఆయన (ప్రతిపక్ష నాయకుడు) అమాయకుడు అయినపుడు సభలో వచ్చిన రిపోర్ట్‌ను చూసి బాధపడాలి కదా! అందుకే విచారణ జరిపించాలి.

శ్రీ బొత్స సత్యనారాయణ (SRI BOTCHA SATYANARAYANA): ఆయన (ప్రతిపక్ష నాయకుడు) మాట్లాడిన మాటలు ఈ సభ గందరగోళ పరిస్థితిలో ఉండగా రికార్డు అయివుండవు,

మేము పక్కన ఉన్నాం, విన్నాం, చాలా అసభ్యకరంగా, ఇంతవరకు శాసనసభలో సభాపతి గారి గురించి ఏ వ్యక్తి కూడా ఇంత నీచంగా మాట్లాడటం, ఈరకంగా బీహేవ్ చేయడం చూడలేదు, ఇది ఆయనకు తగదు. 40 సంవత్సరాలు ఇండస్ట్రీ అంటారు అది ఏమి చేసుకోడానికి, ఎవరికోసమో అర్థం కాదు. దీన్ని ప్రజలందరూ చూస్తున్నారు.

(అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య స్వల్ప వాగ్వాదం చోటుచేసుకుంది)

అధ్యక్షా, మీకు అధికారం ఎవరిచ్చారని సభాపతి గారిని అడుగుతారా? వారికి (ప్రతిపక్ష నాయకుడు) సభలోకి రావడానికి అధికారం ఎవరిచ్చారు? వారికి సభకి రావడానికి ఎవరైతే అధికారం ఇచ్చారో ఆ ప్రజలే మీకు కూడా అధికారం ఇచ్చారు, ఆ సీటులో మిమ్ములను కూర్చోబెట్టారు.

(అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం కొనసాగింపు)

వారు (ప్రతిపక్ష నాయకుడు) మాట్లాడిన మాటలకు రూలింగ్ ఇవ్వాలి. 40 సంవత్సరాల అనుభవంలో నేను తప్పుగా, పొరపాటుగా మాట్లాడానని వారు బేషరతుగా ఒప్పుకొని, సభాముఖంగా క్షమాపణ చెప్పాలి. కచ్చితంగా క్షమాపణ చెప్పాలి, లేదంటే ఇదే సంప్రదాయంగా ముందుకు వెళుతుంది. ఏం మాట్లాడుతారండీ, ఇందుకా ప్రజలు మిమ్మల్ని ఎన్నుకున్నది, ఇలాంటి వ్యక్తి ప్రతిపక్ష నాయకుడిగా ఉండడం మాకు సిగ్గుచేటు. ఇలాంటి ప్రతిపక్ష నాయకుడు ఇలాంటి సభలో ఉన్నాడని చెప్పుకోవడం మాకు సిగ్గుగా ఉంది, బాధగా ఉంది. ఇలాంటి ప్రతిపక్ష నాయకుడు సభలో ఉండడం ఈ రాష్ట్రం చేసుకున్న కర్మ. ఇలాంటి *** కార్యక్రమాలు చేస్తూ, ప్రజాధనాన్ని దోచుకోవడం దురదృష్టకరం. ఐదు సంవత్సరాలు ప్రజలు అవకాశం ఇస్తే, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకుండా అప్పులపాలు చేసి, ప్రజాధనాన్ని దోచుకుతిని, ఇప్పుడు మీకు అధికారం ఎవరిచ్చారని మాట్లాడుతున్నారు. దమ్ముంటే విచారణ చేయండనీ, దోషులను శిక్షించండని మాట్లాడుతున్నారు, కానీ ఇప్పుడు విచారణకు ఆదేశిస్తే విచారణ చేయకూడదని అంటారు. మీపై మాట్లాడిన మాటలకు క్షమాపణ చెప్పాలి.

మ.1.40

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): నన్ను సభాపతిగా ఎన్నుకున్నప్పుడే నాకు కొన్ని అధికారాలు సంక్రమించాయి.

(ప్రతిపక్ష నాయకుడు మాట్లాడిన మాటలు తప్పు అని శ్రీ బొత్స సత్యనారాయణ అన్నారు)

*** Expunged as ordered by the Chair

వారు ఆ మాటాలు మాట్లాడటం తప్పే, తప్పు కాదని ఎవరూ అనరు, వారు మాట్లాడిన మాటలు ఇవాళ సభలో ఉన్నవారు, బయట ఉన్న ప్రజలు కూడా చూశారు. ప్రతిపక్ష నాయకుడిగా ఆ మాట అనే అధికారం ఎక్కడుంది? మీకు అధికారం ఎవరిచ్చారని అడిగితే వారి విజ్ఞత ఏమిటి? దానిని మనం ఏమనుకోవాలి? కాబట్టి నేను చెప్పేది ఒక్కటే.

(సభలో స్పీకర్ అన్నది ఒక్కరికే కాదు మాకు కూడా అని ప్రతిపక్షసభ్యులు అన్నారు)

మీరు (ప్రతిపక్షసభ్యులనుద్దేశించి) ఆ విషయం తెలిసే వ్యవహరిస్తున్నారా?

(ప్రతిపక్ష సభ్యులు లేచి నుంచొని ఉన్నారు)

కూర్చొండి సర్. ఇవాళ మేము ఈ సభలో ఉండొచ్చు, రేపు మరొకరు ఉండొచ్చు. ఈ స్థానం అనేది పర్మినెంట్.. It is not to be disordered persons like you. You are not protecting the interest of the Chair as a leader of the opposition. సభా నాయకుడుగారు ఈ చైర్‌కి రెస్క్యూకి రాకపోతే, మినిస్టర్లు రాకపోతే, సభ్యులు రాకపోతే, లీడర్ ఆఫ్‌ది అపోజిషన్ రాకపోతే who will come to my rescue.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి (SRI GORANTLA BUTCHAIAH CHOWDARY): (మైకు లేకుండా) అధ్యక్షా, ఒకసారి మైకు ఇవ్వండి. ఇప్పటికే మధ్యాహ్నం 1.40 అయింది. ప్రతిపక్షం మాట్లాడేందుకు అవకాశం ఇవ్వరా?

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): మీరు ఏం మాట్లాడతారు. దయచేసి కూర్చోండి. I am sorry Sir.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి (SRI GORANTLA BUTCHAIAH CHOWDARY): (మైకు లేకుండా) స్పీకర్ సర్. ఇప్పటికే మధ్యాహ్నం 1.40 అయింది. స్పీకర్‌గారూ ప్రతిపక్షం మాట్లాడేందుకు అవకాశం ఇవ్వరా?

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): మీకు తరవాత అవకాశమిస్తాను. ఇప్పుడే బిల్లులు మూవ్ చేశాం, మీరు కంగారు పడితే ఎట్లా? అర్ధరాత్రి వరకు మాట్లాడదాం, తెల్లవారుజాము వరకు మాట్లాడదాం, ఇబ్బందేమి లేదు, దయచేసి కూర్చోండి, ప్రతిపక్ష సభ్యుల నుంచి మాట్లాడే వారి పేర్లు నాకు ఇవ్వలేదు.

డా.నిమ్మల రామానాయుడు (DR.NIMMALA RAMANAIDU) (పాలకొల్లు) నేను వచ్చి చెప్పాను కదా సర్..

మిస్టర్ స్పీకర్ (MR. SPEAKER): ప్రతిపక్ష సభ్యుల నుంచి మాట్లాడే వారి పేర్లు ఇవ్వలేదు. అధికార పక్ష సభ్యుల నుంచి మాట్లాడే వారి పేర్ల లిస్ట్ ఇచ్చారు. ప్రతిపక్ష సభ్యులు నుంచి మాట్లాడే వారి పేర్ల లిస్టు మీరు ఇవ్వలేదు. మీరు దయచేసి కూర్చొండి. నేను మాట్లాడే అవకాశమిస్తాను.

శ్రీ కురసాల కన్నబాబు (SRI KURASALA KANNABABU): అధ్యక్షా, ఇలాంటి కీలకమైన అంశంపైన మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ముందుగా మీకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా కొన్ని విషయాలను విపులంగా చర్చించాలి. సమాజ ప్రయోజనాలతో పోలిస్తే వ్యక్తిగత ప్రయోజనాలు గాని, మన జీవితాలు గానీ చాలా చిన్నవి, మనం గుర్తించాల్సింది, అంగీకరించాల్సింది ఒక్కటే, మనుషులందరూ ఒక్కటే. వారి జీవితాలు సమానం, వారి ఆశయాలు సమానం, వారి ఆశలు సమానం, వారి ఆత్మగౌరవం సమానం, ఇది గుర్తించలేనంతకాలం మంచి మనిషిలా బ్రతకలేడు, ఏ నాయకుడు కూడా మంచి నాయకుడు కాలేడు, ఏ మనిషికైనా ఉన్నతంగా జీవించాలని, చాలా ఉన్నతంగా ఆ ప్రాంతంలో నివసించాలని అనుకుంటారు.

(గౌరవ ఉపసభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

కానీ ఉన్న పరిస్థితులు అందుకు అనుకూలంగా లేనప్పుడు సర్దుకుపోవడం అలవాటు చేసుకుంటారు. అంతమాత్రం చేత వారికి ఆశలు లేవని గానీ, వారు అభివృద్ధి కోరుకోరని మనం అనుకోకూడదు. స్వాతంత్ర్యం వచ్చి 72 సంవత్సరాలు అయినా కూడా, ఈరోజుకి కూడా కరవు ప్రాంతాలని, వెనుకబడిన ప్రాంతాలని మనం మాట్లాడుకుంటున్నాం. అసలు ఇదే ఒక కీలకమైన చర్చ. ఈ రాష్ట్రంలో ఒక కీలకమైన చర్చకి దారి తీసిన పరిస్థితులు, 72సంవత్సరాలు తర్వాత ఎందుకు వచ్చాయి? ఎందుకు ఇప్పటికీ మనం అదే పరిస్థితుల గురించి మాట్లాడుకుంటున్నాం. ఎందుకంటే, మన ఆలోచనల్లో మార్పురాక పోవడం కారణం, ఒక ప్రాంతమే అభివృద్ధి చేసి, మిగతా ప్రాంతాలను అలక్ష్యం చేయడం, ఇవాళ హైదరాబాదు నుంచి ఇక్కడికి వచ్చేసినా, తెలంగాణా నుంచి విడిపోయిన, అభివృద్ధి వికేంద్రీకరణ జరగకపోవడమే మొత్తం సమస్యలన్నింటికి మూలం, ఆరోజు తెలంగాణాలో ఉద్యమం కొన్ని ప్రాంతాలను నిర్లక్ష్యం చేయడం వలన పుట్టింది, ఆ తరవాత మనం ఇక్కడికి వచ్చాం, ఏమి జరుగుతోంది, ఇది కీలకంగా చర్చించాలి. ఒక కుటుంబం బ్రతకలేక వలసపోయే పరిస్థితులు ఉన్నాయంటే ఎందుకు అలాంటి పరిస్థితులు వచ్చాయని మనం ఇప్పుడు కూడా ఆలోచించకపోతే, ప్రజలు మనకు ఇచ్చిన అవకాశాలకు అర్థం లేకుండా పోతుంది. చాలామంది విజయనగరం, విశాఖపట్నం, అనంతపురం నుంచి వలసలు వెళ్లిపోతుంటే అది వారి జీవన శైలి అని అంటుంటారు, కానీ అది వారి జీవన శైలి కాదు, మా తల రాత అని వారంతట వారు సరిపుచ్చుకునే పరిస్థితి. ఈ రాష్ట్రంలోని ప్రతీ ఒక్క వ్యక్తి ఆత్మగౌరవం కాపాడవలసిన తరుణం వచ్చింది. ఆత్మ గౌరవం కాపాడటానికి గౌరవ ముఖ్యమంత్రిగారు శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డిగారు ఒక కొత్త అధ్యాయంకి తెరతీశారని ఈ సందర్భంగా సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ప్రాంతాల పట్ల పక్షపాతాలు చూపించడం ఏ ప్రభుత్వానికీ మంచిది కాదు. కానీ గత ఐదు సంవత్సరాలు

చూసుకుంటే ఏమి జరిగిందనే విషయం మనందరికి తెలుసు. ఇవాళ రాష్ట్రంలో అభివృద్ధి వికేంద్రీకరణ,పరిపాలన వికేంద్రీకరణ జరగాలని చర్చ జరుగుతోంది. ఇంతకుముందే ఆర్థిక శాఖా మంత్రిగారు చాలా విపులంగా చెప్పారు. 1937లో శ్రీబాగ్ ఒప్పందం మొదలుకొని మొన్న బిసిజీ నివేదిక వరకు ఏమి జరిగింది, ఎలా జరిగిందనే విషయాన్ని ఆయన చాలా సుదీర్ఘంగా వివరించారు కాబట్టి వాటి లోతుల్లోకి పోవడం లేదు. శ్రీబాగ్ ఒప్పందం ఏమి చెప్పింది, 1953 నుంచి 1956వరకు కర్నూలు రాజదానిగా ఉండి, ఆ తరవాత హైదరాబాదు వచ్చాం, హైదరాబాదులో ఏమి జరిగింది, 2000 సంవత్సరంలో తెలంగాణా ఉద్యమం వచ్చి ఏం జరిగిందనేది మనందరం కళ్లారా చూశాం. ఈ మూలాల్లోకి వెళితే ఇవాళ హైదరాబాదు నుంచి ఇక్కడికి పారిపోయి రావడానికి కారణం ఎవరు? చంద్రబాబునాయుడు గారి రాజకీయం కాదా? వీటన్నింటిపైన పెద్ద డిబేట్ జరుగుతున్న పరిస్థితుల్లో ప్రజలు ఒక్కటే కోరుకుంటున్నారు. ఈ రాష్ట్రంలో గతంలో జరిగిన తప్పులు మళ్లీ జరగకూడదు. గతంలో ఏవైతే పొరపాట్లు జరిగాయో వాటిని జరగకుండా నివారించుకుంటూ ముందుకు వెళ్లాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఆ కోరికలోంచే అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలి, పరిపాలన వికేంద్రీకరణ జరగాలనే ఒక ఆకాంక్ష కలిగినప్పుడు గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి జిఎన్ రావుగారి కమిటీని నియమించారు. రవీంద్రన్ అనే నిపుణుడిని ఒక హెడ్‌గా పెట్టి నియమించినప్పుడు ఆ కమిటీ ఈ రాష్ట్రానికి వికేంద్రీకరణే శరణ్యమని చెప్పింది, ఆ తరవాత బిసిజి పరిశోధించి నివేదికలు ఇచ్చే ఒక నిపుణుల సంస్థను ఎంగేజ్ చేసి, వారి నుంచి ఒక నివేదికను తీసుకొని రెండింటిని అధ్యయనం చేయడానికి హైపవర్ కమిటీని నియమించారు. ఈ రెండు నివేదికలు గానీ అంతకుముందు శివరామకృష్ణన్ నివేదిక గానీ, అంతకుముందు శ్రీకృష్ణ నివేదిక గానీ ఏదీ చూసినా కూడా వికేంద్రీకరణే శరణ్యం అనే పరిస్థితిలో ఇవాళ దేశం మొత్తమే కాదు. ప్రపంచమే ముందుకు వెళుతోంది. ఆక్రమంలో ఇవాళ ముఖ్యమంత్రిగారు ఒక కీలకమైన నిర్ణయం తీసుకొని ఈ రాష్ట్రానికి మూడు రాజధానులు ఉండాలి, అమరావతిలో లెజిస్లేటివ్ క్యాపిటల్, విశాఖపట్నంలో ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్, కర్నూల్లో జ్యుడిషియల్ క్యాపిటల్ ఉండాలని ఒక నిర్ణయాన్ని చెప్పారు. ఈ సమయంలో శివరామకృష్ణన్ కమిటీ ఇంతకుముందు ఏం చెప్పిందనేది వారు చాలా సుదీర్ఘంగా చెప్పినప్పటికి మొట్ట మొదటి అంశం సూపర్ క్యాపిటల్ వద్దని చెప్పింది, ఒకే చోట కుప్ప పోసినట్టుగా మీరు దీనిని ఏర్పాటు చేయవద్దని చెప్పింది. అంతేకాదు ప్లానింగ్, డిజైనింగ్ అండ్ ఫంక్షనింగ్ ఆఫ్ సిటి ఈజ్ ఏ లాంగ్ ప్రాసెస్ కొత్తగా ఒక నగరం నిర్మాణం చేయాలంటే చాలా సుదీర్ఘమైన ప్రాసెస్, కాబట్టి దీనిమీద ఆచితూచి అడుగులు వేయాలని శివరామకృష్ణన్ కమిటీ చెప్పింది, వాళ్లు మూడు ఆప్షన్లు చెప్పారు, ఒకటి గ్రీన్ ఫీల్డ్ నగరాన్ని కొత్తగా నిర్మాణం చేసుకోవడం, రెండవది ఉన్న నగరాన్ని అనుకూలంగా విస్తరించుకోవడం, మూడవది డిస్ట్రిబ్యూషన్ ఆఫ్ డెవలప్‌మెంట్, ఈ మూడు ఆప్షన్లు ఇచ్చారు. కానీ చాలా సీనియరు, బోలెడంత అనుభవం ఉన్న చంద్రబాబునాయుడు గారు కొత్త నగరాన్ని నిర్మాణం చేసుకొనే ఒక ఆలోచన తీసుకున్నారు. కానీ ఇవాళ గ్రీన్ ఫీల్డ్ సిటీ నిర్మాణం ఒక ఫెయిల్యూర్ మోడల్‌గా మన కళ్లముందు కనిపిస్తోంది.

మ.1.50

అధ్యక్షా ఈరోజు అమరావతిని మనం చూస్తే అది చరిత్రలో కేవలం గ్రాఫిక్ సిటీగా ఉండిపోయిందే తప్ప రియల్ సిటీగా ఇవ్వాల్టి వరకు రాలేదు. దీనికి కారణాలు ఏమిటని మనం ఒకసారి విశ్లేషించుకుంటే డిజైన్లు, విదేశీ బృందాలు, గ్రాఫిక్స్ అని సినిమా డైరెక్టర్లను తీసుకొచ్చి సెట్టింగ్‌లు వేసి రకరకాలుగా నాలుగు సంవత్సరాలు సమయం వృథా చేసారు. ఎవరెవరో మాకియన్ జపాన్ నుంచి, లండన్ నుంచి తీసుకు రావడం దానిని ప్రదర్శించడం, బయటి ప్రపంచానికి ఇక్కడ ఏదో జరిగిపోతుందని ఒక భ్రమను నాలుగు సంవత్సరాల పాటు కల్పిస్తూ చివరికి ఏంజరిగిందంటే రైతుల నుండి తీసుకొన్న భూములకు వారికి ఇవ్వవలసిన ప్లాట్స్ కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నాం. అంచనా ప్రకారం వాళ్లు ఏదైతే డెవలప్ చేద్దామనుకొన్నారో దానిలో 10% కూడా డెవలప్ చేయకుండా ఈ రాష్ట్రాన్ని ఒక తప్పుదారి పట్టిస్తూ, అమరావతి అనే ఒక మహానగరాన్ని తాను నిర్మాణం చేసినట్లుగా చంద్రబాబునాయుడుగారు ప్రచారం చేస్తున్నారు. ఆయన అదృష్టం ఏమిటంటే బాజా భజంత్రీలు, మార్కెట్ మాయాజాలం, ఆయన ఏమి చెప్పినా కూడా ఆహా ఓహో అని ప్రచారం చేసే ఒక పెద్ద వ్యవస్థ ఆయనకు ఉంది. ఆ వ్యవస్థ ఆయనను ఎంతో గొప్ప నాయకుడిగా ఎంతో విజనరీ ఉన్న నాయకుడిగా చిత్రీకరించే ప్రయత్నం చేసింది. ఆ మాయలో పడి ప్రజలను కూడా అదే మాయలో పెట్టాలని ప్రయత్నం చేసారు. ఈరోజు ఒక సమస్య ఉంది. ఆయన టేకప్ చేసిన రాజధాని ఎక్కడిది అక్కడే ఉంది. ఈ రాజధాని నిర్మాణం చేయాలంటే ఆయన అంచనా ప్రకారం కేవలం తీసుకున్న 53 వేల ఎకరాలని ఎకరానికి రెండు కోట్లు చొప్పున 1కోటి 9 లక్షల కోట్ల రూపాయలతో ప్రాథమికంగా అభివృద్ధి చేయగలుగుతారు. ఇదికాకుండా ఇతర మౌలిక సదుపాయాలన్ని కావాలంటే రూ.4, 5 లక్షల కోట్లు కావాలని ఆయనే ఇంతకుముందు పలు సందర్భాలలో ప్రకటించారు. కాని వాస్తవానికి గత 5 సంవత్సరాలలో చంద్రబాబునాయుడుగారి సర్కార్ ఈ రాష్ట్రంలో అమరావతి నిర్మాణం కోసం పెట్టింది దాదాపుగా రూ.5700 కోట్లు. ఈ రూ.5700 కోట్లు కాకుండా మరో రూ.2700కోట్లు అమరావతి కోసం ఖర్చు పెట్టి ఆ అప్పు మా ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి గారికి మిగిల్చి వాళ్లు వెళ్లిపోయారు. ఇదే ఫేజ్‌లో ఖర్చు పెట్టుకుంటూ వెళితే ఈయన చెప్పిన రూ.1లక్ష 9 వేల కోట్లు ఎస్కలేషన్‌లో కనీసం రూ.3 లక్షల కోట్లు అయితే అది ఎప్పటికి ఈ రాజధాని నిర్మాణం మీద ఖర్చుపెట్టగలుగుతాము అనేది ఒక మౌలికమైన ప్రశ్న. అదేకాదు ఈరోజు అభివృద్ధి అనేది ఒకప్రక్క అజెండాగా, ఒకప్రక్క ప్రజల ఆకాంక్షగా మారిపోయింది. మాజిల్లాకు ఏమి ఇచ్చారు? మా ప్రాంతానికి ఏమిఇచ్చారు? మాఊరికి మీరేమి ఇచ్చారు అని ప్రజలు నిలదీసే స్థాయికి వారిలో చైతన్యం వచ్చింది. కేవలం అమరావతి నిర్మాణం మీద మొత్తం దృష్టిపెట్టి తెచ్చిన అప్పులో, ఉన్న డబ్బులో అక్కడే కుప్పగా పోస్తే మిగలిన ప్రాంతాలను, మిగిలిన అవసరాలను నిర్లక్ష్యం చేసి వదిలేయాలా? విద్యను, వైద్యాన్ని, వ్యవసాయాన్ని, సాగునీటి రంగాన్ని, తాగునీటి పరిష్కారాన్ని ఏంచేయాలి? సమస్యల పరిష్కారాన్ని ఏం చేయాలి? వాటన్నింటిని గాలికి వదిలేసి ఒక అమరావతినే నిర్మాణం చేయాలా అని ఒక ఆలోచన ఈ ప్రభుత్వం ముందుకు

వచ్చినపుడు, సమగ్రమైన అభివృద్ధి అన్ని ప్రాంతాలకు జరగాలి అన్ని ప్రాంతాల ప్రజల మనోభావాలకు కూడా గౌరవం ఇవ్వాలి అని ఈ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ఆ నిర్ణయం ప్రకారమే ఈ పరిపాలన వికేంద్రీకరణ, అభివృద్ధి వికేంద్రికరణ జరగాలి అని నిపుణులు, నైపుణ్యా సంస్థలు ఏదైతే చెప్పాయో దాన్ని ఒక మార్గంగా ఈరోజు హైపవర్ కమిటీ ప్రభుత్వానికి సూచించింది. దాన్ని ముఖ్యమంత్రిగారు, కేబినెట్ ఈరోజు ఆమోదించాయి. మేము ఒకటే చెబుతున్నాం. ఒకవేళ నిజంగానే చంద్రబాబునాయుడుగారి కలలని జగన్‌మోహన్‌రెడ్డిగారు నిజం చేసి చూపించాలి అంటే ఏంకావాలి? ఎన్నాళ్లు పడుతుంది? నేను ఒక చిన్న statement. Amaravati will have a total population of 40lakh people in 35years over 20lakh jobs will be created in the next 25 to 35years. It will be truly a world class city that is vibrant, smart, happy and liveable అని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మినిష్టర్ పి. నారాయణ అప్పుడు ఇచ్చిన స్టేట్‌మెంట్. అంటే ఆ ప్రభుత్వ అంచనాల ప్రకారమే అమరావతి నిర్మాణానికి కనీసం 35 సంవత్సరాలు పడుతుందట. 35 సంవత్సరాలు ఈ నగరాన్ని నిర్మాణం చేసి, ఇది గొప్ప రాజధాని అని గొప్పలు చెప్పుకునే కార్యక్రమం కోసం మొత్తం వ్యవస్థను గాలికి వదిలేయాలనేది వారి ఆలోచన. ఈ రాష్ట్రంలో ఉన్న వనరులను వినియోగించుకుంటూ, అన్ని ప్రాంతాలకు, అన్ని వర్గాలకు, అన్ని కులాలకు, అన్ని మతాలకు న్యాయం చేయాలనేది గౌరవముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి గారి ఆలోచన.

అధ్యక్షా, శివరామకృష్ణన్ కమిటీ ఒక విషయాన్ని చెప్పింది. రెండు నుంచి మూడు లక్షల ఉపాధి అవకాశాలను, ఉద్యోగాలను ప్రతి సంవత్సరం కల్పించుకుంటూ వెళితే తప్ప వచ్చే 25 సంవత్సరాలలో ఈ రాష్ట్రంలో మీరు ఉద్యోగ, ఉపాధి కల్పన చేయలేరు దానికి అనుగుణంగా ప్లాన్ చేసుకోమని చెప్పింది. వాళ్లు చెప్పిన ప్రకారం అమరావతిని నిర్మాణం చేస్తే వచ్చే 25, 30 సంవత్సరాలలో రెండు లక్షల ఉద్యోగాలు లేదా రెండు, మూడు లక్షల ఉపాధి అవకాశాలు ఎక్కడనుండి వస్తాయి? రియాల్టికి దూరంగా కలలలో జీవించి, కలలలో విహరించి, ఆ కలలను నిజం చేయమని ఈ ప్రభుత్వాన్ని చంద్రబాబునాయుడుగారి పార్టీ డిమాండ్ చేస్తుంది. లోతులకు వెళితే నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ ఏమి చెప్పింది? చివరకు ప్రపంచ బ్యాంకు నిధులు ఇవ్వం అని చెప్పి వెనక్కు వెళ్లిపోయింది. Amaravati Sustainable Infrastructure and Institutional Development plan క్రింద నిధులు ఇస్తానని చెప్పిన ప్రపంచ బ్యాంకుకు రైతులు, NGOs కంప్లైంట్ చేశారు. ఇక్కడ పరిస్థితులు అనుకూలంగా లేవు. అమరావతి మీద మేము మీకు అప్పు కూడా ఇవ్వమని చెప్పేసి వెనక్కు వెళ్లిపోయిన పరిస్థితి. అయితే ప్రపంచ బ్యాంకు ఎప్పుడైతే అప్పు ఇవ్వమని చెప్పిందో చంద్రబాబునాయుడుగారు మా గౌరవ ముఖ్యమంత్రి మీద ఆయన వల్లనే ఆగిపోయింది అన్నట్లుగా బురద జల్లుతున్నారు. ఈ సందర్భంగా నేను ఒక విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ చంద్రబాబునాయుడుగారి డ్రీమ్ కేపిటల్‌కు సంబంధించి ప్రపంచబ్యాంకు ఏమని చెప్పింది అంటే Amaravati Sustainable Infrastructure and Institutional Development Project has been dropped అని ఏమి చెబుతుందంటే చాలా కంప్లైంట్లు రైతులనుంచి, NGOs నుంచి వచ్చాయి కాబట్టి మేము దానిని పరిగణనలోనికి

తీసుకోవటంలేదని, దీని మీద ఒక working group అపాయింట్ చేసింది. World Bank project ఇచ్చినప్పుడు ఒక వర్కింగ్ గ్రూప్ దానిమీద వర్క్ చేస్తుంటుంది. వాళ్లు ఏమి చెప్పారు అంటే we asked the bank to give us..... Official figures show the total cost of the project proposed to the World Bank by the previous Telugu Desam Party (TDP) government headed by N. Chandrababu Naidu in 2016 was $715 million. While the project was under examination of the World Bank, it received a large number of complaints from farmers who had refused to surrender their lands and also some NGO representatives, saying that the Amaravati project was not sustainable and was being constructed in violation of environmental laws. Subsequently, a team of officials from the World Bank inspected the capital region and interacted with the stakeholders and kept the loan proposal in abeyance. Meanwhile, the Working Group on International Financial Institutions welcomed the World Bank's decision and said "The Bank arrived at this decision after a series of representations from many people's movements and civil society organizations over the past years. Cognizance of the gross violations involved in the Amaravati Capital City project, threatening the livelihood of people and fragile environment. After Narmada and Tata Mundra, this is the third major victory against the World Bank Group". చూడండి. అంటే ఒక పర్యావరణాన్ని నాశనం చేసే నగరంగా దానిని బయటి ప్రపంచం చూస్తోంది తప్ప ఈయన చెబుతున్నట్లుగా ఒక అంతర్జాతీయ ప్రమాణం ఉన్న కలల రాజధానిగా బయటి ప్రపంచం చూడటం లేదు. కొంతమందికి అది కలల రాజధాని. ఎందుకంటే వాళ్ల ఆత్మ అక్కడ ఉంది. ఇంతకు ముందు కూడా నేను ఒక సందర్భంలో చెప్పాను. మాయల ఫకీర్ ప్రాణం చిలుకలో ఉన్నట్లుగా చంద్రబాబునాయుడుగారి ప్రాణం అమరావతిలో ఉంది. ఇలా టచ్ చేసిన వెంటనే జోలె పట్టుకుని రోడ్డు మీదకు వచ్చే పరిస్థితి. ఆయన 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో హుదూద్ తుఫాను వచ్చినప్పుడు గానీ, సునామీ వచ్చినప్పుడు గానీ, రైతులు చనిపోయినప్పుడు గానీ, ఇతర విపత్కర పరిస్థితులప్పుడు గానీ ఎప్పుడూ జోలె పట్టలేదు. చివరకు వారి కుటుంబసభ్యులు వారి సతీమణి స్వయంగా గాజులు వితరణ ఇచ్చినట్లుగా మీడియాలో చూశాం. అంటే వారికి అమరావతిపై ఎంత ఆందోళన ఉందో చూడండి. వాళ్లు ఒక నగరాన్ని నిర్మాణం చేసుకుని కులీకుతుబ్‌షాలాగా శాశ్వత కీర్తి తెచ్చుకోవాలని అనుకున్నారు.

మ.2.00

కానీ ఎక్కడ నుంచి వస్తుంది. కీర్తి అలా రాదు. నిజంగా చేసే పనుల్లో ఆత్మ ఉంటే, ప్రజలు హర్షిస్తే కీర్తి వస్తుంది. రాజశేఖరరెడ్డిగారు ప్రజల కోణంలో చూసి పనిచేశారు కాబట్టే వారిని రాష్ట్ర ప్రజలంతా గుర్తు పెట్టుకుంటారు. రాజశేఖరరెడ్డిగారు చెప్పిన ఒక అంశాన్ని ఇపుడు మీద్వారా చెబుతాను. సమతుల్య అభివృద్ధికి, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వాలు పనిచేయాలి. లేదంటే అధికారం అర్థరహితమని రాజశేఖరరెడ్డిగారు ఒక సందర్భంలో చెప్పారు. ప్రజల ఆకాంక్షలకు, సమతుల్య అభివృద్ధికి కట్టుబడకుండా రాజధాని నగర నిర్మాణం చేయాలనుకోవడం ప్రస్తుత దుస్థితికి కారణం. నిధులిస్తామన్న ప్రపంచ బ్యాంక్ వెనక్కు వెళ్లింది. రాజధాని అంటే ఏమిటన్న ప్రశ్న ప్రస్తుతం ప్రజలలో

ఉంది. పరిపాలనా కేంద్రంగా మౌలిక వసతులు కావాలి. కానీ ఆయన మహానగరాన్నే కట్టాలనుకున్నారు. అలా కాకుండా అనువైన ప్రాంతాన్ని లేదా నగరాన్ని ఎంపిక చేసుకొని అక్కడ అవసరమైన మౌలిక వసతులు కల్పించి ఉంటే రాజధానికి ఒక రూపం వచ్చి ఉండేది. కానీ చంద్రబాబు నాయుడుగారి దురాశకు, అత్యాశకు, దూరాలోచనలకు, అవినీతి ఆలోచనలకు రాజధాని ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నట్లుగా ఉంది.

హైదరాబాదుతోబాటు ఇతర నగరాలు వాటంతట అవే పెరిగాయి. నగరం పెరగాలంటే కొన్ని లక్షణాలుండాలి. ప్రస్తుత విశాఖపట్నం నగరం ఒకప్పుడు చిన్న మత్స్యకార గ్రామం. అలాంటి కుగ్రామం ప్రస్తుతం శాఖోపశాఖలుగా విస్తరించి విశాఖపట్నం మహానగరంగా అవతరించింది. ఈ రాష్ట్రంలోని అన్ని నగరాలకంటే విశాఖపట్నమే అతి పెద్ద నగరం. అక్కడ చాలా పరిశ్రమలు, పోర్టు ఉన్నాయి, కనెక్టివిటీ, భూమి కూడా ఉంది. అన్ని వనరులున్న విశాఖపట్నం నగరంలో రాజధాని పెట్టాలన్న ఆలోచన ఆరోజు వారికి రాలేదు. ప్రస్తుత ముఖ్యమంత్రిగారు అభివృద్ధిని డైవర్సిఫై చేస్తున్నారు. అమరావతిని నిర్లక్ష్యం చేయడంలేదు, ఇక్కడ లెజిస్లేటివ్ కేపిటల్ ఉంటుంది. ఇక్కడే లెజిస్లేటివ్ అఫైర్స్ అన్నీ జరుగుతాయి. కానీ ఎగ్జిక్యూటివ్ కేపిటల్‌గా విశాఖపట్టణాన్ని చేయాలని ముఖ్యమంత్రిగారు నిర్ణయించారు. విశాఖపట్టణాన్ని ఎవరూ ప్రత్యేక నగరంగా గుర్తించవలసిన అవసరం లేదు. ఆసియాలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంగా విశాఖపట్నం గుర్తించబడింది. చంద్రబాబు నాయుడుగారి 2014-19 పాలనా కాలంలో పెట్టుబడుల సదస్సు విశాఖపట్నంలోనే నిర్వహించారు. విశాఖపట్నంలోనే కొద్దోగొప్పో వసతులున్నాయి కాబట్టి పెట్టుబడిదారులు వచ్చినపుడు ఈ నగరం బాగుంది కాబట్టి పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తారని పెట్టారు. మా సోదరుడు విశాఖపట్నంలో నోవాటెల్ ఉందని పెట్టారని అంటున్నారు. వారి ఆలోచనలు అలా ఉంటాయి కాబట్టి మావారికి ఇలాంటి ఆలోచనలు వస్తున్నాయి. 22లక్షల కోట్లు పెట్టుబడి పెడతామని ఆ భాగస్వామ్య సదస్సులో కమిట్ అయితే వాటిలో 50శాతం పెట్టుబడులు విశాఖపట్నం పరిసర ప్రాంతాలలోనే పెట్టడానికి ముందుకు వచ్చారని మీద్వారా సభకు తెలియజేస్తున్నాను. పెట్టుబడులు పెట్టడానికి బయటి ప్రపంచం రాజధానిగా గుర్తించిన అమరావతిని కాకుండా మొదటినుంచి విశాఖపట్టణాన్ని గుర్తించిందనే విషయాన్ని చెప్పడానికి ఉదాహరణగా చెబుతున్నాను.

వెనుకబాటుతనాన్ని గుర్తించడానికి వస్తే, నీతి ఆయోగ్ దేశంలో వెనుకబడిన 105 జిల్లాలను గుర్తించగా మన రాష్ట్రంలోని కడప, విశాఖపట్నం, విజయనగరం జిల్లాలు వెనుకబడి ఉన్నాయని ఇటీవల ఒక రిపోర్టు వెలువరించింది. రాష్ట్రంలోని ఉత్తరాంధ్ర జిల్లాలు, రాయలసీమలోని జిల్లాలను చూసినపుడు పాలకులు సిగ్గుతో తలదించుకోవాలి. శాశ్వత ప్రాతిపదికన అభివృద్ధి చేయకపోవడానికి గల కారణాలను మనం సమీక్షించుకోవాలి. వ్యవసాయశాఖ మంత్రిగా నేను విశాఖపట్నంలో సమీక్షించినపుడు ఆ జిల్లాలో కేవలం ఒకే పంట మాత్రమే వస్తుంది. మిగిలిన అన్ని జిల్లాలలో సంవత్సరానికి రెండు పంటలు వస్తాయి. అక్కడ సాగునీటి వనరులు లేవు. రాష్ట్రంలో విశ్వవిద్యాలయం లేని జిల్లా విజయనగరం. మిగిలిన అన్ని

జిల్లాలలో విశ్వవిద్యాలయాలున్నాయి. మావోయిస్టుల ప్రభావం విశాఖపట్నం జిల్లాలో ఎక్కువ ఉంది, అక్కడ రాజధాని ఎలా పెడతారని మీడియాలో వార్తలు వస్తున్నాయి. విశాఖపట్నంలో ఎగ్జిక్యూటివ్ కేపిటల్ పెట్టడానికి వ్యతిరేకించే శక్తులు తెలుగుదేశం పార్టీ అనుకూల వాదనలు చేస్తూ విశాఖపట్నానికి మావోయిస్టుల ప్రభావం ఉందనే బ్రాండింగే వేస్తున్నాయి. తెలుగుదేశం పార్టీ పాలనాకాలంలో అప్పటి హోంశాఖ మంత్రి మాధవరెడ్డిగారు హైదరాబాదు నగరానికి సమీపంలో నక్సల్స్ దాడిలో మరణించిన విషయం వారికి తెలియదా? హైదరాబాద్ నగరానికి సమీపంలో దాడిచేశారని రాజధానిని హైదరాబాదు నుంచి మార్చేస్తారా? అవన్నీ తప్పుడు వాదనలు.

శ్రీకాకుళం జిల్లాలో పెత్తందారీతనాన్ని తట్టుకోలేక, వెనుకబాటుతనాన్ని తట్టుకోలేక నక్సల్‌బరీ ఉద్యమం పుట్టినది. వెనుకబడిన ప్రాంతంలో తిరుగుబాట్లు, పోరాటాలు ఉంటాయి. చంద్రబాబు నాయుడుగారు సృష్టించినట్లుగా అవి కృత్రిమ పోరాటాలు కావు. అవి ఆకలికేకల నుంచి వచ్చిన పోరాటాలు. అలాంటి వాటిని పరిష్కరించడం కోసమే దివంగత నేత రాజశేఖరరెడ్డిగారు అధికారంలోకి వచ్చిన తరవాత దేశంలో మొట్టమొదటిసారిగా నక్సల్స్‌ను చర్చకు పిలిచారు. మావోయిస్టుల ప్రభావం ఎక్కువగా ఉన్న విశాఖపట్నానికి రాజధానిని తరలిస్తున్నారని, అనువుగాని ప్రాంతానికి తరలిస్తున్నారని చెప్పడం, తప్పుడు సంకేతాలు ఇవ్వడం సిగ్గు చేటు. ఈ సందర్భంగా మరొక విషయం కూడా మీద్వారా సభ దృష్టికి తీసుకురావాలి. చంద్రబాబు నాయుడుగారికి క్లారిటీ మిస్ అయి కృత్రిమ వాదన తీసుకొస్తున్నారు. ఈమధ్య ఒక ప్రముఖ దినపత్రికలో ఒక ఆర్టికల్ వచ్చింది. మీరు అనుమతిస్తే ఆ ఆర్టికల్‌లోని కొంత భాగం చదివి వినిపిస్తాను. "చైనా ఇపుడు పక్కలో బల్లెంలా పాకిస్థాన్‌ను దువ్వే దేశంగా ఉన్న నేపథ్యంలో భారత్ బౌద్ధ దౌత్య మంత్రాంగాన్ని ఉధృతం చేసుకోవాలి. దేశంలోని బౌద్ధ ప్రాంతాలను అభివృదిపరిచి ఆయా దేశాల ప్రతినిధులను తరచూ ఆహ్వానిస్తూ ఉండాలి. ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి ఉన్నట్లయితే భారత్ విదేశాలతో మంచి సంబంధాలను పెంపొందించుకోవడం మరింత సులువవుతుంది. అమరావతిలోనూ బుద్ధుడు నడయాడినట్లుగా, ఆపై అశోకుడు అక్కడ స్తూప నిర్మాణం చేపట్టినట్లుగా బౌద్ధ గ్రంథాలు చెబుతున్నాయి. కనుక భారత్ బౌద్ధ దౌత్యంలో అమరావతి ప్రాశస్త్యం కీలకం అవుతుంది. రాజధాని నిర్మాణానికి అవసరమయ్యే నిధుల్లో కొంతమేర ఆయా దేశాలనుంచీ పొందవచ్చు. అమరావతికి విశిష్టత ఉండబట్టే రాజధాని నిర్మాణానికి నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపివ్వగానే ప్రజలు దాదాపు 58 లక్షల ఇటుకలను ఇచ్చారు. రాష్ట్రానికి సరిగ్గా మధ్యలో అమరావతి ఉంది కాబట్టి రాజధానిగా కొనసాగించడం ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. అమరావతి బ్రహ్మాండమైన చారిత్రక సంపదను కలిగి ఉంది. కాబట్టి దాన్ని చూపించి బౌద్ధ దేశాలతో దృఢమైన బంధాలను ఏర్పరచుకోవడం భారత్‌కు అవసరం. మామూలు అమరావతిని చూపిస్తే అప్పుడప్పుడు ఏ బౌద్ధ సన్యాసుల బృందమో వచ్చి పోవడం మినహా ప్రయోజనం ఉండదు. ఒక రాష్ట్రానికి రాజధానిగా పేర్కొంటూ ఆహ్వానించినప్పుడు ఆయా దేశాధినేతలు సైతం ఇక్కడికి రాగలుగుతారు. బౌద్ధ విహారాలకు విరాళాలతో సరిపెట్టకుండా పెట్టుబడులకూ ఆసక్తి చూపించవచ్చు

అన్నింటినీ మించి, భారత్ ఏదైనా విపత్కర పరిస్థితిని ఎదుర్కొన్నప్పుడు తామంతా ఉన్నామనే భరోసా, మనోధైర్యం ఆయా దేశాల నుంచి లభిస్తాయి. అమరావతిని కాదని రాజధానిని తరలిస్తే భారత ప్రయోజనాలను, అందివస్తున్న అవకాశాలను కాలరాసుకొన్నట్లవుతుంది. ఇదేమీ మతకోణం కానేకాదు. చైనాతో సహా కొన్ని దేశాలు అనుసరిస్తున్న దౌత్య నీతి."

ఇది ప్రముఖ దినపత్రిక ఈనాడులో వచ్చిన ఆర్టికల్. ఎంత కృత్రిమమైన వాదనలో ఒకసారి చూడండి. ఇక్కడ అమరావతి ఉంటే దౌత్యనీతి, ఇతర దేశాలు వచ్చి పెట్టుబడులు, యుద్ధాలు వస్తే సహాయం, ఇంతకన్నా దిగజారుడుతనం ఉంటే తెలుగుదేశం పార్టీ వారే చెప్పాలి. ఇది చాలా టూ మచ్. ఎలాంటి వాదన చేస్తున్నారో చూడండి. అమరావతి మావాళ్ల కోసం కట్టుకుందామనుకున్నాం కాబట్టి కొనసాగించమని వారిని చెప్పమని ప్రధాన ప్రతిపక్ష నాయకుడు గారు కోరితే పరిశీలిస్తానని ముఖ్యమంత్రిగారు చెబుతారు.

మ.2.10

అధ్యక్షా, ఈ మధ్య కాలంలో చంద్రబాబు నాయుడు గారు ఒక వాదన వినిపిస్తున్నారు. నామీద కోపంతోనో, ఒక సామాజిక వర్గం మీద కోపంతోనో జగన్మోహన్ రెడ్డి గారు రాజధాని మార్చకూడదు అని బయట మాట్లాడుతున్నారు. అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారి మీద కోప్పడవలసిన అవసరం జగన్మోహన్ రెడ్డి గారికేముంది? చంద్రబాబు నాయుడు గారిని ఎక్కడి నుంచి ఎక్కడకి దింపేశారు. దేశంలోనే చక్రం తిప్పుతానన్న స్థాయి నుంచి 23 స్థానాలకు పడిపోయి 29 గ్రామాల్లో తిరుగుతున్నారు. నేను చక్రం తిప్పుతున్నాను, 29 రాష్ట్రాల్లో జాతీయ స్థాయి రాజకీయాలు చేస్తున్నాను అన్న వ్యక్తిని 29గ్రామాలకు జగన్మోహన్ రెడ్డి గారు దింపేశారు. ఇంతకన్నా రాజకీయంగా ఆయనకు పతనమేముంటుంది? ఒక నాయకుడు ఎక్కడో దేశ స్థాయిలో ఆలోచన చేస్తూ మూడుసార్లు ముఖ్యమంత్రిగా చేశాను అని చెప్పిన వ్యక్తి 29 గ్రామాలకు పడిపోయిన తరువాత ఇంకా జగన్మోహన్ రెడ్డి గారికి ఆయన మీద కోపం ఎందుకుంటుంది అని అడుగుతున్నాను. పైగా ఒక సామాజిక వర్గం మీద అంటే ఇన్‌డైరెక్టుగా ఆయనకు చెందిన సామాజికవర్గం మీద జగన్మోహన్‌రెడ్డి గారు కోపం పెంచుకున్నట్లుగా మాట్లాడుతున్నారు.

అధ్యక్షా, చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి. ఇప్పుడు ఒక్క ఉదాహరణ చెబుతాను. జగన్మోహన్ రెడ్డి గారి చుట్టూ ఉన్నవాళ్లల్లో ప్రాణాలు ఇచ్చే వారిలో చాలా మంది చంద్రబాబు నాయుడు గారి సామాజిక వర్గానికి చెందిన వారు కూడా ఉన్నారు. రఘురామ్ గారున్నారు. ఆయన ముందు వెళుతుంటే వెనకాల ముఖ్యమంత్రి గారు వస్తున్నారని అర్థము. కొడాలి నాని గారున్నారు. ఈ విధంగా అభిమానించే వాళ్లు కోకొల్లలు. ఒక సామాజికవర్గం పేరు చెప్పో, ఒక మతం పేరు చెప్పో రాజకీయం చేయాలి, తద్వారా ఏదో ఒక ప్రాంతంలో లాభపడాలని ప్రయత్నం చేస్తూ చంద్రబాబు నాయుడు గారి పరిస్థితి మబ్బుల్లో నీళ్లు చూసుకుని ముంత వొలకపోసుకున్నట్లుగా ఉంది. బహుశా నేను

అనుకుంటున్నాను. రాజకీయంగా పతనావస్థకు చేరిన వారి సొంత పార్టీని నిలబెట్టుకోవడానికి ఇదొక అస్త్రంగా భావించి ముందుకు వెళుతున్నారేమోననిపిస్తున్నది. ఎందుకంటే ఇసుక అన్నారు. ఫెయిల్ అయిపోయారు. ఇంగ్లీషు అన్నారు. దిక్కుతోచని పరిస్థితి వచ్చింది. ఇప్పుడు రాజధాని అంశంగా తీసుకున్నారు. ఇది కూడా అట్టర్‌ఫ్లాప్. ఇక్కడేమో ఆయన కూర్చుంటారు. బెంజ్‌సర్కిల్ దగ్గర డ్రామాలు చేస్తారు. జోలె పట్టుకుని తిరుగుతుంటారు. జోలె అంటే నాకు ఒక విషయం గుర్తుకు వస్తున్నది. విజన్ 2020 అని చంద్రబాబు నాయుడు గారు ఊదరగొట్టేసేవారు. చివరకు విజన్ 2020 ఏ పరిస్థితికి వచ్చిందంటే చంద్రబాబు నాయుడు గారు జోలె పట్టుకుని తిరిగే పరిస్థితికి వచ్చింది.

అధ్యక్షా, నేను అడుగుతున్నాను. వారు అమరావతి నిర్మాణానికి జనం దగ్గర డబ్బులు వసూలు చేస్తారు. అమరావతి కావాలని ఉద్యమం చేయడానికి జనం దగ్గర డబ్బులు వసూలు చేస్తారు. వారి జేబులో నుంచి ఎప్పుడైనా ఒక రూపాయైనా ఖర్చు పెట్టారా చెప్పండి అని కోరుతున్నాను. నిర్మాణానికి వసూలు చేసిన డబ్బులు ఎక్కడకు పోయాయో తెలియదు. 58 లక్షలు ఇటుకలు వచ్చాయంటారు. మట్టి తెచ్చాము, నీళ్లు తెచ్చాము అంటారు. ఎవరైనా ఏమైనా అంటే విరుచుకుపడతారు. ఎందుకంటే మీడియా సపోర్ట్ మీకు పూర్తిగా ఉంది కాబట్టి ఏమైనా చేయగలుగుతామని విరుచుకుపడతారు. కానీ ఇక్కడున్నది పగటి కలలు కనే నాయకుడు కాదు. వాస్తవాల్లో మాత్రమే బ్రతికే నాయకుడు, చెప్పింది మాత్రమే ఆచరించే నాయకుడు మా జగన్మోహన్ రెడ్డి గారు. ఉన్నదేదో నీతిగా, నిజాయితీగా చెప్పడము, చేయాలనుకున్న పనిని సూటిగా చేయడము ఆయన లక్షణము. అది చేసి చూపిస్తున్నారు. ఇవాళ అన్ని ప్రాంతాలకు సమానమైన అభివృద్ధి కావాలి. అన్ని ప్రాంతాలకు సమానమైన గౌరవం కావాలి. ఏ కులమైనా, ఏ మతమైనా వారి ఆత్మగౌరవాన్ని కాపాడాలనే లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ఈ నిర్ణయం తీసుకున్నారు.

అధ్యక్షా, ఇప్పుడు అచ్చెన్నాయుడు గారు సభలో లేరు. శ్రీకాకుళంలో పరిస్థితులేమిటో ఆయనకు తెలియదా? ఇందాక టిడిపికి చెందిన విశాఖపట్టణం శాసనసభ్యులు పోడియం వద్దకు రాకుండా అక్కడే ఎందుకు కూర్చున్నారు? వాళ్లకు తెలుసు. నీతి ఆయోగ్ లెక్కల ప్రకారం విశాఖ జిల్లా వెనుకబడిన జిల్లా. ఒక్క సిటీ తప్ప మిగతాదంతా వెనుకబడి ఉంది. అక్కడ గానీ ఎగ్జిక్యూటివ్ కేపిటల్ వస్తే తప్పకుండా ఆ మూడు జిల్లాలకు అదే విధంగా తూర్పుగోదావరి జిల్లాలో కొంత భాగానికి కూడా అభివృద్ధి ఫలాలు అందుతాయనేది దాంట్లో ఒక అర్థం. అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు చాలా సందర్భాల్లో వివిధ సమావేశాల్లో ఒకటే చెప్పారు. అభివృద్ధి వికేంద్రీకరణ అంటే జిల్లాల వారీగా అభివృద్ధి జరగాలి, ఆ ప్రాంతంలో ఉన్న వనరులు గుర్తించాలి. ఆ ప్రాంతంలో ఉన్న అవకాశాలను గుర్తించాలి. అంతకు ముందు ఇచ్చిన హామీలను గుర్తించండి. అంతకు ముందు కేంద్రం ఇస్తానన్న పథకాలను గుర్తించండి. వీటన్నింటినీ క్రోడీకరిస్తూ ఒక బ్లూప్రింట్ తీసుకుని రండి అని చెప్పారు. ప్రతీ జిల్లాకు

ఆకాంక్షలున్నాయి. నేను తూర్పుగోదావరి జిల్లా నుంచి మొన్ననే ఒక లిస్టు కూడా సమర్పించాను. ఉదాహరణకు సెంట్రల్ గవర్నమెంటు యాంఫీబియస్ వార్‌ఫేర్ ట్రైనింగ్ స్కూలును కాకినాడలో పెడతామని భారత ప్రభుత్వం 1992లో చెబితే ల్యాండ్ ఇచ్చారు. కానీ ఇవాల్టి వరకూ పెట్టలేదు. యూనివర్సిటీ లెర్నింగ్ సెంటర్‌ని టీచర్ ఎడ్యుకేషన్ కోసం పెడతామని ఫౌండేషన్ వేసి 10 సంవత్సరాలైంది. ఇంతవరకూ దానికి దిక్కూమొక్కూ లేదు. వీటన్నింటినీ ఒకచోట క్రోడీకరించి ఒక నివేదిక రూపంలోకి తీసుకు వస్తున్నాము. ఒక పద్ధతి ప్రకారం ఉన్న నిధుల ప్రకారం ఏ విధంగా అభివృద్ధి చేయాలి, ఎక్కడ ఎలాంటి ఇన్‌స్టిట్యూట్స్ రావాలి, ఎక్కడ ఏ రిసోర్సెస్‌ని ఏ విధంగా ఉపయోగించుకోవాలో ఈ ప్రభుత్వానికి తెలుసు. ఉదాహరణకు మచిలీపట్నం పోర్టుని చెప్పవచ్చు.

అధ్యక్షా, రాయలసీమలో మొన్ననే గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు స్టీల్ ప్లాంటుకు శంకుస్థాపన చేశారు. ఉపాధి అవకాశాలు రావాలి, ఉద్యోగాలు కావాలని ప్రతీ ప్రాంతానికి ఆకాంక్షలున్నాయి. వారి ఆకాంక్షలకు అనుగుణంగానే ఇవాళ ముందుకు వెళుతున్నాము. కర్నూలు రాజధానిగా మూడు సంవత్సరాలుంది. కర్నూలు రాజధాని కావాలని కూడా ఒక డిమాండ్ వినిపిస్తున్నది. కాబట్టి కర్నూలులో జ్యుడిషియల్ రాజధాని పెడతాము, ఆ విధంగా పెట్టే సూచనలున్నాయి, కమిటీ నివేదికలిచ్చాయి. దానిని మేము పరిశీలనలోకి తీసుకుంటున్నామని ముఖ్యమంత్రి గారు ఒక స్టేట్‌మెంటు ఇస్తే దానికి ప్రతిపక్ష సభ్యులు కర్నూలులో మీరు హైకోర్టు పెడితే ఏమి వస్తుంది రెండు జెరాక్స్ మెషీన్లు వస్తాయని చెబుతున్నారు. రెండు జెరాక్స్ మెషీన్లు కాదు. హెరిటేజ్ పాలబూత్‌లు కూడా అక్కడ వాళ్లు పెట్టుకోవచ్చు. ఒక ప్రాంతం పట్ల, ఒక వ్యవస్థ పట్ల వాళ్లకు చాలా చులకన ఉంది. మా ఊరిలో హైకోర్టు ఉంది, మా జిల్లాలో హైకోర్టు ఉంది, మా రాయలసీమలో హైకోర్టు ఉంది అంటే అదొక ఆత్మగౌరవం. ఒక పెద్ద ఇన్‌స్టిట్యూట్, ఒక రాజ్యాంగబద్ధమైన ఒక సంస్థ అక్కడ ఉంది అంటే ఆ ప్రాంతానికి గౌరవం. కానీ జెరాక్స్ మెషీన్ల దగ్గరనే వాళ్ల ఆలోచన ఆగిపోయింది. అంటే ఎంతసేపూ వ్యాపారదృష్టే. ఏదైనా వస్తే జెరాక్స్ మెషీన్ పెట్టుకోవచ్చా, పాలబూత్ పెట్టుకోవచ్చా, లేదా భూములు అమ్ముకోవచ్చా ఈ గోల తప్ప నిజంగా ఆ ప్రాంతానికి ఏమి గౌరవమిస్తున్నాము, ఆ ప్రాంతానికి ఏమి మేలు చేస్తున్నామనే ఆలోచన వాళ్లకు లేదు. కర్నూలు నడిబొడ్డుకి వెళ్లి ఇక్కడ హైకోర్టు పెట్టడానికి మేము వ్యతిరేకిస్తున్నామని చెప్పమనండి. విశాఖపట్టణం నడిబొడ్డున నిలుచుని ఇక్కడ ఎగ్జిక్యూటివ్ కేపిటల్ రావడాన్ని మేము వ్యతిరేకిస్తున్నామని చెప్పమనండి. చంద్రబాబునాయుడు గారికి తెలంగాణలో అలవాటైపోయింది. రెండు నాల్కల ధోరణి అక్కడో మాట, ఇక్కడో మాట. ఇక్కడ కూడా అదేవిధంగా జరుగుతుందనేది ఆయన ఆలోచన.

అధ్యక్షా, ఈ మధ్య ఇంకొక కొత్త వాదన తీసుకుని వచ్చారు. విశాఖపట్టణం చాలా దూరం ఇక్కడ నుంచి ఎలా వెళతారు అని ఇదొక పెద్ద వాదన. అధ్యక్షా, మా ఊరి నుంచి మీ ఊరికి ఎంత దూరమో, మీ ఊరి నుంచి మా ఊరికి అంతే దూరం. శ్రీకాకుళం వాళ్లకు అమరావతి ఎంత దూరమో, అమరావతిలో ఉన్న వాళ్లకు శ్రీకాకుళం అంతే దూరం. దూరాలు పెరుగుతాయా? ఈ దేశ రాజధాని ఢిల్లీ ఎక్కడుంది?

మొన్నటి వరకు ఉమ్మడి రాజధాని హైదరాబాద్ ఎక్కడుంది? అక్కడకు శ్రీకాకుళం వాళ్లు, అనంతపురం వాళ్లు, కడప వాళ్లు వెళ్లలేదా? చెన్నై ఒక మూలకు ఉంది. బెంగుళూరు ఒక పక్కకు ఉంటుంది. భువనేశ్వర్ ఒక మూలకు ఉంటుంది. అంటే ఒక సత్యదూరమైన మాటలను సృష్టించి ఆ సత్యదూరమైన మాటలను నిజమని నమ్మించడానికి ఆయనకున్న శక్తి సామర్థ్యాలను చంద్రబాబు నాయుడు గారు ధారపోస్తారు. దూరం ఒక కొలమానం ఎలా అవుతుంది? ఇదే మాట వస్తే సెక్రటేరియట్‌కి ఎవరు వస్తారు? సంవత్సరానికి ఎంత మంది వస్తారు? మొదట ఎవరు వస్తారు? సెక్రటేరియట్‌కు రాజకీయ నాయకులు వారికి సంబంధించిన వాళ్లు వస్తారు. తరువాత ఎవరు వస్తారు? పైరవీకారులు వస్తారు. తరువాత సి.ఎమ్.రిలీఫ్ ఫండ్ లాంటి అవసరాలు కావలసిన సామాన్యులు వస్తారు. అందుకే గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు వికేంద్రీకరణ జరగాలని చెబుతున్నారు. సిఎమ్ రిలీఫ్ ఫండ్ కోసమో, ఒక చిన్న ట్రాన్స్‌ఫర్ కోసమో వాళ్లు ఇక్కడిదాకా రానవసరం లే దు. ఒక రీజనల్ సెటప్ పెడతాము ఒక జోనల్ సెటప్ తీసుకుని వస్తాము. అది కాకుండా జిల్లాల్లో ఉన్న కలెక్టరేట్లు గానీ, జిల్లా పరిషత్తులను గానీ బలోపేతం చేస్తాము అని చెప్పారు. ఇవాళ గ్రామ సచివాలయ వ్యవస్థతోబాటు ఒక వాలంటీర్ వ్యవస్థను ఎందుకు తీసుకుని వచ్చారు? డోర్‌స్టెప్‌కు ప్రభుత్వ సేవలు అందించాలని తీసుకుని వచ్చారు.

మ.2.20

ప్రజలే ఏ జన్మభూమి కమిటీ దగ్గరకో వెళ్లి మాకు ఇది కావాలని దేబిరించే పరిస్థితి లేకుండా మీ దగ్గరకు ప్రభుత్వమే వచ్చి మీ అవసరాలను తెలుసుకుని తీరుస్తామని చెప్పడం కోసం ఇవాళ ఒక వ్యవస్థనే క్రియేట్ చేశారు. కొత్తగా ఒక వ్యవస్థను క్రియేట్ చేసి సంస్కరణలను తీసుకొచ్చి ఈ రాష్ట్రం మొత్తంలో సమగ్రమైన అభివృద్ధి జరగాలనే ఆలోచనతో గౌరవ ముఖ్యమంత్రిగారు ముందుకెళుతుంటే, అది వారికి కన్నుకుట్టినట్లు అనిపిస్తుంది. తప్పుడు ప్రచారం చేస్తున్నారు. లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు. అమరావతిలో ఇదిగో మీరు మీ బినామీల పేరున, మీ బంధువుల పేరున, మీ అనుయాయుల పేరున భూములను కొనుకున్నారని ఆధారాలతోసహా చెబుతుంటే ఆలులేదు చూలులేదు విశాఖపట్నంలో భూములున్నాయని చెబుతున్నారు. విశాఖపట్నం మాత్రమే కాదు అమరావతి కాదు, అనకాపల్లి కాదు, అండమాన్‌నికోబార్‌కు వెళ్లినా చంద్రబాబు నాయుడు గారికి సంబంధించిన వాళ్లకే భూములుంటాయి. ఇక ఎవ్వరికి సంబంధించిన వాళ్లకు భూములు ఉండవు. డబ్బులు వాళ్ల దగ్గరే ఉన్నాయి గాని ఎవడి దగ్గర ఉన్నాయి. ఎందుకంటే వారిది వ్యాపారాలు చేసే నేచర్. డబ్బులను సంపాదించే ఆలోచన. తప్పేమి కాదు. ఎక్కడ వ్యాపారానికి అనువుగా ఉంటే అక్కడికి వెళ్లి వ్యాపారం చేయగలుగుతారు. దాన్ని ఎవరూ తప్పు పట్టడం లేదు. విశాఖపట్నంలో ఎంవిఎస్ మూర్తిగారు ఎంపీ అయ్యింది ఎప్పుడు? ఆయన ఏ సామాజిక వర్గం? అందుకనే అప్పటి నుంచి ఇప్పటిదాకా అన్ని ప్రాంతాల్లో అందరికీ సమాన అవకాశాలు వస్తాయి. కొత్తగా ఒక కులం మీదనో లేక ఒక వ్యక్తి మీదనో ఇలాంటి ఆరోపణలు చేయడం సమంజసం కాదు. మీరు తప్పు చేస్తున్నారంటే లేదు మీరు తప్పు

చేస్తున్నారని బురదజల్లే కార్యక్రమం చేయడం మంచిది కాదని ఈ సందర్భంగా తమరి ద్వారా సభ దృష్టికి తీసుకొస్తున్నాను. మాట్లాడితే ఎన్నికలు పెట్టండి, రెఫరెండం చేయండి, మళ్లీ ఎన్నికలకు వెళదాం, ఈసారి గనుక నేను ఓడిపోతే రాజకీయాల నుండి తప్పుకుంటానని చంద్రబాబు నాయుడు గారు చెబుతున్నారు. మంగళగిరి, తాడికొండ ఈ రెండు నియోజకవర్గాలు అమరావతి పరిధిలోనే ఉన్నాయి. ఈ రెండు నియోజకవర్గాల్లో మీరు గెలిచారా? మంగళగిరిలో మీ అభ్యర్థి ఎవరు? మీ (శ్రీ నారా చంద్రబాబునాయుడ్ని ఉద్దేశించి) తనయుడు కదా! మీరు ఓడిపోయారు కదా అది రెఫరెండమ్ కాదా? అంతకంటే పెద్ద రెఫరెండమ్ ఏముంటుంది. అయిదేళ్లపాటు ఒక అద్భుతమైన కలల రాజధానిని, ప్రపంచంలోనే పేరున్న ఒక అద్భుతమైన మహానగరాన్ని నేను నిర్మాణం చేశాను, చేస్తున్నానని చెప్పిన చంద్రబాబు నాయుడు గారిని చాలుచాలులే నీ గొప్పలని అమరావతి ప్రాంతంలో రెండు చోట్ల తిరస్కరిస్తే అది రెఫరెండమ్ కాదా? మళ్లీ కొత్తగా రెఫరెండమ్ కావాలా? ఆయనకు అది రెఫరెండమ్ కాదు అర్జెంటుగా ఎలక్షన్ కావాలి. ఎలక్షన్ పెడితే ప్రస్తుతం ఉన్న 23 సీట్లకు గాను రెండోమూడో వస్తాయి. ఇంతకుముందు ఆర్థికశాఖామంత్రిగారు మాట్లాడుతూ 800 మంది తెల్ల రేషన్‌కార్డుదారులు ఇంకొక 60మంది తెలంగాణాలో స్థిరపడ్డ తెల్లరేషన్ కార్డుదారులు ఇక్కడ భూములను కొన్నారని చెప్పారు. 800 మంది తెల్ల రేషన్‌కార్డుదారులేకాదు, మనకు తెలియని ఎంతో మంది ఎల్లో రేషన్ కార్డుదారులు కూడా కొనుక్కున్నారు. సమస్య అంతా అక్కడే వచ్చింది. సమస్యంతా సృష్టించింది అక్కడే. ఎక్కడ పెడతారో తెలుసుకుని, ఈ మారుమూల ప్రాంతంలో ల్యాండ్ పూలింగ్ లాంటి ఒక సొంత విధానాలను క్రియేట్ చేసి, వాళ్లే సరిహద్దులను నిర్ణయించుకుంటారు, వాళ్లే జోన్లను నిర్ణయించుకుంటారు, వాళ్లే భూములను కొనుక్కుంటారు, వాళ్లే గీతలు గీసుకుంటారు, వాళ్లే అసైన్డ్ భూములను తీసుకుంటారు, చట్టాలను మార్చుకుంటారు, మహానగర నిర్మాణం చేస్తున్నాము మీరందరు చప్పట్లు కొట్టండి అంటారు. ప్రజలేమీ చూడటం లేదంటే వాళ్ల పొరపాటు. అందుకే ఇవాళ అలాంటి తీర్పు వచ్చింది. అయినా సరే వాళ్ల ఆలోచనల్లో ఎక్కడా మార్పు రావడం లేదు.

మొన్న ఎవరో ఒక మిత్రుడు చెబుతున్నాడు, సిఆర్‌డిఏ అంటే అబ్రివేషన్ ఏమంటే చంద్రబాబు రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ ఏజన్సీ అంట. ఎందుకంటే ఈయనే ఏజెంటుగా అందరికీ చేసిపెట్టాడని ఆ పేరు వచ్చింది. అలాంటి సీఆర్‌డీఏని నిర్మించి మేము చరిత్రలో నిలిచిపోతామంటే ఎలా నిలిచిపోతారు? ఇవాళ రీజనల్ ఇమ్‌బ్యాలెన్స్ అనేది ఒక పెద్ద డిబేటబుల్ ఇష్యూ. ఈ ప్రాంతీయ అసమానతలను ఏ విధంగా తొలగించాలని గత ప్రభుత్వం వారి అయిదేళ్లలో ఎప్పుడైనా ఆలోచన చేసిందా? ప్రాంతీయ అసమానతలను తొలగించడానికి మేము ఈ ఒక్క చర్యను తీసుకున్నామని ఈ సభలో నిలబడి ఏ ఒక్కటైనా చెప్పమనండి. ఇవాళ విద్య అంటే నాడు-నేడు. గౌరవ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గారు పాఠశాలల రూపురేఖలను మార్చబోతున్నారు. అమ్మఒడి కార్యక్రమాన్ని తీసుకొచ్చారు. పిల్లల్ని బడికి పంపిస్తే ప్రతి సంవత్సరం తల్లుల అకౌంటులో రూ.15వేలు జమ చేస్తామన్నారు. ఇంగ్లీష్ మీడియం విద్యను తీసుకొచ్చారు. వైఎస్ఆర్ రైతు భరోసా పథకాన్ని ప్రవేశపెట్టి రైతులకు పెట్టుబడి సహాయంగా

రూ.13500 ఇస్తున్నారు. ఆసుపత్రుల రూపురేఖలను మార్చడానికి నాడు-నేడు అనే కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. ప్రజలకు ఏ విధమైన మౌలిక వసతులు కావాలో, మౌలిక వనరుల కల్పనకు ఒక సిస్టమ్యాటిక్‌గా బయటకు తీసుకురావాలనే ఒక ఆలోచనను గౌరవ ముఖ్యమంత్రిగారు చేస్తున్నారు. ఈ ఆలోచనలన్నీ ఇంత గొప్ప విజనరీ చంద్రబాబు నాయుడు గారికి గత అయిదేళ్లలో ఎందుకు చేయలేకపోయారు? నాలుగేళ్లపాటు గ్రాఫిక్స్ డిజైన్స్‌లాగా, ఇడ్లీ పాత్రల్లాగా ఒక డిజైన్ కనబడేది. ఇదే మన సెక్రటేరియట్ అనేవారు. ఒక పెద్ద ఛానెల్ దాని ప్రక్కన పెద్ద బిల్డింగులు, మధ్యలో దానిలో నుంచి బోట్లలో ప్రయాణం చేస్తున్నట్లుగా గ్రాఫిక్స్‌ని చూపించారు. అసలు ఆయన భ్రమలో ఉండిపోయారా మనల్ని భ్రమల్లో ఉంచాలనే తాపత్రయమో అర్థంకాకుండా అయిదేళ్లు గడిపేశారు. ఇవాళ మేము ఒకటే చెబుతున్నాము. బ్యాలెన్స్‌డ్ రీజనల్ గ్రోత్ అంటే వ్యవస్థీకృతమైన ఫ్రేమ్ వర్కు కావాలి. ఆ ఫ్రేమ్ వర్కులో ఖచ్చితంగా ఒక ప్రణాళికతో ముందుకెళ్లాలి. ఇవాళ అది ప్రారంభమైంది. ఈ రాష్ట్రంలో ఒక ఫ్రేమ్ వర్కు స్టార్ట్ అయ్యింది. ఆ ఫ్రేమ్‌వర్కులో ఏవిధంగా ఏ ప్రాంతానికి ఏమి ఇవ్వాలి, ఏవిధంగా చేయాలనేది ప్రణాళికలతో ముందుకెళుతున్నారు. ఇంతకు ముందు కూడా గౌరవ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గారు చెప్పారు. రాయలసీమలో ఇంత వరదలొచ్చి ప్రాజెక్టులు ఇంత నిండినా కూడా అక్కడ ఉన్న రిజర్వాయర్లను, చెరువులను నింపుకోలేని పరిస్థితి. దానిని బాగు చేసుకోవాలి. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, ఇవాళ ఉత్తరాంధ్రాకి త్రాగునీరు లేని పరిస్థితి. ప్రాజెక్టులను ఇవ్వాలి. పోలవరం ప్రాజెక్టుని ఆ రోజు మహానుభావుడు రాజశేఖరరెడ్డిగారు ప్రారంభించి దానికొక రూపాన్ని తీసుకొచ్చారు. ప్రతి సోమవారం పోలవరం అని వెళ్లి కలెక్షన్ కార్యక్రమాలను చేయబోయి, ఆ ప్రాజెక్టు పనులు ఎక్కడివక్కడే వదిలేసిన కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ చేసింది. ఇవాళ ఆ పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలి. వాళ్లకు ప్రాజెక్టులు అంటే కమీషన్లు. ప్రాజెక్టులంటే మా ముఖ్యమంత్రిగారు చూసేది ఆర్ అండ్ ఆర్. అక్కడ ఉన్న గిరిజనులకు మీరు డబ్బులిచ్చారా? అక్కడ ఉన్న భూములను మీరు ఏ విధంగా సేకరించారు? వీటి దగ్గర ఆయన మొదలుపెడతారు. అందుకే నేను చెబుతున్నాను. ఇక నుంచి ఈ రాష్ట్రంలో ఒక కొత్త పరిపాలనా వ్యవస్థ ఈ అయిదేళ్లలో చూస్తారు. ఒక కొత్త ప్రణాళికను చూస్తారు. దానిని అమలు చేసే తీరును చూస్తారు. ఆ ఫ్రేమ్ వర్కుని చూస్తారని నేను ప్రత్యేకంగా చెబుతున్నాను. చంద్రబాబు నాయుడు గారికి జనాలను విడగొట్టడం, అడ్డుగోడలు కట్టడం అలవాటు. ఆ ప్రకారమే ఎస్సీల వర్గీకరణ చేశారు. కాపు రిజర్వేషన్ల కార్యక్రమాన్ని చేపట్టారు. ఆంధ్రాకి తెలంగాణాకు గొడవ రావడానికి ప్రధాన కారణం ఆయనే. ఇలాంటి పరిస్థితుల్లో మళ్లీ ఇవాళ కొత్తగా ఒక వైషమ్యాన్ని మన రాష్ట్రంలో వేరే ప్రాంతంలో తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నారు. దానిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. ఇవాళ ఏ పరిస్థితి వచ్చిందంటే ఇక్కడ కృష్ణా గుంటూరు జిల్లాల ప్రజలు మిగతా వాళ్ల పట్ల అసూయపడే విధంగా అక్కడున్న ప్రజలందరు వీళ్ల మీద అసూయపడే విధంగా ఆయన ఒక ప్రణాళిక ప్రకారం ముందుకెళుతున్నారు. ఇది మంచి పద్ధతి కాదు. ఈ ప్రాంతాలకు అడ్డు గోడలను కట్టొదని తమరి ద్వారా గౌరవ ప్రతిపక్ష నాయకుడికి తెలియజేస్తున్నాను. మా ప్రాంత అభివృద్ధి మా హక్కు అని ప్రతి ఒక్కరు ఉద్యమిస్తున్నారు. ఏ ఉద్యమమైన ఆత్మ గౌరవం నుంచే వస్తుంది. ఒక వర్గాన్ని మరో వర్గం మీద

ఉసిగొలిపే ధోరణ చాలా ప్రమాదకరమైనదని అంబేడ్కర్ గారు చెప్పారు. చంద్రబాబు నాయుడు గారు ఇప్పటికైనా సరే ఆ ధోరణి నుంచి బయటకు రావాలని ఈ సభ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. చాలా మంది చాలా రకాలుగా మాట్లాడుతుంటారు. అమరావతి మీద ప్రేమ మాటల్లో చెబితే రాదు చేతల్లో కనబడాలి. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న అయిదేళ్ల కాలంలో హైదరాబాద్‌లో ఇల్లు కట్టుకున్నారా, లేక అమరావతిలో ఇల్లు కట్టుకున్నారా? కరకట్టమీదే కాపురం చేశారు గానీ మరొక ఆలోచన చేశారా? తాత్కాలిక రాజధాని, తాత్కాలిక సెక్రటేరియట్, తాత్కాలిక అసెంబ్లీ అనే కాలం గడిపారు గానీ మరొకటి చేశారా? కానీ ఆరోజు ఒక ప్రతిపక్ష నాయకుడిగా ఉండి ఇది రాజధాని అయితే నేను ఇక్కడ నివాసం ఉంటానని ఇక్కడ ఇంటి నిర్మాణం చేసుకున్నది ఎవరు? జగన్‌మోహన్‌రెడ్డి గారు. అది కమిట్‌మెంట్‌ని సూచిస్తుంది. మాటలు ఒకటి చేతలు ఒకటి ఉండకూడదు. ఏదో సామెత చెబుతుంటారు నోటు మాట్లాడితే నొసళ్లు వెక్కిరిస్తాయని. అలాగే చంద్రబాబు నాయుడు గారు ఇవాళ ఎవరన్నా అమరావతి రైతులకు అన్యాయం చేస్తే ఆ చరిత్రంతా చంద్రబాబు నాయుడు గారి అకౌంటులోనే పడుతుంది.

మ.2.30

ఎన్ని రకాలుగా ప్రజలను మోసం చేయొచ్చో ఆ రకంగా వారి గత పాలన సాగింది. అసలు 33 వేల ఎకరాల భూమి రాజధాని నిర్మాణానికి అవసరం లేదని అందరూ గొంతెత్తి అరచినా కూడా ఆనాడు చంద్రబాబు నాయుడు గారు వినలేదు. బలవంతంగా భూములు తీసుకున్నారు. భూములు తీసుకోనైనా సరే ప్లాటింగ్ చేసి వాళ్లకిచ్చారా అంటే అదీ జరగలేదు. రైతుల పరిస్థితి చూసి, వాళ్లను బాగుచేద్దామనే ఆలోచన కూడా చంద్రబాబు నాయుడు గారు చేయలేదు.

అధ్యక్షా, ఈరోజు అమరావతి రైతులకు మాత్రమే కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరికీ గ్రాఫిక్స్ చూపించి కాలం గడుపుదామనుకుంటే ఎంత కాలం పరిపాలన సాగుతుంది. ఇప్పుడు మా నాని గారు కూడా మాట్లాడతారు. ఎందుకంటే ఆయన మాట్లాడతారనే భావనతో మేమందం కూడా ఎదురుచూస్తున్నాం. ఈ జిల్లాకు చెందిన మంత్రులుగా మరీ ముఖ్యంగా కృష్ణా, గుంటూరు జిల్లాలకు చెందిన మంత్రులుగా వీళ్లందరికీ చాలా అనుభవం ఉందన్న మాట. అంటే నేను ఎందుకు మాట్లాడుతున్నానంటే ఉత్తరాంధ్ర గురించి కొద్దిగా విషయం తెలిసిన వ్యక్తిగా మాట్లాడుతున్నాను. అందుకోసమే నేను మాట్లాడుతున్నాను. ఈ జిల్లాలోని ఏ ఒక్కరికీ నేను ఒక శత్రువుగా మిగిలిపోకూడదనే ఉద్దేశంతో నేను వాస్తవాలను చెబుతున్నాను. నాతో పాటు ఇక్కడున్న ప్రజాప్రతినిధులంతా కూడా ఉన్నారు. ఇక్కడేదో అన్యాయం జరిగిపోతున్నట్టుగా ప్రతిపక్షనాయకుడు ప్రచారం చేస్తున్నారు.

అధ్యక్షా, మీద్వారా నేను ప్రజానీకానికి తెలియజేసేదేమిటంటే వికేంద్రీకరణే ఈ రాష్ట్రానికి శరణ్యం. అది అభివృద్ధి అయినా, పరిపాలన అయినా వికేంద్రీకరణ అనేది జరిగి తీరాలి. అది చేయడంలో ఎలాంటి ప్రణాళికలను ప్రభుత్వం సిద్ధం చేసినా, ప్రభుత్వానికి, మా ముఖ్యమంత్రి గారి ఆలోచనలకు రాష్ట్ర ప్రజానీకం అంతా అండగా ఉంటుందని మేము నమ్ముతున్నాం. ఎందుకంటే

మాట తప్పడు, మడుమ తిప్పడు అని జగన్మోహన్ రెడ్డి గారికి పేరు ఉంది. కచ్చితంగా వారు ఏదైనా చెబితే ఆచరించి తీరుతారు. అందుకే వికేంద్రీకరణ చేసి అన్ని జిల్లాల్లో కూడా మంచి వాతావరణాన్ని, అభివృద్ధిని క్రియేట్ చేయాలని చెబుతూ మళ్లీ చేసిన తప్పులే చేయకుండా చంద్రబాబు నాయుడు గారు ఇప్పటికైనా సరే మరొకసారి పునరాలోచించుకుని ప్రభుత్వానికి సహకారం అందించాలని, బిల్లును సమర్థించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

డా. నిమ్మల రామానాయుడు (DR.NIMMALA RAMANAIDU) (పాలకొల్లు) : సార్, స్పీకర్ గారూ, మాకు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ (MR.SPEAKER): రామానాయుడు గారూ, ఇక్కడున్న సంఖ్యాబలం ప్రకారం సమయం నిర్ణయిస్తాం. Almost 18 మంది స్పీకర్స్ ట్రెజరీ బెంచెస్ నుంచి ఉన్నారు. తెలుగుదేశం నుంచి నలుగురు స్పీకర్స్ ఉన్నారు. తప్పకుండా we will accommodate. ఎంత టైమ్ అయినా, we will accommodate. సమయం ఇస్తాను. మీకు కూడా అవకాశం వస్తుంది. రామకృష్ణా రెడ్డి గారూ, మీరు మాట్లాడండి.

శ్రీ ఆళ్ల రామకృష్ణా రెడ్డి (ఆర్కే)(SRI ALLA RAMA KRISHNA REDDY)(RK)(మంగళగిరి): ధన్యవాదాలు అధ్యక్షా. ఈరోజున గౌరవ ఆర్థిక శాఖ మంత్రి గారు అదే విధంగా గౌరవ మునిసిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి గారు, వాళ్లిద్దరి చేత ప్రవేశపెట్టబడినటువంటి ఈ అధికార వికేంద్రీకరణ బిల్లు మరియు సిఆర్డీఏ రద్దు బిల్లును నేను మనస్ఫూర్తిగా సమర్థిస్తున్నాను. ఎందుకంటే ఒక బిల్లును సమర్థించబోయే ముందు ఉన్న వాస్తవాలను ప్రజల దృష్టికి తీసుకురావల్సిన అవసరం చాలా ఉంది. రాజకీయ లబ్ధికోసమో, మరే ఇతర లబ్ధి కోసమో ఆలోచన చేయకుండా కచ్చితంగా ఆ బిల్లు రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రవేశపెట్టబడిందని చెబుతూ ఉన్న వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకువెళ్లవల్సిన అవసరం శాసనసభ్యులందరి మీద ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఈరోజున గౌరవ ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ గారు ఇన్‌సైడర్ ట్రేడింగ్ గురించి ఎవరెవరు ఎంతెంత పొలం స్థానికంగా ఉన్నటువంటి రైతన్నలను మాయచేసి, బెదిరించి, ప్రలోభపెట్టి కొన్నారో వివరాలను పూర్తి సాక్ష్యాధారాలతో సభ ముందు ఉంచడం జరిగింది. కానీ ఇదే విషయాన్ని గత ఐదు సంవత్సరాల క్రితం అప్పటి ప్రతిపక్షనాయకుడు, ప్రస్తుత గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ఉమ్మడి రాజధాని అయిన హైదరాబాద్ నందు శాసనసభ సమావేశాలు జరిగేటప్పుడు సంపూర్ణంగా వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ తరఫున, వారి అధ్యక్షతన అప్పటి సభలో చెప్పడం జరిగింది. కానీ చంద్రబాబు నాయుడు గారు, అప్పటి ప్రభుత్వం, సాక్షాత్తు అప్పటి సభాపతి గారు పూర్తిగా జగన్మోహన్ రెడ్డి గారి గొంతుకను, వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ గొంతును నొక్కేసి జరిగినటువంటి వాస్తవాలను ప్రజల ముందుకు రానివ్వకుండా ఏ విధంగా ఇన్‌సైడర్ ట్రేడింగ్ ద్వారా ఇవాళ వేలాది కోట్ల రూపాయల అవినీతికి రాజధాని ముసుగుతో వాళ్లు చేశారో అనేది మనందరికీ

అర్థమైపోయింది. చాలా స్పష్టంగా చెబుతున్నాను. ఈరోజున రాజధానిలో తాడికొండ, మంగళగిరి ప్రధానమైనవి. ఈ రెండు ప్రాంతాల పరిధిలో మొత్తం 29 గ్రామాలుంటే, ఈ 29 గ్రామాలను రాజధాని ప్రాంతాలుగా చంద్రబాబు నాయుడు గారు ప్రకటించిన రోజున సంతోషించిన వాళ్లల్లో నేనూ ఒకడినే. కానీ వాస్తవాలు తెలుసుకునేసరికి మాత్రం మేం మోసగించబడ్డాం, మాకు అన్యాయం జరిగింది, ఈ ప్రాంతమంతా కూడా అసలు విభజన చట్టం ప్రకారం రాజధాని స్థల ఎంపిక దగ్గర్నుంచి రాజధాని నిర్మాణం బాధ్యత మొత్తం అంతా కూడా కేంద్ర ప్రభుత్వానిది అని చాలా స్పష్టంగా విభజన చట్టంలో చెప్పబడినప్పటికి కూడా ఆనాడు కేంద్ర ప్రభుత్వంచే నిర్ణయించబడిన శివరామకృష్ణన్ గారి కమిటీ పదమూడు జిల్లాల్లో విస్తృతంగా పర్యటించి తమ అభిప్రాయలు చెప్పినప్పటికి కూడా ఆ కమిటీ రిపోర్ట్‌ను ఏ మాత్రం శాసనసభలో ఆరోజున ప్రవేశపెట్టకుండా కేంద్ర ప్రభుత్వం నిర్వహించవల్సినటువంటి బాధ్యతను చంద్రబాబు నాయుడు గారు తన బాధ్యతగా తీసుకుని చెప్పడమనేది, చేయడమనేది మనమందరం చూశాం. ఇవాళ ఎంతో దారుణంగా చంద్రబాబు నాయుడు గారు తనకు అనుకూలంగా ఉన్నటువంటి మీడియా సహాయ సహకారాలతో అవాస్తవాలను ప్రజలకు చెబుతున్నారు. గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు ఆరోజున ప్రతిపక్షనాయకుడిగా ఉన్నప్పుడు చాలా స్పష్టంగా చెప్పారు. 30 వేల ఎకరాల భూమి రాజధాని నగరానికి కావాలని అంటే, అందుకు మేం ప్రభుత్వానికి సహకరిస్తాం, ప్రభుత్వ నిర్ణయాన్ని సమర్థిస్తాం కానీ ఆ భూమి ప్రభుత్వ భూమి అయి ఉండాలి, ఆ విధంగా ప్రభుత్వ భూమి అని కూడా మేం ఎందుకు చెబుతున్నామంటే ఎవరైనా పేదవాళ్లు కానివ్వండి, సామాన్యులు కానివ్వండి, అనేక ప్రాంతాల నుంచి రాజధాని నగరానికి వచ్చి మేం స్థిరపడాలని అనుకుంటే వాళ్లు అద్దెకు ఉండాలన్నా, లేదా చిన్నపాటి స్థలం కొనాలన్నా కూడా, అది ప్రభుత్వ భూమి అయితేనే అందుబాటులో ఉంటుందని చాలా స్పష్టంగా చెప్పినప్పటికి కూడా ఇవాళ ఆ విషయాలను వక్రీకరించి జగన్మోహన్ రెడ్డి గారు ఆనాడు చెప్పినటువంటి దాన్ని పూర్తిగా ప్రజలకు అర్థం కానివ్వకుండా చేసే పనిలో చంద్రబాబు నాయుడు గారు ఉన్నారనేది సత్యం. రాజధాని ముసుగులో చంద్రబాబు నాయుడు గారు చేసిన ఇన్‌సైడర్ ట్రేడింగ్ బయటపెట్టడాన్ని ప్రజలు చూశారు. కానీ గత ఐదేళ్లు తాడికొండ, మంగళగిరి ప్రాంతాల్లోని రైతులకు కంటి మీద నిద్ర అనేది లేకుండా చంద్రబాబు నాయుడు గారు చేశారు. కౌలు రైతు వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశారు. అదే విధంగా ఈ ప్రాంతంలో సంవత్సరానికి మూడు నుంచి ఐదు పంటలు పండే భూములు ఉన్నాయి. కేవలం పది అడుగుల లోతులోనే కావల్సిన నీటి లభ్యత, నీటి ఊటలున్నాయనే విషయం మనందరికీ తెలిసినా కూడా మరొక వైపున చట్టాలు చాలా స్పష్టంగా పర్యావరణానికి సంబంధించి చెబుతున్నాయి. ఈ ప్రాంతం రాజధానికి అనుకూలం కాదు అని, పర్యావరణ చట్టాలకు వ్యతిరేకం ఈ ప్రాంతం అని చెప్పినప్పటికి కూడా కేవలం తన అభ్యున్నతి కోసమే చంద్రబాబు నాయుడు గారు ఈ ప్రాంతాన్ని రాజధాని నగరంగా ఎంపిక చేసుకోవడం జరిగింది. అంతేకాదు చట్టాలను తుంగలో తొక్కుతూ గ్రీన్ ట్రిబ్యునల్ లాంటి సంస్థలు చెప్పిన తీర్పులను కూడా ప్రక్కకు పెడదారి పట్టిస్తూ ఎంత దారుణంగా ఆనాడు చంద్రబాబు నాయుడు గారు వ్యవహరించారనేది మనమందరం గమనించాలి. రాజధాని

అంటే అది అందరి రాజధాని కావల్సిందే గానీ కొందరి రాజధాని అని అర్థం తీసుకొని వచ్చినట్టుగా చంద్రబాబు నాయుడు గారు ఈరోజున చేశారనేది చాలా సుస్పష్టమై పోయింది. ఒకటే చెబుతున్నాం. ఇక్కడ రైతులు నష్టపోయారు, కౌలు రైతులు నష్టపోయారు, మూడు నుంచి ఐదు పంటలు పండే ఈ ప్రాంతంలో ఒక్కొక్క కూలీ కుటుంబంలో భార్యభర్తలిద్దరూ కలిసి నెలకు రూ.20 వేల నుంచి రూ.25 వేల వరకు సంపాదించుకునే పరిస్థితి ఉండేది. వాళ్లందరు కూడా ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు చెందినటువంటి నిరుపేదలు.

అధ్యక్షా, ఒకసారి చూడండి. ఇంత భూమిని కాజేసినా కూడా చంద్రబాబు నాయుడు గారు, ఆయన బినామీలు ఎవరైతే నిరుపేదలకు, దళిత సోదరులకు అసైన్డ్ భూముల్ని ఎప్పుడో దశాబ్దాల క్రితం వారి జీవన ప్రమాణాలు మెరుగుపడాలనే ఉద్దేశంతో, బాగుపడాలనే ఉద్దేశంతో ప్రభుత్వాలు ఇచ్చినాయో, వాళ్ల భూమిని రాజధాని పేరుతో తీసుకునేటప్పుడు కనీసం కన్సెంట్ కూడా తీసుకోకుండా గత ప్రభుత్వం వ్యవహరించింది. ఎంత దారుణంగా, అన్యాయంగా చంద్రబాబు నాయుడు గారు వ్యవహరించారనేది స్పష్టంగా తెలుస్తుంది. అది కూడ బయట ప్రపంచానికి తెలియకుండా చేశారనేది వాస్తవం. ఆ విషయం అతి కొద్ది మందికే తెలుసు. అంతేకాదు మనమందరం చూశాం. చంద్రబాబు నాయుడు గారు ఎంతటి దళిత ద్రోహి అంటే, దళితుల కుటుంబాల్లో పుటాలని ఎవరన్నా కోరుకుంటారా అని ఈ సమాజానికి సందేశం ఇచ్చినటువంటి వ్యక్తి. అంతేకాదు ఆయన గతంలో శివరామకృష్ణన్ కమిటీ రిపోర్టును పట్టించుకోలేదు, ఏ కమిటీ రిపోర్టులను పట్టించుకోలేదు. నారాయణ కమిటీలు వేశారనే విషయాన్ని మాట్లాడిన పెద్దలందరూ చెప్పారు కానీ గౌరవ ముఖ్యమంత్రి గారు మాత్రం అలాంటి నిర్ణయాలను తీసుకోలేదు. ఈ రాజధాని నిర్మాణం, అధికార వికేంద్రీకరణ అనేది ఏమైనా జరిగితే అది అందరి అనుమతితో జరగాలని చెప్పి అటు జి.ఎన్.రావు గారి కమిటీ కానివ్వండి, ఇటు బోస్టన్ కన్సల్టెన్సీ గ్రూప్ కానివ్వండి ఆయా రెండు కమిటీలిచ్చిన రిపోర్టులను క్రోఢీకరించి హైపవర్ కమిటీని ఏర్పాటుచేస్తే ఆ నిర్ణయాలను వెల్లడించడానికి ఐ.ఏ.ఎస్. అధికారి అయిన విజయ్‌కుమార్ గారు అధికారిగా ఇక్కడే కూర్చున్నారు. ఆయన చదువుతుంటే ఒక ఐ.ఏ.ఎస్. అధికారిని కూడా ఎంత దారుణంగా చంద్రబాబు నాయుడు గారు సంబోధిస్తూ మాట్లాడారో మనకందరికీ అర్థం అయింది.

మ. 2.40

చంద్రబాబు నాయుడు గారికి దళితులు అంటే చులకన. దళితులను భయపెట్టి, బెదిరించి భూములు లాక్కోవచ్చు అని ఆయన చేసిన విధానాన్ని ఈ సందర్భంగా మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. ఆనాడు మేము ప్రతిపక్ష పార్టీగా ప్రభుత్వంపై పోరాటాలు చేశాం. అయ్యా వారి జీవితాలు బాగుపడాలని ఎకరం, అర ఎకరం ఇచ్చిన భూమిని వారి అనుమతి లేకుండా తీసుకుంటున్నారు అది అన్యాయం అని ప్రభుత్వాన్ని నిలదీశాం. ఒక వేళ మీకు అవసరం అయ్యి తీసుకుంటే మాత్రం తీసుకున్న భూమికి

రెట్టింపు సాగుయోగ్యమైన భూమిని ఇదే జిల్లాలో ఇవ్వమని చెప్పినా మమ్మల్ని పట్టించుకోలేదు. ఇన్ని దారుణాలు చంద్రబాబు నాయుడు గారు చేశారు. ఇంతకు మునుపు మంత్రి గారు మాట్లాడుతూ భూములు ఇచ్చిన రైతులకు పది కాదు పదిహేను సంవత్సరాల పాటు కౌలును పెంచుతూ నిర్ణయం తీసుకోబోతున్నామని చెప్పారు. చాలా సంతోషం, కచ్చితంగా ఈ ప్రాంత రైతన్నలు అంతా అందుకు హర్షిస్తారు. కౌలు రైతుల అభ్యున్నతిపై కూడా ఆలోచన చేయడం గొప్ప విషయంగా నేను భావిస్తున్నాను. రైతు కూలీలకు ఇస్తున్న పింఛను రూ.2500/- నుండి రూ.5000/-లకు పెంచడం అన్నది కూడా అభినందనీయం. అదేవిధంగా సామాన్యులు, వ్యవసాయాధారిత పనులు చేసుకునే వారు, కుమ్మరి, కమ్మరి వంటి కుటుంబాలను కూడా ఆదుకోవాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. పది సంవత్సరాల పాటు హైదరాబాదు ఉమ్మడి రాజధానిగా ఉపయోగించుకునే వెసులుబాటు ఉండగా ఓటుకు నోటు కేసులో దొరికిపోయి అర్ధరాత్రి పారిపోయి వచ్చిన చంద్రబాబు నాయుడు గారి అనాలోచిత నిర్ణయాల వల్లనే ఇంతటి ఆర్థిక ఇబ్బందులలోకి ఈ రాష్ట్రం నెట్టబడిందన్న విషయం, నష్టపోతున్నామన్న విషయం అందరికీ తెలిసిందే. హైదరాబాదు నుండి ఇక్కడకు వచ్చి పని చేస్తున్న ప్రభుత్వ సంస్థలు సంవత్సరానికి సుమారు రూ.750కోట్లు చొప్పున అద్దె ఇప్పటికీ కడుతున్నాం. ఆ అద్దెలు కూడా ఏ వర్గానికి చెందుతున్నాయనేది కూడా గమనించాలి అధ్యక్షా. ఐదు సంవత్సరాలకు రూ.3750 కోట్లు చెల్లించడం ద్వారా రాష్ట్రంపై ఎంత ఆర్థిక భారం పడిందో చంద్రబాబు నాయుడు గారి అనాలోచిత, అసంబద్ధ నిర్ణయాన్ని ఆలోచించాలని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను. గత ప్రభుత్వంలో మేము రైతు వ్యతిరేక విధానాల మీద పోరాటం చేశాం మంగళగిరి ప్రాంతంలో ఏ రైతన్న అయితే చంద్రబాబు నాయుడు గారు రాజధాని పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు అని గ్రహించాడో వారు మూడు నుండి ఐదు పంటలు పండుతున్న తమ భూములను తీసుకోడానికి వీలు లేదంటూ చంద్రబాబు నాయుడు గారి విధివిధానాలను వ్యతిరేకించినప్పుడు ల్యాండ్ పూలింగ్ అనేది వాలంటరీ అని చెప్పిన చంద్రబాబు నాయుడు గారు బలవంతంగా ఆ రైతన్నలందరిపై ల్యాండ్ అక్విజేషన్ యాక్ట్‌ను 2013 భూ సేకరణ చట్టానికి వ్యతిరేకంగా ఆయన ప్రయోగించడం జరిగింది. రైతన్నలందరూ వైఎస్ఆర్ పార్టీని ఆశ్రయించడంతో గౌరవ జగన్మోహన్ రెడ్డి గారు చేసిన సూచనలు, సలహాల మేరకు చట్టాలకు అనుగుణంగా మేమంతా న్యాయస్థానాలను ఆశ్రయించినప్పుడు రైతన్నకు న్యాయం దక్కింది. సభ సాక్షిగా కోరుకునేది ఏమనగా చంద్రబాబు నాయుడు గారు రైతు వ్యతిరేక విధానాలతో ల్యాండ్ అక్విజేషన్ యాక్ట్‌ను బలవంతంగా ప్రయోగించారు. దయచేసి దానిని వెనుకకు తీసుకోవాలి. ఆ రైతన్నలు ఇప్పటికీ పంటలు పండించుకుంటున్నారు. వారికి ఏ చిన్న అవసరం వచ్చినా కూడా వారి ఇష్టం వచ్చినట్లుగా ఆ భూమిని వినియోగించుకునే వెసులుబాటు ఉంటుంది కాబట్టి ఆ ల్యాండ్ అక్విజేషన్ యాక్ట్‌ను వారిపై తొలగించవలసిందిగా నేను తమ ద్వారా కోరుకుంటున్నాను. ఇంతకు మునుపు పెద్దలు మాట్లాడుతూ సీఆర్‌డీఏ చట్టాన్ని పూర్తిగా, లోతుగా అధ్యయనం చేయాలి ఎందుకంటే ఎక్కడెక్కడో కొన్న వారికి కేటాయించిన ప్లాట్స్ ప్యాకేజీ ఏదైతే ఉందో అది కంప్యూటరీకరణ అంటూ సామాన్య ప్రజలను మోసం

చేసి మాజీ మంత్రి వర్యులు నారాయణ వంటి వారికి లేదా తెలుగుదేశం వారు చేసిన ఇన్‌సైడ్ ట్రేడింగ్ ద్వారా వచ్చిన ప్లాట్లకు మాత్రం ఉత్తరం–తూర్పు కార్నర్ ప్లాట్లు అన్నీ ఒకేచోట వచ్చేటట్లుగా చేసిన లాటరీ విధానాన్ని కూడా పూర్తిగా చంద్రబాబు నాయుడు గారు ఇష్టం వచ్చినట్లుగా చేసుకున్నారు. కాబట్టి సీఆర్‌డీఏ చట్టం రద్దు అవుతున్నప్పటికీ కూడా ఏవైతే చంద్రబాబు నాయుడు గారు చేయకూడని పనులు చేశారో అవన్నీ కూడా సరిచేయవలసినటువంటి బాధ్యత ఉందని తమ ద్వారా కోరుకుంటున్నాను. ఇప్పటికే ముప్పై వేల ఎకరాలు తీసుకోవడం అన్యాయం, దారుణం. ఎందుకంటే ఎనిమిది వేలా ఆరువందల మూడు స్క్వేర్ యార్డ్సు సీఆర్‌డీఏ పరిధి ఉంది. కానీ ఈరోజు హైదరాబాదు చూస్తే 650 స్క్వేర్ యార్డ్సు ఉంది. ఇక్కడ తీసుకున్న భూములుతోపాటుగా ప్రభుత్వ, అసైన్డ్ భూములతో సహా సుమారు 54వేల ఎకరాలు ఉంది. ఏ రైతుకు చెందిన భూమి అయితే ఎటువంటి వినియోగానికి రాలేదో, కనీసం ఒక భవనాన్ని కూడా అక్కడ నిర్మించ లేదని తెలుస్తుందో ఆ భూమికి చెందిన రైతన్న ముందుకు వచ్చి నేను పంట పండించుకుంటాను నా పొలం నాకు వెనుకకు ఇవ్వండి అని కోరితే ప్రస్తుత ప్రభుత్వం అందుకు సమ్మతించాల్సిందిగా మీ ద్వారా కోరుకుంటున్నాను. ఈ ప్రాంతంలో ఏడాదికి మూడు నుండి ఐదు పంటలు పండేవి. గత ప్రభుత్వంలో సీఆర్‌డీఏ వైట్ పేపర్ రిలీజ్ చేసింది. ఆ పేపర్‌లో ఇక్కడ నుండి సంవత్సరానికి రూ.1000కోట్లు విలువైన వ్యవసాయ ఉత్పత్తులు అవుతాయని చెప్పారు. ఇంత సారవంతమైన వ్యవసాయానికి అనువైన తన భూమిని సాగుచేసుకుంటామని ముందుకు వచ్చిన రైతన్నకు ఇవ్వవలసిందిగా కోరుకుంటున్నాను. ఎందుకంటే అవసరం అయితే ఈ భూములు అగ్రికల్చర్ జోన్‌గా ప్రకటించాల్సి ఉంది. చాలామంది ఇక్కడ నుండి వెళ్లిపోయింది అని చెబుతున్నారు. మేము కూడా చాలా అపోహ పడ్డాము. ఇక్కడ నుండి వెళ్లిపోతుంది, ఏమి ఉండదని అపోహ పడ్డాము. కాని ఎంత గౌరవం మాకు దక్కింది అంటే యావత్ రాష్ట్రాన్ని నియంత్రించే శాసనాలు తయారు చేసే శాసనసభ ఇక్కడే ఉంటుందని గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రకటించడం అంటే అది చాలా గొప్ప అదృష్టంగా నేను భావిస్తున్నాము. ఈ మాట అనవచ్చో లేదో తెలియదు కానీ ఇక్కడ నుండే శాసనాలు తయారు చేయబడతాయి కాబట్టి కింగ్ మేకర్లం మేమే. అన్నీ ప్రాంతాలు అభివృద్ధి చెందేటట్లుగా ఉన్నాయి కాబట్టి ఆ అదృష్టాన్ని మాకు ఇచ్చినందుకు ముఖ్యమంత్రి గారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. గడచిన నెల రోజులుగా నన్ను కొంత మంది అడుగుతున్నారు మీరు ఎందుకు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారు, మీ రాజకీయ భవిష్యత్ ఏమిటి అని అడుగుతున్నారు. నేను చాలా స్పష్టంగా చెప్పదలచుకున్నాను మీకు రాజకీయ భవిష్యత్తు ముఖ్యమా, రాష్ట్ర భవిష్యత్తు ముఖ్యమా అంటే నాకు రాష్ట్ర భవిష్యత్ ముఖ్యమని చాలా స్పష్టంగా చెప్పదలచుకున్నాను.

మ. 2.50

ఎందుకంటే అధ్యక్షా, నాకు కూడా కొంత అనుమానం ఉంది. పోయిన శాసనసభలో గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు మాట్లాడుతూ సుమారు రూ.5,300కోట్లు ఇప్పటివరకూ

చంద్రబాబునాయుడుగారు గతంలో ఖర్చు పెట్టారని చెప్పారు. ఆ రూ.5,300కోట్లకు కేవలం వడ్డీ కింద రూ.700కోట్లు కడుతున్నామంటే నాకు చాలా బాధ వేసింది. సుమారు రూ.5,300కోట్లు పెట్టుబడి పెడితేనే రూ.700కోట్లు వడ్డీ కింద కట్టాల్సి వస్తుందే, మరొకవైపున ఆర్థికంగా పూర్తిగా నష్టాల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎలా భరిస్తుంది, మరొకవైపున చంద్రబాబునాయుడుగారు వదిలిపెట్టిన పనులు పూర్తిచేయాలంటే మళ్లీ సుమారు లక్షా, లక్షాపాతికవేల కోట్ల రూపాయలు కావాలంటే వాటికి ఎంత వడ్డీ కట్టాల్సి వస్తుంది? ఇంత ఇన్వెస్ట్‌మెంట్ తీసుకొచ్చి ఇక్కడే పెడితే ఇక మిగతా జిల్లాల పరిస్థితి ఏంటి? అధ్యక్షా, (అధ్యక్ష స్థానంలో ఉన్న ఉప సభాపతిని ఉద్దేశించి) మీరూ మా ప్రాంతం వారే. మీకు తెలుసు. మనం ఎక్కడికైనా వెళ్లాలీ అని అంటే, ఇంట్లోంచి కాలు బయట పెడితే బస్సు ఎక్కుతాం. మనం ఇంట్లో కూర్చుంటే మనకు రైలు కూత వినిపిస్తుంది. మనం ఏదైనా విదేశాలు వెళ్లేందుకు ఎయిర్‌పోర్టుకు వెళ్లాలంటే కేవలం అరగంట ముందే బయల్దేరతాం. ఇవీ మన ప్రాంతానికున్న సౌలభ్యం. మరొకవైపున దశాబ్దాలుగా, శతాబ్దాలుగా అని కూడా అనొచ్చేమో. ఈ ప్రాంతం కృష్ణా, గుంటూరు రెండు జిల్లాలు కూడా అన్ని రంగాల్లో ఆర్థికంగా, సామాజికంగా అందరికన్నా ముందుందనేది వాస్తవం. రైలు కూత వినపడని గ్రామాలు ఎన్నో ఉన్నాయి. బస్సు ఎక్కాలంటేనే కిలోమీటర్ల దూరం నడిచి వెళ్లి ఎప్పుడు వస్తుందో తెలియని బస్సు కోసం గంటల కొద్దీ కూర్చున్న గ్రామాలు ఎన్నో ఉన్నాయి. విమానం చూడని ప్రజలు, గ్రామాలు ఎన్నో ఉన్నాయి. మాలాగే ఆ గ్రామాలన్నీ కూడా, ఆ ప్రాంతాలన్నీ కూడా అభివృద్ధి చెందాలి. ఇలాంటి ఆలోచన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు చేశారు కదా, కనీసం ఆయన ఆలోచనల్లో మనమైనా పాలుపంచుకోకపోతే ఎలా? దీనికి నా రాజకీయ భవిష్యత్తుని ముడిపెట్టడం భావ్యమా అని అనుకున్నాను కాబట్టే, నాకు రాష్ట్రాభివృద్ధి ముఖ్యం అని అనుకుని నేను ఈవిధంగా మాట్లాడటం జరుగుతోంది.

అంతేకాదు, నేను 2014లో హైదరాబాదులో శాసనసభ ఉన్నప్పుడే నేను మాట్లాడటం జరిగింది. చంద్రబాబునాయుడుగారూ మీరు తప్పు చేస్తున్నారు, తుళ్లూరు ప్రాంతంలో దయచేసి మీరు రాజధానిని పెట్టబోకండి, అదంతా లోతట్టు ప్రాంతం, సంవత్సరానికి మూడు నుంచి ఐదు పంటలు పండే ప్రాంతం. మీరు గనుక అక్కడ రాజధానిగా ఎంపిక చేస్తే రైతు జీవనం పూర్తిగా అస్తవ్యస్తం అయిపోతుంది, ఒకవేళ అవసరం అనుకుంటే మీరు మంగళగిరిలో పెట్టండి అని ఆరోజే చంద్రబాబునాయుడుగారిని కోరాను. కానీ, జగన్మోహన్‌రెడ్డిగారిని ఈ నెల రోజుల నుంచి నేను కూడా మంగళగిరి అడగొచ్చు కదా అని కూడా ఆలోచన చేశాను. కానీ అధ్యక్షా, మంగళగిరి కూడా ఎందుకు అడగలేకపోయానంటే నేను ఇందాక చెప్పినట్లుగా, అప్పులకు రూ.700కోట్లు వడ్డీగా కడుతున్నామే, ఇంకా లక్షన్నరకోట్ల రూపాయలు ఇక్కడకి కావాలి, ఇంత అవసరమా?

రెండవది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఇప్పటికే ఆర్థిక భారంతో అల్లాడిపోతుంది. అయినా కూడా గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు ఒక గొప్ప నిర్ణయం తీసుకున్నారు. ఆరు జిల్లాలకు తాగునీటికి సుమారు రూ.12,000కోట్లు ఇస్తానని మొన్న ఆయన ప్రకటన చేశారు. అధ్యక్షా, ఇది చాలామందికి

తెలియకపోవచ్చు. నేను ఒక విషయాన్ని ఈ సందర్భంగా సభ దృష్టికి తీసుకొస్తున్నాను. 2011లో గౌరవ ముఖ్యమంత్రిగారు ఆరోజున మా జిల్లాలో సుమారు 94, 95రోజులు ఓదార్పు యాత్ర చేయటం జరిగింది. ఆ సందర్భంగా పల్నాడులో తిరుగుతున్నప్పుడు గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు ప్రజలకు ఒక వాగ్దానం చేశారు. పల్నాడు ప్రాంతంలో ఏ ఒక్క గ్రామానికి కూడా తాగునీరు, సాగునీరు లోపం లేకుండా నేను చేస్తాను, ప్రతి ఇంటికీ తాగునీరు, ప్రతి ఎకరాకి సాగునీరు ఇస్తాను అని ఆరోజున చెప్పారు. నేను దానికి సాక్ష్యం. అలాంటిది 2011లో జరిగిన సంఘటన 2020లో గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు గుర్తుపెట్టుకున్నారని అంటే, మా మంగళగిరిని ఎందుకు మరిచిపోతారు, మమ్మల్ని ఎందుకు మరిచిపోతారు, మా తాడికొండను ఎందుకు మరిచిపోతారు, ఇక్కడి అభివృద్ధిని ఎందుకు మరిచిపోతారు అని నేను అనుకున్నాను కాబట్టే నాకు నా రాజకీయ భవిష్యత్తు అవసరం లేదు, నాకు నా రాష్ట్రాభివృద్ధే కావాలని అనుకున్నాను. అధ్యక్షా, ఇదేదో నేను నా రాజకీయ లబ్ధి కోసం మాట్లాడే మాటలు కాదు. ఈ రాష్ట్రంలో గుంటూరు, కృష్ణా జిల్లాలు ఎంతగానో అబివృద్ధి చెందాయి. ఇవాళ ఎవరైతే ఇన్‌సైడర్ ట్రేడింగ్ చేసి, ఎకరం రూ.30లక్షలు, రూ.40లక్షలు ఉన్న పొలాన్ని మూడు కోట్లు, నాలుగు కోట్లు, ఐదు కోట్ల రూపాయలకు తీసుకువెళ్లారు. అధ్యక్షా ఎన్నో గ్రామాలు ఉన్నాయి. అటు అనంతపురం, లేదా శ్రీకాకుళంలో ఎకరం లక్ష రూపాయలు, యాభై వేల రూపాయలు, పాతికవేల రూపాయలకు అమ్మే పొలాలు. అధ్యక్షా మనందరం కూడా కోట్లాది రూపాయలు చూశాం. కానీ వేలాది రూపాయలు కూడా చూడని గ్రామాలు, గ్రామ ప్రజలు ఉన్నారూ అంటే ఇది అవాస్తవం కాదు. కచ్చితంగా వాళ్లు కూడా అభివృద్ధిలో భాగం కావాలి. అన్ని ప్రాంతాలు కచ్చితంగా అభివృద్ధి కావాలని జగన్మోహన్‌రెడ్డిగారు ఆశించారు కాబట్టే ఆయన వెనుకాల నడవాలని చెప్పి నేను కోరుకుంటున్నాను.

అంతేకాదు, ఇవాళ అందరూ చెబుతారు. హైదరాబాదును ఎవరు నిర్మించారయ్యా అంటే శ్రీకాకుళం లేబర్ నిర్మించారని, బెంగళూరును ఎవరు కడుతున్నారయ్యా అంటే అనంతపురం నుంచి వలసలు వెళ్లిన కార్మికులు అని చెబుతూ ఉన్నారు. గుంటూరు, కృష్ణా జిల్లాల నుంచి కూడా వలసలు వెళ్లారు. ఎక్కడికి వెళ్లారు? లండన్, ఆస్ట్రేలియా, అమెరికాకు వెళ్లారు. మంచిదే. బాగా చదువుకున్నారు, మంచి మంచి ఉద్యోగాలు సంపాదించుకున్నారు. ఇలా గుంటూరు, కృష్ణా జిల్లాల నుంచి వలసలు వెళ్లినవారు కూడా డాలర్లు, లక్షలాది, కోట్లాది రూపాయలు సంపాదించుకుంటున్నారు. అలా లక్షలు, కోట్లు, డాలర్లలో సంపాదించుకోవలసిన అవసరం అటు అనంతపురానికి, ఇటు కచ్చితంగా శ్రీకాకుళానికి కూడా ఉంది. ఇలాంటి ఆలోచన చేశారు కాబట్టే గౌరవ ముఖ్యమంత్రిగారు అధికార వికేంద్రీకరణ కావాలని కోరుకుంటున్నారు. అధ్యక్షా, నాకు 51సంవత్సరాలు. 1968వ సంవత్సరంలో జన్మించాను. 2004వరకూ కూడా సెక్రటేరియేట్ ఎలా ఉంటుందో, ఎక్కడ ఉంటుందో కూడా నాకు తెలియదు. మహానాయకుడు దివంగత నేత రాజశేఖరరెడ్డిగారు ముఖ్యమంత్రి అయినప్పుడు 2004లో నేను ఆరోజున రాజకీయంగా సీటు ఆశించాను కాబట్టి సెక్రటేరియేట్ చుట్టూ తిరగడం జరిగింది. అక్కడ శాసనసభ ఎక్కడుంటుందో అక్కడికి మొదటిసారిగా వెళ్లడం జరిగింది. అంటే అసలు శాసనసభతోనూ,

అదేవిధంగా సెక్రటేరియేట్‌తోనూ సామాన్యులకు ఏం పని ఉంటుంది? ఎవరో కొంతమంది రాజకీయనాయకులకు, అధికారులకు లేదా ఎవరైనా కాంట్రాక్టర్లు బిల్లులు రాకపోతే అలాంటివాళ్లు తిరుగుతూ ఉంటారే గానీ సామాన్యప్రజలు ఎవరూ కూడా వెళ్లరు అనేది మీ దృష్టికి తీసుకురాదలిచాను.

ఇవాళ అసలు ప్రజలు ఎవరూ కూడా సెక్రటేరియేట్‌కు రావలసిన అవసరం లేదు. గౌరవ ముఖ్యమంత్రిగారు సామాన్య ప్రజలకేమైనా బాధలున్నా కూడా అధికారుల దగ్గరకు, ఎమ్మెల్యే దగ్గరికి, ఎంపీ దగ్గరికి పోయే పనిలేదు, మేము మీ సేవకులం, కాబట్టే మీ ఇంటి దగ్గరికే ప్రభుత్వం వస్తుందని చెప్పి గ్రామ సచివాలయాల ద్వారా, నవరత్నాల పథకాల ద్వారా ఈరోజున గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రభుత్వాన్ని పేదవాడి ఇంటి ముందు నిలబెట్టినప్పుడు సెక్రటేరియేట్ ఎక్కడుంటే మాకేమి, శాసనసభ ఎక్కడుంటే మాకేమి, హైకోర్టు ఎక్కడుంటే మాకేమి?

అంటే, ఇవాళ ఇంకోవైపు నుంచి కూడా ఆలోచన చేయాలి. ఇవాల్టి ప్రభుత్వం ప్రకటన చేసింది 20వ తేదీన. కానీ నెల ముందునుంచే చంద్రబాబునాయుడుగారు గగ్గోలు పెడుతున్నారు. ఇది కూడా ప్రజలు తెలుసుకోవాలి. ఎందుకంటే నెల రోజుల నుంచి కూడా చంద్రబాబునాయుడుగారు నిద్రపోతున్నారో లేదో గానీ, ఈ రాజధానిలో కొన్ని గ్రామాల్లోని ప్రజల్ని మాత్రం ఆయన నిద్రపోనివ్వట్లేదనేది అక్షర సత్యం. ఎందుకంటే ఎక్కడ ఇన్‌సైడర్ ట్రేడింగ్ బయటపడుతుందో, ఎక్కడ కేసుల ఉచ్చుతో, ఊబిలో ఆయన చిక్కుకుపోతాడో, వీటన్నిటినీ కూడా కాపాడుకోవాలి, ఆయన్ని, ఆయన బినామీలను కాపాడుకోవాలని అంటే నెల రోజుల తర్వాత జగన్మోహన్‌రెడ్డిగారు ఈ పని చేస్తారని ముందే ఊహించుకుని ఈ నెల రోజుల నుంచీ కూడా గ్రామాల్లో దీక్షలు, ధర్నాలు చేస్తూ, ఇష్టమొచ్చినట్లుగా చివరికి మనుషులెవరూ ఆ ధర్నాల్లో, ర్యాలీల్లో పాల్గొనకపోతే డబ్బులు ఇచ్చో, లేదా తెలుగుదేశం బినామీలనో, ఇన్‌సైడర్ ట్రేడింగ్ చేసినవాళ్లనో, రియల్‌ఎస్టేట్ బ్రోకర్లనో, చివరికి పక్క జిల్లాల నుంచి, పక్క నియోజకవర్గాల నుంచి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలను తీసుకొచ్చి కూర్చోబెట్టుకుంటూ, ఎవరూ రాకపోయేసరికి రెచ్చగొట్టే ధోరణిలో ఆయన ప్రసంగాలు చేస్తున్నారు. సోషల్ మీడియా ద్వారా ఎక్కడో బిహార్‌లోనో, అటువైపు తమిళనాడులో జరిగిన సంఘటనలు కూడా ఇక్కడి రాజధానిలో జరిగినట్లుగా చూపిస్తూ, న్యాయస్థానాలను కూడా తప్పుదారి పట్టించేటట్లుగా చంద్రబాబునాయుడుగారు చేస్తున్నారనేది అక్షర సత్యం. ఇవన్నీ కూడా రాష్ట్ర ప్రజలు గమనించుకోవాలి. రాజధాని ఎక్కడున్నా మనకు బాధ లేదు. ఇవాళ సెక్రటేరియేట్ ఎక్కడున్నా మనకు బాధ లేదు. శాసనసభ ఎక్కడున్నా బాధ లేదు. హైకోర్టు ఎక్కడున్నా బాధ లేదు. మన ఇంటి ముందుకు ప్రభుత్వం వచ్చి నిలబడింది. మన అవసరాలను తీర్చడానికి జగన్మోహన్‌రెడ్డిగారి ఆదేశాల మేరకు పనిచేయటానికి అధికార యంత్రాంగం అంతా నిలబడింది. రేషన్ కావాలన్నా, పింఛను కావాలన్నా, నవరత్నాల పథకాల ద్వారా ఏ ఇబ్బంది వచ్చినా కూడా వాటిని అమలుచేయడానికి ఇంట్లో కూర్చుంటూనే ఇవాళ మన పనులన్నీ కూడా 72గంటల్లో పూర్తయ్యేటట్లుగా జగన్మోహన్‌రెడ్డిగారు ఆదేశాలు ఇచ్చినప్పుడు మనం

ఎందుకు ఈ ఆలోచన చేయాలని ఆలోచించుకోవాల్సిన అవసరం, మరీ ముఖ్యంగా మా మా రాజధాని ప్రాంతంలోని గ్రామాల్లో ఉంది.

మ.3.00

అయితే నేను ఇందాక కోరుకున్నట్లుగా మా రాజధాని ప్రాంతంలో Land Acquisition Act ను ఎత్తివేసినట్లైతే బలవంతంగా చంద్రబాబు నాయుడు గారు చేసింది, ఇక్కడ ప్రయోగించింది... వికేంద్రీకరణకు అనుకూలంగా మావాళ్లతో మాట్లాడితే సుమారు రెండువేల మంది వికేంద్రీకరణకు అనుకూలంగా నిలబడతామని అన్నారు. జగన్మోహన్ రెడ్డి గారు తీసుకొనే నిర్ణయం ఏదైనా సరే, ప్రజల సంక్షేమం కోసం, రాష్ట్రాభివృద్ధి కోసం ఉంటుందని ఆయన్ను మేము నమ్మామని చెప్పారు. **Face is the index of the mind** మేము రాజకీయాల కోసం, సత్యదూరమైన మాటలు, అవాస్తవాలు సభ ముందు పెట్టము. ప్రజలు, రైతులు, రాజధానిలో రైతు కూలీలు, దళిత సోదరులు కోరుకున్నది, జగన్మోహన్ రెడ్డి గారు చేసి చూపిస్తున్నప్పుడు, మాకు అంతకన్నా ఏమికావాలని కోరుకుంటామని చెప్పారు. వికేంద్రీకరణకు అనుకూలంగా నేను పూర్తి మద్ధతునిస్తున్నాను.

ఈ సందర్భంగా నేను ఒక విషయాన్ని సభ దృష్టికి తీసుకురావాలి. ఆర్కేకు మంగళగిరి సీటు ఇస్తే ఇబ్బంది అవుతుందని 2014లో అనేకమంది పెద్దలు జగన్మోహన్ రెడ్డి గారికి చెప్పారు. సామాజిక పరిస్థితులనుబట్టి ఆర్కే ఓడిపోతారని చెప్పారు. అయినా కూడా జగన్మోహన్ రెడ్డి గారు నాపై ఉన్న ప్రేమాభిమానాలు, నాపై నమ్మకంతో మంగళగిరి సీటును నాకు కేటాయించారు. నా మెజారిటీ 383 ఓట్లు అయితే, నా అప్పోనెన్ట్ నాలుగుసార్లు రీకౌంటింగ్ చేయించి చివరకు 12 ఓట్ల మోజారిటీతో డిక్లేర్ చేయించి, నేను గెలవడం జరిగింది. పేపర్‌పై 12 ఓట్ల మెజారిటీ, ఐదు సంవత్సరాల కాలం గడిచిపోయింది.

తాడికొండలో 2014లో తెలుగుదేశం పార్టీ గెలిచింది. చంద్రబాబు నాయుడు గారు రాజధాని అని చెప్పారు, గత ఐదు సంవత్సరాల్లో ఆయన మీడియా ద్వారా ఏవిధంగా ప్రచారం చేయించుకున్నారో తాడికొండ ప్రజలు చూశారు. 2014లో తాడికొండలో తెలుగుదేశం పార్టీ, మంగళగిరిలో వైసీపీ గెలిచాయి. ఐదు సంవత్సరాల్లో రాజధానిని తాడికొండతో ముడిపెట్టినపుడు రాజధానిలో ఏ మాత్రం అభివృద్ధి జరిగిఉన్నా 2019లో కూడా తెలుగుదేశం పార్టీ గెలిచివుండేది. 2019 ఎన్నికల్లో ఆయన కుమారుడుని నాపై పోటీకి నిలబెట్టారు. అంగబలం, ఆర్థికబలం, ప్రభుత్వం చేతిలోవుండి, ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా కోట్లాది రూపాయల్ని ఖర్చుచేసినా కూడా జగన్మోహన్ రెడ్డి గారు నిలబెట్టిన అభ్యర్థిని మేము గెలిపిస్తామని, మాకు అభివృద్ధి కావాలని నన్ను మంగళగిరి నుంచి ఎన్నుకున్నారు. 29గ్రామాల రాజధానిలో నా నియోజకవర్గంలో 10గ్రామాలు, 19 గ్రామాలు తాడికొండ నియోజకవర్గంలో ఉన్నాయి. తాడికొండలో 2014-19 వరకు తెలుగుదేశం శాసనసభ్యులు గెలిచారు. తాడికొండ ప్రాంతంలో అభివృద్ధిని ప్రజలు చూసివుంటే తిరిగి 2019లో కచ్చితంగా తెలుగుదేశం పార్టీ

తాడికొండ నియోజకవర్గాన్ని నిలబెట్టుకునేది. తాడికొండ ప్రజలు తెలుగుదేశం పార్టీని వ్యతిరేకించి, ఘోరంగా ఓడించారు. రాజధాని కోసం చంద్రబాబు నాయుడు గారు ఎంత అభివృద్ధి చేశారో తాడికొండ ప్రజలు చూశారు కనుకే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున జగన్మోహన్ రెడ్డి గారు నిలబెట్టిన అభ్యర్థి ఉండవల్లి శ్రీదేవి గారిని గెలిపించారు. రాజధాని అనే పేరుతో చంద్రబాబు నాయుడు గారు అభివృద్ధి చేసి చూపించినా మంగళగిరి, తాడికొండ నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ గెలిచివుండేది. దీనిని ప్రజలు గమనించాలి.

ఈ సందర్భంలో ఇంకో విషయాన్ని శాసనసభ దృష్టికి తీసుకురావాలి. రాజధాని పేరుతో వేల ఎకరాలు లాక్కున్న తెలుగుదేశం పార్టీకి చెందిన ఒక శాసనసభ్యుడు గత మూడు, నాలుగు సంవత్సరాల క్రితం సచివాలయానికి అతి సమీపంలో గేదెల్ని మేపాడు. సాయంత్రం ఆరు గంటలు దాటితే సెక్రేటరియేట్ నుంచి మంగళగిరికి వెళ్లడానికి ఒక్క ఆటో కూడా దొరకదు. ఈ విషయం సెక్రేటరియేట్‌లో ఏ ఉద్యోగిని అడిగినా చెబుతారు. ఇంత దారుణమైన, ఇబ్బందికరమైన పరిస్థితులు ఉన్నాయి.

మనం ఇల్లు కట్టుకోడానికి చదరపు అడుగుకి కేవలం రూ.1,500 నుంచి రూ.2,000 వరకు అవుతుందని ఇందాక పెద్దలు చెప్పారు. అలాంటిది చదరపు అడుగు నిర్మాణానికి రూ.12,000, రూ.13,000 తన బినామీలకు చంద్రబాబు నాయుడు గారు ఇచ్చారు. స్థలాన్ని, ఇసుకను కాంట్రాక్టర్‌కు ఉచితంగా ఇచ్చారు. ఆ రెండు కూడా కలుపుకుంటే చదరపు అడుగు విలువ సుమారు రూ.18,000 నుంచి రూ.20,000 వరకు వెళుతుంది. ఇంత నిర్మాణ వ్యయాన్ని చంద్రబాబు నాయుడు గారు వెచ్చించారు, అదే ఆయన సొంత డబ్బులు అయితే ఖర్చు చేస్తాడా? ఇంత ఖర్చు చేసి, వాన కురిస్తే, మనం భవనంలో ఉన్నామా, వానలో ఉన్నామా అనే పరిస్థితుల్లో ఉంటున్నాం. ఆర్‌సీసీ భవనాలు వానకు కారుతున్నాయంటే అంతకన్నా దారుణం ఉంటుందా! రూ.5,300 కోట్లకు రూ.700 కోట్లు వడ్డీలు కడుతున్నామని గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు గతంలో చెప్పారు. అలాగే ఒక కిలోమీటర్ తార్‌రోడ్డు వేయాలంటే సుమారు ఏడు, ఎనిమిది కోట్ల రూపాయలు అవుతాయని ఇంజనీర్లు చెబుతున్నారు. ఒక కిలోమీటర్‌కు రూ.40 కోట్లు లేదా రూ.50 కోట్ల వరకు తన బినామీ మనుషులకు, బినామీ కాంట్రాక్టర్లకు కాంట్రాక్ట్ ఇచ్చి రోడ్లు వేయించారు. రాజధాని పేరుతో చంద్రబాబు నాయుడు గారు ఎంత అవినీతి చేశారో ప్రజలు తెలుసుకోవలసిన వాస్తవాలు ఉన్నాయి.

రాజధాని ప్రాంతంలో రైతులు కన్నీళ్లు పెట్టారు, కౌలురైతు మాయమై పోయాడు, రైతు కూలి అదృశ్యమైపోయాడు. రైతు కూలీలకు ఇచ్చే రూ.2,500 పెన్షన్‌ను ఆనాడు జన్మభూమి కమిటీలు పెట్టి కేవలం తెలుగుదేశం పార్టీకి సంబంధించిన వ్యక్తులకే ఇచ్చుకున్నారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు చెందిన కూలీలు రాజధాని ప్రాంతంలో అత్యధికంగా నష్టపోయారు. జగన్మోహన్ రెడ్డి గారు ప్రతినెల ప్రతి కుటుంబానికి రూ.5,000 పెద్దమనసుతో ఇస్తానంటున్నారు, ఎన్యూమరేషన్ సరిగా చేయాలని కోరుతున్నాను. గత ప్రభుత్వంలో వైఎస్సార్ కాంగ్రెస్

పార్టీకి ఓటు వేశారనే ఉద్దేశంతో తాడికొండ నియోజకవర్గానికి చెందిన దళిత రైతు కూలీలకు ఆ డబ్బులు రాకుండా చేశారు. రాజధాని పేరుతో అభివృద్ధి చేయకుండా పూర్తిగా అవినీతిమయం చేసి, రైతు వ్యవస్థను కూడా చిన్నాభిన్నం చేశారు. రాజధాని ఇక్కడ నుంచి వెళ్లిపోతుందని ప్రభుత్వం ప్రకటన చేయకముందే గత నెల రోజుల నుంచి అనేక రకాలుగా, అనేకమందిని ఇబ్బందులు పెడుతూ, సాక్ష్యాత్తు గౌరవ ముఖ్యమంత్రి గారిని వారు ఇష్టం వచ్చినట్టు సోషల్ మీడియా ద్వారా ఎంత దారుణంగా తిడుతున్నారో మనమంతా గమనించాం.

మంగళగిరి శాసనసభ్యుడినైన నేను, నాకు రాజకీయ భవిష్యత్ ఉన్నా లేకున్నా పట్టించుకోను, కచ్చితంగా జగన్మోహన్ రెడ్డి గారి వెంటే నేను నడుస్తానని తెలియజేస్తున్నాను అధికార వికేంద్రీకరణకు పూర్తి మద్ధతు తెలుపుతున్నాను. చివరగా నేను ఒకే ఒక మాట చెబుతాను. రాజకీయాల్లో నేను ఉంటే **'IN JAGAN WE TRUST – RK'**

(అని రాసివున్న, ముఖ్యమంత్రి గారి ఫోటో ఉన్న ఒక పాంప్లెట్‌ను సభకు చూపించారు)

రాజకీయాల్లో లేకుంటే నేను నా చేనులో కనిపిస్తానని తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కాకాణి గోవర్థన్ రెడ్డి (SRI KAKANI GOVARDHAN REDDY)(సర్వేపల్లి): ధన్యవాదాలు అధ్యక్షా, ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పాలనాపరమైన రాజధానుల ఏర్పాటు, ప్రాంతీయ ప్రణాళిక మరియు అభివృద్ధి బోర్డుల ఏర్పాటు, రాష్ట్రంలో అన్ని ప్రాంతాలతో కూడిన అభివృద్ధి మరియు పరిపాలనా వికేంద్రీకరణకు సంబంధించి ప్రవేశపెట్టిన బిల్లు, అలాగే ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ చట్టం (సీఆర్‌డీఏ) 2014ను రద్దు చేయుటకు సంబంధించి ప్రవేశపెట్టిన బిల్లు, ఈ రెండు బిల్లులకు పూర్తి స్థాయిలో నేను మద్దతు పలుకుతున్నాను.

2014లో ఆంధ్ర రాష్ట్రం విభజనకు గురై ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పడి తరవాత 2014 సంవత్సరం బడ్జెట్ సమయంలో చంద్రబాబు నాయుడు గారు ఒక మాట చెప్పారు.

మ.3.10

ప్రతీ సంక్షోభాన్ని ఒక అవకాశంగా మలచుకుంటారు. (మైకు కట్‌చేయబడింది)

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH): అధ్యక్షా, చిన్న విన్నపం. ప్రతిపక్ష సభ్యులు చాలా సేపటి నుంచి మాట్లాడాలని అడుగుతున్నారు. వారు మాట్లాడటానికి ఒక అవకాశమివ్వండి. ప్రతిపక్ష సభ్యుల సంఖ్యాబలం తక్కువగా ఉన్నా, వారు పదే పదే మాట్లాడాలని అడుగుతున్నారు కాబట్టి వారికి మాట్లాడే అవకాశమివ్వండి.

శ్రీ పయ్యావుల కేశవ్ (SRI PAYYAVULA KESHAV)(ఉరవకొండ): (మైకు లేకుండా) జస్ట్ నాలుగు గంటలు అయింది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ (MR.DEPUTY SPEAKER) : ఇందాక ప్రతిపక్ష సభ్యులు ఇచ్చిన వారి లిస్టులో సభ్యులెవ్వరు సభలో లేరు. ప్రతిపక్ష సభ్యులు ఇచ్చిన లిస్టులో నుంచి మొదట మాట్లాడే సభ్యులు రామానాయుడు గారి పేరు తరువాత సత్యప్రసాద్ గారి పేరు ఉంది. మీరు సభలో లేరు.

శ్రీ అనగాని సత్యప్రసాద్ (SRI ANAGANI SATYA PRASAD)(రేపల్లె): అధ్యక్షా, ఈ పవిత్ర శాసనసభలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తును సర్వనాశనం చేసే ఈ బిల్లుకు సంబంధించి, నేను చాలా బాధతో, ఆవేదనతో మాట్లాడుతున్నాను. ఎందుకంటే గత నెలరోజుల నుంచి లక్షలాది మంది ప్రజలు రోడ్లపైకి వచ్చి నిద్రాహారాలు మాని ఇక్కడ జరుగుతున్న అన్యాయంపై ఉద్యమాలు చేస్తున్నారు. ఈ ప్రభుత్వం ఒంటెద్దు పోకడతో ముందుకు వెళతాం, ఈ ప్రజల గురించి మేము ఆలోచించం అనే దురుద్దేశంతో బయట పదివేల మంది పైగా పోలీసులను మొహరించారు. మనం కశ్మీర్‌లో ఉన్నామా? రామ జన్మభూమికి వెళుతున్నామా అనే పరిస్థితుల్లో పదివేల మంది పోలీసులను బయట పెట్టుకొని ఈరోజు ఇలాంటి బిల్లు ప్రవేశపెట్టడం అంత అవసరమా అని అడుగుతున్నాను. కనీసం వాళ్ల పార్టీ ఎమ్మెల్యేలకు, మంత్రులకు కూడా అవగాహన లేని బిల్లును రాత్రికి రాత్రి తయారు చేసి పెట్టడం, అలాగే ఉదయం పదకొండు గంటలకు వచ్చి రెండు గంటల పాటు సుదీర్ఘంగా చాలా తెలివిగా, క్లియర్‌గా, ప్రజలందర్ని తప్పుదోవ పట్టించే విధంగా ఎన్నో సత్యదూరమైన మాటలు చెప్పుకుంటూ ముందుకు వచ్చారు. రాష్ట్ర విభజన జరిగిన తరువాత రాష్ట్రానికి ఒక రాజధాని లేదు. తప్పకుండా ఈ రాష్ట్రానికి ఒక కలల రాజధాని కావాలనే తపనతో ఈ ప్రాంత రైతులు వాళ్ల కుటుంబ భవిష్యత్తు కోసమో, వాళ్ల భావితరాల కోసమో కాదు, ఐదున్నర కోట్ల తెలుగువారి భావితరాల భవిష్యత్తు కోసం ఈ ప్రాంతంలోని 29వేల మంది రైతులు ల్యాండ్ పూలింగ్ విధానంలో ముప్పై మూడు వేల ఎకరాలను స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఇచ్చారు. చరిత్రలో ఎవ్వరు, ఎప్పుడూ ఊహించని విధంగా ఈరోజు పోలీసులు పెట్టుకొని బిల్లును పెట్టాలనే ఆలోచన చాలా బాధగా ఉంది. గత ఐదు సంవత్సరాలు ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలనే ఒక మంచి ఆలోచనతో, ఒక ప్రణాళికతో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ఇవన్నీ కూడా కట్టడం, పదివేల కోట్ల రూపాయలతో ఇక్కడ అభివృద్ధి చేయడం, దాదాపుగా రూ.40వేల కోట్ల పనులు పురోగతిలో ఉండటం మనం చూశాం. నూతనంగా ఈ ప్రభుత్వం వచ్చిన తరవాత ఆయన వచ్చి మళ్లీ మొదలు పెట్టినట్టు మాట్లాడుతున్నారు. ఈ ప్రభుత్వం రాగానే అందరికీ సత్యదూరమైన మాటలు చెప్పి ఎవరి లాభం కోసం వైజాగ్ తీసుకువెళ్లాలని అనుకుంటున్నారో మాకు తెలియడం లేదు. కేపిటల్ అనేది లాటిన్ పదం. దాని అర్థం కెపిటాలిస్. అంటే హెడ్ అని. హెడ్ అంటే ఒకటే ఉంటుంది. అలా కాకుండా రెండు మూడు తలకాయలు ఉంటే దానిని ఏమంటారో మీకే తెలియాలి. మేము క్లియర్‌గా చెబుతున్నాం. అభివృద్ధి వికేంద్రీకరణకు మేము వ్యతిరేకం కాదు. కానీ ఆ ముసుగులో అమరావతిని తరలించి తీసుకువెళ్లిపోవాలని, ఈ ప్రాంత రైతులకు అన్యాయం చేయాలని మీరు ప్రతిపాదించిన దానిని మేము వ్యతిరేకిస్తున్నాం. ఎందుకంటే బిల్డింగులు వికేంద్రీకరణ చేయడం, ఇక్కడ ఉన్న

సెక్రటేరియట్, అసెంబ్లీ, హైకోర్టు, ఎన్జీవో భవనాలు, గెజిటెడ్ ఆఫీసర్లకు కావలసిన బిల్డింగులు వాడుకోవడానికి రెడీగా ఉన్నాయి. కేవలం కొంతమంది స్వార్థం కోసం రాజధాని తరలించి తీసుకువెళ్లాలనేది చాలా కుట్రపూరితమైనదని తెలియజేస్తున్నాను. ఒక కులం, ఒక వర్గం, ఒక పార్టీ లేకపోతే ఇక్కడ ఇసుక బాగోలేదనో, ఒక రూ.లక్ష కోట్లు అవుతాయనో, గ్రాఫిక్స్ అనో, ముంపు ప్రాంతమనో అంటున్నారు. ఈ ప్రాంతం ముంపుకి గురి అవ్వదని నేషనల్ ట్రిబ్యునల్‌తోపాటు అనేక మేధావులు చెప్పారు. 151మంది ఎమ్మెల్యేలను రమ్మని చెప్పండి. బిల్డింగులు ఎక్కుదాం. గ్రాఫిక్స్‌లో అయితే ఎక్కలేం, దూకలేం. మనందరం ఆత్మపరిశీలన చేసుకోవాలి. మనం చేసే ప్రతీ ఒక్క పని కూడా ప్రజలకు అర్థమయ్యే విధంగా చేయాలిన అవసరముంది. రాజశేఖర్‌రెడ్డిగారు చనిపోయినప్పుడు ఎన్నో గుండెలు ఆగాయని చెప్పారు. ఈరోజు మంత్రులు, ఎమ్మెల్యేలు చేసిన పనులకు, మాటలకు ఇప్పుడు బ్రతికి ఉన్నవారే చనిపోతున్నారు. గుండెలు ఆగిపోతున్నాయి. ఈరోజు మహిళలపైన దాడులు, మహిళలను బూటు కాళ్లతో తంతున్న పరిస్థితిని చూశాం. విశాఖపట్టణానికి మేము వ్యతిరేకం కాదు. విశాఖపట్నం **something much better**. ఎట్లా అంటే ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌గా అభివృద్ధి చెందాల్సిన అవసరముంది. హైదరాబాదు పక్కన ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లు ఒక అమెజాన్, ఒక గూగుల్ లేకపోతే ఒక డేటా సెంటర్ కంపెనీలు పెట్టి మనం అభివృద్ధి చెయ్యాల్సిన అవసరముంది. ఎందుకంటే మనకున్న 656మండలాల్లో అత్యధిక జిడిపి ఉన్నది గాజువాక మండలం. అలాంటి అభివృద్ధి చెందిన ఐటీ సెక్టార్‌గానీ, వేరే విధంగా మనం డెవలప్ చేయాలి గానీ ఆల్‌రెడీ ఇక్కడ ఉన్న సెక్రటేరియట్‌ని తీసుకువెళ్లి రాబోయే రోజుల్లో ప్రజలందరూ కూడా ఇబ్బందిపడే విధంగా చేయడం చాలా బాధాక రం. గతంలో చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 1996 నుంచి 2004వరకు ఎన్నో వనరులు క్రియేట్ చేశారు. అలాంటి ఆర్థిక వనరులన్నీ ఉపయోగించుకుని గౌరవ రాజశేఖర్‌రెడ్డిగారు ఒక చరిత్రకారులు అయ్యారు. చంద్రబాబునాయుడు గారు వేసిన పునాదులకు, ఆర్థిక వనరులు అన్నీ వారు క్రోడికరించి ఈ రాష్ట్రానికి మంచి పనులు చేసి చరిత్రకారులు అయ్యారు. ఈరోజున ఈ రాష్ట్రమంతా బాధపడుతున్నారు. ఇలాంటి సమయంలో అలాంటి నిర్ణయం తీసుకొని గౌరవ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్మోహన్‌రెడ్డిగారు చరిత్ర హీనులు కాబోతున్నారు. అలా కాకుండా ఉండాలని నేను వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఆఖరికి ఒక చిన్న విషయం చెబుతున్నాను. **"A mistake that makes you humble is better than an achievement that makes you arrogant"** అని ఒక అతను చెప్పారు. ఎలాంటి అహంకారపూరితమైన నిర్ణయాలు తీసుకోకుండా, ప్రజాహితమైన పరిపాలన, ప్రజాహితమైన నిర్ణయాలు తీసుకోవాలని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. మా జిల్లా వాసులు మాట్లాడుతున్నారు. ఈ రెండు జిల్లా వాసులు మీరు ఈ జిల్లా వాసులే (డెప్యూటీ స్పీకర్‌గారిని ఉద్దేశించి) గుంటూరు, కృష్ణా జిల్లా వాళ్లందరూ కూడా గతంలో ప్రతీ ఒక్కరూ ప్రెస్‌మీట్ పెట్టి ఎట్టి పరిస్థితుల్లో కూడా రాజధాని మారదని చెప్పిన పరిస్థితి చూశాం. ఇక్కడే కాదు ఉత్తరాంధ్రకు చెందిన ధర్మాన ప్రసాదరావు గారు, అలాగే అక్కడున్న వైసిపి నాయకులందరూ శాశ్వత రాజధానిగా అమరావతి ఉంటుందనే హామీతో వీళ్లు ఎలెక్షన్స్‌కు వెళ్లారు. అప్పుడు అలా ఓట్లు వేయించుకొని, ఈరోజున మళ్లీ అమరావతి మార్చాలంటే తప్పకుండా ఎలక్షన్స్‌కు

వెళ్లి రిఫరెండెంగా పెట్టుకొని ముందుకు వెళ్లాలి తప్ప ఇంతమంది రైతుల గుండెల కోతలు కోసి రైతులు ఆవేదనతో చరిత్ర హీనులు కావొద్దని ప్రత్యేకంగా తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): ప్రతిపక్ష సభ్యుల నుంచి ముందుగా పేరు ఇచ్చింది సభ్యులు రామానాయుడు గారే. రామానాయుడు గారు, మీరు నా ఛాంబర్‌లో ఉన్నారు. ఇక్కడ సభ్యులు శ్రీ అనగాని సత్యప్రసాద్‌కు మాట్లాడే అవకాశం డెప్యూటీ స్పీకర్‌గారు ఇచ్చారు.

మ .3.20

డా. నిమ్మల రామానాయుడు (DR.NIMMALA RAMANAIDU) (పాలకొల్లు): ధన్యవాదాలు అధ్యక్షా, ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక గూడు, నీడ ఉండాలనే ఉద్దేశంతో ఈ రాష్ట్ర రాజధాని కోసం తమ విలువైన భూములు ఇచ్చిన రైతులు ఎవరైతే ఉన్నారో, ఆ రైతులు రోడ్ల మీదకి వచ్చి వారి బిడ్డలపై కేసులు పెడుతున్నారనే ఆవేదనతో, జైలుకి పంపిస్తున్నారనే భయంతో గుండె ఆగి, కొంతమంది ఉరి వేసుకుని చనిపోయిన వారు ఈరోజుకి 24మంది ఉన్నారు. దయుంచి మిమ్మల్ని నేను రిక్వెస్ట్ చేసేది ఏమిటంటే ఆ చనిపోయిన 24మంది రైతులకు సంతాపంగా ఈ సభ రెండు నిమిషాలు మౌనం పాటించవలసిందిగా తమరిని కోరుతున్నాను. ఎందుకంటే ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏ అంటే అమరావతి, పి అంటే పోలవరంగా రెండూ కూడా రెండు కళ్ళుగా ఆంధ్రప్రదేశ్‌లో ప్రజలు భావిస్తున్నారు. ఆ రెండు కళ్లల్లో అమరావతిని పెరికివేసే ప్రమాదం ఈరోజు ఈ ప్రభుత్వం తీసుకువస్తున్నది. అది చాలా చాలా అన్యాయమైనది. 2014లో రాష్ట్ర విభజన జరిగిన పరిస్థితుల్లో, రాజధాని ఎక్కడ ఉందో తెలియని పరిస్థితుల్లో ఆరోజు మనందరం కూడా భయపడ్డాం. ఎందుకంటే ఎక్కడికక్కడ ప్రాంతీయ విభేదాలు వస్తాయేమో, ఎక్కడికక్కడ డిమాండ్స్ వస్తాయేమోనని ఆరోజు అందరం భయపడిన పరిస్థితి. కానీ దానికి భిన్నంగా 13 జిల్లాలకు సంబంధించిన ప్రజలందరూ కూడా ఎటువంటి డిమాండ్లు, ఆందోళనలు లేకుండా ఆరోజు అమరావతిని సెలెక్ట్ చెయ్యడం జరిగింది. బుగ్గన రాజేంద్రనాథ్‌గారు శివరామకృష్ణన్ కమిటీ రిపోర్టుకి వ్యతిరేకంగా తీసుకున్నామని ఇప్పుడే చాలా క్లియర్‌గా చెప్పడం జరిగింది. నేను చాలా క్లియర్‌గా చెబుతున్నాను. శివరామకృష్ణన్ కమిటీ రిపోర్టులో 12వ పేజీలో There has been much publicity in recent weeks that a capital city may come up between Guntur and Vijaywada. This is mainly due to the common perception that this area is geographically central as between the Uttarandhra and Rayalaseema and is already well connected. అంటే కృష్ణా, గుంటూరు ఏదైతే ఉందో ఇది ఆల్‌రెడీ ఉత్తరాంధ్రకు కానీ, రాయలసీమకు కానీ సెంట్రల్ ప్లేస్‌గా ఉంటుందని ఆయన చెప్పారు. అదే శివరామకృష్ణన్ కమిటీ ఒక ఇండెక్స్ ఇచ్చారు. ఆ ఇండెక్స్‌లో వాటర్, రిస్క్, కనెక్టివిటీ, ల్యాండ్, రీజనల్ డెవలప్‌మెంట్ దీని ప్రకారం చూస్తే విజయవాడ, గుంటూరుకు సంబంధించి వాళ్లు 7.2 పాయింట్స్ ఇచ్చారు. అదే వైజాగ్ చూసినట్లైతే 4.67పాయింట్స్ ఇచ్చారు. అంటే నేను ఏమి చెబుతున్నానంటే ఇది కూడా

శివరామకృష్ణన్ కమిటీ రిపోర్టులో 35వ పేజీలో చాలా క్లియర్‌గా ఇచ్చారు. అదేవిధంగా శివరామకృష్ణన్ కమిటీ రాష్ట్రమంతా తిరిగి 4,728 మెయిల్స్ తీసుకుంటే అందులో విజయవాడ, గుంటూరుకు సంబంధించి 2,191 అత్యధికంగా మెయిల్స్ ఇచ్చారని శివరామకృష్ణన్ కమిటీ రిపోర్టు ఇచ్చింది. ఈరకంగా శివరామకృష్ణన్ కమిటీ ఇచ్చిన రిపోర్టులు ఏవైతే ఉన్నాయో దానిని కూడా పరిగణలోకి తీసుకుంటూ మరొకపక్క ఏదైతే సెంటర్‌గా ఉండాలనే ఉద్దేశంతో అంటే అమరావతికి ఒకవైపు చూసినట్లైతే 84మంది ఎమ్మెల్యేలు, ఇంకొకవైపున 74మంది ఎమ్మెల్యేలు అదేవిధంగా దూరం చూసినట్లైతే ఒకవైపు 600 కి.మీలు ఉంటే మరొకవైపు 600 కి.మీల కంటె ఎక్కువ ఉంది. అదేవిధంగా జనాభా చూస్తే ఒకవైపు 2.35కోట్ల జనాభా ఉంటే మరొకవైపు 2.15కోట్ల జనాభా ఉన్నారు. ఈరకంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సెంటర్‌ప్లేస్‌గా ఆరోజు అమరావతిని సెలెక్ట్ చెయ్యడం దానిని శాసనసభలో ఏకగ్రీవంగా ఆమోదించడమే కాదు, ఈరోజు ముఖ్యమంత్రిగా, ఆరోజు ప్రతిపక్షనాయకుడిగా ఉన్న జగన్మోహన్‌రెడ్డిగారు కూడా అమరావతిని ఆహ్వానిస్తున్నాం, 30వేల ఎకరాలు పైబడి రాజధానికి ఉండాలని సాక్షాత్తూ ఆయన చెప్పారు. దాని ప్రకారం ఆరోజు అమరావతిని మనందరం కూడా సెలక్ట్ చేసుకోవడం జరిగింది. అమరావతిని మనం సెలక్ట్ చేసుకున్న తరవాత రైతులు ల్యాండ్ పూలింగ్‌లో ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా 34,000 ఎకరాలు ఇచ్చిన పరిస్థితి. అందులో ప్రత్యేకించి 29,881 మంది రైతులు. ఇందులో ఒక ఎకరంలోపు అంటే చిన్న, సన్నకారు రైతులు 24,490 మంది ప్రభుత్వానికి అంటే ఈరాష్ట్రానికి ఒక గూడు,నీడ ఇవ్వాలనే ఉద్దేశంతో తమ విలువైన భూములని ఈరాజధానికి ఇచ్చారు. ఈ ప్రాంత రైతాంగానికి భారతదేశ యావత్తు రైతాంగం కూడా పాదాభివందనం చేస్తున్నారు. ఇటువంటి అమరావతిని ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత గత ఏడు, ఎనిమిది నెలల్లో ఒక అసత్యమైన ప్రచారం చేస్తున్నది. అమరావతిలో నిర్మాణం చెయ్యాలంటే ఖర్చు చాలా ఎక్కువ అవుతుందని అవాస్తవాలు చెబుతున్న పరిస్థితిని ఈరోజు మనం చూస్తున్నాం. ఈరోజు వాస్తవంగా చూసినట్లైతే బేరింగ్ కెపాసిటీ గురించి కూడా ఇందాక మంత్రివర్యులు చెప్పడం జరిగింది. చాలా క్లియర్‌గా మేము చెబుతున్నాం. ఐఐటి మద్రాస్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. సుభినేవ్ బెనర్జీ ఇక్కడ కన్‌స్ట్రక్షన్ చేసిన బిల్డింగులకి ఆయన చాలా క్లియర్‌గా రిపోర్టు ఇచ్చారు. ఆ రిపోర్టు ప్రకారం మనం చూసినట్లైతే ఇక్కడ అమరావతిలో చ.మీకి 150 మెట్రిక్ టన్నులు ఉన్న పరిస్థితి. అటు చెన్నైతో, హైదరాబాద్‌తో పోల్చి చూసినట్లైతే అమరావతిలోనే ఈ బేరింగ్ కెపాసిటీ బాగుంది ఇక్కడే ఖర్చు తక్కువ అవుతుందని చాలా క్లియర్‌గా ఇచ్చిన రిపోర్టు. నేను డాక్యుమెంట్ ఎవిడెన్స్‌తో మాట్లాడుతున్నాను. వారిని కావాలంటే చూసుకోమనండి. డాక్యుమెంట్ ఎవిడెన్స్ ప్రకారమే ఆల్‌రెడీ ఇక్కడ కన్‌స్ట్రక్షన్ కూడా చేసిన పరిస్థితి. చాలా క్లియర్‌గా నేను చెబుతున్నాను. పర్టిక్యులర్‌గా ఇక్కడ హెచ్‌ఓడి బిల్డింగులు మనం కన్‌స్ట్రక్షన్ చేశాం. అదేవిధంగా 50 టవర్లతోటి మనం ఒక ఐకానిక్ బిల్డింగు నిర్మాణం కోసం అక్కడ 10మీటర్ల రాయితో ఫౌండేషన్ వేశాం. అవాస్తవాలు, అసత్యాలు ప్రచారం చేసే పరిస్థితే తప్ప ఇది వాస్తవం కాదు. ఐఐటి మద్రాస్ కన్‌స్ట్రక్షన్ కోసం ఇచ్చిన రిపోర్టు. దయుంచి ఈప్రభుత్వం సత్యదూరమైన మాటలు మాట్లాడవద్దు అని శాసనసభ సాక్షిగా డాక్యుమెంట్ ఎవిడెన్స్‌ని చూపిస్తున్నాను. అంతేకాకుండా

ఈరోజు వారు ఈప్రాంతమంతా కూడా ముంపునకు గురవుతుందని చెబుతున్నారు. మొన్ననే బోస్టన్ కమిటీ వేశారు. శివరామకృష్ణన్ కమిటీ అంటే సెంట్రల్ గవర్నమెంట్ అపాయింట్ చేసిన కమిటీ. ఆథరైజ్డ్ కమిటీ, రైట్ ఉన్న కమిటీ. బోస్టన్ కమిటీని ఏ జీవో ప్రకారం నియమించారో కనీసం మాకు జీవో నెంబర్ చెబితే సంతోషిస్తాం. అసలు ఆ కమిటీకే చట్టబద్ధత లేదు. చట్టబద్ధత లేని కమిటీ రిపోర్టులను పరిగణలోకి తీసుకుని ఐదు కోట్ల మంది ప్రజల భవిష్యత్తుని నిర్ణయిస్తామంటే చాలా అన్యాయం. నేను ఎందుకు చెబుతున్నానంటే బోస్టన్ కమిటీ ఇచ్చింది ఒక తప్పుడు నివేదిక. ఎందుకంటే వరద ముంపుపై ఎటువంటి నివేదిక ఇవ్వలేదని ఐఐటి మద్రాస్ వాళ్లు చెప్పారు. బోస్టన్ కమిటీ రిపోర్టు ఇక్కడ ముంపునకు గురవుతుందని ఒక తప్పుడు ప్రచారం చేశారు. ఇక్కడ ఉన్న రైతులు ఐఐటి మద్రాసు వారిని అడిగితే ఐఐటి మద్రాసుకి చెందిన డా.రవీంద్రమెట్టు అదేవిధంగా డీన్, Industrial Consultancy Research Professor V.S.Raju, Chief Professor Department of Civil Engineering వీళ్లు జనవరి 13, 14వ తేదీలలో తెలిపారు.

మ.3.30

ముంపుకు గురయ్యే అంశం మీద హిందూ దినపత్రికకు ఎటువంటి సమాచారం ఇవ్వలేదు. తమ దగ్గర మెటీరియాలజీ డిపార్టుమెంట్ కూడా లేదని మద్రాస్ ఐఐటి చెప్పినా కూడా బీసీజీ తప్పుడు రిపోర్టు హైపవర్ కమిటీకి ఇచ్చిందంటే ఇంతకంటే అన్యాయం ఎక్కడా లేదు. ఇందుకు సంబంధించిన డాక్యుమెంటరీ ఎవిడెన్స్ కూడా మీకు అందజేస్తాను. ఒకే సామాజికవర్గానికి అమరావతి ఉపయోగపడుతుందని తప్పుడు ప్రచారం చేశారు. రాజధాని 29 గ్రామాలలో 75శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలున్నారు. అందుకే తాడికొండ ఎస్సీ నియోజకవర్గం. 29 గ్రామాలలో సగం గ్రామాలలో కాపులు గణనీయ సంఖ్యలో ఉన్నారు, కమ్మ, రెడ్డి సామాజికవర్గాలు సమానంగా ఉన్నాయి. తాడికొండ, నందిగామ, తిరువూరు, పామర్రు నియోజకవర్గాలు గత 20 సంవత్సరాలనుంచి ఎస్సీ నియోజకవర్గాలు. అటువంటి దళిత నియోజవర్గాలలోనే అమరావతి ఏర్పడింది. ఇన్‌సైడర్ ట్రేడింగ్ జరిగిందని ప్రస్తుత ప్రభుత్వం గత ప్రభుత్వాన్ని ఆరోపిస్తూ చెప్పిందే చెప్తున్నది. చదివిన పేర్లే చదువుతున్నారు. గత ఏడెనిమిది నెలలుగా అయిదారుసార్లు చదివిన పేర్లే చదివారు తప్ప ప్రస్తుతం వారే అధికారంలో ఉన్నందున ఎవరు తప్పు చేస్తే వారిమీద చర్య తీసుకోమని గత సమావేశంలోనే చంద్రబాబు నాయుడుగారు చాలా స్పష్టంగా చెప్పారు. కేవలం మాటలతో కాలక్షేపం చేస్తున్నారు తప్ప ఇప్పటివరకు ఎటువంటి చర్యలూ ప్రభుత్వం తీసుకోలేదు. ఇన్‌సైడర్ ట్రేడింగ్ జరిగిందని చెబుతూ వేమూరి రవికుమార్ ప్రసాద్ పేరు చెప్పారు.

వైఎస్సార్‌సీపీ ప్రధాన ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎంపరర్ ఆఫ్ కరప్షన్ అని పుస్తకం ముద్రించారు. దానిలో వేమూరి రవికుమార్ ప్రసాద్ 500 ఎకరాలు ఇన్‌సైడర్ ట్రేడింగ్ చేశారని చెప్పారు. 17.12.2019న ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ గారు ఈ సభలో మాట్లాడుతూ దానిని 25ఎకరాలకు తీసుకొచ్చారు. కానీ వాస్తవంగా ఆయనకు 16.16ఎకరాలుంది. 2004-05లోనే ఆయన

6.30ఎకరాలు కొన్నారు. రాజధాని ప్రకటన తర్వాత 9.86ఎకరాలు కొన్నారు. డా.వేమూరి రవికుమార్ అమెరికాలో వైద్యవృత్తితోబాటు వ్యాపారంలో ఉన్నారు. ఆయనకు ఎవరికీ బినామీగా ఉండాల్సిన పనిలేదు. ఈ సభలో అవాస్తవాలను వాస్తవాలుగా చెప్పడం సమంజసం కాదు. గౌరవసభ్యులు బాలకృష్ణ గారి వియ్యంకుడు ఎంఎస్‌వి రామారావుగారి పేరు కూడా ప్రస్తావించారు. ఎంపరర్ ఆఫ్ కరప్షన్ బుక్‌లో ఎంఎస్‌వి రామారావుగారు 498ఎకరాలు ఇన్‌సైడర్ ట్రేడింగ్ పాల్పడ్డారని వేశారు. గత డిసెంబర్ సమావేశంలో కూడా ఆర్థిక మంత్రి రాజేంద్రనాథ్‌గారు 499ఎకరాల ఇన్‌సైడర్ ట్రేడింగ్ జరిగిందని చెప్పారు. కానీ వాస్తవంగా చూస్తే అది సున్నా. గతంలో కిరణ్‌కుమార్‌రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే ఎంఎస్‌వి రామారావుగారికి ఎకరం లక్ష రూపాయల చొప్పున భూమి కేటాయించారు. చంద్రబాబు నాయుడుగారు అధికారంలోకి వచ్చిన తరవాత ఎకరం భూమిని లక్ష రూపాయలనుంచి రూ.13.50లక్షలకు పెంచారు. పెంచిన రేటు వారికి అంగీకారం కాక ఆ భూమిని వారు తీసుకోనందున ఆ భూమి ప్రస్తుతం ప్రభుత్వాధీనంలోనే ఉంది. ప్రభుత్వ ఆధీనంలో ఉన్న భూమిని కూడా ఇన్‌సైడర్ ట్రేడింగ్ జరిగిందని ఈ సభలోనే ప్రభుత్వం అసత్యాలు చెబుతున్నదంటే ప్రజలే ఈ ప్రభుత్వాన్ని తేల్చుతారు. ఈ ప్రభుత్వం ప్రతి సందర్భంలోనూ అసత్యాలు, అబద్ధాలు చెబుతున్నది. వాటన్నింటి గురించి వివరించాలంటే చాలా సమయం పడుతుంది.

మాజీ మంత్రి నారాయణగారి గురించి కూడా చెప్పారు. నారాయణగారి పేరుమీద 3139 ఎకరాలు కొన్నారని ఎంపరర్ ఆఫ్ కరప్షన్ బుక్‌లో చెప్పారు. మొన్న బుగ్గన రాజేంద్రనాథ్‌గారు మాట్లాడుతూ 55 ఎకరాలని చెప్పారు. కానీ వారి పేరుమీద ఏమీ లేదు, కేవలం సున్నా. అసత్యాలు, అబద్ధాలు అసెంబ్లీలో చెప్పడం సరైన పద్ధతి కాదు. రాజేంద్రనాథ్‌గారు ప్రస్తావించిన పేర్లలో ఎవరు ఎపుడు కొన్నారో కూడా చాలా స్పష్టంగా రికార్డులున్నాయి. ఏబీకే ప్రసాద్‌గారు వైఎస్సార్‌సీపీకి బాగా కావలసిన వ్యక్తి. వారు లోకేశ్‌గారి మీద, చౌదరిగారి మీద, నారాయణగారి మీద ఇన్‌సైడ్ ట్రేడింగ్ జరిగిందని సుప్రీంకోర్టులో పిటీషన్ వేశారు. **We do not see any merit in this writ petition, which is hereby dismissed** అని సుప్రీంకోర్టు ఆ కేసును కొట్టివేసింది. ఈరోజు ఈ సభలో మీద్వారా గౌరవ ముఖ్యమంత్రిగారికి చెబుతున్నాను. ఇన్‌సైడర్ ట్రేడింగ్ జరిగినట్లు హైకోర్టు సిటింగ్ జడ్జిని నియమించి ఇటు అమరావతిలో గానీ, అటు విశాఖపట్నంలో గానీ జుడిషియల్ విచారణ వేసి హైకోర్టు పరిధిలో పెట్టండి. తప్పు చేసినవారిని శిక్షిస్తే మేం వంద శాతం ప్రభుత్వానికి సహకరిస్తామని ముఖ్యమంత్రిగారికి సభాపూర్వకంగా మనవి చేస్తున్నాం.

అమరావతి రాజధాని కట్టాలంటే లక్ష కోట్లు ఎక్కడినుంచి తెస్తాం, ఇప్పటికే ఈ రాష్ట్రం రెండు లక్షల కోట్ల అప్పులతో ఉంది, ఎలా కడతామని ప్రభుత్వంలోని పెద్దలు, మంత్రులు చెబుతుంటే చాలా బాధ కలుగుతున్నది. అమరావతి సెల్ఫ్ పైనాన్స్ ప్రాజెక్ట్. రాష్ట్ర ఖజానాకు, రాష్ట్రానికి ఒక్క రూపాయి నష్టం లేకుండా తయారుచేసిన మంచి ప్రాజెక్ట్. రైతులు 34వేల ఎకరాలు భూసమీకరణలో ఇవ్వగా ప్రభుత్వ భూమి సుమారు 15వేల ఎకరాలు మొత్తం కలిపి యాభై వేల ఎకరాలకు పైగా ఉంది. రైతులకు ప్లాట్లు

కేటాయించినా ప్రభుత్వ అవసరాలకు మినహాయించిన భూమి పోగా ఇంకా పది వేల ఎకరాలు ఉంటుంది. ఎన్నికలకు ముందు గజం రూ.35వేల చొప్పున చాలా ప్లాట్లు రిజిస్ట్రేషన్ జరిగాయి. ఆరకంగా చూస్తే ఎకరం పది కోట్ల రూపాయల విలువ చేస్తుంది అంటే పది వేల ఎకరాలకు లక్ష కోట్ల రూపాయలు అమరావతి నగరంలో ఉన్నట్లు. అంటే అమరావతి నగరం ద్వారా ప్రభుత్వానికి లక్ష కోట్ల రూపాయలు ఆదాయం వస్తుంది. కానీ ఆంధ్రప్రదేశ్ నుంచి లక్ష కోట్ల రూపాయలు అమరావతి నగరానికి అవసరం లేదు.

అమరావతి నగరంలో హ్యాపీనెస్ట్ అపార్టుమెంట్ల నిర్మాణానికి పిలుపునిస్తే నిమిషాల వ్యవధిలో అందులోని ఫ్లాట్లు అన్నీ బుక్ అయ్యాయంటే అక్కడ భూమి విలువ ఎకరం పది కోట్ల రూపాయల విలువ చేయడం మనమందరం చూశాం. చంద్రబాబు నాయుడు నిర్ణయించినట్లుగా ప్రస్తుత ప్రభుత్వం ప్రపంచస్థాయి ప్రజా రాజధానిని చేయలేకపోతే అలాగే వదలివేయండి, లక్ష కోట్ల రూపాయలు కాదు కదా, పదివేల కోట్ల రూపాయలు ఖర్చు చేయలేకపోయినా కనీసం రెండు వేల కోట్ల రూపాయలు ఖర్చుపెడితే ఇప్పటికే నిర్మాణమై ఉన్న భవనాలకు రంగులు వేసి విద్యుత్ సౌకర్యం కల్పిస్తే తరవాత ఎన్ని సంవత్సరాలైనా సరే అమరావతిని హ్యాపీగా నడుపుకోవచ్చు. గత ఏడెనిమిది నెలలుగా కనీసం రెండు వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టలేకపోయినా అమరావతిలో పరిపాలన సజావుగా జరిగింది.

మ.3.40

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH): అధ్యక్షా, ఎవరూ పాపం అభ్యంతరం వ్యక్తం చేయడం లేదని చెబుతూ చెబుతూ Pied Piper of Hamelin అని చిన్నప్పుడు ఒక కథ చదివాము. ఊదుకుంటూ, ఊదుకుంటూ పిల్లలందర్నీ ఎక్కడకో కొండల్లోకి పిలుచుకుని పోతారన్నట్లుగా వాళ్లు చెప్పేది ఏమన్నా అర్థముందా? వాస్తవానికి వాళ్ల ప్లాన్ ఏమంటే ఎలాగూ ఇక్కడ భూములన్నీ వాళ్లే కొనుక్కున్నారు. దాదాపుగా నిర్ధారణ అయింది. అన్నీ వాళ్లవే. కాబట్టి 13 జిల్లాల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరూ వాళ్ల భూములకు విలువ రావడానికి కష్టపడాలి. అందరూ వాళ్లు చేసిన అప్పును దిద్దాలి. అందరూ వాళ్లు బ్రహ్మాండంగా తయారు కావడానికి కష్టపడాలి. చివరకు 10 సంవత్సరాల తరువాత, 20 సంవత్సరాల తరువాత ఈ రూ.1,80,000 కోట్ల ఆస్తి వాళ్ల దగ్గర ఉండాలి. ఇది ప్లాన్. లేకుంటే వాళ్లు చెప్పే దాంట్లో ఏమైనా అర్థముందా? ఒక్క రూపాయి కూడా సెల్ఫ్ సస్టైనింగ్ ప్రాజెక్టుకి కట్టనవసరం లేదని చెబుతున్నారు. కానీ ఇదంతా ఏమిటి? రూ.50,000 కోట్లు అప్పు తేవాలంటే మొత్తం అప్పే కదా? వాళ్లు తెచ్చింది కూడా అప్పే. ఈ అప్పు కట్టేది ఎవరు? ఈ అప్పును రాష్ట్రమంతా కట్టాలి. రాష్ట్రమంతా అప్పులు కడితే వాళ్లు ధనవంతులు కావాలి. ఇదెంత అన్యాయం అధ్యక్షా?

డా. నిమ్మల రామానాయుడు (DR.NIMMALA RAMANAIDU) : నేను చాలా క్లియర్‌గా చెప్పాను. అమరావతి అభివృద్ధి కొరకు సిఆర్‌డిఏను మనం పెట్టుకున్నాము. ఏషియన్ బ్యాంకు గానీ,

వరల్డ్ బ్యాంకు గానీ కేవలం నాలుగు శాతం వడ్డీతో అప్పు ఇవ్వడానికి ముందుకు వచ్చిన పరిస్థితి. ఆ అప్పు కూడా సిఆర్‌డిఏ తీసుకుంటుంది. ఇన్వెస్టుమెంటు వచ్చిన తరువాత వచ్చిన డెవలప్‌మెంటు నుంచి సిఆర్‌డిఏ అప్పు తీర్చుకుంటుంది తప్ప ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఒక్క రూపాయి కూడా భారం కాదు. అంతేకాకుండా పరిపాలనను అమరావతిలో మీరు సజావుగా నడుపుకోవచ్చు అని ఎందుకు చెబుతున్నానంటే, ఒక్క రూపాయి ఇక్కడ పెట్టకపోయినా ఇబ్బంది లేదు. ఎందుకంటే శాశ్వతమైన కట్టడం అసెంబ్లీ ఉంది, శాసనమండలి ఉంది. శాశ్వతమైన సెక్రటేరియట్ ఉంది.(ఈనాడు జిల్లా ఎడిషన్ పేపర్‌ను చూపిస్తూ) శాశ్వతమైన ఎంఎల్‌ఏ భవనాలున్నాయి. శాశ్వతమైన ఐఏఎస్ బిల్డింగులు, గెజిటెడ్ టైపు.1, టైపు.2 బిల్డింగులు, ఎన్‌జీఓ హౌసింగ్, ఫోర్త్ క్లాస్ ఉద్యోగులకు హౌసింగ్, హైకోర్టు, రాజ్‌భవన్,న్యాయమూర్తులకు, మంత్రులకు భవనాలు అన్నీ కూడా చాలా క్లియర్‌గా కన్‌స్ట్రక్షన్ జరిగి ఉన్నాయి. అందుచేత మీరు ఒక్క రూపాయి పెట్టకపోయినా కూడా ఈ అమరావతిని మీరు కొనసాగించుకోవచ్చని ఈ ప్రభుత్వానికి నేను మీద్వారా తెలియచేస్తున్నాను.

అధ్యక్షా, ఈరోజు నా కంటే ముందు మాట్లాడిన అధికారపక్ష సభ్యులు అభివృద్ధి వికేంద్రీకరణ చేస్తున్నామని మాట్లాడారు. చాలా సంతోషం. ఎందుకంటే అభివృద్ధి వికేంద్రీకరణకు మేము ఎప్పుడూ కట్టుబడి ఉన్నాం. అమరావతి ఒక సంపద సృష్టించే ప్రాంతంగా ఉండాలి. ఎందుకు అమరావతి సంపద సృష్టించాలని అనుకున్నామంటే (బెల్).... ప్లీజ్ సర్. మాకు ఇది చాలా ఇంపార్టెంట్. ఐదు కోట్ల మంది ప్రజల భవిష్యత్తును నిర్ణయించే సబ్జెక్టు. దయవుంచి అవకాశమివ్వండి.

అధ్యక్షా, అమరావతి అని చంద్రబాబు నాయుడు గారు ఎందుకు అనుకున్నారంటే పక్కన తెలంగాణ రాష్ట్రం మిగులు బడ్జెట్‌గా ఉంది. తెలంగాణ మిగులు బడ్జెట్‌గా ఉందంటే తెలంగాణ రాష్ట్ర ఆదాయంలో 61 శాతం ఒక్క హైదరాబాద్ నుంచే వస్తుంది. చెన్నై, బెంగుళూరు, హైదరాబాద్‌కు ధీటుగా మన అమరావతిని ఆంధ్రప్రదేశ్‌కు సంపదనిచ్చే రాజధానిగా నిర్మించాలనేది మా ఆలోచన. దానితోబాటుగా అభివృద్ధి వికేంద్రీకరణకు కూడా కట్టుబడే ఆరోజు కియా మోటర్స్, హీరో మోటార్స్, సెల్‌ఫోన్ కంపెనీలు వచ్చాయి. ఈరోజు విశాఖపట్టణం గురించి చెబుతున్నారు. విశాఖపట్టణం అంటే ఎంతో ప్రశాంతత ఉన్న నగరం. మా అభిమాన నగరం. అందుకే ఆరోజు హుదూద్ తుఫాను వస్తే హైదరాబాద్ నుంచి విజయవాడ వచ్చి, విజయవాడ నుంచి రాజమండ్రి వచ్చి రాజమండ్రి నుంచి విశాఖపట్టణం కాలిబాటన వెళ్లినట్లుగా వెళ్లి వారం రోజులు బస్సులో పడుకుని ఆరోజు అక్కడ పరిస్థితులను చక్కదిద్దిన నాయకుడు చంద్రబాబు నాయుడుగారు. ఈరోజు ఈ ప్రభుత్వాన్ని దయవుంచి మేము అడుగుతున్నాము. సార్, నేను ఎవర్నీ విమర్శించడం లేదు. ఒక చక్కని డిబేట్‌గా తీసుకోండి సార్ ప్లీజ్. విశాఖపట్టణానికి రూ.70,000 కోట్లు పెట్టుబడులు ఆదానీగ్రూపు పెడితే విశాఖపట్టణం అభివృద్ధి చెందుతుందా, లేకపోతే ఏదో పేరు చెప్పి రెండు బిల్డింగులు అక్కడ పెడితే అభివృద్ధి చెందుతుందా దయవుంచి అర్థం చేసుకోవాలి. అదేవిధంగా లూలూగ్రూపు వస్తే విశాఖపట్టణంలో యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు వస్తాయా, లేదంటే రెండు బిల్డింగులు అక్కడ

పెడితే అభివృద్ధి జరుగుతుందా? నేను ఎందుకు చెబుతున్నానంటే ఈరకంగా అభివృద్ధి వికేంద్రీకరణ జరగాలి. అక్కడ పరిశ్రమలు రావాలి, పారిశ్రామికవేత్తలు రావాలి, పెట్టుబడులు రావాలి. యువతకు ఉద్యోగావకాశాలు రావాలి. అందుకే విశాఖపట్టణాన్ని ఒక టెక్నాలజీ రాజధానిగా, ఆర్థిక రాజధానిగా, టూరిజమ్ రాజధానిగా, సినీ ఇండస్ట్రీకి రాజధానిగా తీసుకుని రావాలని ఆరోజు చంద్రబాబు నాయుడు గారి ఆలోచన. అందుచేత దయవుంచి అభివృద్ధి వికేంద్రీకరణ చేయండి గానీ పరిపాలనా వికేంద్రీకరణ పేరు చెప్పి ఆఫీసులను తరలిస్తే ఆ ప్రాంతం అభివృద్ధి చెందదు. దయవుంచి ఈ విషయాలను గుర్తు పెట్టుకోవాలని మిమ్మల్ని కోరుతున్నాను. (బెల్)

అధ్యక్షా, ఇది చాలా ఇంపార్టెంట్. నేను ఈ ప్రభుత్వాన్ని ఒక విషయం అడుగుతున్నాను. అమరావతి అనేది 2014లో రీఆర్గనైజేషన్ యాక్టు ప్రకారం ఏర్పడింది. ఎందుకంటే 2014లో రీఆర్గనైజేషన్ యాక్టులో సెక్షన్ 5(2) లో పేజీ నెం.2లో చాలా క్లియర్‌గా a new capital అని ఉంది. అంటే ఆంధ్రప్రదేశ్‌కు ఒక్క రాజధాని అని. అంటే ఎక్కడా కూడా రీఆర్గనైజేషన్ యాక్టులో కేపిటల్స్ అని గానీ, త్రీ కేపిటల్స్ అని గానీ, థర్డ్ కేపిటల్స్ అని గానీ ఎక్కడా చెప్పలేదు. A new capital అంటే ఒక్క రాజధాని. పార్లమెంటు ఆమోదించిన రీఆర్గనైజేషన్ యాక్టు ప్రకారమే ఆరోజు అమరావతిని సెలెక్ట్ చేశాము. అసెంబ్లీ ఆమోదించింది. అన్నీ రాజకీయ పక్షాలు ఆమోదించాయి. అన్నీ కూడా రికార్డులున్నాయి. నేను ఈ ప్రభుత్వాన్ని అడిగేది ఒక్కసారి రాజధానిగా అమరావతి సెటిల్ అయిపోయిన వ్యవహారమిది. ఒక్కసారి యాక్టు ప్రకారం రాజధాని సెటిల్ అయిన తరువాత దానిని మార్చే హక్కు ఈ ప్రభుత్వానికి ఉంటుందా? ఎందుకంటే జగన్మోహన్ రెడ్డి గారు శాశ్వతంగా ముఖ్యమంత్రిగా ఉండరు. రేపు మరలా ఇంకొక ముఖ్యమంత్రి వస్తారు. మరలా ముఖ్యమంత్రి వచ్చిన తరువాత మరలా రాజధాని మారుస్తారా? ఈరకంగా దేశంలో ఎక్కడైనా ఏ ముఖ్యమంత్రైనా, ఏ ప్రధానమంత్రైనా ఇట్లా రాజధాని మార్చారా అని ఈ ప్రభుత్వాన్ని అర్థిస్తున్నాను. నాకు తెలిసీ చరిత్రలో నేను చదువుకున్నది ఒక్క తుగ్లక్ మాత్రమే రాజధాని మార్చారు. అందుచేత దయవుంచి ఈ విషయాలను పరిశీలనలో తీసుకోమని మీద్వారా కోరుతున్నాను. (మైకు కట్ చేయబడింది)

శ్రీ రాపాక వర ప్రసాద రావు(SRI RAPAKA VARA PRASADA RAO)(రాజోలు): అధ్యక్షా, ఈ బిల్లుపై మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

(డా.నిమ్మల రామానాయుడు రెండు నిమిషాల్లో ముగిస్తాను అన్నారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): తొందరగా ముగించాలి. ఇంకా చాలా మంది సభ్యులు మాట్లాడాలి. దయచేసి కూర్చోండి.

(రెండు నిమిషాల్లో ముగిస్తాను సార్ అని డా.నిమ్మల రామానాయుడు అన్నారు)

రామానాయుడు గారూ, ఇంకా చాలా మంది మాట్లాడే వాళ్లున్నారు. మీరు తొందరగా ముగించండి. వరప్రసాద్ గారూ ఒక్క నిమిషం కూర్చోండి.

డా. నిమ్మల రామానాయుడు (DR.NIMMALA RAMANAIDU): థ్యాంక్యూ సార్. అధ్యక్షా, నేను ఎందుకు చెబుతున్నానంటే అమరావతికి కంఠాభరణంగా రెండు నగరాలు, రెండు పెద్ద పట్టణాలు 87కు పైగా గ్రామాలు కలిపి ఒక మహానగరంగా అవుటర్ రింగు రోడ్డుకి కేంద్రం అనుమతించింది.

(ఈనాడు పేపర్ కటింగ్ చూపిస్తూ)

రూ.17,000 కోట్ల అంచనాతో పట్టాలు ఎక్కే ఈ అవుటర్ రింగు రోడ్డు పరిస్థితి ఏమిటని ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల ఆందోళన. మీ అందరికీ తెలుసు. రోడ్డు మరియు రైల్వే కనెక్టివిటీ చాలా ముఖ్యం. దురదృష్టవశాత్తూ గత రెండు, మూడు దశాబ్దాల నుంచి కేంద్రం సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నది. కానీ ఈసారి మూడు కొత్త రైల్వే లైన్లు అమరావతి రాజధానిని దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం ఆమోదించింది. ఈరోజు రాజధానిమీద నీలినీడలు ఉంటే ఈ రైల్వే లైన్లు నష్టపోతామనే బాధ ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న పరిస్థితి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో Government of Andhra Pradesh కు కావలసిన అన్ని బిల్డింగులకు కన్‌స్ట్రక్షన్ జరిగింది. డిజిపి ఆఫీసు బ్రహ్మాండంగా కన్‌స్ట్రక్షన్ జరిగింది. ఆర్ అండ్ బి ఆఫీసు బ్రహ్మాండంగా కన్‌స్ట్రక్షన్ జరిగింది. విద్యుత్‌సౌధ బిల్డింగు అద్భుతంగా కన్‌స్ట్రక్షన్ జరిగింది. అంటే Government of Andhra Pradeshకు కావలసిన ఆఫీసులన్నీ అమరావతిలో మేము నిర్మాణం చేశాము.

సా.3.50

ఇవాళ ఈ రాజధానిని మారిస్తే ఇన్ని వేల కోట్ల రూపాయలను వెచ్చించి నిర్మాణం చేసిన బిల్డింగుల పరిస్థితి ఏమిటి? ఎందుకంటే హైదరాబాద్‌లో చూశాము. ఇప్పటికీ హైదరాబాద్‌లో కొన్ని ఆఫీసులు రెంటు బిల్డింగులలో నడుస్తున్నాయి. కానీ ఈరోజు అమరావతిలో సొంత భవనాలను మనం నిర్మించుకున్నాము. దయచేసి ఈ విషయాలన్నింటినీ దృష్టిలో పెట్టుకోమని కోరుతున్నాను. అంతేకాకుండా ఒక గ్రోత్ కారిడార్, 40 ఐటీ కంపెనీలు, 11 వేల ఫ్లాట్స్‌తో వందల సంఖ్యలో ప్రాజెక్టులు, ఇదంతా కూడా లైటింగ్‌తో నిన్న నేనే ఈ ఫోటోను తీశాను. (ఈ దశలో ఒక ఫోటోను గౌరవ సభాపతికి చూపిస్తూ మాట్లాడారు) నాలుగు రోజుల క్రితం తీసిన ఫొటో ఇది. కాంతులతో పన్నెండు పదిహేను కిలో మీటర్ల గ్రోత్ కారిడార్ ఇది. ఈ గ్రోత్ కారిడార్ అనేది తాడేపల్లి నుంచి నాగార్జున విశ్వవిద్యాలయం వరకు ఉంది. అంటే నేను ఎందుకు చెబుతున్నానంటే ..

(అంతరాయం)

నేను అడిగేదేమంటే ఏదైతే ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు.. (మైక్ కట్ అయ్యింది).

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER) ః మినిస్టర్ ఫర్ ఫైనాన్స్..

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH)ః అధ్యక్షా, సొంత భవనాలను నిర్మించారు, బ్రహ్మాండంగా కట్టారు. ఆ కట్టిన బిల్డింగులను ఏమి చేయాలని గౌరవ సభ్యుల వాదన. శాంపుల్‌గా లెక్కిస్తే సీఆర్‌డీఏ ప్రాంతంలో హెచ్‌ఓడీలకుగానీ వేరే ఆఫీసులకుగానీ దాదాపు 120 చిల్లర భవనాలను రెంటుకు తీసుకోవడం జరిగింది. ఆయా భవనాల రెంటు నిమిత్తం కోట్లాది రూపాయలను వెచ్చించడం జరుగుతోంది. ఎగ్జాక్ట్ ఫిగర్స్ కావాలంటే క్యాలిక్యులేట్ చేసి చెబుతాను. ఆయా భవనాల రెంటు నిమిత్తం నెలకు కొన్ని కోట్ల రూపాయలను చెల్లిస్తున్నారు. ఆ 120 భవనాలకు చెల్లిస్తున్న రెంటును అప్రాక్సిమేట్‌గా లెక్కిస్తే కొన్ని కోట్లలో ఉంటుంది. విపరీతమైన అబ్‌నార్మల్ రేట్స్‌ని చెల్లిస్తున్నారు. ఎందుకంటే ప్రభుత్వ భవనాలు అందుబాటులో లేకపోవడం వలన. అయితే ఆ 120 భవనాలను శాంపుల్‌గా తీసుకుని పరిశీలిస్తే, ఆ భవన యజమానులు ఎవరంటే, 40 భవనాలకు ఇంకా వెరిఫికేషన్ కాలేదు. మిగిలిన 80లో 65 భవనాలు వారికి సంబంధించిన వారివి. 15 భవనాలు అందరికి సంబంధించిన వారివి ఉన్నాయి. ఈ 120లో 40 తీసేస్తే 80 ఉంటాయి ఆ 80 లో వాళ్లకు సంబంధించిన వాళ్లు 65 మంది ఉన్నారు. కేవలం ఒక 15 మంది అందరి వాళ్లు ఉన్నారు. ఈ విధంగా ఉంది పరిస్థితి. అది కూడా లక్షలు కాదు కొన్ని కోట్ల రూపాయలను ఈ భవనాల రెంటు నిమిత్తం ఖర్చు చేశారు. కాని వాళ్లు బ్రహ్మాండమైన భవనాలను నిర్మించాము ఆ భవనాలను ఏమి చేస్తారనేది వాళ్ల వాదన.

(తమ సభ్యుడు డా.నిమ్మల రామానాయడుకు మాట్లాడే అవకాశం ఇవ్వాల్సిందిగా టీడీపీ పార్టీ సభ్యులు కోరసాగారు)

శ్రీ రాపాక వర ప్రసాద రావు(SRI RAPAKA VARA PRASADA RAO): అధ్యక్షా నాకు మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలను తెలియజేస్తున్నాను.

(టీడీపీ పార్టీ సభ్యులు డా.నిమ్మల రామానాయుడుకు మాట్లాడే అవకాశం ఇవ్వాల్సిందిగా కోరసాగారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER) ః చాలా టైమ్ ఇచ్చాము. మిగిలిన సభ్యులకు కూడా అవకాశం ఇవ్వాలి కదా! వరప్రసాద్ గారూ మాట్లాడండి.

శ్రీ రాపాక వర ప్రసాద రావు (SRI RAPAKA VARA PRASADA RAO): అధ్యక్షా అభివృద్ధి, అధికార వికేంద్రీకరణ జరగాలని తీసుకున్న ఈ నిర్ణయం చాలా హర్షించదగిన నిర్ణయం. అలాగే..

(గౌరవ సభ్యులు డా.నిమ్మల రామానాయడుతోబాటు టీడీపీ పార్టీ సభ్యులు డా.నిమ్మల రామానాయడుకు మాట్లాడే అవకాశం ఇవ్వాల్సిందిగా కోరసాగారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER) : రామానాయుడు గారు మాట్లాడండి.

డా.నిమ్మల రామానాయుడు (DR.NIMMALA RAMANAIDU): అధ్యక్షా ఈ రోజు మేము ఒక్కటే అడుగుతున్నాము. 140 కోట్ల మంది జనాభా ఉన్న చైనాకు బీజింగ్ ఒక్కటే రాజధాని. 75 జిల్లాలు 20 కోట్ల మంది జనాభా ఉన్న ఉత్తరప్రదేశ్‌కు లక్నో ఒక్కటే రాజధాని. 3.5 కోట్ల జనాభాతో 31 జిల్లాలను కలిగిన తెలంగాణాకు కూడా హైదరాబాద్ ఒక్కటే రాజధాని. దయచేసి మిమ్మల్ని కోరేదేమంటే 5 కోట్ల జనాభా, 13 జిల్లాలను కలిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మూడు రాజధానులు అవసరమా అని ఈ ప్రభుత్వాన్ని అడుగుతున్నాను.

(అంతరాయం)

జగన్‌మోహన్‌రెడ్డిగారిని నేను అడిగేదేమంటే, ఆరోజు మీ మేనిఫెస్టోలో ఎక్కడా కూడా రాజధానిని మారుస్తామని చెప్పలేదు. ఆయనకు 151 సీట్లతో ప్రజలు మంచి మెజారిటీని ఇచ్చారు. దయచేసి తమర్ని కోరేదేమంటే ఆరోజు మీ మేనిఫెస్టోని భగవద్గీత, ఖురాన్, బైబిల్ అన్నారు. అందుచేత మీ మేనిఫెస్టోలో ఎక్కడా ఈ విషయాన్ని గురించి చెప్పలేదు. రాజధానిని మారుస్తామనే అంశాన్ని ఇప్పుడు తెరపైకి తీసుకొచ్చారు. కాబట్టి ఇప్పుడు రెఫరండం పెట్టండి, ప్రజాభిప్రాయాన్ని తీసుకోండి, ఈ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న అత్యధిక ప్రజలు గనుక మీకు అనుకూలంగా తీర్పునిస్తే మేము సహకరిస్తాము, అంతేగాని ఆ రోజు మేనిఫెస్టోలో ఒకటి చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత మరొకటి చెప్పి, మాట తప్పి మడమతిప్పి ఈ రాష్ట్ర ప్రజలను మోసం చేయొద్దని జగన్‌మోహన్‌రెడ్డిగారిని నేను కోరుతున్నాను.

శ్రీ రాపాక వర ప్రసాద రావు (SRI RAPAKA VARA PRASADA RAO): అధ్యక్షా రాష్ట్రంలో వెనుకబడిన జిల్లాలను అభివృద్ధి చేయాలనే నిర్ణయం, అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలనే ఒక ఉన్నతమైన ఆలోచన చేసిన వ్యక్తి మన గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గారు. ఉన్నతమైన వ్యక్తులకే ఉన్నతమైన ఆలోచనలు వస్తాయి. ఎందుకంటే అభివృద్ధి అనేది ఒక్కచోటే కేంద్రీకృతమై ఉంటే ఆ ప్రాంత ప్రజలు మాత్రమే అభివృద్ధి చెందుతారు. అలాగే ఈ 13 జిల్లాల్లో ఉన్న అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందితే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. గతంలో మనకు అనుభవం ఉంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఉండగా కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీ, మన ఆదాయమంతా పట్టుకెళ్లి హైదరాబాద్‌ని అభివృద్ధి చేయడం జరిగింది. ఈ రాష్ట్రం విడిపోయి మనం తిరిగొచ్చిన తర్వాత కనీసం ఉండటానికి కూడా ఇల్లు లేని పరిస్థితి. అది ఎందుకు జరిగిందంటే మన రాష్ట్ర ఆదాయాన్నంతా హైదరాబాద్‌లో పెట్టి, ఏ పార్టీ పరిపాలించినా అక్కడి అభివృద్ధినే దృష్టిలో పెట్టుకున్నారుగానీ, ఈ వెనుకబడిన జిల్లాలను దృష్టిలో పెట్టుకున్న పరిస్థితి లేదు.

ఇవాళ శ్రీకాకుళం అనంతపురం జిల్లాల గురించి చెబుతున్నారు. నేను రొయ్యల చెరువులు చేస్తున్నాను దానిలో కూడా శ్రీకాకుళం నుంచి వలస వచ్చినవాళ్లే పని చేస్తున్నారు. ఇళ్లల్లో పని చేసే వాళ్లు గానీ, ఈ రాష్ట్రమంతా శ్రీకాకుళం విజయనగరం జిల్లాల నుంచి వలస వచ్చిన వాళ్లే పని చేస్తున్న పరిస్థితి. భవన నిర్మాణాల్లో గానీ, చెరువుల దగ్గర గానీ వాళ్లే కష్టపడి పని చేస్తుంటారు. వాళ్లకు తినడానికి సరైన తిండి కూడా ఉండదు. మాకు జీతం ఎంత ఇచ్చినా పర్వాలేదు, మాకు ముందు తిండిపెట్టాలంటారు. మాకు కావలసిన ఆహారానికి సంబంధించిన సరుకులన్నీ ఇస్తే మేము వంట చేసుకుంటాం అంటారు. జీతం తక్కువ ఇచ్చినా పెద్ద బాధపడరు. కానీ వారికి కడుపునిండా తిండి కావాలి. అంటే వాళ్లు ఆకలితో ఎంత అలమటిస్తున్నారో ఒక్కసారి ఆలోచన చేయాలి. అటువంటి ప్రాంతంలో వైజాగ్‌లో ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ వస్తే అక్కడే వాళ్లకు పనులు దొరికితే, వాళ్లు వలస వెళ్లాల్సిన అవసరం లేదు. అదేవిధంగా అనంతపురం ప్రాంతంలో ఉన్న వాళ్లు కూడా బెంగుళూరు ప్రాంతానికి వలస వెళ్లే పరిస్థితి. ఒక్కసారి ఆలోచన చేయాలి. ప్రతిపక్షంలో ఉన్నాము కాబట్టి తప్పనిసరిగా వ్యతిరేకించి తీరాలనుకోవడం కరెక్టు కాదు. ఎందుకంటే ఎక్కడ అభివృద్ధి జరుగుతుందో ఎక్కడైతే ప్రజలు అభివృద్ధి చెందుతారో ఆ రకంగా మనం ఆలోచన చేయాలిగానీ కేవలం అధికార పార్టీ ఏదో చేసింది కాబట్టి మనం వ్యతిరేకించాలనేది కరెక్టు కాదు. అమరావతి ప్రాంతంలో జరిగిన అవినీతి గురించి ప్రజలకు అంతగా తెలియదు. చంద్రబాబు నాయుడు గారు ఉద్యమాలను చేస్తుంటే ఇక్కడ ఈ ప్రాంతం నుంచి రాజధాని తరలిపోతుంది, ఇక్కడ అభివృద్ధి పోతుందనే ఆలోచనతో చేస్తున్నారని అనుకుంటున్నారు. ఇందాక మన గౌరవ ఆర్థికశాఖా మంత్రిగారు మాట్లాడుతూ ప్రభుత్వానికి కావాల్సిన భూమినిస్తే ఏ రేటుకిచ్చారు, వారికి కావాల్సిన అనుచరులకిస్తే ఏ రేటుకు ఇచ్చారో చెప్పారు. ప్రభుత్వ సంస్థలకు ఎకరం నాలుగు కోట్ల రూపాయలకు కేటాయిస్తే, సొంత ఆదాయం కోసం రెండేసి వందల ఎకరాలను రూ.50 లక్షలకే కేటాయించడం జరిగింది. ఈ విషయం బయటి ప్రజలకు తెలియదు. ఈ అసెంబ్లీ సాక్షిగా ఇప్పుడు అందరూ చూస్తున్నారు. మీడియా ప్రసారాలను చూసిన తర్వాత ఎంత మోసం జరుగుతుందో ప్రజలకు కూడా తెలుస్తున్నది. ఇందాక రామకృష్ణారెడ్డిగారు చెప్పారు. నీకు రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమా నీ అభివృద్ధి ముఖ్యమా అంటే నాకు రాష్ట్రాభివృద్ధే ముఖ్యం నా అభివృద్ధి గురించి తర్వాత ఆలోచిస్తాను. నాకు రాష్ట్రం సుభిక్షంగా ఉండాలనే ఆలోచన ఉంది. నా పదవి గురించి నేను ఆలోచన చేయడం లేదని వారు చెప్పడం నేను విన్నాను. అటువంటిది ఇవాళ గౌరవ ముఖ్యమంత్రి గారి పరిపాలనను చూస్తే, మేము కూడా అనుకున్నాము. ఈయన గెలిచిన వెంటనే పథకాలను ప్రకటించుకుంటూ వెళ్లిపోతున్నారు. ఏముంది రాష్ట్రంలో ఏలాగున ఈ పథకాలు అమలు జరుగుతాయి?

సా. 4.00

అమ్మఒడి పథకం చూస్తే, రూ.6,500 కోట్లు ప్రభుత్వానికి ఖర్చు అవుతుంది, ఎలా వనరులు సమకూరుతాయనే విషయమై అధికార పార్టీ ఎమ్మెల్యేలందరూ కూడా తలలు పట్టుకున్నారు. ఈ పరిస్థితి ఏమి అవుతుందనే సందేహం ప్రతి ఒక్కరిలో ఉంది. కానీ సమర్థవంతంగా గౌరవ ముఖ్యమంత్రి

గారు ఏదైతే మాట ప్రజలకు చెప్పడం జరిగిందో, ఆ మాట ప్రకారం అంతే సమర్థవంతంగా వారం రోజుల ముందే అమ్మఒడి పథకానికి సంబంధించిన నిధులను విడుదల చేయడం జరుగుతోంది. ఏ పథకం కూడా నిధుల లేమి కారణంగా ఆగిపోయినటువంటి పరిస్థితి కనబడటం లేదు. ఆయన అనేక కొత్త పథకాలను ప్రవేశపెట్టి అమలుచేస్తున్నారు. ఇవాళ కొత్తగా కొన్ని వేల ఉద్యోగాలు ఎక్కడ నుంచి వస్తాయి, అధ్యక్షా. 4 లక్షల 50 వేల ఉద్యోగాలను కొత్తగా సృష్టించి గ్రామ సచివాలయాలు, అదే విధంగా గ్రామ వాలంటీర్ల వ్యవస్థలను ఈ ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగింది. అదొక చరిత్ర. నిజంగానే అంత మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడమంటే సామాన్యమైన విషయం కాదు. ఇవాళ చదువుకున్నటువంటి పిల్లలందరూ ఉన్నారు గానీ ఉద్యోగాలు లభించక పోవడంతో నిరుద్యోగులుగా ఉండి ఇతర దురలవాట్లపాలవుతున్న పరిస్థితి ఉండేది. ఇప్పుడు ఆ పరిస్థితి పోయింది. నిరుద్యోగ యువతకు ఆధారం కల్పజేయడం జరిగింది. ఇవాళ యువత అంతా కూడా ఒక నిర్దిష్టమైన విధంగా వాళ్ల జీవితానికి ఒక మార్గం ఏర్పాటుచేసుకున్న పరిస్థితి నెలకొంది. ఆ ఘనత గౌరవ ముఖ్యమంత్రి గారికి దక్కింది. ఆయన చిన్న వయస్సులో ఉన్నారు, వారికి అనుభవం లేదని చాలా మంది చెప్పడం జరిగింది. కానీ కావల్సింది అనుభవం కాదు, చేయాలనేటువంటి దృక్పథం ఉండాలి. ప్రజలకు సేవ చేయాలనేటువంటి ఒక ఆలోచన ఉండాలి. అటువంటి ఆలోచన వారికి ఉంది కాబట్టే ప్రజల సంక్షేమం గురించి ఆలోచన చేయడం జరుగుతోంది. వారు ఏదీ వారి సొంతం గురించి ఆలోచించుకోరు. సంపాదన గురించి ఆలోచించుకోవాలనుకుంటే, ఆయనకు సంపాదన అవసరం లేదు. కేవలం పదవి చేపట్టినప్పటి నుంచి కూడా ప్రజలకు ఏమి చేద్దాం, ఎలా మార్పు తీసుకుని వచ్చి ప్రజల జీవితాల్లో మనం వెలుగును చూపించాలనే ఆలోచనతో మాత్రమే జగన్మోహన్‌రెడ్డి గారు పరిపాలన అందించడం జరుగుతోంది. తప్పనిసరిగా అటువంటి ఉన్నతమైన కార్యక్రమాలను నిర్వహిస్తున్న గౌరవ ముఖ్యమంత్రి గారిని ప్రతి ఒక్కరు కూడా సపోర్ట్ చేస్తున్నారు. మా నాయుడు గారు ఒక మాట బయట అంటున్నారు. ఒకసారి ప్రజల్లో ఓటింగ్ పెట్టమని అంటున్నారు. కానీ ఇవాళ ఓటింగ్ పెట్టి చూస్తే తెలుస్తుంది. ఎందుకంటే ఎక్కడకు వెళ్లినా సరే మూడు రాజధానుల ఏర్పాటుకు అనుకూలంగానే ప్రతి ఒక్కరూ మాట్లాడుతున్నారు తప్ప ఎవరూ వ్యతిరేకంగా మాట్లాడేటువంటి పరిస్థితి లేదు. ఓటింగ్ పెట్టలేరు కాబట్టే ఆయన అడుగుతున్నారు కానీ నిజంగా ఓటింగ్ పెడితే మాత్రం ప్రజాభిప్రాయం మాత్రం మూడు రాజధానుల ఏర్పాటుకే మొగ్గుచూపే పరిస్థితి ఉంటుంది. దాని మీదే నేను కూడా చాలా సార్లు చెప్పడం జరిగింది. ప్రజల అభిప్రాయమే మా అభిప్రాయం. ప్రజల అభిప్రాయంగానే నేను కూడా చెప్పడం జరుగుతోంది. నేను తిరిగిన చోట్ల అంతా మూడు రాజధానుల ఏర్పాటుపై మీ అభిప్రాయం ఏమిటని ప్రజలను అడిగితే మూడు రాజధానులుండాలి, రాష్ట్రం అంతా అభివృద్ధి చెందాలనే ఆలోచనతో ఇవాళ ప్రజలందరూ ఉన్నారు. ఆయన ప్రతిపక్షంలో ఉన్నారు కాబట్టి మాట్లాడాలి. తప్పదు కాబట్టి ప్రభుత్వంపైన విమర్శలు చేస్తూ మాట్లాడాలి తప్ప నిజంగా ఆలోచనచేస్తే ఆయనకు కూడా మూడు రాజధానుల ఏర్పాటు ఇష్టమే. ఇవాళ రాష్ట్రాభివృద్ధి గురించి ఆలోచిస్తూ, ప్రజా సంక్షేమం గురించి

ఆలోచిస్తున్నటువంటి యువ ముఖ్యమంత్రిని సపోర్ట్ చేస్తూ, వారిని అభినందిస్తూ ఈ బిల్లుకు నేను పూర్తి మద్ధతును జనసేన పార్టీ తరఫున తెలియజేస్తున్నాను.

శ్రీ కొడాలి శ్రీ వెంకటేశ్వర రావు (నాని) (SRI KODALI SRI VENKATESWARA RAO)(NANI) : అధ్యక్షా, ముందుగా ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఎందుకంటే గత ప్రభుత్వంలాగా ప్రజల్ని భ్రమల్లో, భ్రాంతుల్లో ఆకాశంలో విహరించకుండా వాస్తవ పరిస్థితులను కష్టమైనా, నష్టమైనా ఈ రాష్ట్ర ప్రజానీకానికి చెప్పి రాయలసీమ, ఉత్తరాంధ్ర, ఆంధ్ర ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి ఈ రకమైనటువంటి నిర్ణయాలు తీసుకుంటున్నామని ధైర్యంగా చెప్పినటువంటి ముఖ్యమంత్రి గారికి ముందుగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, మాకు ఒక విషయం అర్థం కావడంలేదు. చంద్రబాబు నాయుడు గారు రాష్ట్రం అంతా తిరుగుతూ ఆయనకు సంబంధించినటువంటి డబ్బా మీడియాలో, చెత్త పేపర్లల్లో రకరకాలుగా సోషల్ మీడియాలో కథనాలు వ్రాయిస్తుంటారు. ఆయన ఏమని అంటారంటే అమరావతి రాష్ట్రానికి మధ్యలో ఉంటుందని అంటుంటారు. టేప్ పెట్టి కొలిస్తే ఇక్కడకు కరెక్టుగా కొలత వచ్చిందంట. ఈపక్క నుంచి, ఆపక్క నుంచి కొలిస్తే కరెక్టుగా ఇక్కడకు వచ్చిందని ఆయన చెబుతుంటారు.

అధ్యక్షా, ఇంత అనుభవం ఉన్నటువంటి వ్యక్తి మాట్లాడాల్సినటువంటి మాటలేనా ఇవి? ఈరోజు రాజధాని రాష్ట్రానికి మధ్యలో ఉందా, లేకపోతే ప్రక్కన ఉందా, లేదా చివరిన ఉందా అని ఎవరైనా ఆలోచిస్తారా? ఎక్కడైతే రాజధాని పెట్టుకుంటే త్వరితగతిన అభివృద్ధి చెందుతుంది, ఈ రాష్ట్రానికి సంపద తీసుకువచ్చి రాష్ట్రాభివృద్ధికి ఉపయోగపడుతుంది, ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నటువంటి రాష్ట్రం తక్కువ ఖర్చుతో ఆయన చెప్పేటువంటి మహా నగరాలతో పోటీ పడుతుందనేదే చూసుకోవాలి గానీ టేప్ పెట్టి కొలిచి ఇక్కడ మధ్యలో ఉంది కాబట్టి ఇక్కడ రాజధాని పెడతానని చెప్పి ఎవరైనా బుద్ధి ఉన్నవాళ్లు చెబుతారా? అదే విధంగా ఆయన చెప్పేటువంటి దిల్లీ నగరం. అంటే ఆయన ఆరు నగరాల పేర్లు చెప్పి ఆ ఆరు నగరాల స్థాయిలో ఇక్కడొక అమరావతి నగరాన్ని నిర్మించాలని అంటాడు. దిల్లీ నగరం అనేది ఒక దేశానికి రాజధాని. ఆ నగరం బ్రహ్మాండంగా అభివృద్ధి అయి మొట్ట మొదటి స్థానంలో ఉంది. ఆ నగరం భారత దేశానికి ఏమైనా మధ్యలో ఉందా? కన్యాకుమారి నుంచి 2,850 కిలోమీటర్ల దూరంలో దిల్లీ నగరం ఉంది. అవతల పక్కన వంద కిలోమీటర్ల దూరం కూడా పాకిస్థాన్ దేశపు బోర్డర్ లేదు. కాబట్టి ఇటువంటి అనుభవం ఉన్న వ్యక్తులు కూడా ఈ రకంగా ప్రజలను తప్పుదోవ పట్టించే కార్యక్రమాలు చేయడం జరుగుతోంది. మద్రాస్ గురించి మాట్లాడుతున్నాడు. మద్రాస్ నగరం ఎక్కడ ఉంది? ఆంధ్రప్రదేశ్ నందలి నెల్లూరు జిల్లాకు బోర్డలో మద్రాస్ ఉంది. అలాగే బెంగళూరు గురించి మాట్లాడుతున్నాడు. బెంగళూరు కర్ణాటక రాష్ట్ర రాజధానిగా మనకు బోర్డర్‌లో ఉంది. బాదామి నుంచి 800 కిలోమీటర్ల దూరంలో కర్ణాటక రాజధాని ఉంది. మనకు ప్రక్కనున్న హైదరాబాద్ నగరాన్ని దాటితే కూడా కర్ణాటక రాష్ట్రం ఉంటుంది. అట్లాగే కన్యాకుమారి నుంచి మద్రాస్ నగరం 850 కిలోమీటర్ల

దూరంలో ఉంటుంది. అదే విధంగా ముంబాయి నగరం కూడా ఒకపక్కన సముద్రం ఒడ్డున ఉంటుంది. నాగపూర్ నగరం నుంచి ముంబాయి నగరం 900 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది.అదే విధంగా కోల్‌కత్త నగరం కూడా బిహార్ రాష్ట్రానికి బోర్డర్‌లో ఉంటుంది. కాబట్టి ఆయన ఏమి చెప్పాలనేది క్లారిటీ లేదు. ఇక్కడ నేను అమరావతి సృష్టించాను, దీంట్లో నేను పెట్టుబడులు పెట్టించాను, నేను పెట్టుబడులు పెట్టాను, జగన్మోహన్ రెడ్డి గారు ఇక్కడ నుంచి సెక్రటేరియట్‌నో లేకపోతే హైకోర్టునో తరలిస్తే భూముల రేట్లు పడిపోయి వ్యక్తిగతంగా మేం నష్టపోతాం, మేం ఇబ్బంది పడుతున్నామనేటువంటి ఆలోచన తప్ప ఈ రాష్ట్ర ప్రయోజనాలు గానీ, ఇన్ని సంవత్సరాలుగా ముఖ్యమంత్రిగా, ప్రతిపక్షనాయకుడిగా అవకాశం ఇచ్చినటువంటి ఉత్తరాంధ్ర ప్రజల గురించి, రాయలసీమ ప్రజల గురించి ఏమైనా ఒక నిమిషమైనా వారు ఆలోచిస్తున్నారా?

అధ్యక్షా, అమరావతి గురించి మాట్లాడుతున్నారు. అమరావతి అనేది నిజంగానే ఒక మోసం. ఎందుకంటే అమరావతి అనేది ఒక పుణ్య క్షేత్రమని చెబుతున్నాడు. వాస్తవమే, వారన్నట్టుగా అమరావతి అనేది ఒక పుణ్య క్షేత్రం. అమరావతి నగరాన్ని గతంలో చాలా మంది రాజులు పరిపాలించారు. వాస్తవంగానే పరిపాలించారు. కానీ ఏ అమరావతిలో రాజులు పరిపాలించింది, చెప్పమనండి, ఈ అమరావతి నగరంలోనా, వారినే చెప్పమనండి? ఆ అమరావతి ఇక్కడకు 25 కిలోమీటర్ల దూరంలో ఉంది. దాన్ని ఎండబెట్టారు, దాన్ని పాడుచేశారు. కానీ ఈయన సృష్టించిన అమరావతి ఇది. రాజులు పరిపాలించినటువంటి అమరావతి, ఆ వైభవం ఉన్నటువంటి బౌద్ధులు పరిపాలించినటువంటి అమరావతి, పుణ్య క్షేత్రాలు ఉన్నటువంటి అమరావతిని ఇక్కడకు 25 కిలోమీటర్ల దూరంలో ఉన్నటువంటి అమరావతిని వీళ్లు పాడుచేశారు. ఇది చంద్రబాబునాయుడు గారి అమరావతి. కాబట్టి ఆయన ఇటువంటి మాటలు ఇకనుంచైనా కట్టిపెట్టాలి. జగన్మోహన్ రెడ్డి గారు ఆనాడు ప్రతిపక్ష నాయకుడిగా ఉండగా నేను ఈ ప్రాంతంలో అమరావతిని రాజధాని చేసి 29 గ్రామాల పరిధిలో పెడతానని చంద్రబాబు నాయుడు గారు చెప్పినప్పుడు ఆయన చాలా స్పష్టంగా చెప్పారు. మీరు తీసుకున్నటువంటి విధానం కరెక్టు కాదు, అక్కడ ప్రైవేట్ భూమి కంటే కూడా ప్రభుత్వ భూమి 30 వేల ఎకరాలు ఉంటే మంచిది, నిరుద్యోగులకో లేదా పేదవాళ్లకో ఒక రేటు ఫిక్స్ చేసి ఇవ్వడానికి అవకాశం ఉంటుంది, అలా కాకుండా మీరు ముందుకుపోతే ల్యాండ్ పూలింగ్ పేరుతో నయా జమిందార్లను తయారు చేసినటువంటి వాళ్లవుతారు, రియల్ ఎస్టేట్ వ్యాపారాన్ని ప్రోత్సహించిన వాళ్లవుతారని చాలా స్పష్టంగా ఆనాడు చెప్పడం జరిగింది. కాబట్టి మీ పద్ధతి మాకు నచ్చకపోయినా మీరు నిర్ణయం తీసుకున్న కారణాన ఇతర ప్రాంతాల్లో ద్వేషాలు, భావోద్రేకాలు రగల్చడం నాకు ఇష్టం లేదు కాబట్టి మీకు అవసరమని భావిస్తే సలహాలు, సూచనలు ఇస్తానని చెప్పి ఆయన చాలా స్పష్టంగా గత ప్రభుత్వానికి చెప్పడం జరిగింది. దానికే ఆయన కట్టుబడి ఉన్నారు. ఈయన రాజధాని కడతానని చెప్పి, గ్రాఫిక్స్ రిలీజ్ చేసి లక్ష తొమ్మిది వేల కోట్ల రూపాయలకు గత ప్రభుత్వ హయాంలో డి.పి.ఆర్.లు వేసి పిట్టల దొరలాగా మొత్తం ప్రపంచంలోని ఏ దేశానికి ఆయన వెళితే ఆ దేశపు రాజధానిగా కడతానని చెప్పి, ఆయనే

స్వయంగా చెప్పి చివరకు కట్టకుండా ఇంటికిపోయి నీవు ఆరోజున ఒప్పుకున్నావు, కట్టు అని అంటున్నారు. ఇదేమైనా పద్ధతేనా?

సా. 4.10

రాజధాని నిర్మాణం నేను చేస్తాను అంటే సరే ఏమన్నా కావాలంటే సలహా ఇస్తాము రాజధాని నిర్మించు అంటే అన్నీ గాలికి వదిలేసి ఆరోజు అసెంబ్లీలో మీరు ఒప్పుకున్నారుగా ఎందుకు నిర్మించవు అంటున్నారు. మీరు రాజధాని నిర్మిస్తాను అని కట్టకుండా వెళ్లిపోతే ఆయన కడతారా? అదేవిధంగా సచివాలయం, హైకోర్టు అమరావతి నుండి తరలిస్తే ఈ ప్రాంత అభివృద్ధి ఆగిపోతుంది ఈ ప్రాంతం అంతా నాశనం అయిపోతుందని చెబుతున్నారు. అధ్యక్షా, మొట్టమొదట కృష్ణా, గుంటూరు జిల్లాల్లో ఉన్న ఈ ప్రాంతం మద్రాసు రాష్ట్రంలో ఉంది. తర వాత కర్నూలు రాజధాని పరిధిలోకి, తరవాత హైదరాబాదు వెళ్లింది. కృష్ణా, గుంటూరు జిల్లాల అభివృద్ధి ఏమన్నా ఆగిపోయిందా ? కృష్ణా, గుంటూరు జిల్లాలు అమరావతిలో రాజధాని పెట్టకముందు కూడా వ్యవసాయపరంగా, ఈ రెండు ప్రాంతాలు రాజకీయంగా సామాజకంగా, ఆర్థికంగా అన్నీ రకాలుగా మొదటి స్థానంలో ఉన్నాయి. ఈయన గారు ఇక్కడ అమరావతి పెట్టిన తరువాత ఇక్కడ బాగుపడిన పరిస్థితి లేదు. ఈ ప్రాంతానికి అమరావతి రాజధాని వచ్చిన తరువాత కొత్తగా వచ్చిన స్కీమ్స్ కానీ పెట్టుబడులు కానీ ఏమీ లేవు. అదేవిధంగా సభ్యులు నిమ్మల రామానాయుడు గారు సామాజిక వర్గం గురించి మేము ప్రచారం చేస్తున్నామని చెబుతున్నారు. మేము కాదు ఆయన డబ్బా మీడియా, చెత్త పేపర్లో ఏమి చెబుతున్నాయంటే కమ్మకులంను అణగదొక్కడానికి రాజకీయంగా, ఆర్థికంగా దెబ్బతీయడానికి జగన్మోహన్ రెడ్డి గారు ప్రయత్నిస్తున్నారు. జగన్మోహన్ రెడ్డి గారు ఇక్కడ నుండి రాజధానిని తరలిస్తే వారు రాజకీయం గా, ఆర్థికంగా దెబ్బతింటారు అని చెబుతున్నారు. ఈ చెప్పేది ఎవరంటే ఈనాడు పత్రిక, రామోజీరావు గారు పెద్దపెద్ద రాతలు రాస్తారు. కమ్మకుల ద్వేషి , కమ్మ వారిని నష్టపెట్టేందుకే ఇక్కడ నుండి రాజధానిని తరలిస్తున్నాడు అంటూ రాస్తారు. ఆంధ్రజ్యోతి యాజమాన్యం వేమూరి రాధాకృష్ణ గారు నేరుగా హెడింగ్స్ పెట్టి కమ్మవారి మీద ద్వేషం, కమ్మ కులాన్ని నాశనం చేయడానికి జగన్మోహన్ రెడ్డి గారు కంకణం కట్టుకున్నారని రాస్తారు. ఇటువంటి హెడ్డింగ్స్ సాక్షి పత్రికల్లో పెట్టామా? అధ్యక్షా వారి పత్రికల్లో పెట్టారు. మరో ఛానల్ టీవీ-5 అయితే ప్రపంచం అంతా తలకిందులై పోయినట్లు ఆయనకు ఇరవై నాలుగు గంటలూ ఇదే ప్రసంగం. కాబట్టి ఈ రోజు నేను చెప్పిన పత్రికాధినేతలు, చంద్రబాబు నాయుడు గారు, ఆ పార్టీలో ఉన్నటువంటి కమ్మ సామాజిక వర్గం నేతలు, మా కమ్మ వారిలో సెల్ఫ్ డిక్లేర్డ్ మేథావులు రాష్ట్రంలో చాలా మంది ఉన్నారు. సాయంత్రం అయితే టీవీల దగ్గరే ఉంటారు టీవీల ముందు తప్ప ఎక్కడా కనిపించరు. అక్కడ కూర్చొని జగన్మోహన్ రెడ్డి గారు అలా చేశారు, ఇలా చేశారు ఈ రాష్ట్రం ఏదో తలకిందులు అయిపోయిందని చెబుతున్నారు. ఇక్కడ అమరావతి చంద్రబాబు నాయుడు గారు పెట్టారు ఆయనకు సలహాలు ఇచ్చింది రామోజీ రావు గారు, రాధాకృష్ణ గారు లేదా ఆయన చుట్టూ ఉండే పెద్దలు. ఇక్కడ రాజధాని పెడితే కమ్మకులం బాగుపడుతుంది కాబట్టి వారిని

ఉద్ధరిద్దామని రాజధానిని పెట్టారేమో చెప్పమనండి. విశాఖపట్నంకు రాజధాని వెళితే ఆర్థికంగా, రాజకీయంగా కమ్మవారు ఏమి నాశనం అయిపోతారు ? కులం మీద ద్వేషంతో రాజధాని అక్కడకు తరలిస్తామని చెబుతున్నారు. అక్కడ 2009లో కాంగ్రెస్ పార్టీ నుండి దగ్గుపాటి పురంధరేశ్వరి గారు, 2014లో కంభంపాటి హరిబాబు బీజేపీ పార్టీ నుండి ఎంపీగా పనిచేశారు ఈరోజు వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నుండి ముళ్లపూడి వీరవెంకట సత్యనారాయణ 2019లో పార్లమెంట్ సభ్యులు. అంతకుముందు గోల్డ్‌స్పాట్ మూర్తి గారు రెండు, మూడు సార్లు అక్కడ శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులుగా గెలుపొందారు. అక్కడ నుండి గెలిచి ప్రస్తుతం ఈ సభలో ఉన్న ఆయన పులి తరహాలో మీసాలు కలిగి ఉంటారు ఆయన మూడు పర్యాయాలు శాసనసభ్యునిగా అక్కడ నుండే ప్రాతినిధ్యం వహించారు. అదేవిధంగా అక్కడకు రాజధాని వెళ్లడం వలన మా ఎంపీ, ఎంఎల్ఏ పదవులు ఏమీ పోవు. ఉత్తరాంధ్ర ప్రజలు చాలా మంచి వారు దూరం నుండి ఎవరు వచ్చినా వారిని ఆదరించి శాసన సభ్యులుగా, పార్లమెంట్ సభ్యులుగా గెలిపిస్తారు. నా వంటి ఒకరిద్దరూ తట్టా, బుట్టా సర్దుకుని వెళ్లి నాయకులుగా తయారు అవుతాము. కాబట్టి అక్కడ కమ్మ వారికేమి రాజధాని తరలించడం వలన ఇబ్బంది ఏమి లేదు. కమ్మవారెవరూ టెన్షన్ పడవద్దు. వ్యాపారాలు చూస్తే నాలుగు, ఐదు ఐదు నక్షత్ర హోటళ్లు కమ్మవారికి ఉన్నాయి. డాల్ఫిన్ హోటల్ రామోజీరావు గారిదే, దస్‌పల్లా హోటల్, నోవాటెల్ మాదే గ్రాండ్ బే హోటల్ కూడా మాదే. ఇక సినిమా థియేటర్స్ విషయానికి వస్తే అక్కడ ఉండే థియేటర్స్‌లో 80 శాతం మావే. అక్కడుండే టూ, ఫోర్ వీలర్ షోరూమ్స్ కూడా మా కులానికి చెందిన పెద్దపెద్ద నాయకులకు ఉన్నాయి. అదే విధంగా మాజీ ముఖ్యమంత్రి గారి తనయుడు నారా లోకేశ్ గారి తోడల్లుడు గీతం సంస్థల అధినేత ఉన్నారు. అది పెద్ద సంస్థ విశాఖపట్నంకు ఆనుకుని వంద ఎకరాలకు పైగా విస్తీర్ణం కలిగిన సంస్థ. ఈ విద్యా సంస్థలు కూడా మా సామాజిక వర్గానివే. మాకు స్టూడియోస్, హాస్పిటల్స్ కలవు.అక్కడ జరిగే వ్యాపారంలో యాభై నుండి ఎనభై శాతం వ్యాపారాలు మావే. ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి కమ్మ సోదరులు ఎవరూ కూడా నమ్మకండి. జగన్మోహన్ రెడ్డి గారు అక్కడకు తరలించడం లేదు మనం ఎక్కడకు వెళ్లినా కూడా వ్యాపారాలు, ఉద్యోగాలు ఏవో ఒకటి చేయగలం అక్కడ ఇప్పటికే ఉన్నారు. నిజంగా జగన్మోహన్ రెడ్డి గారికి అదే ఉద్దేశం ఉంటే ఈ రాజధాని కడపకు వెళ్లేది, కర్నూలు, ఒంగోలు, నెల్లూరు లేదా దొనకొండకు వెళ్లేది. ఇప్పటి దాకా ఒకటే రాజధాని ఉండగా మనకు అమరావతి, విశాఖపట్నం రెండు రాజధానులు వచ్చాయి. రాజకీయంగా బ్రతకాలంటే కమ్మ సోదరులను అడ్డం పెట్టుకోవాల్సిన అవసరం చంద్రబాబు నాయుడు గారికి ఉంది. ఈయన అధికారంలోకి వస్తే ఇంతకు మునుపు నేను చెప్పినట్లుగా పత్రిక అధిపతులు జలగల్లాగ పీక్కు తింటానికి వాళ్లకు అవకాశం ఉంటుంది. వీరికి ఇబ్బందికరమైన పరిస్థితి ఉంది కాబట్టి ఇది యావత్ జాతి ప్రయోజనాలకే ఇబ్బంది అని పత్రికల్లో, టీవీలలో చెబితే తెలియని అమాయక ప్రజలు ఎక్కువగా నమ్ముతున్నారు. ఆయన చెప్పగానే ఈ రాష్ట్రంలో ఎక్కువగా నమ్మేది మా సామాజికవర్గమే. చెప్పగానే రోడ్డు మీదకు వచ్చి పోలీసుల చేత ఈడ్పించుకుని తన్నులు తినేది మేమే. వీళ్ల కోసం మనలను మోటివేట్ చేస్తున్నారు గమనించాలని కోరుతున్నాను. అదేవిధంగా రాజధాని అమరావతిలోనే ఉండాలని

ఈ రెండు జిల్లాల ప్రజా ప్రతినిధులు ఆయనను బెదిరించాలంట అధ్యక్షా. ఆయన బెదిరిస్తే బెదురుతారా ? ఆయనేమన్నా చంద్రబాబు నాయుడా బెదిరించి, బ్లాక్‌మెయిల్ చేస్తే లొంగిపోటానికి అయినా నేనెందుకు బెదిరించాలి అధ్యక్షా ? నేను గుడివాడ ఈ రాజధాని ఇష్యూ చెప్పిన 30-33 రోజులు నుండి నేను గుడివాడలో తిరుగుతున్నాను. ఎందుకంటే పంచాయతీ, జిల్లాపరిషత్తు ఎన్నికలు ఉన్నాయి అని కనుక దెబ్బతింటే మీరు కూడా దెబ్బతింటారని మాకు మా నాయకుడు హెచ్చరికలు చేశాడు. కాబట్టి ఎందుకు వచ్చిందిలే అంటూ తిరుగుతున్నాం. చంద్రబాబు నాయుడు గారు కోర్టుకు వెళ్లి ఆపకుంటే ఈ పాటికి ఎన్నికల నోటిఫికేషన్ కూడా వచ్చేది. నాది గుడివాడ నియోజకవర్గం నేను అక్కడకు వెళితే ప్రజానీకం మిమ్మల్ని నాలుగు సార్లు గెలిపించాము. మంత్రి అయ్యారు, మాకు త్రాగేందుకు నీరు కూడా లేవు. మాకు నీరిస్తామని చెప్పి ఆరు నెలలు అయింది మంచినీళ్లు ఇవ్వండి అని అడుగుతున్నారు. అదేవిధంగా చేపలు, రొయ్యలు చెరువులు ఉన్నాయి ఆ యజమానులు సముద్రంలోకి నీరు వదిలారు కాలువలకు నీరు వచ్చినా కూడా మోటార్స్ పెట్టి తోడుకోవాల్సి వస్తుంది కాలువ కట్టలన్నీ పూర్తిగా దెబ్బతిన్నాయి, కాలువలకు నిండుగా నీరు వదిలినప్పుడు కట్టలు వీక్‌గా ఉన్న కారణంగా చేలల్లోకి నీరు చేరకపోగా పక్కలకు వెళుతున్నాయి ఆ కాలువలను ఆధునీకరణ చేయిస్తారా చేయించరా అని ప్రశ్నిస్తున్నారు. రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రిగా పనిచేసిన సమయంలో కృష్ణా డెల్టా ఆధునీకరణ అన్నారు తరవాత ముగ్గురు ముఖ్యమంత్రులు మారారు మీరు ఆ పనులు చేయిస్తారా లేదా అని అడుగుతున్నారు. వాస్తవంగా మా గుడివాడ, కైకలూరు, అవనిగడ్డ, పెడన, మచలీపట్నం చేపల చెరువులు నెలకొని ఉన్న కారణంగా విపరీతమైన పొల్యూటెడ్ వాటర్ ఉంది. చెరువులు నింపుకునే నీటినే తాగాల్సిన దుస్థితి ఆ ప్రజానీకానికి ఉంది.

సా. 4.20

అదేవిధంగా గుడివాడ నుంచి మానికొండ మీదుగా విజయవాడ రావడానికి ఒక రోడ్డు ఉంటుంది. ఆ రోడ్డు పూర్తిగా దెబ్బతిని భీమవరం నుంచి ట్రాఫిక్ వస్తుంది. రోజూ ఒకటో, రెండో యాక్సిడెంట్లు జరుగుతాయి. ఆ రోడ్డుకు అటు ఒక కాలువ, ఇటు ఒక కాలువ ఉంటుంది. రివిట్‌మెంట్ వాల్ కట్టాలంటే, రోడ్డు వేయాలంటే కనీసం రూ.150కోట్లు ఖర్చు అవుతుంది. మేము ముఖ్యమంత్రిగారి దగ్గరికి వెళ్లి అమరావతి ఇక్కడే కంటిన్యూ చేయండి, మీరు లక్షా యాభైవేల కోట్లు ఇక్కడే ఖర్చు పెట్టండీ అని చెబితే, మేము వెళ్లి మా నియోజకవర్గంలో ఈ అవసరాలు ఉన్నాయి, బస్టాండ్, హాస్పిటల్, నాడు-నేడు, అమ్మఒడి ఇటువంటి అనేక కార్యక్రమాలు చేస్తున్నారు. వీటన్నిటికీ డబ్బులు ఇవ్వమని చెప్పి మేము అడగగలమా? అమరావతి ఇక్కడ తీసివేయడం లేదు. ఇక్కడున్న అమరావతిని ఇక్కడే ఉంచుతూ ఇక్కడ శాసనసభను నిర్వహించడానికి మనకు అవకాశం ఇస్తూ, అదేవిధంగా ఇతర ప్రాంతాలు విశాఖపట్టణం, రాయలసీమలోని వెనుకబడిన ప్రాంతాల్లోని వాళ్లకు కూడా సెంటిమెంట్. సంవత్సరం నుంచి లాయర్లు ధర్నాలు, నిరాహార దీక్షలు చేస్తూ హైకోర్టు కావాలని

ఎందుకు అడుగుతున్నారు? రెండు జెరాక్స్ మిషన్లు పోతాయి అంటున్నారు. రెండు జెరాక్స్ మిషన్లే కదా పోయేది అని వదిలేయొచ్చు కదా. దానికోసం ఏడవటం ఎందుకు?

(సభలో నవ్వులు)

ఆయనేదో చెబుతున్నాడు. రూ.70,000కోట్లు ఆదానీ ఇస్తామన్నారు, ఇంకొకరు ఎవరో రూ.30,000కోట్లు ఇస్తామన్నారు అని, అవి తీసుకొచ్చి ఇక్కడ పెడితే అభివృద్ధి చెందుతుందన్నారు. సరే, అవే తీసుకొచ్చి ఇక్కడ పెడదాము. ఇవి తీసుకెళ్తారు వదిలేయొచ్చు కదా. అది అడగండి రామానాయుడుగారూ. మన పాలకొల్లుకు ఇది దగ్గర, అది కాదు.

(తెలుగుదేశం పార్టీ సభ్యులు డా. నిమ్మల రామానాయుడుగారు మాట్లాడుతూ మీ దెబ్బకు పారిపోయారన్నారు)

కాబట్టి ఊరికనే ప్రజలందరూ అమాయకులు, మన అవసరాల కోసం మనం ఏది చెప్పినా కూడా ప్రజలు వింటారన్న దుస్థితిలో ఇంకా చంద్రబాబునాయుడుగారు, ఆయన పార్టీ, ఆయన డబ్బా మీడియా పనిచేస్తోంది. ప్రజలు చాలా తెలివి గలవారు. వారు ఇచ్చిన ప్రచారానికి, చంద్రబాబునాయుడుగారు ఇచ్చిన బిల్డప్‌కు, చంద్రబాబునాయుడుగారు ఇచ్చిన పసుపు-కుంకమలకు, చంద్రబాబునాయుడుగారు చేసిన రాజకీయ ఉపన్యాసాలకు ప్రజలకు గనుక ఏమీ తెలియకపోతే చంద్రబాబునాయుడుగారికి వచ్చిన 23సీట్లు జగన్మోహన్‌రెడ్డిగారికి వచ్చేవి. కాబట్టి ప్రజలు చాలా తెలివైన వాళ్లు. అన్నీ కూడా విజ్ఞతతో ఆలోచించి ఎవరు ఏం చేస్తున్నారో చూసే ఓటు వేస్తారు. మనం రెచ్చగొడితేనో, మనం జోలె పట్టి రోడ్డు మీద అడుక్కుంటేనో మనకేమీ సింపతి రాదు. ఇప్పుడు పాపాల భైరవుడు ఉంటాడు, మాబోటి పాపాలు చేసేవాడు వెళ్లి అడుక్కుంటున్నాడు అనుకో అధ్యక్షా, చూసేవాళ్లు అందరూ ఆనందపడతారు. వీడు ఎన్ని పాపాలు చేశాడో, వీడికి ఆఖరికి ఏమి ఖర్మ పట్టింది, దేవుడు మంచి శిక్ష వేశాడు అని.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

అంతేగానీ, పాపం అడుక్కుంటున్నాడు అని ఎవరూ కూడా జాలి చూపించే పరిస్థితి ఉండదు.

అదేవిధంగా అధ్యక్షా, మాకు మచిలీపట్నం పోర్టు కావాలి. అదేవిధంగా ఈ ప్రకాశం బ్యారేజీకి డౌన్‌లో రెండు చెక్‌డ్యామ్స్ కావాలి. పైనున్న వైకుంఠపురం దగ్గర బ్యారేజ్ కమ్ రోడ్డు కావాలి. మా కృష్ణాడెల్టాకు కాలువల ఆధునికీకరణ చేయించాలి. మాకున్న పోర్టుగాని, ఎయిర్‌పోర్టుగాని, రైల్వే స్టేషన్ గాని, మద్రాసు-కోల్‌కత ఫోర్‌లేన్ హైవేగాని, మచిలీపట్నం నుంచి ముంబాయి వెళ్లే ఫోర్‌లేన్ గాని అనేక రకాలైన కనెక్షన్స్ మాకు ఉన్నాయి.

పోలవరం పూర్తి కావాలి. మాకు కూడా వ్యవసాయాధారిత, లేకపోతే మత్స్యకారులకు సంబంధించిన ఆధారిత పరిశ్రమలు ఒకటో రెండో పెడితే మా పిల్లలకు కూడా ఉద్యోగాలు వచ్చే అవకాశం

ఉంటుంది. కాబట్టి తప్పకుండా అభివృద్ధి అనేది వెనుకబడిన జిల్లాలలోనే కాదు, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో కూడా కొన్ని ప్రాంతాలు వెనుకబడి ఉన్నాయి. వాటిన్నింటి మీదా కూడా ప్రభుత్వం దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. ఒకేచోట లక్షన్నర కోట్ల రూపాయలు, రెండున్నర లక్షల కోట్ల రూపాయలు పెట్టి...

అధ్యక్షా, ఇంకొకటి నాకు అర్థం కాదు. సెల్ఫ్ ఫైనాన్స్ అని చెబుతారు. సెల్ఫ్ ఫైనాన్స్‌లో దానంతట అదే నిర్మించుకుంటుందంట.

(సభలో నవ్వులు)

డబ్బులు కూడా అదే సంపాదించుకుంటుందంట. అధ్యక్షా, అలాగనుక అయితే రూ.40లక్షలు, రూ.30 లక్షలు ఖరీదు చేసే పొలం రూ.10కోట్లు అవుతుంది అంటే ఈ రాష్ట్రంలో ఉన్న ప్రజలందరూ పొలాలను ఇచ్చేస్తారు. అప్పుడు అసలు వ్యవసాయం ఉండదు. ఈ రాష్ట్రంలో ఉన్న ప్రజలందరూ మొత్తం పొలాలను ఇచ్చి త్యాగాలు చేస్తారు.

(అధికార పార్టీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు)

మన ప్రభుత్వం లేకపోతే ప్రైవేటుగానో రూపాయి పెట్టుబడి పెట్టకుండా ఈ పొలాల్ని అమ్మి మనం నగరాలను నిర్మించటం అసలు సాధ్యమవుతుందా? ఇది ఎంత మోసం? మా చిన్నప్పుడు పగటి వేషగాళ్లు వచ్చేవాళ్లు. సేమ్ డ్రెస్ ఉండేది, కాకపోతే చేతిలో తుపాకీ ఉండేది. నేను అమరావతిని నిర్మిస్తా, సింగపూర్‌ను నిర్మిస్తా. ఇవే మాటలు. పిట్టల దొర అని, పగటి వేషగాళ్లు అని రకరకాలుగా, ఒక్కో ప్రాంతంలో ఒక్కో పేరు పెట్టి పిలిచేవారు.

(అధికార పార్టీ సభ్యులు కొమ్ముదాసు అన్నారు)

ఉత్తరాంధ్రాలో ఏమంటారో నాకు తెలియదు. ఇప్పుడిప్పుడే తెలుస్తోంది. ఇటువంటి పనులన్నీ చేస్తున్నారు. అంటే ఒక వ్యక్తి (శ్రీ నారా చంద్రబాబునాయుడుగారిని ఉద్దేశించి) గతంలో ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు విజన్ 2020 అని ఒక మాట చెప్పారు. 2024కు ఇక్కడి దాకా, 2029కి ఇక్కడిదాకా, 2050కి ఇక్కడిదాకా అని చెప్పారు. 2050కి మనకు 100 సంవత్సరాల వయసు దాటిపోతుంది. అప్పటికి మనం ఉండము.

(సభలో నవ్వులు)

అంటే మనం ఎప్పటిదాకా ఉంటాము. మనకు ఐదు సంవత్సరాలు ప్రజలు అధికారం ఇస్తారు. ఈ ఐదేళ్లలో ఏమి చేస్తామో చెప్పాలి గాని, తర్వాత వచ్చే ముఖ్యమంత్రి ఏమి చేస్తారనేది కూడా మనమే ఎట్లా చెబుతాము? ఆయన నాలుగు దశాబ్దాల చరిత్ర అని చెబుతారు. పాపం 23మంది ఎమ్మెల్యేలతో

గెలిచారు. ఇద్దరు ఆయన్ని వదిలేశారు. ఆయన కాక 20మంది మిగిలారు. విజన్ 2020 అంటే ఇది 2020వ సంవత్సరం. ఇవాళ కూడా 20వ తారీకు. అదృష్టవంతుడు.

(సభలో నవ్వులు)

ఆయనకు నాలుగు దశాబ్దాల చరిత్ర. 20మంది ఎమ్మెల్యేలు. *** విజన్ ఆయనది. అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు రాజీనామా చేయాలంట. మేము 151మందిమి. అసలు ఇదేమి విచిత్రవాదమో ఎవరికీ అర్థం కాదు. నాకు తెలంగాణ కావాలి అని కెసిఆర్‌గారు అన్నారు. పిసిసి ప్రెసిడెంట్‌గా, ఆర్‌టిసి చైర్మన్‌గా ఉన్న సత్యనారాయణ రావుగారు తెలంగాణ సెంటిమెంట్ లేదు అని అన్నారు. వెంటనే కెసిఆర్‌గారు రాజీనామా చేసి ఎన్నికలకు వెళ్లారు. రెండుసార్లు వెళ్లి తెలంగాణవాదం ఉందని కెసిఆర్‌గారు నిరూపించారు. ప్రతిపక్షంలో ఉండి ఆయన చేశారు. జగన్మోహన్‌రెడ్డిగారికి రాజీనామాలు చేయటం ఏమైనా కొత్తా? ఆయన పార్టీ పెట్టినప్పుడు ఎంపీ పదవికి రాజీనామా చేయలేదా? మా గౌరవ అధ్యక్షురాలు విజయమ్మగారు రాజీనామా చేయలేదా? నెల్లూరు ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డిగారు రాజీనామా చేయలేదా? ఇక్కడున్న వాళ్లల్లో దాదాపు 20మంది శాసనసభ్యులు రాజీనామాలు చేసి 18మంది శాసనసభ్యులు మళ్లీ అసెంబ్లీలోకి రాలేదా? నాకో, లేకపోతే పేర్ని నానికో, పెద్దిరెడ్డిగారికో సంవత్సరం ఉండగా మా పదవులు ఊడగొట్టలేదా? ఆయన కేంద్రంలో అవిశ్వాస తీర్మానం పెట్టి, నిన్న గాక మొన్న ఎనిమిది మంది ఎంపీలు గెలిస్తే ముగ్గుర్ని చంద్రబాబునాయుడుగారు పట్టికెళ్తే అయిదుగురు ఎంపీలు సంవత్సరం ఉండగా వారి ఉద్యోగాలను ఊడగొట్టేసారు. వాళ్లు వద్దన్నా కూడా చంద్రబాబునాయుడుగారు అప్పుడు ఏమి చెప్పారో తెలుసా? రాజీనామాలు చేస్తే ఏమి వస్తుంది, రాజీనామాలు చేస్తే వాళ్లు ఇచ్చేస్తారా, ఇవన్నీ చెప్పారు. ఇప్పుడు మమ్మల్ని రాజీనామాలు చేయమంటున్నారు. అమరావతిలోనే మూడు రాజధానులు ఉండాలని ప్రజలు భావిస్తున్నారని మీకు నమ్మకం ఉంటే మీ 21మంది శాసనసభ్యులు రాజీనామా చేయండి.

(ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ సభ్యులు శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి మరియు శ్రీ వెలగపూడి రామకృష్ణబాబు తన స్థానాల వద్ద నిలబడి మేము రెడీ, మీరు కూడా రాజీనామా చేయండన్నారు)

(అధికార, ప్రతిపక్ష సభ్యులు వాగ్వివాదం చేసుకున్నారు)

అధ్యక్షా విన్నారా? మేము రాజీనామా చేస్తే అప్పుడు వాళ్లు చేస్తారట. బుచ్చయ్య చౌదరిగారూ కూర్చోండి. అధ్యక్షా, అసలు వాళ్లు అమాయకులో, లేకపోతే ఏంటో నాకు అర్థం కాదు. చంద్రబాబునాయుడుగారి పిచ్చి వాళ్లందరికీ ఎక్కించారేమో నాకు తెలియదు. మేము 151మందిమి రాజీనామాలు చేసిన తరవాత వాళ్లు మిగులుతారా?

*** Expunged as ordered by the Chair

(సభలో నవ్వులు)

దీనికి సవాల్ ఏంటి అధ్యక్షా? మీరు చేస్తే మేము చేస్తామంటున్నారు. కాబట్టి తెలంగాణాలో కెసిఆర్‌గారు చేసినట్టు, గతంలో పార్టీ నుంచి బయటకు జగన్మోహన్‌రెడ్డిగారు వచ్చినట్టు, మీకు అమరావతిలోనే రాజధాని ఉండాలని ఈ రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారన్న నమ్మకం, కాన్ఫిడెన్స్ గనుక మీమీద మీకు ఉంటే మీ 21మంది శాసనసభ్యులు రాజీనామా చేసి ఎన్నికలకు వెళ్లి ఇక్కడే, అమరావతిలోనే రాజధాని ఉండాలని చెప్పే దమ్ముంటే నిరూపించండి. సొల్లు కబుర్లు చెప్పడం కాదు.

(ప్రతిపక్ష సభ్యులు వాగ్వివాదం చేసుకున్నారు)

ఏదో పిచ్చి అరుపులు అరిస్తే, మీకన్నా ఎక్కువ అరవగలం కూర్చోండి. అలాగే, ఆఖరిగా ఒకటి చెప్పాలి. ఇది చాలా ముఖ్యమైనది. సోషల్ మీడియాలో, డబ్బా ఛానల్స్‌లో నేరుగా కొంతమంది తాగుబోతుల్ని పోగేసి మైకుపెట్టి చనిపోయిన రాజశేఖరరెడ్డిగారిని, జగన్మోహన్‌రెడ్డిగారి కుటుంబ సభ్యుల్ని, జగన్మోహన్‌రెడ్డిగారిని, మహిళలతో బూతులు తిట్టిస్తున్నారు.

సా.4.30

శాపనార్థాలు పెట్టిస్తున్నారు. రాజశేఖర్ రెడ్డి గారి మరణం గురించి కూడా ప్రతిపక్ష సభ్యులు మాట్లాడుతున్నారు. దేవాలయం లాంటి ఈ చట్టసభలో నిలబడి నేను చెబుతున్నాను, రాజశేఖర్ రెడ్డి గారి మరణం నాకు వస్తే లేదా దేవుడు నన్ను అడిగితే నాకు ఆ మరణమే కావాలని అడుగుతాను.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

ఎందుకంటే పుట్టిన ప్రతి మనిషీ చచ్చిపోతాడు. కొంతమంది యాక్సిడెంట్లో, కొంతమంది అనారోగ్యంతో, కొంతమంది సహజ మరణంతో చనిపోతారు. కానీ చనిపోయినా కూడా బ్రతికుండే అదృష్టం ఎంతమందికి వస్తుంది.

(అధికారపక్ష సభ్యుల హర్షధ్వానాలు)

ఆయన ఐదు సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసి, రెండోసారి ముఖ్యమంత్రిగా ఎన్నిక అయి, ప్రజల సమస్యలను రచ్చబండ కార్యక్రమం ద్వారా తెలుసుకోవడానికి వెళుతూ వాతావరణం అనుకూలించక, ప్రమాదవశాత్తు మరణించారు. అది చాలా గొప్ప మరణం, చనిపోయినా కూడా ఈరోజుకి కూడా ప్రజల గుండెల్లో బ్రతికున్న దేవుడు రాజశేఖర్ రెడ్డి గారు. అటువంటి వ్యక్తి గురించి మాట్లాడుతున్నారు. ఈ రాష్ట్రాన్ని చాలామంది పరిపాలించారు, ఎంతమందికి అటువంటి అదృష్టం వస్తుంది. ఆయన చనిపోయిన తరవాత ఆయన పేరుపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అని పార్టీని స్థాపించి ప్రజల్లోకి వస్తే, కడపలో ఆయన సొంతగడ్డపై అధికారంలో ఉన్న కాంగ్రెస్‌కు, ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశానికి రెండు పార్టీలకు డిపాజిట్లు లేకుండా ఐదు లక్షల నలభై ఐదు వేల ఓట్ల మెజారిటీతో ప్రజలు గెలిపించారు. ఎంత

అదృష్టవంతుడు జగన్మోహన్ రెడ్డి గారు. ఆయన పార్టీ స్థాపించి తరవాత మొట్టమొదటి ఎన్నికల్లో 67 మంది గెలిచారు, రెండవ ఎన్నికల్లో 151 మంది శాసనసభ సభ్యులతో ముఖ్యమంత్రి అయ్యాడు. ప్రజలు ఆదరిస్తున్నారంటే ఆ మహానుభావుడు రాజశేఖర్ రెడ్డి చేసిన కార్యక్రమాలు కాదా! ప్రజలు ఆయన్ను గుండెల్లో పెట్టుకోవడం కాదా!

రాజశేఖర్ రెడ్డి గారి మరణం గురించి మాట్లాడే, విమర్శించే *** నేను ఒకటే చెప్పదలచుకున్నాను. ఆయనలాగా నాకు పేరు ప్రఖ్యాతులు వచ్చి నా పిల్లలు ఉన్నతమైన స్థానానికి వెళతారంటే నేను ఆయన మరణాన్నే కోరుకుంటాను.

(అధికారపక్ష సభ్యుల హర్షధ్వానాలు)

బలమైన పార్టీని అప్పచెప్పారు, ఎన్టీఆర్ నుంచి పార్టీని లాక్కున్నారు. ఇపుడు 70 సంవత్సరాలు వచ్చాయి, 23సీట్లు వచ్చాయి, కొడుకును కూడా గెలిపించుకోలేక ప్రజల చీత్కారాన్ని పొంది, ఈ బ్రతుకు కన్నా చావు వేయి రెట్లు బెటర్.

("జోహార్ వైఎస్సార్" అని అధికారపక్ష సభ్యులు పదే పదే నినాదాలు చేస్తూ బల్లలు చరిచారు)

జగన్మోహన్ రెడ్డి గారు మాట తప్పడు, మడమ తిప్పడు. ఆయన ఇచ్చిన ఏ స్కీమునైనా అమలు చేస్తే వ్యక్తి. ఆయన చేయాలనుకున్నది త్వరితగతిన ప్రజలకు అందించాలనే తపన పడే వ్యక్తి. రాజధాని రైతులు చంద్రబాబు నాయుడు గారిని పాపం గుడ్డిగా నమ్మారు. ఆయనకు తెలుసు, ఈ రాజధాని చుట్టూవుండే 29 గ్రామాల రైతులైతేనే గుడ్డిగా ఎగబడి వచ్చి భూములు ఇచ్చేస్తారు, మిగిలిన ప్రాంతాల్లో అయితే నన్ను అనుమానిస్తారని రాజధానిని ఇక్కడకు తీసుకొచ్చాడు.

రైతుల కూలీలకు రెండున్నర వేల రూపాయల నుంచి ఐదు వేల రూపాయల పెన్షన్‌ను ప్రతి కుటుంబానికి అందిస్తామని జగన్మోహన్‌రెడ్డి గారు చెప్పారు. అసైన్డ్‌ల్యాండ్స్ ఉన్న వారికి అంటే గతంలో అవి దళితుల పొలాలు, వారికి తక్కువ, మిగిలిన వారికి ఎక్కువ అని కాకుండా, పట్టా ల్యాండ్స్‌తోపాటు వారికి కూడా సమానంగా ప్యాకేజీ ఇస్తామన్నారు.

ఏవైనా అనుమానాలు ఉంటే ప్రభుత్వంతో చర్చించడానికి ముందుకు రావాలని ఈ ప్రాంతంలో ఉన్న అక్కచెల్లెళ్లను, అన్నాదమ్ములను, రైతాంగాన్ని నేను కోరుతున్నాను. జగన్మోహన్ రెడ్డి గారు పెద్ద మనసు ఉన్న వ్యక్తి, మీకు అన్యాయం జరగకుండా, మీరు ఇచ్చిన పొలాలకు రేటు నిలబడేటట్లు ఆయన తప్పకుండా చర్యలు తీసుకుంటారని ఈ సభ ద్వారా వారందరినీ కోరుతున్నాను. ఈ నక్కజిత్తుల

*** Expunged as ordered by the Chair

నాటకాలు రాజకీయం లబ్ధి కోసం పాటుపడే, ప్రాకులాడే *** నమ్మవద్దని, అటువంటి వారి ట్రాప్‌లో పడొద్దని, మూడు ప్రాంతాలు అన్నదమ్ముల్లా కలిపి ఉండడానికి, సమగ్రంగా అభివృద్ధి చెందడానికి మనందరం ఒకటిగా ఉండాలని మనస్ఫూర్తిగా ఈ రాష్ట్ర ప్రజలను కోరుతున్నాను. ఇంత పెద్ద నిర్ణయం తీసుకుని, రాయలసీమ, ఉత్తరాంధ్ర, ఆంధ్ర ప్రజానీకాన్ని దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి గారు మమ్ములను ఇన్వాల్వ్ చేసినందుకు ఆయనకు ధన్యవాదాలు తెలుపుతున్నాను.

మా కృష్ణా జిల్లాలో మేము అడిగిన ప్రాజెక్టులు, నా గుడివాడ నియోజకవర్గ అభివృద్ధికి ఎక్కువ నిధులు కూడా ఇవ్వాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

శ్రీ అంబటి రాంబాబు (SRI AMBATI RAMBABU)(సత్తెనపల్లి): నాకు మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు అధ్యక్షా. ఈ శాసనసభ ప్రత్యేక సమావేశం ఒక కీలక ఘట్టాన్ని ఆవిష్కరించబోతుంది. తెలుగువాడు ప్రపంచంలో, ఈ గ్లోబ్‌లో ఎక్కడున్నా కూడా ఈ ప్రత్యేక సమావేశంలో ఏమి జరగబోతుంది, ఎలాంటి చర్చ జరుగుతున్నదని టీవీలన్నీ ట్యూన్ చేసుకుని చూస్తున్నారని నా అభిప్రాయం. చారిత్రాత్మకమైన ఈ ప్రత్యేక సమావేశంలో రాష్ట్ర భవిష్యత్‌ను, మూడు ప్రాంతాల అభివృద్ధిని కాంక్షించే విధంగా ఈ ప్రభుత్వం అధికారాన్ని వికేంద్రీకరణ చేస్తూ బిల్లును ప్రవేశపెట్టారు. ఈ బిల్లును శాసనసభలో ఉన్న సభ్యులే కాక, రాష్ట్రంలోనున్న అందరూ హర్షించాలని మీద్వారా కోరుతున్నాను.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

ఐదు సంవత్సరాల క్రితం 13జిల్లాలతో కూడిన ఆంధ్రప్రదేశ్‌గా మన రాష్ట్రం ఏర్పడింది. 13 జిల్లాల ఆంధ్రప్రదేశ్‌గా ఏర్పడకముందు ఉన్న నేపథ్యాన్ని మనం ఒకసారి నెమరు వేసుకోవలిసిన అవసరం ఉంది. ఈరోజు ఉదయం ఆర్థికమంత్రి గారు వివరంగా చెప్పారు. ఆ విషయాన్ని కొద్దిగా నేను చెప్పాల్సిన అవసరం ఉందని భావిస్తున్నాను.

హైదరాబాదు రాజధానిగా ఏర్పడక ముందు మద్రాస్ నుంచి విడిపోయి కర్నూలును రాజధానిగా చేసుకొని కొంతకాలం పరిపాలన సాగింది. తెలుగు మాట్లాడే వారందరూ కూడా ఏకంగా ఉండాలని, భాషాప్రయుక్త రాష్ట్రాలు ఏర్పాడాలనే భావంతో, పెద్దలు, మేధావులు కలిసి చాలా ఆలోచనలు చేసి రాష్ట్రాన్ని ఏర్పరిచారు.

*** Expunged as ordered by the Chair

హైదరాబాదును ఉమ్మడి రాజధానిగా ఏర్పాటు చేసుకుని, తెలుగు మాట్లాడే వారందరూ ఒకే ప్రాంతంగా ఉండాలని 'దేశ భాషలందు తెలుగు లెస్స' అని ఇందాక గౌరవసభ్యులు చెప్పారు. తెలుగు మాట్లాడే వారందరూ ఏకంగా ఉండాలనే ఉద్దేశంతో హైదరాబాదును కేంద్రంగా చేసుకుని పరిపాలన సాగించాం. ఈ ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ, రాయలసీమ, ఉత్తరాంధ్ర, కోస్తాంధ్ర ప్రాంతాలున్నాయి. ఇవి మనం సృష్టించుకున్నవి కావు, భాష ఒకటే అయినా యాసలు వేరుగా ఉండి నాలుగు ప్రాంతాలుగా మనం ఉన్నాం. ఈ విషయం చెబుతున్నప్పుడు నాకు ఒక సినిమా పాట గుర్తుకొస్తున్నది.

మ.4.40

నందమూరి తారక రామారావుగారి కుమారుడు కూడా ఈ సభలోనే ఉన్నారు. అప్పుడు ఒక సమైక్య ఉద్యమం జరిగినప్పుడు నందమూరి తారకరామారావుగారు "తల్లా పెళ్లామా" అనే చిత్రంలో ఒక పాటను చిత్రీకరించారు.

"తెలుగుజాతి మనది నిండుగా వెలుగు జాతి మనది,

తెలంగాణా నాది, రాయలసీమ నాది, సర్కారు నాది,

నెల్లూరు నాది, అన్నీ కలిసిన తెలుగునాడు మనదే మనదే మనదేరా"

అని ఆయన తెలుగు ప్రజలకు చెప్పారు. అంతా మనమే, అంతా మనదే, తెలుగు మాట్లాడే ప్రాంతాలన్నీ ఒక్కటనే భావనతో నందమూరి తారక రామారావు గారు చెబితే నాకు ఇక్కడ బాధ కలుగుతోంది. ఆయన వారసుడు అని చెప్పబడుతున్న వారు ఈ తెలుగు రాష్ట్రాన్ని వదిలేశారు. ఇవాళ చంద్రబాబు నాయుడుగారు అంటున్నారు తుళ్లూరు నాది, రాయపూడి నాది, ఉద్దండరాయపాలెం నాది, అన్నీ కలిసిన అమరావతి నాది నాది అని. విశాఖపట్నం వారిది కాదు, కర్నూలు వారిది కాదు, ఈ అమరావతి మాత్రమే వారిదీ అనే స్థాయికి ఎందుకు దిగజారిపోయారో ఈ సందర్భంగా నేను చెప్పదలచుకున్నాను. అంత సంకుచితమైన దృక్పథంతో ఇవాళ మాట్లాడే స్థాయికి తెలుగుదేశం పార్టీ, ఆ పార్టీకి నాయకుడిగా ఉన్న చంద్రబాబునాయుడుగారు దిగజారిపోవడం చూస్తున్నప్పుడు రాజకీయాల్లో కొంతబాధ కలుగుతోంది. ఉమ్మడి రాజధానిగా హైదరాబాదు ఉన్నప్పుడు నేను ఆరోజు నుంచి ఈరోజు వరకూ చూస్తున్నాను. హైదరాబాదు నాది, చార్మినార్ నాది, హైదరాబాదులో ప్రతీ అంగుళం నాది అనే భావనతో ఆరోజున శాసనసభకు వెళ్లారు. తెలుగుమాట్లాడే వాళ్లందరూ హైదరాబాదు అంటే ప్రేమానురాగాలు పెంచుకున్నారు. హైదరాబాదు పరిణామ క్రమాల్లో ఉమ్మడి రాజధానిగా ఉండి ఏకైక మహానగరంగా ఎదిగింది. అక్కడే అసెంబ్లీ, అక్కడే సెక్రటేరియట్, అక్కడే హైకోర్టు ఉన్నాయి. అక్కడే కేంద్ర సంస్థలన్నీ వచ్చాయి. హైదరాబాదు దిన దిన ప్రవార్ధమానంగా ఎదిగిపోయి ఒక మహానగరంగా ఏర్పడింది, దానికి గర్వించాం. అనేక సందర్భాల్లో తెలంగాణా వాసులు, మన మిత్రులు హైదరాబాదు నుంచి మనం వదిలి వెళ్లాలనే హుకుం జారీ చేసిన సందర్భాలు ఉన్నాయి. దానికి వ్యతిరేకంగా ఉద్యమాలు కూడా జరిగాయి.

కానీ హైదరాబాదుని వదిలిపెట్టి రావలసిన పరిస్థితి వస్తుందని ఏరోజూ ఊహించలేదు. మొన్న చూశాం. మనం సమైక్య ఉద్యమం చేసి, హైదరాబాదు వదిలిపెట్టకూడదని, హైదరాబాదు ఉమ్మడి రాజధానిగా ఉండాలని కోరుకున్నామా లేదా? హైదరాబాదు మనది అన్న భావనతో మనం ఉన్నప్పుడు చివరికి ఏం జరిగింది? హైదరాబాదు నుంచి మెడ పట్టుకొని బయటకు గెంటారా లేదా అని అడుగుతున్నాను. హైదరాబాదు గడ్డ మాది అని తిరుగుబాటు చేసిన మాట వాస్తవమా కాదా అని అడుగుతున్నాను. దాని నుంచి గుణపాఠాలు నేర్చుకోవాల్సిన బాధ్యత మనమీద లేదా అని అడుగుతున్నాను. మనం హైదరాబాదు నుంచి వచ్చి ఏం చేశాం? ఒక మహానగరంగా ఏర్పడిన హైదరాబాదు నుంచి మనం బయటికి వచ్చిన తరువాత 13జిల్లాలు కలిగిన ఈ రాష్ట్రంలో హైదరాబాదుకు దీటైన నగరాన్ని ఏర్పాటు చేసుకోలేకపోవడం ఒక చారిత్రాత్మక తప్పిదమన్న గుణపాఠాన్ని మనం నేర్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందా లేదా అని అడుగుతున్నాను. హైదరాబాదు నుంచి వచ్చిన తరవాత ఎన్నికలు జరిగాయి. ఎన్నికల్లో అదృష్టమో, దురదృష్టమో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓటమి పాలైంది. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరవాత చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రి అయ్యారు. బహుశా చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రి అయ్యే ముందు ప్రజల్లో ఒక వర్గం ఆలోచన చేసింది. వారు అనుభజ్ఞులు, 40సంవత్సరాలు రాజకీయంలో ఉన్నారు, వయసులో పెద్దవారు, వారు వస్తే రాజధాని లేని రాస్ట్రాన్ని కాపాడతారనే భావనతో బహుశా కొద్దిగా ఓట్లు వేస్తే, ఆ ఓట్ల వల్ల ఈ రాష్ట్రానికి నారా చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రి అయి ఏం చేశారన్నది ఇక్కడ ప్రశ్న. వారు ఐదు సంవత్సరాలపాటు ఈ రాష్ట్రాన్ని పరిపాలించారు. రాష్ట్రం విడిపోయిన తరవాత ఒక రాజధానిని ఏర్పాటు చేయాల్సిన, ఎంపిక చేసుకోవలసిన పరిస్థితి. అప్పటి ప్రభుత్వ అధినేతగా చంద్రబాబునాయుడుగారి భుజస్కందాలపైన పెడితే ఏం జరిగింది? రాజధానిని ఎక్కడ నిర్మించారు? రాజధాని అందరికీ అందుబాటులో ఉండేవిధంగా, అందరికీ కావలసిన రాజధానిని ఏర్పాటు చేయాల్సిన ముఖ్యమంత్రిగారు అమరావతిని రాజధానిగా ఎంపిక చేసుకున్నారు. ఇందాక మిత్రులు చెప్పారు. ఎక్కడ ఉంది అమరావతి, గుంటూరు, విజయవాడ పక్కనున్న ప్రాంతంలో ఉంది. ఈ ప్రాంతానికి అమరావతి అని పేరు పెట్టి, అసలైన అమరావతిని నిర్లక్ష్యం చేసి చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకునే కార్యక్రమం చేసిన వ్యక్తి నారా చంద్రబాబునాయుడుగారని మనవి చేస్తున్నాను. ఒక రాజధాని పెట్టాలంటే ప్రభుత్వానికి పదివేల ఎకరాలో, ఐదువేల ఎకరాలో భూములు ఉన్న ప్రాంతం లేదా? ఇక్కడే ఉందిగా. అసలు ఈ భూమి 22వేల ఎకరాలు అని గుర్తించి పూలింగ్‌కు ఎందుకు వెళ్లారు? అందర్నీ పూలింగ్ చేయమని ఒక రియల్‌ఎస్టేట్ వ్యాపారంగా ఎందుకు చేశారన్నది ఇక్కడ ప్రశ్న? రాష్ట్ర ముఖ్యమంత్రిగా, బాధ్యత కలిగిన వ్యక్తిగా ఒక రాజధానిని ఏర్పాటుచేయాల్సిన చంద్రబాబునాయుడుగారు చివరికి రియల్‌ఎస్టేట్ అధిపతిలా తయారై అందర్నీ ఫూలింగ్ చేసే కార్యక్రమం చేసి, ఒక స్కామ్‌ని సృష్టించిన మాట వాస్తవమా కాదా? ఇవాళ లెక్కలు చూస్తూ ఉంటే పూర్తిగా అర్థమవుతోంది. అలాంటి ఒక స్కామ్‌తో కూడుకున్న రాజధానిని నిర్మించే ప్రయత్నం చేశారు. పోనీ నిర్మాణం ఏమైనా పూర్తిగా చేశారా? అన్నీ తాత్కాలికమైన కార్యక్రమాలు చేశారు. ఈ శాసనసభ తాత్కాలికమైన శాసనసభ. తాత్కాలికమైన సెక్రటేరియట్, తాత్కాలికమైన

హైకోర్టు. ఇవ్వన్నీ తాత్కాలికమైనవే నిర్మించారు తప్ప శాశ్వత నిర్మాణాలు లేని పరిస్థితిని మనం చూస్తున్నాం. ఒక బాధ్యతారాహిత్యంతో, స్వలాభం కోసం, వ్యాపార దృక్పథంతో, తన వాళ్లకు దోచిపెట్టాలనే సంకల్పంతో, బినామీలను పెట్టుకొని అమరావతి నిర్మాణం అనే పేరును తీసుకొచ్చారు. అమరావతిలో పెద్ద స్కామ్ చేసే కార్యక్రమాలు చేశారు. ఇందాక చాలా మంది మిత్రులు చెప్పారు. అమరావతి నిర్మాణానికి గాని, రాజధాని ఏర్పాటుకు గానీ, శివరామకృష్ణన్ కమిటీని కేంద్ర ప్రభుత్వం నియమిస్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రాంతాలన్నీ తిరిగి వారు అధ్యయనం చేసి అనేక సూచనలు చేశారు. వారు ప్రధానంగా చేసిన సూచనలు ఏమంటే, "పరిపాలనా వికేంద్రీకరణతో కూడుకున్నది అయి ఉండాలి, ఎక్కడైతే శాసనసభ, సెక్రటేరియట్ ఉందో అక్కడే హైకోర్టు ఉండాల్సిన అవసరం లేదు, అదే విధంగా ఎక్కడైతే మూడు పంటలు పండించే భూములు ఉన్నాయో ఆ భూములను రాజధానికి ఉపయోగించవద్దని" చెప్పారు. కానీ అప్పుడున్న చంద్రబాబునాయుడుగారి ప్రభుత్వం ఎందుకు విస్మరించిందో అర్థం కాదు. ఎందుకు విస్మరించిందని ఆలోచన చేస్తే ఇందాక చెప్పినట్టుగా అనేక స్కామ్‌లకు కారణమై ఇక్కడ నాలుగువేల ఎకరాలు సొంతంగా బినామీల పేరుతో కొనుక్కొని తద్వారా లక్షల, వేల కోట్ల రూపాయలు సంపాదించాలనే ఒక దుష్ట బుద్ధితో ఇక్కడ రాజధాని నిర్మాణం చేసే కార్యక్రమాలు చేశారు. అంతేకాదు, పూలింగ్ విధానం ఎక్కడి నుంచి తీసుకొచ్చారో తెలియదు. పూలింగ్ విధానం అంటే రైతులు భూములు ఇస్తారు. వారికి తిరిగి ప్లాట్లు ఇచ్చే కార్యక్రమం. ఇక్కడ అనేకమంది బలహీన వర్గాలవారు ఉన్నారు. ముఖ్యంగా ఎస్సీలు, బీసీలు ఉన్నారు. వారి అసైన్డ్ ల్యాండ్స్‌కు సంబంధించి ముందుగా ఇచ్చిన ప్యాకేజీ ప్రకారం వారికి ఏవిధమైన ప్లాట్లు ఇవ్వము అని చెప్పారు.

సా.4.50

ఎమ్మార్వోలను, అధికారులను పంపించారు. వారికి భూములు ఎట్టి పరిస్థితుల్లోను రావు ఇది ప్రభుత్వ భూమి అని చెప్పారు. బినామీదారులు కొనుక్కున్న తరవాత, వారి వర్గం వారు కొనుక్కున్న తరవాత, వారి చేతులలోకి వచ్చిన తరవాత మరలా అసైన్డ్‌భూములు కూడా ఇస్తాము అని వారికి కూడా ప్యాకేజీ ఇచ్చారు. ఇది కేవలం బలహీనవర్గాలను దెబ్బతీసేందుకు కుట్రపూరితంగా చేశారు. చివరికి ట్రాన్స్‌ఫర్ ఆఫ్ ల్యాండ్ యాక్ట్‌ను కూడా ఉల్లఘించి వారికి సంబంధించిన వారికి ఇచ్చే కార్యక్రమం చేశారు. POT Act ను ఉల్లఘించే పరిస్థితి తీసుకువచ్చారు. కాబట్టి అనేకమైన స్కామ్‌లు తీసుకువచ్చి చివరికి జరీబు భూముల విషయంలో అవి బలహీన వర్గాల వద్ద ఉన్నప్పుడు ప్యాకేజ్ ఇవ్వలేదు. వారి చేతులలోకి వచ్చిన తరవాత ప్యాకేజీ ఇచ్చారు. ఈవిధంగా అనేకరకాలుగా అవకతవకలకు పాల్పడిన సందర్భాలు ఉన్నాయనేది మర్చిపోవద్దని మనవి చేస్తున్నాను. చంద్రబాబునాయుడు గారు మొన్న మాట్లాడారు. ఊరు, ఊరు వెళ్లి మాట్లాడుతున్నారు. జగన్మోహన్‌రెడ్డిగారు మూడు రాజధానులు తీసుకువచ్చారన్నారు. ఆయన పరిపాలన తుగ్లక్ పరిపాలన అన్నారు. ఎవరు తుగ్లక్ అని అడుగుతున్నాను. పది సంవత్సరాలపాటు హైదరాబాదులో ఉండి పరిపాలన చేసుకునే సౌలభ్యాన్ని

పార్లమెంటు కలిగించింది. పది సంవత్సరాలు ఉండకుండా, ఇక్కడ నిర్మాణాలు చేపట్టకుండా పది సంవత్సరాల తరవాత అన్ని నిర్మాణాలు చేపట్టి ఆ తరవాత వచ్చే సౌలభ్యాన్ని కూడా వదిలిపెట్టుకుని అర్థాంతరంగా పారిపోయి వచ్చినటువంటి పరిపాలన తుగ్లక్ పరిపాలన లేక మాది తుగ్లక్ పరిపాలన ఒక్కసారి ఆలోచన చెయ్యమని మనవి చేస్తున్నాను. అంతేకాదు వారు అక్కడే ఉంటామన్నారు. పదిసంవత్సరాలు అక్కడే ఉండి పరిపాలన చేస్తున్నామన్నారు. బ్రహ్మాండంగా భవనాలకు వందల కోట్ల రూపాయలు పెట్టి సెక్రటేరియట్, లేక్‌వ్యూ గెస్ట్‌హౌస్ ఇవన్నీ కూడా బాగుచేసి అర్థాంతరంగా పారిపోయివచ్చి బస్సులో పడుకున్నాను, బండిలో పడుకున్నాను అని ప్రకటన ఇచ్చిన వారిది తుగ్లక్ పరిపాలన లేక మాది తుగ్లక్ పరిపాలనా ఒక్కసారి ఆలోచించమని ప్రజలను కోరుతున్నాను. అంతేకాదు ఈ రాష్ట్రాన్ని పరిపాలించిన ముఖ్యమంత్రి, ఇప్పుడు ప్రధాన ప్రతిపక్షనాయకులుగా ఉన్న వ్యక్తి అర్థంపర్థం లేకుండా కరకట్ట పక్కన ఎవరో నిర్మించుకున్న భవనం అది కూడా చట్ట వ్యతిరేక భవనం, రూల్స్‌కి విరుద్ధంగా కట్టబడిన భవనంలో నివాసం ఉన్న వ్యక్తిది తుగ్లక్ పరిపాలన లేక మాది తుగ్లక్ పరిపాలన ప్రజలు తేల్చాలని మనవి చేస్తున్నాను. ఏదో నోటికి వచ్చింది కదా అని చెప్పి జగన్మోహన్‌రెడ్డిగారిని ఇష్టం వచ్చినట్టు మాట్లాడే పరిస్థితికి వారు వెళ్లారు. అంతేకాదు చంద్రబాబునాయుడు ఏది మాట్లాడితే అది మొదటి పేజీలో వేసే పత్రికలు కొన్ని బయలుదేరాయి. ఏదైనా మాట్లాడనివ్వండి.. మొదటి పేజీలో వేస్తారు. బ్రహ్మాండంగా చేస్తారు. ఇందాక మిత్రులు చెప్పారు ఆంధ్రజ్యోతి, ఈనాడు చంద్రబాబునాయుడు గారు కలిసి ఒక కుట్రపూరితంగా వ్యవహరించిన పరిస్థితి చాలా స్పష్టంగా కనిపిస్తుంది. ఈరోజు ఇంటి దగ్గర నుంచి బయలుదేరి ఇక్కడకు రావాలంటే అంతా పోలీసు మయం, పక్కకు చూస్తే జనాన్ని పోగు చేసుకున్న మయం భయభ్రాంతులకు గురి చేసి మమ్మల్ని బెదిరించి ఈ శాసనసభలో తీర్మానాలు చేయించాలనే దుష్టబుద్ధితో చంద్రబాబునాయుడు గారు ప్రవర్తిస్తున్నారు. ఇందాక మిత్రులు చాలామంది చెప్పారు. ఆయన ఈరోజు ఉదయం స్టేట్‌మెంట్ ఇచ్చారు. నేను లోపల చూసుకుంటాను, మీరు బయట చూసుకోండని. ఏమిటి బయట చూసుకునేది నాకు అర్థం కాలేదు. ఒక చట్ట సభలో న్యాయబద్ధంగా జరుగుతున్న చర్చ మీద ప్రభావం చూపించాలని, ప్రజలను రెచ్చగొట్టి దౌర్జన్యం చేయించాలనే ఆలోచన ఒక విషపూరితమైన ఆలోచన వారు చేస్తున్నారే? ఇది ధర్మమేనా అని అడుగుతున్నాను. అంతేకాదు వారి ఎమ్మెల్యేలు ఇద్దరు రామకృష్ణారెడ్డిగారు, అదేవిధంగా కృష్ణా జిల్లాకు సంబంధించిన ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌గారిమీద దాడులు చేయించే కార్యక్రమం చంద్రబాబునాయుడు గారి నాయకత్వంలో జరిగిందా, లేదా అని అడుగుతున్నాను. అదేమంటే ఉద్యమాన్ని వ్యాపింప చేయడానికి చందాలు వసూలు చేస్తున్నారు. గాజులు ఇస్తున్నారు. గాజులు, చందాలు ఇస్తున్నారా? రాళ్లు, రప్పలు కూడా ఇస్తున్నారా? ఏమిటి వారి ఉద్దేశం? వారు ప్రధాన ప్రతిపక్షనాయకులా లేక సంఘ విద్రోహశక్తులా తేల్చుకోవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ఈ సందర్భంగా నేను మరొకటి కూడా మీ ద్వారా గుర్తు చేస్తున్నాను. అధ్యక్షా కమిటీలు వేశాం. ప్రజలు ఆలోచించాలి, మేధావులు ఆలోచించాలి. అధ్యక్షా, వారు ఒక రిపోర్టు ఇచ్చారు. శివరామకృష్ణన్ కమిటీ ఏదైతే చెప్పారో సుమారుగా అలాంటి రిపోర్టే ఈరోజు బోస్టన్ కమిటీ కానీ, జీఎన్‌రావు కమిటీ కానీ ఇచ్చారు.. 1970 నుంచి 2012

వరకూ ఈ ప్రపంచంలో గ్రీన్‌ఫీల్డ్ సిటీలు 30 కట్టాలని నిర్ణయిస్తే, ఇంచుమించు 30 ఫెయిల్ అయ్యాయి. రెండు మాత్రం 50 శాతానికి చేరాయి. కొద్దిగా బెటర్ పొజిషన్‌లో ఉన్నాయి. అలాంటి గ్రీన్‌ఫీల్డ్‌లో నిర్మించాలనే తలంపు చంద్రబాబునాయుడు గారు చెయ్యడం తప్పు, తప్పు తప్పు అన్ని కమిటీలు ఘోషిస్తుంటే, ఈరోజు అమరావతి కావాలి, అమరావతి కావాలి అని అంటున్నారంటే కేవలం అమరావతిలో వారు ధనాన్ని దోచెయ్యాలనే కుట్రతో చేస్తున్న కార్యక్రమం తప్ప మరొకటి కాదని మనవి చేస్తున్నాను. ఈరోజు వారు రాజధాని కోసం పోరాటం చెయ్యడం లేదు, వారి ఆస్తుల కోసం పోరాటం చేస్తున్నారు, వారి స్కాం బయటికి వస్తుందని పోరాటం చేస్తున్నారు. ఇలాంటి పోరాటాలకు భయపడి చట్టాలు చేయకుండా పారిపోయే ప్రభుత్వం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీది కాదని మనవి చేస్తున్నాను. నేను ఒక్కటే చెప్పదలుచుకున్నాను. అందరు కోరుకునేది ఒకటే. అందరూ బాగుండాలి. అందులో నేనుండాలి. అది మా విధానం, మా జగన్మోహన్‌రెడ్డిగారి విధానం అని మనవి చేస్తున్నాను. అంతేకాదు అన్ని వర్గాలు బాగుండాలి అందులో నావర్గం బాగుండాలి. అన్ని కులాలు బాగుండాలి అందులో నా కులం బాగుండాలి. అన్ని ప్రాంతాలు బాగుండాలి అందులో నా ప్రాంతం బాగుండాలి అనే ఆలోచనతో ముందుకు వెళుతున్న ప్రభుత్వం వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వమని మనవి చేస్తున్నాను. కానీ చంద్రబాబునాయుడు గారిది అలా కాదు. అందరూ నాశనం కావాలి. నేనే బాగుండాలి. అన్ని ప్రాంతాలు నాశనం కావాలి. నా ప్రాంతమే బాగుండాలి. అన్ని కులాలు నాశనం కావాలి. నా కులమే బాగుండాలి. ఇలాంటి ధోరణి సమంజసమైనది కాదు. అలాంటి వారు నాయకులు కాలేరు. నాయకులు అయినా ప్రజల మనసులో శాశ్వతంగా ఉండలేరనేది తప్పనిసరిగా గుర్తుపెట్టుకోవాలి. అంతేకాదు ఒక తండ్రి ఉన్నాడు. ఆయన ముగ్గురు కుమారులు ఉంటే ఏమనుకుంటాడు? ఆ ముగ్గురు కుమారులు హాయిగా ఉండాలి, ముగ్గురు అభివృద్ధి చెందాలని కోరుకుంటారు తప్ప మా మధ్య వాడే అభివృద్ధి చెందాలి మా చివరి వాడు, మొదటి వాడు ఇద్దరూ అభివృద్ధి చెందకూడదు అని అనుకుంటే ఆయన తండ్రి ఎలా అవుతాడు. ఆయన తండ్రి కానే కాడు. కాబట్టి ఒక నాయకుడు కావాలన్నా, ఒక ప్రజా నాయకుడు కావాలన్నా, అన్ని ప్రాంతాలు సమంగా అభివృద్ధి చెందాలని ఒక దృక్పథంతో ముందుకువెళ్లే నాయకుడే నిజమైన నాయకుడిగా ప్రజల మనస్సులో నిలిచిపోతారని నేను ఈరోజు మనవి చేస్తున్నాను. ఎంత దుర్మార్గమైన ఆలోచన చేస్తున్నారంటే ఈ రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డిగారు ముఖ్యమంత్రి అయిన తరవాత ఏదో ఒక విధంగా ఈ ప్రభుత్వాన్ని అభాసుపాలు చెయ్యాలనే ఉద్దేశంతో అనేక రూమర్స్ క్రియేట్ చేస్తున్నారు. పత్రికలలో రాయిస్తున్నారు. ఈరోజు నేను మనవి చేస్తున్నాను. ఈరోజు శాసనసభ ఇక్కడే ఉండి శాసన రాజధానిగా అమరావతి అభివృద్ధి చెందే విధంగా ప్రయత్నం చేస్తుంటే విశాఖపట్నం ఒక ఎగ్జిక్యూటివ్ రాజధానిగా మేం చెబుతుంటే అదేవిధంగా కర్నూలు న్యాయ రాజధానిగా చెబుతుంటే వారికి ఏమిటి అభ్యంతరం? నాకు అర్థం కాలేదు? ఏమి నష్టం జరుగుతుంది వారికి? మూడు ప్రాంతాలు సుఖంగా ఉంటాయి. ఇక్కడే శాసనసభ శాసనాలు చేస్తుంది. దానిని ఎగ్జిక్యూటివ్ విశాఖపట్నంలో అమలు చేస్తుంది. ఏదైనా ఉంటే కర్నూలులో న్యాయవ్యవస్థ సమీక్ష చేస్తుంది మూడు ప్రాంతాలు కూడా అభివృద్ధి చెందాయనే భావన కలుగుతుంది మరలా తెలంగాణా లాంటి ఉద్యమాలు

వచ్చేటటువంటి అవకాశమే ఉండదు. ప్రాంతీయ విభేదాలు లేకుండా పనిచెయ్యాలనే ఒక దృక్పథంతో ఈ ప్రభుత్వం పనిచేస్తుంటే దానిమీద బురదజల్లే కార్యక్రమాలు చేస్తున్నారు. చాలా దుర్మార్గమైన ఆలోచన. రైతులు నష్టపోతున్నారంటున్నారు. ఎవరండీ రైతులు? సుజనాచౌదరిగారు రైతా? ఇందాక చదివారే పేర్లు వారా రైతులు? నిజమైన రైతులకు నేను మనవి చేస్తున్నాను. నిజమైన రైతులకు వైస్సార్ కాంగ్రెస్ పార్టీ, డా.వైఎస్‌రాజశేఖర్‌రెడ్డిగారు పేరుమీద ప్రారంభించిన ఈరాజకీయ పార్టీ రైతుకు అన్యాయం చెయ్యదు. రైతు పేరుతో ఉన్న ఎవరైనా సరే అన్యాయం చేసిన ఆశ్చర్యపోవలసిన అవసరం లేదు. రైతులంటే కష్టకాలంలో ఉండి కష్టం చేసేవారు రైతులు. అంతేతప్ప బినామీలుగా పది ఎకరాలు, ముప్పై ఎకరాలు కొనుక్కుని దానిని చంద్రబాబునాయుడు గారు మేం భూమిని లక్ష రూపాయలు పెట్టి కొనుక్కుని రూ.30కోట్లకు అమ్ముకున్నాను. డెవలప్‌మెంట్ అంటే అది అని చెప్పారు. అలాగే రైతు ముసుగులో ఉండి ఈరోజు భూములు కొని దానిద్వారా రైతులకు అన్యాయం జరిగిందని అంటున్నారు. నాకు ఆశ్చర్యం వేస్తోంది.

సా.5.00

ఈమధ్య తెలుగుదేశం పార్టీవారు తాము రైతులమని చెప్పుకోవడానికి పసుపు పచ్చ కండువాలకు బదులు ఆకుపచ్చ కండువాలు వేసుకుంటున్నారు. కానీ వీరు నిజమైన రైతులు కాదు. రైతుల ముసుగులో ఉండి ధనార్జన చేయాలనే కుట్రతో ప్రయత్నం చేస్తున్న వ్యక్తులు తప్ప మరొకటి కాదు. జగన్మోహన్‌రెడ్డిగారి ప్రభుత్వం రైతులకు అన్యాయం చేయదు. రైతులకు ఏమైనా అన్యాయం జరిగితే రమ్మనండి, చెప్పమనండి, రైతులతో చర్చించడానికి, వారికి ఏమి కావాలో చేయడానికి మేం సిద్ధంగా ఉన్నాం. మాకు రైతులకు ఏవిధంగానూ అన్యాయం చేయాలని లేదు, మాది రైతు పక్షపాత ప్రభుత్వం. చాలామంది సభ్యులు చాలా రకాలుగా మాట్లాడుతున్నారు, మమ్మల్ని అభాసుపాలు చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. మేం ఒక వర్గానికి వ్యతిరేకమని మాట్లాడుతున్నారు. ఏ ఒక్క వర్గానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం కాదు. భారతదేశాన్ని పరిపాలిస్తున్న భారతీయ జనతా పార్టీ వారు మాట్లాడడం చూస్తుంటే నాకు అర్థం కావడంలేదు. ఒకాయన ఇటు లాగితే మరొకాయన అటు లాగుతున్నాడు. కాంగ్రెస్ పార్టీ నుంచి వచ్చిన ఒకాయన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడయ్యాడు. ఒక రాజ్యసభ సభ్యుడు తెలుగుదేశం పార్టీ నుంచి గెలిచి బీజేపీలో చేరారు. వీరిద్దరూ రోజా వాయిస్తున్నారు. మరొకాయన అధికార ప్రతినిధిగా ఉండి నాదే కరెక్ట్ పాలసీ, నేను చెప్పేదే హైకమాండ్ ఉద్దేశమని, నేను చెప్పిందే బీజేపీ ఉద్దేశమని, మరెవరు చెప్పినా అది బీజేపీ అభిప్రాయం కాదని చెప్పినా కూడా వాళ్లు ఏదేదో వాగుతున్నారు.

ఈ సందర్భంగా బీజేపీ గురించి ఒక మాట చెప్పాలి. చంద్రబాబు నాయుడుగారికి హఠాత్తుగా మోదీగారి మీద ప్రేమ పెరిగిపోయింది. మోదీగారు శంకుస్థాపన చేసినదానిని జరుపుతారా అని అంటున్నారు. మోదీగారు వస్తానంటే ఎన్నికలకు ముందు అడ్డం పడ్డారు. జగన్మోహన్‌రెడ్డిగారి దెబ్బకు

భయపడడంతో ఇపుడు అమాంతంగా మోదీగారి మీద ప్రేమ పెరిగింది. ఆయన ఎపుడు ఏ అవతారం ఎత్తుతారో ప్రజలకు అర్థం కాదు. బీజేపీ తన మేనిఫెస్టోలో చాలా స్పష్టంగా రాయలసీమలో శాశ్వతంగా హైకోర్టు ఏర్పాటుచేస్తామని చెప్పింది. మేం తీసుకున్న నిర్ణయమే ఈరోజు బిల్లు రూపంలో వచ్చింది. శాశ్వతంగా రాజధాని రాయలసీమలోని కర్నూలులో ఏర్పాటుచేస్తామని చెబితే లేదు బీజేపీ మాకు అనుకూలంగా ఉంది, బీజేపీ ఎపుడైనా జోక్యం చేసుకుంటుంది అని చెబుతున్నారు. కమలవనంలో పచ్చ పుష్పమని నేను చాలా సందర్భాలో చెప్పాను. ఈయన పంపిస్తేనే ఆయన వెళ్లాడు. ఆయన మైక్ తీసుకొని ఏ సమయంలోనైనా కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుంటుందని వీరంగం చేస్తున్నాడు. ఉద్యమకారులకు ఆశలు కల్పించడానికి వారు ప్రయత్నం చేస్తున్నారు. ఇది మోసం. బీజేపీ విధానాలు ఏ కొద్దిమందికో సంపద ఆర్జించే విధంగా ఉండవు. అభివృద్ధి ఫలాలు అన్ని వర్గాలు, అన్ని ప్రాంతాలకు సమానంగా పొందేలా ప్రణాళికలు రూపొందిస్తామని చెప్పారు. దానికంటె చాలా ముఖ్యమైనది మేనిఫెస్టోలో పెట్టారు.

అమరావతి నిర్మాణం ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారంలాగా సాగుతున్నదని వారి మేనిఫెస్టోలో కూడా పెట్టారు. మూడు పంటలు పండే విలువైన భూములను ప్రజలను మోసం చేసి తెలుగుదేశం ప్రభుత్వం తీసుకున్నది, బీజేపీ అధికారంలోకి రాగానే అభ్యర్థించినవారికి భూములిస్తాం, అమరావతిలో దళితులకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్ది అందరికీ న్యాయం చేస్తామని బీజేపీ 2019 ఎన్నికలకు ముందు విడుదల చేసిన మేనిఫెస్టోలో చాలా స్పష్టంగా ఉంది. ఈరోజు ఆ పార్టీ అధ్యక్షుడు ఒక మాట, తెలుగుదేశం పార్టీ నుంచి వెళ్లిన రాజ్యసభ సభ్యుడు ఒకమాట మాట్లాడుతున్నారు. బీజేపీ తన మేనిఫెస్టోలో చెప్పిన దానికి సుమారుగా ఇక్కడ చేస్తున్న కార్యక్రమం ఉంది. దీనికి సమాధానం చెప్పాల్సిన బాధ్యత కూడా బీజేపీకి ఉందని గుర్తుచేస్తున్నాను. చంద్రబాబు నాయుడుగారు ఏదైనా దొరికితే దానిని పట్టుకొని వీరంగం చేయాలని ప్రయత్నం చేస్తున్నారు. ఇంతకు ముందు మిత్రులు చెబుతున్నట్లుగా రాష్ట్రంలో ఆంగ్ల మాధ్యమం పెడితే దానిని పట్టుకొని ఉద్యమం చేశారు. చివరకు కొంతదూరం వెళ్లిన తరవాత మేం ఎపుడు అన్నాం, ఇంగ్లీష్ మంచిదేనని అన్నారు. విశాఖపట్నంలో ఎగ్జిక్యూటివ్ రాజధాని పెట్టవద్దని మేం ఎపుడైనా అన్నామా అనే రోజు రాబోతున్నదని మనవి చేస్తున్నాను. మేం కర్నూలులో హైకోర్టు పెట్టవద్దని ఎందుకు అన్నామని, ఆరోజు కూడా పెట్టమని అన్నాం కదా, కాబోతే సమగ్రమైన అభివృద్ధిని ఆలోచించమని చెప్పామనే రోజు వస్తుందని గుర్తుంచుకోవాలని వారిని కోరుతున్నాను. అమరావతిపైన, ఈ ప్రాంతంపైన ప్రేమ వారికి లేదు. ఈ ప్రాంతంలో కొన్న భూములపైన మాత్రమే వారికి ప్రేమ ఉన్నది. ఈ పోరాటం ఆస్తులకోసం చేస్తున్న పోరాటమే.

ఇందాక రామానాయుడుగారు మాట్లాడుతూ 24మంది రైతులు ఉరేసుకొని చనిపోయారని అన్నారు. అయ్యో మా అమరావతి వెళ్లిపోతుందని 24మంది ఉరేసుకొని చనిపోయారంట. ఈ పిట్టకథలేమిటో నాకు అర్థం కావడంలేదు. ఎవరో దేనికో చనిపోతే వారి ఫోటోలు తీసుకొని రామోజీరావుగారికి, రాధాకృష్ణగారికి పంపించి వారందరూ అమరావతికోసం చనిపోయారని తప్పుడు

ప్రచారం చేస్తున్నారు. శవాల మీద రాజకీయాలు చేయాలని చంద్రబాబు నాయుడుగారి నేతృత్వంలోని తెలుగుదేశం పార్టీ ప్రయత్నం చేయడం సరైన విధానం కాదని మీద్వారా మరొకసారి ఈ రాష్ట్ర ప్రజానీకానికి తెలియజేస్తున్నాను. జగన్మోహన్‌రెడ్డిగారి నేతృత్వంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాష్ట్రంలో సమగ్రమైన అభివృద్ధిని సాధించడం కోసం పనిచేస్తున్నది. అందుకు తగ్గట్లుగానే పరిపాలనా వికేంద్రీకరణ చేసి అన్ని ప్రాంతాలు సమానంగా ఉండాలనే భావనతో ముందుకు వెళ్తున్న ఈ ప్రభుత్వాన్ని ఆశీర్వదించవలసిందిగా మీద్వారా రాష్ట్ర ప్రజలను కోరుతున్నాను.

చంద్రబాబు నాయుడుగారి మాటలు నమ్మి అమరావతిలో ఉద్యమాలు చేయడం ప్రమాదకరమని చెబుతున్నాను. ఏ విషయంలోనూ వెనక్కు తగ్గే ప్రశ్నే లేదు. సమగ్రాభివృద్ధే ధ్యేయంగా ముందుకు వెళ్లడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. బెదిరించినా, బ్లాక్‌మెయిల్ చేసినా వెనక్కు వెళ్లే పరిస్థితి లేదు. రైతులకేమైనా నష్టం జరుగుతుందని, ఇబ్బందులున్నాయనే భావన ఉంటే వారు ముందుకు వస్తే ప్రభుత్వం న్యాయం చేయడానికి సిద్ధంగా ఉంది. చంద్రబాబు నాయుడుగారిని నమ్ముకుని చేస్తే కుక్కతోక పట్టుకొని గోదావరి ఈదినట్లుగా అందరూ నష్టపోతారని ఈ సందర్భంగా మీద్వారా రాష్ట్ర ప్రజానీకానికి తెలియజేస్తున్నాను. ప్రధాన ప్రతిపక్ష నాయకుడు ఒక రాజకీయ నాయకుడిగా వ్యవహరించాలి తప్ప సంఘవిద్రోహ శక్తిగా వ్యవహరించే పరిస్థితులు రాకూడదని, అలా వస్తే ప్రజలు మరింత గుణపాఠం చెప్పే పరిస్థితి వస్తుందని మీద్వారా తెలియజేస్తూ, నాకు ఈ అంశంపై మాట్లాడే అవకాశం కల్పించిన మీకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కాకాణి గోవర్ధన్ రెడ్డి (SRI KAKANI GOVARDHAN REDDY)(సర్వేపల్లి): అధ్యక్షా, ఈరోజు ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ ప్రాంతాలలో పాలనాపరమైన రాజధాని ఏర్పాటు, ప్రాంతీయ ప్రణాళిక, అభివృద్ధి బోర్డుల ఏర్పాటు, రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలతో కలిపిన అభివృద్ధి, వికేంద్రీకరణకు ప్రవేశపెట్టిన బిల్లుతోబాటు సీఆర్డీయే 2014 చట్టం రద్దుచేస్తూ బిల్లు కూడా ప్రవేశపెట్టారు. ఈ రెండు బిల్లులను బలపరుస్తున్నాను. ఈ రెండింటిపై ఉదయం నుంచి సుదీర్ఘంగా చర్చ జరుగుతున్నది. చాలామంది వికేంద్రీకరణకు అనుకూలంగా మాట్లాడితే ఒకరిద్దరు వ్యతిరేకంగా మాట్లాడారు. ప్రధానంగా ఈరోజు అమరావతి నగర నిర్మాణానికి సంబంధించి ప్రతిపక్ష సభ్యులు ముఖ్యంగా చంద్రబాబు నాయుడుగారు అనేకరకమైన ఆరోపణలు చేస్తూ చాలా బాధపడుతూ జరగరానిదేదో జరిగినట్లుగా గుండెలు బాదుకున్న పరిస్థితి చూశాం. 2014లో మేం ప్రతిపక్షంలో ఉండగా, చంద్రబాబు నాయుడుగారు అధికారంలో ఉన్నప్పుడు పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టారు. అప్పటి ఆర్థికశాఖ మంత్రిగారు బడ్జెట్ ప్రసంగంలో చివరగా మేం ప్రతి సంక్షోభాన్ని అవకాశంగా మార్చుకుంటామని ఒక మాట చెప్పారు. చంద్రబాబునాయుడుగారికి సుదీర్ఘమైన అనుభవమున్న వ్యక్తి కాబట్టి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సంక్షోభంలో ఉంది కాబట్టి ఎటువంటి అవకాశాన్ని తీసుకొచ్చి రాష్ట్ర ప్రజలకు మేలు చేస్తారా అనుకుంటే అటువంటి సమయంలో చంద్రబాబు నాయుడుగారు అమరావతిని అటువంటి అవకాశంగా మార్చుకున్నారు.

సా.5.10

అధ్యక్షా, అమరావతిని అవకాశంగా మార్చుకుని చంద్రబాబు నాయుడు గారు ఎన్ని రకాలుగా స్కాములుంటాయో, ఎన్ని విధాలుగా అక్రమాలకు పాల్పడవచ్చో, ఎన్ని విధాలుగా అవినీతికి పాల్పడే అవకాశం ఉందో ఏ విధంగా ఆశ్రిత పక్షపాతంతో వ్యవహరించవచ్చో, ఏ విధంగా వివక్ష చూపించవచ్చో, కొన్ని వర్గాలకు సంబంధించి ఏ విధంగా అన్యాయంగా చేయవచ్చు అన్నదానికి చంద్రబాబునాయుడు గారు అమరావతిలో చేసిన అన్ని పనులు ఒక్కసారి ఈ సభలో మీద్వారా రాష్ట్ర ప్రజానీకానికి కూడా తెలియవలసిన అవసరముంది. ఒక్క మాటలో చెప్పాలంటే చంద్రబాబు నాయుడు గారి ఆలోచన అమరావతిలో ఏ విధంగా తయారైందంటే ఎద్దుపుండు కాకికి ముద్దు అని ఒక సామెత ఉంది. అంటే చంద్రబాబు నాయుడు గారు, ఆయనకు సంబంధించిన అందరు వ్యక్తులు కూడా అక్కడున్న వ్యక్తులను కుళ్లబొడిచి వాళ్లను అన్ని విధాలా ఇబ్బందిపెట్టి అమరావతి పేరుతో వాళ్లు ఎదగడానికి ఆలోచన చేశారు తప్ప మరొక ఆలోచన చేసిన సందర్భం లేదు. ఈరోజు ఆర్థిక శాఖా మంత్రి గారు చెప్పినట్లుగా **office of oath and secrecy** తీసుకున్న వ్యక్తి రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాల్సిన వ్యక్తి ఏదైతే అమరావతికి సంబంధించి ఎక్కడ రాజధాని నిర్మిస్తాము అనేది ముందుగా తనకు సంబంధించిన వ్యక్తులకు ఉప్పందించి ఈరోజు దానికి సంబంధించి వ్యవహారాలు చక్కబెట్టి ఆ ప్రాంతానికి సంబంధించి స్కాముల రాజధానిగా మార్చిన పరిస్థితి ఉంటే దానిని **Breach of oath and secrecy** అని ఎందుకు అనుకోకూడదని ప్రతీ ఒక్కరం ఆలోచన చేయాలి.

అధ్యక్షా, ప్రమాణం చేసిన వ్యక్తి, ఒక విధంగా చెప్పాలంటే చంద్రబాబు నాయుడు గారు చట్టబద్ధంగా నేరానికి పాల్పడిన పరిస్థితి. ఎప్పుడైనా సరే ప్రభుత్వం గోప్యాన్ని పాటించమంటే బడ్జెట్ లీక్ కాకుండా ఎందుకు చర్యలు తీసుకుంటారు? ఎవరికీ కూడా అన్‌డ్యూ అడ్వాంటేజీ ఇవ్వకూడదని. ఒకరికి అన్యాయం జరుగుతూ మరొకరికి అయాచిత లబ్ధి చేకూరే సందర్భంలో దానికి సంబంధించిన విషయాలను గోప్యంగా పెట్టాలి తప్ప ఆ విషయాల్లో పరిధి దాటి ప్రవర్తించి దాని వలన కొంత మందికి లబ్ధి చేకూర్చే విధంగా ఏ వ్యక్తి, ఏ ప్రభుత్వమూ తీసుకోకూడదనేది ఒక ప్రధానమైన నిర్ణయం. రాజధాని నిర్మాణాన్ని చంద్రబాబు నాయుడు గారు బాధ్యతగా తీసుకున్నారా, లేదా చంద్రబాబు నాయుడు గారు తమ సొంత ప్రయోజనాల కోసం ఉపయోగించుకున్నారా అనేది ఈరోజు ప్రజల ముందున్న ప్రధాన ప్రశ్న. శ్రీబాగ్ ఒడంబడిక గురించి బుగ్గన రాజేంద్రనాథ్ గారు చెప్పారు. నేను అనుకుంటున్నదేమంటే శ్రీబాగ్ ఒడంబడిక ప్రకారం ప్రాంతాల వికేంద్రీకరణ జరగాలి, విద్యకు సంబంధించి, సాగునీటికి సంబంధించి అధికారవికేంద్రీకరణ గురించి అన్నింటినీ గురించి మాట్లాడారు. శ్రీబాగ్ ఒడంబడిక గురించి చంద్రబాబు నాయుడు గారికి పెద్దగా తెలిసుండదని నేను అనుకుంటున్నాను. ఎందుకంటే నిద్ర లేస్తే క్యాష్‌బ్యాగులు తప్ప మరొక ఆలోచన చేయని చంద్రబాబు నాయుడు గారికి శ్రీబాగ్ ఒడంబడిక గురించి పట్టించుకోవాలనే ధ్యాస ఉంటుందని నేను అనుకోవడం లేదు. చంద్రబాబు నాయుడు గారికి ఉన్నదల్లా షోబ్యాక్, సీ బ్యాక్. అంతే తప్ప పరిపాలన వికేంద్రీకరణ గురించో లేదా

ప్రజలకు సంబంధించిన అభివృద్ధి సంక్షేమాల గురించో ఏ రోజూ ఆలోచన చేసిన దాఖలాలు లేవు. చంద్రబాబు నాయుడు గారు అప్పుడప్పుడు మాట్లాడుతున్నారు. నేను చంద్రబాబు నాయుడు గారిని అడిగేదేమంటే 14 సంవత్సరాలు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పని చేశారు. మీది అని చెప్పుకునే సంక్షేమ పథకం ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో ఏరోజైనా ఒక్కటి అమలు చేసిన సందర్భం చంద్రబాబు నాయుడు గారి జీవితంలో ఉందా అని అడుగుతున్నాను. ఎప్పుడన్నా జరిగిందా? ఈ రాష్ట్రానికి సంబంధించి ఏదైనా సంక్షేమ కార్యక్రమాలు జరిగాయంటే స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జరిగాయి. తరువాత జగన్మోహన్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు జరుగుతున్నాయి.

అధ్యక్షా, గతంలో ఏదైనా ఒక కార్యక్రమం పెడితే దానిని హేళనగా మాట్లాడారు. ఎగతాళి చేశారు. అమ్మఒడి కార్యక్రమం ఎన్నికలకు ముందు వాగ్దానం చేసి అమలు చేసేందుకు సంక్రాంతి పండుగనాడు ప్రతీ తల్లి ఖాతాలో రూ.15,000 జమ చేస్తే పేద ప్రజలు, మధ్యతరగతి కుటుంబాలు, నిజమైన సంక్రాంతి పండుగను ఈరోజు జగన్మోహన్ రెడ్డి గారి పుణ్యాన జరుపుకోవడం జరిగిందని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను. బ్యాంకుల్లో రద్దీ, షాపుల్లో రద్దీ, ఏ కుటుంబం చూసినా సంతోషంగా పిల్లలకు బట్టలు తెచ్చుకోవడం దగ్గరి నుంచి ఇంటికి సంబంధించిన సరుకులు తెచ్చుకోవడం దగ్గరి నుంచి ఎంతో బ్రహ్మాండంగా జరుపుకున్నారు. చంద్రబాబునాయుడు గారు మొన్న టీవీలో సంక్రాంతి కానుక ఇవ్వలేదు అని చెప్పడం చూశాను. దేనికి సంక్రాంతి కానుక ఆయన ఇచ్చిన చెడిపోయిన బెల్లము, ముక్కిపోయిన పిండి, వాళ్ల హెరిటేజ్ నెయ్యి ఇవి కాదు కావలసింది. ప్రజలకు సంబంధించి ఏ వ్యక్తి అయితే ప్రజల భవిష్యత్తును గురించి ఆలోచన చేస్తాడో అటువంటి కార్యక్రమాల గురించి ఆలోచన చేయాలి. వారికి ఎప్పుడైనా సరే వారి సొంత అభివృద్ధి, సొంత ప్రయోజనాలు తప్ప రాష్ట్ర ప్రయోజనాల గురించి గానీ, రాష్ట్ర అభివృద్ధి గురించి గానీ ఎప్పుడూ ఆలోచన చేసిన పరిస్థితులు లేవు. ప్రతీ ఒక్క అంశంలో వెనక చేరి వేరే వాళ్లను ముందుకు నడిపించడం చంద్రబాబు నాయుడు గారికి అలవాటు. ఎందుకు ఈ మాట చెబుతున్నానంటే చంద్రబాబు నాయుడు గారు ఎప్పుడూ ముందుండరు. రాజధాని విషయంలో కూడా మీరు గమనించారో లేదో ఎవరో ఒకర్ని ముందుకు నెడతారు. జాయింట్ యాక్షన్ కమిటీ అంటారు. రకరకాలుగా మాట్లాడతాడు. వెనక చేరతాడు. ఈ ప్రాంతంలో పాపం రైతులు చంద్రబాబు నాయుడుని నమ్మి.... అందరూ నమ్మారని నేను అనుకోవడం లేదు. కొంత మంది ఉన్నారేమో చంద్రబాబు నాయుడు వెనకున్నప్పుడు ఎవరైనా ముందుంటే ఎన్‌టి రామారావు గారికి పట్టిన గతే వాళ్లకు పట్టే పరిస్థితి ఉంటుంది. కాబట్టి చంద్రబాబు నాయుడు గారు ఎప్పుడూ వెనకుండి చేసే పనుల్లో ఈరోజు అమరావతిని నడిపించడం కూడా అందులో ఒక ప్రధానమైన ఘట్టంగా భావించాల్సిన పరిస్థితి. ఎందుకంటే చంద్రబాబు నాయుడు గారికి వెన్నుపోటు అనేది వెన్నతో పెట్టిన విద్య. ఆయన వెనక చేరి అందర్నీ పురికొల్పుతున్నారు. ఒక విధంగా చెప్పాలంటే చంద్రబాబు నాయుడు గారు ఈ విషయంలో హ్యాబిట్యుయల్ అఫెండర్. ఎందుకంటే వరుసగా చేసే నేరాల్లాగానే చంద్రబాబు నాయుడు గారిని మీరు ఎప్పుడైనా చూడండి. వెనకచేరి నడుస్తాడు తప్ప ముందు నడవడు. వెనక

చేరేది ఎవర్నో ఒకర్ని ముందుకు తోసేది తరువాత చివరిలో అంబటి రాంబాబు గారు చెప్పినట్లుగా నేను ఎప్పుడూ అమరావతి రాజధానికి వ్యతిరేకమనలేదు. రేపు ప్రజలందరూ కలిసి అమరావతి రాజధానిగా ఉండాలని కోరుకుంటే నేను అమరావతి రాజధాని కాదు ఈరోజు మూడు ప్రాంతాలకు సంబంధించి వికేంద్రీకరణ కోరుకున్న వ్యక్తుల్లో నేనూ ఒక్కడిని అని అందరి కంటే ముందు డబ్బా గొట్టబోయేది చంద్రబాబు నాయుడు గారని ప్రజలు గమనించాల్సిన పరిస్థితి.

అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారు రకరకాల విన్యాసాలు చేస్తున్నాడు. చుట్టూ ఉన్న వ్యక్తులను ఏ అవసరానికి ఆ అవసరానికి పార్టీల్లోకి పంపిస్తూ రక్తం మాత్రం తెలుగుదేశం, దేహం మాత్రం ఇతర పార్టీల్లోకి చేరి.... అదే విధంగా ఇన్‌సైడ్ ట్రేడింగ్‌కు సంబంధించి ఎన్ని రకాలుగా తయారైందంటే వాటికి సంబంధించి చరిత్ర ఒకసారి చూస్తే అందర్నీ మీడియాను, సామాన్యులను అందర్నీ రెచ్చగొట్టి లేనిపోనివన్నీ మాట్లాడే వ్యక్తిగా తయారయ్యాడు. ప్రధానంగా గమనించాల్సింది ఏమిటంటే రాజధాని ఆ రాష్ట్రానికి తలమానికం లాంటిది, రాజధాని ఒక బ్రాండింగ్ అని చెప్పిన మనిషి ఏరోజైనా ఈ రాజధాని అందరిదనే భావన కల్పించగలిగాడా? లేదూ రాబోయే రోజుల్లో మన పిల్లలకు సంబంధించి ఒక మంచి భవిష్యత్తుని అందిస్తుందనేటువంటి ఆలోచన కలిగించగలిగాడా? 2014లో ఆంధ్ర రాష్ట్రాన్ని దుర్మార్గంగా విభజించిన తరువాత విభజింపబడిన ఆంధ్ర రాష్ట్రానికి 10 సంవత్సరాల కాలంపాటు ఉమ్మడి రాజధానిగా ఉండే అవకాశం ఉన్న హైదరాబాద్ నగరం కేవలం వారి స్వార్థ ప్రయోజనాల కోసం, వారి స్వార్థ లబ్ధి కోసం, వారి రాజకీయ లబ్ధి కోసం అక్కడ ఓటుకు కోట్లు కేసులో ఒక ఎంఎల్‌సీని గెలిపించుకోడానికి ఆ ఎంఎల్‌సీకి కోట్లు డబ్బు ఇచ్చి అందులో అడ్డంగా దొరికిపోయి ఈరోజు ఇక్కడకు వచ్చి అమరావతిలో వేషం వేసిన పరిస్థితి. అమరావతిని అభివృద్ధి చేస్తానని చెప్పిన పరిస్థితి.

అధ్యక్షా, శివరామకృష్ణన్ కమిటీ ఏమి చెప్పింది. మూడు పంటలు పండే ప్రాంతం, ఈ ప్రాంతానికి సంబంధించి ప్రధానంగా రైతులకు ధాన్యాగారంగా నిలిచే ప్రాంతం అని పదే పదే చెప్పినా ఇక్కడ సాధారణంగా జీవనోపాధి సమస్యలు లేకుండా చేయాలి పర్యావరణ సమస్య రాజధానిలో ఉండకూడదని చెప్పినా వీటన్నింటినీ పక్కనబెట్టారు. ఈరోజు దిగ్భ్రాంతి కలిగించే విషయాలున్నాయి. ఎందుకంటే తుళ్లూరు, తాడేపల్లి, మంగళగిరి మండలాల్లో ముందస్తు సమాచారమిచ్చి, ఆ ముందస్తు సమాచారం ప్రకారం తనకు సంబంధించిన వ్యక్తులతో నేను ఆధారాలతో సహా చూపిస్తాను. తనకు సంబంధించిన వ్యక్తులతో భూములు కొనుగోలు చేయించి ఆ భూములకు సంబంధించి బినామీ పేర్లతోనో, మరొక పేరుతోనో ఎన్ని రకాలుగా ఆరోజు ఆ భూములను కొట్టేయవచ్చో అన్ని విధాలుగా ఆలోచన చేశారు. ఒక విధంగా రాజధానికి సంబంధించిన నగరం ఏదైతే నిర్ణయించామో దానికి సంబంధించిన సరిహద్దులు మార్చేశారు. సిఆర్‌డిఏ ప్రాంతానికి సంబంధించిన సరిహద్దులు మార్చేశారు. లంకలు, పోరంబోకులు, ప్రభుత్వ భూములు ఏవైతే ఉన్నాయో వాటిని కాజేసి లేనటు వంటి వాటిని ఉన్నట్లుగా ఆధారాలు చూపించి వాటికి సంబంధించి ల్యాండ్ పూలింగ్ ఇచ్చినట్లుగా

ఆరోజున్న అధికారులను అధికారంతో భయపెట్టి అక్రమాలు చేయించి ఆ అక్రమాలన్ని సక్రమాలు చేయించుకునే విధంగా ఆలోచన చేశారు.

సా.5.20

ఆ రోజు ల్యాండ్ పూలింగ్ క్రింద చంద్రబాబు నాయుడుగారిని నమ్మి కొంత మంది రైతులు భూములిస్తే ఆ భూములకు సంబంధించి మీరు చేసిన నిర్వాకం ఏమిటి? మీకు సంబంధించిన వ్యక్తులకు మీ పార్టీలో ప్రధానమైన పెద్దలకు మాత్రం మెయిన్ రోడ్లో ఉన్న మంచి విలువ కలిగిన భూములను కేటాయించి, పేద రైతులను వెనక్కు నెట్టి వెనుక కేటాయించి, వాళ్ల విషయంలో ద్రోహం చేసిన వ్యక్తి చంద్రబాబు నాయుడు అవునా కాదా సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. అదేవిధంగా 1977 నాటి ఏపీ అసైన్డ్ ల్యాండ్స్ చట్టం ఏదైతే ఉందో దానిని పూర్తిగా ఉల్లంఘించి, దళితులకు సంబంధించిన భూములను పేదలకు సంబంధించిన భూములను, అసైన్డ్‌దారులకు సంబంధించిన భూములను భయపెట్టి, బ్లాక్‌మెయిల్ చేసి, ప్రలోభపెట్టి తక్కువ ధరలకు ఆ భూములను మీరు తీసేసుకుని, ఆ తర్వాత ల్యాండ్ పూలింగ్‌లో వాటిని సేకరించే విధంగా ప్రభుత్వ ఉత్తర్వులను తీసుకొచ్చి మీరు సాగించిన దోపిడీ వాస్తవమా కాదా వారు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.

అమరావతిలో రాజధాని నిర్మాణం అనేది ప్రారంభంలోనే దాని పునాదులను చంద్రబాబు నాయుడు గారు, అవినీతి, అక్రమాలు, ఆశ్రితపక్షపాతం, వివక్ష, అణచివేత, అన్యాయం, అప్రజాస్వామ్యకమైన విధానాల మీద నుంచి లేపాడు తప్ప మరొకటి కాదనేది నగ్న సత్యమని తెలియజేస్తున్నాను. ఎన్నో సందర్భాల్లో అంతర్జాతీయ కుంభ కోణాలకు తెర తీస్తారు. రాజధానిని ఎక్కడ పెట్టాలని ముందుగా వచ్చిన చంద్రబాబు నాయుడు గారు, పత్రికల్లో ఒక రోజు నూజివీడు అన్నాడు, ఒక రోజు నాగార్జున యూనివర్శిటీ దగ్గర అన్నాడు. ఇలా రకరకాల ప్రచారాలను మీడియా ద్వారా చేశారు. దగ్గర ఉన్న వ్యక్తులందరికీ చెప్పి మిగతా వాళ్లందర్నీ ప్రక్కదారి పట్టించి, తను మాత్రం ఎక్కడ ఉందో చూసి – రాజధాని చుట్టు ఉన్న 29 గ్రామాల్లో, వారికి సంబంధించిన వ్యక్తులు తక్కువ ధరలకు భూములను కొనుగోలు చేసి, ఆ భూములను కొనుగోలు చేసిన తర్వాత రాజధానిని ప్రకటించిన **సిగ్గుమాలిన** చర్య చేసిన ముఖ్యమంత్రిగా వారు చరిత్రలో మిగిలిపోతారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అదే విధంగా ఈరోజు భయంకరమైన వాస్తవాలు బయటకొస్తున్నాయి. ఇన్‌సైడర్ ట్రేడింగ్ – 2014 జూన్ ఒకటి నుంచి 2014 డిసెంబర్ 31 వరకు లెక్కలు తీస్తే అంటే కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన రోజు నుంచి రాజధాని ప్రకటన వచ్చినంతవరకు, మీకున్న అధికారిక సమాచారాన్ని వాడుకుని ముందస్తు సమాచారంతో అక్కడ భూములను కొనుగోలు చేసిన మాట యధార్థమైతే, దాని గురించి ఒకాయన సవాలు విసురుతారు, ఒకాయన నాకు సంబంధం లేదంటారు, ఒకాయన రకరకాలైన కథలు చెబుతారు. ఈ రోజు ఎంత దారుణమైన పరిస్థితి అంటే ప్రజలు వాస్తవాలను తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. ఆ రోజు రాజధాని రావడం ద్వారా మనం నష్టపోయాము, మనం దోపిడీకి

గురయ్యాము. చంద్రబాబు నాయుడి స్వార్థ ప్రయోజనాలు తప్ప ఇక్కడ రాష్ట్ర ప్రయోజనం అన్నది మచ్చుకైనా కనిపించదని రాష్ట్ర ప్రజానీకం తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. ఈరోజు గుంటూరుగానీ, తుళ్లూరుగానీ, అమరావతిగానీ, తాడికొండగానీ, పెదకూరపాడుగానీ, మంగళగిరిగానీ, పెదకాకానిగానీ, తాడేపల్లిగానీ, అదే విధంగా కృష్ణా జిల్లాలో ఇబ్రహీంపట్నం, పెనమాలూరు, విజయవాడ రూరల్, చంద్రపాడు మండలాల్లో గానీ వారు జరిపిన లావాదేవీలు. వారు (తెలుగుదేశంపార్టీ) అధికారంలోకి వచ్చిన రోజు నుంచి రాజధాని ప్రకటనవరకు వారు చేసిన అనేక రకాలైన అన్యాయాలు. ఈరోజు నేను చెబుతున్నాను మీకు (ప్రతిపక్షపార్టీకి) ధైర్యం ఉంటే మీరు సమాధానం చెప్పండి. ఆ రోజు మీరు అధికారంలోకి వచ్చిన తర్వాత, రాజధాని ప్రకటన వరకు మీరు అనేక రకాలైన భూములను ఎక్కడ కొనుగోలు చేశారు? ఎక్కడైనా ఉంటే రియల్ ఎస్టేట్‌కైతే విజయవాడకు మూడు నాలుగు కిలో మీటర్ల దూరంలో కొనుగోలు చేస్తారు లేదా గుంటూరు దగ్గర మూడు నాలుగు కిలో మీటర్ల దూరంలో కొనుగోలు చేస్తారు. ఇక్కడ చూస్తే ఒక బండి వస్తే ఒక బండి ఎదురు రాదు. ఒక బండి వస్తుందంటే దాని వెనకాల మరొక బండి రావాలిగానీ దానిని క్రాస్ చేసి రావడానికి అవకాశం లేని పరిస్థితి. అటువంటి మారుమూల ప్రాంతంలో ఇక్కడ రాజధాని వస్తుందని మీరేమైనా కల గన్నారా? ఏ కల గని ఆరోజు ఈ ప్రాంతంలో రాజధాని వస్తుందని భూములను కొన్నారు? అంటే ఇది తప్పు కాదా, ఇది పొరపాటు కాదా, ఇది మీరు ఈ ప్రాంత రైతులకు చేసిన ద్రోహం కాదా? కొంత మందికి దోచి పెట్టిన మాట వాస్తవం కాదా? వీటి మీద మీరు ఏమి సమాధానం చెబుతారు? మీరు ఏం మాట్లాడగలరు? పాపం చంద్రబాబు నాయుడు గారు ఈ అమరావతి నిర్మాణం కోసం ఏ రోజు కూడా జోలె పట్టలేదు. కానీ ఈ రోజు నా అక్రమ ఆస్తులు తరలిపోతాయి, నేను అక్రమాస్తుల వలన నష్టపోతానని రోడ్డు మీదకొచ్చి జోలెపట్టే పరిస్థితి. కుటుంబ సభ్యులందరూ దాన ధర్మాలు చేసి అమరావతిని నిలబెట్టుకోవాలని ఆలోచనను కలిగించే పరిస్థితి. వీటి వెనుక మీ ఆలోచన, మీ కుట్ర, ఏదో ఒక విధంగా ఈ ప్రభుత్వాన్ని బెదిరించో, బ్లాక్ మెయిల్ చేసో, భయపెట్టో రాజధానిని తరలిపోకుండా చూసి, దాని ద్వారా నేను చేసిన స్కాముల ద్వారా పొందిన భూములను వేరే వాళ్లకు పోకుండా వాటిని నేను అనుభవించాలి. దాని ద్వారా నేను లాభం గడించాలి. నేను నా భావితరాలు, నా కుటుంబాలకు పది తరాలకు సరిపడా దోచిపెట్టాలనే ఆలోచన తప్ప ప్రజల సంక్షేమానికి సంబంధించి ఎక్కడైనా ఆలోచన చేసిన పరిస్థితి కనిపిస్తుందా? ఈరోజు మేము అడుగుతున్నాం. జూన్ 2014 నుంచి డిసెంబర్, 2014 వరకు అంటే ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పటి నుంచి రాజధానిని ప్రకటించినంత వరకు, రాజధాని చుట్టు ప్రక్కల గుంటూరు జిల్లాలో దాదాపు 2279 ఎకరాలు, కృష్ణా జిల్లాలో 1790 ఎకరాలను కొనుగోలు చేయడం జరిగింది. వీటికి సంబంధించి జూన్,2014లో 530 ఎకరాలను కొనుగోలు చేశారు, జూన్ 2014 అంటే మీరు ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత, 2014 జులైలో 685 ఎకరాలను కొనుగోలు చేశారు. ఆగస్టు నెలలో 353 ఎకరాలను కొనుగోలు చేశారు. సెప్టెంబర్‌లో 567 ఎకరాలను కొనుగోలు చేశారు. అక్టోబర్‌లో 564 ఎకరాలను కొనుగోలు చేశారు. నవంబర్ నెలలో 836 ఎకరాలను కొనుగోలు చేశారు. డిసెంబర్ నెలలో 530 ఎకరాలను కొనుగోలు చేశారు. ప్రభుత్వం దగ్గర ఉన్న రికార్డుల ప్రకారం మొత్తం 4069.9

ఎకరాలను మీరు కొనుగోలు చేసి ఇన్‌సైడర్ ట్రేడింగ్ ద్వారా మీరు లబ్ధిపొందిన మాట వాస్తవమా కాదా? అనే దానికి సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. ఈరోజు మేము అడుగుతున్నాము సాక్షాత్తు చంద్రబాబు నాయుడు గారే, ఏ వ్యక్తి అయితే రాజ్యాంగం మీద ప్రమాణం చేశారో, ఏ వ్యక్తి అయితే రాజ్యాంగం ప్రకారం నేను ఎక్కడా అవసరమైన మేరకు తప్ప మిగతా విషయాల్లో పరిపాలనా పరంగా గోప్యంగా ఉంచుతానని చెప్పాడో – రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన వ్యక్తి, ప్రజాస్వామ్య సాంప్రదాయాలను కాపాడాల్సిన వ్యక్తి, ఈరోజు తానే తాడికొండ మండలంలో అంటే కంచే చేను మేసినట్లుగా, తాడికొండ మండలం కంతేరు గ్రామంలో 14.22 ఎకరాల భూమిని హెరిటేజ్ ఫుడ్స్ కోసం మీరు కొనుగోలు చేసిన మాట వాస్తవమా కాదా? దానికి సమాధానం చెప్పండి. ఏమి అవసరం ఉంటే ఈ ప్రాంతానికి సంబంధించి, ఇక్కడ రాజధాని నిర్మాణాన్ని చేపడుతున్నారని హెరిటేజ్ సంస్థ వచ్చి 14.22 సెంట్ల భూమిని ఇక్కడ ఉన్న కంతేరు గ్రామంలో ఏమి అవసరాల కోసం కొనుగోలు చేశారో చెప్పండి. ఆ తర్వాత దీనికి సంబంధించి రింగు రోడ్డు గాని, మాస్టర్ ప్లాన్ నుంచి ఈ భూములను మినహాయించడమనేది అధికార దుర్వినియోగమా కాదా? నేను కొనలేదనో – లేదా ఈ భూములకు సంబంధించి మినహాయింపు ఇచ్చిన మాట వాస్తవం కాదనో చంద్రబాబు నాయుడు గార్ని ఈరోజు చెప్పమనండి, చెప్పలేని పరిస్థితి చంద్రబాబు నాయుడు గారిది.

అదే విధంగా ఈరోజు ఇంకొక మాట చెబుతున్నాము. వారి స్వప్రయోజనాల కోసం ఈ విధంగా ఇన్నర్ రింగ్ రోడ్డుకు సంబంధించిన అలైన్‌మెంటును తీసి, స్వప్రయోజనాల కోసం వారు చేసిన పనిలో – ఈ రోజు ప్రొద్దున చెప్పాము ఇప్పుడు రికార్డెడ్‌గా చెబుతున్నాము. గతంలో ఎమ్మెల్సీగా పని చేసి, ఈ రోజు ఎమ్మెల్యేగా ఉన్న పయ్యావుల కేశవ్‌గారు అనంతపురం జిల్లా ఉరవకొండ నుంచి వచ్చి ఇక్కడ ఆయన కుమారుడు పయ్యావుల విక్రమ సింహ పేరు మీద, పయ్యావుల హారిక పేరు మీద, పయ్యావుల శ్రీనివాసులు పేరు మీద రాజధాని ప్రకటనకు ముందు భూములను కొన్న మాట వాస్తవమా కాదా? దానిని తేల్చి చెప్పండి. అదే విధంగా ఈ ప్రాంతంతో సంబంధం లేకుండా ఎక్కడైతే ఎమ్మెల్సీని గెలిపించడానికి పోయి చంద్రబాబు నాయుడు గారు ఓటుకు కోట్లు కేసులో ఇరుక్కున్న ఎమ్మెల్సే ఎవరైతే ఉన్నారో – ఓడిపోయాడు కాబట్టి, నష్టపోయాడని ఆయనకు ఆ నష్టపరిహారాన్ని కల్పించడం కోసం – వేమి నరేందర్‌రెడ్డిని పోటీ చేయించాను ఓడిపోయాడు కాబట్టి ఆయనకు ఉపశమనం కల్పించాలంటే, రాజధాని దగ్గర భూములను కొనుగోలు చేపిస్తే సరిపోతుందని, ఆయనకు ఆర్థికంగా ఆ లోటు భర్తీ చేసినట్లు అవుతుందని, వేమి నరేందర్‌రెడ్డిని తీసుకొచ్చి వాళ్ల పిల్లలు ఐశ్వర్యారెడ్డి, కీర్తన పేర్ల మీద భూములు కొనిపిస్తారా? ఈ విధంగా అందరూ కలిసి దాదాపు 17.3 ఎకరాల భూములను పయ్యావుల కేశవ్ గారు వారి కుటుంబ సభ్యుల పేరుతో ఇక్కడ కొన్న మాట వాస్తవమా కాదా? ఏ అవసరాలు ఉండి కొన్నారో చెప్పమంటున్నాం? రియల్ ఎస్టేట్ వ్యాపారానికి కొన్నారా, వ్యవసాయానికి కొన్నారా లేక ఏమి అవసరం ఉంటే ఈ రోజు మీరు భూములు కొనాల్సిన పరిస్థితి వచ్చింది. పల్లె రఘునాథరెడ్డి గారి కుమారుడు పల్లె వెంకట కృష్ణారెడ్డి పేరు మీద నేరుగా 7 ఎకరాల 56 సెంట్ల పొలం కొన్నారు. ఏమి

అవసరం ఉండి కొన్నారండి ఇక్కడ? పల్లె రఘునాథరెడ్డి గారు ఉండేది అనంతపురంలో, ఇక్కడ ఉన్న రాజధాని గురించి చంద్రబాబు నాయుడు గారు ఏమి చెప్పకపోతే పుట్టపర్తిలో ఉన్న పల్లె రఘునాథరెడ్డిగారికి ఇక్కడ అమరావతి చుట్టు ప్రక్కల 7 ఎకరాల 56 సెంట్ల భూమిని కొనాల్సిన అవసరం ఏమొచ్చిందో చెప్పమనండి, మేము కూడా నేర్చుకుంటాం. ఎందుకంటే మీరు బ్రహ్మాండంగా రెండు లక్షల నుంచి రెండు లక్షల కోట్లకు ఎగబాకిన వ్యక్తి. ఎన్నో రకాలుగా చెప్పగలిగిన వ్యక్తి. అదేదో మామూలుగా కొంత మందికే చెప్పారు, దేనికి కొన్నారో చెప్పమంటే దానికి సమాధానం చెప్పలేని పరిస్థితి.

సా. 5.30

ఇది రాజధాని కోసం, రాజధాని ప్రకటన రాకముందు మీరిరువురు భూములు కొన్నటువంటి పరిస్థితి కాదా? అదే విధంగా మీ పార్టీకి సంబంధించినటువంటి మాజీ ఎమ్మెల్యే, ఆనాటి ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ గారు ఎక. **68.60** సెంట్ల భూమిని ఆయన పేరు మీద, ఆయనకున్నటువంటి అభినందన హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్ పేరు మీద కొనడం జరిగింది. ఎక. **68.60** సెంట్ల భూమికి సంబంధించి రాజధాని ప్రాంతంలో భూములు కొనుగోలు చేశారు. అదే విధంగా గతంలో లంకా దినకర్ గారు టీవీ పెడితే చాలు వచ్చి మాట్లాడుతుంటాడు, నీతి నిజాయితీల గురించి చెబుతుండేవాడు, ఈరోజున బి.జె.పి. లో చేరాడు, ఆయనకు సంబంధించి రాజధాని పరిధిలో భూముల కొనుగోళ్లు జరిగినాయి. మీ అధికార ప్రతినిధి, తెలుగుదేశం పార్టీకి ఢిల్లీలో అధికార ప్రతినిధిగా వ్యవహరిస్తున్నటువంటి కంభంపాటి రామ్మోహన్ రావు గారు ఆయన కుమార్తె కంభంపాటి స్వాతి పేరుతో ఈ రాజధాని దగ్గర ప్రకటన రాకముందు భూములు కొన్నాడు. అదే విధంగా పరిటాల సునీత గారు, ఇక్కడ సంబంధంలేదు, వారిది అనంతపురం జిల్లా, రాప్తాడు నియోజకవర్గం, అక్కడ నుంచి వచ్చి కుమారుడు పరిటాల శ్రీరామ్ పేరు మీద అల్లుడైనటువంటి వడ్లమూడి శ్రీహర్ష పేరు మీద, కుటుంబ సభ్యులు నడుపుతున్నటువంటి ఆర్ ఆర్ ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ పేరు మీద ఈరోజున తక్కువ ధరకు భూములు కొనుగోలు చేసినటువంటి మాట వాస్తవమా, కాదా, చెప్పండి. ఒకపక్క మీ పార్టీకి సంబంధించిన మంత్రులు, మీ పార్టీలో ఉన్నటువంటి శాసనసభ్యులు, మీ పార్టీకి సంబంధించినటువంటి నాయకులు ఏ విధంగా రాజధాని ప్రకటనకు ముందు ఇక్కడ రాజధాని వస్తుందనే ఉద్దేశంతో భూములు కొన్నారో, దానికి సంబంధించినటువంటి ఆ సూత్రం ఏంటో, దాని వెనుక ఉన్న అర్థమేంటో ఒకసారి మీరు చెబితే మేము తెలుసుకుంటాం. చెప్పండి. మీరు ఇక్కడకు వచ్చి సవాళ్లు, ప్రతిసవాళ్లు విసరడం కాదు కావల్సింది. ఒక్కొక్కాయన వచ్చి సవాళ్లు విసురుతున్నారు. న్యాయం ఉంటే చెప్పండి. ఇవన్నీ వాస్తవాలా, కాదా? దీనికి సమాధానం చెప్పండి, దీనికి సవాళ్లు విసరమనండి. ఎందుకు మీరు మాట్లాడలేకపోతున్నారు? డైరెక్టుగా ఉన్న దాని మీద మాట్లాడరు, బినామీ పేరు మీద ఉన్న వాటి మీద మాత్రం సవాళ్లు విసురుతున్నారు. నేను సభాపతి గారికి చెబుతున్నాను. ఒక్కరిని కూడా విడిచిపెట్టొద్దండి. సభాపతి గారు ఇప్పుడే ఒక మాట చెప్పారు. పూర్తి స్థాయి విచారణ జరగాల్సిందే, ఏ ఒక్కరిని కూడా విడిచిపెట్టే ప్రసక్తే ఉండకూడదని సభాపతి గారికి

మనవి చేస్తున్నాను. ఎందుకంటే మరోసారి జరగకూడనటువంటి పని ఇది. చేయకూడనటువంటి పని ఇది. ప్రజాస్వామ్య ముసుగులో, అధికార ముసుగులో ఇంత దోపిడి జరిగిందంటే ఇంతకన్నా దౌర్భాగ్యమైన పరిస్థితి మరొకటి ఉండదు. అదే విధంగా టి.డి.పి. నాయకులు, గతంలో ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు గారు, ఆయన అల్లుడు కడప జిల్లా వాస్తవ్యులు పుట్టా మహేష్ యాదవ్ గారు రాజధాని ప్రకటనకు ముందు ఈ ప్రాంతంలో 7.00 ఎకరాల భూమి కొనుగోలు చేశారు. మాజీ స్పీకర్, ఈరోజు లేకపోవచ్చు కానీ డా. కోడెల శివప్రసాద రావు గారు ఎక. 17.31 సెంట్ల భూమి కొనుగోలు చేశారు. అలాగే ప్రత్తిపాటి పుల్లారావు గారు 38.00 ఎకరాల భూమి కొనుగోలు చేశారు. వారందరూ కలిసి ఆరోజున ఉన్నటువంటి అగ్రిగోల్డ్ ఆస్తులు, వాటితో పాటు ఎక. 38.84 సెంట్ల భూమి ఆయన బినామీ అయినటువంటి గుమ్మడి సురేష్ పేరు మీద కొనుగోలు చేశారు. అదే విధంగా ఈ చెప్పబడిన గుమ్మడి సురేష్ ఎవరంటే లోకేశ్ బాబు గారికి బినామీ ఎవరంటే గుమ్మడి సురేష్ అని ఎవరిని అడిగినా చెబుతారు. అదే విధంగా అప్పుడు టి.డి.పి. ఎమ్మెల్యేగా ఉన్నటువంటి ధూళిపాళ్ల నరేంద్ర చౌదరి గారు ఆయన కుమార్తె ధూళిపాళ్ల వీర వైష్ణవి పేరుతో ఎక. 13.05 సెంట్ల భూమి కొనుగోలు చేశారు. అంటే ఆయన పేరుతో, ఆయన బినామీ అయినటువంటి దేవరపు పుల్లయ్య గారి పేరుతో భూమి కొనుగోలు చేయడం జరిగింది. మా జిల్లాకు సంబంధించిన నారాయణ గారు అప్పుడు మునిసిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగా పనిచేశారు. వారితో పాటు ఆయన దగ్గర పనిచేసే అటెండర్లు, క్లర్క్‌లు, కారు డ్రైవర్లు ఆవుల మునిశంకర్, రాపూరు సాంబశివరావు, పొట్టూరు ప్రమీల, కోతపు అనీల్ కుమార్ పేరు మీద ఎక. 55.27 సెంట్ల భూమి కొనుగోలు చేశారు.

అధ్యక్షా, ఏ వ్యక్తైతే సిఆర్డీఏకు, గతంలో వేసినటువంటి కమిటీకి చైర్మన్‌గానో, సభ్యుడిగానో వ్యవహరించాడో, ఏ వ్యక్తికైతే వారు బాధ్యతలు అప్పజెప్పారో ఆ వ్యక్తి వారు చెప్పినట్టు బాధ్యతలు నిర్వర్తించారో, లేదో తెలియదు గానీ తన సొంత పనులు చక్కబెట్టుకోవడానికి ఈరోజు దాదాపుగా అక్కడున్నటువంటి దాంట్లో ఎక. 55.27 సెంట్ల భూమి కొనుగోలు చేశాడు. అదే విధంగా వినుకొండ నియోజకవర్గానికి సంబంధించి ఆరోజున ఎమ్మెల్యేగా ఉన్నటువంటి జి.వి.ఆంజనేయులు గారు తుళ్లూరు, అమరావతి మండలాల్లో గోనుగుంట్ల లక్ష్మీ సౌజన్య, గోనుగుంట్ల సత్యనారాయణ పేర్ల మీద ఎక. 37.84 సెంట్ల భూమి కొనుగోలు చేశారు. అప్పటి రాష్ట్ర ఐ.టి. సలహాదారుగా ఉన్నటువంటి వేమూరి హరికృష్ణ ప్రసాద్ ఆయన సోదరుడు వేమూరి రవికుమార్ పేరు మీద తుళ్లూరు, అమరావతి, తాడికొండ మండలాల్లో ఎక. 25.68 సెంట్ల భూమి కొనుగోలు చేశారు. ఆయన భార్య వేమూరి లక్ష్మీ గారి పేరుతో సెవెన్‌హిల్స్ లాజిస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ పేరు మీద దాదాపుగా మొత్తం ఎక. 62.77 సెంట్ల భూమి కొనుగోలు చేశారు. వేమూరి రవికుమార్ గారు ఎవరంటే నారా లోకేశ్ బాబు గారికి అత్యంత సన్నిహితుడు. ఎంత దారుణంగా వ్యవహారం, వారి దోపిడీ జరిగిందంటే చెప్పనలవికాదు.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి(SRI GORANTLA BUTCHAIAH CHOWDARY) (రాజమండ్రి గ్రామీణం): మీకు కావాలంటే విచారణ జరిపించండి. ఛాలెంజ్ చేస్తున్నాను.

శ్రీ కాకాణి గోవర్థన్ రెడ్డి(SRI KAKANI GOVARDHAN REDDY): వస్తున్నా, అన్నీ చెబుతాను. మీ ఛాలెంజ్‌లు నా దగ్గర పనికి రావు కానీ మీరు ఎందుకు తొందర పడుతున్నారు, తొందరపడవద్దు. కాసేపు ఉండండి. అన్నీ చెబుతాను.

అధ్యక్షా, 800 మంది తెల్ల రేషన్ కార్డుదారులైన బినామీ పేర్ల మీద భూమి కొనుగోలు చేశారు. వాళ్లు చేసిన పనికి ప్రతి ఒక్కరిలో కూడా రక్తం మరిగిపోతోంది. *** తో తలదించుకోవాల్సిన పరిస్థితి దాపురించింది. భూములు కొనుక్కోమని వత్తిడి తెచ్చిన కారణంగా కొంత మంది వాళ్లకు సంబంధించిన వాళ్లు వాళ్ల మాటలు విని భూమి కొనుగోలు చేశారు. కొనుక్కుని నష్టపోయిన వాళ్లలో కొంత మంది వాళ్లకు సంబంధించిన వాళ్లు కూడా ఉన్నారు. ఆ విషయం వాళ్లు గుర్తుపెట్టుకోవాలి.భూమి కొనుగోలు చేయమనే మాట ఆనాడు ప్రతిపక్షనాయకుడు అందరికీ చెప్పలేదు. పాపం కొంత మందికే చెప్పారు. రాష్ట్రం మొత్తం మీద 800 మంది తెల్ల రేషన్ కార్డు హోల్డర్ల పేరు మీద రాజధాని ప్రాంతంలో భూములు కొనుగోలు చేసినట్టుగా రికార్డులు చెబుతున్నాయి. ఒకరు కాదు, ఇద్దరు కాదు, ఎనిమిది వందల మంది పేరు మీద భూమి కొనుగోలు చేసినట్టుగా లెక్కలున్నాయి. అదే విధంగా తెలంగాణ ప్రాంతానికి సంబంధించిన 60 మంది తెల్ల రేషన్ కార్డుదారుల పేరు మీద భూమి కొనుగోలు చేశారు. అంటే, వీళ్లందరూ బినామీలే.

అధ్యక్షా, నేను అనేదేమిటంటే, వాళ్లందరూ కలిసి ఏదో రకరకాలుగా చెబుతున్నారు. మేం ఛాలెంజ్ వేస్తాం, ఛాలెంజ్ చేస్తే ఎవరూ పట్టించుకోరులే అనే భావన, ఆలోచన వాళ్లలో ఉంది. కానీ ఎందుకు చెబుతున్నానంటే భూమి కొనుగోలు వ్యవహారం ఎన్ని రకాలుగా జరగాలో అన్ని రకాలుగా జరిగింది. ఇప్పుడే మాట్లాడినటువంటి వ్యక్తి చెప్పారు. ఏమని చెప్పాడంటే చంద్రబాబు నాయుడు గారికి సమీప బంధువు రామారావు గారు ఉన్నారు. ఎం.ఎస్.పి. రామారావు కంపెనీ, వి.బి.సి. ఫర్టిలైజర్స్ పేరు మీద చందర్లపేటలో ఎక. 498.30 సెంట్ల భూమి ఆనాడు కేటాయించారని ఈరోజున ఫైనాన్స్ మినిస్టర్ గారు చెప్పడం జరిగింది. దానికి సంబంధించి 2013 లోనే భూమి కొనుగోలు చేశారు, ఆ తరవాత మళ్లీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత మరి కొంత భూమి కేటాయించిందని చెబుతున్నారు. నేను వాళ్లను నేరుగా అడుగుతున్నాను. సమాధానం చెప్పండి. 2013 నాటి జీ.వో. కాపి నా దగ్గర ఉంది. జీ.వో.ఎం.ఎస్. నం. 38, తేది. 10.05.2013 నాడు ప్రభుత్వం జారీ చేసిన జీవోలో ఏమిచెప్పారంటే ఆయనకు వారు ఇందాక చెప్పినట్టుగా భూమేమి అమ్మలేదు. ప్రభుత్వం భూమి కేటాయించలేదు. చంద్రబాబు నాయుడు గారు స్టీఫెన్‌సన్‌తో మాట్లాడినంత ఇంగ్లీషు రాదుగానీ ఏదో కొద్దిగా

*** Expunged as ordered by the Chair

వచ్చినటువంటి ఇంగ్లీషులో నేను జి.వో లోని సారాంశాన్ని చదవి వినిపిస్తాను మీరు వినండి "With regard to land, Andhra Pradesh Industrial Infrastructure Corporation informed that 500 Acres of Government land is available and Revenue Department approval is awaited. Once approval from the Revenue Department is received, allotment will be given to the Company as per the new Land Allotment Policy". ఎక్కడ భూమి కేటాయించారో చెప్పండి? ఇందాక ఆయన భూమి కేటాయించారని చెప్పి వెళ్లిపోయాడు. ఇదే జీ.వో. ఉన్నటువంటి ఇండస్ట్రియల్ ఇన్సెంటివ్స్ ఏవి అనేవి సభ్యులు డా. నిమ్మల రామానాయుడు గారు చెప్పేసి వెళ్లిపోయాడు. Industrial incentives ను extend చేస్తున్నాం, అక్కడ భూమి ఉందని చెప్పారు. వాళ్లు అడిగిందే. 500 ఎకరాల భూమి అక్కడ ఉంది, కేటాయించమని వాళ్లే అడిగారు, ఆ భూమి వస్తే దానికి సంబంధించి ఏ పాలసీ ప్రకారమో కేటాయిస్తామని చెప్పడం జరిగింది. ఇండస్ట్రియల్ ఇన్సెంటివ్స్ అన్ని కంపెనీలకు ఇచ్చే విధంగానే రాయితీల కల్పన విషయంలో జీవో. ఆనాటి ప్రభుత్వం ఇస్తే, దాన్ని ప్రక్కన పెట్టి వాళ్లుచేసినటువంటి నిర్వాకమేమిటి? అదే విధంగా జీ.వో.ఎం.ఎస్. నం. 269, తేది. 15.07.2015 నాటిది. అంటే బాబు గారు రంగంలోకి వచ్చేశారు. ఆయన గారు క్లియర్‌గా జి.వో. ఇచ్చాడు. "Government after careful examination of the matter hereby modify the orders issued " అని జి.వో. సారాంశం ఉంది. అంటే వేరే వాళ్లకు కేటాయించిన భూమిని కూడా రద్దు చేసి APIIC కి భూమి కేటాయించినారు. దానికి సంబంధించి జయంతిపురం గ్రామంలో ఎక. 498.93 సెంట్ల భూమి వి.బి.సి. ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ కంపెనీకి యూరియా ప్లాంట్ ఏర్పాటు నిమిత్తం ఇవ్వడం జరిగిందని, చంద్రబాబు నాయుడు గారే జి.వో.ను ఇష్యూ చేశారు. కానీ వాళ్లేమి చెబుతున్నారంటే అంతకు ముందే జి.వొ. ఇష్యూ అయిందని చెబుతున్నారు. ఆ జి.వొ. ఎక్కడ ఉందో తెచ్చి నాకు చూపించండి. ఆ జి.వో. వచ్చిన తరవాత వాళ్లు ఏమిచేశారనేది నేను చెబుతాను. ఇదిగో సార్, వాళ్లు ఆనాడు చేసిన నిర్వాకాలు ఒక్కొక్కటి చెప్పుకుంటూ పోతే దాదాపుగా సంవత్సరం పాటు కూర్చున్నా సరే ఈ స్కామ్‌ల నుంచి బయటపడే పరిస్థితే ఉండదు. జి.వొ.ఎం.ఎస్. నం. 207, తేది. 22.09.2015 నాటిది. దీంట్లో వాళ్లు ఏమని ఆనాడు చెప్పినారంటే "Villages to be included and excluded from the Andhra Pradesh Capital Region". ఈ జి.వొ. సారాంశం ఇది. అనెగ్జర్‌లోని 17వ ఐటెమ్ క్రింద చెప్పబడింది. జయంతిపురం గ్రామానికి సంబంధించి ఆ గ్రామంలో ఉన్నటువంటి భూమి ఏదైతే ఉందో వెయ్యి ఎకరాల భూమిలో వాళ్లకు కావల్సిన 500 ఎకరాల భూమి కోసం జి.వొ.లో మార్పు చేశారు. ఏవిధంగానంటే "the Mandals, Villages, Towns and Municipalities included in APCRDA area". ఈ జి.వొ. వారి హయంలో వచ్చిందే. ఆరోజు ఇచ్చినటువంటి జి.వొ. కాదిది. వాళ్లు ఇచ్చినటువంటి జి.వో. కాపి ఇది.

సా.5.40

మీరు జీవో ఇచ్చి వారికి ల్యాండ్ అలాట్ చేసి ఆ ల్యాండ్ సీఆర్‌డీఏ పరిధిలోకి వస్తుందని ఆ గ్రామాలు కలిపి మీ ఇష్ట ప్రకారం స్కామ్ చేశారు. ఒకటా రెండా సమాధానం చెప్పండి. రెండు నెలలు లోపే అంటే

15-07-2015 అలాట్‌మెంట్ తేది. 22-07-2015 నాటికి దానిని సీఆర్‌డీఏ పరిధిలోకి తీసుకురావడం. రికార్డులు ఉన్నాయి కావాలంటే చూడండి. మాకు ల్యాండ్ అలాట్ అయిపోయింది దానిలో మాకు సంబంధం లేదంటే, దీనికి ఏమి సమాధానం చెబుతారో చెప్పండి. మీ హయాంలో వచ్చిన జీఓలపై సమాధానం చెప్పండి. ఆయనకు 498.38 ఎకరాలు అప్పనంగా దోచిపెట్టారు. అదేవిధంగా సీఆర్‌డీఏని ఒక ఎత్తుగడ ప్రకారం 7,600 చదరపు కిలో మీటర్ల నుండి 8350 చదరపు కిలోమీటర్ల వరకు పెంచడం జరిగింది. హెరిటేజ్ ఫుడ్స్‌కు ఇచ్చిన భూమి ఇన్నర్ రింగ్ రోడ్డు పక్కనే ఉంది. ఇవన్నీ వస్తే సీఆర్‌డీఏ పరిధిలోకి చేరిపోతాయి.భూములు కొనుగోలు చేయడం ఆ భూములకు సంబంధించిన పేద వాని పొట్ట కొట్టడం, దళితుల పొట్టలు కొట్టడం, వారిని బెదిరించి, బ్లాక్ మెయిల్ చేసి, ప్రలోభపెట్టి తీసుకోవడం అనంతరం మీ ఇష్టానుసారంగా సరిహద్దులు మార్చడం, కావల్సిన భూములు సీఆర్‌డీఏ పరిధిలోకి చేర్చుకోవడం వంటివన్నీ చూస్తుంటే మీ వెనుక ఉన్నటువంటి బాధ, మీరు పడుతున్నటు వంటి బాధ ప్రజాప్రయోజనాల కోసమా, మీ సొంత ప్రయోజనాల కోసమా, అనేటటువంటిది చెప్పకనే తెలుస్తున్న పరిస్థితి అని తెలియజేసుకుంటున్నాను. మురళీ మోహన్ గారు కుంచనపల్లి సమీపంలో 53.29 ఎకరాల భూమి కొన్నారు. వారు కొన్న తరవాత దానికి ఆనుకునే ఇన్నర్ రింగ్ రోడ్డు వచ్చింది. దోపిడీలో కూడా వారికి సంబంధించినటువంటి వారికి ముందుగా ప్లాట్స్. వెనక పేద రైతులకు ప్లాట్స్ వారికి సంబంధించిన వారి భూములకు పక్కనే రింగ్ రోడ్డు. వీటన్నింటితోపాటు చంద్రబాబుకు సన్నిహి తులైన లింగమనేని రమేష్ గారు, వారి భార్య సుమని పేరుతో, స్వర్ణ పేరుతో, ప్రశాంతి పేరుతో, ఎల్.వీ రమేష్ , ఎల్.వి.ఎస్.రాజశేఖర్ పేరుతో లింగమనేని ఎస్టేట్ పేరుతో, లింగమనేని ఎడ్యుకేషనల్ అకాడమి ఫౌండేషన్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో , లింగమనేని ఇన్‌ఫోసిస్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో, హైదరాబాద్ ఎల్‌పీపిఎల్ ప్రాజెక్ట్ లిమిటెడ్ పేరుతో, కువితల ఎస్టేట్స్, లింగమనేని ఆగ్రో ప్రైవేట్ లిమిటెడ్, లౌక్యా హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్, స్వర్నికా ప్రాపర్టీస్ ప్రైవేట్ లిమిటెడ్, వల్లభా ఫీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్, విగ్నేస్ వెంచర్స్ ప్రైవేట్ లిమిటెడ్, వైట్ సిటీ ప్రాజెక్ట్సు ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ ఇవన్నీ కూడా ఒక్కొక్క కంపెనీ చూసుకోవడం ఆ కంపెనీ పేరుతో భూములు కొనుగోలు చేసినట్లుగా చూపించుకోవడం ఆ భూములకు సంబంధించి సరిహద్దులు మార్పులు చేర్పులు చేసుకోవడం. ఎంత దారుణం అంటే కొన్ని భూములు రాజధాని పరిధిలోకి రాగా, మరికొన్ని భూములు రాజధాని పరిధికి కరెక్ట్‌గా పది మీటర్ల దూరంలో ఉన్నాయి. అవి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకోవాలి ల్యాండ్ పూలింగ్‌కు రావు. ఇప్పటికీ చంద్రబాబు నాయుడు గారు లింగమనేని గెస్ట్‌హౌస్‌ను కనిపెట్టుకునే ఉన్నారు. ఎప్పుడో ఒకసారి వారు ఇదే సభలో చెప్పినట్లు నాకు గుర్తుంది. అది అక్రమ కట్టడం దానిని ప్రభుత్వం తీసుకుంటుందని చెప్పారు. కాబట్టి ఇదొక క్విడ్ ప్రోకో ఫిజికల్‌గా లేనటువంటి 158ఎకరాల భూములకు సంబంధించి అక్రమాలు జరిగినట్లుగా విచారణలోఉన్నట్లుగా తెలిసింది. అన్ని కోణాలలో అక్రమాలు జరి గాయి. ఏజీగా పనిచేసిన దొమ్మాలపాటి శ్రీనివాస్ గారు, సుజనాచౌదరి వీరంతా కలిసి ఎన్ని రకాలుగా ఎత్తులు, జిత్తులు చేశారంటే ముందు అగ్రిమెంట్ చేయడం ఆ అగ్రిమెంట్ తరువాత రిజిస్టర్ చేయడం రిజిస్టర్ చేసుకున్న బినామీ వ్యక్తులకు వీళ్ల నిధులు ట్రాన్స్‌ఫర్ చేయడం. ఆ భూములు

చేతులో పెట్టుకునే ఆలోచన ఈ రోజు చేయడం. ఏజీగా పనిచేసిన వ్యక్తి ఇతర వ్యక్తులతో కలసి భూములు అగ్రిమెంట్ చేసుకుని వీరి బ్యాంక్ అకౌంట్ నుండి సొమ్ము ఆ వ్యక్తులకు తరలించి వారిద్వారా రిజిస్టర్ చేయించి తరువాత కొన్ని భూములు వీరిపేరుతో రిజిస్టర్ చేయించుకోవడం జరిగింది. వారిపేరు మీద ఉన్నందున తరవాత వారిపై అనుమానం వచ్చి వారి చుట్టూ రోడ్డు పక్కన ఉన్న భూములతో బ్లాక్ చేయడం. వారికి దారిలేకుండా ఉంటే ఎవరూ కొనరు మాకే దక్కుతాయని చెప్పి అలా చేయడం. ఎన్నో రకాలుగా పొరపాట్లు జరిగాయి. కొంతమంది అయితే పాత స్టాంప్ పేపర్స్‌పై అగ్రిమెంట్స్ చేసుకోవడం రాజధాని ప్రకటనకు ముందే మేము 2011, 2012వ సంవత్సరంలో కొన్నామని చెప్పుకోవడం. ముందస్తు ప్రణాళిక ప్రకారం అగ్రిమెంట్ చేసుకోవడం ఇదొక స్కామ్. అన్ని రకాలుగా మోసం చేశారు. రైతులు నష్టపోయారు, ప్లాట్లు పొందాల్సిన వారు పొందలేకపోయారు. వీరు మాత్రం వీరికి అనుకూలమైన ప్రాంతంలో అనుకూలంగా ఉండే భూములు తీసుకున్నారు. దళితులు, నిరుపేదలు మోసపోయారు, ఇబ్బందులు పడ్డారు. అధికారపార్టీ ఆగడాలకు వీరంతా బలైపోయారు. అసైన్డ్ భూములు కలిగిన మీకు మంచి ప్లాట్స్ రావు అంటూ ఉద్దేశపూర్వకంగా ప్రచారం చేసి ఆ భూములు కొట్టేశారు. భూసమీకరణలో భూములు తీసుకునేందుకు ప్రభుత్వ ఉత్తర్వులు ఇవ్వడం, సబ్ రిజిస్ట్రార్ దగ్గరకు వెళ్లి వత్తిడి చేయడం ద్వారా లబ్ధి పొందారు. ల్యాండ్ పూలింగ్‌కు ఇచ్చిన అసైన్డ్ భూములు ఇచ్చినవారు చంద్రబాబు నాయుడు సన్నిహితులా కాదా చూడండి. పేద, దళితులకు అసైన్డ్ భూములు కొట్టేశారు. వీరంతా చంద్రబాబు నాయడు గారు అండ్ కో.. అంటే హితులు, సన్నిహితులు, శ్రేయోభిలాషులు, బంధువులు అందరనూ ఒక కూటమిగా ఏర్పాటు చేసుకున్నారు. కొల్లి శివరామ్ అను వారు నారా లోకేశ్ గారి సన్నిహితులు ఆయన 47.39 ఎకరాలు కొన్నారు. వారి సన్నిహితుడు గుమ్మడి సురేష్ 42.92 ఎకరాలు కొన్నారు, ఆయన దగ్గర ఉండే మరో వ్యక్తి బులుసు శ్రీనివాస్ 14.07 ఎకరాలు కొన్నారు. ఈ మూడు కూడా అతి తక్కువ ధరలకు కారు చౌకగా అసైన్ దారుల దగ్గర తీసుకున్నారు. నారా లోకేశ్ అనే వ్యక్తి సన్నిహితుల ద్వారా రంగ ప్రవేశం చేసి గతంలో కొనుగోలు చేసిన భూములు సరిపోక అసైన్డ్ భూములు కూడా లాక్కున్నారు. అసైన్డ్ దారుల నుండి భూములు లాక్కొని ఏమి బాగుపడుతారో సమాధానం చెప్పండి.

సా. 5.50

ఈరోజు దీనిమీద సుదీర్ఘంగా చర్చ జరిగింది. మేము చెప్పిన ప్రతి ఒక్కటీ కూడా, ఇదేదో చిన్న అంశం గానో, లేకపోతే పొరపాటుగానో కాదు. ఇది తీవ్రమైన నేరంగా పరిగణించాల్సిన పరిస్థితి. ఎందుకంటే ఒకపక్క ఆయాచిత లబ్ధి చేకూర్చడం, బలహీనమైనవాళ్లు, పేదలు, దళితుల మీద దాడులు చేసి వాళ్ల భూముల్ని లాక్కోవడం, ఇవన్నీ కూడా సరైన పద్ధతి కాదు. ఈరోజు నేను అడుగుతున్నాను. మీరు చేసిన దాంట్లో ఎంత లెవల్లో ఈరోజు స్కామ్‌లు జరిగాయి? ఇదంతా ప్రజల కోసం అని ఈరోజు మీరు అంటున్నారు. ఈరోజు మీరు ప్రజల కోసం చేశారా? ప్రజల్ని దీనిలో పావులుగా వాడుకునే ప్రయత్నంలో భాగమా సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. పాపం ఈరోజు ఇక్కడి సమావేశంలోనే

పోలీసులను పెట్టుకుని ఇక్కడికి రావలసి వచ్చిందీ అని ఒకాయన చెప్పారు. నిజంగా ఒక శాసనసభ్యునిగా నేను సిగ్గుపడుతున్నాను. వారు చేసేటువంటి పని, వారు చేస్తున్న ***, వారు చేస్తున్న దాడులు, వారు చేస్తున్న పరిస్థితి, ఈరోజు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యులు బయటకు వస్తే దాడులు చేయించండి, చితక్కొట్టండి. ఈరోజు పోలీసు బందోబస్తుతో వచ్చామని వారి నోటితో వారు మాట్లాడారే, ఈరోజు మనం ఇక్కడికి పోలీసు బందోబస్తుతో రావడానికి కారకులు ఎవరనేది వారు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది. ఎవరో సమాధానం చెప్పండి.

(ప్రతిపక్ష సభ్యులు మీరే అని అన్నారు)

ఉన్న వ్యవస్థలన్నింటినీ భ్రష్టు పట్టించి, సర్వనాశనం చేసి, వారి స్వార్థ ప్రయోజనాల కోసం... ఈరోజు అధికార వికేంద్రీకరణ జరిగితే అన్ని ప్రాంతాలూ బాగుంటాయని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు ఒక ఆలోచన చేస్తుంటే, దానికి భిన్నంగా ఆలోచన చేస్తూ, అధికార వికేంద్రీకరణ చేస్తే వారికి సంబంధించిన ఆస్తులు నష్టపోతాయని చంద్రబాబునాయుడుగారు, చంద్రబాబునాయుడుగారితో ఉన్న రాజకీయ పార్టీలు, తెలుగుదేశం పార్టీకి సంబంధించిన వ్యక్తులు అందరూ కలిసి, ఈరోజు కనీసం సభా నాయకుడు ఇక్కడికి రావాలన్నా, సభాపతి ఇక్కడికి రావాలన్నా, ప్రజలు గెలిపించిన శాసనసభ్యులు ఇక్కడికి రావాలన్నా వారు దౌర్జన్యాలకు, దాడులకు దిగి హింసలు ప్రేరేపించే విధంగా ఈరోజు వారు ప్రయత్నం చేస్తే పోలీసుల మధ్య రాకపోతే ఎవరి మధ్య రావలసిన పరిస్థితి? ఈరోజు వారు చేస్తున్న నిర్వాకానికి శాసనసభ్యునిగా ***తో తలదించుకోవలసిన పరిస్థితి అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, నేను ఒకటే విషయం చెబుతున్నాను. చంద్రబాబునాయుడుగారిని చూస్తే నాకు ఒకటే గుర్తుకు వస్తోంది. గతంలో చాలామంది మునులు, పెద్దపెద్దవాళ్లు తపస్సు చేసి ఒక్కొక్క వరం పొందిన సందర్భాలు ఉన్నాయి. మృత్యువును జయించాలనో, శత్రువులను జయించాలనో, మరొక రకంగా అయితే నాకు చంద్రబాబునాయుడుగారిని చూస్తే ఒకటే అనిపిస్తోంది. చంద్రబాబునాయుడుగారు ఘోరమైన తపస్సు చేసి ఒకే వరం పొందినట్టుగా ఉన్నారు. అసహ్యాన్ని జయించడం. ఎందుకంటే చంద్రబాబునాయుడుగారు అసహ్యాన్ని జయించినట్లుగా మరొకదానిని పట్టించుకున్న పరిస్థితే ఉండదు. ఏదైనా చెప్పగలడు ఏదైనా మాట్లాడగలడు. ఈరోజు ఒకటి చెప్పగలడు రేపు ఒకటి మార్చగలడు. ఏదైనా మార్చగల వ్యక్తి ఎవరన్నా ఉన్నారా అంటే చంద్రబాబునాయుడుగారి లాంటి వ్యక్తే. కాబట్టి వీటన్నిటినీ దృష్టిలో పెట్టుకుని ఈరోజు జగన్మోహన్‌రెడ్డిగారు... గతంలో వారు చేసిన వ్యవస్థ ఏంటి అంటే ల్యాండ్ పూలింగ్ కాదు, ల్యాండ్ పుల్లింగ్ – ఫార్మర్స్‌ను పూలింగ్ చేయడం, అంతవరకూ వారు చేశారు. ఈరోజు మేము చెబుతున్నాం. ఇక్కడ "మాది" అనే పద్ధతి కాదు. రాజధాని అనేది "ఇది మనది" అని ఎవరిమైనా చెప్పుకునే పరిస్థితిలో ఉండాలి. మనది అని చెప్పుకునే విధంగా గర్వంగా, రేపు

*** Expunged as ordered by the Chair

భావితరాల బిడ్డలు కూడా ఇది మనది, మనందరికీ సంబంధించిన రాజధానిగా ఉండాలి తప్ప ఇది మాది, మాకు సంబంధించిన రాజధాని అన్న విధంగా ఈరోజు వ్యవహరించడం సరైన పద్ధతి కాదు. కాబట్టి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు అందరికీ ఫలాలు అందాలని, ఈ ప్రాంతంలో శాసనాలు చేసేందుకు శాసననిర్మాణం కోసం ఇక్కడ రాజధాని ఉండాలనే ఆలోచన చేసి అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలనే ఆలోచనతో ఈరోజు ఆయన తీసుకుంటున్న నిర్ణయాల పట్ల ఒక శాసనసభ్యుడిగా గర్వపడుతున్నాను. ఈరోజు గ్రామ స్థాయి నుంచి వికేంద్రీకరణ ప్రారంభమయింది. మండలంలో ఎంతమంది అధికారులున్నారో, గ్రామాల్లో కూడా అంతమంది అధికారులు పనిచేసే ఆ వ్యవస్థను ఈ రాష్ట్రంలో నెలకొల్పిన ఘనత ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారిదే. ఎంతోమంది ఎన్నో ప్రయత్నాలు చేసి ఉండొచ్చు. వారి అనుభవంలో ఎన్నో మాటలు మాట్లాడి ఉండొచ్చు. కానీ, వారి అనుభవం ఈరోజు ఎక్కడా కూడా ఈ ప్రాంతానికి సంబంధించో, లేకపోతే ఈ రాష్ట్రానికి సంబంధించో, ఈ రాష్ట్ర ప్రజల సంక్షేమం గురించో, ఈ రాష్ట్ర ప్రజల అభివృద్ధి గురించో, ఈ రాష్ట్ర ప్రజల సౌభాగ్యం గురించో ఏరోజూ వారు ఆలోచన చేసిన దాఖలాలు లేవు. వారికున్న ఒకే ఒక ఆలోచన అమరావతి పేరుతో దోచుకుందామా, ఇంకోదానిపేరుతో దోచుకుందామా అనేది తప్ప మరొకటి కాదు. కాబట్టి రాజధాని అనేది ఒక పరిపాలనా కేంద్రంగా ఉండాలని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందరికీ కలిగేవిధంగా ఐదు కోట్ల ఆంధ్రుల గురించి మనం ఆలోచన చేయాల్సిన పరిస్థితి ఉంది కాబట్టి ఈరోజు కనిపించే అమరావతి, వారు చెప్పిన అమరావతి, కనిపించని ఎన్నో కుంభకోణాలకు ఈరోజు అడ్డం పడుతున్నారు.

కాబట్టి ఈరోజు దానికి సంబంధించిన మార్పులు జరగాలని ముఖ్యమంత్రిగారు తీసుకున్న నిర్ణయం. ఇప్పుడు ఉన్న ఈ రాజధానిని తరలిస్తామని చెప్పలేదే. ఈ రాజధాని ఉంటుంది, శాసనాలు చేసే రాజధానిగా అమరావతి ఉంటుంది. కార్యనిర్వాహక వ్యవస్థను తీసుకెళ్లి విశాఖపట్టణంలో పెడదాం, అదేవిధంగా కర్నూలుకు సంబంధించి జ్యుడీషియరీ కేపిటల్‌ను పెట్టుకుందాం, మూడు ప్రాంతాలకు అభివృద్ధి విస్తరిస్తుంది, మూడు ప్రాంతాలు సమగ్రంగా అభివృద్ధి చెందుతాయి, మూడు ప్రాంతాలకు సంబంధించి వికేంద్రీకరణ గురించి ఆలోచన చేయకపోతే మరొక హైదరాబాదులాగా మనందరం కట్టుబట్టలతో ఏదో ఒకరోజు ఈ ప్రాంతాన్ని వదిలివెళ్లిపోవాల్సిన దుస్థితి ఏర్పడుతుందని, ముందుచూపుతో అన్ని ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేయాలనే ఆలోచనా లక్ష్యంతో ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ బిల్లుకు పూర్తిస్థాయి మద్దతునిస్తూ ముఖ్యమంత్రిగారు తీసుకున్న మంచి నిర్ణయం ఐదు కోట్లమందిది. చంద్రబాబునాయుడుగారిలాగా కేవలం తనకు సంబంధించిన హితులు, సన్నిహితులు, శ్రేయోభిలాషులు, బంధువులైన వాళ్లకు కాకుండా ఐదు కోట్ల ఆంధ్రరాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం, సంక్షేమం కోసం ముఖ్యమంత్రిగారు తీసుకున్న ఈ నిర్ణయానికి అభినందనలు తెలియజేస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు హృదయపూర్వక ధన్యవాదాలను తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

శ్రీమతి మేకతోటి సుచరిత (SMT.MEKATHOTI SUCHARITHA): ధన్యవాదాలు అధ్యక్షా, ఈరోజు చాలా చారిత్రాత్మకమైన రోజు. ఈరోజు ప్రవేశపెట్టిన ఈ బిల్లుకు నేను గుంటూరు జిల్లా వాసిగా సంపూర్ణ మద్ధతును తెలియజేస్తున్నాను. ఈ బిల్లు ద్వారా శతాబ్ధాల భవిష్యత్తుకు చక్కని పునాది ఏర్పాటు అవుతోన్న ఈరోజు. తన, మన అని తరతమ భేదం లేకుండా అందరూ మనవాళ్లే అనుకుని ఒక చక్కటి నిర్ణయానికి వేదిక అవుతున్న రోజు ఇది. అదేవిధంగా ప్రభుత్వం ఏర్పాటు అయినదగ్గర నుండీ తీసుకున్న సంస్కరణలు, నిర్ణయాలు, అమలుచేస్తున్న విధానం చూస్తుంటే రాజకీయంగా విమర్శించే, విభేదించే వర్గాలు కూడా ఈరోజు ప్రభుత్వాన్ని అంగీకరిస్తూ, ఏమీ మాట్లాడలేని పరిస్థితిలో ఉన్నారు. వర్గం లేకుండా, కులం లేకుండా, పార్టీ చూడకుండా, ప్రాంతాలతో సంబంధం లేకుండా, వివక్ష చూపకుండా ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని ప్రభుత్వం ఆలోచించడం చాలా గొప్ప విషయం. ఇలాంటి నిర్ణయాల్లో ఎలాంటి వివక్షత లేని, పక్షపాతం చూపని విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం జగన్మోహన్‌రెడ్డిగారి నాయకత్వంలో మంచి నిర్ణయాలు తీసుకోవడం జరుగుతోంది. ఏ సమాజం అయినా గట్టిగా నిలబడాలంటే, భవిష్యత్తులో గొప్ప అభివృద్ధి సాధించాలి అనుకుంటే ముందు ప్రాంతీయ అసమానతలు ఉండకూడదు. అన్ని ప్రాంతాలూ అభివృద్ధి సాధించాలి అంటే ముందు అసమానతలు లేని, అనుమానాలు లేని, అభిప్రాయభేదాలు లేని అభివృద్ధి జరగాల్సిన అవసరం ఉంది. అలా జరగాలంటే అన్ని ప్రాంతాల ఆకాంక్షలను, అన్ని ప్రాంతాల ప్రజల అభిప్రాయాలను గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వారి ఆకాంక్షలు, అభిప్రాయాలను ఇలాంటి చట్ట సభలు వేదికగా ప్రతిఫలింపజేసినప్పుడే వారి మనోభావాలను గౌరవించనవాళ్లమవుతాము. ఆ ప్రాంతాల అభివృద్ధికి, ఈ దేవాలయం వేదికగా నిర్ణయాలు తీసుకుంటున్నప్పుడు వారి ఆశలను సజీవంగా ఉంచగలుగుతాము. అప్పుడు మాత్రమే అన్ని ప్రాంతాల సర్వతోముఖాభివృద్ధికి మనం వాస్తవికంగా చూడగలుగుతాము. అది వాస్తవరూపం దాల్చనంతవరకూ ప్రజల్లో అనుమానాలు తలెత్తుతూనే ఉంటాయి. ప్రాంతాల మధ్య తారతమ్యాలు, అభివృద్ధి ఫలాలు అందుకోవడంలో వివక్షాధోరణిలు కొనసాగుతూ ఉంటాయి. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలు వాటిని రూపుమాపాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది. అభివృద్ధి ఫలాలను అందరికీ చేరాల్సిన విధంగా చూడాల్సిన అవసరం మనందరికీ ఉంది. అందుకే సమగ్రమైన అభివృద్ధికి కచ్చితమైన ఒక నమూనా చాలా అవసరం. దానిని అమలుచేయడంలో భాగంగానే ప్రభుత్వం ఇవాళ చారిత్రాత్మకమైన నిర్ణయం దిశగా అడుగులు వేయడం జరుగుతోంది. బహుశా ఇది రాష్ట్ర చరిత్రలోనే కాదు, దేశ చరిత్రలోనే ఒక సరికొత్త విప్లవానికి నాంది పలుకనుంది. అలాంటి గొప్ప నిర్ణయాన్ని అమలుచేస్తున్న జగన్మోహన్‌రెడ్డిగారి నాయకత్వంలో పనిచేయడం నిజంగా మాకు గర్వకారణం. ప్రభుత్వం తీసుకుంటున్న ఈ గొప్ప నిర్ణయం కచ్చితంగా రాష్ట్ర చరిత్రలో ఒక మేలిమలుపు అవుతుందని భావిస్తున్నాము. ఈ సందర్భంగా, ఈ సభ సాక్షిగా జగన్మోహన్‌రెడ్డిగారు చెబుతున్న, అమలుచేస్తున్న సంక్షేమ పథకాలలో కులం చూడం, మతం చూడం, ప్రాంతం చూడం, పార్టీ చూడం, రాజకీయాలు అసలే చేయం అని మా ప్రియతమ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారి మాటలను ఈ సందర్భంగా గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

సా.6.00

అందుకే అభివృద్ధిని అన్ని ప్రాంతాలకు విస్తరించాలని ఈ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఒకటే, రెండు నగరాలను దృష్టిలో ఉంచుకోవడం, అక్కడకు వెళ్లి ప్రజలు బ్రతకడానికి ప్రయత్నాలు చేయడం, గత శతాబ్ద కాలంలో బ్రిటీష్ పాలసీని అనుసరించి నడుస్తున్న విధానాలు. ఈనాడు ప్రపంచవ్యాప్తంగా ఆలోచనలు మారాయి. మంచి టెక్నాలజీ వచ్చింది, ప్రపంచమంతా ఒక ఇల్లులాగా మారిపోయింది. ఎవరు ఎక్కడున్నా మనం రియల్‌టైంలో చూడగలుగుతున్నాం, మాట్లాడగలుగుతున్నాం, ఎలాంటి సమాచారమైనా పంపించగలుగుతున్నాం.

ఈ సందర్భంగా ఒక మాట చెప్పాలి. ఈ ప్రభుత్వం వచ్చిన తరవాత అమలు చేసిన పథకాలను మనం ఒకసారి గమనిస్తే 43 లక్షల మందికి అమ్మఒడి ద్వారా మేలు చేకూరింది. 45 లక్షల నుండి 46 లక్షల మంది రైతు సోదరులకు రైతు భరోసాను అందించాం. అలాగే ఆటో డ్రైవర్లను, మత్స్యకారులను, చేనేత కార్మికులను ఆదుకుంటున్నాం. కేవలం ఏడు నెలల కాలంలో పాలన సంస్కరణల్లో భాగంగా గ్రామ సచివాలయాలను ఏర్పాటుచేసుకుంటూ, వాటికోసం 25 లక్షల మందికి పరీక్షలు నిర్వహిస్తూ, మరొకవైపు వాలంటీర్లను నియమించుకుంటూ, ఇంకోవైపు పథకాల లబ్ధిదారులను ఎంపికచేసే పనులు ఏకకాలంలో జరగడమన్నది చారిత్రాత్మకమైన ఘటనలు.

మనం టెక్నాలజీని వాడుకుంటున్నాం, అంతకుమించి ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో నాయకులు, అధికారులు పనిచేస్తున్నారు. ప్రజలు ఎవరి దగ్గరకు వెళ్లకుండా తమ ఇంట్లోనే కూర్చుని దరఖాస్తు చేసుకొని వాలంటీరు స్వయంగా ఇంటికి వచ్చి దరఖాస్తులు ఇచ్చి పథకాలు డోర్ డెలివరీ చేయడం ద్వారా లబ్ధిచేకూర్చడమన్నది ఈ ప్రభుత్వానికే సాధ్యపడింది. సేవలన్నింటినీ ప్రజల గడపకు తీసుకురావడం అన్నది చాలా గొప్ప విషయం. వారికి అధికారులతో, ప్రజాప్రతినిధులతో, ఎమ్మెల్యేలతో పనిలేదు, ఎటువంటి రెకమెండేషన్ అవసరం లేదు. అర్హత ఉంటే చాలు ప్రతి లబ్ధిదారుడికి అన్ని సంక్షేమ ఫలాలు అందుతున్నాయి. మంచి చేయాలనే తపన ఉంటే చాలు. ఇలాంటి కార్యక్రమాలు అమలు జరుగుతున్నప్పుడు, పారదర్శకంగా ప్రభుత్వం నడుస్తున్నప్పుడు, ఎవరికైనా అన్యాయం జరుగుతుందనే మాట ఒకసారి ఆలోచించాలి.

మా ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం. రైతులకు, రైతు కూలీలకు కష్టం, నష్టం జరగకుండా గతంలో పది సంవత్సరాలు ఇస్తామన్న యాన్యుటీని పదిహేను సంవత్సరాలు రైతులు అడగకుండా పెంచిన ఘనత మా ముఖ్యమంత్రి గారికే దక్కుతుంది. 21,000 మంది రైతు కూలీల్లో దళితులు, బడుగు బలహీనవర్గాలు ఉన్నారు. వారికి ఇప్పటివరకు రూ.2,500 పది సంవత్సరాల వరకు ఇస్తామన్నారు. కానీ ఎవరూ అడగకుండా దాన్ని మరో ఐదు సంవత్సరాలకు పెంచి పదిహేను సంవత్సరాల వరకు ఇవ్వాలనే మంచి నిర్ణయం చేసిన గౌరవ ముఖ్యమంత్రి గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

రాష్ట్ర సమగ్రాభివృద్ధి మా ప్రభుత్వ అజెండా. దానికి మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. ప్రతి జిల్లాను సమగ్రంగా అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నాం. గుంటూరు జిల్లా పల్నాడు, ప్రత్తిపాడు ప్రాంతాల్లో కనీసం తాగునీరు, సాగునీరు అందని పరిస్థితులున్నాయి. మా ప్రాంత ప్రజల చిరకాల వాంఛ, దశాబ్దాల నుంచి నెరవేర్చని కోరిక ఏదైతే ఉందో గుంటూరు ఛానల్‌ను ముఖ్యమంత్రి గారు ఇచ్చారు. పల్నాడు ప్రాంతానికి కావలసిన తాగునీరు, సాగునీరు అందించే క్రమంలో, బొల్లాపల్లి రిజర్వాయర్, వరికపుడిసెల ఎత్తిపోతల ప్రాజెక్ట్‌ను అందించి అన్ని ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి పాటుపడుతున్నారు. వాటర్ గ్రిడ్ ద్వారా తాగునీటి కోసం రూ.2,655 కోట్లు కేటాయించిన ఘనత మా గౌరవ ముఖ్యమంత్రి గారికి చెందుతుంది.

ఈవిధంగా ప్రాంతాల వారీగా అభివృద్ధి కోరుకుంటున్నారే తప్ప అమరావతి మాత్రమే రాజధానిగా ఉండాలని మా ప్రాంత ప్రజలు కోరుకోవడం లేదు. అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలి, అన్ని ప్రాంతాలు సమగ్రాభివృద్ధి చెందితేనే భవిష్యత్‌లో ప్రాంతీయ అసమానతలు తలెత్తకుండా ఉంటాయనే ఉద్దేశంతో చక్కని నిర్ణయం తీసుకున్న గౌరవ ముఖ్యమంత్రి గారికి మా ప్రాంత ప్రజలందరి తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ పయ్యావుల కేశవ్ (SRI PAYYAVULA KESHAV)(ఉరవకొండ): థ్యాంక్యూ సార్. ఆర్థికమంత్రి గారు ఉదయం మాట్లాడుతూ రాజధాని ఇక్కడ పెట్టబోతున్నామని చంద్రబాబు నాయుడు గారు నాకు చెవిలో చెప్పారు, అర్జెంట్‌గా పరిగెత్తుకొని వచ్చి ఇక్కడ (అమరావతి) భూములు కొన్నామని అన్నారు. నాతోపాటు మా తెలుగుదేశం పార్టీ హితులు, సన్నిహితులు, మిత్రులు, శ్రేయోభిలాషులు అంటూ సభ్యులు గోవర్థన్ రెడ్డి గారి వరకు అందరూ లిస్ట్ చెప్పారు. దాదాపు 800 మంది బినామీలు ఉన్నారని చెప్పారు.

మోదీ గారి ప్రభుత్వం వచ్చిన తరవాత బినామీలపై కేంద్ర ప్రభుత్వం కఠినమైన చట్టం తీసుకొచ్చింది. వెంటనే సీజ్ చేసే అధికారం ఇవాళ కేంద్ర ప్రభుత్వానికి ఉంది. బహుశా ఆ కాపీ రాష్ట్ర ప్రభుత్వం వద్ద లేదేమో, ఆ బినామీ యాక్ట్ కాపీని మీద్వారా రాష్ట్రప్రభుత్వానికి పంపుతున్నాను.

(బినామీ యాక్ట్ కాపీని గౌరవ సభాపతి గారికి పంపారు)

సభలోకి ఇప్పుడే ఆర్థికమంత్రి గారు వస్తున్నారు, వారి దృష్టికి తీసుకొస్తున్నాను. అమరావతిలో ఎక్కడైతే బినామీ ప్రాపర్టీలు ఉన్నాయని అనుకుంటున్నారో, మీదగ్గర ఉన్న జాబితాను కేంద్రానికి పంపండి, వాటినన్నింటిని కూడా ఈ కేంద్ర చట్టం ద్వారా ఆ ఆస్తులను కేంద్రానికి అటాచ్ చేసేవిధంగా చేసుకోండి. వీలైతే ఆ డబ్బులను తీసుకొచ్చి రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు, ప్రజలకు ఉపయోగపడే విధంగా చేయాలని మా హితులు, సన్నిహితులు, మిత్రులు, శ్రేయోభిలాషులు ఎవరున్నా సరే వాటిని బినామీ చట్టం కింద సీజ్ చేయమని రాష్ట్రప్రభుత్వాన్ని కోరుతున్నాను.

(తాను మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ గారు గౌరవ సభాపతిని కోరారు)

ఉదయం 11 గంటల నుంచి అధికారపక్ష సభ్యులు చెప్పే విషయాలు మేము వింటున్నాం, మాకు మైక్ ఇపుడే వచ్చింది. (మైక్ కట్ చేయబడింది)

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH): అధ్యక్షా, బినామీ చట్టం ప్రకారం జప్తుచేసుకోండి, దాన్ని క్యాష్ చేయండి, దాన్ని రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు జమచేయండని గౌరవసభ్యులు సలహా ఇచ్చారు. బినామీ యాక్ట్ అంటే అంత సులభంగా ఉంటుందా? డబ్బులు ఒక్కటే కాదు, దానితోపాటు వివిధ చట్టాలు ఉంటాయి.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు అంతరాయం)

చట్టం కచ్చితంగా తన పని తాను చేస్తుంది. అవకాశం ఉన్నప్పుడు మనం వాడుకొని, అన్ని రకాలుగా సొమ్ము చేసుకొని, పట్టుపడినపుడు ఆ సొమ్మును రాష్ట్ర ఖజానాకు ఇవ్వడం అంత సులభంగా ఉండదు. దానితోపాటు చాలా ఉంటాయి, చట్టం తాను చేయాల్సిన పనులు చేస్తుంది.

శ్రీ పయ్యావుల కేశవ్ (SRI PAYYAVULA KESHAV)(ఉరవకొండ): థ్యాంక్యూ మిత్రమా, ఒక మంచి సలహా ఇస్తే, సూచనలు తీసుకోకపోవడం చాలా బాధాకరం. బినామీలు అని మీకు తెలిస్తే నిర్ధాక్ష్యణంగా బినామీలుగా ఎవరున్నా సరే, 800 మంది రేషన్‌కార్డు హోల్డర్లు బినామీలుగా మీరు తేల్చారు కదా, ఆ జాబితాను కేంద్రానికి పంపండి. బినామీ చట్టం కింద ఆ భూములను జప్తు చేయించండి. అప్పుడు మీకు మేము కూడా శభాష్ అని సన్మానం చేస్తాం.

కేవలం అమరావతిని మార్చాలనే ఒక ఆలోచనను అమలు చేయడానికి ఎన్నో రూపాలను ఎంచుకున్నారు. ఒక కుక్కను చంపాలంటే ఆ కుక్క పిచ్చిది, పిచ్చిది అని ప్రచారం చేసి కొట్టి చంపే ప్రయత్నం ఏవిధంగా చేస్తామో అదేవిధంగా ఇవాళ అమరావతిలో అక్రమాలు జరిగాయి, జరిగాయి అనే ప్రయత్నం చేస్తున్నారు.

(అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య స్వల్ప వాగ్వివాదం చోటుచేసుకుంది)

ఎంత ఉలికిపాటు. ఎందుకు ఇంతగా ఉలికిపడుతున్నారు. మా ఆస్తులను జప్తు చేయండని ప్రభుత్వాన్ని కోరితే ఎందుకు ఇంత ఉలికిపాటు.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH): అధ్యక్షా, రెండు మూడు సూటి ప్రశ్నలు అడుగుతాను. 13-10-20104 మంగళగిరి సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్, డాక్యుమెంట్ నంబర్

10960 ఐనవోలు విలేజ్, తుళ్ళూర్ మండలం, సర్వే నంబర్ 48/3 పయ్యావుల విక్రమసింహ గారు ఎకరాలు 2.13 సెంట్లు కొన్నారు.

సా.6.10

పయ్యావుల విక్రమ్ సింహగారు అయినవోలు గ్రామం, తుళ్ళూరు మండలం సర్వే నెంబర్ 49/3 1.96సెంట్లు మంగళగిరి సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో రిజిష్టరు చేసుకున్నారు. వివిధ తేదీల్లో 13.10.2014, 03.11.2014 కొన్నారు. తేది 31.12.2014న రాజధాని ప్రాంతమని నోటిఫై అయ్యింది. ఒకవేళ పయ్యావుల విక్రమ్ సింహగారు గౌరవ సభ్యులకు సంబంధించిన వారైతే అనంతపురంలో ఉండే విక్రమ్ సింహగారు అయినవోలు గ్రామం అమరావతికి దగ్గరగా ఉందని ఇక్కడికి వచ్చి 2.13సెంట్లు,1.96సెంట్లు సర్వే నెం.48/3, 49/3 పక్కపక్క సర్వే నెంబర్లు చూసుకొని విజయవాడ, గుంటూరు, అనంతపురం కాదని వారు కరకట్ట పక్కన ఉన్న అయినవోలు గ్రామంలో ఏవిధంగా కొన్నారనేది మా ప్రశ్న. బినామీ అనేది వేరే. ఇవన్నీ విజయవాడ, గుంటూరు నుంచి లెక్కేస్తే 30కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. మాకు తెలిసి మంగళగిరి దాటి, హైవేలు దాటి లోపలికి వచ్చి, ఆరు నెలల కాల పరిమితిలో ఎవరైనా కొన్నారంటే ఖచ్చితంగా ఇన్‌సైడర్ ట్రేడింగ్ కింద తెలిసే కొన్నారు. ఈ విధంగా మందడంలో, వెంకటాయపాలెంలో, అయినవోలు గ్రామాలలో ఎలా కొన్నారనేది మా ప్రశ్న. ఎక్కడ అనంతపురం? ఎక్కడ అయినవోలు? అయినవోలులో చిన్న చిన్న సర్వే నెంబర్లు చూసుకొని పక్కపక్కనే కొన్నారు. గౌరవ సభ్యులు చెప్పేది వేరేది. బినామీ అంటే తెల్ల రేషన్ కార్డు హోల్డర్ ఉన్న వారి పేర్ల మీద భూములు కొనాలని వారు చెప్పిన సలహా. థ్యాంక్యూ. వారు సలహా ఇవ్వకముందే ఆ ప్రక్రియ మొదలైందని తెలియజేస్తున్నాను.

శ్రీ పయ్యావుల కేశవ్ (SRI PAYYAVULA KESHAV)(ఉరవకొండ): అధ్యక్షా, మంత్రిగారు గత అసెంబ్లీ సమావేశాల్లో కూడా ఈ పేర్లను తీసుకువచ్చారు. ఈరోజు ఉదయం కూడా ఈ పేర్లను తీసుకు వచ్చారు. రెండు నిమిషాలు ఓపిక పట్టి ఉంటే, వారు శ్రమపడవలసిన అవసరం లేకుండా నేనే చెప్పే వాడిని. ఎందుకంటే మంత్రిగారు ఎక్కువ అలజడి పడుతున్నారు. అంత పని లేదు. శాసనసభలో రెండు పెద్ద స్క్రీన్లు పెట్టారు. కొంతసేపటిలో గత శాసనసభలో అప్పటి ముఖ్యమంత్రి ఈ రాజధాని గురించి ఏం మాట్లాడారనేది స్క్రీన్లో చూపించబోతున్నారని మీడియా మిత్రులు చెప్పారు. ఈ రాజధాని ఏర్పాటు నిర్ణయం కేబినెట్లో 01.09.2014 తేదిన తీసుకున్నది. మీరు నిమిష, నిమిషానికి లేచి మాట్లాడితే I can't help. Please have some patience. I am not yielding. Let him have some patience. అసెంబ్లీలో చర్చ జరిగినది తేది 04.09.2014న. రాష్ట్రం మొత్తం పత్రికల్లో వచ్చాయి. ఇన్‌క్లూడింగ్ సాక్షి. ఉండవల్లి నుంచి అమరావతి దాకా రాజధాని ప్రాంతం అని సాక్షి పేపర్‌లో వచ్చింది. I am not quoting anything else. నేను కొనడానికి ముందు తేదీ. మా మిత్రుడు ఫైనాన్స్ మినిస్టర్ చెబుతున్నది. నేను కొన్న తేది 13.10.2014, 03.11.2014 అంటే రాజధాని ప్రకటన

అనంతరం దాదాపు నలభై రోజుల తరవాత. అవును, ఈ రాజధానిలో నాకు ఇల్లు ఉండాలని స్థలం కొన్నాను అని చెబుతున్నాను. 12ఎకరాలలో మీరు కట్టుకోలేదా? ఈ రాష్ట్ర రాజధానిలో ఈ మంత్రిగారు ఇచ్చిన భూ సమీకరణ యాజమాన్య ధృవీకరణ పత్రం. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన భూసమీకరణ యాజమాన్య ధృవీకరణ పత్రంలో నాకు ఉన్నది 4800గజాలు. ఒక్కనిమిషం ఆగండి.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH): ఒక నిమిషం కాకపోతే ఒక గంట ఆగుతాం కాకపోతే సమాచారం కరెక్టుగా లేకపోతే వెంటనే బాధ్యతతో స్పందిస్తున్నాం. సీఆర్‌డిఏ బిల్లు తేది.30.12.2014న ఆమోదం జరిగింది. ఆ బిల్లు ఆమోదం పొందిన తరవాత రాజధాని ప్రాంతంలో ఉన్న గ్రామాలను నోటిఫై చేశారు. అంటే బిల్లు ఆమోదం పొందకుండా వాళ్ళ గ్రామాలను నోటిఫై చేశారా? అంటే వారు తెలిసి మాట్లాడుతున్నారా? తెలియక మాట్లాడుతున్నారా అని అడుగుతున్నాను. సిఆర్‌డిఏ బిల్లు డిసెంబర్ 30తారీఖున ఆమోదం పొందిన తరవాత సెప్టెంబర్‌లో నోటిఫై చేశారు. వారు ఒక పెద్ద అనౌన్స్‌మెంట్ చేశారు. విజయవాడ దగ్గర, గుంటూరు దగ్గర రాజధాని somewhere అని చెప్పారు. సెప్టెంబర్‌లో రాజధాని నూజివీడు దగ్గర, గుంటూరు దగ్గర ఉండబోతుందని ఉద్దేశపూర్వకంగా చెప్పారు. కానీ సిఆర్‌డిఏ డిసెంబర్ 30వ తేదీన చట్టం అయ్యింది. చట్టం అయిన తరవాత నోటిఫై చేసి, అప్పుడు గ్రామాలు నోటిఫై చేశారు. అయితే మొట్టమొదటి నుంచి చెబుతున్నాం. విజయవాడ, గుంటూరు, కంచికచర్ల ఊరి బయట గానీ, నందిగామలో గానీ కొంటారు కానీ మందడం దగ్గర, ఉద్దండరాయపాలెం, వెంకటపాలెం, అయినవోలు అని చెప్పి వెతుకుతూ వస్తారా ? కేవలం 4ఎకరాలలో ఇల్లు కట్టుకునేందుకు అని అంటున్నారు. ఇంకా వారికి చాలా భూమి ఉంది. భూమికి సంబంధించి తేదీలు వేరే ఉన్నాయి అందుకని నేను చెప్పడం లేదు. తేదీలు లేనివి నేను చెబుతున్నాను. వేరే వేరే తేదీలతో పయ్యావుల విక్రమ్ సింహగారి పేరుతో ఎకరా1.04 సెంట్లు, ఎకరా 1.33సెంట్లు, ఎకరా 1.15సెంట్లు, అర ఎకరం 0.44 సెంట్లు ఉన్నాయి. బహుశా ఇన్ని భూములు ఉన్నాయనే విషయం వారికి తెలియదేమో. ఆ తేదీలు మాత్రమే చెప్పాం. ఆ extent దీంట్లో ఇన్‌క్లూడ్ చేయలేదు. మేము ఎన్ని విషయాలు చెప్పినా వారు సమర్థించుకుంటున్నారు. వారి పార్టీకి సంబంధించిన పేపర్‌లో ఒకసారి నూజివీడు, ఒకసారి నాగార్జునా యూనివర్సిటీ అంటారు. ఉదయం గౌరవ సభ్యులు చెప్పారు. ఎంతోమంది అమాయకులు మూడు నాలుగు రూపాయల వడ్డీకి అప్పు తీసుకొని, నూజివీడు దగ్గర భూములు కొని నాశనమయ్యారు. వారు ఇంత అన్యాయం చేసి ఇంకా సమర్థించేందుకు ప్రయత్నం చేస్తున్నారంటే ఆశ్చర్యంగా ఉంది. వైజాగ్‌లో మావోయిస్టులు ఉన్నారని ఇప్పుడు అదే పేపర్‌లో వేస్తారు.

సా.6.20

శ్రీ పయ్యావుల కేశవ్ (SRI PAYYAVULA KESHAV)(ఉరవకొండ): అధ్యక్షా నిమిష నిమిషానికి మంత్రిగారు తన వాదనని బలపరుచుకోవడానికి చేస్తున్న తాపత్రయాన్ని నేను అర్థం

చేసుకోగలను. ఎందుకనంటే అసత్యాల పునాదుల మీద వాదాన్ని నిర్మించినపుడు అడుగడుగునా దానికోసం తాపత్రయపడాల్సిందే. I can understand and I can only pity him. I am not quoting. ఆ రెండు పేపర్లు కాదు. ఇది మన పేపర్ (సాక్షి పేపర్ చూపిస్తూ). 07.10.2014న నేను కొనడానికి ముందు ఉండవల్లి నుంచి అమరావతి దాకా రాజధాని అంటూ కథనంలో చాలా స్పష్టంగా ఏమి రాసి ఉంది? మంత్రుల కమిటీని ఏర్పాటు చేయబోతున్నారు. ఈ గ్రామాలన్నింటినీ తిరిగి రైతుల నుండి భూములు స్వచ్ఛందంగా సేకరించడానికి ప్రభుత్వం ప్రయత్నాలు ప్రారంభించింది అని రాశారు. కేవలం టెక్నికల్‌గా డేట్ ఫిక్స్ అయిన తరవాత నోటిఫై చేశారు. ఈరోజు ముఖ్యమంత్రిగారు అనంతపురం జిల్లాలోని ఉరవకొండలో నేను స్టీల్ ఫ్యాక్టరీ పెట్టబోతున్నాను అని ఏదైనా అనౌన్స్ చేస్తే ఆర్డర్లు సాయంత్రానికి వస్తాయి. ఆరునెలల్లో ఉరవకొండలో అద్భుతాలు జరుగుతాయి కదా. అదే జరిగింది. ఈ రాష్ట్ర రాజధాని ఇక్కడ రాబోతోంది అని కేబినెట్ ప్రకటించింది. రాష్ట్ర అసెంబ్లీ తీర్మానించింది. ప్రతిపక్షనాయకుడు ఏకగ్రీవంగా అంగీకరించాడు. రాష్ట్ర మంత్రుల కమిటీ ఈ గ్రామాలలో తిరగబోతోందని గ్రామాలకు పేర్లు వచ్చాయి. ఆ తరవాత నేను కొంటే తప్పు వచ్చిందా అని నేను అడుగుతున్నాను. దానిని మీరు భూతద్దంలో వేసి చూపించే ప్రయత్నం చేస్తారా అని నేను అడుగుతున్నాను. అంతే తప్ప వేరే కాదు. కొనడానికి, అమ్మడానికి నేను కూడా ఒక రైతులాగా ఈ రాష్ట్రంలో ఈ భూముల కోసం కాకుండా ఈ రాజధానిలో నాకు కూడా ప్లేస్ ఉండాలని నేను నా కొడుకుల పేర్లమీద భూములు కొన్నాను. ఇవి బినామీలు కాదని స్పష్టం చేస్తున్నాను. కాబట్టి మీరు కేవలం వందల, వేల ఎకరాలు కాదు. 29 గ్రామాలలో కొత్త రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి ....(మైకు కట్ చేయబడింది)

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH): గౌరవసభ్యులు అన్నదానికి నేను మొత్తం క్లారిటీ ఇస్తున్నాను. కంగారు ఏమీ లేదు. అధ్యక్షా నాకు అర్థం కానిది ఏమిటంటే వాస్తవాలను డాక్యుమెంట్లు నెంబర్లతోపాటు చెబుతుంటే కంగారు పడుతున్నారు అంటే కంగారు ఎవరు పడుతున్నారు? నేను డాక్యుమెంట్ నెంబరు కూడా చెబుతుంటే. 4.9. Sequence of events 20-07-2014 Government has formed a Committee by name Capital Advisory Committee, vide G.O.Ms.No.133, Dt.20.07.2014, for advising the Government to examine the different aspects of Construction of the Capital City. అంటే ఇంతకుముందు పొద్దున నారాయణ గారి కమిటీ చెప్పాను కదా. అంటే ఇంతకుముందు పెద్ద పెద్ద కమిటీలు శివరామకృష్ణన్ కమిటీ, శ్రీకృష్ణ కమిటీ అలాగే ఇక్కడ మన నారాయణగారి కమిటీ ఇది. అ Dt.01.09.2014, In the Cabinet meeting 1st September 2014. The Government decided to locate the Capital city in a central place of the State around Vijayawada, and go for decentralize development of the State with three mega cities and fourteen Smart cities and go for land pooling system to be worked out by a Cabinet Sub Committee. అంటే అరౌండ్ విజయవాడ. ఇప్పుడు ఉన్న జిల్లా విజయవాడ లేక గుంటూరా నాకు తెలియక అడుగుతున్నాను.

(అధికారపక్షసభ్యులు గుంటూరు అని అనసాగారు)

గుంటూరే కదా. Resolution of the Cabinet of Andhra Pradesh, Dated, 01.09.2014. Subsequently, the Legislative Assembly has resolved in the Assembly to request the Government of India adequate funds for world-class capital city for the newly formed Andhra Pradesh, apart from fulfilling assurances made in the Parliament relating to the Re-organization Act on 04.09.2014. On 24.09.2014, vide G.O.Rt.No.3234, Government have constituted a group of Ministers Committee on land pooling system for the Capital City. Once again this is also Narayana Committee. Dt.08.12.2014, Singapore Government represented by Mr.Iswaran visited India with planners from M/s. Surbana Jurong between INCAP (Infrastructure Corporation of Andhra Pradesh) and IE-Singapore signed. On 30.12.2014 State Government after bifurcation enacted the APCRDA Act, 2014, wherein the need for development of a capital region has been incorporated. Then the next day the Government after enactment of APCRDA Act, 2014 issued G.O.Ms.No.254. MA&UD (M2) Department, wherein the Capital area is declared with the total extent of 122.sq.km in 25 villages of Thullur, Mangalagiri and Tadepalli Mandals of Guntur Districts. జీవో నెం.254 తేదీ 30.12.2014న. మా వాదన మొదటి నుంచి ఏమంటే జూన్‌లో వీళ్ల ప్రభుత్వం ఏర్పాటు చేసుకున్న తరవాత డిసెంబర్30వ తేదీన సిఆర్‌డిఏ చట్టం అయిన తరవాత ఆ మధ్యలో ఉండే ఆరు నెలల్లో ఈ మారుమూల లోపలికి వచ్చి వెంకటాయపాలెం, తుళ్లూరు, మందడంకు వచ్చి భూములు కొన్నారంటే మీకు ఇక్కడ రాజధాని వస్తుందని తెలియకుండా ఏ విధంగా ఇక్కడకు వచ్చారనేది breach of oath of secrecy నా కాదా అనేది మా క్వశ్చన్.

On 01.01.2015 Government notified the land pooling scheme. and then Capital area has been enhanced to 217 ఎప్పుడు అధ్యక్షా ఇది? తేది.09.06.15న మనం మొదటి నుంచి చెబుతున్నది ఏమిటి? ఈ ఆరు నెలల కాల పరిమితిలో వాళ్లకు ఇక్కడ రాజధాని రాబోతోంది అని తెలిసి ఎవరికి చెప్పకుండా చెయ్యకుండా వాళ్ల వాళ్లే కొంతమంది కలిసి భూములను అంతా సేకరించారు. మా కంట పడిన భూములు 4000 చిల్లర ఎకరాలు. ఇంకా ఎక్కువ ఉందనేది మా అనుమానం. కాబట్టే అది ప్రభుత్వానికి ఇచ్చి ఒక్కసారి ఇన్వెస్టిగేషన్ చేయండి అని చెప్పడం జరిగింది. రెండవది 3091 చ.కిమీలు ఏదైతే ఉందో దానిని 2017 చ.కిమీలకు తగ్గించారు. తగ్గించిన దాని ద్వారా వారు లాభపడ్డారని. మూడవది బౌండరీలు మార్చడం ద్వారా లాభపడ్డారని. రింగ్‌రోడ్ అలైన్‌మెంట్ వారు లాభపడడానికి చేసుకున్నారు అని చెబుతున్నాం. సిఆర్‌డిఏ ప్రాంతం 7000వేల చిల్లర ఎకరాల నుంచి 8000 వేల చిల్లర ఎకరాలు చేశారు. దాని ద్వారా వారికి సంబంధించిన రామారావుగారు, వాళ్ల సమీప బంధువులు లాభపడ్డారని. ఎస్సీలు, ఎస్టీలు ఎవరైతే ఉన్నారో వాళ్లందరినీ బెదిరించి వాళ్ల ద్వారా దౌర్జన్యంగా భూములు తీసుకుని శివారు జమీందార్‌లాగా డిక్లేర్ చేసుకుని లాభపడ్డారని. లంక భూములు, పోరంబోకు భూములు, ప్రభుత్వ భూములు ఏవైతే భూములు నోటిఫై చేసి లేవో అవన్నీ కూడా నోటిఫై చేసి ల్యాండ్‌పూలింగ్‌లో పట్టాలు పొందారని, వైట్‌రేషన్‌కార్డ్ హోల్డర్ ఎవరైతే ఉన్నారో వాళ్లు ఎక్కడెక్కడో రాష్ట్రంలో మారుమూల ఉన్నా కూడా డ్రైవర్లు, క్లీనర్లు, క్లర్కులు వాళ్లందరినీ తీసుకువచ్చి

వాళ్ల ద్వారా వారు భూములు కొనుగోలు చేసి తద్వారా ల్యాండ్‌పూలింగ్ చేసుకున్నారని అభియోగం. ఇవన్నీ కూడా ఆధారాలతో పాటు ప్రభుత్వానికి సమర్పించడం జరిగింది. ప్రభుత్వం దానిమీద చట్టపరమైన నిర్ణయం తీసుకుంటుంది. రోజా ఛాలెంజ్, ఛాలెంజ్ అంటే అంత ఛాలెంజ్ అవసరం లేదు. ఇన్ని ఆధారాలు డాక్యుమెంట్ నెంబర్లతోపాటు ఇచ్చిన తరవాత ఇంకేమి ఛాలెంజ్ ఉంటుంది. ప్రభుత్వం తదుపరి చర్య చేస్తుంది. ఛాలెంజ్ ఏమి ఉండదు దాంట్లో.

శ్రీ పయ్యావుల కేశవ్ (SRI PAYYAVULA KESHAV): అధ్యక్షా నా రిక్వెస్ట్ ఏమిటంటే ఇది ఫైనాన్స్ మినిస్టర్‌గారి టైం. పొద్దున 11 గంటల నుంచి సాయంత్రం 6.30 గంటల వరకు మా సభ్యులు కేవలం 35 నిమిషాలు మాట్లాడితే దాదాపు ఏడు గంటలు మాట్లాడి నేను ఏడు నిమిషాలు మాట్లాడక ముందే ఏడు సార్లు ఫైనాన్స్ మినిష్టర్‌గారు లేచారంటే ఎంతో అభద్రతా భావంతో ఉన్నారు. ఈరోజు విశాఖపట్నం రాజధానిగా ముఖ్యమంత్రిగారి శాసనసభలో ప్రకటన దాదాపు జరిగినట్టు కనపడుతోంది. విశాఖపట్నంలో ఈరోజు నుంచి రిజిస్ట్రేషన్లు ఎవరైనా చేసుకుంటే ఈ ప్రభుత్వం ఎప్పుడో తీరిగ్గా మూడు నెలలకో, నాలుగు నెలలకో జీవో ఇస్తే ఆరోజుకి ఇన్‌సైడర్ ట్రేడింగ్ అంటారా, లేదా? శాసనసభ కన్నా విలువైన ఫ్లాట్‌ఫాం ఏముందని నేను అడుగుతున్నాను. తేదీ.01.09.2014న రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకుంది. తేది.04.09.2014న శాసనసభలో సాక్షాత్తు ప్రతిపక్ష నేత కూడా ఒప్పుకున్నారు. ఆయనకు సంబంధించిన పత్రికలలో గ్రామాలతో సహా 7వ తారీఖు వచ్చింది. నేను 13వ తారీఖున కొన్నాను. అంటే 40 రోజుల తరవాత నేను కొన్నాను. ఇది పక్కన పెడదాం కొంతసేపు. నేను చెప్పాల్సింది చెప్పాను ఇంక మిగిలిన అంశాలలోకి పోదలుచుకోలేదు. (మైకు కట్ చేయబడింది)

శ్రీ బొత్స సత్యనారాయణ (SRI BOTCHA SATYANARAYANA): అధ్యక్షా, కేశవ్‌గారి వాదన చూస్తుంటే దొంగ, దొంగ అని అనడం సామెత లాగా ఉంది. ఇంతవరకూ జరుగుతున్న చర్చ ఏమిటంటే ఇన్‌సైడ్‌ట్రేడింగ్ జరిగింది. Breach of oath of secrecy కార్యక్రమం చేశారు. ఆరోజు అధికారంలో చంద్రబాబు ఉన్నారు. చంద్రబాబునాయుడి గారి కేబినెట్ మంత్రులు కానీ, విప్‌లు కానీ, ఇష్యూ తెలిసి ఈ కార్యక్రమం చేశారనేది వాస్తవం. ఈరోజు వైజాగ్ గురించి మాట్లాడుతున్నారు. రేపు ఉదయం అయిన తరవాత బొత్సా సత్యనారాయణ వచ్చి 10ఎకరాలు లేదా 20 ఎకరాలు కొంటే అది తప్పే. ఎందుకంటే భూమి అప్పటికప్పుడు కొనెయ్యము. దానికి 10రోజులు ముందు ఒక కార్యక్రమం జరిగి అగ్రిమెంట్ చేసుకుని, అప్పుడు రిజిస్ట్రేషన్ చేసుకుంటారు. ఎంతో అమాయకంగా ఏమి తెలియనట్టుగా పిచ్చివాళ్లలాగా ఏమి మాటలు ఇవి. వాస్తవాలు ఏమిటని ప్రజానీకం చూస్తున్నారు. ఆయన ఏమి చెబుతున్నారంటే 30రోజుల తరవాత రిజిస్ట్రేషన్ చేసుకున్నాను. ఇళ్లు కట్టుకోవడానికి 4 ఎకరాలు కొనుక్కున్నాను. ఇళ్లకి స్థలం కొనుక్కోవాలంటే ఎంత కొనుక్కుంటాం? 1000 గజాలు కొనుక్కుంటాం. కానీ వారు నాలుగు ఎకరాలు కొనుక్కున్నారు. నాలుగు ఎకరాలకు సుమారు 5000గజాలు వస్తుంది. దానిలో కమర్షియల్ ల్యాండ్ 1000 గజాలు వస్తుంది. దానిని ఏమనుకోవాలి. నీ పనుల కోసం చేసుకున్నావా లేక ఇళ్ల కోసం చేసుకున్నావా ఎందుకు అవన్నీ? జరిగిన దానిని ఒప్పుకుని

అవును మేము వచ్చి కొనుక్కున్నాము అని చెప్పండి. ఇది తప్పు. ఊరికే సమర్థించుకుంటూ సమయం ఎందుకు వృథా చెయ్యడం. అతను చెప్పినప్పటికీ కూడా నూరు శాతం కూడా ఇన్‌సైడ్‌ట్రేడింగ్ జరిగింది. ఈరోజు కూడా చెబుతున్నాను.

(మీ ముఖ్యమంత్రి మూడు ఎకరాలలో ఇల్లు కట్టారు అని ప్రతిపక్షసభ్యులు అన్నారు)

సా.6.30

మా ముఖ్యమంత్రిగారు గతంలో ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడే అమరావతిలో ఇల్లు కట్టుకున్నారు. అప్పటి ముఖ్యమంత్రికి రాష్ట్రంలో అడ్రస్ లేదు. వారికి హైదరాబాదులో ఇల్లు ఉంది కానీ అమరావతిలో ఇల్లు ఉందా? దేశంలోని ఏ రాష్ట్రంలోనైనా ఇల్లులేని ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నాయకుడు ఉన్నారంటే అది చంద్రబాబు నాయుడుగారే. చంద్రబాబు నాయుడుగారు తప్ప ఎవరూ లేకపోవడం దురదృష్టం. ఈ రాష్ట్ర ప్రజలు ఓట్లు వేయాలి, ఈ రాష్ట్రంలో ఉండాలి, కానీ వారి ఆస్తులన్నీ పక్క రాష్ట్రంలో ఉండాలి. వారి సంపద అక్కడ పెరగాలి, వారి ఇక్కడ ప్రజలనుంచి దోచుకోవాలి. ఇదేమి కార్యక్రమం? కానీ ఇవాళ విశాఖపట్నం రాజధాని అని చెప్పిన తరవాత మేం గానీ, మా మంత్రులు గానీ వారు చెప్పినట్లుగా వేల ఎకరాలు, వందల ఎకరాలు కాదు కేవలం ఐదు ఎకరాలు కొన్నా అది తప్పే అవుతుంది. దానికి బైండ్ అవుతామని ఈ సభాముఖంగా చెబుతున్నాం. కానీ వారిలాగా దోపిడీ చేసుకొని కాదు, కాదని చెప్పి, తప్పును ఒప్పుగా చెప్పుకోవడం మాత్రం క్షమించరానిది. చరిత్రలో చరిత్రహీనులుగా ఉంటారు. దయచేసి బుకాయింపులు మాని వాస్తవాలు మాట్లాడుకుంటే వారికి గౌరవంగా ఉంటుంది.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH): అధ్యక్షా, ఇపుడు సబ్జెక్ట్ అంతా కూడా పబ్లిక్ డొమైన్‌లోకి వచ్చినది అంటే ప్రజలందరికీ ఎపుడు తెలిసిందనేది పాయింట్. వైజాగ్‌లో రాబోతుందని అనుకుంటాం. గన్నవరం దగ్గరో, ఇబ్రహీంపట్నం దగ్గరో, కంచికచర్ల దగ్గర కొన్నామని చెప్పుకోవచ్చు. జీవో నం.254 ద్వారా 30.12.2014న పబ్లిక్ డొమైన్‌లోకి నోటిఫికేషన్‌ద్వారా వచ్చింది. The Government in exercise of powers under sub section 3 of section 3 of Andhra Pradesh Capital Region Development Authority Act, 2014 hereby notify the areas covering broadly an area of about 122 sq.kms as detailed in the schedule to the notification appended here to, as Andhra Pradesh Capital City area which is meant to development of the State Capital under the provision of the Andhra Pradesh Region Development Authority Act, 2014. ఆ జీవో కూడా సరిగా జారీచేయలేదు, అన్నీ తప్పులున్నాయి. నేను వారిని సింపుల్ ప్రశ్న అడుగుతున్నాను. గుంటూరు జిల్లా వాసులు గానీ, కృష్ణా జిల్లా వాసులు గానీ ఈ ఊర్ల పేర్లు ఎవరైనా విన్నారా? జీవో నం.254 ద్వారా 30.12.2014న పబ్లిక్ డొమైన్‌లోకి నోటిఫికేషన్‌ద్వారా వచ్చింది. Lingayapalem including Hamlet Villages of Modugulanka palem, Uddandarayunipalem, Velagapudi, Nelapadu, Sakamuru, Ainavolu, Malkapuram, Mandadam, Venkatapalem, Ananthavaram, Nekkallu, Thulluru, Dondapadu, Abbarajupalem, Rayapudi, Borupalem, Kondaraju Palem, Pichukala Palem, Undavalli, Penumaka, Part of Tadepalli Municipality,

Krishnayapalem, Nidamarru, Kuragallu, Nowluru. గుంటూరుకు వెలుపల కొన్నారంటే అర్థం చేసుకోవచ్చు. గన్నవరం దగ్గరో, ఇబ్రహీంపట్నం దగ్గరో, కంచికచర్ల దగ్గరో రాజధాని వస్తుందని కొన్నారంటే అర్థం చేసుకోవచ్చు. విజయవాడలోని వారు గానీ, గుంటూరులోని వారు కానీ ఈ ప్రాంతానికి వచ్చి చూసి ఉంటారా? కరకట్టను దాటి ముప్పై కిలోమీటర్లు లోపలికి వచ్చి ఎవరు చూసి ఉంటారు? 30.12.2014న పబ్లిక్ డొమైన్‌లోకి నోటిఫికేషన్‌ద్వారా వచ్చింది. 30.12.2014లోపు కొన్నారంటే తెలిసి కొన్నారా, తెలియక కొన్నారా? మా సహచర మంత్రివర్యులు చెప్పినట్లుగా వారు ఒప్పుకుంటే మేలు. ఒప్పుకోకుండా సభా సమయం వృథా చేయడం ఎందుకు?

శ్రీ పయ్యావుల కేశవ్ (SRI PAYYAVULA KESHAV)(ఉరవకొండ): అధ్యక్షా, తమరు ఉదయమే వాస్తవాలు వెలుగులోకి రావాలి, ఏదో ఒక విచారణ జరగాలని అధ్యక్షస్థానం నుంచి ఆదేశించారు. ముఖ్యమంత్రిగారు కూడా మీ ఆదేశాలను అమలుచేస్తామని చెప్పారు. So things are very very clear. There is no ambiguity. ఎవరికీ ఎటువంటి అనుమానాలు లేవు. మేం చెప్పిందే నిజం, నిజం అని పది మంది మంత్రులు పదిసార్లు చెప్పుకోనక్కరలేదు. రేపు జరగబోయే విచారణలో నిజాలు తేలతాయి. ప్రభుత్వం ఉదయం నుంచి ఏడు గంటల సేపు వారి వాదన వినిపించారు. మేం మా వాదన ఏడు నిమిషాలు చెప్పగానే ఏడుసార్లు లేచారు. సత్యదూరమైన మాటలు అయినా, నిజాలు అయినా చూసే ప్రజలు నిర్ణయించుకుంటారు. మంత్రిగారు పబ్లిక్ డొమైన్ అంటున్నారు. పబ్లిక్ డొమైన్ అంటే ఒకప్పుడు ప్రభుత్వాలు. ఇవాళ పబ్లిక్ డొమైన్ అంటే పత్రికలు, టీవీలు, సోషల్ మీడియా. తేది.7.10.2014న ఉండవల్లి నుంచి అమరావతి వరకు అని సాక్షి పత్రిక ఎలా ప్రకటించింది? సాక్షి రిపోర్టర్‌కు, ఎడిటర్‌కు ఆ గ్రామాలు ఎలా వచ్చాయి? పది లక్షల సర్క్యులేషన్ ఉన్న సాక్షి పత్రిక పబ్లిక్ డొమైన్ కాదా? Yes, you can go ahead with your enquiry. You can do whatever you want. Let the Court or whatever it is, decide. వారి వాదన వారు చెప్పారు, మా వాదన మేం చెబుతుంటే మమ్మల్ని అడ్డుకొనే ప్రయత్నం చేయవద్దని మీద్వారా మిత్రులను కోరుతున్నాను. విచారణ జరుపుతామని ప్రభుత్వం చెప్పింది. It is a very good thing. ....

ఇంకొక విషయం కూడా చెబుతున్నాను. ఈ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి నూతన రాజధాని ఏర్పడేవరకు కేవలం 124ఎకరాలు మాత్రమే 29 గ్రామాలలో అమ్మకాలు, కొనుగోలు జరిగాయి. అందులో 80ఎకరాలు అసైన్డ్ భూములు ఎస్సీలనుంచి ఎస్సీలే కొన్నారు. మిగిలిన భూమిని మాత్రమే ఇతరులు కొన్నారు. అమరావతిలో కొనుగోలు చేసిన భూములతోబాటు విశాఖపట్నంలో కొనుగోలు చేసిన భూములపై కూడా విచారణ వేస్తే ప్రభుత్వ చిత్తశుద్ధిని మేం కూడా అభినందిస్తాం. That is one thing. I am moving forward. మరొక చిన్న అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తాను.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH): అధ్యక్షా, పత్రికల్లో వచ్చిన వార్తలు కరెక్ట్ అనుకుంటే ఆయన నూజివీడులో ఎందుకు భూములు కొనలేదు? ఐనవోలు బదులు

నూజివీడులోనే కొని ఉండవచ్చు కదా! గుంటూరు ఆనుకొని ఉన్న సెంటర్ అయిన నాగార్జున యూనివర్సిటీలో ఎందుకు కొనలేదు? నాగార్జున యూనివర్సిటీలో వస్తుందని ఈనాడు, ఆంధ్రజ్యోతి పత్రికల్లో వచ్చింది. నూజివీడులో వస్తుందని సాక్షి, ఈనాడు, ఆంధ్రజ్యోతి పత్రికల్లో వచ్చింది. గౌరవసభ్యులు కచ్చితంగా ఇక్కడే వస్తుందని ఇక్కడే ఇల్లు కట్టుకోవాలని అనంతపురం నుంచి వచ్చారు. నాగార్జున యూనివర్సిటీ దగ్గరే కొనుక్కొని ఉండవచ్చు కదా! కరకట్టద్వారా ఇంత దూరం లోపలికి వచ్చి ఐనవోలులో ఎందుకు కొన్నారు? 30.12.2014లోపు ప్రజలందరికీ తెలిసే లోపు వారు జాగ్రత్తపడి ఉద్దేశపూరకంగా నూజివీడు అని, గుంటూరు అని లీకులిచ్చి అందరినీ అటువైపు మళ్లించి సైలెంట్‌గా ఇక్కడ కొనుక్కొన్నారు. మొత్తం ట్రాన్సాక్షన్స్ చేసినవారందరూ కూడా వారితో లింక్ అయ్యారంటే ఎలా అవుతారు? బయటివారు ఎవరూ లేరు? ఆ పార్టీలో కూడా అందరికీ తెలిసినట్లు లేదు. వారిలో సెలెక్ట్‌గా కొందరికే తెలుసు. ఇది ఆశ్చర్యంగా ఉంది.

SRI PAYYAVULA KESHAV: Speaker Sir, let the enquiry decide. ఏమి జరుగుతుందో జరుగుతుంది. ఒప్పుకోవలసింది నేను కాదు, అడ్డంగా దొరికిపోయిన ప్రభుత్వం. శాసనసభలో నిర్ణయమైన తరవాత పత్రికల్లో పతాక శీర్షికల్లో వచ్చిన తరవాత మంత్రులు గ్రామాలలో పర్యటించి రైతులను సమీకరణకు ఒప్పిస్తుంటే ఆ తరవాత భూములు కొంటే ఏరకంగా తప్పు అవుతుందో ఈ ప్రభుత్వం చెప్పాలి. Let the enquiry decide. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఇక్కడ భూముల కొనుగోలుతోబాటు విశాఖపట్నంలో భూముల కొనుగోలుపై కూడా విచారణ కమిటీ వేయమనండి. Let us face the consequences. మరొక విషయాన్ని లేదా కేసును మీద్వారా ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. ఉదయం నుంచి మంత్రులు, వైఎస్సార్‌సీపీ శాసనసభ్యులు ఏమైతే చెబుతున్నారో, అమరావతిలో ఎన్ని నేరాలు, ఘోరాలు, అక్రమాలు, తప్పులు జరిగాయని చెప్పారో............ అధ్యక్షా, మరలా అటునుంచి చేయి లేచింది. కానివ్వండి.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH): అధ్యక్షా, వారు ఆ పాయింట్ ఒప్పుకుంటే పని అయిపోతుంది. కానీ ఊరికే నాకు పని పెడుతున్నారు. కేబినెట్‌లో జరిగిన దానిని వారు కోట్ చేస్తున్నారు. కేబినెట్‌లో 1.9.2014న జరిగింది కాబట్టి నేను ఇల్లు కట్టుకోవాలని కొనుక్కున్నానని చెబుతున్నారు. కేబినెట్‌లో ఏమి జరిగిందో నేనొకసారి చదువుతాను. In the Cabinet meeting on 1st September, 2014, the Government decided to locate the Capital city in a central place of the State around Vijayawada.....

సా.6.40

అధ్యక్షా, మరొకసారి అడుగుతున్నాను. ఈ ప్రాంతం విజయవాడనా, గుంటూరా అని అడుగుతున్నాను. ఎక్కడా ఊళ్ల పేర్లు లేవు. Vijayawada and to go for decentralize development of the State with three mega cities and fourteen smart cities. మూడు పెద్ద నగరాలు, పద్నాలుగు స్మార్ట్ నగరాలు and go for land pooling system. ల్యాండ్‌పూలింగ్ సిస్టమ్

ద్వారా అని కేబినెట్ సబ్ కమిటీ పెడతామని చెప్పారు గానీ ఎక్కడా ఐనవోలు, ఉద్ధండరాయునిపాలెం, పిచుకలపాలెం, వెంకటాయపాలెం ఎక్కడైనా దీంట్లో ఉందా? విజయవాడ దగ్గర అని ఉంది. అందుకనే చెబుతున్నాను. ఒకవేళ గౌరవ సభ్యులు ఈ మాటను చూసుకుని గన్నవరంలో కొంటేనో, కంచికచర్లలో కొంటేనో, నందిగామలో కొంటేనో ఏమీ రాదు గానీ ఉద్ధండరాయుని పాలెం, ఐనవోలు, పిచుకలపాలెం, వెంకటాయపాలెం అంటే కచ్చితంగా వాళ్లకు తెలిసే కదా కొన్నది.

శ్రీ పయ్యావుల కేశవ్ (SRI PAYYAVULA KESHAV): అధ్యక్షా, పదిసార్లు చెప్పారు. మీరు మా రెస్క్యూకి రావాలి. అడుగడుగునా నా ఫ్లోని బ్రేక్ చేసే ప్రయత్నం చేస్తే ఎట్లాగ? ఎవరు ఎక్కడ ఒప్పుకోవాలో అక్కడ ఒప్పుకుంటారు. Let the enquiry decide అని నేను చెప్పాను. ఎందుకు మంత్రి గారు ఆవేశపడతారు? కేబినెట్ నిర్ణయం జరిగింది. కేబినెట్ నిర్ణయం తరువాత మంత్రులను పల్లెలకు పంపించి ఒప్పించే ప్రయత్నం ప్రభుత్వం చేస్తున్నదని తేది. 07.10.2014 న పేపర్లో రాస్తే ఇంకా ప్రాంతాలు స్పష్టంగా లేవంటున్నారు. వైకుంఠపురం కొండల దగ్గరి నుంచి కింది దాకా అని, ఉండవల్లి దగ్గరి నుంచి అమరావతి దాకా అని పత్రికల్లో రాస్తే ఇక్కడే ఎందుకు కొన్నారు అంటే మీరే ఆలోచించుకోండి. అధ్యక్షా, ఇంక ఆ పాయింటు వదిలేసి నెక్స్ట్ వెళతాను. ప్రజలు నిర్ణయించుకుంటారు. భారత అత్యున్నత న్యాయస్థానం ముందు 2016లో ఒక కేసు ఫైల్ అయింది. ఈ అమరావతిలో జరిగిన అక్రమాల జాబితాను పూసగుచ్చినట్లుగా మేము చెబుతున్నాము అంటూ అఫిడవిట్‌ను సమాజంలో అత్యంత ప్రముఖులైన వ్యక్తులు దాఖలు చేశారు. పొద్దున నుంచి మంత్రులు ఈ సభలో చెప్పినవి చాలా తక్కువ. లక్షల ఎకరాల ఫెర్టైల్ భూములు పోతున్నాయి, మల్టీక్రాప్ భూములు పోతున్నాయి, రైస్‌బౌల్ ఆఫ్ ఇండియా దెబ్బతింటోంది, రైతు కూలీలు జీవితాలు నష్టపోతున్నారు, ఫుడ్ సెక్యూరిటీ దెబ్బతింటోంది, వేల కోట్ల రూపాయల ప్రజా ధనం దుర్వినియోగమవుతోంది, వేల కోట్ల రూపాయల బ్లాక్‌మనీ సర్కులేషన్‌లోకి వచ్చింది అంటూ శివరామకృష్ణన్ కమిటీ నివేదికకు విరుద్ధంగా వీళ్లు ఏర్పాటు చేశారు అనేది అత్యున్నత న్యాయస్థానం దృష్టికి తీసుకువెళ్లారు. శివరామకృష్ణన్ కమిటీలో వాదనలు రెండు వైపులా ఉన్నాయి. వాళ్లు చెప్పేది వాళ్లు చెప్పారు, మేము చెప్పాల్సింది మేము చెబుతాము. టెక్నికల్ కమిటీ ఏమి చెప్పింది, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లైవ్‌లీహుడ్స్ ఏమి చెప్పింది, హయ్యస్ట్ పాయింట్స్ విజయవాడకు ఇచ్చింది. ప్రపంచంలో ఉన్న నగరాలను పరిశీలించి నివాసయోగ్యానికి కావలసిన అంశాలు నీరు, కనెక్టివిటీ, భూమి అందుబాటు ఇలాంటివి చూసుకుని ఒక్క భూమి అందుబాటులో విజయవాడకు తక్కువ మార్కులు వేసి మిగిలిన అన్నింటిలో కూడా హయ్యస్ట్ నెంబర్ ఆఫ్ పాయింట్లు శివరామకృష్ణన్ కమిటీ విజయవాడకు వేసింది. ఇక్కడ భూమి అందుబాటులో లేదు కాబట్టే ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవు అందుకనే ల్యాండ్ పూలింగ్ అనే ఇనోవేటివ్ విధానానికి వెళ్లి దానిని కూడా అధిగమించి నిర్ణయం తీసుకున్నారు. సరే మన రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన జడ్జిమెంటు వద్దు. సుప్రీంకోర్టుకు వెళ్లి శివరామకృష్ణన్ కమిటీకి విరుద్ధంగా చేశారని చెప్పారు. మహనీయులతో కాకుండా బడాబడా కేపిటలిస్టులతో, భూస్వాములతో, ప్రయోజనాలున్న వ్యక్తులతో,

బిజినెస్ టైకోన్స్‌తోటి, వెస్టెడ్ ఇంటరెస్ట్ ఉన్న వ్యక్తులతో ఒక కమిటీ అపాయింటు చేసిందని చెప్పారు. మరలా దీనివలన భవిష్యత్తులో ప్రాంతీయ ఉద్యమాలు అటు ఉత్తరాంధ్రలోనూ, ఇటు రాయలసీమలోనూ వస్తాయని చెప్పారు. సిఆర్‌డిఏ ఫార్మేషన్ తప్పు అని చెప్పారు. ల్యాండ్ పూలింగ్ విధానాన్ని పూర్తిగా తప్పుపట్టారు. పోలీసులను ఉపయోగించి భయపెట్టి భూములు సేకరిస్తున్నారని చెప్పారు. దీనికి అదనంగా మరొకటి హైకోర్టులో పిల్ దాఖలు చేసామని చెప్పారు. ఎన్విరాన్‌మెంటు క్లియరెన్స్ లేకుండా ఇక్కడ భూములు సేకరిస్తున్నారని చెప్పారు. ఫ్లడ్‌ప్రోన్ ఏరియా అంటే ఇది పూర్తిగా ముంపు ప్రాంతమని ఇదిగో ఇన్ని సాక్ష్యాలు పెడుతున్నామని చెప్పారు. ల్యాండ్‌పూలింగ్‌ను ఛాలెంజ్ చేస్తూ రెండో రిట్ పిటీషన్ వేశామని చెప్పారు. సింగపూర్ గవర్నమెంటుతో కేంద్ర ప్రభుత్వానికి తెలియకుండా చంద్రబాబు నాయుడు చెవిలో మాట్లాడుతున్నారని రిట్ పిటీషన్‌లో స్పష్టంగా రాశారు.

అధ్యక్షా, రెండు వందల పేజీలను నేను రెండు పేజీల్లో చెబుతున్నాను. సింగపూర్ గవర్నమెంటుతో చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతున్నారని చెప్పారు. యు.కె.., చైనా కంపెనీలతో గవర్నమెంటు ఆఫ్ ఇండియా నాలెడ్జ్ లేకుండా మాట్లాడుతున్నారని చెప్పారు. గ్రీన్ ట్రిబ్యునల్‌లో మేము ఛాలెంజ్ చేశాము ఆ ఆదేశాలు వచ్చేంత వరకూ కూడా రాష్ట్ర ప్రభుత్వాన్ని ముందుకు పోనియవద్దని చెప్పారు. కేపిటల్‌కు హయ్యస్ట్ ప్రైస్‌లో రెండు కాంట్రాక్టు ఫర్మ్‌లకు అప్పగించారని సుప్రీంకోర్టుకు చెప్పారు. కొండవీటి వాగు ఫ్లడ్‌ప్రోన్ ఏరియా ఇది ఈ ప్రాంతాన్ని ముంచేస్తుందని సాక్ష్యాలను ప్రవేశపెట్టారు. లార్జ్ స్కేల్ నెపోటిజమ్, కరప్షన్ నెపోటిజమ్ అంటే బంధుప్రీతి, కరప్షన్, సర్కులేషన్, బ్లాక్‌మనీ ఉంది అని మా పేర్లతో చెప్పారు. చంద్రబాబు నాయుడు గారు చెవిలో చెప్పారని నారా లోకేష్, **s/o. Chief Minister of Andhra Pradesh** బినామీ పేర్లతో భూములు కొన్నాడు అని చెప్పారు. వై.ఎస్.చౌదరి, అప్పటి మంత్రులు రావెల కిషోర్‌బాబు, నారాయణ గారు భూములు కొన్నారు. రూలింగ్ పార్టీకి చెందిన పయ్యావుల కేశవ్ భూములు కొన్నాడు. ధూళిపాళ్ల నరేంద్ర భూములు కొన్నాడు అని సుప్రీంకోర్టు ముందు సాక్ష్యాలతో సహా ప్రవేశపెట్టారు. నేను కేవలం ప్రవేశ పెట్టిందే చెబుతున్నాను. ఇవన్నీ పెడుతూ ఈ రాష్ట్రంలో కేపిటల్ మీద ఏకాభిప్రాయం లేదని చెప్పారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం యూనిలేటరల్ డెసిషన్ తీసుకున్నది. కాస్ట్ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ చాలా ఎక్కువ ఇక్కడ భూమి సరిగాలేదు. ఖర్చు రెట్టింపు అవుతుంది. సాయిల్ బేరింగ్ కెపాసిటీస్ మీద డౌట్ రైజ్ చేశారు. అసైన్డ్ భూములు తీసుకున్నారని చెప్పారు. అలకేషన్ ఆఫ్ కాంట్రాక్టులు ట్రాన్స్‌పరెంట్‌గా జరగలేదని చెప్పారు. స్విస్ ఛాలెంజ్ విధానాన్ని క్వశ్చన్ చేశారు. రూలింగ్ పార్టీ వాళ్లు భూములు కొన్నారని చెప్పారు. ఈ విధంగా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి. ఇవన్నీ చెబుతూ అసలు సైంటిఫిక్ స్టడీ చేయలేదు ఇక్కడ **coercive methods** తో భయపెట్టి భూములు సేకరిస్తున్నారు, **Expert Committee** కి వ్యతిరేకంగా ఈ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది కాబట్టి ఈ రాజధాని మీద సిబిఐ చేత విచారణ జరిపించండి. మామూలు సిబిఐ విచారణ కాదు. సుప్రీంకోర్టు పర్యవేక్షణలో సిబిఐ పర్యవేక్షణ జరిపించండి, సిబిడిటి **Central Board of Direct Taxes** వాళ్లకు ఆదేశాలిచ్చి ఇక్కడ భూముల

కొనుగోలు మీద జరుగుతున్న వాటిని లార్జ్ స్కేల్ బ్లాక్‌మనీ మీద విచారణ జరిపించండి అన్నారు. To restrain from allocation కొత్త కాంట్రాక్టులు ఇవ్వొద్దని పిటీషన్ వేశారు. సుదీర్ఘకాలం విచారణ జరిగిన తరువాత none other than the Chief Justice of Supreme Court ఒకరు కాదు. ముగ్గురు కూర్చున్న బెంచ్‌లో none other than the Chief Justice was a Member ఏమి చెప్పారంటే upon hearing the Counse,l the Court made following order "we do not see any merit in the Writ Petition which is hereby dismissed" అని చెప్పింది. మీరు చేసిన వాదనలన్నింటిని భారత అత్యున్నత న్యాయస్థానం ఏ మాత్రం మెరిట్ లేదని తిరస్కరిస్తే ఇంకా మీరు మామీద ఆంక్షలు వేస్తూ అమరావతి మీద బురదచల్లే ప్రయత్నాన్ని మానుకోమని ఈ ప్రభుత్వానికి చెబుతున్నాను. (బెల్)

అధ్యక్షా, రీజనల్ డిస్ట్రిబ్యూషన్ ఆఫ్ పవర్స్ అంటున్నారు. ఈ రాష్ట్రంలో ఇప్పటికే రెండుసార్లు ఆ ఎక్స్‌పర్‌మెంటు ఫెయిల్ అయింది. ఒకటి గౌరవనీయులు వెంగళరావు గారి టైములో రెండవది గౌరవనీయులు రాజశేఖర్ రెడ్డి గారి టైములో. రీజనల్ డెవలప్‌మెంటు బోర్డులను రెండు సార్లు రాష్ట్ర ప్రభుత్వం వేసింది. రెండుసార్లు కూడా రీజనల్ డెవలప్‌మెంట్ బోర్డు అనేవి ఆంధ్ర రాష్ట్రంలో ఫెయిల్యూర్ ఎక్స్‌పరిమెంట్ అనడానికి చరిత్ర మనకు కళ్లముందు కనబడుతున్నది. కేవలం అమరావతిని మార్చాలనుకుంటే ధైర్యంగా yes, we want to shift Amaravati అని చెప్పే ధైర్యం ప్రభుత్వానికి ఉండాలి తప్ప దానికి ముసుగేసి, దానికి రంగులు అద్ది మేము అన్ని ప్రాంతాలు సమాభివృద్ధి చేస్తున్నామంటూ రెండుసార్లు ఫెయిల్యూర్ ఎక్స్‌పెరిమెంటును మరలా ప్రజల ముందుకు రుద్దే ఈ ప్రయోగాన్ని మానుకుని, ఈ రాజధాని ప్రజానీకానికి, వేల మంది రోడ్ల మీద ఈ శాసనసభను చుట్టుముట్టడానికి వచ్చే రైతాంగానికి రాజు అనేవాడికి ఉండాల్సిన దయార్ద్రహృదయంతో రాజుకు ఎప్పుడూ ఉండాల్సిన లక్షణం రైతుల పట్ల, ప్రజల పట్ల దయ ఉండాలి. దుర్మార్గుల పట్ల కఠినత్వం ఉండాలి. కాబట్టి ఆ రెండు లక్షణాలను వారు అవలంబించుకుని ఈ రైతులకు సమన్యాయం చేయాలని కోరుతూ ఈ రాజధాని అమరావతిని కొనసాగించాలన్న తెలుగుదేశం పార్టీ డిమాండ్‌ని మరొక్కసారి ఆన్‌రికార్డులో వినిపిస్తూ సెలవు తీసుకుంటున్నాను. థ్యాంక్యూ వెరీమచ్.

సా.6.50

శ్రీ కొడాలి శ్రీ వెంకటేశ్వర రావు (SRI KODALI SRI VENKATESWARA RAO): అధ్యక్షా మన పయ్యావుల కేశవ్ గారు పెద్దపెద్దగా అర్థమయ్యేటట్లు బాగా చెప్పాడు. అయితే వాళ్ల నాయకుడు ఇలాంటి పనుల్లో చాలా తెలివిగలవాడు. ఆయనే పిటీషన్ వేయిస్తాడు, దానికి ప్రూఫ్‌లు సబ్మిట్ చేయడు, దానిని డిస్మిస్ చేయిస్తాడు, హైకోర్టు క్లీన్ చీట్ ఇచ్చిందని చెబుతాడు. అదే విధంగా పయ్యావుల కేశవ్ గారు మాట్లాడుతూ రాజధానిని మార్చాలనుకుంటే ధైర్యంగా మార్చాలని చెప్పాడు. దీంట్లో దొంగతనంగా ఎక్కడ మార్చాము? చాలా స్పష్టంగా పోయిన నెల 17వ తారీకున ఈ అసెంబ్లీ సాక్షిగా ఈ రకంగా మధ్యంతర నివేదికలు వచ్చాయని చెప్పారు. అదే రకంగా కమిటీల నివేదికలను తెప్పించుకున్నారు. హైపవర్ కమిటీని వేశారు. ఆయన నివేదికలను తీసుకున్నారు. క్యాబినెట్ మీటింగ్‌ని ప్రొద్దున పెట్టారు.

ఇప్పుడు అసెంబ్లీని పెట్టారు. ఇప్పుడు అసెంబ్లీలో బిల్లును ప్రవేశపెట్టారు. ఇక ధైర్యంగా అంటే ఏమి చేయాలి? కాబట్టి ఆయన చెప్పింది పూర్తిగా రాంగ్. ఇంకొకటి ఏమంటే కేశవ్ గారు మాకందరికీ ఒక సలహానిచ్చాడు. కాకపోతే ఫస్ట్ మనం ఆత్మ పరిశీలన చేసుకోవాలి. మనం సలహా ఇవ్వడానికి పనికొస్తామా పనికిరామా? ఎందుకంటే ఆయన ముందుగాని వెనుకగాని ఇక్కడ రాజధానిలో ఒక ఎనిమిది ఎకరాల రైతు. బాగా రేట్లు పెరుగుతాయని కొనుక్కున్నాడు తప్పులేదు. ఆయన రాష్ట్ర ప్రయోజనాల కన్నా ఆయన వ్యక్తిగత ప్రయోజనాలను ఆశించి సలహా చెప్పినట్లు ఉంటుంది కాబట్టి ఇక్కడ పొలాలు ఉన్న రైతు ఎమ్మెల్యేలు ఎవరైనా ఉంటే కొద్దిగా ఈ ఇష్యూలో సలహాలను ఇవ్వకుండా ఉంటే బాగుంటుందనేది నా సలహా.

శ్రీ ధర్మాన ప్రసాదరావు(SRI DHARMANA PRASADA RAO): అధ్యక్షా మీకు ధన్యవాదాలు. పాలనా పరమైన రాజధానుల కొరకు మరియు ప్రాంతీయ ఏర్పాటుకు రాష్ట్రంలో ప్రాంతాలతో కూడిన అభివృద్ధి మరియు పాలనా వికేంద్రీకరణ నిబంధించుటకు ఒక బిల్లు. రెండోది రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార చట్టం 2014ను రద్దు చేయడం. దానికి సంబంధించిన ఇతర విషయాలను నిబంధించుటకు ఇంకొక బిల్లు. ఈ రెండు బిల్లులను శాసనసభలో ఈరోజు ఉదయం సంబంధిత శాఖామంత్రులు ప్రవేశపెట్టడం జరిగింది. అప్పటి నుంచి వివిధ పార్టీలకు చెందిన సభ్యులు మాట్లాడుతున్నారు. మంత్రులు ఇచ్చిన వివరణను కూడా మనమంతా విన్నాము. నాకుగా నేను దీనిని స్వాగతిస్తున్నాను. ఈ సమాజంలో గత అయిదు సంవత్సరాల్లో ఏర్పడిన పరిస్థితులన్నింటినీ చూసిన ఎవరైనా ఒక సిటిజన్ నిరాశనిస్పృహల్లోకి వెళ్లిన సందర్భం ఉంటుందని నేను భయపడే వాడిని. ఆ నేపథ్యంలో మనది ప్రజాస్వామ్య వ్యవస్థ గనుక, తర్వాత వచ్చిన ప్రభుత్వం ఇలాంటి ఒక చట్టాన్ని రిపీల్ చేసి ఇంకొక చట్టాన్ని తీసుకొచ్చే పని చేసిందని ఈ నిర్ణయాన్ని చేసిన ముఖ్యమంత్రిగారిని వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వాన్ని నేను హృదయ పూర్వకంగా అభినందిస్తున్నాను. ఎందుకు అభినందిస్తున్నాననేది మళ్లా తర్వాత చెబుతాను. రాజ్యాంగస్ఫూర్తి, ఈ దేశంలో ఏది ఏర్పడినా అల్టిమేట్‌గా మన రాజ్యాంగ పరిధిలోనే జరగాలి. రాజ్యాంగం కల్పించిన మౌలిక సూత్రాలకు లోబడి ఉండాలి. ఇక్కడ బిల్డింగులన్నాయి అది ఉంది, ఇది ఉందని చెప్పడం కాదు. టాపిక్ డైవర్ట్ అయిపోతోందనేది నా అభిప్రాయం. రాజ్యాంగ సూత్రాలకు కట్టుబడి ఉందా లేదా అన్నది ప్రధానమైన అంశం. ఒక రాష్ట్రంలో ఒక రాజధానిని ఏర్పాటు చేసుకోవడానికి ఒక ప్రాంతాన్ని ఎంపిక చేయడమనే అంశం ఆ రాష్ట్ర ప్రజలందరి అభివృద్ధిని, వారి హోప్‌ను నిలబెట్టడానికి చేసే ఒక నిర్ణయం. అది ఈ దేశంలో ఉన్న రాజ్యాంగ పరిధిలో జరుగుతుందా లేదా అన్నదే ఎవరైనా ఆలోచించాల్సిన విషయం. అందుకే ఇది ఒక చారిత్రాత్మకమైన బిల్లు అయింది. 2014లో అధికారంలోకి వచ్చిన ఒక ప్రభుత్వం ఒక నిర్ణయం చేసింది. నిర్ణయం చేసేటప్పుడు ఆ నిర్ణయంలో రాజ్యాంగ వయలేషన్స్ ఉన్నాయి. అన్ని వ్యవవస్థలను అధిగమించింది. కాకపోతే బుల్డోజ్ చేసింది. ఎవరి అభిప్రాయాలను తీసుకోలేదు. ఎవరితోనూ మాట్లాడలేదు. మా ప్రభుత్వం అధికారంలో ఉంది గనుక మా ఇష్టం వచ్చినట్లు

చేస్తామనుకున్నారు. ఇవన్నీ అందరు చెప్పినవే సభ్యులందరూ మాట్లాడినవే. సుప్రీంకోర్టు చెప్పింది. టెండర్ పద్ధతులను అనుసరించొద్దని దానిని మనం పాటించలేదు. ఈ రాష్ట్రంలో అనేక రాజకీయ పార్టీలున్నాయి వారితో చర్చించలేదు. శాసనసభలో సభ్యతం అనేది కాదు. ఈ వ్యవస్థలో అనేకమైన రాజకీయ పార్టీలున్నాయి. వారితో మాట్లాడలేదు. పోనీ ఈ విభజన ఏ చట్టం క్రింద జరిగిందో బైఫర్కేషన్ యాక్ట్ - రీఆర్గనైజేషన్ యాక్ట్ - సెక్షన్ -5, సెక్షన్-6, దాంట్లో ఒక కమిటీ చెప్పిన విషయాలను మనం పరిగణనలోకి తీసుకున్నామా? అదైతే మరీ విచిత్రంగా ఉంటుంది. రీఆర్గనైజేషన్ యాక్టు క్రింద వచ్చిన బైఫర్కేషన్ కమిటీ ఈ రాష్ట్రానికి వస్తే ఆ టైమ్స్ ఆఫ్ రిఫరెన్స్ మార్నింగ్ ఫైనాన్స్ మినిస్టర్గారు కూడా చెప్పారు. ఏది అనుకూల ప్రాంతమో సూచించమని చెప్పింది. అప్పుడు కూడా ఆనాడు ఉన్న ప్రభుత్వం నిర్ణయం తీసుకోవచ్చు. ఆ కమిటీ ఇచ్చిన రికమండేషన్స్ తర్వాత కూడా ఒక నిర్ణయం తీసుకోవచ్చు. కానీ ఆ కమిటీ వచ్చినప్పుడే చెప్పేశారు. ఆ కమిటీ ఇంకా ఎక్కడా తిరగకముందే, మేము ఇక్కడ రాజధానిని పెడుతున్నామనే మాటను ఆనాడు ఉన్న ముఖ్యమంత్రి గారు, ప్రభుత్వం ఆయనకు తేటతెల్లం చేశారు. కానీ ఒక గొప్ప వ్యక్తి అయిన ఆ కమిటీ ఛైర్మన్ నిర్ఘాంతపోయాడు. అందుకే ప్రెస్మీట్లో ఆయా విషయాలన్నీ ఆయన చెప్పారు. తర్వాత కూడా చాలా మందితో తన అభిప్రాయాలను ఆయన పంచుకున్నప్పుడు వారు చాలా బాధపడ్డారని తెలిసింది. అంటే రాజ్యాంగం మీద మనకు గౌరవం లేదు. రాజ్యాంగ స్ఫూర్తి అవసరం లేదు. సుప్రీం కోర్టు చెప్పింది అవసరం లేదు. ఇక్కడి రాజకీయ పార్టీలు అవసరం లేదు. ప్రతిపక్షంతో చర్చించక్కరలేదు. ఇవన్నీ చేసినప్పుడు ఒక సాధారణమైన పౌరుడికి ఏమనిపిస్తుంది. నన్నే చాలా మంది అడిగారు. ఇలా పుంకానుపుంకలుగా పత్రికల్లో ప్రచురితమవుతుంటే సాధారణమైన పౌరులు కొంత మంది నన్నడిగారు. ఒక్కసారి మనం ఎన్నుకున్న ప్రభుత్వం ఇలా అడ్డగోలుగా అన్ని వయలేషన్స్ చేస్తుంటే ఈ వ్యవస్థలో చెక్ చేసే మార్గమేది లేదా ఇంతేనా అని అడిగినప్పుడు, నాకు ఆశ్చర్యమేసింది. నిజమే ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియాలతో అనుకూలంగా చెప్పించడం, క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం, కోర్టుల్లో దొరక్కుండా ఉండే విధంగా నిర్ణయాలను క్యాబినెట్తో ఆమోదింపజేయడం, ప్రజలచేత ఎన్నుకున్న ప్రభుత్వం గనుక ఆ క్యాబినెట్లో తీసుకున్న నిర్ణయాన్ని కోర్టులు ప్రశ్నించజాలవనే ఒక జడ్జ్మెంటును అడ్డు పెట్టుకుని, క్యాబినెట్లో అన్నింటినీ ప్రవేశపెట్టి ఎస్.. అనిపించడం, ఇవన్నీ లీగల్గా కరెక్టు కావచ్చు, కానీ నైతికత మాత్రం అనిపించుకోదు. నేను అప్పుడూ చెప్పాను, ఇప్పుడూ చెబుతున్నాను. ఇన్ని అనర్థాలకు, ఇన్ని నిర్ణయాలకు, ఇన్ని అధిగమించడానికి, ఇన్ని వయలేషన్స్ చేయడానికి కారణమేమంటే, వీటన్నికంటే ముందు ఒక బిజినెస్ మోడల్ను ఆనాడు ఉన్న ప్రభుత్వాధినేత అయిన చంద్రబాబు నాయుడుగారు ఎంపిక చేయడమన్నది, అప్పుడు ఇప్పుడు ఎప్పటికీ ఇన్ని తప్పిదాలు చేయడానికి కారణమని నేను గట్టిగా చెబుతాను. అయితే దీని వల్ల ప్రమాదం ఏమిటి? వ్యవస్థలోనే దీనిని అడ్డుకోలేరా అనంటే ప్రజాస్వామ్యంలో అదొక్కటే అదృష్టం. చూడండి ఇన్ని వ్యవస్థలను వారు అధిగమించారు చేసుకెళ్లిపోయారు. కానీ అయిదు సంవత్సరాల నాడు ఎన్నికలకు వచ్చినప్పుడు నిస్సహాయంగా

నిస్పృహల్లో ఉన్న ప్రజలు మొన్న ఎన్నికల్లో ఆ ప్రభుత్వాన్ని ఆ పార్టీని పడగొట్టడానికి ఇచ్చిన తీర్పు అంతిమమైన నిర్ణయమని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

రా . 7.00

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు(SRI KINJARAPU ATCHANNAIDU): (మైకు లేకుండా) రేపు అదే జరుగుతుంది. ఈరోజు చెబుతున్నాం కదా! రేపు అదే జరుగుతుంది.

శ్రీ ధర్మాన ప్రసాదరావు(SRI DHARMANA PRASADA RAO): ఓ.కె. మీరే రేపు చూడండి. అందుకే ప్రజాస్వామ్యంలో పౌరులందరికీ, నా సహచరులందరికీ నేను మళ్లీ చెబుతున్నాను. ఏ ప్రభుత్వమైనా అడ్డగోలుగా వ్యవహరిస్తే నిరుత్సాహపడాల్సిన అవసరం లేదు. మళ్లీ ఐదు సంవత్సరాల తరవాత ఎన్నికలు జరిగేనాటికి ప్రధానమైన అస్త్రం ఓటరు చేతిలోనే ఉందనే సందేశాన్ని నేను మీద్వారా మనవి చేస్తున్నాను. ఎందుకు నేను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారిని, ఈ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నానంటే గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారమే రాజధాని నగరాన్ని కంటిన్యూ చేసిఉంటే ఆయనకు ప్రజలిచ్చిన తీర్పుకు విలువేమి ఉంటుంది. ఇన్ని వయలేషన్స్ చేసినటువంటి ఒక ప్రభుత్వాన్ని ప్రజలు తుక్కు తుక్కుగా ఎన్నికల్లో ఓడించారంటే, ఆఖరి అస్త్రం క్రింద ప్రజలు భావిస్తే మళ్లీ అలాంటి నిర్ణయమే ఈనాడు అధికారంలో ఉన్నటువంటి ప్రభుత్వం కూడా, ముఖ్యమంత్రి కూడా ఆమోదిస్తే అప్పుడే నిజంగా పౌరుడనే వాడు నిరుత్సాహంలోకి వెళ్తాడు. ఈ వ్యవస్థలో ఇక చెక్‌పెట్టడమనేది ఉండదు. ఈ దోపిడీని ఆపలేము, ఇది వ్యవస్థ కాదు, మరొక వ్యవస్థ కోసం మనం పరుగులు తీయాల్సినటువంటి అవసరం ఉందనే ఆలోచన మొదలవుతుందని మనవి చేస్తున్నాను. అందుకే ముఖ్యమంత్రి గారిని, ప్రభుత్వాన్ని నేను అభినందిస్తున్నానని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. ఇదేమి చిన్న విషయం కాదు. మనమందరం ఏమి మాట్లాడుతున్నామంటే ఇక్కడ బిల్డింగ్‌లు ఉన్నాయా, లేదా, కట్టామా, లేదా అని మాత్రమే మాట్లాడుకుంటున్నాం. అది కానే కాదు. రాజ్యాంగ స్ఫూర్తి అంటే ఏమిటి? రాజ్యాంగంలోని ఆర్టికల్ 38 మరియు ఆర్టికల్ 39 లో ఏముంది. ఇచ్చినటువంటి కారణాలు దాంట్లోనే చెప్పారు. ఫైనాన్స్ మినిస్టర్ గారు రీజన్స్ చెప్పినప్పుడు, దాని అవసరం చెప్పినప్పుడు వివరంగా చెప్పారు. 1947 నాటికి వందలాది ప్రిన్సిలీ స్టేట్స్‌తో, రాష్ట్రాలతో ఉన్నటువంటి భారతదేశం ఏక వాక్యంతో వ్రాసుకున్న రాజ్యాంగం ఇది. ఆ రాజ్యాంగంలో ఉన్నదేమిటంటే ''We the people of India having solemnly resolved to secure all its citizens justice, social, economic and political equality of status and of opportunity and to promote unity and integrity of the Nation''. రెండు ముఖ్యమైన రాజ్యాంగంలోని ఆర్టికల్స్ ప్రకారం మనం ఇలాంటి నిర్ణయాలు చేసినప్పుడు నడుచుకోవాల్సిన అవసరం ఉంది. ఆర్టికల్ 38(2) గురించి ప్రభుత్వమే ఇచ్చినటువంటి నోట్‌లో ఇచ్చారు. ''The State shall, in particular, strive to minimize the inequalities in income, and endeavour to eliminate inequalities in status, facilities and opportunities, not only amongst individuals but also amongst groups of people residing in different areas or engaged in different vocations.'' అంటే

దాని అర్థమేమిటి? ఇలాంటి నిర్ణయాలు చేసినప్పుడు, ఈ ఆర్టికల్ ఇంత పరిపూర్ణంగా చెబుతున్నప్పుడు, ఎందుకు పరిగణనలోకి తీసుకోలేదు. వాళ్లు నిర్ణయం చేసినప్పుడు ఏమైనా దాని గురించి చెప్పారా? వివిధ ప్రాంతాల్లో నివసించే ప్రజల మధ్య అనేక వృత్తులు చేసుకునేవాళ్ల మధ్య, అనేక పనులు చేసుకునేటువంటి వారి మధ్యన అంతరాలను, తారతమ్యాలను తగ్గించడానికి, **eliminate** చేయడానికి, వాళ్ల మధ్యన ఉన్న వ్యత్యాసాలను తగ్గించడానికి **strive** చేయాలనేది, అంటే పోరాడాలి అని ఆర్టికల్ నందు చెప్పబడింది. ఎవరు పోరాడాలి అంటే ప్రభుత్వాలే. ఈ **Constitution** పరిధిలో ఏర్పడినటువంటి ప్రభుత్వాలు **strive** చేయాల్సిన అవసరం ఉంది. అంటే పోరాడాల్సిన అవసరం ఉందని స్పష్టంగా ఆర్టికల్‌లో చెప్పబడింది. పోరాడాలి అనేటువంటి పెద్ద పదాన్ని కూడా ఆర్టికల్ నందు వాడారు. ఆ పదాన్ని వాళ్లు ఆనాడు సింపుల్‌గా తీసివేశారు. కానీ వాళ్లు దేనికి పోరాడుతున్నారంటే అటు నుంచి ఇటు వైపుకు వచ్చేందుకు పోరాడుతున్నారు. ఎక్కడైనా వెనుకబడిన ప్రాంతాలు, ఇలాంటి వ్యత్యాసాలు గల ప్రాంతాల్లోని ప్రజల కడుపు మండిపోదా? ఆ విషయాన్నే ఆర్టికల్ **38** నందు స్పష్టంగా చెప్పబడింది. డా.బాబా సాహెబ్ అంబేడ్కర్ గారు రచించిన రాజ్యాంగం నందు చెప్పబడింది అది. దానికి ఎన్ని తూట్లు పొడిచేస్తున్నారో చూడండి. అందుకే ఈ **imbalances** అన్నీ ఎక్కడికక్కడే మిగిలిపోయాయి. అంతటి అనుభవం కల్గిన నాయకులు పాలించినటువంటి పరిపాలనలోని ప్రభుత్వంలో చేసిన ఒక నిర్ణయంలో కూడా ఇన్ని లోపాలుంటే ఎట్లా? ఏ విధంగా వెనుకబడిన ప్రాంతం అభివృద్ధి చెందుతుంది, ఏ విధంగా ప్రజల ఆదాయాల్లో మార్పులు వస్తాయి, వారి జీవన ప్రమాణాలు ఏ విధంగా మెరుగుపడతాయి? ఎప్పటికీ రావు. ఆ విధంగా బాధతో మనం చూసినప్పుడు **similar** గా ఇదే జరిగింది.

అధ్యక్షా, రాజ్యాంగంలోని ఆర్టికల్ **39** నందు కూడా అదే చెప్పడం జరిగింది. ఏమి చేయకూడదో ఆర్టికల్ **39** నందు చెప్పారు. ఆర్టికల్ **39 (2)** **"the State shall in particular direct its policy towards securing** అందులో కూడా **Article 39 (b) that the Ownership and control of material resources of the community are to be distributed as best to subserve the common good. Article 39 (c): that the operation of the economic system does not result in the concentration of wealth and means of production to the common detriment"**. అందరికీ ఫలానా పని చేయకూడదని ఒకటి చెబుతోంది. ఫలానా పని చేయాలని ఒకటి చెబుతోంది. మనకు అక్కడ ఏర్పడినటువంటి కమిటీ రాజ్యాంగ పరిధిలో, చట్టం ద్వారా ఏర్పడిన కమిటీ అన్ని అంశాలను వాళ్లు అధిగమించి అందుకు విరుద్ధంగా ఆనాడు వ్యవహరించి ముందుకుపోయారే, ఎందుకు ఆ విధంగా వ్యవహరించాల్సి వచ్చింది. **Throughout** తీర్పు వాళ్లకు వ్యతిరేకంగా వచ్చిందే, గమనించలేదా? పెద్దయెత్తున ఇంకో పార్టీ ప్రభుత్వాన్ని ప్రజలు ఆహ్వానించినప్పుడు దాన్ని సరిదిద్దే బాధ్యత, సరిదిద్దేటువంటి పని ప్రజలచేత ఎన్నుకోబడిన ప్రభుత్వం చేయకపోతే తప్పు అవుతుంది గానీ సరిదిద్దితే తప్పు ఎలా అవుతుంది? ప్రభుత్వం తప్పు చేయలేదు. అందుకే నేను ఈ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. ఎవరి సలహాలు తీసుకున్నారో, ఎలా

ఆలోచించారో తెలియదు కానీ కరెక్టుగా సరైన నిర్ణయాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకున్నారు. కొన్ని నిర్ణయాలు ఇబ్బందిగా ఉండొచ్చు కాకపోతే తీసుకునే నిర్ణయాలు రాజ్యాంగ పరిధిలో ఉండాలి.

అధ్యక్షా, ఇలాగే కొనసాగిస్తే, వాళ్లు చెప్పినట్టుగానే మున్ముందు కూడా కొత్తగా ప్రజలచేత ఎన్నుకోబడిన ప్రభుత్వం వ్యవహరిస్తే, ఏమై ఉండేది. వాళ్లు ఆనాడు మొత్తం ఇక్కడే దృష్టి కేంద్రీకరించారు. అదే అందరి సలహాల ప్రకారం అంగీకరించి చేసి ఉంటే ప్రయోజనం చేకూరేది. వాళ్లు చెప్పినట్టుగానే ఈ ప్రభుత్వం కూడా వ్యవహరించినట్లైతే మళ్లీ ఏమై ఉండేది. రెండు రకాల ప్రమాదాలు ఉండేవి. మళ్లీ ఈ ప్రాంతంలో ఉన్నటువంటి వాళ్లు, పర్టిక్యులర్‌గా ఎంజాయ్ చేస్తున్నటువంటి వాళ్లు, బాగా జీవన ప్రమాణాలు పెరిగినటువంటి వాళ్ల నుంచి తెలంగాణ ప్రాంతంలో 2000లో వచ్చినటువంటి ఉద్యమమే ఇక్కడ వచ్చి ఉండేది. అటువంటి ప్రమాదం పొంచి ఉండేది. అటు రాయలసీమ వాళ్లు, ఇటు ఉత్తరాంధ్ర వాళ్లు పారిపోవాల్సిన పరిస్థితి మళ్లీ వచ్చేది. అలా కాకుంటే ఇక మేం భరించే పరిస్థితిలో లేము, మా రాష్ట్రం మాకు ఇచ్చేయండి, మేం వెళ్లిపోతామనే పరిస్థితి అయినా వచ్చేది. అందరూ కలిసి ఉండేట్టుగానే వాళ్లు గతంలో వ్యవహరించారా? ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో ఉదాహరణలున్నాయి. నేను చాలా చూశాను. గతంలో వాళ్లుచెప్పిన దానికే నేడు కట్టుబడి ఉండటం లేదు. కానీ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం చాలా మంచి నిర్ణయంగానే నేను భావిస్తున్నాను, మళ్లీ అందరినీ ఏకం చేసే ఒక విశాలమైన ప్రయోజనం కల్గించే నిర్ణయాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారు తీసుకున్నారని నేను అంటున్నాను. అయినప్పటికి కూడా కొన్ని విమర్శలు వస్తాయి. ఆస్తి పోగొట్టుకునే వాళ్లు, బాధతో ఉన్న వాళ్లు చాలా మంది ఉంటారు. చాలా vigorous గా ఉంటారు. వాళ్ల ఆస్తులు కుప్పకూలిపోతున్నాయనేటప్పుడు నొప్పి విపరీతంగా ప్రతి ఒక్కరికీ ఉంటుంది. అలాంటప్పుడు పత్రికల్లోనూ, టి.వి.ల్లోనూ వాళ్ల వాదన vigorous గా వినిపిస్తుంటారు. కానీ అంత మాత్రం చేత బలహీనులైనటువంటి వాయిస్ చిన్నదేమి కాదని ఇక్కడ ఉన్న వారందరికీ నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రజాస్వామ్యంలో చిన్న గొంతులు వాళ్లవి కావు. ప్రజలను మీరు విస్మరిస్తే ప్రజాస్వామ్యంలో ఆఖరి అస్త్రం మళ్లీ ఉపయోగిస్తారని నేను చెబుతున్నాను. అందుకే prior direction లో ఈ ప్రభుత్వం ముందుకు పోతోంది. సరిగ్గా కనిపెట్టారు. ఎంత మంది ధనవంతులనైనా ఎదుర్కోవడానికి సిద్ధపడ్డారు. ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి బీదలు, వెనుకబడిన ప్రాంతాల్లో ఉంటూ అభివృద్ధికి నోచుకోని వాళ్లు స్వాతంత్ర్యం సిద్ధించి 75 సంవత్సరాల కాలం నుంచి ఎదురుచూస్తున్న వాళ్లందరికీ ఒకే ఒక ఆశా జ్యోతిగా ఈనాడు ఈ ప్రభుత్వ పెద్ద మిగిలాడని నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, వెనుకబడిన ప్రాంతాల్లో ఒక పెద్ద గమ్మత్తు ఉంది. మీరూ చూడండి. ఎందుకంటే నేనూ చిన్ననాటి వయస్సులోనే చూశాను. చాలా విషయాలను చూడటం జరిగింది. Disparity కనుక ప్రాంతాల మధ్య వచ్చి ఉంటే అది చాలా ప్రమాదకారిగా మారి ఉండేది. మూడు ప్రాంతాలు అభివృద్ధి చెందినవే. అదృష్టవశాత్తు ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాల వల్లనో, సహజంగా వచ్చిన advantages వల్లనో అభివృద్ధి చెంది ఉండొచ్చు. చెందితే ఏమి అవుతుందంటే ఆ యూనిట్లో ఉన్నటువంటి

వెనుకబడిన ప్రాంతాల్లోని ప్రజల ప్రయోజనాలను, ఆస్తులను తదితరవాటన్నింటినీ కబళించివేస్తారు. నేడు రాష్ట్రంలో అదే జరిగింది. స్వాతంత్ర్యం వచ్చి నేటికి 75 సంవత్సరాలు అయినప్పటికి కూడా మనం వాటిని నిలువరించలేకపోయాం. తద్వారా తప్పు జరిగిపోయింది.

సా.7.10

తప్పని నేను అనను. కానీ ఆ ప్రాంతంలో అభివృద్ధి చెందనందున, అభివృద్ధి ఫలాలు అందక పోవడం వలన, వారి ఆస్తులు వారి చేతుల్లో లేకుండా పోయాయి. మనం అభివృద్ధి చెందింది అంటాము, కానీ ఎక్కడ, ఎవరు అభివృద్ధి చెందారు? ఎవరి ఆస్తుల మీద ఎవరు అభివృద్ధి ఫలాలు పొందుతున్నారు? స్వాతంత్ర్యం వచ్చిన తరవాత ఒక వ్యక్తి తన భూమి పోయి ఆ భూమిలో ఏర్పాటైన సంస్థకు కాపలా ఉంటాను, నాకు గుక్కెడు గంజి పోయండంటూ అడుక్కునే స్థితికి వచ్చారు. గత డెబ్బై సంవత్సరాలుగా చాలా ప్రాంతాల్లో ఈ విధంగా దిగజారిపోయారని ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను. స్వాతంత్ర్యానంతరం అభివృద్ధి చెందిన అన్నింటినీ అందిపుచ్చుకుని ఆ ప్రాంతాలను కబ్జా చే శారు. వారు చదువుకున్నారు, సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉంది, చదువుకున్నారు కనుకనే వారికి సాధ్యపడింది. మిగతా ప్రాంతాలకు వెళతారు, తప్పని నేను అనడం లేదు. అటువంటి పరిస్థితులకు కారణమైన ప్రభుత్వాలది తప్పు కాదా? మన రాజ్యాంగం ముందు చూపుతో తయారు చేయబడింది. రాజ్యాంగంలోని అంశాలను గతంలో ఉన్న ప్రభుత్వాలు పాటించి ఉంటే వారి భూములన్నీ వేరే వ్యక్తుల చేతుల్లోకి పోయి అక్కడే చిప్పపట్టుకుని తిరిగే దుస్థితి మాకు కలిగి ఉండేదా అని అడుగుతున్నాను. నాయకులకు ఈ కాన్సెప్ట్ ఉండాలి. అభివృద్ధి జరిగింది అంటున్నారు. అభివృద్ధి అని దబాయించే పని చేయడం తప్పని నేను అంటున్నాను. రాజ్యాంగానికి వ్యతిరేకంగా దశాబ్దాలుగా సఫర్ చేస్తారు. పనులు ఎంత ఆలస్యం అవుతాయో ఉదాహరణకు చెప్పాలంటే వంశధార ప్రాజెక్టును రెండు వేల కోట్ల రూపాయలతో 1956లో ప్రారంభించారు. ఇప్పటికి ఎన్ని సంవత్సరాలు అయింది ఇప్పటికీ కూడా పూర్తి కాలేదు. మూడు జనరేషన్స్ మారాయి ఇటువంటి వాటిపై దృష్టి సారించకపోతే ఎలా? శ్రీకాకుళమే కాదు, ప్రకాశం, రాయలసీమ ప్రాంతం, విశాఖపట్నం టౌన్ మినహా జిల్లాలో మిగిలిన ప్రాంతాల పరిస్థితి ఏమిటి? అటువంటి వెనుకబడిన ప్రాంతాలకు సహాయం చేద్దామని ఈ ప్రభుత్వం అనుకునేది. ప్రతిపక్ష నాయకులు జోలె పట్టుకుంటారు ఏమిటి? ఆ ప్రాంతాల ఓట్లు మీకు వద్దా? అడిగేందుకు అక్కడకు వెళ్లరా? ఆ ప్రాంత అభివృద్ధిని చూడలేరా అన్యాయం జరిగిపోయి నట్లు ఎందుకు చేస్తున్నారు? ఎవరికి అన్యాయం జరిగింది? ఒకప్పుడు నిస్సయంగా ఉండే ప్రజలు మన కర్మరా అనుకునేవారు, కొంత కాలం తరవాత మన దురదృష్టం అనుకునే వారు. పనులు కాని సందర్భంలో సర్దుకుపోయారు. కొత్త నాయకత్వ ధోరణిలో ఇప్పుడు కొంత చైతన్యం, మార్పు వచ్చింది. దశాబ్దాల తరబడి నిర్లక్ష్యానికి గురి కాబడిన మా ప్రాంతాలు కూడా అభివృద్ధి చెందాలని గట్టిగా అడిగే పరిస్థితులు వచ్చాయి. ఇటువంటి పరిస్థితులో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వలన మేలు జరుగుతుంది. జి.ఎన్. రావు కమిటీ, బోస్టన్ కన్సల్టెన్సీ కమిటీ ఇచ్చిన రిపోర్టులు రెండింటినీ

చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు భోగి మంటల్లో కాల్చేసినట్లు చూశాను. ఆ వెనుకబడిన ప్రాంత వాసుల మనోగతాలను, అభివృద్ధిని కాల్చేస్తారా? ఆ ప్రాంత వాసులు చేసిన తప్పేంటి? నిజంగా మనం మాట్లాడుకుంటే చంద్రబాబు నాయుడు గారికి ఈ ప్రాంతాలు వెనుకబడి ఉన్నాయని వారికి తెలియజెప్పాల్సిన అవసరం ఉందా? వారికి తెలియదా? ఇది తప్పు కాదా? కమిటీల నివేదికలు భోగి మంటల్లో వేశారు. నిజంగా వారి అభిప్రాయాలే ఇంకా కొనసాగితే నివేదిక పత్రాలే కాదు వెనుకబడి ఉన్న మా ప్రాంత వాసులమంతా మంటల్లో పడి కాలిపోయినట్లే. వారంటున్న రాజధాని ఏమి రాజధాని? వారు చేసుకున్న ఒప్పందంలో మా లాంటి వారికి ఎవరికైనా అవకాశం ఉంటుందా? ఆ ఒప్పందం ఏంటి, వారు చెప్పిన మాటలు ఏంటి? గవర్నమెంట్ టు గవర్నమెంట్ అంటున్నారు నిజంగా అది గవర్నమెంటా ? గవర్నమెంట్ కాదు ప్రైవేట్ కంపెనీస్‌తో ఒప్పందం. ఇష్టానుసారంగా వారు అడిగిన వాటన్నింటికీ అనుమతి ఇచ్చారు. జగన్మోహన్ రెడ్డి గారు వంటి నాయకుని రూపంలో ఏర్పడిన ప్రభుత్వం ఇటువంటి ధైర్యమైన నిర్ణయం తీసుకోవడం వలన బ్రతికాము నిజంగా అదృష్టవంతులం. ఒకవేళ గత ప్రభుత్వ ఒప్పందం ప్రకారం ముందుకు సాగితే రాష్ట్ర ప్రజలంతా అగ్ని గుండంలో పడిపోయే వారు. ఆ ఒప్పందం అమలు జరిగి ఉంటే మన రాజధాని ప్రాంతంలో మనం మూత్ర విసర్జనకు కూడా రుసుము చెల్లించుకోవాల్సిన పరిస్థితి వచ్చి ఉండేది. మన రాజధానిలో ఒక పార్కు ఉపయోగించుకుని రాత్రికి నిద్రపోయి తెల్లవారిన తరవాత ఇంటికి వెళ్లాలంటే రుసుము చెల్లించుకోవాల్సి వచ్చేది. అటువంటి కండిషన్స్‌కు తలొగ్గి వారితో ఒప్పందం చేసుకున్నారు. అదృష్టవశాత్తు ఎన్నికలు జరగడం, ధైర్యవంతులైన నాయకులు దొరకడంతో మనందరం బ్రతికామని తెలియజేసుకుంటున్నాను. రాజధాని అన్నది రాష్ట్ర ప్రజలకు ఒక భూతం లాగా తయారై ఉండేది. దీనికి సంబంధించి సింగపూర్ పార్లమెంట్‌లో జరిగిన ఒక విషయం తెలిసింది. అక్కడ సింగపూర్ పార్లమెంట్‌లో ఏమి చెప్పారంటే.. Non-constituency member, Leon Perera ఒక ప్రశ్న అడిగారు. The main question he asked the Minister for Trade and Industry is whether the Government will continue to encourage investment in the Amaravati City Project following the change in the stance of the Government of India in respect of seeking funding for the project. The Minister for Communications and Information and Minister in-charge of Trade Relations, Mr. Iswaran has said "Mr. Speaker, in 2014, the then Government of Andhra Pradesh State sought Singapore's assistance to master plan its new State Capital, Amaravati. Subsequently, a consortium comprising Ascendas-Singbridge Private Limited which is now part of CapitaLand Group and Sembcorp Development Limited was awarded through a Swiss Challenge Process. ఈ స్విస్ ఛాలెంజ్ ప్రాసెస్‌నే ఆరోజు మనం తప్పని చెప్పాము. ఒక పర్టిక్యులర్ కంపెనీకి పనులు అప్పగించేందుకు ఆ ప్రభుత్వం ఒప్పుకుంది. ఈ దేశంలో ఇటువంటి వాటిని ఏ ప్రభుత్వం ప్రోత్సహించకూడదని సుప్రీం కోర్టు తీర్పు చెప్పినా కూడా అందులో చిన్న కారణం చూపి అనైతికంగా వారికి పనులు అప్పగించారు. అందుకు కారణం ఏమిటి అంటే వారితో వీరికి ఉన్న సంబంధం.

రా.7.20

The opportunity to form a Joint Venture with Andhra Pradesh Government company to master-develop the capital using green and sustainable urban solutions in which Singapore companies have globally recognised expertise. This collaboration is complemented by a G-to-G Memorandum of Understanding (MoU) between the Government of Singapore and the Government of AP on training and capacity building, which has been endorsed by the Government of India. ట్రైనింగ్‌కు, కెపాసిటీ బిల్డింగ్ అనే చిన్న అంశానికి సంబంధించి Government to Government. మా అందరికీ చంద్రబాబునాయుడుగారు ఏనాడూ నిజం చెప్పలేదు. మొత్తం కేపిటల్ నిర్మాణం సింగపూర్ కంపెనీలు చేస్తున్నట్టుగా చెప్పారు. అయితే Leon Perera ఊరుకోలేదు. వారు మళ్లీ రెండు సప్లిమెంటరీ క్వశ్చన్స్ వేశారు. Just two brief supplementary questions for the Minister, before I do that let me declare my interest as the CEO of the consultancy అని. అతను ఒక కన్సల్టెన్సీ కంపెనీకి సిఈఓ. పాపం ఆయన దాచిపెట్టలేదు. ఆ దేశంలో ఇలాంటి ప్రాక్టీసెస్ లేకపోవడం మన అదృష్టం. That helps companies investments in India and other Countries. వాళ్లకు హెల్ప్ చేయడం కోసం తీసుకున్న క్వశ్చన్, నాకు చెప్పండి అన్నారు. Firstly, Does the Minister have any sense of the total investment that has been made by Singapore companies in the project to date? Secondly, has there been to date any significant expenditure of the state funds in terms of for example co-investments or grants to support the companies in terms of the project. ఈ రెండూ సప్లిమెంటరీ క్వశ్చన్స్. Minister in-charge of Trade Relations, Mr. Iswaran replied, "Mr. Speaker, the investment made by the company is commercially confidential." అక్కడ చేస్తున్నవి ప్రైవేటు కంపెనీలు కాబట్టి కమర్షియల్‌గా ఆ విషయాలు నేను చెప్పడానికి వీలులేదు అన్నారు. I am not party to their details nor able to give the Member of a response. దానికి సంబంధించిన పార్టీ కాదు, నాకేమీ సంబంధం లేదు అని చెప్పారు. Secondly, in terms of whether there were any subsidies or grants by the Government for investments made in the State? The answer is no. వాళ్ల గ్రాంట్లు గానీ, సబ్సిడీలతో సింగపూర్ ప్రభుత్వానికి సంబంధం లేదు. మనందరికీ G to G అని చెప్పారు. అంటే ఎందుకు వారు అలా చెప్పారు? అలా ఎందుకు చెప్పారనేది వారి మనస్సుకు తెలుసు. ఈ రాష్ట్ర ప్రజానీకాన్ని మోసం చేయడానికి, అనైతిక పనులు చేయడానికి, నమ్మించడానికి ఏదో ఒకటి చేయాలనే ప్రయత్నానికి సత్య దూరమైన మాటలు చెప్పాల్సి వచ్చింది. సింగపూర్ కంపెనీలకు ఇస్తున్నాము అని చెప్పొచ్చు కదా! సింగపూర్ కంపెనీలకు ఇవ్వాలంటే టెండరు పిలవాల్సి వస్తుంది. అందుకు G to G అని చిన్న గమ్మత్తు పెట్టారు. ఇది లీగల్‌గా కరెక్ట్ కావచ్చు. కానీ అనైతికం అంటాను. భవనాల నిర్మాణంలో బ్రహ్మాండమైన టెక్నాలజీకి మన దేశంలో ఐఐటిలు ఉన్నాయి. ప్రపంచంలో పేరు గాంచిన మలేషియా ఉంది. వాళ్లెవరైనా టెండర్లో పాల్గొంటే వారు చెప్పిన కంపెనీలు ఇక రావు. అందుకే వారి ఆవేదన. ఇన్ని అక్రమాలతో చేసిన పనుల్ని ఈ ప్రభుత్వం అంగీకరిస్తే ప్రజల వద్ద ఈ ప్రభుత్వానికి గౌరవం ఉంటుందా అని అంటున్నాను. దీనికోసమా ఇంత పెద్ద మెజారిటీ ప్రభుత్వానికి ప్రజలు ఇచ్చింది? భూములు కొన్నారా, స్థలాలు కొన్నారా అన్నీ పక్కన పెట్టండి. ఇన్ని అక్రమాల తర్వాత వీటిని సమర్థిస్తే ఈ ప్రజాస్వామ్యంలో ప్రజల

తీర్పుకు ఏమి గౌరవం ఉంటుంది? అందుకోసం గౌరవ ముఖ్యమంత్రి చాలా మంచి నిర్ణయం చేశారని నేను అంటాను. ధైర్యంగా, రాజ్యాంగ స్ఫూర్తికి అనుకూలంగా చేశారు. రాజ్యాంగం ఏమి చెప్పిందో ఆవిధంగా చేశారు. శివరామకృష్ణన్ కమిటీ నివేదికను యథాతథంగా అమలుచేశారు.

(అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

శివరామకృష్ణన్ కమిటీని కేంద్రం నియమించింది. ఆ కమిటీ ఏమి చెప్పిందో అదే చేశారు. దీనివల్ల ఇంకో ప్రాంతంలో అభివృద్ధి జరుగుతుంది. కనీసం మాకు కూడా వాటా ఉంది అన్న నమ్మకం కలుగుతుంది.

1/70 చట్టం ప్రకారం గిరిజనులు ఈ దేశంలో ఎక్కడున్నా వారి ప్రాంతాలను రక్షించబడాలి, మైదాన ప్రాంతాల్లో ఉండే మొత్తం వాళ్ల ఆస్తులన్నీ కొనేస్తే మళ్లీ వారు నిరాశ్రయులు అయిపోతారని 1/70 చట్టం వచ్చింది. 1/70 చట్టం మీద ఇప్పటికీ కొంతమంది వాదనలు చేస్తున్నారు. 1/70 చట్టం తీసేస్తే అభివృద్ధి అక్కడ జరుగుతుంది కదా, అందరూ పెట్టుబడులు పెడతారు కదా, అక్కడున్నవాళ్లకు ఉపాధి దొరుకుతుంది కదా అంటారు. అది కరెక్ట్ కాదు. అభివృద్ధి వస్తుంది, కానీ ఆ అభివృద్ధి ఎవరికి చెందుతుంది? ఆ ప్రాంతంలో యజమానులుగా, స్వేచ్ఛగా బ్రతికేవాళ్లు కూలీలుగా, బానిసలుగా, ఇతరుల దగ్గర దేహీ అని బతకాల్సిన పరిస్థితి వస్తుంది. భవనాలు కనిపిస్తాయి, అభివృద్ధి కనిపిస్తుంది, అన్నీ కనిపిస్తాయి, కానీ అక్కడ వారు మిగలరు. వాళ్ల అనాగరికత, అభివృద్ధి అందుకోలేని ఈ ప్రమాణాలన్నీ కలిపి వాళ్లను ముంచేస్తాయి. అందుకే 1/70 చట్టం ప్రకారం వారి ప్రాంతాలు ఇవాల్టికైనా రక్షింపబడ్డాయి. 1/70 చట్టం ప్రకారం ఎంతవరకు గీత గీస్తే ఆ ప్రాంతంలో గిరిజనులు హాయిగా ఉన్నారు. విశాఖపట్టణం జిల్లాలో ఏ ఊరి వరకైతే 1/70 చట్టం పరిధి బోర్డరు వరకూ ఇతరులందరూ వచ్చేశారు. పొరపాటున ఒక ట్రైబల్ గ్రామం 1/70 చట్టం కింద రాకపోవడంవలన ఆ గ్రామంలో ఉన్న భూములన్నీ ఇతరులు కొనేశారు. ఆ ట్రైబల్స్ మళ్లీ మూటాముల్లె సద్దుకుని అడవుల్లోకి పారిపోయారు. ఇది ఒక ఉదాహరణ. ఎప్పుడైనా ఇలా రక్షింపబడాలి.

పాలకుడు ఇలాంటి ఆలోచనలతో ఉండాలి. వారు ఇవన్నీ తెలిసే చేశారు. పాలకుడు అనేవాడు ఎప్పుడైనా కులాలు, మతాలు ఇవన్నీ చూడకూడదు. చివరిగా నిర్ణయం తీసుకోవలసి వచ్చినప్పుడు ఒక పౌరుడిగానే చూడాలీ అని మహ్మద్ జిన్నా చెప్పాడు. ఈయన పాకిస్థాన్‌కు జాతిపిత. మనం మహాత్మాగాంధీని ఎలా పూజిస్తామో అలా పూజించే వ్యక్తి. అలాంటి వాడు కూడా మతప్రాతిపదికన ఒక దేశం రావాలని కోరుకున్ననాడు కూడా చెప్పాడు. కానీ మనం ఒక్కరికే ప్రయోజనం ఇస్తామన్న నిర్ణయాలు ఇంకా చేస్తే మిగతా పౌరుల కడుపు మండదా? అందుకోసం ఈ నిర్ణయం అన్నివిధాలా కరెక్ట్ అయింది. అన్నిటికంటే రాజ్యాంగబద్ధం అయింది. ఇక నేను వివరాల్లోకి పోను. ఆర్థికశాఖమంత్రిగారు చాలా వివరాలు చెప్పారు. మిగతా సభ్యులు కూడా అన్ని విషయాలూ చాలా బాగా చెప్పారు. రాజ్యాంగబద్ధమైన ఒక నిర్ణయాన్ని గౌరవంగా మనం అంగీకరించాలి. వారు చేయలేకపోయారు. చేయగలిగిన ప్రభుత్వాన్ని ఆహ్వానించకుండా మళ్లీ దబాయించడం, ఈ నిర్ణయం తప్పు అని చెప్పే

ప్రయత్నం చేయడం కరెక్ట్ కాదు. వారు ఇన్నిరకాల ప్రయత్నం చేసినా రాష్ట్రంలోని ప్రజల్లో ఎక్కడా మార్పు లేదు. టీవీలు ఆన్ చేస్తే అమరావతిలో ఏదో ఉద్యమం అయిపోతున్నట్టు, పడిపోతున్నట్టు, భగ్గుమంటున్నట్టు, కానీ చూస్తే రాష్ట్ర ప్రజల్లో ఎక్కడైనా స్పందన ఉందా అని గమనించాలి. ఇంకా ఎక్కించాలని చూస్తున్నారు. ప్రజలెవ్వరూ తయారవ్వలేదు, వారే తయారైపోయారు.

(సభలో నవ్వులు)

అక్కడ జనం ఉండరు గనుక అలా బెంజ్ సెంటర్‌కు వెళ్లిపోయారు. ఇంకా జోలె పట్టేస్తున్నారు. ఏం పట్టినా రాష్ట్రంలోని ప్రజల్లో ఎక్కడైనా స్పందన ఉందా? "దూరం" అనే విషయం చెబుతారు. "దూరం" అనే విషయాన్ని ప్రాతిపదికగా తీసుకోకూడదు అన్నది శివరామకృష్ణన్ కమిటీనే చెప్పింది. అమితులందరూ కూడా చెప్పారు. ఈ దేశంలో అనేక రాష్ట్రాలకు సంబంధించిన కేపిటల్స్ అన్నీ మారుమూల ప్రాంతంలోనే ఉన్నాయి. విశాఖపట్టణం అదేమైనా మారుమూల ప్రాంతమా? బ్రహ్మాండంగా అభివృద్ధి చెందిన ప్రాంతమే. జగన్మోహన్‌రెడ్డిగారు తీసుకుపోయి దానిని ఇడుపులపాయలో పెట్టేస్తే అది స్వార్థపూరితమైందని అనుకోవచ్చు. ఈ రాష్ట్రంలో మిగిలిన ఒకే ఒక పెద్ద పట్టణం విశాఖపట్టణం. వెంటనే మనల్ని అబ్జార్బ్ చేసుకోసుకోడానికి కెపాసిటీ ఉన్న పట్టణం.

రా.7.30

విశాఖపట్నంలో పెడితే వారికి అభ్యంతరం వచ్చిందా! విశాఖపట్నానికి ఏమి డిస్‌క్వాలిఫికేషన్స్ ఉన్నాయి. నోరులేని తనమేనా, చెప్పండి. మేము కోరికలు కోరడం లేదు. ఎందుకంటే దీన్ని శ్రీకాకుళంలో పెట్టి అబ్జార్బ్ చేసుకునే పరిస్థితి శ్రీకాకుళానికి లేదు.

(వైజాగ్‌లో భూములు తీసుకొని అక్కడ పెడుతున్నారు, అంతా మీవే అని ప్రతిపక్ష సభ్యులు అన్నారు)

విశాఖపట్నం అవసరం పడుతుంది. ఇలా మాట్లాడడం వల్లే వారు 151 సీట్లను కోల్పోయే పరిస్థితి వచ్చింది.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

విశాఖపట్నం వాసులకు ఎవరైనా వస్తే ఆదరించే మనసు ఉంది. అది ఆదరించడమా లేదా నిస్సహాయులుగా చేయడమా! ఆ ప్రాంతానికి ఎవరైన మామూలుగా బ్రతకడానికి వస్తే అక్కడ నుంచి వారు ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులు అవుతారు, పెద్ద పెద్ద పొజిషన్స్‌లో ఉంటారు, చాలా సంతోషం. అది మా ప్రాంత వాసుల సహృదయం. అదే మా ప్రాంతం నుంచి వలస వెళితే, తండ్రి కూలీగా వెళితే, కొడుకు, మనవడు అందరూ వెళితే, తిరిగి రావాలనుకుంటే మరలా కూలీగా మాత్రమే వస్తాడు. ఏమిటీ అంతరం, అసమానత్వం? ఇది తప్పు కాదా! ఇన్ని సంవత్సరాల తరవాత కూడా ఇటువంటి పరిస్థితి

తప్పు కదా! ఇప్పుడైనా ఒక అవకాశం ఇస్తే దానిని ఆహ్వానించాలి. ఉత్తరాంధ్ర నుంచి ఎవరూ అడగడం లేదు. వారికి భగభగమని మండిపోతున్న గుండెలు మావి. మా ఆవేదనను అర్థం చేసుకునే నాయకుడు దొరకాడనే సంతోషంలో ఉన్నాం, మేమెందుకు బయటికి చెప్పాలి.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

నేను చెప్పినది తప్పు అయితే రాజీనామ చేసి పోటీ చేయమని సభ్యులు అచ్చెన్నాయుడు గారికి చెబుతున్నాను. విశాఖకు రాజధాని వద్దంటున్నానని పోటీ చేసి గెలవమని చెబుతున్నాను.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

అమరావతి సెంటిమెంట్ రాష్ట్రమంతా ఉందని చంద్రబాబు నాయుడు గారు నమ్మించడానికి చూస్తున్నారు. తెలంగాణాలో కేసీఆర్ చేసినట్లు చేయండి. 23 మందిని రాజీనామా చేయించి మళ్లీ గెలవమనండీ, ఎన్ని సీట్లు గెలుస్తారో చూద్దాం. దబాయించి దోపిడీ చేద్దామంటే ఇక కుదరదు.

(అసెంబ్లీని రద్దు చేయండి, మళ్లీ ఎన్నికలకు పోదాం అని ప్రతిపక్ష సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి గారు అన్నారు)

(అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య స్వల్ప వాదోపవాదం చోటుచేసుకున్నాయి)

సెంటిమెంట్‌ను రుజువుచేయండి.

(అంతరాయం)

విశాఖపట్నాన్ని **Executive Capital** గా ఏర్పాటుచేయాలని తీసుకున్న నిర్ణయం ఆ ప్రాంత ప్రజల అనేక దశాబ్దాల మనో వేదన, ఆవేదనను తీర్చిందని అంటాను. అనేక దశాబ్దాలుగా మా ప్రాంతంవైపు పాలకులు ఎవరూ చూడ్డం లేదనే ఆవేదన ఇవాళ కొలిక్కి వచ్చింది. అలాగే రాయలసీమ, ఇతర వెనుకబడిన ప్రాంతాలకు రైట్ అప్రోచ్. కొనసాగాలి. దీనికి మా పూర్తి మద్దతు, ప్రజల మద్దతు ఉంటుంది. అన్ని ప్రాంతాల్నీ అభివృద్ధి చేద్దాం. ఒకరిని ఒకరు దోచుకునే అవకాశం ఇవ్వకూడదు. అలాంటి నిర్ణయాలు ఏమైనా ఉంటే వెతికి కంట్రోల్ చేసే పని ప్రభుత్వాలు చేయాల్సిన అవసరం ఉంది. వాటికి కొన్ని యాక్టులు కూడా ఉన్నాయి. సంపద ఒకే దగ్గర చేరనీయకుండా నిరోధించే చట్టాలు ఉన్నాయి. అనేక కోర్టు చెప్పిన తీర్పులు ఉన్నాయి. సమయం ఎక్కువగా లేదు గనుక వాటి జోలికి పోను.

ఈ నిర్ణయం అన్ని విధాలా రాజ్యాంగబద్ధమైంది, అన్ని ప్రాంతాల వారి మనోభావాలను అర్థం చేసుకున్నది. రానున్న కాలంలో సరైన ఫలితాలు ఇస్తుందని, అందరికీ సంతృప్తి కలుగుతుందని నేను ఆశిస్తూ రెండు బిల్లులను ప్రవేశపెట్టిన ప్రభుత్వానికి హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. ఈ రెండు బిల్లులకు మా అందరి ఆమోదం ఉందని తెలియజేస్తున్నాను. నమస్కారం.

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER): చంద్రబాబు నాయుడు గారూ మాట్లాడండి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRABABU NAIDU): మా సభ్యులకు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి. ఆ ప్రాంతం వారు మాట్లాడాలి. విశాఖపట్నం, శ్రీకాకుళానికి చెందిన మా సభ్యులకు ఐదు నిమిషాలు మాట్లాడే అవకాశం ఇవ్వండి, తరవాత నేను మాట్లాడుతాను. వారి అభిప్రాయాలు చెప్పనీయండి. ఓన్లీ ఫైవ్ మినిట్స్ ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER): చంద్రబాబు నాయుడు గారూ ఇప్పటికే చాలామంది మాట్లాడారు, ఇంకా గుడివాడ అమర్‌నాథ్ గారు, సీదిరి అప్పల రాజు గారు, కృష్ణదాసు గారు, కరణం ధర్మశ్రీ గారు చాలామంది మాట్లాడాలి, they are demanding, దయచేసి చర్చను ఎక్కడో ఒక దగ్గర మనం ముగించాలి, sum up చేసి further గా వెళ్లాలి, మీరు మాట్లాడండి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRABABU NAIDU): అధ్యక్షా, ఉత్తరాంధ్ర కూడా వెనుకబడిన ప్రాంతమని కొంతమంది సభ్యులు మాట్లాడారు. మా సభ్యుల అభిప్రాయాలు కూడా చెబితే అక్కడ ప్రజానీకానికి అర్థం అవుతుంది. ఐదు నిమిషాలు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి. ఒక రాజకీయం పార్టీగా నేను అడుగుతున్నాను. వాళ్ల వాళ్ల ప్రాంతాల నుంచి అభిప్రాయాలు చెప్పారు. ప్రతిపక్షపార్టీగా మేము కూడా మిమ్ములను అభ్యర్థిస్తున్నాం. మా సభ్యుల అభిప్రాయాలు కూడా చెప్పనీయండి. ఇది ఒక వేదిక, అందుకే ఐదు నిమిషాలు మాట్లాడనీయండి.

(అధికారపార్టీ సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు)

MR.SPEAKER: Yes, five minutes only.

శ్రీ వాసుపల్లి గణేశ్ కుమార్ (SRI VASUPALLI GANESH KUMAR)(విశాఖపట్నం దక్షిణం): అధ్యక్షా ధన్యవాదాలు, డా.బాబా సాహెబ్ అంబేడ్కర్ గారి మాట ఒకటి చెప్పాలి. ఆనాడు ఢిల్లీలో రాజధానిని ఏర్పాటుచేసేటప్పుడు ఒక మంచి ప్రభుత్వం లేదు, మొఘల్స్ ఢిల్లీని రాజధానిగా పెట్టారు, but it is very vulnerable. ఈశాన్య దేశాల నుంచి త్రెట్ ఉంది, రెండో రాజధాని ఉండాలని 1950 సంవత్సరంలోనే అతను thoughts of linguistic states అనే బుక్‌లెట్‌లో కేవలం రాజధాని కోసం ఒక చాప్టర్ రాశారు. అందులో రెండో రాజధానిగా హైదరాబాదును ఎంచుకున్నారు. ముంబై అయితే there is a threat because of coastal area, అలాగే కోల్‌కత అయితే టిబెట్ నుంచి త్రెట్ ఉందని చెప్పి హైదరాబాదును ఎంచుకున్నారు. కానీ కాలక్రమేణా అది జరగలేదు. మొన్న తెలంగాణ ఉద్యమంలో ఆ ప్రతిపాదన వచ్చింది.

ప్రస్తుతం భారతదేశంలో సీఏఏ, ఎన్ఆర్సీ జరుగుతున్నాయి, మతపరంగా ప్రధానమంత్రి భారతదేశాన్ని విచ్ఛిన్నం చేస్తున్నారు. ఇక్కడేమో *** పేరుతో మూడు రాజధానులు తీసుకొస్తున్నారు.

(అధికారపక్ష సభ్యులు అభ్యంతరాలు తెలియజేశారు)

అమరావతి కట్టాలంటే లక్ష కోట్ల రూపాయలు కావాలంటారు.

శ్రీ కొడాలి శ్రీ వెంకటేశ్వర రావు (నాని) (SRI KODALI SRI VENKATESWARA RAO)(NANI): (మైక్ లేకుండా) కులాలు ఎక్కడ ఉన్నాయి, ఆయనకు ప్రాంతాలకు, కులాలకు తేడా తెలియడం లేదు.

(అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య స్వల్ప వాగ్వివాదం చోటుచేసుకుంది)

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER): గణేశ్ కుమార్ గారూ, ఉత్తరాంధ్ర పేదరికం నుండి, ఆకలిమంటల నుండి, అవిద్య, వేదన గురించి ఇప్పటివరకు సభ్యులు ప్రసాదరావు గారు చెప్పారు. అలా వచ్చిన దానిని *** మాట మీరు ఉపసంహరించుకోవాలి. దానిని రికార్డుల నుంచి తొలగించాలి.

It's not correct. మీరు ఆవిధంగా attribute చేయడం సరికాదు. మీరు తొందరగా ముగించండి.

రా.7.40

శ్రీ వాసుపల్లి గణేశ్ కుమార్ (SRI VASUPALLI GANESH KUMAR): అధ్యక్షా, అమరావతిని రాజధానిగా ఇదే చట్టసభలో తీర్మానం చేశారు. సుమారు 34వేల ఎకరాల భూమి, 14గ్రామాల్లో, 180చదరపు కిలోమీటర్లలో ఉంది. ఇందాక సభ్యులు మాట్లాడుతూ 8వేల చదరపు కిలోమీటర్లు అని చెప్పారు. 8వేలు కాదు, 180చదరపు కిలోమీటర్లు మాత్రమే. ముంబై రాజధాని సుమారు 603చదరపు కిలోమీటర్లలో ఉంది. ఈరోజు నేను ఒకటే చెబుతున్నాను. మనం ఫైనాన్షియల్ రేషియో ప్రకారం చూసినట్లయితే భారతదేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల రాజధానులు కూడా ...

(అధికార పక్ష సభ్యులు విశాఖపట్నంలో రాజధాని కావాలా వద్దా? ముందు కావాలా వద్దా చెప్పండన్నారు)

*** Expunged as ordered by the Chair

దయచేసి వినండి... అన్ని కేపిటల్ సిటీలు కూడా...... ఫైనాన్షియల్ రేషియోలో వెళుతున్నాయి. ఫైనాన్షియల్ రేషియోలో మనం కారు వేసుకొని వెళతామా లేక ఎండ్లబండి వేసుకొని వెళతామా అనేది ఒకసారి మనం ఆలోచించాలి.

(అధికార పక్ష సభ్యులు ముందు విశాఖపట్నంలో రాజధాని కావాలా వద్దా? కావాలా వద్దా చెప్పండన్నారు)

మిస్టర్ స్పీకర్ (MR. SPEAKER): He is not using the opportunity. మీ నాయకుడు మాట్లాడేందుకు అవకాశమిచ్చాను. దయచేసి మీరు (శ్రీ వాసుపల్లి గణేశ్ కుమార్) కూర్చోండి. చంద్రబాబునాయుడుగారూ మీరు మాట్లాడండి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRABABU NAIDU): అధ్యక్షా, నేను ఒకటే రెక్వెస్ట్ చేస్తున్నాను. ఈ సభలో ఉన్న సభ్యులు వారి వారి అభిప్రాయాలు చెప్పారు. అందరూ నన్ను విమర్శించారు. నేను ఓపికగా విన్నాను కదా! మా సభ్యుల అభిప్రాయాలను చెప్పకుండా చేశారు. ఐదు నిమిషాలు కూడా ఓపిగ్గా లేకపోతే ఎలా? మా సభ్యులు ఎవర్నీ విమర్శించలేదు, కాంట్రవర్సీ కూడా మాట్లాడలేదు. ఈ అసెంబ్లీ ద్వారా ప్రజలందరూ మనల్ని చూస్తున్నారు. మీరు సభ్యుల గొంతు నొక్కే పరిస్థితి చేయడం కరెక్టా?

మిస్టర్ స్పీకర్ (MR. SPEAKER): నేను గొంతు నొక్కితే ఇంతమందికి మాట్లాడే అవకాశం ఎలా వస్తుంది? మీరు అలా మాట్లాడటం సరి కాదు. నేను గొంతు నొక్కితే సభలో ఉదయం నుంచీ మాట్లాడే అవకాశమే మీకు రాదు. మీరు అలా మాట్లాడటం సరి కాదు.

శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి (SRI PEDDIREDDI RAMACHANDRA REDDY): అధ్యక్షా, ఇదే శాసనసభలో గత ఐదు సంవత్సరాల్లో చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అప్పట్లో ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న మా జగన్మోహన్‌రెడ్డిగారికి కనీసం మాట్లాడటానికి అవకాశమివ్వలేదు. ఇప్పుడు మీరు ఉదారంగా ప్రతిపక్షం మాట్లాడటానికి అవకాశం ఇస్తున్నారు. అధికారపక్షంగా ఉన్న మా 151 మందిలో ఎంతమంది మాట్లాడారు. ప్రతిపక్షంగా ఉన్న ఆ 21మందిలో ఎంతమంది మాట్లాడారనేది వారు ఆలోచన చేయాలి. అప్పట్లో మా నాయకుడు మాట్లాడే టప్పుడు మైకు కట్ చేసే వారు, ఇప్పుడు చంద్రబాబునాయుడుగారు మాట్లాడుతున్నారు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRABABU NAIDU): అధ్యక్షా, ఈరోజు మన అమరావతి విషయానికి వచ్చినప్పుడు ఒక రాష్ట్రానికి ఒకే రాజధాని ఉండాలనేది తెలుగుదేశం పార్టీ సిద్ధాంతం. మేము చాలా స్పష్టంగా ఉన్నాం. అదే సమయంలో వివిధ రాజకీయ పార్టీల సిద్దాంతాలు, వారి ఆలోచనలు ఈరోజు మీద్వారా సభ్యులకు, రాష్ట్ర ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత ఉంది. అదేసమయంలో చాలా మంది మంత్రులు, సభ్యులు మాట్లాడారు.

వాళ్లందరూ కూడా మూడు రాజధానుల విషయంలో వారి ఆలోచనా విధానం చెబితే బాగుండేది. కానీ ఎక్కువ సమయం నన్ను వ్యక్తిగతంగా విమర్శించడానికి, నన్ను తిట్టడానికే ఉపయోగించారు. నన్ను ఎన్ని తిట్టినా, ఎగతాళి చేసినా, నవ్వినా, విమర్శించినా పర్వాలేదు. అదేమారుగా ఒక్కొక్కసారి అధికారపక్ష సభ్యులు చేసే విమర్శలు వినలేక మా సభ్యులు కొంతమంది బయటికి వెళ్లే పరిస్థితి వస్తోంది. వారు చేసే విమర్శలను మేము సద్విమర్శలుగా తీసుకుంటున్నాం. వారు మాట్లాడే ప్రతి విషయం కూడా ప్రజలు గమనిస్తారు. మాకు బాధలేదు. ఈ సభ ద్వారా రాష్ట్ర ప్రజానీకానికి ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నాను. రీ-ఆర్గనైజేషన్ యాక్ట్ 2014 ప్రకారం ఆంధ్రప్రదేశ్ రెసిడ్యుయరీ స్టేట్ కింద ఒక కొత్త రాజధాని అవసరం ఉందని కమిటీని కూడా వేశారు. ఈ యాక్ట్‌లో మీరు చూస్తే సెక్షన్ -5(2)లో "After expiry of the period referred to in sub-section (1), Hyderabad shall be the capital of the State of Telangana and there shall be a new capital for the State of Andhra Pradesh." There shall be a new Capital not Capitals" ఆ విషయం మీరు గుర్తు పెట్టుకోవాలి. ఇది రాష్ట్ర విభజన చట్టంలో ఉంది.

(అధికార పక్ష సభ్యులు అభ్యంతరాలు వ్యక్తం చేయసాగారు)

మీరు వినండి. మీకు సభ్యులు ఉన్నారు, మీరు బిల్లు పాస్ చేసుకోవచ్చు. నేను ఇక్కడ మీ అందరి ముందు పెడుతున్నాను. ప్రజలు నిర్ణయించాలి. ఆంధ్రప్రదేశ్ రీ-ఆర్గనైజేషన్ యాక్టు 2014 ప్రకారం ఈ స్టేట్‌కి ఒక రాజధానిని ఏర్పాటు చేసుకోవడానికి ప్రొవిజన్‌ను క్లియర్‌గా పెట్టారు. The Central Government shall constitute an expert Committee to study various alternatives regarding the new capital for the successor State of Andhra Pradesh and make appropriate recommendations in a period not exceeding six months from the date of enactment of the Andhra Pradesh Re-organisation Act, 2014. ఈ యాక్టులోనే మనకు ప్రొవిజన్ ఇచ్చారు. ఈ ప్రొవిజన్ ప్రకారం కేంద్రప్రభుత్వమే శివరామకృష్ణన్ కమిటీని వేసి వీటన్నిటినీ పరిశీలించి ఆరు నెలల్లో నివేదిక ఇవ్వమని చాలా స్పష్టంగా చెప్పింది. హైకోర్టు విషయంలో కూడా చూస్తే "The principal seat of the High Court of Andhra Pradesh shall be at such place as the President may, by notified order, appoint" అని రీ-ఆర్గనైజేషన్ యాక్టులో చాలా స్పష్టంగా ఉంది. తరవాత శివరామకృష్ణన్ రిపోర్టులో "The Committee also recognizes decisions regarding the Capital city or location of the various capital functions is a prerogative of the A P Government in consultation with the Central Government and such others as considered appropriate. The Committee has regarded its tasks essentially in compiling and analysing as much relevant data as available and as could be obtained from the A.P. Government and position its recommendations on the basis". మేము క్లియర్‌గా రికమెండేషన్స్ ఇస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం కలిసి నిర్ణయం తీసుకుంటాయని శివరామకృష్ణన్ కమిటీ చాలా స్పష్టంగా చెప్పింది. The Terms of Reference for the Committee to state alternative for locating new capital for State of Andhra Pradesh after bifurcation అని మొత్తం డీటెయిల్స్ ఇచ్చారు. ఇందులో ఎక్కడా కూడా స్టేట్ గవర్నమెంట్ వయొలేట్ చేయడం జరగలేదు.

రా. 7.50

ప్రజల అభిప్రాయం తీసుకుంటే 46శాతం ప్రజలు 2146మెయిల్స్ విజయవాడ గుంటూరు ప్రాంతంలో వారు పంపించారు. తరువాత విశాఖపట్నం నుంచి 10.46% మెయిల్స్ పంపించారు. తరువాత మిగిలిన ప్రాంతాల నుంచి తక్కువ మెయిల్స్ వచ్చాయి. ఈ కమిటీలో కొంత మంది సభ్యులు చెప్పినది ఒక terms of reference లో ఇందులో మీరు చూస్తే based on its Terms of Reference and review of the experience of other Capital city development projects in India and abroad (IIHS, 2014), the Committee decided to use five screening criteria to examine the potential of the various Districts/urban areas for as capital zones for Andhra Pradesh: water, risk, connectivity, land availability and regional development. A District Suitability index has been computed for each of these five factors, along based on the series of sub-indices listed below: water, risk, connectivity, land and regional index. ఇవన్నీ వేసిన తరువాత వాళ్లు ఫైనల్‌గా ఇచ్చిన రికమండేషన్ లో three clusters of index best performers గా విజయవాడ-గుంటూరు అని ఇస్తూ ఫైనల్‌గా వాళ్లు చెప్పింది విజయవాడ మరియు గుంటూరు cluster followed by Vishakapatnam. ఇప్పుడు వారి సభ్యులు మాట్లాడినట్లు శివరామకృష్ణన్ రిపోర్టులో మూడు క్యాపిటల్స్ పెట్టమని కానీ, విజయవాడ గుంటూరు సరైనది కాదు అని కానీ, లేకపోతే ఏ పబ్లిక్ ఓపీనియన్ ఇచ్చినా, సూటబులిటీ ఇండెక్స్ ఇచ్చినా అన్నింటికంటే ఎక్కువ మెయిల్స్ వచ్చింది విజయవాడ గుంటూరు నుంచి. సెంట్రల్ ప్లేస్ చూసినా ఈ రెండే వస్తాయి. గ్రీన్ ట్రైబ్యునల్‌కు కూడా వీళ్లే వెళ్లి అక్కడ తరచూ వరదలు వస్తాయని చెప్పారు. పేజినెం. 53, 81వ పేరాలో 1853సంవత్సరంలో, 2009సంవత్సరంలో వచ్చిన అసాధారణ వరదల సందర్భంలో కూడా ప్రతిపాదిత రాజధాని ప్రాంతం వరద ముప్పుకు గురికాలేదని తెలుస్తుంది. EIA (Environmental Impact Assessment) నివేదిక ఆధారంగా రాజధాని ప్రాంతాన్ని వరద ముప్పు ప్రాంతంగా పరిగణించలేము అని గ్రీన్ ట్రైబ్యునల్ చెప్పింది. గ్రీన్ ట్రైబ్యునల్‌లో వారి వాదనలు చెప్పారు. రికార్డులు బేస్ చేసుకొని ట్రైబ్యునల్ తీర్పు ఇచ్చింది. అధ్యక్షా ఇంకోపక్కన శివరామకృష్ణన్ రిపోర్టు ఈ ప్రాంతాన్ని సూచించలేదు అని చెప్పారు. ఆ కమిటీ నివేదిక పేజి నెం. 68 లో 96వ పేరాలో శివరామకృష్ణన్ కమిటీ రాజధాని ఎక్కడ ఉండాలో నిర్దిష్టమైన సిఫార్సులు ఏమీ చేయలేదు. ఎక్కడ కూడా ఆయన రిపోర్టులో ఇక్కడ ఉండాలి అని చెప్పలేదు. స్యూటబులిటీ ఇండెక్స్‌లో విజయవాడ, గుంటూరు ప్రాంతానికి హయ్యెస్ట్ రేట్ ఇచ్చారు తప్ప ఎక్కడ మెన్షన్ చేయలేదు. రైతుల వద్ద నుండి భూములు బలవంతంగా లాక్కున్నారు అని ఇంకో ఎలిగేషన్ పెట్టారు. వారి పేజీ నెం.70, 100పేరాలో భూసేకరణ పథకంలో ఏకపక్షంగాకానీ, రైతు ప్రయోజనాలకు భంగం కలిగించే అంశాలు లేవని నిర్ధారణకు వచ్చాం. రైతులు స్వచ్ఛందంగా భూములు అప్పగించడానికి ముందుకు వచ్చారు. భూసేకరణ పథకం రైతులకు మేలేచేస్తుంది అని రుజువు చేస్తుంది. అమరావతి ప్రాంతంలో రాజధాని నగరం నిర్మిస్తే ఆహారభద్రతకు ముప్పు వస్తుంది. ఉదయం నుంచి ఇదే వాదించారు. దీనిని కూడా వాళ్లు ఎగ్జామిన్ చేసి 2014-15లో 17,394 ఎకరాలలో పంటలు వేశారు పత్తి 30.04శాతం, మొక్క జొన్న 22.21%, 22.54%

భూములలో తోటలు ఉన్నాయి. అందువల్ల ఇక్కడ రాజధాని నిర్మిస్తే ఆహార భద్రతకు భంగం వాటిల్లదని చాలా స్పష్టంగా క్లారిటీ ఇచ్చారు. ఎవరు మాట్లాడినా మూడు పంటలు పండుతాయని మాట్లాడుతున్నారు. అధ్యక్షా, ఇది కృష్ణా డెల్టా కాదు. ఇంకొకపక్కన నాగార్జునసాగర్ ప్రాజెక్టు నీళ్లు ఇక్కడికి రావు. ఇక్కడ వాళ్లు లిఫ్ట్ ఇరిగేషన్ పెట్టుకుని కృష్ణాలో ఉండే నీరు తీసుకుని వాడారు. లేకపోతే కొంతమంది వానాకాలం వచ్చినపుడు ప్రత్తికానీ, లేకపోతే వేరే పంటలు వేసుకున్నారు అని క్లియర్‌గా గ్రీన్ ట్రైబ్యునల్‌లో కూడా ఛాలెంజ్ చేస్తే ఫుడ్ సెక్యూరిటీ ప్రాబ్లం వస్తుందని శివరామకృష్ణన్ రిపోర్టు చెప్పిందని ఇప్పుడు మాట్లాడిన వాళ్లు చాలామంది మాట్లాడారు. శివరామకృష్ణన్ చెప్పింది కృష్ణా డెల్టా ఏదైతే ఉందో......(మైకు కట్ చేయబడింది)

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్(SRI BUGGANA RAJENDRANATH): అధ్యక్షా, వారు మాట్లాడుతుంటే మామూలుగా ఇంటరప్ట్ చెయ్యాలి అని అనిపించడం లేదు. కాకపోతే శివరామకృష్ణన్ రిపోర్టు గురించి ప్రతిపక్షనాయకులు మాట్లాడుతూ నా పక్క చూపించి చెప్పినందకు తొందరగా క్లారిఫికేషన్ ఇస్తాను. ఇంతవరకూ ప్రతిపక్షనాయకులు చెప్పింది మాత్రం కంప్లీట్‌గా ఔట్ ఆఫ్ ఆర్డర్ ఉంది. ఏదీ కరెక్టుగా లేదు. చాలా క్లియర్‌గా, ఫాస్ట్‌గా చదువుతాను. There are four volumes of Sivaramakrishnan Committee report. This is one of the volumes. The Sivaramakrishnan Committee Report in Page No.12 mentioned that the Committee's Terms of Reference specifically mentions "least possible dislocation to existing agriculture systems". The Districts of Krishna, Guntur and West Godavari comprise some of the best agricultural lands in the country. Guntur and Krishna have the second highest population in the State of nearly 49lakhs and 45lakhs as well as a work force of nearly 23.8lakhs and 20.48lakhs respectively. Any attempt to convert agricultural land much of which is located along the proposed ring road, into non-agricultural use will seriously displace this work force rendering them unemployed, loss of valuable agricultural land, disappearance of small holdings and farmers and benefit only land speculation and serge profit for the real estate operators. మొత్తం అన్నింటిలో కూడా బెస్ట్ అగ్రికల్చర్ ల్యాండ్స్ ఉన్నాయి. చాలామంది దీనిమీద ఆధారపడి ఉన్నారు. ఇది రియల్ ఎస్టేట్ స్పెక్యులేషన్‌కు దారితీస్తుంది అని చెప్పారు. The water table in this area is generally high. The Geological Survey of India has carried out a seismic micro-zonation in this area and has highlighted the problem of high water table and vulnerable soil types, which together may lead to severe problems of foundations and soil bearing capacities. This itself is one of the reasons why there are not many high rise buildings in this area. ఇంతవరకూ కూడా ఈ ప్రాంతంలో హైరేంజ్ బిల్డింగులు లేకపోవడానికి కారణం ఏమంటే సాయిల్ వీక్ ఉంది అన్నారు. Any invitation to Government offices and institutions to locate within Vijayawada-Guntur urban area may lead to a construction boom and haphazard development. ఇటువంటి ఆలోచన చేస్తే haphazard డెవలప్‌మెంట్, కన్‌స్ట్రక్షన్ బూమ్ అయి స్పెక్యులేషన్‌కు దారి తీస్తుంది అని అన్నారు. The existing infrastructure such as for water supply, sewerage and roads is not adequate and is already showing some stress. ఈ ప్రాంతంలో ఉండే ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏదైతే ఉందో అది గొప్ప నగరం

కట్టేందుకు సరిపోదని చెప్పి ....Though some attempts for improvements have been made under JNNURM, as is proposed to have a Metro Rail facility, communications within the VGTM area may continue to raise problems. ఇది కాక వాళ్లు చెప్పినది ఎక్కడైనా కానీ గ్రీన్ ఫీల్డ్ లొకేషన్ వద్దు అని అన్నారు. The Committee examined three possible approaches for evaluation Greenfield location in which a single city/super city is created, expanding existing cities and distributed development. The Committee does not consider a single large capital city as a feasible option available to Andhra Pradesh as concentration itself has been a major bone of contention in the process of bifurcation. ఇక్కడ ఒక గొప్ప నగరం నిర్మించాలనే ఐడియాని కమిటీ వద్దు అని ఎందుకు అంటుందంటే ఈ విధంగా హైదరాబాద్ నిర్మించడం వలన రాష్ట్ర విభజన జరిగిందని కమిటీ చెప్పింది. It is a very important point. The Committee requested the then Andhra Pradesh Government to indicate some more locations in Rayalaseema and Uttarandhra and whether sizable parcels are available for a large cluster of Government offices. రాయలసీమలో, ఉత్తరాంధ్రలో ప్రభుత్వ భూములు ఎక్కడైనా ఉన్నాయా అని అడిగితే......Unfortunately the Andhra Pradesh Government has not sent this information to the Committee. కానీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఈ సమాచారం పంపించలేదు అని చెప్పింది. Unlike Hyderabad where irrigated agricultural land was not an issue, it is very serious issue in VGTM area. హైదరాబాద్‌లో పెద్ద నీటిపారుదల ఏరియా లేదు కాబట్టి భూసేకరణ సరిపోయింది కానీ ఇక్కడ ఈ ప్రాంతంలో చాలా కష్టం. The Districts of Krishna, Guntur and West Godavari comprise some of the best agricultural lands in the country. దేశంలోనే చాలా మంచి వ్యవసాయ భూమి ఇక్కడ ఉందని. Any attempt to convert agricultural land into non-agricultural use, disappearance of small holdings and farmers and benefit only land speculation and serge profit for the real estate operators. వ్యవసాయ భూమి తీసుకునేటట్లైతే దీనివల్ల రియల్‌ఎస్టేట్ ఆపరేషన్ పెరుగుతుందని చెప్పారు.

రా.8.00

ఇంకొక మాట కూడా చెప్పారు. గౌరవ ప్రధాన ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ 46శాతం ఈ ప్రాంతంలో రాజధాని కావాలన్నారని చెప్పారు. అది కూడా తప్పే. ఆ రోజు పబ్లిక్ ఒపీనియన్ తీసుకొనేటప్పుడు కేవలం 24గంటల సమయం ఇచ్చి ఫోన్‌ద్వారా ఇష్టమున్నవారిని చెప్పమంటే కేవలం 1500 మంది అభిప్రాయం తీసుకొని అందులో 46శాతం చెప్పారని అన్నారు. ఈ రాష్ట్రంలో ఉన్నది 1500 మంది కాదు, అయిదు కోట్ల మంది ప్రజలున్నారని తెలియజేస్తున్నాను.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి(SRI GORANTLA BUTCHAIAH CHOWDARY): (మైక్ లేకుండా) అధ్యక్షా, ప్రతిపక్ష నాయకుడు మాట్లాడిన తరవాత మంత్రిగారు సమాధానం చెప్పవచ్చు. కానీ మంత్రిగారు అడుగడుగునా అడ్డు వస్తున్నారు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు(SRI NARA CHANDRABABU NAIDU): అధ్యక్షా, మంత్రిగారు వారికి కన్వీనియెంట్‌గా ఉన్న పేరాలను మాత్రమే వారు చెబుతున్నారు. కోర్టులో న్యాయవాదులు వాదిస్తున్నప్పుడు జడ్జిగారు అన్నీ వింటారు. జడ్జిమెంట్‌లో అవన్నీ రాస్తారు, ఫైనల్‌గా ఆపరేషన్ పోర్షన్ చాలా ముఖ్యమైనది. శివరామకృష్ణన్ కమిటీ సూటబలిటీ ఇండెక్స్‌లో రిస్క్, కనెక్టివిటీ, నీరు, భూమి అదే విధంగా రీజనల్ డెవలప్‌మెంట్ గురించి ఆయన కన్‌క్లూజన్‌లో ఆపరేషన్ పోర్షన్‌లో ఏమి చెప్పారంటే, విజయవాడ ప్రాంతంలో భూమికి -0.64 వచ్చింది. గుంటూరు, విజయవాడ ప్రాంతాలకు 2.43, విశాఖపట్నానికి 1.0 సూటబిలిటీ ఇండెక్స్ వచ్చింది. ఈ విషయం ఆపరేషన్ పోర్షన్‌లో చాలా స్పష్టంగా చెప్పింది. కేవలం వారు చెప్పడమే కాదు, వారు ఐఐహెచ్ఎస్‌కు ఇవ్వగా అంతర్జాతీయంగా బెస్ట్ ప్రాక్టీసెస్ తీసుకొని వారు అధ్యయనం చేసి రిపోర్టు ఇచ్చారు. వారు ఎంత మంది దగ్గర ఒపీనియన్ తీసుకున్నారో, ఏవిధంగా తీసుకున్నారో, టెలిఫోన్‌ద్వారా ఎన్ని వచ్చాయో, మాములుగా ఎన్ని వచ్చాయో కూడా చెప్పారు. మొత్తం 4828 మంది అభిప్రాయం తీసుకోగా అందులో 2191 మంది గుంటూరు, విజయవాడ ప్రాంతానికి ఒప్పుకున్నారు. అంటే అందులో 46శాతం ఒప్పుకున్నారు. వారు చెప్పినట్లుగా వారికి నచ్చిన రిపోర్టు ఇచ్చినవారు నిపుణులని వారిని బ్రహ్మాండంగా పొగుడుతున్నారు. వారిచ్చిన రిపోర్టులో కన్‌క్లూజన్ గురించి చెబితే ప్రభుత్వానికి బాధ కలుగుతుంది. ఇలాంటి విమర్శలు వద్దు. వారిచ్చిన రిపోర్టులో ఈ ప్రభుత్వం ఫైనల్‌గా ఏమి తీసుకున్నదంటే, చివరగా పబ్లిక్ ఒపీనియన్ తీసుకున్నారు. ఈరోజు చాలామంది సీనియర్ నాయకులు ఆర్గ్యూ చేశారు. రాష్ట్రంలో చిన్న కుర్రాడిని అడిగినా గత ప్రభుత్వంలో చాలా వెనుకబడిన జిల్లా అంటే మన జిల్లానే. కారణాలు ఏమైనా కావచ్చు, నాయకులుగా మనం బాగా మాటలు చెబుతున్నాం. పనిచేయడంలో, అభివృద్ధి చేయడంలో మాత్రం వెనుకబడిపోయాం. అలాంటి నాయకులు కూడా ఇక్కడ మైక్ దొరికింది కాబట్టి ఉపన్యాసాలు చెబుతున్నారు. అందుకు బాధ లేదు. శివరామకృష్ణన్ కమిటీ రిపోర్టు వచ్చిన తరవాత in consultation with the Central Government రాష్ట్ర ప్రభుత్వం ఫైనలైజ్ చేయవచ్చు. కాబట్టి అలా కసరత్తు చేశాం. ఆ విధంగా సంప్రదించిన తరవాత, అన్ని మార్గాలను ఆలోచించిన తరవాత ఎక్కడ కరెక్ట్‌గా ఉందని అనుకున్నప్పుడు this is the best place అని తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం రాగద్వేషాలకు అతీతంగా భావితరాల భవిష్యత్తుకోసం తీసుకున్న నిర్ణయం విజయవాడ, గుంటూరు మధ్యలోని ఈ అమరావతి ప్రాంతం.

(అధికార పక్ష సభ్యులు ఓహో, ఓహో, ఇన్‌సైడ్ ట్రేడింగ్ గురించి కూడా చెప్పండి అన్నారు)

ఇన్‌సైడ్ ట్రేడింగ్, ఔట్‌సైడ్ ట్రేడింగ్ గురించి కూడా చెబుతాను. అందుకు బాధ లేదు. ఇపుడు చాలామంది మాట్లాడారు. హైదరాబాదు నుంచి ఎందుకు వచ్చావని నన్ను చాలామంది అన్నారు. ఈ సభలోనున్న శాసనసభ్యులొకరు హైకోర్టుకు, సుప్రీంకోర్టుకు కూడా వెళ్లారు. అందులో ఏమాత్రం వాస్తవం లేదని, అది కూడా assuming that it is his voice. There is nothing in that అని కూడా చెప్పారు.

(శ్రీ ఆళ్ల రామకృష్ణారెడ్డిచే అంతరాయం)

వారికి *** లేదు కాబట్టి వారు మాట్లాడుతూనే ఉంటారు. నేను దాని గురించి మాట్లాడను. హైకోర్టు జడ్జిమెంట్‌లో చాలా స్పష్టంగా చెప్పిన తరవాత వారికి సభ్యత లేదు కాబట్టి ఇంకా వారు మాట్లాడుతున్నారు. దాని గురించి నేను మాట్లాడదలచుకోలేదు. గ్రీన్ ట్రైబ్యునల్‌లో వాదనలు చూస్తే 100వ పేజీలో 161 పేరాలో చట్టంలోని 5వ సెక్షన్ ప్రకారం పదేళ్ల తరవాత హైదరాబాదు కేవలం తెలంగాణ రాష్ట్రానికే రాజధానిగా ఉంటుంది, అందువల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కొత్త రాజధాని అవసరం కాబట్టి ఏర్పాటుచేయాలి. ఈ పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం త్వరితగతిన రాజధానిని ఏర్పాటుచేసుకోవడం అవసరం కాబట్టి ఏర్పాటుచేసుకోవాల్సిన అవసరం వచ్చింది. పదేళ్లు ఉమ్మడి రాజధానిగా ఉన్నప్పుడు ఎందుకు రాజధానిని మార్చారని అంటున్నారు. అంటే ఇంకా మనం హైదరాబాదులోనే ఉండాలా? మనం హైదరాబాదులో ఉంటే మనం తినే తిండి దగ్గరనుంచి అన్నింటిపై పన్నులు కట్టాలి. అది వారి ఆలోచన. కానీ ఆరోజు రాజధానిని మార్చాలనుకుని నిర్ణయించి కష్టాలు పడినా స్టెబిలైజ్ చేయడానికి అన్నివిధాలుగా ప్రయత్నం చేశాం.

(అధికార పక్ష సభ్యులు ఓటుకు నోటు అన్నారు)

ప్రతి శుక్రవారం కోర్టుకు పోయేవారు కూడా మాట్లాడితే నేనేమని చెప్పాలి. వారికి *** **లేదు.** వాటి గురించి నేను మాట్లాడదలచుకోలేదు. వాటిని గురించి వదలిపెట్టమనండి. వాటి గురించి మాట్లాడితే చాలా మాట్లాడాల్సి వస్తుంది. ఈరోజు అమరావతికే కన్‌ఫైన్ అవుదాం, తరవాత అన్నింటి గురించి మాట్లాడదాం. ఏమీ బాధ లేదు. ఎవరు ఏమి అడిగినా అన్నింటికి సమాధానం చెబుతాను. అమరావతి రాజధానిగా అనువైనది కాదని వాదించారు. గ్రీన్ ట్రైబ్యునల్ తీర్పులో పేజీ నం.114 పేరా నం.167లో రాష్ట్రానికి ఒక రాజధాని తప్పకుండా ఉండాలి. ప్రస్తుతమున్న ప్రాంతం నుంచి మరో మెరుగైన ప్రత్యామ్నాయం ఏదీ ట్రైబ్యునల్ దృష్టికి రాలేదు. ఈ ప్రణాళికను అమలుచేసే దిశలో ప్రజాధనంతోబాటు ఇప్పటికే భారీ నిర్మాణాలు చేపట్టారు, ఈ దశలో నిషేధిత ఉత్తర్వులు విధించడంవల్ల రాష్ట్ర ఆర్థిక ప్రయోజనాలు తీవ్రంగా దెబ్బతింటాయి. పైగా ఈ ప్రాంతంలో పర్యావరణ, జీవావరణ పరిస్థితులు కూడా క్షీణిస్తాయి. ఇలాంటి ఉత్తర్వులతో ప్రయోగాలకంటే ఎక్కువ నష్టం జరుగుతుందని చాలా స్పష్టంగా తీర్పు ఇచ్చారు. ఉదయం నుంచి దీనిపైనే కదా వాదించినది. వారి వాదనలన్నింటిని గ్రీన్ ట్రైబ్యునల్ తీర్పులో చాలా స్పష్టంగా చెప్పారు. రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ తరవాత ఏర్పాటుచేసిన కమిటీ సభ్యులకంటె గొప్ప వ్యక్తులు. రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ చట్టంలో ఏముందో కూడా చెప్పాను. భారతదేశ చరిత్రలో స్వాతంత్ర్యం వచ్చిన తరవాత మన రాష్ట్రంలో 17వ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు. ఒక్కో రాష్ట్రంలో పది మంది, ఇరవై మంది, ముప్పై మంది ముఖ్యమంత్రులుగా చేశారు. ఇప్పటివరకు ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి కూడా రాజధానిని మార్చాలని అనుకోలేదు. అలాంటివారిలో మొట్టమొదటి

*** Expunged as ordered by the Chair

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిగారు. It is a settled issue. దానిని మార్చడానికి వీరికి అధికారం లేదు. ముఖ్యమంత్రి మారినపుడల్లా రాజధాని మారితే దానికి అంతు ఉండదు.

మిస్టర్‌స్పీకర్(MR.SPEAKER): చంద్రబాబు నాయుడుగారూ, ఇది రాజధాని మార్పు కాదు, వికేంద్రీకరణ. ఇది మార్పు కాదు. లెజిస్లేచర్ కేపిటల్ ఇక్కడే ఉంటుంది కదా! వికేంద్రీకరణ.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు(SRI NARA CHANDRABABU NAIDU): అధ్యక్షా, ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి వికేంద్రీకరణ గురించి మాట్లాడారు తప్ప పరిపాలనా వికేంద్రీకరణ గురించి మనమొక్కరిమే మాట్లాడుతున్నాం. నేను చెప్పినదంతా వింటే మీరు మాట్లాడవచ్చు.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు(SRI KINJARAPU ATCHANNAIDU): (మైక్ లేకుండా) సార్, మీరు మంత్రిపదవి తీసుకుని కిందకు వచ్చేయండి సార్.

మిస్టర్‌స్పీకర్(MR.SPEAKER): అచ్చెన్నాయుడుగారూ, ఆ సమయం వచ్చినపుడు వస్తాలే. అపుడు నీ సంగతి కూడా చూస్తాను, వస్తాను, తొందరపడకు.

రా.8.10

SRI NARA CHANDRABABU NAIDU: We welcome you Sir.

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER): మీరు మాట్లాడండి సార్.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRABABU NAIDU): అధ్యక్షా, ఢిల్లీ ఒక కార్నర్‌లో ఉందని చాలా మంది మాట్లాడారు. ఒక విషయం మనం గుర్తు పెట్టుకోవాలి. పాకిస్తాన్, బంగ్లాదేశ్ ఉన్నప్పటి నుంచి ఢిల్లీ రాజధానిగా ఉంది కాబట్టి అది కంటిన్యూ అయింది. చెన్నై గురించి మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, ఒడిశా ఇవన్నీ మద్రాసు ప్రెసిడెన్సీలో ఉన్నాయి. ఈ విషయం మరచిపోతే ఎలా? అంటే మీరు చరిత్ర చదువుకోకుండా వక్రీకరించి మాట్లాడుతున్నారు. బెంగుళూరు కూడా ఒక మెగాసిటీ కింద వాళ్లు పెట్టుకున్నారు. ఒక విషయం గుర్తు పెట్టుకోవాలి. రాష్ట్రంలో హయ్యస్ట్ పర్‌కేపిటా ఉండే ప్లేసు విశాఖపట్టణం. లోయస్ట్ పర్ కేపిటా ఉండే ప్లేసు విజయనగరం, శ్రీకాకుళం. విశాఖపట్టణంలో ఆఫీసు పెట్టినందువలన, పక్క జిల్లాలో అభివృద్ధి అయిపోలేదు. విజయవాడ పక్కనే మచిలీపట్టణం ఉంది. మచిలీపట్టణం జిల్లా హెడ్‌క్వార్టర్ అయినా అభివృద్ధి కాలేదు. విజయవాడ అభివృద్ధి అయింది. చిత్తూరు, తిరుపతిలలో తిరుపతి అభివృద్ధి అయింది. చిత్తూరు జిల్లా హెడ్‌క్వార్టర్ అయినప్పటికీ అభివృద్ధి కాలేదు.

అధ్యక్షా, మొత్తం ఆఫీసులన్నీ ఢిల్లీలో ఉన్నాయి. అన్నీ ఆఫీసులు ఢిల్లీలో ఉంటే సౌత్ ఇండియా అభివృద్ధి అయింది గానీ నార్త్ ఇండియా అభివృద్ధి కాలేదు. కర్ణాటక, తమిళనాడు, కేరళ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఈ విధంగా దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే సౌత్ ఇండియా అభివృద్ధి అయింది. అంటే

రాజధానుల వలన అభివృద్ధి కాలేదు. ఆఫీసుల వలన అభివృద్ధి కాలేదు. అభివృద్ధి చేస్తే అభివృద్ధి అవుతుంది. ప్రజలు కష్టపడితే అభివృద్ధి అవుతుంది తప్ప ఇలాంటి విషయాలు మాట్లాడి ప్రజల్ని మభ్యపెట్టడం కరెక్టు కాదు. ఇంకొక విషయం గుర్తు పెట్టుకోవాలి. దిల్లీలో **different offices different places** లో ఉన్నాయి. 78 సంవత్సరాల ఇండిపెండెంట్ సందర్భంగా దిల్లీలో మొత్తం ఆఫీసులను రెండున్నర సంవత్సరాల లోపల దిల్లీలో మారుమూల ఉండే ఆఫీసులన్నీ ఇండియాగేట్, రాష్ట్రపతి భవన్ మధ్యలోకి తీసుకుని వచ్చి నూతన పార్లమెంటు సహా మొత్తం పూర్తి చేస్తున్నారు. అంటే వాళ్లు డిఫరెంటు ప్లేసెస్‌లో ఆఫీసులున్నాయని వదిలి పెట్టలేదు. అలాంటి ఒక పద్ధతి పెట్టుకుని మొత్తం ఇవన్నీ కలిపే పరిస్థితికి వచ్చారు. ఇంకో విషయం మనం గుర్తు పెట్టుకోవలసింది ఎప్పుడూ కూడా ప్రపంచంలో ఎక్కడ రాజధానులను పెట్టినా సెంటర్ ప్లేసు చూశారు. ఈరోజు రాయలసీమలో కర్నూలు నుంచి, అనంతపూర్ నుంచి వైజాగ్‌కు 21 గంటలు ప్రయాణం చేయాలి. మీకు విమానాలున్నాయి. మీ వద్ద అవినీతి డబ్బులున్నాయి. కానీ ప్రజలకు ఆ డబ్బులు లేవు. వాళ్లు అక్కడి నుంచి బస్సులో రావాలి.

(శ్రీ కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలని కోరారు)

శ్రీ కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు(SRI KODALI SRI VENKATESWARA RAO)(NANI): అధ్యక్షా ఈ రాష్ట్రంలో అత్యంత ఎక్కువ విమానాల్లో, హెలికాప్టర్లలో ప్రయాణం చేసి బతికున్న అవినీతిపరులెవరో ఒకసారి లిస్టు తీయాలి. ఈ దేశంలో స్పెషల్ ఫ్లైట్లు వేసుకుని ఇప్పుడు కూడా విమానాల్లో తిరుగుతున్నారు. హెలికాప్టర్‌లో తిరుగుతున్నారు. *** లేకుండా మాట్లాడతారు. (శ్రీ నారా చంద్రబాబు నాయుడు వైపు చేయి చూపిస్తూ) లిస్టులు చూస్తే మీరే అవినీతిపరులవుతారు. ఆయన శుక్రవారం కోర్టు అంటాడు. శుక్రవారం కోర్టుకు వెళ్లడానికి కారణం ఎవరు, ఈయన, సోనియా గాంధీ గారు కాదా? ఈయన వెళ్లి అవసరమైతే కాళ్లు పట్టుకుంటాడు, జోలెపట్టుకుని అడుక్కుంటాడు. అంత వయస్సు వచ్చింది. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి గారి గురించి మాట్లాడేటప్పుడు *** దగ్గర పెట్టుకుని మాట్లాడమని చెప్పండి. *** మాటలు మాట్లాడవద్దని చెప్పండి.

అధ్యక్షా, నేను ఈరోజు అమరావతి గురించే కన్‌ఫైన్ అవుతాను. ఆ విషయాలన్ని ఇంకోసారి మాట్లాడదాము. వాళ్లు నన్ను తిట్టినా కూడా బాధ లేదు. నేను డీవియేట్ కావడం లేదు.

(ఆయనకు *** లేదు అని శ్రీ కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు అన్నారు)

అధ్యక్షా, పరవాలేదు. ఈరోజు రాష్ట్రంలో ప్రజల కన్వీనియెన్స్ ఒకసారి చూస్తే కర్నూలు, చిత్తూరులో కుప్పం నియోజకవర్గం, అనంతపూర్ ప్రజలందరూ దాదాపుగా 1100 కిలోమీటర్లు ప్రయాణం చేయాలి. రాయలసీమ జిల్లాలకు హైదరాబాద్, చెన్నై, బెంగుళూరు, తిరువనంతపురం దగ్గరగా ఉన్నాయి. విశాఖపట్టణం వాటి కంటే దూరం. ఆ విషయాలన్నీ మనం గుర్తుపెట్టుకోవలసిన

*** Expunged as ordered by the Chair

అవసరముంది. ఈరోజు ఎక్కడ రాజధాని పెట్టినా నీళ్లు కావాలి. మంచినీళ్లు కావాలంటే ఇక్కడ కృష్ణానది, గోదావరి నది ఉంది. ఈ రెండూ లింక్ చేశాము. మీకు ఏ మాత్రం విశాఖపట్టణం పైన అభిమానం ఉండి ఉంటే ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ఇప్పటిలోగా మీరు పూర్తి చేసి ఉంటే ఈ సంవత్సరం నీళ్లు పోయేవి. మీరు ఆ పని చేయలేదు. ఆసుపత్రులకు కూడా నీళ్లు క్యారీ చేస్తున్నారు. దీనినిబట్టి చూస్తేనే అర్థమవుతుంది.

(శ్రీ కరణం ధర్మశ్రీచే అంతరాయం)

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER): ధర్మశ్రీ గారూ మాట్లాడకండి. చంద్రబాబు నాయుడు గారూ మీరు పూర్తి చేయండి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు(SRI NARA CHANDRABABU NAIDU): పూర్తి చేస్తాను. అప్పుడే కంప్లీట్ చేయమంటారా? మా పార్టీ వ్యూస్ చెప్పనీయండి.

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER): మీరు చెప్పండి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు(SRI NARA CHANDRABABU NAIDU): అధ్యక్షా, నన్ను ఒక్కొక్కరు గంట, రెండు గంటల సమయం తీసుకుని తిట్టారు. బాధ లేదు. నన్ను సబ్జెక్టు చెప్పనీయండి.

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER): మీరు మాట్లాడండి అని చెబుతున్నాను.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు(SRI NARA CHANDRABABU NAIDU): నన్ను సబ్జెక్టు చెప్పనీయండి. అధ్యక్షా, ఈ ప్రాంతంలో ఏదైతే సాయిల్ స్ట్రెంగ్త్ లేదని మాట్లాడారు. చాలా స్పష్టంగా ఐఐటి చెన్నైవారు బెస్ట్ శాండ్ సాయిల్ వివరాలతో సహా చెన్నైలో ఎంతవుతుంది, హైదరాబాద్‌లో ఎంతవుతుంది, ఇక్కడ ఫౌండేషన్ కాస్ట్ ఎంతవుతుంది అదే మాదిరిగా ఫౌండేషన్‌కి ఏ విధంగా అనుకూలంగా ఉంది ఈ ల్యాండ్ బేరింగ్ కెపాసిటీ ఏవిధంగా ఉందో చాలా స్పష్టంగా రిపోర్టు ఇచ్చారు. అందులో కూడా క్లారిటీ ఉంది.

(అధికార పక్ష సభ్యులు శ్రీ బియ్యపు మధుసూదన్ రెడ్డిచే సభకు అంతరాయం)

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER): మధుసూదన్ రెడ్డి గారూ దయచేసి ఆగండి. ప్లీజ్...

శ్రీ నారా చంద్రబాబు నాయుడు(SRI NARA CHANDRABABU NAIDU): అధ్యక్షా, బోస్టన్ కన్సల్టెన్సీ కమిటీ రిపోర్టు ఒకటి ఇచ్చింది. ఆ రిపోర్టులో చెన్నై ఐఐటి వాళ్లు మాకు రిపోర్టు ఇచ్చారని కోట్ చేశారు. మేము క్లారిటీ అడిగితే చాలా స్పష్టంగా అమరావతి ముంపుకు గురవుతుందని మేము స్టడీ చేయలేదని చాలా స్పష్టంగా ఐఐటి చెన్నై వాళ్లు నివేదిక ఇచ్చారంటే ఈ ప్రభుత్వం తయారు

చేసే రిపోర్టులు గానీ వీళ్లు పెట్టుకున్న కన్సల్టెన్సీలు గానీ బోగస్ కాకపోతే ఇంకేమిటో మీరొకసారి ఆలోచించండి. అధ్యక్షా, ఈరోజు సభ్యులందరూ మాట్లాడారు.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్(SRI BUGGANA RAJENDRANATH): అధ్యక్షా, రెండు నిమిషాలు. దయచేసి ఏమీ అనుకోవద్దండీ. పదే పదే ప్రతిపక్ష నాయకులు గారు సాయిల్ బేరింగ్ కెపాసిటీ గురించి మాట్లాడతారు. అంటే తెలిసి మాట్లాడుతున్నారా, తెలియక అమాయకంగా మాట్లాడుతున్నారో నాకు సందేహం వస్తున్నది. సాయిల్ బేరింగ్ ఏముంది. సింపుల్‌గా పటుత్వం ఎంతుంది, బలమెంతుందో చూస్తారు. మెతకభూమికి పటుత్వం ఉండదు. గట్టి భూమికి పటుత్వం ఉంటుంది. దానికి చెకప్ కూడా అవసరమా? ఇదంతా మెతకభూమి. 30 మీటర్లు లోపలకు పోవాలి. ఇక్కడ పటుత్వం ఉంటుందా, బెంగుళూరులో, హైదరాబాద్‌లో, వైజాగ్‌లో రాళ్ల భూమి ఉండేచోట పటుత్వం ఉంటుందా? ఇక్కడ ఫౌండేషన్ ఎంత లోతుకు పోవాలి. అది చాలదా తెలియడానికి. దానికి మరలా ఫిగర్స్ కావాలా? రెండవది ఐఐటి చెన్నై రిపోర్టు గురించి చెబుతున్నారు. వర్షాలు వస్తే వరదలు వస్తాయని ఎవరికి తెలియదు? కరకట్ట మొదట్లో పంప్ హౌస్ కొండవీటి వాగు వస్తుందని కట్టారు. ఈ భూమి అంతా కృష్ణానది కంటే తక్కువలో ఉందా, లేదా? నది కంటే తక్కువ హైట్‌లో ఉంది కాబట్టే ఎప్పుడన్నా పెద్ద వర్షం వస్తే ఈ పక్కన నీళ్లు వస్తాయి. కొండవీటి వాగు వస్తే ప్రతీ సంవత్సరం వర్షాలు పడినప్పుడు ఇంచుమించుగా మూడు వారాలపాటు 23 వేల ఎకరాలు inundate మునిగిపోతుంది. మునిగిపోతుంది కాబట్టే నది పైన ఉంది. కొండవీటి వాగు కింద ఉంది. ఈ నీళ్లు అటుపక్కకు పోవు కాబట్టే వాళ్లు రూ.600 కోట్లు ఖర్చు పెట్టి పంప్ హౌస్ కట్టింది. ఫ్లడ్ రాదంటే రూ.600 కోట్లతో పంప్‌హౌస్ కట్టవలసిన అవసరమేముంది, అక్కడ వైకుంఠపురం బ్యారేజీ దగ్గర ఇంకొక పంప్ హౌస్ కట్టవలసిన అవసరమేముంది? మూడు పెద్ద పెద్ద చెరువులు ప్లాన్ చేసి దాదాపు వేల కోట్ల రూపాయలతో నీళ్లను అవతలవైపుకి తోడిపించవలసిన అవసరమేముంది?

రా.8.20

దానికి మళ్లా సైన్టిఫిక్ ఎక్స్‌ప్లనేషన్ అవసరమా అధ్యక్షా? ఇది చాలా అన్యాయంగా ఉంది. సాయిల్ బేరింగ్ – మెతక భూమి – మెతక భూమిలో పటుత్వం ఎక్కువగా ఉంటుందా గట్టి భూమిలో పటుత్వం ఎక్కువగా ఉంటుందా? ప్రతి రిపోర్టు ఏమంటుంది? సారవంతమైన భూమి, బ్రహ్మాండమైన భూమి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే కాకుండా భారతదేశంలోనే వ్యవసాయానికి మంచి భూమి ఇది. కాకపోతే ఇది వ్యవసాయానికి మంచిది. దీనిని దయచేసి చెడగొట్టొద్దండని చెబుతుంటే పదేపదే సాయిల్ బేరింగ్ కెపాసిటీ అంటారు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు(SRI NARA CHANDRABABU NAIDU): అధ్యక్షా రాజేంద్రనాథ్ గారు చాలా తెలివైనోడు. ఆయన అవసరమైతే ఎక్స్‌పర్ట్ కమిటీ రిపోర్ట్ అంటాడు లేకపోతే ఓన్ రిపోర్టు గురించి చెబుతాడు. మేము మాత్రం ఎక్స్‌పర్ట్ కమిటీ రిపోర్ట్ గురించి చెబుతున్నాము. ఇది

ఐఐటి, చెన్నైవారు ఇచ్చింది. అమరావతిలో ర్యాఫ్ట్ ఫౌండేషన్ వేసి సెక్రటేరియట్, హెచ్ఓడీలకు ఫైవ్ టవర్స్‌ని కడితే దీనికి 11 మీటర్లలోనే మంచి హార్డ్ సాయిల్ వచ్చింది. కాబట్టి ర్యాఫ్ట్ ఫౌండేషన్‌కి పోవచ్చని చాలా స్పష్టంగా నివేదికలో ఇచ్చారు. అదే చెన్నైలో 30 నుంచి 40 మీటర్ల లోతుకి వెళ్లాలి అది పైల్ ఫౌండేషన్. హైదరాబాద్‌లో అయితే బ్లాస్టింగ్ కూడా చేయాలి. పై నుంచి చాలా హెవీ స్టోన్స్ ఉంటాయి. కాబట్టి బేస్‌మెంటుకు పోవాలంటే 7.1 మీటర్లకు పోయి పైల్ ఫౌండేషన్ 4.5 మీటర్లు వేసి ఆ విధంగా మొత్తం 11.6 మీటర్లు వేయాల్సి ఉంటుంది. ఇవన్నీ కలుపుకుంటే కాస్ట్ ఎఫెక్టివ్ ఫౌండేషన్ ఉండేది. ప్రక్కన నది ఉంది కాబట్టి ఆ సాయిల్స్ అన్నీ అదే మాదిరిగా ఉన్నాయంటున్నాడు. అది కరెక్టు కాదు. ఇక్కడ కూడా కొండలున్నాయి, హార్డ్ సాయిల్ ఉంది, ఆ విషయాన్ని మర్చిపోయి ఏదో కావాలని మాట్లాడటం కరెక్టు కాదని నేను చెప్పాను.

శ్రీ బొత్స సత్యనారాయణ(SRI BOTCHA SATYANARAYANA): అధ్యక్షా ఆయన ఐఐటి రిపోర్టు గురించి చెబుతున్నారు. ఫైనాన్స్ మినిస్టర్ గారొచ్చి ప్రాక్టికల్‌గా జరుగుతున్న విషయాలను చెబుతున్నారు. మనం ఇప్పుడు ఉన్న ఈ అసెంబ్లీ భవనాన్ని ఆయన హయాంలోనే నిర్మించడం జరిగింది. దీనికి వంద అడుగుల పునాదిని వేశారా లేదా? అంటే 30 మీటర్ల పునాదిని వేశారా లేదా? అది చెప్పమనండి. అది వాస్తవమా కాదా? ఇది సత్యదూరమెన మాట? ఇది సత్యదూరమైనది అయితే చెప్పమనండి. ఆయన హయాంలోనే జరిగింది కదా? ఎందుకు ఇవన్నీనూ.. ఏదైతే ఇందాక చెప్పారు కదా అధ్యక్షా.. ఇప్పుడు కట్టబోతున్న కొత్త అసెంబ్లీకి ఫౌండేషన్ వేశారన్నారు. అక్కడ కూడా 33 మీటర్ల ఫౌండేషన్ వేయాల్సొస్తుంది.

(అంతరాయం)

డా. నిమ్మల రామానాయుడు (DR.NIMMALA RAMANAIDU): (మైక్ లేకుండా) అక్కడ ర్యాఫ్ట్ ఫౌండేషన్‌కి ఇచ్చారని రిపోర్టు ఉంది. 50 ఫ్లోర్లతో నిర్మిస్తున్న ఐకానిక్ బిల్డింగ్స్ కూడా ర్యాఫ్ట్ పౌండేషనే.

శ్రీ బొత్స సత్యనారాయణ(SRI BOTCHA SATYANARAYANA): 30 వేల క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ వేయాల్సి వచ్చిందా అది కాకుండా, రేపు ఆయన నేను కలిసి వెళతాము. ఎన్ని అడుగులకు వెళ్లారో ఆయన్ని నేను తీసుకెళ్లి మాట్లాడతాను. అప్పుడు ఆయన ఏమి చెబుతాడో చూద్దాం. ఎందుకు అధ్యక్షా ఈ సత్యదూరమెన మాటలు? ఈ టెంపరరీ అసెంబ్లీ భవనం ఆరు లక్షల ఎస్ఎఫ్‌టి, దీనికి రూ.620 కోట్లను ఖర్చు చేశారు. ఇది నిజం కాదా చెప్పమనండి. రూ.620 కోట్లు ఖర్చయ్యిందంటే ఒక square feet ఎంత అవుతుందో చెప్పమనండి. రూ.10 వేలు అవుతుంది. రూ.10 వేలు ఖర్చయ్యిందంటే అందులో అవినీతి జరిగింది పూర్తిగా దోచేశారు అధ్యక్ష.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు(SRI KINJARAPU ATCHANNAIDU)(మైక్ లేకుండా) ః రూ.10 వేలు అంటే కేవలం కన్‌స్ట్రక్షన్‌కి కాదు, టీవీలు, కుర్చీలు, ఈ ఫర్నీచర్ మొత్తం కూడా అందులో ఇంక్లూడ్ అయి ఉంది.

శ్రీ బొత్స సత్యనారాయణ(SRI BOTCHA SATYANARAYANA)ః అవును ఒప్పుకుంటున్నాను. బెంచీలు, కుర్చీలు అన్నింటినీ కలుపుకున్నా **square feet** కి మరో వెయ్యి రూపాయలు ఎక్కువ ఖర్చవుతుంది.

(అంతరాయం)

అచ్చెన్నాయుడుగారు చెబుతున్నారు. మీరు కూర్చున్న మీ ఛైర్, మా ఛైర్ అన్ని కలిపితే ఎంతవుతుంది? **square feet** కి మరో వెయ్యి రూపాయలు ఖర్చువుతుంది. అంటే రూ.9 వేలు. రూ.9 వేలు కూడా ఎక్కువే కదా అధ్యక్షా.. ఏమిటిది? ఈ రకంగా చేసి ఇంకా మాట్లాడతారేమిటి?

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER)ః మంత్రిగారు దయచేసి కూర్చోండి. చంద్రబాబు నాయుడు గారు మాట్లాడండి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు(SRI NARA CHANDRABABU NAIDU)ః అధ్యక్షా నేను చాలా స్పష్టంగా ఐఐటి రిపోర్టునే కోట్ చేశాను. ఆ రిపోర్టునే చదివాను. మీకు కావాలంటే ఆ రిపోర్టును పంపిస్తాను.

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER)ః ప్లీజ్ కంప్లీట్ చేయ్యండి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు(SRI NARA CHANDRABABU NAIDU)ః అధ్యక్షా పదేపదే ఇక్కడ మాట్లాడిన వ్యక్తులందరు ఒక విషయం మాట్లాడారు. మా దగ్గర డబ్బులు లేవు కాబట్టి మేము ఇక్కడ ఉండటానికి ఇష్టం లేదని చెప్పారు. నేను అడుగుతున్నాను అసెంబ్లీ ఉంది కదా! ఇక్కడ అసెంబ్లీ లేదా? ప్రక్కనే కౌన్సిల్ ఉంది కదా! ప్రక్కనే సెక్రటేరియట్ ఉంది కదా! హైకోర్టు వచ్చింది. ఇది (అసెంబ్లీ భవనాన్ని ఉద్దేశించి) టెంపరరీ బిల్డింగా?

(అధికారపక్ష సభ్యులు "మీరే చెప్పారు.. మీరే చెప్పారు..అన్నారు)

ఇది టెంపరరీనా అని అడుగుతున్నాను. దీనికంటే బ్రహ్మాండంగా మీరు కడతారా? మీ దగ్గర డబ్బులెక్కడ ఉన్నాయి? దీని కంటే బ్రహ్మాండంగా కడతారా? మీకు ఇంగ్లీష్ రాకపోతే ఎవరేమి చెబుతారు. నేను **transit** అని చెప్పాను. **You have to understand the Language. Not Temporary..** ఇది పెద్దు కాదు. ఇది **Transit** అని చెప్పాను. ఆ రోజు నేను చెప్పింది ఇక్కడ **transit Secretariat** కట్టుకుంటున్నాము, అసెంబ్లీ కడుతున్నాము. ఒరిజినల్‌గా అడ్మినిస్ట్రేటివ్ క్యాపిటల్

కడుతున్నాము. అక్కడ బ్రహ్మాండమైన ఐకానిక్ బిల్డింగులను కట్టి ప్రపంచంలో ఉన్న అయిదు రాజధానుల్లో ఒక రాజధానిగా ఉండాలని కోరుకోవడం తప్పా అధ్యక్షా? ఆ విషయం చెబుతున్నాను.

శ్రీ బొత్స సత్యనారాయణ(SRI BOTCHA SATYANARAYANA) : ఆయన ఇది టెంపరరీ అని ఒక్కసారి చెప్పడం కాదు వందసార్లు చెప్పారు. చెప్పడమే కాదు, Legislature, High Court, Secretariat, HOD's, Judicial Complex భవనాలను కట్టడానికి రూ.14 వేల కోట్లతో టెండర్లను కూడా పిలిచారు. ఇది టెంపరరీ కానప్పుడు ఇది పర్మనెంట్ అయినప్పుడు ఎందుకు టెండర్లను పిలిచారు? దేని కోసం టెండర్లను పిలిచారు? అంటే మీకు నచ్చితే టెంపరరీ, మీకు నచ్చకపోతే పర్మనెంటా? అంటే ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసే హక్కు మీకెవరిచ్చారు? ఈ విధంగా ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసే విధంగా రూ.14 వేల కోట్లకు టెండర్లను పిలిచే హక్కు మీకు ఎవరిచ్చారు? అది మాత్రం మీకు రైటు.. మేము మాట్లాడితే తప్పు.. మొన్న టీవీలో చెబుతున్నారు – ఈ రాజధానిని మార్చే హక్కు మీకెవరిచ్చారని మాట్లాడుతున్నారు.

డా.నిమ్మల రామానాయుడు (DR.NIMMALA RAMANAIDU): అవి కట్టేంతవరకు టెంటులో ఉండలేము కదా!

శ్రీ బొత్స సత్యనారాయణ (SRI BOTCHA SATYANARAYANA) : అధ్యక్షా చంద్రబాబు నాయుడు గారొచ్చి టెంపరరీ కాదంటారు. వాళ్ల తాలుకు శాసనసభ్యుడొచ్చి ఇది టెంపరరీనే, అది కట్టేంతవరకు ఇది టెంపరరీనే అంటున్నారు. మరి ఇది టెంపరరీ అయినప్పుడు...

డా.నిమ్మల రామానాయుడు(DR.NIMMALA RAMANAIDU):(మైక్ లేకుండా) దీనిని కట్టేదాక టెంటులో ఉండాలా అంటున్నాను.

(అంతరాయం)

శ్రీ బొత్స సత్యనారాయణ(SRI BOTCHA SATYANARAYANA): మీరు ఇది పర్మనెంట్ అనుకున్నప్పుడు మళ్లీ ఇంకొక బిల్డింగ్‌ని ఎందుకు కట్టాల్సి వస్తుంది? మరొక భవనానికి రూ.14 వేల కోట్లతో మీరెందుకు టెండర్లను పిలిచారు? దానికి కారణమేమిటి అనేది మేము అడుగుతున్న ప్రశ్న. ఇదే పర్మనెంట్ అయినప్పుడు మీరెందుకు రూ.14 వేల కోట్లతో టెండర్లను పిలవాల్సి వచ్చింది? ప్రజాధనాన్ని ఎందుకు దుర్వినియోగం చేయాల్సి వచ్చింది? దానికి సమాధానం చెప్పమని అడుగుతున్నాము. దొంగ మాటలు మాట్లాడం సమంజసం కాదు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు(SRI NARA CHANDRABABU NAIDU): అధ్యక్షా ఒక్క విషయం సభ ద్వారా ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను. నేను ఆ రోజు కూడా చెప్పిందేమంటే Transit

Secretariat గానీ, Assembly గానీ కట్టాము. రేపు రాబోయే రోజుల్లో ఐకానిక్ బిల్డింగ్స్‌తో బ్రహ్మాండమైన సెక్రటేరియట్‌ని, అసెంబ్లీని కట్టుకుంటామని చెప్పాను.

రా. 8.30

అది వాళ్లకు అర్థంకాకపోతే నేనేమి చేయలేను. అధ్యక్షా, ప్రధానమంత్రి గారు ఆనాడు మన రాష్ట్రానికి వచ్చినప్పుడు ఒక మాట చెప్పాడు.

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER): చంద్రబాబు నాయుడు గారూ, మీరు వైండింగ్ చేయాలి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు(SRI NARA CHANDRABABU NAIDU): మీరు నాకు టైమ్ ఇవ్వండి. ప్రధానమంత్రి గారు ఇక్కడకు వచ్చినప్పుడు ఒక మాట చెప్పారు. ఆంధ్రప్రదేశ్ కలల రాజధాని అమరావతి నగరానికి సాక్షాత్తు ప్రధాని నరేంద్ర మోదీ గారు ఆనాడు శంకుస్థాపన చేశారు. కార్యక్రమానికి వస్తూ వారు చెప్పిన మాటలు ఏమిటంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు చెబుతున్నాను, పార్లమెంట్ ప్రాంగణం నుంచి మట్టిని, యమునా నది పవిత్ర జలాలను తెచ్చి ముఖ్యమంత్రికి అందజేశాను. ఇక్కడికి తెచ్చింది కేవలం ఈ రెండే కాదు, అమరావతికి దేశ రాజధాని చేరిందని రాష్ట్ర రాజధానిలో కలవడానికి వచ్చిందని దీని సందేశం. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి యాత్రలో దిల్లీ అడుగడుగునా భుజం భుజం కలిపి నడుస్తుందని, అభివృద్ధిని ప్రోత్సహిస్తుందని దీని విస్పష్ట సంకేతం. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత అతి తక్కువ నగరాలను మాత్రమే కొత్తగా నిర్మించగలిగాం. ఈరోజు వాటి అవసరం ఉంది. పట్టణీకరణ, నగరాభివృద్ధిని ఓ సమస్యగా కాకుండా మహత్తర అవకాశంగా మలచుకోవాలి. అందుకే ప్రపంచంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా మన దేశంలో 100 ఆకర్షణీయ నగరాలను తీర్చిదిద్దలని నిర్ణయించాం. ఇవి ఆర్థిక కార్యకలాపాల వృద్ధికి, సంపద సృష్టికి దోహదపడతాయి. ప్రజల జీవన ప్రమాణాల పెంపుదల వీటి ప్రధాన ఉద్దేశం.

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER): ముఖ్యమంత్రి గారూ, మీరు మాట్లాడండి.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(SRI Y.S.JAGANMOHAN REDDY): అధ్యక్షా, ఇప్పటికి చంద్రబాబు నాయుడు గారు మైక్ పట్టుకుని కరెక్టుగా 50 నిమిషాలైంది. నేను ఇక్కడే అడుగుతున్నాను. 50 నిమిషాలైన తరవాత నేను వారిని అడుగుతున్నాను. ఆ పెద్ద మనిషికి ఇంకా ఎంత సమయం కావాలని అడుగుతున్నాను. ఇదెక్కడి న్యాయం. వాళ్లు ఉన్నది కేవలం 21 మంది. ఆ 21 మందిలో ఐదుగురు సభ్యులు మాట్లాడారు. మా పార్టీ తరఫున 151 మంది సభ్యులుంటే ఇప్పటి వరకు కేవలం ఏడుగురు సభ్యులు మాత్రమే మాట్లాడారు. అంటే 151 మంది సభ్యులున్న మా పార్టీ నుంచి ఏడుగురు సభ్యులు మాట్లాడితే 21 మంది సభ్యులున్న వాళ్ల పార్టీ నుంచి ఏకంగా ఐదుగురు మాట్లాడారు. 50 నిమిషాల సమయం పాటు చంద్రబాబు నాయుడు గారు మాట్లాడిన తర్వాత నేను అడుగుతున్నాను. అయ్యా, చంద్రబాబు నాయుడు గారూ, మీకు ఇంకా ఎంతసేపు సమయం కావాలని

అడుగుతున్నాను. వాళ్లు సత్యదూరమైన మాటలు చెప్పుకుంటూ పోతున్నారు. ఆయన నోరు తెరిస్తే సత్యదూరమైన మాటలే మాట్లాడుతున్నారు. ఎక్కడికి అది ముగింపు కావడం లేదు. ఇంకా ఎంత సేపు మాట్లాడతారని నేను వారిని అడుగుతున్నాను.

అధ్యక్షా, ఇప్పటికైనా సరే, ఆ పెద్ద మనిషితో మాట్లాడి, ఇంకా ఎంత సేపు మాట్లాడతాడో అడిగి రీజనబుల్ టైమ్ ఇవ్వండి, లేదంటే బెల్ కొట్టేసి ఆపేయండి. నేను అందుకుంటాను.

(ప్రతిపక్ష సభ్యులు సర్వశ్రీ కె. అచ్చెన్నాయుడు, డా. నిమ్మల రామానాయుడు, వాసుపల్లి గణేష్ కుమార్, గొట్టిపాటి రవికుమార్, గద్దె రామ్మోహన్, ఏలూరి సాంబశివరావు, నిమ్మకాయల చినరాజప్ప, మంతెన రామరాజు (కలవపూడి రాంబాబు), వి. జోగేశ్వరరావు పోడియం వద్దకు చేరి ప్రతిపక్షనాయకుడికి మైక్ ఇవ్వాలని కోరారు)

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER): మీరు వెళ్లి కూర్చోండి సార్. సార్, చంద్రబాబు నాయుడు గారూ, మీరు కాస్తా తొందరగా వైడింగ్ చేయాలి.

(పోడియం వద్ద నిల్చున్న సభ్యులు ప్రతిపక్షనాయకుడికి గంట సమయం ఇవ్వాలని కోరారు)

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER): Impossible, ఒక గంట సమయం ఇచ్చే ప్రసక్తే లేదు. ఈ హౌస్ మీ జాగీరు కాదు. అందరి జాగీరు ఇది. మీరేమి మాట్లాడుతున్నారు? Don't talk. It is not your own jagir. వెళ్లి కూర్చోండి సార్. One hour, Two hours అంటే మీరు ఏమనుకుంటున్నారు. మీరు వెళ్లి కూర్చోండి. మాట్లాడండి చంద్రబాబు నాయుడు గారూ ....

శ్రీ నారా చంద్రబాబు నాయుడు(SRI NARA CHANDRABABU NAIDU): అధ్యక్షా, రాత్రి గం. 9.15 వరకు మాట్లాడేందుకు సమయం ఇవ్వమని కోరాను.

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER): సార్, కచ్చితంగా మీరు ప్రసంగాన్ని పది, పదహేను నిమిషాల్లో ముగించాలి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు(SRI NARA CHANDRABABU NAIDU): అట్లా కాదు అధ్యక్షా, మీరు చెప్పారు కదా, అర్థమైపోయింది. ముప్పై నిమిషాల సమయం ఇవ్వండి. ప్రసంగాన్ని ముగిస్తాను.

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER): సార్, మీరు పదహేను నిమిషాల్లో క్లోజ్ చేయాలి. కచ్చితంగా నేను పదహేను నిమిషాల సమయం ముగియగానే బెల్ కొడతాను, ప్రసంగాన్ని ముగించండి. మీకిచ్చిన టైమ్‌ను మిస్‌యూజ్ చేయకండి. మాట్లాడండి ప్లీజ్..........

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి(SRI GORANTLA BUTCHAIAH CHOWDARY): గంట సమయం మా నాయకుడికి ఇవ్వండి సార్.

మిస్టర్ స్పీకర్(MR.SPEAKER): బుచ్చయ్య చౌదరి గారూ, మీరు కూర్చోండి. Don't misuse your time. చంద్రబాబు నాయుడు గారూ, మీరు మాట్లాడండి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు(SRI NARA CHANDRABABU NAIDU): అధ్యక్షా, ఇది సాక్షాత్తు భారతదేశ ప్రధానమంత్రి గారిచ్చిన స్టేట్‌మెంట్. సారాంశం ఏమిటంటే దేశానికి దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత అతి తక్కువ నగరాలను మాత్రమే కొత్తగా నిర్మించగలిగాం. ఈరోజు వాటి అవసరం ఉంది. పట్టణీకరణ, నగరాభివృద్ధిని ఓ సమస్యగా కాకుండా మహత్తర అవకాశంగా మలచుకోవాలి. అందుకే ప్రపంచంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా మన దేశంలో 100 ఆకర్షణీయ నగరాలను తీర్చిదిద్దలని నిర్ణయించాం. ఇవి ఆర్థిక కార్యకలాపాల వృద్ధికి, సంపద సృష్టికి దోహదపడతాయి. ప్రజల జీవన ప్రమాణాల పెంపుదల వీటి ప్రధాన ఉద్దేశం. అత్యాధునిక రవాణా వ్యవస్థ, కార్యాలయాలకు నడిచి వెళ్లగలిగే సౌలభ్యం ఈ నగరాల్లో ఉంటుంది. అలాంటి ఆకర్షణీయ నగరాల అభివృద్ధికి అమరావతి ఒక మార్గదర్శకంగా నిలుస్తుందని నేను ఆశిస్తున్నాను. ఇది సాక్షాత్తు భారతదేశ ప్రధానమంత్రి చెప్పిన మాటలు.

అదేమాదిరిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఇక్కడకు వచ్చినప్పుడు ఒక సందేశం ఇచ్చారు. ఏమిటంటే రాజధాని అంటే కేవలం పరిపాలనా కేంద్రం కాదు. ఆర్థిక కార్యకలాపాలకు అదో గొప్ప వేదిక కావాలి. యువతరానికి ఉపాధి కల్పించే నెలవుగా మారాలి. సేవారంగానికి అత్యంత కీలకమై, ప్రజాసేవలో చరితార్థమవ్వాలి. వీటన్నింటికీ ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి మున్ముందు చిరునామాగా ఉంటుంది అని వారు చెప్పిన స్టేట్‌మెంట్.

అధ్యక్షా, నేను ఒకటే ఈ సందర్భంగా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. చాలా స్పష్టంగా first cabinet meeting లో ఆరోజున నేను ఒకటే చెప్పాను. అమరావతి రాజధానితో సమానంగా విశాఖపట్టణం, తిరుపతి నగరంతో పాటు మరో నాలుగు నగరాలను అభివృద్ధి చేసి ఎక్కడెక్కడ అవసరమవుతాయో అక్కడక్కడ స్మార్ట్ సిటీస్‌ను తయారుచేయడానికి ప్రణాళిక రచించాం. మొత్తం 14 స్మార్ట్ సిటీస్‌ను అభివృద్ధి చేయడానికి ప్లాన్స్ సిద్ధం చేశాం. ఈరోజు మేం గర్వంగా చెప్పగల్గుతున్నాం. ఆరోజున మేం విశాఖపట్టణం నగరంలో ప్రారంభించిన ప్రాజెక్టు పనులను మీరు అధికారంలోకి వచ్చిన తరవాత పూర్తి చేసి ఉంటే విశాఖపట్టణం ఇప్పటికే ఒక మెగాసిటీగా, ఒక హబ్‌గా, హైదరాబాద్ నగరానికి ధీటుగా తయారయ్యేది. నేను ఎన్నోసార్లు చెప్పాను. విశాఖపట్టణం నగరాన్ని ఒక ఫైనాన్షియల్ క్యాపిటల్‌గా, ఒక టెక్నాలజీ హబ్‌గా, ఒక టూరిజమ్ డెస్టినేషన్‌గా, ఒక ఫార్మా సిటీగా తయారుచేయాలని భావించి ఆ దిశగా మేం ఆనాడు అడుగులు వేయడం జరిగింది. ఆరోజున విశాఖపట్టణం నందు అదాని డేటా సెంటర్ ఏర్పాటు నిమిత్తం రూ.70 వేల కోట్లు పెట్టుబడులు పెడతామంది. అదే విధంగా

లూలూ ఎగ్జిబిషన్ హైదరాబాద్ హైటెక్స్ కంటే ఇంప్రూవ్డ్ వర్షన్‌లో లూలూ కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టడం జరిగింది. అదే విధంగా ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ ఏర్పాటు, మెట్రో ఇంకోపక్క ఏదైతే క్రాంప్టన్ అండ్ టెంపుల్‌టన్, ఫార్చున్ 500 కంపెనీల ఏర్పాటుకు కృషి చేయడం జరిగింది. అవే కాకుండా ఫిన్‌టెక్ వంటి వాటికి కూడా వాల్యూను క్రియేట్ చేశాం. ఈరోజు మీరు మాట్లాడే మిలీనియమ్ టవర్ కూడా ఆరోజున మేం కట్టింది హైటెక్ సిటీ కోసమే. మిలీనియమ్ టవర్స్ కూడా క్రియేట్ చేసి ముందుకు పోయాం. వాటన్నింటినీ మీరు పోగొట్టే స్థితికి వచ్చారు.

అధ్యక్షా, ఈరోజు ఒక విషయం వాళ్లు గుర్తుపెట్టుకోవాలి. ఆనాడు హూదూద్ సైక్లోన్ విశాఖపట్టణానికి వచ్చింది. వారం, పది రోజుల పాటు నేను అక్కడే ఉన్నాను. ప్రతిపక్షనాయకుడిగా ఉన్న జగన్మోహన్ రెడ్డి గారు కనీసం ఒక గంట కూడా అక్కడకు వచ్చి ఉండకుండా వెళ్లిపోయినటువంటి పరిస్థితిని మనం ఆనాడు చూశాం. విశాఖపట్టణం అంటే నాకు ప్రేమ, దాంట్లో ఎటువంటి అనుమానం లేదు, విశాఖపట్టణం ఒక సుందర నగరంగా ఎప్పటికీ ఉండాలనేది నా కోరిక. అధ్యక్షా, ఇక్కడికి వచ్చినప్పుడు అమరావతి నిర్మాణానికి డబ్బులు లేవని అన్నారు.

శ్రీ బొత్స సత్యనారాయణ (SRI BOTCHA SATYANARAYANA): అధ్యక్షా, ఒక నిమిషం మాట్లాడతాను.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRA BABU NAIDU): అధ్యక్షా, వారికి టైమ్ ఇవ్వండి. కానీ మళ్లీ నాకు కూడా టైమ్ ఇవ్వాలి.

శ్రీ బొత్స సత్యనారాయణ (SRI BOTCHA SATYANARAYANA): గత ఐదేళ్లపాటు వారేమి చేశారోచెప్పమనండీ. ఏమి చేశారో చెప్పమనండి. ఏమి చేశారో చెప్పండి.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRA BABU NAIDU): నీవు మంత్రిగా ఉన్నప్పుడు విజయవాడకు ఏమి తీసుకువచ్చావయ్యా ఆనాడు. ఆనాడు మీ దెబ్బకు వోక్స్‌వ్యాగన్ పరిశ్రమ పారిపోయిందయ్యా.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): చంద్రబాబు నాయుడు గారూ, మీరు మాట్లాడండి. మీకిచ్చిన టైమ్ స్లాట్ అయిపోతుంది.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRA BABU NAIDU) : అధ్యక్షా, వాళ్లు ఎంత సమయం మాట్లాడినా, ఎన్ని తిట్టినా మేమేమి అనలేదు కదా! అందుకే నేను 30 నిమిషాల సమయం అడిగాను. నాకేమి interruptions లేకుండా ఉంటే 30 నిమిషాల్లో ప్రసంగాన్ని పూర్తిచేస్తాను.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER): అలా కుదరదు. No 30 minutes time. Yes, సి.ఎమ్. గారూ, మీరు మాట్లాడండి సార్............

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (SRI Y.S.JAGAN MOHAN REDDY) : అధ్యక్షా, ఇక్కడ చూస్తున్న పరిస్థితి ఏమీ బాగోలేదు. ఇక్కడ జరుగుతోన్న పరిణామం ఏమి బాగోలేదు. ప్రతిపక్షనాయకుడు చంద్రబాబు నాయుడు గారు కావాలనే ప్రజలు నిద్రపోయేంత వరకు నాకు మైక్ ఇవ్వకూడదని, ప్రజలు పూర్తిగా నిద్రపోయేదాకా నేనే మాట్లాడాలి అని దుర్బుద్ధితో ఇప్పటికే గంట ఐదు నిమిషాల సమయం తీసుకున్నారు. వారు మాట్లాడుతూనే ఉన్నారు. ఇంతకు ముందు కూడా నేను చెప్పాను. వారి పార్టీ తరపున ఐదుగురు సభ్యులు మాట్లాడితే మా పార్టీ తరఫున ఏడుగురు సభ్యులు మాట్లాడారని చెప్పాను. ఇంకా అంతటితో వారి ప్రసంగాన్ని ముగించలేదు. ఇంకా జరుగుతూనే ఉంది. కావాలంటే ఇంకా నేను వారికి టైమ్ ఇస్తాను. కావాలంటే మరో పదహేను నిమిషాల టైమ్ వారికి ఇవ్వండి. అంతటితో క్లోజ్ చేయండి. అప్పటికీ వారికిచ్చిన టైమ్ గంటన్నర అవుతుంది. అంతకన్నా దారుణంగా ఇంకా ఎక్కువ టైమ్ ఇవ్వడమన్నది నిజంగా పద్ధతి కూడా కాదు. మరో పదహేను నిమిషాల పాటు సమయం ఆయనకు ఇవ్వండి, ఏమేమి చెప్పాలనుకుంటున్నాడో అవన్నీ పూర్తిగా చెప్పి అంతటితో ముగించమని చెప్పండి.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER) : చంద్రబాబు నాయుడు గారూ, మీరు త్వరగా కంక్లూడ్ చేయండి.

రా.8.40

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRA BABU NAIDU) : అధ్యక్షా, డబ్బులు లేవు కాబట్టి ఇక్కడ ఏమి చేయలేమని రూ.1.09 వేల కోట్లు ఈ ప్రభుత్వం పదేపదే చెబుతుంది. మనం ఆలోచించుకోవాల్సింది ఏమంటే విశాఖపట్నం అభివృద్ధి చెందాలి, తిరుపతి అభివృద్ధి చెందాలి, అలాగే అనంతపూర్, కర్నూల్ కూడా అభివృద్ధి చెందాలి, శ్రీకాకుళం అభివృద్ధి చెందాలి. ఎందుకంటే శ్రీకాకుళం జిల్లా పర్ క్యాపిటా ఇన్‌కంలో ఇప్పటికీ దిగువనే ఉన్నారు. కాబట్టి శ్రీకాకుళం అభివృద్ధి చెందాలి, విజయనగరం అభివృద్ధి చెందాలి. డబ్బులు లేవనే నెపంతో వేరే ప్రాంతానికి పోతాం అక్కడ డబ్బులు అవసరం లేకుండానే పనులు అయిపోతాయనుకోవడం పొరపాటు. ఇక్కడ ప్రభుత్వ భవనాలలో ఉండి మనం పని చేసుకుంటే డబ్బులు ఉన్నప్పుడు భవనాలు కట్టుకునే అవకాశం ఉంటుంది. శాశ్వత భవనాలు ఉన్నాయి మిగిలిన భవనాలు కూడా నిర్మించుకోగలుగుతాము. అదే సమయంలో అభివృద్ధి చెందిన సిటీని కాకుండా మరో సిటీని డెవలప్ చేసుకుంటే రాష్ట్రానికి చాలా వరకు ఆదాయం పెరిగి జీఎస్‌టీ, పర్ క్యాపిటా ఇన్‌కం పెరిగే అవకాశం వస్తుంది అందుకు ఇది నాంది పలుకగలదు. అమరావతి ప్రాజెక్టు పేరుతో ఇప్పటికీ 130 సంస్థలు ఇక్కడకు రావడం జరిగింది. ఇప్పుడే ఆర్థిక మంత్రి గారు చెప్పారు ప్రైవేట్ వ్యక్తులకు తక్కువకు ఇచ్చారు, గవర్నమెంట్, బ్యాంకులకు ఎక్కువకు ఇచ్చారు అన్నారు అవన్నీ ఎందుకంటే మేము ఆలోచించింది కమర్షియల్ ఆర్గనైజేషన్స్‌కు ఒక లాగా ఉంటుంది. మరొకపక్కన ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే మంచి మంచి సంస్థలు ఇక్కడకు రాకపోతే

ఈ ప్రాంతం అభివృద్ధి చెందదు విట్, ఎస్ఆర్ఎం, బెస్ట్ స్కూల్స్, బెస్ట్ కాలేజస్, బెస్ట్ హాస్పిటల్స్ రావాల్సి ఉంది. ఇండో అమెరికన్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ అన్నది ఛారిటీ. డబ్బులు తీసుకోదు, ప్రైవేట్ ఆర్గనైజేషన్ కాదు. ఎవరు చేసినా నో లాస్, నో ప్రాఫిట్ ఎన్‌జీవో తరహా పనిచేసే సంస్థలు. అవి ఎల్‌వీ ప్రసాద్ వంటి సంస్థలు. ఇవన్నీ వచ్చి ఉంటే రూ.45వేల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చేవి 50వేల మందికి ఉద్యోగాలు వచ్చేవి. ఈ రోజు డబ్బులు, డబ్బులు అంటున్నారు, రియల్ ఎస్టేట్ గురించి మాట్లాడుతున్నారు. హైదరాబాదు అభివృద్ధి చెందింది, భూములకు విలువ వచ్చింది, వారికి ఆదాయం వచ్చింది. ఒక పరిశ్రమ వచ్చిన చోట చుట్టుపక్కల భూముల విలువలు పెరుగుతాయి ఆటోమెటిక్‌గా ఆదాయం పెరుగుతుంది. ఒకచోట పట్టణీకరణ జరిగినా, పరిశ్రమలు, రహదారులు వచ్చినా ఆ పరిసరాల్లో భూముల విలువ పెరుగుతుంది. అటువంటివి రాక మునుపు లక్ష రూపాయల విలువ కలిగిన భూమి జాతీయ రహదారులు వంటివి వస్తే ఆ భూమి విలువ కోటి రూపాయలకు చేరుతుంది. చాలా మంది సెల్ఫ్ ఫైనాన్సింగ్ అంటే ఎగతాళి చేసే పరిస్థితికి వచ్చారు. అన్నీ అవసరాలు తీరిన తరువాత పది వేల ఎకరాల భూమి మిగులుతుంది. ఈ భూమిని ఉపయోగించుకోవచ్చు. మొన్న జరిగిన హ్యాపీ నెస్ట్ ద్వారా అన్నీ ఖర్చులు పోను 15 ఎకరాలకు గాను రూ.150కోట్లు మిగిలింది. అంటే ఎకరాకు రూ.10కోట్లు మిగిలింది. రిజిస్ట్రేషన్ ఫీజు స్క్వేర్ యార్డు రూ.30 నుండి రూ.35వేలకు పెరిగింది. ఆటోమెటిక్‌గా దీని వలన ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది మరో పక్క ఒక్క రూపాయి కూడా ప్రభుత్వానికి ఇవ్వవలసిన పని లేదు. ఇరిగేషన్‌కు కానీ సంక్షేమ కార్యక్రమాలకు గాని కామధేనువు తరహాలో బంగారు గుడ్డు పెట్టే బాతు తరహాలో అమరావతి ఉపయోగపడుతుంది. అమరావతికి డబ్బులు వెచ్చించాల్సిన అవసరం ఉండదు. పెట్టుబడులు పెట్టిన కాడికి మీకు భూమి ఉంది దానిని ఆప్‌లోడ్ చేయవచ్చు. ప్రపంచ బ్యాంక్ నాలుగు శాతం వడ్డీతో ఇరవై అయిదు సంవత్సరాలు తరవాత తిరిగి చెల్లించే సదుపాయం కల్పించింది. మరోపక్క ఏషియన్ బ్యాంక్ నాలుగు శాతం వడ్డీతో లోన్ ఇచ్చారు. మీరు ఇవన్నీ పోగొట్టారు సరే అదే మీకు కావల్సి ఉండొచ్చు, మీరొక దురుద్దేశం పెట్టుకున్నారు. మీరు చేసేది రాష్ట్రానికి చెడా, మంచా అని ఆలోచించకుండా చేశారు. అమరావతి బాండ్స్ జారీలో కూడా ముందుకు వెళ్లాం, ఒక గంటలో రెండువేల కోట్ల రూపాయలుతో బ్యాండ్స్ కొనుగోలుకు ముందుకు వచ్చారంటే అది అమరావతికి ఉండే బలం. హైదరాబాద్‌లో నేను హైటెక్ సిటీ నిర్మిస్తే ఏంటీ ఈ హైటెక్ సిటీ అని ఎగతాళి చేశారు. ఎనిమిది వరుసల ఔటర్ రింగ్ రోడ్ అంటే ఎగతాళి చేశారు. ఎయిర్‌పోర్ట్ అంటే డబ్బులు ఎక్కడ ఉన్నాయని ఎగతాళి చేశారు. అవి ఆనాడు ప్రారంభించిన ప్రాజెక్టులు. రాజశేఖర రెడ్డికి వారసులు అని మీరు అంటున్నారు, సంతోషం. రాజశేఖరరెడ్డి గారు నా తరవాత ముఖ్యమంత్రి అయ్యారు ఏమి చేశారు? నన్ను తిట్టారు. తరువాత నేను తలపెట్టిన పనులను కొనసాగించారు. కనీసం మీ తండ్రి స్ఫూర్తి తీసుకుని మీరు కూడా అమరావతిని పూర్తి చేయండి. ఆరోజు ఆయన కూడా నాకు పేరు వస్తుందనుకుంటే ఆ పనులు పూర్తి చేసే వారు కాదు ఎయిర్ పోర్టు పనులు ముగించిన సందర్భంలో ఆ ఎయిర్ పోర్ట్ పేరు కూడా మార్చుకున్నారు. ఆ పేరు ఆయనకు వచ్చింది, నాకు వచ్చింది. రాజకీయాల్లో ఉండే మనందరం ఆలోచించుకోవాల్సిందేమంటే ఎప్పుడో ఒకప్పుడు

మనందరం చనిపోవాల్సిందే మనం చనిపోయిన తరవాత కూడా ప్రజలు మనల్ని గుర్తుంచుకోవాలంటే మనం ఏమి చేశామనేది ముఖ్యం. ఆ విషయం మీరు గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉంది. అమరావతిలో పనులు ఆపేశారు, హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ పెరిగింది. అక్కడ మూడు రాజధానులు అంటున్నారు మనకు బ్రహ్మాండమైన అవకాశం వచ్చిందని ఆ రాష్ట్ర మంత్రి హరీష్ రావు అంటున్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులను ప్రోత్సహించారు. అమరావతి వల్ల హైదరాబాద్ అభివృద్ధి చెందుతుంది నాకు ఆనందం కానీ ఒక భారతీయుడుగా బాధపడుతున్నానంటూ అక్కడ రేవంత్‌రెడ్డి మాట్లాడే పరిస్థితికి వచ్చింది. సంస్థలన్నీ హైదరాబాద్‌కే వెళ్లిపోయే పరిస్థితి వచ్చింది. పెట్టుబడులు పోతున్నాయి. ఒక విషయం మనం గుర్తుంచుకోవాలి మనమే కాదు, మనకంటే తెలివైన వారు చాలామంది ఉంటారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. కానీ మనం చేసే పనుల వలన ఈ రాష్ట్రానికి లాభం వస్తుందా నష్టం వస్తుందా అని ఆలోచిస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ మీరు గుర్తుంచుకోవాల్సింది ఏమంటే నాకు జగన్మోహన్ రెడ్డి గారి పైన కోపం కాదు, బాధ కాదు నేను ఒకటే కోరుతున్నాను నాకంటే చిన్నవారైనా కూడా వారికి చేతులెత్తి నమస్కారం పెడుతున్నాను ఆలోచించండి, తొందర పడకండి. ఇది మంచిది కాదు మూడు రాజధానులు ప్రపంచంలో ఎక్కడా విజయవంతం కాలేదు, అభివృద్ధి జరగలేదు, ఆలోచించండి. అభివృద్ధి అనేది చేస్తే అవుతుంది. నేను మిమ్మల్ని ఒక్కటే అడుగుతున్నాను నిన్నా, మొన్నా రూ.1450కోట్లు కడప జిల్లాకు ఇచ్చారు. సంతోషం నేను కాదనటం లేదు. ఆ డబ్బుల్లో కొంతైనా శ్రీకాకుళం, విజయనగరంకు ఇచ్చి ఉంటే అభివృద్ధి చేసి ఉంటే, అందుకు నేను మెచ్చుకునే వాడిని. ఎప్పుడైనా అత్యంత వెనుకబడిన ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాంతాలను అభివృద్ధి చేస్తే మీకు మంచి ఫలితాలు వచ్చేవి. అటువంటివి చేయకుండా ఇటువంటివి రాజకీయంగా చేసుకుంటే మాత్రం మీకూ, మీతోపాటు రాష్ట్రానికి కూడా నష్టం జరుగుతుంది.

రా.8.50

ఈరోజు మీరు ఒక్క విషయం గుర్తుపెట్టుకోండి. ఇక్కడ భూములు ఇచ్చిన వాళ్లందరూ కూడా చిన్న చిన్న వాళ్లు, ఒక ఎకరా, రెండు ఎకరాలు ఉన్నవాళ్లు.

(ఇన్‌సైడర్ ట్రేడింగ్ గురించి చెప్పండి, కొన్నవాళ్లు అందరూ పెద్దవాళ్లు అని అధికార పార్టీ సభ్యులు అన్నారు)

ఈరోజు... (మైకు కట్ చేయబడింది) ఇది పద్ధతి కాదు, I am not yielding, ఇది కరెక్ట్ కాదు, వారిని ఎలా అలౌ చేశారు? ఇది కరెక్ట్ కాదు.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER) : ముఖ్యమంత్రిగారూ మాట్లాడండి.

(కొంతమంది ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియం వద్దకు వచ్చి ఐదు నిమిషాలు మా నాయకుడు మాట్లాడేందుకు అవకాశం ఇస్తే క్లోజ్ చేస్తారని, ఒక రాష్ట్రం – ఒక రాజధాని, అదే అమరావతి అన్ని ప్లకార్డును ప్రదర్శించసాగారు)

No, now time is 8.50PM. ముఖ్యమంత్రిగారూ దయచేసి మీరు మాట్లాడండి.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (SRI Y.S.JAGAN MOHAN REDDY): అధ్యక్షా, ఎన్నిసార్లు చెప్పినా కూడా కంక్లూజన్ మాత్రం కాదు. ఇంకా ఎక్స్‌టెన్షన్ కావాలని అంటున్నారు. చంద్రబాబునాయుడుగారూ, మీకిచ్చే గౌరవం బహుశా ఎవరికీ ఇచ్చి ఉండరు. ఇంత ఎక్కువ గౌరవం ఇచ్చినా కూడా, ఇంత దుర్వినియోగం చేస్తున్న వ్యక్తి ప్రపంచ చరిత్రలో ఎవరూ ఉండరు ఒక్క చంద్రబాబునాయుడుగారు తప్ప. Infact, అందరూ పడుకున్న తర్వాతనే మైకు ఇస్తారనే దుర్బుద్ధితో చేస్తూ ఉన్న ఆలోచనకు తెరదీస్తూ...

(కొంతమంది ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియం వద్దకు వచ్చి స్పీకర్‌గారూ, స్పీకర్ సార్ ఒక్క పది నిమిషాలు మా నాయకుడు మాట్లాడేందుకు అవకాశం ఇస్తే క్లోజ్ చేస్తారని, ఒక రాష్ట్రం – ఒక రాజధాని, అదే అమరావతి అన్ని ప్లకార్డును పట్టుకుని, పది గంటల నుంచి తిట్టించారు సార్ అన్నారు)

అధ్యక్షా, ఆయన కూడా గంటన్నరసేపు మాట్లాడారు. గంటన్నర సేపు మాట్లాడిన తర్వాత చివరి స్పీకర్‌గా ముఖ్యమంత్రిగా పూర్తిగా క్లారిఫికేషన్ ఇచ్చేదానికి అడుగులు ముందుకు వేస్తున్నాను.

(కొంతమంది ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ సభ్యులు పోడియం వద్దకు వచ్చి స్పీకర్‌గారూ, స్పీకర్ సార్ ఒక్క పది నిమిషాలు మా నాయకుడు మాట్లాడేందుకు అవకాశం ఇస్తే క్లోజ్ చేస్తారన్నారు)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER) : నోనో, సమస్యే లేదు.. ఒక్క నిమిషం కూడా ఇవ్వను. దయచేసి కూర్చోండి.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (SRI Y.S.JAGAN MOHAN REDDY): అధ్యక్షా, ఈ సభలో ఉన్న 21మంది తెలుగుదేశం శాసనసభ్యులకు అమరావతి రైతుల మీద, రాష్ట్రంలో ఉన్న ఏ ప్రాంతం మీద ప్రేమ లేదు. వాళ్లు ఎంత దారుణమైన వ్యక్తులు అంటే, ముఖ్యమంత్రి మాట్లాడేటప్పుడు ఎక్కడ వారి మాటలు బయటపడతాయో అని నా మాటలు కూడా బయటికి పోకుండా పోడియం మీదకు వచ్చి అల్లరిచేస్తున్నారంటే, ఇంతకన్నా *** బహుశా ప్రపంచ చరిత్రలో ఎవరూ ఉండరేమో వాళ్లు తప్ప.

(పోడియం వద్దనున్న ప్రతిపక్షసభ్యులచే సభకు అంతరాయం)

*** Expunged as ordered by the Chair

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

రాష్ట్ర బాగోగుల దృష్ట్యా, అన్ని ప్రాంతాల బాగోగుల దృష్ట్యా, ముఖ్యమంత్రిగా వివరణ ఇవ్వాల్సిన పరిస్థితి కాబట్టి వివరిస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఇవాళ ఒక ముఖ్యమైన రోజు. అనుమానాలను, ఆవేశాలను మంచి ఆలోచనలను డామినేట్ చేయాల్సిన రోజు ఈరోజు. వెలగపూడి టెంపరరీ అసెంబ్లీ అని ఏకంగా చంద్రబాబునాయుడుగారు ఇచ్చిన జీఓ. Construction of Interim Government Complex at Velagapudi, dated 11.02.2016న ఇచ్చిన G.O.Ms.No.32. ఆయనంతట ఈయనే Construction of Interim Government Complex అని జీఓ ఇచ్చారు. అధ్యక్షా, వెలగపూడి టెంపరరీ అసెంబ్లీలో ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం కొన్ని నిర్ణయాలు తీసుకోబోతుంది అని అందరూ ఎదురుచూస్తున్నారు. ఈ సభను చూడాలి, ఈ సభలో తీసుకోబోయే నిర్ణయాల గురించి ప్రజలందరూ ఎదురుచూస్తున్నారు. అధ్యక్షా, ఇక్కడ ఒక్క విషయం చెప్పదలుచుకున్నాను. ఇక్కడ మా ప్రభుత్వం...

(వుయ్ వాంట్ జస్టిస్ అంటూ టిడిపి సభ్యులు నినాదాలు చేయసాగారు)

అంటే వినపడకూడదూ అని వారు నిర్ణయం తీసుకున్నారు. అక్కడ పది మంది ఉన్నారు. వారు పోడియంవద్దకు వచ్చి ఈ మాదిరిగా మాట్లాడటం ధర్మమేనా, భావ్యమేనా అని వారంతట వారే వారి గుండెలమీద చేతులు వేసుకుని ఆలోచన చేసుకోవాలి. ధర్మమే అని వారు అనుకుంటే రాష్ట్ర ప్రజలందరూ టీవీలు చూస్తున్నారు, వారు చేస్తోన్న దారుణాలు చూస్తున్నారు. ఏ రకంగా ముఖ్యమంత్రిగారిని మాట్లాడనీయకుండా, ముఖ్యమంత్రిగారు మాట్లాడిన మాటలు వినపడకుండా చేయాలని ఆరాటపడుతున్నారో చూస్తున్నారు. రాత్రి 9 గంటల వరకూ ముఖ్యమంత్రిగారికి కూడా మైకు ఇవ్వలేదు, రాత్రి 9 గంటల తరవాత అయితే ప్రజలు పడుకుండిపోతారు, అప్పటివరకూ ముఖ్యమంత్రిగారిని మాట్లాడనీయకుండా చేయాలని వారు ఆరాటపడుతోన్న తీరును ప్రజలు చూస్తున్నారు. ఇప్పటికైనా కాస్తో కూస్తో జ్ఞానం తెచ్చుకుని వారివారి స్థానాల్లోకి వెళ్లి కూర్చోమని పోడియంవద్ద ఉన్నవారికి, ప్రతిపక్ష పార్టీకి కూడా రిక్వెస్ట్ చేస్తున్నాను.

(అంతరాయం కొనసాగింపు)

అధ్యక్షా, రెండు అడుగులు ముందుకు వేసి ఒక్క విషయం చెబుతున్నాను. ఇక్కడ మా ప్రభుత్వం చేయబోతున్న నిర్ణయాలు "దిద్దుబాట్లు" అనటం మరింత కరెక్ట్.

(నినాదాలు కొనసాగింపు)

నిజాన్ని నిజంగా రాష్ట్రానికి చూపించే ప్రయత్నం ఇది. ఈరోజు ఇక్కడ ప్రత్యేకంగా అసెంబ్లీలో సమావేశం కావడానికి దారితీసిన పరిస్థితిల్లో ప్రతిఒక్కరూ కూడా ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది. ఆంధ్రరాష్ట్రం 1953, అక్టోబరు 1వ తేదీన కర్నూలు రాజధానిగా అవతరించిన నాటినుంచి 2014, జూన్‌లో 13

జిల్లాల ఆంధ్రప్రదేశ్‌గా అవతరించిన వరకూ, ఆ తరవాత 2014 నుంచి 2019మధ్యలో అనేక పరిణామాలు, రకరకాల పొరపాట్లు చోటుచేసుకున్నాయి. చారిత్రాత్మిక తప్పిదాలూ జరిగాయి. ఇటీవల అయితే ఉద్దేశపూర్వకంగా అన్యాయాలు కూడా జరిగాయి.

1953లో ఆంధ్ర రాష్ట్రంగా అవతరిస్తూ మద్రాసును పోగొట్టుకున్నాం. ఆ తరవాత ఉమ్మడి రాష్ట్రంగా అవతరిస్తూ, అప్పటిదాకా రాజధానిగా ఉన్న కర్నూలును త్యాగం చేశాం. 58సంవత్సరాల తర్వాత మరోసారి 2014లో అప్పటిదాకా రాజధానిగా ఉన్న హైదరాబాదుని కూడా పోగొట్టుకున్నాం.

(నినాదాలు కొనసాగింపు)

అభివృద్ధి కేంద్రంగా, ఉద్యోగాలకు కేంద్రంగా ఉన్న నగరాలను ఇలా గత ఆరు దశాబ్దాలలో వరుసగా వదులుకున్న ఏకైక రాష్ట్రం బహుశా మనదేనేమో. చివరికి, 10సంవత్సరాలు ఉమ్మడి రాజధానిగా ఉండాల్సిన హైదరాబాదును కూడా “ఓటు కోసం కోట్లు” ఇస్తూ పట్టుబడి ఈరోజు ఇక్కడున్న ఒక మనిషి చేసిన తప్పిదం వల్ల చివరకు ఆ అవకాశం కూడా పోగొట్టుకున్న దారుణమైన పరిస్థితి మన రాష్ట్రానిది.

(అధికార పార్టీ సభ్యులు షేమ్ షేమ్ అన్నారు)

(పోడియంవద్దనున్న ప్రతిపక్ష సభ్యులు గౌరవ సభాపతి స్థానం వద్దకు వెళ్లి మూడు రాజధానులు వద్దు – ఒకే రాజధాని ముద్దు అన్న ప్లకార్డును చూపిస్తూ, జై అమరావతి, జైజై అమరావతి అంటూ నినాదాలు చేయసాగారు)

ఏ జాతికి అయినా చరిత్ర అనేక పాఠాలు చెబుతుంది. వాటినుంచి నేర్చుకుంటేనే ఎవరికైనా భవిష్యత్తు అనేది ఉంటుంది. 1997లో శ్రీబాగ్ ఒప్పందం జరిగింది. గతంలోకి వెళితే 1937లో అప్పట్లో మద్రాస్ ప్రెసెడెన్సీలో కలిసి ఉండగా, రాష్ట్రంలో ఉన్న తెలుగువారంతా కూడా బలంగా ఒక్కటి కావాలని, కొత్త రాష్ట్రం ఏర్పరచుకోవాలని ఆరాటపడినప్పుడు అప్పుడు జరిగిన పరిణామాలు. 1937లో అప్పట్లో రాయలసీమకు సంబంధించి...

అధ్యక్షా, మార్షల్స్‌ను పిలిపించి వాళ్లను బయటకు పంపించే కార్యక్రమాలు చేస్తే కాస్తో కూస్తో, కొద్దో గొప్పో ప్రజలకు కనీసం మనం మాట్లాడే మాటలైనా వినిపిస్తాయి. అదేపనిగా, ఒక పద్ధతి ప్రకారం కావాలని ఈ మాదిరిగా దుర్బుద్ధితో ప్రజలకు ఏమీ వినిపించకూడదు అని వాళ్లు చేస్తోన్న ఈ ఆరాటాన్ని ప్రజలు గమనిస్తున్నారు. వాళ్లకు బుద్ధి చెప్పే రోజు కూడా 23 స్థానాల నుంచి ఏ రెండు స్థానాలో, మూడు స్థానాలకో పడిపోయే రోజు కూడా త్వరలోనే ఉంది. అధ్యక్షా, వాళ్లు ఇదే మాదిరిగా కంటిన్యూ చేసినట్లయితే ప్లీజ్ క్లియర్ దెమ్. వాళ్లు ఈ మాదిరిగా కంటిన్యూ చేస్తూ, ముఖ్యమంత్రిగారిని మాట్లాడనీయకుండా చేయటానికి ఆరాటపడటం ధర్మమే కాదు.

రా.9.00

('ఒక రాష్ట్రం – ఒక రాజధాని, అదే అమరావతి', 'మూడు రాజధానలు వద్దు – ఒకే రాజధాని ముద్దు' అన్న ప్లకార్డులను పట్టుకుని జై అమరావతి, జైజై అమరావతి అని పోడియంలోనున్న ప్రతిపక్ష సభ్యులు పదే పదే నినాదాలు చేయసాగారు)

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH): అధ్యక్షా, ఎంత దారుణంగా, అన్యాయంగా ప్రవర్తిస్తున్నారు.

(నినాదాలు కొనసాగింపు)

సభలో సంఖ్యాబలం 150:20 ఉండగా మా వైపు నుంచి ఏడు మంది సభ్యులు మాట్లాడితే, ప్రతిపక్షం నుంచి ఐదు మంది సభ్యులు గంటన్నర సేపు మాట్లాడిన తరవాత కూడా పోడియంలోకి వచ్చి ముఖ్యమంత్రి గారు మాట్లాడుతున్నప్పుడు ప్రొసీడింగ్స్‌ను ఆటంకపరుస్తున్నారు. ఇది చాలా అన్యాయం, దయచేసి మార్షల్స్‌ను పిలిచి సభను ఆర్డర్‌లో పెట్టాలని కోరుతున్నాను.

(నినాదాల మధ్య మంత్రిగారి ప్రసంగం సాగింది)

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER) : మార్షల్స్‌ను పిలవండి.

(మార్షల్స్ సభలోకి వచ్చి పోడియంలో, సభాపతి గారి స్థానం వద్ద ఉన్న ప్రతిపక్ష సభ్యులను వారి స్థానాల్లో కూర్చోబెట్టడానికి ప్రయత్నం చేశారు, కానీ సభ్యులు వారి స్థానాల్లోకి వెళ్లకుండా నినాదాలు చేస్తూ పోడియం వద్దే ఉండిపోయారు)

SRI BUGGANA RAJENDRANATH (MINSTER FOR FINANCE & PLANNING; LEGISLATIVE AFFAIRS): Sir, with your permission, I beg to move:

"That as per the proviso-2 of Rule 340 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I request that the following Members may be suspended from the Service of the House for today Session."

1) Sri Atchannaidu Kinjarapu
2) Sri Butchaiah Chowdary Gorantla
3) Sri Balarama Krishna Murthy Karanam
4) Smt.Bhavani Adireddy
5) Sri China Rajappa Nimmakayala
6) Sri Gana Venkata Reddy Naidu Pethakamsetti (Gana Babu)
7) Sri Ganesh Kumar Vasupalli
8) Sri V.Jogeswara Rao
9) Sri Keshav Payyavula
10) Sri Rama Mohan Gadde
11) Sri Ramakrishna Babu Velagapudi
12) Sri Ramanaidu Nimmala
13) Sri Ramaraju Manthena
14) Sri Ravikumar Gottipati
15) Sri Samba Siva Rao Yeluri

16) Sri Satya Prasad Anagani
17) Sri Sree Balaveeranjaneya Swamy Dola

MR.SPEAKER: Motion moved.

Now the question is:

"That as per the proviso-2 of Rule 340 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I request that the following Members may be suspended from the Service of the House for today Session, 20th January, 2020."

1) Sri Atchannaidu Kinjarapu
2) Sri Butchaiah Chowdary Gorantla
3) Sri Balarama Krishna Murthy Karanam
4) Smt.Bhavani Adireddy
5) Sri China Rajappa Nimmakayala
6) Sri Gana Venkata Reddy Naidu Pethakamsetti (Gana Babu)
7) Sri Ganesh Kumar Vasupalli
8) Sri V.Jogeswara Rao
9) Sri Keshav Payyavula
10) Sri Rama Mohan Gadde
11) Sri Ramakrishna Babu Velagapudi
12) Sri Ramanaidu Nimmala
13) Sri Ramaraju Manthena
14) Sri Ravikumar Gottipati
15) Sri Samba Siva Rao Yeluri
16) Sri Satya Prasad Anagani
17) Sri Sree Balaveeranjaneya Swamy Dola

(Pause)

The motion was adopted and the Members were suspended from the Service of the House for today Session, 20th January, 2020.

శ్రీ బుగ్గన రాజేంద్రనాథ్ (SRI BUGGANA RAJENDRANATH): అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు దాదాపు గంటన్నర సేపు మాట్లాడారు. గంటన్నరలో ఉద్దేశపూర్వకంగా 15 నిమిషాలు న్యూస్‌పేపర్‌లో నుంచి ఆర్టికల్ చదివారు.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

ముఖ్యమంత్రి గారిని మాట్లాడనీయరాదని, వారు మాట్లాడితే ఆ సందేశం సభ ద్వారా ప్రజలకు పోతుందని ఉద్దేశపూర్వకంగా మాట్లాడనీయకుండా సభలో గందరగోళం సృష్టిస్తున్నారు.

(సస్పెండ్ అయిన సభ్యులను సభలోనుంచి బయటికి పంపడానికి మార్షల్స్ ప్రయత్నించగా, ప్రతిగా ప్రతిపక్ష సభ్యులు సభ నుంచి బయటికి వెళ్లడానికి విముఖత చూపించారు)

(అంతరాయం కొనసాగింపు)

డా.చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి (DR.CHEVIREDDY BHASKAR REDDY)(చంద్రగిరి): అధ్యక్షా, ఒక చారిత్రాత్మక నిర్ణయం తీసుకోబోతున్న శుభసందర్భంలో, ఈ నిర్ణయం ప్రజల్లోకి వెళ్లకూడదని, ప్రజలకు తెలియరాదని, ముఖ్యమంత్రి గారు పరిపాలనా వికేంద్రీకరణ చేయాల్సివస్తుందనే విషయం ప్రజలకు తెలిస్తే ఈయన (ప్రతిపక్ష నాయకుడు) చేసిన తప్పులన్నీ బయటికి వస్తాయని, వాటిని ప్రజలు క్షమించరని, శాశ్వతంగా ప్రజలముందు దోషిగా నిలబడాల్సివస్తుందని ఈరోజు దిగజారిన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.

సాక్షాత్తు ప్రతిపక్ష నాయకులు వారి సభ్యులను ప్రోత్సహిస్తూ పోడియం వైపుకు పంపుతున్నారు. ప్రతిపక్షం కావాలని చేస్తున్న చర్యలను ప్రజలు గమనిస్తున్నారు. వారు సస్పెండ్ చేయించుకొని, కావాలని ప్రజల ముందు వారు చేసిన తప్పులు బయటపడకుండా ఉండడం కోసం చేస్తున్న చర్యలను ప్రజలు గమనిస్తున్నారన్న విషయాన్ని తెలియజేస్తున్నాను.

శ్రీ పోలుబోయిన అనిల్‌కుమార్ (SRI POLUBOINA ANILKUMAR): అధ్యక్షా, ప్రతిపక్ష నాయకుడు దాదాపు గంటన్నర సేపు మాట్లాడారు. రాష్ట్ర ప్రజల కోసం ఒక కీలకమైన ప్రకటన చేస్తుంటే దానిని అడ్డుకునే కుట్రలో భాగంగా చంద్రబాబు నాయుడు గారు ఈరోజు డ్రామా చేస్తూ నాటకం ఆడుతున్నాడు.

(ప్రతిపక్ష సభ్యులచే సభకు తీవ్ర అంతరాయం)

ముఖ్యమంత్రి గారి సందేశం ప్రజల్లోకి వెళ్లకూడదని ప్రయత్నం చేస్తున్నారు. గతంలో మా నాయకుడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇదే రాజధాని విషయంపై ఐదు నిమిషాలు కూడా మాట్లాడే సమయం ఇవ్వలేదు. కానీ ఈరోజు ప్రతిపక్ష నాయకుడు గంటన్నర సేపు మాట్లాడారు. 151 సభ్యులున్న మా వైపు నుంచి ఏడుగురు సభ్యులు మాట్లాడితే, 23 మంది సభ్యులున్న ప్రతిపక్షం నుంచి ఐదుగురు సభ్యులు మాట్లాడే అవకాశం ఇస్తే, ఇంకా మాట్లాడే సమయం కావాలంటున్నారు.

ముఖ్యమంత్రి గారి సందేశం ప్రజల్లోకి వెళ్లకూడదని నాటకాలు ఆడుతున్నారు. విశాఖపట్నం, రాయలసీమ ప్రాంతాల ప్రజలకు ముఖ్యమంత్రి గారు ముఖ్యమైన సందేశం ఇవ్వబోతుంటే దాన్ని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు.

(ప్రతిపక్ష సభ్యులచే నినాదాలు కొనసాగింపు)

ఇందాక చంద్రబాబు నాయుడు గారు ఉత్తరాంధ్ర గురించి మాట్లాడుతూ ఒక మాట అన్నారు. ప్రభుత్వం అభివృద్ధి చేస్తే ఆ ప్రాంతం అభివృద్ధి అవుతుంది కానీ ప్రజల కష్టంతో అభివృద్ధి కాదన్నారు.

దానికి వారు క్షమాపణ చెప్పాలి. ఉత్తరాంధ్ర ప్రజలు, రాయలసీమ ప్రజలు కష్టపడి అభివృద్ధి చెందలేదా అని అడుగుతున్నాను.

వారికి ***ఉంటే పోడియాన్ని ఖాళీ చేసి బయటికి వెళుతారు లేకపోతే గమ్మునా వింటారు. కనీస ఇంగితజ్ఞానం లేకుండా 40 సంవత్సరాల అనుభవం అని చెప్పుకుంటూ కీలక ప్రకటనలో... *** ఈరోజు అందరూ వారి ఆస్తులు కాపాడుకోడానికి మాట్లాడుతున్నారు గానీ రాష్ట్ర ప్రయోజనాల కోసం ఏమీ చేయలేదు. రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం బ్రోకర్ పనులు చేసుకునే పరిస్థితి తప్ప రాష్ట్ర ప్రజల గురించి ఆలోచన చేయడం లేదు.

రా. 9.10

(ప్రతిపక్ష సభ్యులను సభ నుంచి బయటకు పంపించే ప్రయత్నంలో డా.నిమ్మల రామానాయుడును మార్షల్స్ ఎత్తుకొని సభ నుంచి బయటకు పంపించసాగారు ఈ క్రమంలో ప్రతిపక్ష సభ్యులు సభ నుంచి బయటకు వెళుతూ జై అమరావతి జై జై అమరావతి అంటూ సభలోని ప్రతులను చింపి విసిరారు)

ఒక కీలకమైన ప్రకటన మా ముఖ్యమంత్రి గారు చేస్తుంటే ప్రతిపక్ష సభ్యులు అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ రాష్ట్ర ప్రజలు వారు చేస్తుంది గమనిస్తున్నారు. ప్రతిపక్ష నాయకుడు గారు ఐదు కోట్ల ఆంధ్రులకు ఖచ్చితంగా క్షమాపణలు చెప్పాలి. బుచ్చయ్య *** ఎత్తుకో పో అని డైలాగ్ ఉంది. నువ్వు *** ఎత్తుకోని పోయి జోలె పట్టుకోని ఆ డబ్బులు కూడా వెనక్కి వేసుకోండి. అమరావతి డెవలప్‌మెంట్ అని చెప్పి హుండీలు పెట్టారు, ఆ హుండీలు ఎక్కడకు పోయాయో తెలియదు. ఇప్పుడు అమరావతి అని జోలె పట్టాడు. ఆ జోలె డబ్బులు ఎక్కడికి వెళ్తున్నాయో తెలియదు. ఆ జోలెలో రెండు గాజులు వేశారు. వంది మంది గాజులు ఎత్తుకెళ్లి పోయే పరిస్థితి ఉంది. ఈరోజు ముఖ్యంగా ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రజలకు, ఈ రాష్ట్ర ప్రజలందరికీ ఖచ్చితంగా వాళ్లు క్షమాపణ చెప్పాలి. చరిత్రలో చంద్రబాబునాయుడుగారిని కూడా గుర్తు పెట్టుకుంటారు. ఈరోజు ఉత్తరాంధ్ర, రాయలసీమ, మొత్తానికి మా ముఖ్యమంత్రిగారు ఒక ప్రకటన చేయబోతుంటే రాత్రి 9.30,10కి కాలయాపన చేస్తే ప్రజలెవ్వరూ ఈ సందేశాన్ని చూడరు. ప్రజలందరూ వీళ్లను చూసే పరిస్థితి ఈరోజు ఉంది. వారికి మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినప్పటికి కూడా కనీసం చంద్రబాబునాయుడుగారికి ఇప్పటికైనా సరే *** తెచ్చుకుంటాడో తెలియదు. వీళ్లు ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఖచ్చితంగా చంద్రబాబునాయుడుగారు క్షమాపణ చెప్పి తీరాల్సిందే.

(ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం కొనసాగింపు)

*** Expunged as ordered by the Chair

శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్ (SRI PILLI SUBHASH CHANDRA BOSE): అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ఒక చారిత్రాత్మకమైన నిర్ణయం తీసుకుంటున్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అంతా ఎదురు చూస్తున్నారు. వారు విజ్ఞతతో ఆలోచించాలి.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER) ః సభ్యులు దయచేసి కూర్చోండి. అచ్చెన్నాయుడుగారు, చినరాజప్పగారు మీరు కూడా సస్పెండ్ అయ్యారు.

(ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం కొనసాగింపు)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (SRI Y.S.JAGANMOHAN REDDY): అధ్యక్షా, శ్రీబాగ్ ఒప్పందం 1937లో మద్రాసు నుంచి వేరు పడాలని, తెలుగు రాష్ట్రం బలంగా ఒకటి కావాలని, తెలుగు మాట్లాడుతున్న ప్రజలందరు ఒకటిగా ఉండాలని, మొత్తం తెలుగు మాట్లాడుతున్న ప్రజలందరూ ఏకమై శ్రీబాగ్ ఒప్పందం చేసుకున్నారు. ఇదివరకు రాయలసీమ నుంచి నాయకత్వం వహిస్తోన్న కోటిరెడ్డిగారి కోటిరెడ్డి, కళ్లూర్ సుబ్బారావుగారు, రాయలసీమ నుంచి ప్రముఖ నాయకులు ఆంధ్రా ప్రాంతం నుంచి కాశినాథుని నాగేశ్వరరావు గారు, డా.పట్టాబి సీతారామయ్యగారు, కొండా వెంకటప్పయ్యగారు వంటి పెద్దలందరూ ఉన్నారు.

మిస్టర్ స్పీకర్ (MR.SPEAKER)ః సస్పెండ్ అయిన సభ్యులను మార్షల్ సభ నుంచి పంపించండి.

శ్రీ నారా చంద్రబాబునాయుడు (SRI NARA CHANDRA BABU NAIDU) (మైకు లేకుండా)ః వారి స్థానం వద్ద నుంచి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌కు ద్రోహం చేస్తున్నారు. ఒక ముఖ్య మంత్రి ఈ రకంగా చేస్తుంటే ఎలా? ఇది మంచి పద్ధతి కాదు. ఇది ప్రజాస్వామ్యమా? నేను ఛాలెంజ్ చేస్తున్నాను. ఆయన గెలిస్తే నేను రాజకీయాలు నుంచి విరమించుకుంటాను. మూడు రాజధానులు ఏమిటండి? ఒకాయన ముప్పై రాజధానులు పెట్టాలని అన్నాడు. ఏం తమాషానా? జోకుగా తయారైంది. ఇది కరెక్టు కాదండి. ఈరోజు హౌస్‌లో జరిగేది సరి కాదు. చరిత్రలో ఎప్పుడూ ఇలా జరగలేదు. ఈరోజు ఒక బ్లాక్ డే. ఇది మంచి పద్ధతి కాదు. ఇది గౌరవం కాదు. మీరు ఏమైనా గౌరవం ఇస్తున్నారా? నాది జీవన్ మరణ సమస్య. ఈ రాష్ట్రాన్ని మీరు నాశనం చేయబోతున్నారు. చాలా దారుణం చేస్తున్నారు.)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (SRI Y.S.JAGANMOHAN REDDY): 1937లో స్వాతంత్ర్యంకి పది సంవత్సరాల ముందే అందరూ కూడా ఏకమై శ్రీబాగ్ ఒప్పందం చేసుకోవడం జరిగింది. శ్రీబాగ్ ఒడంబడిక చేశారు. ఆరోజుల్లోనే తెలుగు ప్రజలందరూ కూడా ఒకటిగా ఉండాలని, ఎక్కడున్నా కూడా అన్నదమ్ములుగా బ్రతకాలని, ఎటువంటి పరిస్థితుల్లో కూడా ప్రాంతాల మధ్య తగాదాలు రాకుండా ఉండాలని తాపత్రయ పడ్డారు. ఆరోజుల్లో శ్రీబాగ్ ఒడంబడిక ప్రకారం విశ్వ

విద్యాలయాలు, హైకోర్టు, కేపిటల్ అన్నది ఎక్కడుండాలనేది కూడా నిర్ణయాలు జరిగాయి. విశ్వ విద్యాలయాలు, హైకోర్టు, కేపిటల్ వాటిపైన చర్చిస్తూ ఆరోజుల్లోనే ఒక ఒప్పందానికి వచ్చారు. హైకోర్టు, కేపిటల్ వంటివి ఒకే చోట, ఒకే ప్రాంతంలో ఉండటం అన్నది సరి కాదు. విశ్వ విద్యాలయాలు, హైకోర్టు, కేపిటల్ డిస్ట్రిబ్యూట్ చేయాలని ఒడంబడికలో రాసుకోవడం జరిగింది. దాంట్లో భాగంగానే 1953లో నుంచి 1956వరకు కూడా కర్నూలు రాజధానిగా ఉంది.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (SRI NARA CHANDRA BABU NAIDU) (మైకు లేకుండా): వారి స్థానం వద్ద నుంచి మాట్లాడుతూ మీరు రాష్ట్రాన్ని చంపేస్తున్నారు. ఇది మంచి పద్ధతి కాదు. ఇది కరెక్టు కాదండి. మీరు చేసే పనివల్ల అందరూ నాశనమైపోతున్నారు. స్పీకర్‌గారు ఇది మంచిది కాదండి. ఇది పద్ధతే కాదు. ఇది దుర్మార్గమైన ఆలోచన, ఇది పనికిమాలిన ఆలోచన. ఇది కరెక్టు కాదండి. They are committing a blunder. ఇది మంచి పద్ధతి కాదు. ఇది చాలా దుర్మార్గం. కనీసం మీకు పది నిమిషాలు టైం ఇచ్చే ఓపిక కూడా లేదండీ. నేను చెప్పుకునే స్వేచ్ఛ ఇవ్వండి. ప్రజాస్వామ్యంలో ఎక్కడా జరగలేదు. ప్రజలు మిమ్మల్ని క్షమించరు మీరు గుర్తు పెట్టుకోండి. ఇది చాలా దుర్మార్గమండి. ఇది చాలా దారుణం. ఇలాంటి మీ ప్రవర్తన పట్ల ఈరోజు రాష్ట్రానికి జరిగిన అన్యాయం పట్ల ఒక బ్లాక్‌డేగా డిక్లేర్ చేస్తూ ఈ సభ నుంచి నేను వాకౌట్ చేస్తున్నాను.)

(ప్రధాన ప్రతిపక్ష నాయకుడు ఈరోజు బ్లాక్‌డే అంటూ సభ నుంచి వాకౌట్ చేశారు)

ఈ ఒడంబడికలో భాగంగానే, ఇవాళ ఈ విషయాలు ఎందుకు చెప్పవలసి 2014లో రాష్ట్ర విభజన చేయడానికి ముందు జస్టిస్ శ్రీ కృష్ణ కమిటీ 23జిల్లాల ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి అనేక అంశాలను అధ్యయనం చేసింది. మానవ పురోగతి సూచిక ప్రకారం మనిషికి కావలసిన కనీస అవసరాలు చదువులు, ఉద్యోగాలు ఆదాయాల రీత్యా ఏ ఏ జిల్లాల్లో ఎలా ఉన్నాయని పరిశీలించింది. ఆ డేటా మనందరికి కూడా గుణపాఠం కావాలి. ప్రాంతీయ అసమానతలు నీటి పరంగా, నిధుల పరంగా, ఉద్యోగాల పరంగా అసమానతలు ఎలాంటి వాతావరణాన్ని సృష్టిస్తాయో ఈ నివేదిక వెల్లడించింది. మొదట తెలంగాణా ఉద్యమం అభివృద్ధి రాహిత్యం వల్ల వస్తే రెండవసారి తెలంగాణా ఉద్యమం విడిపోవాలనే వాదన అభివృద్ధి కేంద్రీకృతం కావడం వల్ల వచ్చిందని శ్రీ కృష్ణ కమిటీ రిపోర్టులో స్పష్టంగా చెప్పింది. ఈ విషయాలు మీ దృష్టికి ఎందుకు తీసుకువస్తున్నానంటే దీని నుంచి మనం గుణపాఠం నేర్చుకోవలసిన అవసరముంది. 2014లో రాష్ట్ర విభజన చేయడానికి ముందు వేసిన ఈ శ్రీకృష్ణ మొదట ఏం చెప్పిందో డిస్‌ప్లే చేయండి.

(శ్రీ కృష్ణ కమిటీ రిపోర్టుకు సంబంధించిన ప్రతిని సభలో వీడియోలో ప్రదర్శించారు)

Andhra Pradesh today stands as one of the front runners among the progressive states in the country. Indeed, it could arguably be said that this very progress has led Telangana to revive the demand for a separate state in order to gain greater political space and to bridge more rapidly the remaining, though diminishing disparities.

అభివృద్ధి అన్నది ఒకే ప్రాంతానికే కేంద్రీకృతం కావడం వల్ల ఏ రకమైన నష్టం వస్తుందని శ్రీ కృష్ణ కమిటీ రిపోర్టులో చెప్పింది. దీని నుంచి మనం పాఠం నేర్చుకోవలసిన అవసరం ఉంది. ఆ తరవాత శివరామకృష్ణన్ కమిటీ వచ్చింది.

రా. 9.20

ఆ తరవాత శివరామకృష్ణన్ కమిటీ ఏమి చెప్పిందో ఒకసారి గమనించినట్లైతే వాళ్లు విడిపోయిన తరవాత ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి అంతా కూడా ఒక్క ప్రాంతానికే పరిమితం చెయ్యడానికి వీలు లేదు అని ఆ కమిటీ స్పష్టంగా చెప్పింది. శివరామకృష్ణన్ కమిటీ ఏమి చెప్పింది అనేది కాసేపటి కిందట బాబుగారు విపరీతంగా వక్రీకరించడం మనమంతా చూశాం. వాళ్లు చెప్పని మాటలు చెప్పినట్టుగా, వాళ్లు అనని మాటలు అన్నట్టుగా చంద్రబాబునాయుడు గారు తన గంటన్నర ప్రసంగంలో ***ఎలా చెప్పారో మనమంతా చూశాం. అసలు శివరామకృష్ణన్ కమిటీ ఏమి చెప్పింది అన్నది ఒక్కసారి చూద్దాం. ఎందుకంటే ఇప్పుడు ప్లే చేసేది ఈనాడు. ఈటీవీలో చంద్రబాబునాయుడు గారికి ఇష్టమైన తన పాంప్లెట్ ఛానల్‌లోనే శివరామకృష్ణన్ కమిటీ ఏమి చెప్పిందో ఒక్కసారి మనం విందాం. ఈనాడు వాళ్లు చెప్పింది కూడా చంద్రబాబునాయుడు గారికి ఇంపుగా వినిపిస్తుందేమో కాస్త విందాం.

(ఈటీవికి సంబంధించిన వీడియో క్లిప్పింగులను సభలో ఉన్న తెరలపై ప్రదర్శించారు)

*** Expunged as ordred by the Chair

"వికేంద్రీకరణ మంత్రం"

"నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని ఎంపిక కోసం ఏర్పాటు అయిన కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మాజీ కార్యదర్శి శివరామకృష్ణన్ నేతృత్వంలోని కమిటీ తుది నివేదికను హోంశాఖకు సమర్పించింది. రాజధాని ఎంపికలో భాగంగా 13 జిల్లాలలో పర్యటించి వివిధ వర్గాల నుంచి 4728 సలహాలు స్వీకరించినట్లు వివరించిన కమిటీ విభజన సందర్భంగా హైదరాబాద్‌పై జరిగిన రగడను గుర్తుచేసింది. సూపర్ రాజధాని వద్దే వద్దని, ప్రభుత్వ విభాగాలు అన్నీ ఒకే చోట కేంద్రీకరించవద్దు అని స్పష్టం చేసింది. అభివృద్ధి వికేంద్రీకరణకే ప్రాధాన్యం ఇవ్వాలని తేల్చి చెప్పింది. ప్రభుత్వ కార్యాలయాలను, కేంద్రం కేటాయించిన విద్యాసంస్థలను 13 జిల్లాలకు పంపిణీ చెయ్యాలని సూచించింది.

రాజధానిని చక్కటి సాగుభూమిలో ఉన్న విజయవాడ-గుంటూరు ప్రాంతంలో పూర్తిగా కేంద్రీకరిస్తే ఆర్థికంగా, పర్యావరణపరంగా నష్టదాయకంగా పరిణమిస్తుందని కమిటీ అభిప్రాయపడింది. రాజధాని రాష్ట్రం మధ్యలోనే ఉండాలనే నియమం ఏమీ లేదని, తమిళనాడు, కేరళ, మహారాష్ట్ర, పశ్చిమబంగ ఇందుకు ఉదాహరణ అని పేర్కొంది. కృష్ణా, గుంటూరు, పశ్చిమగోదావరి జిల్లాలకు భారతదేశ ధాన్యాగారంగా పేరుందని అలాంటి చోట సూపర్ రాజధాని ఏర్పాటు చెయ్యడం తగదని హితవు పలికింది."

అధ్యక్షా ఇప్పుడు నేను చూపించింది ఈటీవీ చంద్రబాబునాయుడు గారి పాంప్లెట్ ఛానల్ శివరామకృష్ణన్ కమిటీ ఏమి చెప్పిందో చూశారు. శివరామకృష్ణన్ గారి నివేదికలో చాలా క్లియర్‌గా చెప్పారు. సూపర్ కేపిటల్ వద్దే వద్దు, అభివృద్ధి అన్ని ప్రాంతాలకు సమానంగా విస్తరించాలి. అన్నపూర్ణవంటి ఈ ప్రాంతంలో కేపిటల్ వద్దు అని శివరామకృష్ణన్ కమిటీ స్పష్టంగా చెప్పింది. వేరే చోట భూముల వివరాలు అడిగినా కావాలని రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వలేదని శివరామకృష్ణన్ కమిటీ తన రిపోర్టులో కేటగారికల్‌గా చెప్పడం జరిగింది. ఇంత చెప్పినా చంద్రబాబునాయుడు గారు వినలేదు అని చెప్పి మరో అడుగు కూడా ముందుకు వేసింది. శివరామకృష్ణన్ తాను మీడియాతో మాట్లాడిన మాటలు కూడా చూద్దాం. శివరామకృష్ణన్ గారు తనంతట తాను ఏమి మాట్లాడారో ఒకసారి విందాం.

(శివరామకృష్ణన్ వీడియో క్లిప్పింగులను సభలో తెరలపై ప్రదర్శించారు)

"We have said no particular place should dominate, the development should be distributed and certainly the aspirations and expectations of the people of Andhra Pradesh from different parts should be respected. If I may say so, if you look at Guntur and Vijayawada as a region rather than a single city, now some of these thoughts which you have in your mind will be different. We are talking about a region, it is not just Guntur and Vijayawada adjoining areas.

A lot of the area has Agriculture, lot of it is a multi cropped agriculture, which is irrigated and we have to try to protect that as much as possible for two reasons one is food security, and the second thing is that the bulk of the employment in this

state comes from agriculture. So, it would be not good to build capital and displace a lot of farmers. The older idea where you have these large cities of five, ten million people may not be appropriate for this region. You are actually blessed in somewhere's, by having good natural resources and whole range of other capacities. Why not use that? This is an old idea, which British brought us long time back, when they created cities like New Delhi, Bombay etc., The 21st Century is about decentralized development that is a network which is connected to each other.

(Thumping on the Treasury Benches)

Right from the beginning, we said a single super city is not a resolution, we also share with the Chief Minister, Mr.Ravi Shared lot of useful information about other Capital cities in the region, Islamabad, Gandhinagar, Chandigarh, Bhubaneswar, Putrajaya and Malaysia, Canberra whereas other places, how these capitals came about, in every one of those places where the capital adjoins a neighbouring city. Bhubaneswar at the advantage of Cuttack, Gandhinagar had the advantage of Ahmedabad, Islamabad has tried very hard to relate to Rawalpindi but where you are in isolation, even the great Brasilia which is an architectural wonder it is standing alone all by Edson. There are more people living in areas outside of Brasilia that is capital. Putrajaya even now the capital continues in Kualalumpur. So, Putrajaya is having a few Government offices only. These are important lessons, I satisfy as an architect. Our idea is not to have grand building and look at that building".

అధ్యక్షా, చాలా కేటగారికల్‌గా ఆయన రిపోర్టులోనే, ఆయన చెప్పిన మాటలు కూడా మనం విన్నాం. ఆయన రిపోర్టులో పేజీ నెం.26 Regarding a green field capital city, the Committee itself is not in favour of creating one for Andhra at this stage. క్లియర్‌కట్‌గా రాశారు. పేజీ నెం.12, 13 క్లియర్ కట్‌గా శివరామకృష్ణన్ కమిటీ రిపోర్టులోనే the districts of Krishna, Guntur and West Godavari comprises some of the best agricultural lands in the country. Any attempt to convert agricultural land much of which is located along the proposed ring road, into non-agricultural use will seriously displace this workforce rendering them unemployed, loss of valuable agricultural land, disappearance of smallholdings and farmers and benefit only land speculation and serge profit for the real estate operators. అధ్యక్షా, చాలా కేటగారికల్‌గా శివరామకృష్ణన్‌గారు చెప్పారు. ఇదే రిపోర్టులో పేజీ నెం.26లో ఇదే శివరామకృష్ణన్‌గారు distributing of capital functions గురించి కూడా మాట్లాడారు. Given precedence of the unbundling of these functions over 1953-56, it may be possible for Andhra Pradesh to consider multiple Capital Zones across the three major regions of the State. అధ్యక్షా, ఈ పెద్దమనిషి చంద్రబాబునాయుడు గారికి ఆయన చెప్పిన మాటలు వినపడవు. ఆయన ఇచ్చిన రిపోర్టు అంతకన్నా కనపడదు. శివరామకృష్ణన్‌గారు ఒక అడుగు ముందుకు వేసి తన రిపోర్టులో ఇదే ప్రాంతంలో రాజధాని పెట్టాలని బాబు నిర్ణయం తీసుకున్నారు కాబట్టి మేము ఇవ్వగలిగింది సలహాలే అని కూడా తన నిస్పృహను వెలిబుచ్చారు. అంతేకాదు ఇంకా ఒకడుగు ముందుకు వేసి శివరామకృష్ణన్ గారు హిందూ న్యూస్ పేపర్లో తాను స్వయంగా ఒక వ్యాసం కూడా రాశారు. 'Eye on Capital, Loss in Vision' శీర్షికతో ఒక వ్యాసం కూడా రాశారు. 'Eye on

Capital, Loss in Vision' హిందూలో రాసిన వ్యాసానికి 'రాజధాని మీద కన్ను పడింది. దూరదృష్టి లోపించింది' అని అర్థం. హిందూలో రాసిన వ్యాసం ఈ పేపర్ (పేపర్‌ను సభకు చూపిస్తూ).

రా.9.30

శివరామకృష్ణన్ గారు హిందూ పత్రికకు రాసిన వ్యాసంలో ముగింపుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయకత్వ శక్తులను, ఆర్థికవనరులను మొత్తంగా ఈ ప్రాజెక్టుమీద పెట్టేయాలన్న చంద్రబాబు ఆలోచన ఈ రాష్ట్రానికి ఆత్మహత్యాసదృశ్యమన్న వ్యాఖ్యలతో తన వ్యాసాన్ని ముగించారు.

(అధికారపక్ష సభ్యులు షేమ్, షేమ్ అన్నారు)

శివరామకృష్ణన్‌గారు చెప్పింది చూశాం, ఇంతకు ముందు చంద్రబాబు నాయుడుగారు మాట్లాడినపుడు శివరామకృష్ణన్‌గారు చెప్పిందే మేం చేశామంటూ ఎంత అవలీలగా సత్యదూరమైన మాటలు మాట్లాడారో మనమందరం కూడా చూశాం. మేం వేసిన కమిటీలను కాసేపు పక్కన పెట్టండి. శివరామకృష్ణన్ కమిటీ, శ్రీకృష్ణ కమిటీ గానీ, చంద్రబాబు నాయుడుగారు వేసిన కమిటీల గురించి వారు నోటికొచ్చినట్లు మాట్లాడవచ్చు. శివరామకృష్ణన్ కమిటీ, శ్రీకృష్ణ కమిటీ మేం వేసిన కమిటీలు కావు. ఈ రెండు కమిటీలు తాను ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు విప్ జారీచేసి కాపాడిన తెలుగు కాంగ్రెస్ ప్రభుత్వం వేసిన కమిటీలు కావా అని అడుగుతున్నాను. తెలుగుదేశం పార్టీ, కాంగ్రెస్ పార్టీ ఒక్కటై తెలుగుదేశం పార్టీ తన సభ్యులకు విప్ జారీచేసి గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కాపాడిన పరిస్థితుల్లో ఆ తరవాత చంద్రబాబు నాయుడుగారు రాష్ట్రాన్ని విభజించిన సందర్భంలో దగ్గరుండి చంద్రబాబు నాయుడుగారు ఓటు వేయించి ఆ ప్రక్రియను కొనసాగించిన నేపథ్యంలో తెలుగు కాంగ్రెస్ ప్రభుత్వాలు కలిసి వేసిన కమిటీలు అవి.

పెద్దలు ఇంత బాగా చెప్పినా, చరిత్ర ఎన్నో గుణపాఠాలు చెప్పినా 1937లో శ్రీబాగ్ ఒప్పందం నుంచి ప్రాంతాలపరంగా అనేక ఆకాంక్షలున్నా కూడా 2014లో అధికారంలోకి వచ్చిన తర్వాత చంద్రబాబు నాయుడుగారు వాటికి గడ్డిపరకకు అయినా ఇంతకైనా ఎక్కువ విలువ ఇచ్చే పరిస్థితి ఉందేమో గానీ గడ్డిపరకకు ఇచ్చినంత విలువ కూడా ఇవ్వలేదు. అంత దారుణంగా చంద్రబాబు నాయుడుగారు తాను చేయాలనుకున్నది చేసుకుంటూ పోయారు. మేం అధికారంలోకి వచ్చిన తరవాత బీసీజీ కమిటీ, కే.టి.రవీంద్రన్ గారి అధ్యక్షతన వేసిన కమిటీ, జీఎన్‌రావు కమిటీ గతంలో శ్రీకృష్ణ కమిటీ, శివరామకృష్ణన్ కమిటీల మాదిరిగానే వికేంద్రీకరణకు మొగ్గుచూపాయి. ఆ నివేదికల సారాంశాన్ని పది మంది మంత్రులతో కూడిన హైపవర్ కమిటీలో ఉన్నతాధికారులను కూడా నియమించగా ఆ కమిటీ కూడా తన నివేదిక ఇచ్చింది. గతంలో చేసిన తప్పులను సరిదిద్దుతూ హైపవర్ కమిటీ సూచనలు కూడా చేసింది. గత ఒప్పందాలతో, చరిత్రతో, గత కమిటీల నివేదికలలో వెనుకబడిన జిల్లాలకు సంబంధించిన వాస్తవాలతో, ప్రాంతీయ ఆకాంక్షలతో సంబంధం లేకుండా 2015లో చంద్రబాబు నాయుడుగారు

ఏకపక్షంగా ఓటుకు నోటు కేసులో దొరికిపోయి ఆ పెద్దమనిషి హైదరాబాదు నుంచి పారిపోయి వచ్చారు. ఎవరికీ ఏ అనుమానం రాకుండా, గుట్టుచప్పుడు కాకుండా తనవారితో, తన బినామీలతో చివరకు తన పేరుతో ఈ ప్రాంతంలో వేల ఎకరాల భూములు కొనుగోలు చేశారు. అందరికీ నూజివీడులో రాజధాని వస్తుందని భ్రమ కల్పించారు.

కాసేపటి కింద వక్తలు మాట్లాడుతూ కొన్ని పేపర్లు చూపించారు. నూజివీడులో రాజధాని వస్తుందని, నాగార్జున విశ్వవిద్యాలయం వైపు రాజధాని వస్తుందని ఈనాడు, ఆంధ్రజ్యోతితోబాటు వివిధ వార్తాపత్రికలు రాశాయి. వీరు లీకులిచ్చి రాయమన్నారు కాబట్టి, చెప్పారు కాబట్టి ఆ రాతలు పత్రికల్లో వచ్చాయి. అలా వార్తలు వచ్చినపుడు ఆ పార్టీ నాయకులు నూజివీడు ప్రాంతంలో, నాగార్జున విశ్వవిద్యాలయం దగ్గర ఎందుకు భూములు కొనలేదు? నోటిఫికేషన్‌కన్నా ముందు వారికి మాత్రమే 30.12.2014తేదిన జీవో నం.254 విడుదల చేశారు. ఆ జీవో జారీచేసేవరకు ఈ ఊర్ల పేర్లు పబ్లిక్ డొమైన్‌లోకి రాలేదు. ఆ ఊర్ల పేర్లు పబ్లిక్ డొమైన్‌లోకి రాక మునుపే వారు అక్కడ చక్కగా భూములు కొనుగోలు చేశారు. ఆ భూముల రేట్లు పడిపోతాయేమోనని ఇపుడు వీరి బాధ అలవికాకుండా ఉంది. అందరినీ నూజివీడు అని, నాగార్జున విశ్వవిద్యాలయం దగ్గర అని మళ్లించి పచ్చటి పొలాలకు సరిహద్దులు నిర్ణయించి రాబోయే రాజధాని ఇక్కడే అని నిర్ణయించి రాష్ట్రాన్ని రియల్ ఎస్టేట్ వెంచర్‌గా మార్చడానికి చేయకూడని పనులన్నీ చంద్రబాబు నాయుడుగారు చేశారు. రాజధాని కోసం భూములా, తాను, తన మనుషులు, తన బినామీలు కొన్న భూముల కోసం రాజధానా అని ఈ సభద్వారా చంద్రబాబు నాయుడుగారిని ప్రశ్నిస్తున్నాను. చంద్రబాబు నాయుడుగారు తన స్వార్థంకోసం రైతులలో కొందరిని ఎమోషనలైజ్ చేశారు, మరి కొందరిని ప్రలోభపెట్టారు, బెదిరించారు.

భూసమీకరణకు భూమి ఇవ్వకపోతే వారు గ్రామాలలో ఉండలేని పరిస్థితి కల్పించారు. ఇవాళ ఈ ప్రాంతంలో విధించిన 144 సెక్షన్ గురించి యాగీ చేస్తూ మాట్లాడుతుంటే నాకు నిజంగా ఆశ్చర్యం అనిపించింది. రాజధాని గ్రామాలతోబాటు కృష్ణా జిల్లా మచిలీపట్నంలో కూడా గత నాలుగు సంవత్సరాలుగా నిరంతరంగా 144 సెక్షన్ ఉంది. తూర్పు గోదావరి జిల్లాలో 2016నుంచి మా ప్రభుత్వం వచ్చేదాకా నిరంతరంగా 144 సెక్షన్ ఉన్న మాట వాస్తవం కాదా అని అడుగుతున్నాను. రెండు రోజులు ఈ ప్రాంతంలో 144 సెక్షన్ విధించగానే నానా యాగీ చేస్తున్నారు. కోర్టులకు వెళ్లి వారి పలుకుబడిని ఉపయోగించి, వారి లాయర్ల ప్రభావం, వారి కథ చూస్తుంటే దానికి తగ్గట్లుగా మార్పులు తీసుకొని రావడం నాకు ఆశ్చర్యం కలిగించింది. 29 గ్రామాల పరిధిలో భూసమీకరణ కింద సుమారు 33వేల ఎకరాలు తీసుకున్నారు. ఇక్కడే ఒక విషయం గురించి ఆలోచించమని కోరుతున్నాను. ఎవరైనా రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడి పెట్టాలనుకుంటే ఎక్కడ పెడతామో ఒకసారి ఆలోచిద్దాం. నా దగ్గర కాస్త డబ్బు ఎక్కువ ఉంది కాబట్టి రియల్ ఎస్టేట్‌లో పెడితే పెరుగుతుంది కాబట్టి విజయవాడ, గుంటూరు శివార్లలో భూములు కొంటే నాలుగైదు కిలోమీటర్ల దూరంలో పెడతాను. నా డబ్బు పెరుగుతుందని అలా చేస్తాము. కానీ ఇక్కడ చక్కగా సంవత్సరానికి మూడు పంటలు పండే పొలాలున్న ఈ గ్రామాలు

విజయవాడకు, గుంటూరుకు ఎంత దూరంలో ఉన్నాయో కూడా చూడాలి. ఈ గ్రామాలు నిర్మాణాలకు అనువుగాని, వెళ్లడానికి సరైన రోడ్లు కూడా లేని గ్రామాలు. ఒక కారు అటువైపు నుంచి వస్తుంటే ఇంకొక కారు ఇటువైపు నుంచి వెళ్లలేదు. ఆయా గ్రామాలు విజయవాడకు, గుంటూరు ఎంత దూరంలో ఉన్నాయో ఒకసారి మ్యాప్ చూపిస్తాను.

రా.9.40

(మ్యాపును సభలోని ఎల్ఇడి తెరల్లో ప్రదర్శించారు)

ఏయే గ్రామాలు ఎంతెంత దూరంలో ఉన్నాయో ఒకసారి గమనించండి. బేతపూడి గ్రామం విజయవాడ నుంచి 32.43 కిలోమీటర్లు, గుంటూరు నుంచి 38.36 కిలోమీటర్ల దూరంలో ఉన్నది. అబ్బరాజుపాలెం విజయవాడ నుంచి 30 కిలోమీటర్ల దూరం, గుంటూరు నుంచి 38 కిలోమీటర్ల దూరంలో ఉన్నది. శాఖమూరు గ్రామం విజయవాడ నుంచి 29 కిలోమీటర్లు, గుంటూరు నుంచి 30 కిలోమీటర్ల దూరంలో ఉన్నది. ఐనవోలు గ్రామం ఎక్కడైతే మన పయ్యావుల కేశవ్ గారి కొడుకు భూములు కొనుగోలు చేశారో ఆ ఐనవోలు గ్రామం విజయవాడ నుంచి 27 కిలోమీటర్ల దూరం, గుంటూరు నుంచి దాదాపుగా 34 కిలోమీటర్ల దూరంలో ఉన్నది. నేలపాడు గ్రామం విజయవాడ నుంచి 26.30 కిలోమీటర్లు, గుంటూరు నుంచి 34.41 కిలోమీటర్ల దూరంలో ఉన్నది. వెలగపూడి గ్రామం అంటే మన తాత్కాలిక అసెంబ్లీ ఉన్న ప్రాంతం గుంటూరు నుంచి 40 కిలోమీటర్ల దూరంలో ఉండగా, విజయవాడ నుంచి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్నది. అటు గుంటూరుకు, ఇటు విజయవాడకు ఇంత దూరంలో కావాలని ఎవరికైనా ఇక్కడే భూములు కొనాలనే ఆలోచన ఎందుకు వస్తుంది, ఎలా వస్తుంది అని ఒక్కసారి ఆలోచన చేయమని అందర్నీ కోరుతున్నాను. ఇన్‌సైడర్ ట్రేడింగ్ జరిగిందని చెప్పడానికి ఇది చాలదా? ఈ కొనుగోలు చేసిన భూములన్నీ చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయిన తరవాత, రాజధాని గ్రామాలుగా నోటిఫికేషన్ రాకమునుపు. రాజధాని గ్రామాల నోటిఫికేషన్ డిసెంబర్, 30వ తేదీ 2014న వచ్చింది. ఈయన ముఖ్యమంత్రి అయింది జూన్ మాసంలో. అంటే జూన్ నుంచి డిసెంబరు మధ్య కాలంలో ప్రజలెవరికీ ఈ గ్రామాల్లో రాజధాని వస్తుందని తెలియదు. కానీ వీళ్లకు మాత్రమే రాజధాని ఇక్కడ వస్తుందని తెలుసు. ఎడాపెడా కొనేశారు. రైతుల దగ్గరి నుంచి తక్కువ రేటుకు కొనుగోలు చేసి రైతులను కూడా తీవ్రంగా మోసం చేశారు. ఆ విధంగా కొనుగోలు చేసింది ప్రభుత్వ లెక్కల ప్రకారం దాదాపుగా 4070 ఎకరాలు. ఇందులో సాక్షాత్తూ చంద్రబాబు నాయుడు గారి సొంత కంపెనీ హెరిటేజ్ కూడా ఉంది. హెరిటేజ్ పేరుతో కూడా కొనుగోలు జరిగింది.

అధ్యక్షా, తాత్కాలిక అసెంబ్లీని తీసుకుంటే విజయవాడలో ప్రకాశం బ్యారేజీ దాటి ఒక వాహనం ప్రయాణించేందుకు కూడా అవకాశం లేని కరకట్ట అంటే ఈ పక్క నుంచి ఒక బండి వస్తే ఆ పక్కనుంచి బండి ఆగిపోవాలి. రెండూ వాహనాలు కలిపి ఒకేసారి ప్రయాణం చేయలేవు. ప్రకాశం బ్యారేజీ దాటి ఒక

వాహనం ప్రయాణించేందుకు కూడా అవకాశం లేని కరకట్ట మీద నుంచి వెళ్లాల్సిన ప్రాంతం, వరద ముప్పు ఉన్న ప్రాంతం, రాజధాని నిర్మించాలని ఇక్కడ ఎవరికైనా కూడా ఆలోచన రావాలంటే కూడా....

(సభలోని ఎల్ఇడి తెరలో కరకట్ట ఎంట్రన్స్ రోడ్డుని ప్రదర్శించారు)

అధ్యక్షా, ఒకసారి మీరు గమనించండి. ఆటోలు కూడా ఒక ఆటో ఆగిపోతేనే ఇంకొక ఆటో బయటకు వచ్చే పరిస్థితి ఉంది. ఇది రాజధానికి పోయే రాజమార్గం. అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారికి ఎప్పుడైనా ఈ గ్రామాలు ఎక్కడున్నాయో తెలుసా అని నేను అడుగుతున్నాను. ఈ గ్రామాల్లో ఆయన ఎప్పుడైనా తిరిగారా అని నేను అడుగుతున్నాను. ఈ గ్రామాల పేర్లు ఆయన ఎప్పుడు తెలుసుకున్నాడంటే ఆయన భూములు ఇక్కడ కొనుగోలు చేసిన తరువాత రాజధాని ఇక్కడ పెట్టాలని నిర్ణయం తీసుకున్న తరువాతనే బహుశా ఆయనకు ఈ పేర్లు కూడా తెలిసి ఉంటాయి. అధ్యక్షా, ఎకనమిక్ సూపర్ పవర్‌గా ఆంధ్రప్రదేశ్ రాజధాని ఉండరాదన్న శివరామకృష్ణన్ కమిటీ నివేదికను నీరుగార్చేందుకు ఈ పెద్దమనిషి చంద్రబాబు నాయుడు గారు ఏమి చేశారంటే నారాయణ పేరుతో ఒక సొంత కమిటీ వేసుకున్నారు. నారాయణ గారి నేతృత్వంలోని కమిటీలో సభ్యులు ఎవరంటే సుజనా చౌదరి గారు, గల్లా జయదేవ్ గారు వీళ్లందరికీ ఏ రంగంలో నైపుణ్యం ఉంది? ఇటువంటి వాళ్లందరితో కమిటీ వేయడం, శివరామకృష్ణన్ కమిటీ తమ నివేదికను ఇవ్వకముందే రాజధాని ఈ ప్రాంతంలో పెట్టడానికి తన మనుషులతో సొంత కమిటీని ఈ మనిషి వేసుకున్నాడు. తరువాత సెక్రటేరియట్, అసెంబ్లీ, హైకోర్టు ఇవి మాత్రమే కాకుండా **9 in 1** అని ఇంకో సినిమా చూపించారు. మెడికల్, లీగల్, ఎడ్యుకేషన్, ఐటి, టూరిజమ్, మాన్యుఫ్యాక్చరింగ్ ఈ విధంగా అన్నీ ఇక్కడే పెడతామని చెప్పారు. కానీ ఒక్క దానికి కూడా ఇంత వరకూ అంగుళం కూడా పని జరగలేదు. సినిమా మాత్రం గొప్పగా చూపించాడు.

రాష్ట్రంలోని అనేక జిల్లాలు అత్యంత వెనుకబాటులో ఉన్నాయని, అటు శివరామకృష్ణన్ కమిటీ, శ్రీకృష్ణ కమిటీ రెండింటితోబాటు ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో కూడా చెప్పినప్పటికీ ఇందుకు సంబంధించిన డేటాతో నిరూపిస్తున్నా కూడా రైతన్నకు అందించాల్సిన నీటి కోసం చంద్రబాబు నాయుడు గారు తాపత్రయపడలేదు. తన బినామీల భూముల రేట్ల కోసం చంద్రబాబు నాయుడు గారు తాపత్రయపడుతున్నారు. రాష్ట్రమంతా నీటికోసం, కూటికోసం తపిస్తుంటే నారా వారు మాత్రం కోట్ల కోసం, తన భూముల రేట్ల కోసం పరితపిస్తున్న పరిస్థితి ఈరోజు చూస్తున్నాము.

(అధికార పక్ష సభ్యులు షేమ్, షేమ్ అన్నారు)

అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారు అమరావతి నిర్మాణానికి సంబంధించి కనీస సదుపాయాలకు అంటే విజయవాడ ఇక్కడ ఉంటే గుంటూరు అక్కడ ఉంది. అంటే అమరావతి విజయవాడకు దగ్గరగా లేదు. గుంటూరుకు దగ్గరగానూ లేదు. విజయవాడ, గుంటూరు ఈ రెండూ

కాకుండా పక్కకు 30 కిలోమీటర్ల దూరంలో అమరావతి ఉంది. అమరావతి అని చంద్రబాబు నాయుడు గారు భ్రమరావతిని క్రియేట్ చేశారు. అధ్యక్షా, ఇది వర్జిన్ ల్యాండ్ కాబట్టి పొలాలు, వ్యవసాయం తప్ప ఏమీ లేదు కాబట్టి మౌలిక సదుపాయాలు, రోడ్లు, నీరు, కరెంటు, డ్రైనేజీ, స్టార్మ్ వాటర్ ఇటువంటి కనీస సౌకర్యాలు, కనీస సదుపాయాలకు ఈయన ఇచ్చిన రిపోర్టులో ఎకరానికి రెండు కోట్ల రూపాయల చొప్పున 53,000 ఎకరాలకు చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం అక్షరాలా రూ.1,09,000 కోట్లుగా అంచనా వేశారు. ఇది ఈనాడు పేపర్, చంద్రబాబు నాయుడు గారి మానస పుత్రిక. ఈనాడు పేపర్‌లో డిసెంబర్, 26, 2018 న చంద్రబాబు నాయుడు గారి రాజధాని అంచనా గురించి రాశారు. 53,000 ఎకరాలు అంటే కేవలం 8 కిలోమీటర్లు రేడియస్. ఈ 8 కిలోమీటర్ల రేడియస్‌లో 53,000 ఎకరాలలో కనీస సదుపాయాలు క్రియేట్ చేయడం కోసమే రూ.1,09,000 కోట్లు ఖర్చవుతుందని చంద్రబాబు నాయుడు గారు తాను ఇచ్చిన రిపోర్టులో చెప్పారు. కేవలం మౌలిక సదుపాయాల కోసం ఈ రూ.1,09,000 కోట్లు అని చెబుతున్న ఈ పెద్ద మనిషి అమరావతిలో నిజంగా ఎంత డబ్బు ఖర్చవుతుందని తన నోటితో తానే ఏమన్నాడో ఒకసారి ఆయన మాటలు కూడా విందాం.

(సభలో గౌరవ ప్రతిపక్ష నాయకులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు నాడు, నేడు ప్రసంగించిన వీడియో క్లిప్పింగులను ఎల్‌ఇడి తెరలలో ప్రదర్శించారు)

("**నాడు** : కొత్త రాజధాని అంటే ఊరికే అయిపోదు కనీసం రూ.4 లక్షల కోట్ల నుంచి రూ.5 లక్షల కోట్లు అవుతుందని నేను ఆరోజు చెప్పాను.

నేడు: ప్రజా రాజధాని అమరావతికి ఒక్క పైసా ఖర్చు అవసరం లేదు. నేను ముఖ్యమంత్రి గారికి మరలా వార్నింగ్ ఇస్తున్నాను. ఇంకోసారి మీకు మాట్లడేందుకు అర్హత లేదు.

నాడు: కొత్త రాజధాని అంటే ఊరికే అయిపోదు, కనీసం రూ.4 లక్షల కోట్ల నుంచి రూ.5 లక్షల కోట్లు అవుతుందని నేను ఆరోజు చెప్పాను.

నేడు: హైకోర్టు ఉంది. ఆఫీసులున్నాయి. సెక్రటేరియట్ ఉంది. అసెంబ్లీ ఉంది.

నాడు: కొత్త రాజధాని అంటే ఊరికే అయిపోదు కనీసం రూ.4 లక్షల కోట్ల నుంచి రూ.5 లక్షల కోట్లు అవుతుందని నేను ఆరోజు చెప్పాను.

నేడు: రూ.2000 కోట్లు ఖర్చు పెట్టు. అన్ని బిల్డింగులు అయిపోతాయి. ఆ బిల్డింగుల్లో ఉండండి చాలు.

నాడు: కొత్త రాజధాని అంటే ఊరికే అయిపోదు, కనీసం రూ.4 లక్షల కోట్ల నుంచి రూ.5 లక్షల కోట్లు అవుతుందని నేను ఆరోజు చెప్పాను.

నేడు: సెల్ఫ్ ఫైనాన్సింగ్ అది చాలా మందికి అర్థం కావడం లేదు")

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి (SRI Y.S.JAGAN MOHAN REDDY) : అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారి నోట్లో నుంచి ఆరోజున రాజధానికి నాలుగైదు లక్షల కోట్ల రూపాయలవుతుంది, ఇదేమన్నా మాటలా అని చెప్పిన పెద్ద మనిషి, ఈరోజు ప్లేటు ఎలా మార్చేస్తున్నారో మనమంతా చూస్తున్నాం.

రా.9.50

ఇంతకుముందు తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, టెంపరరీ అసెంబ్లీ, టెంపరరీ సెక్రటేరియట్, అన్నీ టెంపరరీ అని నామకరణం చేసిన ఇదే వ్యక్తి చివరకు తాను ముఖ్యమంత్రిగా ఉంటూ రూ.14 వేల కోట్లకు టెండర్లను కూడా పిలిచాడు. కొత్త సెక్రటేరియట్, కొత్త అసెంబ్లీ, కొత్తగా ఇవన్నీ కట్టడానికి ఏకంగా రూ.14వేల కోట్లకు టెండర్లను పిలిచిన పెద్ద మనిషి ఈ చంద్రబాబు నాయుడుగారు, ఇవాళ ప్లేటు మార్చి ఆయన ఈ రకంగా మాట్లాడటం మనకు కొత్త కాదు. అలా చాలా సందర్భాలలో ఆయన మాట్లాడటం చూశాం. ప్రత్యేక హోదా గురించి కూడా ఇదే సభలో ఆయన ఎన్నెన్నిసార్లు ఎలా కుప్పిగంతులు వేశాడో మనమంతా చూశాము. ఆ నైజం అట్లాంటింది కాబట్టి అందులో భాగంగానే ఇది కూడా జరిగింది.

అధ్యక్షా ఇంత భారీ ప్రాజెక్టును మేమేదో అడ్డుకుంటున్నామని చంద్రబాబు నాయుడు గారు అరుస్తున్నారు. నేను ఇదే పెద్దమనిషి చంద్రబాబు నాయుడుగారిని అడుగుతున్నాను. తన నోటిలోనుంచే నాలుగైదు లక్షల కోట్లు అవుతుందని చెప్పిన ఇదే పెద్దమనిషి కేవలం మౌలిక సదుపాయాలు అంటే రోడ్లు, డ్రైనేజీ, కరెంటు, నీళ్లను ఇవ్వడం కోసం ఎకరానికి రెండు కోట్లు చొప్పున 53 వేల ఎకరాలకు లక్షా 9 వేల కోట్లు ఖర్చవుతుందని చెప్పిన ఇదే పెద్ద మనినషి, వారి అయిదు సంవత్సరాల్లో రాజధాని కోసం నేను అది చేస్తున్నాను ఇది చేస్తున్నానని చెబుతాడు. ఏకంగా బాహుబలి సినిమా సెట్టింగులను చూపించాడు. సింగపూర్‌కు పోతే సింగపూర్‌ని తీసుకొచ్చేస్తానన్నాడు. ఇంకా రకరకాల దేశాలకు పోయినపుడల్లా ఆయా దేశాల మాదిరిగా చేసేస్తున్నానని చెప్పిన ఈ వ్యక్తి, అయిదు సంవత్సరాల్లో తన నోట్లో నుంచే రాజధానిని కట్టడానికి నాలుగైదు లక్షల కోట్లు ఖర్చవుతుందని చెప్పిన ఇదే వ్యక్తి ఎంత ఖర్చు పెట్టాడని చూస్తే, ఇదే రాజధాని ప్రాంతంలో ఇదే అమరావతి మీద చంద్రబాబు నాయుడు గారు వారి అయిదు సంవత్సరాల్లో ఖర్చు చేసింది ఎంతంటే రూ.5,674 కోట్లను మాత్రమే ఖర్చు పెట్టారని ఈ శాసనసభలో నేను చెబుతున్నాను. ఇదే వ్యక్తి అయిదు సంవత్సరాల్లో ఖర్చు చేసింది రూ.5,674 కోట్లు మాత్రమే. కానీ ఈయన చెల్లించకుండా వదిలేసిన బకాయిలు మరో రూ.2,297 కోట్లు ఉంది. అంటే రూ.2,297 కోట్లను చెల్లించకుండా చేతులెత్తేశాడు. కేవలం రూ.5,674 కోట్లు మాత్రమే ఈ అయిదు సంవత్సరాల్లో ఈ పెద్దమనిషి ఖర్చు చేశాడు. అంటే ఏ ప్రభుత్వమైనా గరిష్టంగా ఒక అయిదేళ్ల కాలంలో అమరావతి మీద ఖర్చు పెట్టగలిగింది, తన బడ్జెట్లో గానీ, తాను తీసుకొచ్చిన అప్పుల్లో గానీ మొత్తంగా కలిపి ఎంత అనేది చూసినట్లయితే, ఏ ప్రభుత్వమైనా అయిదు సంవత్సరాల

కాలంలో ఇదే పెద్ద మనిషి చంద్రబాబు నాయుడు గారు ఖర్చు పెట్టినట్లుగానే అయిదు వేల నుంచి ఆరు వేల కోట్ల మధ్యలో ఏ ప్రభుత్వమైనా ఖర్చు పెట్టగలుగుతుందని మనకు క్లియర్‌గా అర్థమవుతుంది. ఈ లెక్కన అయిదు సంవత్సరాలకు అయిదారు వేల కోట్ల రూపాయలు అంటే సంవత్సరానికి ఈ లెక్కన వెయ్యి నుంచి పన్నెండు వందల కోట్లు ఖర్చు చేస్తూ చంద్రబాబు చూపిస్తున్న గ్రాఫిక్స్ అమరావతిని పూర్తి చేయాలంటే ఇంకా లక్ష కోట్లు కావాలి. ఇంకా లక్ష కోట్లను మనం తీసుకుని రావాలంటే సంవత్సరానికి వెయ్యి లేక పన్నెండు వందల కోట్లను ఖర్చు చేస్తూ చంద్రబాబు చూపిస్తున్న గ్రాఫిక్స్ అమరావతిని పూర్తి చేయాలంటే మనకు ఎన్నేళ్లు పడుతుందో ఎవరైనా లెక్కేసుకోమని నేను అడుగుతున్నాను. బాబు ఎంతో కష్టపడి, ఎంతో వేగంతో కట్టానంటూ బిల్డప్ ఇస్తున్న స్పీడులోనే కట్టినట్లయితే 100 సంవత్సరాలు పడుతుంది.

అది కూడా వంద సంవత్సరాల్లో ఆ లక్ష కోట్ల ఖర్చు పెరగకుండా, అదే వంద కోట్లుగానే ఉంటే, పోనీ గేరు మార్చి రాష్ట్రంలోని అన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ఆపేసి, గేరు మార్చి అయిదు రెట్లు వేగంతో రాజధాని మీద డబ్బులను ఖర్చు చేసి ఈ రాజధానిని పూర్తి చేస్తామని ఒకవేళ ఎవరైనా అడుగులు ముందుకేస్తే 20 ఏళ్లు పడుతుంది. అంటే దాదాపు సంవత్సరానికి రూ.5,500 కోట్ల వరకు ఖర్చు పెట్టుకుంటూ పోతే, ఇలా ఖర్చు పెట్టుకుంటూ పోతే ఈ 20 సంవత్సరాలలో అసలు, అసలు మీద వడ్డీని కలిపితే అది కాస్త పది శాతం మేరకే వడ్డీనే వేసుకున్నా, 20 సంవత్సరాలలో లక్ష కోట్లు కాస్త అసలు వడ్డీలతో కలిపి అక్షరాలా రూ.3,12,148 కోట్లు ఖర్చు పెట్టాల్సిన పరిస్థితి వస్తుంది. ఇది కేవలం ఇరవై ఏళ్లకే. అదే ముప్పై ఏళ్లైతే, ఏడాదికి రూ.3,633 కోట్ల చొప్పున అంటే లక్షా 9 వేల కోట్లు డివైడెడ్ బై 30 ఏళ్లు వేసుకుంటే, అసలు వడ్డీతో కలిపి రూ.5 లక్షల 97 వేల కోట్లు అవుతుంది. ఒక్కసారి మనమంతా ఆలోచన చేసుకోవాలి. అసలు వడ్డీలతో కలుపుకుంటే ఈ ప్రాజెక్టును 20 ఏళ్లలో కట్టాలనుకున్నా, కేవలం మౌలిక సదుపాయాల కోసమే లక్ష కోట్లు అవసరమవుతాయనుకుంటున్న సొమ్ము, ఏకంగా అసలు వడ్డీలతో కలిపితే 20ఏళ్లకు రూ.3లక్షల 12వేల కోట్లు అయ్యే పరిస్థితి ఉంది. అదే ముప్పై ఏళ్లు తీసుకుంటే రూ.5 లక్షల 97 వేల కోట్లు అయ్యే పరిస్థితి కనిపిస్తోంది. వాస్తవంగా ఇవాళ మన పరిస్థితి ఎలా ఉందంటే, నిజానికి చంద్రబాబు నాయుడుగారు గ్రాఫిక్స్‌లో చూపించిన ఐకానిక్ బ్రిడ్జ్‌ని చూసి అమరావతిలో అడుగు పెట్టిన వారికి ఎంట్రన్స్‌లో టెంపరరీ అసెంబ్లీకి వచ్చే బ్రిడ్జ్ కనిపిస్తుంది. కాసేపటి క్రిందటే మీకందరికీ ఆ ఫొటోలను చూపించాను. ఆయన అక్రమ నివాసానికి దారి కూడా అదే. ఆ దారిలో ఒక కారు వెళుతుంటే మరొక కారు ఎదురొస్తే ఆగిపోవాల్సిన పరిస్థితి. కానీ ఈ పరిస్థితిపై ఏరోజు చంద్రబాబు నాయుడు గారి మానస పుత్రికలైనా ఈనాడు, చంద్రజ్యోతిలో ఎప్పుడైనా కనీసం ఒక్క ఫొటో అయినా వేస్తే మేమంతా ఆనందించేవాళ్లం.

టెంపరరీ సెక్రటేరియట్‌కు, టెంపరరీ అసెంబ్లీకి, టెంపరరీ హైకోర్టుకు ఇదే దారి రాజమార్గం. ఇది ఎలా ఉంటుందన్నది మనం ఆల్‌రెడీ చూశాము. ఇంకా చంద్రబాబు నాయుడు గారు సెల్ఫ్

ఫైనాన్సింగ్ ప్రాజెక్ట్ అని అన్నాడు. దీనికన్నా ముందు ఒక్కసారి ఆ బ్రిడ్జ్ ఫొటోను మరొక్కసారి చూపిస్తాను.

(ముఖ్యమంత్రిగారు సూచించిన ఫొటోలను సభలోని టీవీల్లో ప్రదర్శించారు)

ఏ స్టేజ్‌లో ఉన్నాము, ఏ స్టేజ్‌లోకి మనం పోవాలన్నది ఒక్కసారి అర్థమయ్యే కార్యక్రమం. ఇది రాధానికిపోయే రాజమార్గం. ఒక ప్రక్క నుంచి కారు వస్తుంటే మరో ప్రక్క నుంచి వచ్చే వాహనాలు ఆగిపోవాల్సిందే, ఇదేదో అక్కడ కనబడుతున్న వంద మీటర్లు మాత్రమే కాదు. ఈ ప్రక్క నుంచి మొదలు పెడితే కరకట్ట అంతా అదే పరిస్థితి. ఇక్కడ నుంచి దాదాపు మొత్తం అన్ని కిలోమీటర్లు అట్లాగే కనిపిస్తుంది. అటువైపు నుంచి కారొస్తే ఇటువైపు నుంచి కారు పోయే పరిస్థితి లేదు. ఇటువంటి దారుణమైన పరిస్థితుల్లో నుంచి మనం ముందడుగులు వేయాలి. ఈ పెద్ద మనిషి చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతూ – ఏ డబ్బు పెట్టాల్సిన పని లేదు, సెల్ఫ్ ఫైనాన్సింగ్ మోడల్ అని ఈ పెద్ద మనిషి చెప్పాడు. ఇవాళ మళ్లీ రూ.4 లక్షల కోట్ల నుంచి రూ.5 లక్షల కోట్లు ఖర్చవుతుందని చెప్పిన పెద్ద మనిషి, మౌలిక సదుపాయాల కోసం లక్షా 9 వేల కోట్లకు డీపీఆర్ ఇచ్చిన పెద్ద మనిషి, ఈ రోజు ప్లేటు మార్చి అసలు డబ్బే పెట్టాల్సిన అవసరం లేదు, ఇది సెల్ఫ్ ఫైనాన్సింగ్ ప్రాజెక్టు అని, బంగారు బాతుగుడ్డని కాసేపటి క్రిందట ఊదరగొట్టాడు. నిజాన్ని దాచేసి చంద్రబాబు నాయుడు గారు ఏమంటున్నారంటే అమరావతి ఒక సెల్ఫ్ ఫైనాన్సింగ్ ప్రాజెక్ట్ అంటున్నారు. పేద పిల్లలకు ఇంగ్లీష్ మీడియంలో చదువులు నేర్పించొద్దని ఈ పెద్ద మనిషి గతంలో ఉద్యమాలను చేశాడు. రివర్స్ టెండరింగ్‌కి వ్యతిరేకంగా కూడా ఈ పెద్ద మనిషి ఉద్యమం చేశాడు. అధిక రేట్లకు చేసుకున్న పీపీఏలను మేము కత్తిరించే కార్యక్రమాలను చేస్తుంటే దానిని సమర్థిస్తూ ఉద్యమం చేశాడు. ఇటువంటి అనేక ఉద్యమాలను ఈ ఏడు నెలల్లో చేసినా బాబు గారు ఆయనకు బాకా ఊదుతున్న తన అనకూల ఎల్లో మీడియా – ఇప్పటికిప్పుడు అమరావతి భూములను అమ్మితే లక్ష కోట్లు వచ్చేస్తాయి, సెల్ఫ్ ఫైనాన్సింగ్ మోడల్ అని చెబుతున్నారు. ఈ సెల్ఫ్ ఫైనాన్సింగ్ వాదన ఎంతవరకు కరెక్టని మేము నిజాయితీగా అన్ని రకాలుగా పరిశీలన చేశాము.

రా. 10.00

అధ్యక్షా, అందులో తేలిన నిజాలేమిటంటే గ్రీన్ ట్రైబ్యునల్, రివర్ కన్జర్వేషన్ ప్రాంతాలు అంటే అవన్నీ కూడా కృష్ణా పరీవాహక ప్రాంతాల క్రిందకు వస్తాయి. మనం కట్టాలనుకున్నా కూడా సింగపూర్ కంపెనీ **back out** కావడానికి గల ప్రధాన కారణమేమిటంటే వాళ్లు అక్కడ కట్టాలనుకున్నా కూడా కట్టలేని పరిస్థితి ఉంటుంది. గ్రీన్ ట్రైబ్యునల్ అయితేనేమి, రివర్ కన్జర్వేషన్ ప్రాంతాలైతేనేమి వాటిని కట్టలేం, చట్టం కూడా పర్మిట్ చేయదు. అటువంటి పరిస్థితుల్లో అటువంటి భూములన్నీ కూడా తీసివేస్తే తుదకు ఎన్ని వేల ఎకరాల భూమి మిగులుతుందని చూస్తే కేవలం **5,020** ఎకరాల భూమి మాత్రమే ప్రభుత్వానికి మిగులుతుంది. అమ్ముకునేందుకు ఆ మేరకు మాత్రమే భూమి ప్రభుత్వానికి

మిగులుతుంది. దాని అర్థమేమిటంటే 5,020 ఎకరాల భూమిని ఇప్పటికిప్పుడే ప్రభుత్వం అమ్మితే లక్ష కోట్ల రూపాయల మేర డబ్బు రావాలంటే ఎకరం భూమి ఈరోజున రూ.20 కోట్ల చొప్పున అమ్మవల్సి ఉంటుంది. ఆ ధరకు ఎకరం భూమి చొప్పున అమ్మగల్గితే అప్పుడు మనకు లక్ష కోట్ల రూపాయల మేర వనరులు సమకూరితే సెల్ఫ్ ఫైనాన్సింగ్ మోడల్ అవుతుంది. నిజంగానే ఎకరం భూమి రూ.20 కోట్లకు అమ్ముడుపోయే పరిస్థితి ఈరోజున మార్కెట్లో ధర ఉందా అని ఒకసారి మనమంతా కూడా ఆలోచన చేయవల్సిన అవసరం ఉంది. లేకపోతే ఇరవై యేళ్ల తరవాత ఎకరం భూమిలో మౌలిక సదుపాయల కల్పన కోసమే కేవలం ఖర్చు చేసే లక్ష కోట్ల రూపాయలు వడ్డీతో సహా కలిపి రూ.3 లక్షల 12 వేల కోట్లు అవుతుంది. ఆ ప్రకారంగా చూస్తే ఇరవై సంవత్సరాల తరవాత ఎకరం భూమి రూ.90 కోట్లకు అమ్మే పరిస్థితి వస్తేనే సెల్ఫ్ ఫైనాన్సింగ్ మోడల్ అవుతుంది. పోనీ అంతవరకు అంత భారీ పెట్టుబడి పెట్టే పరిస్థితి మనకు నిజంగానే ఇవాళ ఉందా అనేది మనమంతా ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది. ఆ పరిస్థితిలో మనం ఇవాళ ఉన్నాం.

అధ్యక్షా, ఈ రాజధాని నగరం అనేది 8 కిలోమీటర్ల రేడియస్‌లో ఉంది. 53 వేల ఎకరాల పరిధిలో 217 చదరపు స్క్వేర్ కిలోమీటర్ల పరిధిలో ఉంది. కనీస మౌలిక సదుపాయాల కల్పనకే 1 లక్ష 9 వేల కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టగలిగే ఆర్థిక పరిస్థితి మనకు ఉందా అంటే, రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి 2014 వరకు అప్పు రూ.96 వేల కోట్లు ఉంటే 2014 నుంచి 2019 మధ్య బాబు గారి దోపిడి పుణ్యమా అని చెప్పి మరో 1 లక్ష 50 వేల కోట్ల అప్పు మొత్తం పెరిగింది. ఈ లెక్కన మొత్తం కలిపి 2 లక్షల 57 వేల కోట్ల రూపాయల అప్పుతో మా పరిపాలన ప్రారంభించాం. ఇవి కాకుండా కార్పోరేషన్ల ఏర్పాటు పేరిట వారి హయాంలో చేసిన అప్పులు మరో రూ.57 వేల కోట్లు ఉన్నాయి. ఆయన ప్రభుత్వ కాలంలో చెల్లించాల్సిన బకాయిల మొత్తం, చెల్లించకుండా వదిలివేసి పోయిన బకాయిలు, మీరే కట్టండి అని విడిచిపెట్టిన బకాయిల మొత్తం అక్షరాల రూ.39,423 కోట్లు ఉంది. ఇది రాష్ట్ర ఆర్థిక పరిస్థితి.

అధ్యక్షా, ఒక విద్యుత్ పంపిణీ సంస్థ విషయాన్నే పరిగణనలోకి తీసుకుంటే 2014, మార్చి నెల నాటికి అంటే ఈయన ముఖ్యమంత్రి కాక ముందు విద్యుత్ పంపిణీ సంస్థలు కరెంటు ఉత్పత్తి సంస్థలకు చెల్లించాల్సిన బకాయిలు అప్పట్లో రూ.2,893 కోట్లు ఉంటే ఈ మార్చి 31, 2019 నాటికి అంటే చంద్రబాబు నాయుడు గారి హయాంలో చివరి సంవత్సరం మా ప్రభుత్వానికి ఆయన పగ్గాలిచ్చిన సంవత్సరం నాటికి విద్యుత్ పంపిణీ సంస్థలు కరెంటు ఉత్పత్తి సంస్థలకు ఇవ్వాల్సిన బకాయిలు ఎంత అని చూస్తే రూ.21,540 కోట్లు. ఆ మేరకు బకాయిలు పెట్టి పోయాడు ఈ పెద్ద మనిషి చంద్రబాబు నాయుడు గారు అని తెలియజేస్తున్నాను. ఇంతటి ఆర్థిక పరిస్థితుల్లో ఇవాళ రాష్ట్ర ప్రభుత్వం కూరుకుపోయింది. ఇంత దారుణంగా ఆర్థిక పరిస్థితి ఉన్నా కూడా ఏరోజు ఆర్థిక పరిస్థితి ఈ విధంగా అన్యాయంగా ఉంది కాబట్టి నేనేమి చేయలేను అని ఏరోజు కూడా ప్రజలకు చెప్పలేదు. ప్రజలకు ఇచ్చిన మాట మేరకు పథకాలు, కార్యక్రమాల అమలు విషయంలో, డబ్బు ఖర్చు చేసే విషయంలో ఎగరగొట్టే మాటలు చెప్పలేదు, అటువంటి ఆలోచన ఏరోజు కూడా చేయలేదు. ఎన్ని

బాధలున్నా కూడా వాటిని మేమే భరించాం. ప్రజలకేమి సంబంధం లేదనే ఉద్దేశంతో ప్రజలను మాత్రం సంతోషంగా ఉంచే ప్రయత్నమే మా ప్రభుత్వం ఇంతవరకు చేసుకుంటూ వచ్చింది. ఎప్పుడు కూడా మేం ప్రజలను ఇబ్బంది పెట్టలేదు. ఇటువంటి దారుణమైన పరిస్థితుల్లో ఒకవైపు ప్రభుత్వం ఉంటే, ఇటువంటి పరిస్థితుల్లో మరో లక్ష కోట్ల రూపాయలకు పైగా కేవలం 8 కిలోమీటర్ల రేడియస్ పరిధిలో రాజధాని పేరు చెప్పి ప్రభుత్వం ఖర్చుచేసే పరిస్థితి ఇవాళ ఉందా అని ఒక్కసారి మనమంతా ఆలోచన చేయాల్సిన అవసరమైతే ఉంది. పోనీ కిందా మీద పడి ఒకవేళ మనం చెప్పుకున్నట్టుగా లక్ష తొమ్మిది వేల కోట్ల రూపాయలకు సంబంధించిన అప్పు బయటి నుంచి తీసుకురావాలన్నా కూడా మనం దేన్ని పణంగా పెట్టాలని కూడా మనమంతా **introspect** చేసుకోవాలి. మనమంతా కూడా మనస్సాక్షిని అడగాల్సిన అవసరం ఉంది. ఒకసారి గమనించినట్లైతే కృష్ణానది పరిస్థితిని మనమంతా చూస్తున్నాం. కృష్ణానదిలో పరిస్థితి చూస్తే నానాటికి దయనీయ పరిస్థితిలోకి పోతోంది.

అధ్యక్షా, దాదాపుగా 47 యేళ్ల సి.డబ్ల్యూ.సి. లెక్కలు చూస్తే శ్రీశైలం ప్రాజెక్టులోకి వచ్చే నీళ్లు ఎంత అంటే, ఇంతకు ముందు కూడా రెండు, మూడు సందర్భాల్లో కూడా నేను చెప్పడం జరిగింది. శ్రీశైలం ప్రాజెక్టులోకి వచ్చే నీళ్లే 47 యేళ్ల నాటి సి.డబ్ల్యూ.సి. లెక్కల ప్రకారం 1200 టి.ఎం.సి. లైతే, గత పదేళ్ల సి.డబ్ల్యూ.సి. రికార్డ్‌ను తిరిగేస్తే శ్రీశైలం ప్రాజెక్టులోకి కృష్ణానది నుంచి వచ్చే నీళ్లు ఏకంగా తగ్గిపోయి తుదకు 600 టి.ఎం.సి. వరకే పరిమితం అయిన పరిస్థితి కనబడుతోంది. అదే సి.డబ్ల్యూ.సి. లెక్కలు గత ఐదేళ్ల కాలానికి మాత్రమే చూస్తే నీళ్లు 400 టి.ఎం.సి.లకు మాత్రమే పడిపోయిన దయనీయమైన పరిస్థితుల్లో కృష్ణా ఆయకట్టు ఉంది. కృష్ణా నది మీద ఆధారపడ్డ జిల్లాలు ఎనిమిది జిల్లాలు. ఎనిమిది జిల్లాల్లోని ప్రజలకు తాగునీరు, సాగునీరు కృష్ణా నది ద్వారానే అందించాల్సిన అవసరం ఉంది. కృష్ణా నది మీదే ఆయా జిల్లాలు ఆధారపడి ఉన్నాయి. రాయలసీమ, ప్రకాశం, నెల్లూరు జిల్లాలు, కృష్ణా, గుంటూరు జిల్లాలు మొత్తం కూడా ఇదే కృష్ణా నది జలాల మీద ఆధారపడి ఉన్న పరిస్థితి.

అధ్యక్షా, ఇటువంటి ఎనిమిది జిల్లాలకు సంబంధించి కనీసం వ్యవసాయానికైనా సరే ఎటువంటి ఢోకా లేకుండా రైతాంగానికి సాగునీరు, తాగునీరు అందించే విషయంలో ఎటువంటి ఇబ్బంది కల్గకుండా ప్రజలకు అందించగల్గాలని అనుకుంటే 3 వేల టి.ఎం.సి. నీళ్లు అవసరం ఉంటుంది. ఆ విధంగా 3 వేల టి.ఎం.సి. నీరు గోదావరి నది ద్వారా సముద్రంలో కలిసిపోతున్నది. ప్రతి సంవత్సరం అదే విధంగా నీరు సముద్రంలో కలిసిపోతున్నాయి. ఆ విధంగా సముద్రంలో కలిసిపోయే గోదావరి నది నీటిని కృష్ణానదికి తీసుకువస్తే తప్ప మరో మార్గం లేదు. ఆ విధంగా పద్ధతి ప్రకారం చేయగల్గితే కృష్ణా నది నీటి పైన ఆధారపడిన ఎనిమిది జిల్లాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా తాగునీరు, సాగునీరు ఇచ్చే అవకాశం, పరిస్థితి కూడా లేదు. ఆ కార్యక్రమం నిర్వహించాలని అనుకుంటే గోదావరి నది నుంచి భానకచెర్ల రిజర్వాయర్ వరకు నీటిని తీసుకురావల్సి ఉంటుంది. ఆ విధంగా నీరు తీసుకువచ్చే విషయంలో అంచనాలను తయారుచేయమని వాప్‌కోస్ అనే ప్రైవేట్ సంస్థకు బాధ్యత అప్పగించడం జరిగింది.

అందుకు గానూ వాళ్లు అక్షరాల రూ.68 వేల కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వ్యయం క్రింద చూపించడం జరిగింది.

అధ్యక్షా, ఆ విధంగా రూ.68 వేల కోట్లు, రూ.69 వేల కోట్ల అంచనా వ్యయాన్ని ఎలా తగ్గించాలనే విషయంలో తెలంగాణ ముఖ్యమంత్రి గారితో, తెలంగాణ రాష్ట్రానికి చెందిన నిపుణులతో కూడా మాట్లాడి అందుకు అవసరమైన ప్రత్యామ్నాయాలను బేరీజు వేసుకుని ఇంకా తక్కువ సొమ్ముతో ఎక్కువ నీళ్లు ఎలా తీసుకురావాలనే ఆలోచన చేయడం జరుగుతోంది. అందులో వాళ్లను కూడా భాగస్వాములను చేయాలని మేం భావిస్తున్నాం. రూ.68 వేల కోట్ల అంచనా వ్యయాన్ని ఏ రూ.40 వేల కోట్లకు తీసుకురావాలనే దిశగా మా పయనం సాగుతోంది. అది చేయగల్గితే కనీసం మన రాష్ట్ర రైతాంగానికి మేలు చేసిన వాళ్లమవడమే కాకుండా ఖర్చు చేసే ప్రతి పైసా కూడా ఆదా చేయడానికి కిందా, మీదా పడుతోన్న పరిస్థితి ఇవాళ మన ముందు కనబడుతోంది. నేను ఇవాళ ఈ సభ ద్వారా అడుగుతున్నాను. ఇటువంటి ఇంపార్టెంట్ ప్రాజెక్టు ఎనిమిది జిల్లాలను కాపాడే గోదావరి నది నుంచి కృష్ణానది ద్వారా భానకచెర్ల రిజర్వాయర్‌కు నీటిని తీసుకుపోయేందుకు చేసే ప్రయత్నానికి, ఆ ప్రాజెక్టు వ్యయానికి రూ.68 వేల కోట్లు ఖర్చు అవుతుందా లేకుంటే రూ.40 వేల కోట్లు ఖర్చు అవుతుందా అనే అంశాన్ని పక్కన పెడితే ఇంత భారీ ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపడదామా, వద్దా అని నేను ఇదే సభ ద్వారా అడుగుతున్నాను.

(నిర్మాణం చేపట్టాలి అంటూ ట్రెజరీ బెంచెస్ నుంచి సభ్యులు అన్నారు)

అధ్యక్షా, అదే విధంగా వెనుకబడిన ఉత్తరాంధ్ర జిల్లాలు ఉన్నాయి. వెనుకబడిన ఉత్తరాంధ్ర జిల్లాలకు ఊపిరిపోసే ప్రాజెక్టు ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టు. ఆ ప్రాజెక్టుకు పోలవరం ఎడమ కాలువ నుంచి నీటిని తరలించే ఈ ప్రాజెక్టు నిర్మాణ వ్యయం దాదాపుగా రూ.16 వేల కోట్లు అవుతుందని ఇంజనీర్లు లెక్కలు వేస్తున్నారు. ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయితే ఉత్తరాంధ్రలో వెనుకబాటుతనం పోయి, రైతులకు ఎటువంటి ఢోకా లేకుండా నీళ్లు అందించే పరిస్థితి వస్తుంది. ఆ విధంగా సకాలంలో నీరు వస్తే సాగు భూములకు నీరు అందుతుంది, ప్రజానీకానికి తాగేందుకు నీరు లభిస్తుంది, తద్వారా రైతాంగం బాగుపడుతుంది, ఆ విధమైన పరిస్థితులు క్రియేట్ కావాలని అనుకుంటే రూ. 16 వేల కోట్లు అందుకు ఖర్చు అవుతుంది. మనమంతా ఆలోచన చేయాలి. ఈ సభ ద్వారా నేను అందరినీ అడుగుతున్నాను. ఆ ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపడదామా, వద్దా, రూ.16 వేల కోట్లు ఖర్చుచేసే పరిస్థితి ఉందా, లేదా అని అడుగుతున్నాను.

(నిర్మాణం చేపట్టాలి అంటూ ట్రెజరీ బెంచెస్ నుంచి సభ్యులు అన్నారు)

అధ్యక్షా, రాయలసీమ, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లోని తాగు, సాగునీటి ప్రాజెక్టుల పరిస్థితి మీరే చూస్తున్నారు. పదేళ్ల తరవాత సమృద్ధిగా నీళ్లు వచ్చినా కూడా ప్రాజెక్టులను నీటితో నింపుకోలేని పరిస్థితి

ఉంది. అత్యంత దయనీయమైన పరిస్థితి ఇవాళ రాయలసీమ ప్రాంతంలో, ప్రకాశం మరియు నెల్లూరు జిల్లాల్లో కనబడుతోంది. మనమంతా చూశాం. **Canal carrying capacities** లేవు, కెనాల్స్‌లోని నీరు కనీసం ప్రాజెక్టులకు సంబంధించిన డ్యామ్స్ వైపుకు కూడా పోనటువంటి పరిస్థితి, నీటితో డ్యామ్‌లు నిండని పరిస్థితి, కనీసం ఆ డ్యామ్ నిర్మాణాలకు సంబంధించి, మరమ్మత్తులకు సంబంధించిన పనులతో పాటు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ క్రింద కూడా నిర్వాసితులకు పరిహారం క్రింద ఇవ్వలేనటువంటి పరిస్థితులను మనం చూస్తున్నాం. నిత్యం కరవుతో అల్లాడుతున్న ఈ జిల్లాలకు, కరవు నివారణ కోసం, కాలువల సామర్థ్యం పెంపు కోసం, నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ క్రింద పరిహారం చెల్లించి, డ్యాముల్లో నీరు నింపాలని భావిస్తే అక్షరాల రూ.25 వేల కోట్లు అందుకు ఖర్చు అవుతుందని ఇంజనీర్లు చెబుతున్నారు. ఆ పని చేయకపోతే కరవులో అల్లాడుతున్న ఈ ప్రాంతానికి మేలు చేసే పరిస్థితి కూడా భవిష్యత్తులో ఉండదు.

రా.10.10

అధ్యక్షా, కరవుతో ఉన్న ఆ ప్రాంతానికి మేలు చేసే పరిస్థితి ఉండదు. కరవుతో అల్లాడుతున్న ఈ పరిస్థితులు చూసినప్పుడు డ్యామ్‌లు ఉన్నా అక్కడకు నీరు చేరే పరిస్థితి లేదు. నీరు నింపాలంటే రూ.25వేల కోట్ల రూపాయలు ఖర్చవుతాయని అంటున్నారు. కాదు అని చెప్పే మనసు ఎవరికైనా ఎలా వస్తుందని అడుగుతున్నాను. రైతాంగానికి మేలు చేయాలనే ఆలోచనతో నాన్న గారు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో జలయజ్ఞం ప్రాజెక్టులు ప్రారంభించారు. అప్పుడు ప్రారంభం అయిన ప్రాజెక్టులు చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా పదవీ కాలం పూర్తి అయిన తరవాత కూడా ఇంజనీర్లను పిలిచి జలయజ్ఞంలో ప్రారంభమైన ఆ ప్రాజెక్టులు పూర్తి చేయాలంటే, అందుకు ఎంత ఖర్చు అవుతుందంటే అందుకు ఇంకా రూ.30వేల కోట్లు ఖర్చవుతుందని తెలుస్తుంది. సుమారు 62శాతం జనాభా వ్యవసాయం మీదనే బ్రతుకుతున్నాం. మనది వ్యవసాయక రాష్ట్రం కాబట్టి ముప్పై వేల కోట్లు వెచ్చించి ప్రాజెక్టులు పూర్తి చేయాలి అంటే ఎవరూ కాదనలేరు. రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చేందుకు ట్రాన్స్‌కో సబ్సిడీ సుమారు రూ.8వేల కోట్ల రూపాయలు ప్రభుత్వం ఇవ్వాల్సి వస్తుంది. గత ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు గారు ట్రాన్స్‌కోలకు రూ.12 నుండి 15వందల కోట్లకు మించి ఏరోజూ ఇవ్వలేదు. కాబట్టే ఆ సంస్థలు బయట నుండి అప్పులు తీసుకొచ్చి ఆ అప్పులనే చెల్లిస్తూ వస్తున్నాయి. ఇలాగే కొనసాగితే తరవాత వచ్చే ప్రభుత్వాలు రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వలేని పరిస్థితి వస్తుంది. ఇటువంటి పరిస్థితులు రాకూడదు, రైతులకు శాశ్వతంగా ఉచిత విద్యుత్ ఇవ్వాలని అడిగితే వచ్చిన సలహా ఏమంటే పది వేల మెగావాట్స్‌తో సౌర విద్యుత్ ప్రాజెక్టు రాష్ట్ర ప్రభుత్వమే నిర్మిస్తే రైతులకు శాశ్వతంగా ఉచిత విద్యుత్ ఇవ్వగలుగుతామని తెలిసింది. ఇందుకు మరో రూ.36వేల కోట్లు అవసరమవుతాయని అంచనాలను బట్టి తెలుస్తుంది. ఈ విధంగా పెట్టుబడులు మనం పెడితే సంవత్సరానికి రూ.8వేల కోట్ల సబ్సిడీ భారాన్ని ప్రభుత్వం తగ్గించుకోగలమన్న ఆశ ఉంది. ఈ పదివేల మెగావాట్స్‌తో సౌర విద్యుత్ ప్రాజెక్టుల స్థాపన ద్వారా నెరవేరనుంది, మేలు జరుగుతుంది. మరోపక్క

పాఠశాలల్లో చూస్తే మరుగు దొడ్లు సరిగాలేవు, ప్రహరీలు లేవు, భవనాలు శిథిలావస్తకు చేరాయి. ఎలుకలు కొరికి ఆసుపత్రుల్లో రోగులు చనిపోయిన పరిస్థితులను, రోగికి ఆపరేషన్ చేసే సమయంలో విద్యుత్ సరఫరా నిలిచి పోయి జనరేటర్స్ లేక, సెల్ ఫోన్ లైట్స్‌తో ఆపరేషన్ చేస్తున్నట్లు వచ్చిన పత్రికా కథనాలను మనం చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వ హయాంలో చూశాం. రాష్ట్రంలోని ఆసుపత్రులు, పాఠశాలల్లోనూ జాతీయ స్థాయి మార్పులు తీసుకురావాలని “నాడు–నేడు” కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం ప్రతి పాఠశాలలోనూ కనీస సౌకర్యాలు మంచినీరు, విద్యుత్, ప్రహరీల నిర్మాణం, ఫర్నిచర్ భవనాలకు రంగులు, ప్రయోగ శాలలు, మరుగుదొడ్లు వంటి కనీస మౌలిక సదుపాయాలు కల్పించేందుకు రూ.12వేల కోట్లు ఖర్చవుతాయని అంచనాలు చెబుతున్నాయి. ఆసుపత్రులను బాగు పర్చేందుకు మరో రూ.14వేల కోట్లు ఖర్చవుతాయని అంచనాలు చెబుతున్నాయి. ఈ రెండింటికీ కలిపి రూ.26వేల కోట్ల రూపాయలు వెచ్చిస్తే తప్ప బాగుపడే పరిస్థితులు కనిపించడం లేదు. ఇటువంటి కార్యక్రమం చేద్దామా వద్దా అని అడుగుతున్నాను. (సభలోని సభ్యులందరూ చేయాలి అన్నారు.)

అధ్యక్షా, రాష్ట్రంలో తాగునీటి పరిస్థితి చూస్తున్నాము. మూడు, నాలుగు రోజుల కిందట తాగేందుకు నీరు శ్రీకాకుళం, ఉభయ గోదావరి జిల్లాలు, శ్రీకాకుళం జిల్లాలోని కిడ్నీ వ్యాధులు వచ్చే ప్రాంతమైన పలాస ప్రాంతం గుంటూరు జిల్లా కరవు ప్రభావిత ప్రాంతమైన పల్నాడు, ప్రకాశం జిల్లాలో వాటర్ గ్రిడ్ ఏర్పాటు అంటే రిజర్వాయర్స్ వద్దనే వాటర్‌ను ఫిల్టర్ చేసి అక్కడ నుండి పైప్‌ద్వారా ప్రతి గ్రామానికి తాగునీరు అందించే కార్యక్రమం చేయడం జరుగుతుంది. రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమం చేయాలంటే రూ.45వేల కోట్ల రూపాయలు ఖర్చవుతాయని అంచనాలున్నాయి. కనీసం ఈ రెండు జిల్లాలకు రూ.12వేల కోట్ల రూపాయలతో అనుమతులు ఇచ్చేందుకు సిద్ధపడ్డాము ఆ పనులు కూడా చేయాలా వద్దా అని అడుగుతున్నాను.(సభలోని సభ్యులందరూ చేయాలి అన్నారు) అధక్షా, రాజధాని వలనే అభివృద్ధి అని కాదు మచిలీపట్నం, భావనపాడు పోర్టులు వస్తేనే నిజమైన అభివృద్ధి జరుగుతుందనేది అందరికీ తెలిసిన విషయమే. ప్రకాశం జిల్లా రామాయపట్నం, భావనపాడు పోర్టులు నిర్మించేందుకు రూ.15వేల కోట్ల రూపాయలు ఖర్చు అవుతాయి ఆ పోర్టుల ద్వారా ఆ జిల్లాలను పూర్తిగా మార్చేస్తాయి. ఇటువంటి పోర్టులకు ఖర్చు చేయాలా, వదా? (సభలోని సభ్యులు ఖర్చు చేయాలి అన్నారు) అధ్యక్షా, ఈ సంవత్సరం ఉగాది నాటికి దాదాపు 25 లక్షల ఇంటి పట్టాలు ఆ పేదల పేరుతో రిజిస్ట్రేషన్ చేసే కార్యక్రమం చేస్తున్నాము. సంవత్సరానికి ఆరు లక్షల చొప్పున నాలుగు సంవత్సరాల్లో పేదలందరకీ ఇళ్లు నిర్మిచాలంటే అందుకు సంవత్సరానికి రూ.10వేల కోట్లు చొప్పన నాలుగు సంవత్సరాలకు రాష్ట్రంలోని ఇల్లు లేని పేద వారికి ఇల్లు నిర్మించేందుకు రూ.40వేల కోట్లు ఖర్చు అవుతుంది చేద్దామా వద్దాఅని నేను అడుగుతున్నాను. (సభలో సభ్యులు చేయాలి అన్నారు) ఇవి కాకుండా సంక్షేమ పథకాలు ద్వారా రాష్ట్రంలో సుమారు యాభై లక్షల మందికి పించన్లు ఇస్తున్నాం. రైతు భరోసా కార్యక్రమం చేపట్టి సుమారు 46 లక్షల మంది రైతన్నలకు తోడుగా ఉన్నాం, దాదాపు 43 లక్షల తల్లులకు అమ్మఒడి పథకం ద్వారా ఇటీవలే లబ్ధి చేకూరుస్తున్నాం. ఆ తల్లుల ముఖంలో చిరునవ్వులు

చూశాం. తద్వారా పిల్లలు బడిబాట పట్టే పరిస్థితులు కనిపిస్తున్నాయి. రాష్ట్ర జనాభాలో 90శాతం మందికి ఆరోగ్యశ్రీ లక్షలాది కుటుంబాల్లో ఉన్నత చదువులు చదువుకుంటున్న వారికి ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన, వడ్డీ లేని రుణాలు, ఉచిత పంట బీమా, ధరల స్థిరీకరణ, విపత్తుల సమయంలో ఆదుకునేందుకు నిధుల ఏర్పాటు, పేదలకు నాణ్యమైన బియ్యం సరఫరా, రైతులకు తొమ్మిది గంటల పాటు ఉచిత విద్యుత్ మరికొన్ని చిన్నచిన్న చాలా పథకాలు అమలు చేస్తున్నాము. ఇవన్నీ చేస్తూనే రాజధాని అనే పేరుతో ఎనిమిది కిలోమీటర్లు పరిధిలో ఉన్న 53వేల ఎకరాలను అభివృద్ధి చేయడం కోసం మరో లక్ష కోట్ల రూపాయలు ఖర్చు చేయడం సాధ్యమేనా అన్నది ఒక సారి ఆలోచన చేయమని అడుగుతున్నాను (సభలో సభ్యులు సాధ్యం కాదు అన్నారు.) అధ్యక్షా, నాకూ అమరావతి నిర్మాణం చేయాలని ఉంది, ఇటు సంక్షేమ అభివృద్ధి పథకాలు కూడా అమలు చేయాలని ఉంది. ఒక ముఖ్యమంత్రిగా నేను కచ్చితంగా మేలు చేయాలనే తాపత్రయ పడతాను. కానీ చేయగలిగే పరిస్థితి ఉందా, లేదా అన్నది ఆలోచన చేసినప్పుడే భయమేస్తుంది. అధ్యక్షా, చంద్రబాబు నాయుడు గారికి భార్యగా తన కుమార్తెను ఇచ్చిన నందమూరి తారక రామారావు గారిది కృష్ణాజిల్లా నిమ్మకూరు అయితే నా మేనత్త గారిది కూడా ఇదే కృష్ణాజిల్లా మైలవరం నియోజకవర్గం లోని గణపవరం. గణపవరంలో మా మేనత్తను ఇచ్చాము. ఇది కూడా మా జిల్లానే అని నేను గర్వంగా చెబుతున్నాను.

రా.10.20

అధ్యక్షా, మా కుటుంబానికి ఇక్కడ రాజ్, యువరాజ్ థియేటర్లతో నాలుగు దశాబ్దాల అనుబంధం ఉంది. మా థియేటర్లు కూడా ఇక్కడే ఉన్నాయి. నాలుగు దశాబ్దాల అనుబంధం ఈ జిల్లాతో మాకు ఉంది.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

ఈ జిల్లా ప్రజలు మాపట్ల అపారమైన ప్రేమ చూపించారు. కృష్ణా, గుంటూరు జిల్లాల్లో మొత్తం 33మంది ఎమ్మెల్యేలు ఉంటే, 29మంది ఎమ్మెల్యేలు మా పార్టీ నుంచి గెలిచారని గర్వంగా నేను చెబుతున్నాను.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

ఈ జిల్లాలో నివసిస్తోన్న ప్రతిఒక్కరూ నావారే. నాలో మంచి ఉంది కాబట్టే ఈరోజున నా పార్టీలోని ఎమ్మెల్యేలే కాకుండా తెలుగుదేశం పార్టీలో ఉన్న ఎమ్మెల్యేలు సైతం కొంతమంది మద్దతు ఇచ్చే పరిస్థితి ఇవాళ ఉన్నదంటే కేవలం నాలో మంచి ఉంది కాబట్టే జరుగుతోంది.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

ఎక్కడైనా గానీ రాజకీయాలలో నిజాయితీ, చిత్తశుద్ధి, మంచి చేయాలన్న ఆలోచన ఉండాలి. అలా ఉంటేనే మంచి చేయగలుగుతాము. అందుకనే నేను చెబుతున్నాను. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలన్నీ

చేస్తూ ఆర్థికంగా ఇంతటి గడ్డు కాలంలో ఈ ఎనిమిది కిలోమీటర్ల రేడియస్‌లో ఒక నగరాభివృద్ధికి మరో లక్ష కోట్ల రూపాయలు పెట్టగలమా? పెట్టడం సాధ్యమేనా? రాష్ట్ర వ్యాప్తంగా అభివృద్ధి పనులు ఆపేసి, సంక్షేమ పథకాలు నిలిపేసి కేవలం ఎనిమిది కిలోమీటర్ల ప్రాంతాన్ని మాత్రమే పట్టించుకోవడం ధర్మమేనా అని అడుగుతున్నాను. అమరావతిని సహజంగానే అభివృద్ధి చెందేందుకు అన్ని రకాలుగా సహకరిస్తాము. ప్రాంతాల ఆకాంక్షలను గౌరవిస్తూ, పరిపాలనను వికేంద్రీకరణ చేస్తూ అడుగులు ముందుకు వేస్తాం. అమరావతి కూడా పెరుగుతుంది. దాని సమయం దానికి ఇస్తే పెరిగే స్పీడులో అది కచ్చితంగా పెరుగుతుంది. ఏదో ఒక రోజున మహానగరం కింద అవుతుందని కచ్చితంగా చెబుతున్నాను. ఎందుకంటే ఇది మహానగరంగా అభివృద్ధి చెందడం కోసం ఈ ప్రాంతాన్ని లెజిస్లేటివ్ కేపిటల్‌గా చేస్తున్నాము కాబట్టి ఈరోజు కాకపోయినా రేపు అయినా కూడా కచ్చితంగా మహానగరంగా పూర్తవుతుంది.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

ఇదే ప్రాంతం మీద నాకు కోపం ఉంటే లెజిస్లేటివ్ అసెంబ్లీని ఇక్కడే నేను ఎందుకు పెడతాను అని ఒక్కసారి ఆలోచన చేయమని కోరుతున్నాను. మనకున్న తక్కువ నిధులను ఎలా సద్వినియోగపరచుకోవాలి, తక్కువ నిధులతో రాష్ట్ర ప్రజలకు ఎలా మేలు, మంచి చేయాలన్న ఆలోచన తప్ప వేరే ఆలోచన లేదు.

అంత ఎందుకు, విజయవాడను, గుంటూరులో దాదాపు 18లక్షల జనాభా. ఈ రెండు నగరాలలో వచ్చే ఐదు సంవత్సరాల్లో రూ.5,000కోట్లు కాదు గదా కేవలం రూ.2,000కోట్లు పెట్టినా కూడా ఇంతకుమించిన అభివృద్ధి కనపడేటట్లుగా చూడగలుగుతాము. మన కళ్లెదుటనే కనిపిస్తుంది. ఇక్కడే ఉన్న విజయవాడ, గుంటూరు, తెనాలి, మంగళగిరి, నూజివీడు, నందిగామ, మైలవరం, చివరకు నా ఇల్లు ఉన్న తాడేపల్లి వీటన్నిటికీ కూడా రూ.500కోట్లు ఇస్తే చాలు. అభివృద్ధి అన్నది బ్రహ్మాండంగా కనిపించే పరిస్థితి. మొన్ననే నేను అధికారులను పిలిచి అడిగాను. నేను నివాసం ఉంటోన్న తాడేపల్లి, మంగళగిరి రెండింటినీ మోడల్ మునిసిపాలిటీల కింద చేయాలీ అంటే ఏమేమి చేయాలి, ఎంత ఎస్టిమేట్లు అవుతాయని అడిగాను. ఇంజనీర్లు ఎస్టిమేట్లు తీసుకుని వచ్చారు. తాడేపల్లి, మంగళగిరి మునిసిపాలిటీ రెండింటినీ మోడల్ మునిసిపాలిటీలుగా చేయడానికి కేవలం రూ.1100కోట్లు పెడితే రెండూ బ్రహ్మాండంగా మోడల్ మునిసిపాలిటీలుగా తయారవుతాయని చెబుతున్నారు. అంటే ఒక్కొక్క మునిసిపాలిటీకి రూ.550కోట్లు ఇవ్వగలిగితే అవి రెండూ మోడల్ మునిసిపాలిటీలు అయ్యే పరిస్థితిలు కనిపిస్తున్నాయి.

విజయవాడలో రోజూ వెళ్తూ ఉంటాం. మొన్న వరదలు వచ్చినప్పుడు చూశాను. కృష్ణలంక ముంపుకు గురవుతూ ఉంది. అక్కడ రిటైనింగ్ వాల్ కట్టాల్సిన పరిస్థితి ఉంది కానీ కట్టలేదు. నాకే బాధ అనిపించింది. ముంపుకు గురవుతూ ఉన్నాయి. ఐదు సంవత్సరాలు చంద్రబాబునాయుడుగారు

ముఖ్యమంత్రిగా ఉన్నారు. రిటైనింగ్ వాల్ కట్టాలని, కృష్ణలంక ప్రాంతాన్ని కాపాడాలని వారికి ఏరోజూ తట్టలేదు. నాకే అనిపించి ఎస్టిమేట్స్ తయారు చేయించి, వెంటనే రిటైనింగ్‌వాల్‌కు ఫండ్స్‌ను శాంక్షన్ చేశాను.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, పల్నాడుకు సాగునీరు, తాగునీరు లేదు. ఇటువంటి తాగునీరు, సాగునీరు కల్పించడం కోసం, అదేవిధంగా ఒక మెడికల్ హాస్పిటల్‌ను కూడా అక్కడ కట్టించాల్సిన పరిస్థితి ఉంది. మచిలీపట్నంలో పోర్టు, ఒక మెడికల్ కాలేజ్. ప్రకాశం బ్యారేజీ దిగువన రెండు బ్యారేజీలు, ఎగువన వైకుంఠపురంలో మరో బ్యారేజీని కూడా కట్టాల్సిన అవసరం ఉంది. **These are the basic facilities which need to be provided.** ప్రకాశం బ్యారేజీ కింది నుంచి నీళ్లు పూర్తిగా సముద్రంలోకి వెళ్లిపోయే పరిస్థితి. ఆ నీరు సముద్రంలోకి వెళ్లకుండా ఉండేందుకు రెండు బ్యారేజీలు కట్టగలిగితే కాస్తో కూస్తో స్టోరేజ్ కెపాసిటీ పెరుగుతుంది. స్టోరేజ్ కెపాసిటీ పెరగడమే కాకుండా మచిలీపట్నం పార్లమెంట్ నియోజకవర్గంలోని గన్నవరంను పక్కన పెడితే మొత్తం ఆరు నియోజకవర్గాలకు కూడా సాగునీరు, తాగునీరు లభ్యమవుతుంది. ఇటువంటి బేసిక్ ప్రాజెక్టులు ప్రతి జిల్లాలోనూ ఉన్నాయి. అదేవిధంగా విజయనగరం జిల్లాలో మెడికల్ కాలేజీ లేదు. ఇది ఒక బేసిక్ ఫెసిలిటి. ట్రైబల్ ప్రాంతంలో ట్రైబల్ యూనివర్సిటీ, ట్రైబల్ ఇంజినీరింగ్ కాలేజ్, ట్రైబల్ మెడికల్ కాలేజ్. ఇక ప్రతి చోటా ఎక్కడెక్కడ బేసిక్ అవసరాలున్నాయో అవన్నీ కూడా ఫుల్‌ఫిల్ చేసేందుకు మనదగ్గరున్న రీసోర్సెస్, మనదగ్గర డబ్బులు ఏమేరకు ఉన్నాయి, ఏ మేరకు మనం అడుగులు ముందుకు వేయగలుగుతామనేది ఆలోచిస్తున్నాము.

అధ్యక్షా, ఆర్థిక వ్యవస్థ అనేది ఛాయిస్ మీద నడుస్తుంది. ఒక మనిషికి ఎన్నో అవసరాలు, ఎన్నో కోరికలు ఉన్నా, తన ఆర్థికస్తోమతను బట్టి ఏది కావాలో, ఏది వద్దో, ఏది ముందో, ఏది వెనుకో, ఏది ఎంతవరకు అన్నది నిర్ణయించుకుంటాడు. అలా నిర్ణయించుకోవడం తప్ప వేరే చేయగలిగింది ఏమీ ఉండదు. అన్నీ ఒకేసారి మొదలుపెట్టి అన్నీ కావాలనుకుంటే చివరికి ఏదీ జరగకుండా పోతాము. భ్రమలు కల్పిస్తాము. ప్రజలకు మరో భ్రమరావతిని, మళ్లీ గ్రాఫిక్స్ చూపిస్తాము. నేను కూడా సింగపూర్ నుంచి ఒకరిని, జపాన్ నుంచి ఇంకొకరిని, లేదా ఇంకో దేశం నుంచి ఇంకొకరిని, లేకపోతే బాహుబలి లాంటి ఒక డైరెక్టర్‌ని నేను కూడా తీసుకొచ్చి అదిగో అమరావతి, అదిగో భ్రమరావతి అని నేను కూడా జిమ్మిక్కులు చేసుకుంటూ, గ్రాఫిక్స్ చేసుకుంటూ మళ్లీ మోసం చేసుకుంటూ పోలేక ప్రజలకు నిజం చెప్పడంకోసం ఈ కార్యక్రమాన్ని చేస్తున్నాము.

అధ్యక్షా, ఒక నాయకుడిగా నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఉన్నప్పుడు, మన దగ్గర వంద రూపాయలు ఉంటే, ఈ వంద రూపాయలు పెట్టాల్సిన చోట కాకుండా మరోచోట పెడితే ఏం జరుగుతుందో మనమంతా ఆలోచన చేయాలి. మనదగ్గరున్న పరిమితమైన సొమ్మును ఎంత జాగ్రత్తగా వాడాలీ అన్న అంశంపై తీవ్ర ఆలోచన కూడా చేయాలి.

అధ్యక్షా, మనదగ్గరున్న ఛాయిస్‌ను ఒక్కసారి గమనించండి. ఒకవైపున 8కిలోమీటర్ల రేడియస్‌లో 53,000ఎకరాల విర్జిన్ ల్యాండ్. ఇది పూర్తిగా విర్జిన్ ల్యాండ్ కావటంతో ఎకరానికి రూ.2కోట్లు చొప్పున 53,000ఎకరాలలో మౌలికవసతులకే లక్ష కోట్లు ఖర్చుపెట్టాల్సిన అవసరం ఉంది. విశాఖపట్టణం ఇప్పటికే రాష్ట్రంలో నంబర్ వన్ నగరం. లక్షా యాభై వేల కోట్లలో కేవలం పదవ వంతు ఖర్చు చేసినా చాలు ఇవాళ కాకపోతే కనీసం పదేళ్లకు అయినా హైదరాబాదుతో మనం పోటీ పడే పరిస్థితికి ఈ నగరాన్ని మనం తీసుకెళ్లగలుగుతాము.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

మన పిల్లలకు ఉద్యోగాలపరంగా, ఉపాధి పరంగా, భవిష్యత్తులో అభివృద్ధి పరంగా మెరుగైన ఫలితాలు ఉంటాయి. ఎనిమిది కిలోమీటర్ల రేడియస్‌లోనే అమరావతిలోనే అభివృద్ధి చేయాలీ అని మనం అనుకుంటే అది లక్ష కోట్లు అవసరమున్న చోట చంద్రబాబునాయుడుగారు ఖర్చు పెట్టినట్లుగా మనమైనా ఎంత ఖర్చు పెట్టగలుగుతాము? ఐదారువేల కోట్ల రూపాయలు ఐదు సంవత్సరాలలో మనం పెట్టగలుగుతాము. 5 సంవత్సరాల తర్వాత ఒక్కసారి మనమంతా కూడా ఇదే చట్టసభలో కూర్చొని రాష్ట్రంలోని మన పిల్లల ఉద్యోగాల పరిస్థితి ఏంటి, రాష్ట్రంలో మన రాజధాని పరిస్థితి ఏంటి అని మనం చర్చిస్తే ఎలా ఉంటుందో ఒక్కసారి విజువలైజ్ చేసుకోమని చెబుతున్నాను. ఒకవైపు లక్షకోట్ల రూపాయలు అవసరమైనచోట మనదగ్గర డబ్బులు లేక కేవలం ఐదారువేల కోట్ల రూపాయలు మాత్రమే పెట్టే పరిస్థితి. లక్షకోట్లు అవసరమున్న చోట కేవలం ఐదారువేల కోట్ల రూపాయలు పెడితే అది సముద్రంలో ఒక నీటి బొట్టులా కనిపించని పరిస్థితి. ఐదేళ్ల తరవాత కూడా ఇలానే ఉంటాము. విశాఖపట్టణం పరిస్థితి చూస్తే అక్కడేమో గతంలో పెట్టుబడి పెట్టని పరిస్థితి. అక్కడ పెట్టుబడి పెట్టలేదు కాబట్టే అక్కడ అభివృద్ధి జరగని పరిస్థితి.

రా.10.30

ఒక వైపు మనకు శక్తి సరిపోదు, విశాఖపట్నంలో చేయక అక్కడా కోల్పోతాం. అమరావతిలో చేయాలంటే శక్తి సరిపోదు, విశాఖపట్నంలో చేయకపోతే మనకు అభివృద్ధి దొరకదు. సెక్రటేరియట్‌ను కదల్చకూడదు, హైకోర్టును మార్చకూడదనుకుంటే మళ్లీ ఐదేండ్ల తరవాత పరిస్థితి ఎలా ఉంటుందో ఒకసారి ఆలోచన చేయమని అడుగుతున్నాను.

ఐదేండ్ల తరవాత మళ్లీ ఇదే చట్టసభలోకి వచ్చి అమరావతిలో చేయడానికి స్థోమత లేదు, డబ్బులు లేవు, విశాఖపట్నంలో చేయడానికి చంద్రబాబు నాయుడు గారు అడ్డుకుంటున్నారు కనుక మనం వెనుకడుగు వేస్తున్నామని వెనుకడుగు వేస్తే ఐదు సంవత్సరాల తరవాత మన పిల్లలు ఉద్యోగాల కోసం ఎక్కడికి పోతున్నారంటే మళ్లీ సేమ్ కథ. మన పిల్లలు డిగ్రీ పూర్తి చేసిన తరవాత ఉద్యోగాల కోసం

హైదరాబాదు, బెంగళూరు, చెన్నైకు వెళ్లే పరిస్థితులు వస్తాయి. మన రాజధాని ఏది అంటే ఇక్కడే ఇదే ప్రాంతంలో ఈ గ్రామాల మధ్య కూర్చుని, ఇదే మన రాజధాని అని అనుకోవాల్సిన పరిస్థితి ఉంటుంది.

(టెంపరరీ అని కొంతమంది అధికారసభ్యులు అన్నారు)

అందుకే ఒకసారి ఆలోచన చేయమని అడుగుతున్నాను. మనం బాధ్యత గల నాయకత్వ స్థానంలో ఉన్నాం. మనం కొన్ని నిర్ణయాలు చేయకపోవడం వల్ల రాష్ట్రం నష్టపోతుంది. కొన్ని నిర్ణయాలు మనం తీసుకుంటే రాష్ట్రానికి మేలు జరుగుతుందని కనిపిస్తున్నప్పుడు నిర్ణయాలు తీసుకోకపోవడం ధర్మమేనా అని ఒకసారి ఆలోచన చేయాల్సిన అవసరం ఉంది.

చంద్రబాబు నాయుడు గారు ఇంతకుముందు మాట్లాడుతూ రాజధాని రాష్ట్రం మధ్యలోనే ఉండాలనే వాదన గట్టిగా వినిపించారు. ఈ వాదనను కూడా ఒకసారి ఆలోచన చేయమని అడుగుతున్నాను. వీడియోను డిస్ప్లే చేయండి.

(సభలో వీడియోను ప్రదర్శించారు)

కాసేపు కిందట మా సభ్యులు కూడా ఇదే టాపిక్‌పై చాలామంది మాట్లాడారు. ప్రజలు చూస్తున్నారు కనుక ఈ గ్రాఫిక్స్‌ను నేను ప్రజలకు చూపించాల్సిన అవసరం ఉంది. చంద్రబాబు నాయుడు గారు చెబుతున్నట్టు రాజధాని వీడియోను ఒకసారి చూస్తే తెలుస్తుంది.

(వీడియోను చూస్తూ, వివరిస్తూ సభా నాయకుడు మాట్లాడసాగారు)

ఢిల్లీ ఎక్కడుందో చూడాలి, మనం ఎక్కడున్నామో గమనించాలి. ఢిల్లీ నుండి విజయవాడ 1,586 కిలోమీటర్లు, హైదరాబాద్ 1,586 కి.మీ., తిరుపతి 2,162 కి.మీ., బెంగళూరు 2,177 కి.మీ. చెన్నై 2,200 కి.మీ., త్రివేండ్రం 2,900 కి.మీ. దూరంలో ఉన్నాయి. ఇదే లాజిక్ కరెక్ట్ అయితే రాజధాని అన్నది ఎప్పుడూ కూడా రాష్ట్రానికి, దేశానికి మధ్యలో ఉండే పరిస్థితి అయితే వెంటనే చంద్రబాబు నాయుడు గారు, రామోజీ రావు గారు ఇద్దరూ కూడా మోదీ గారికి లెటర్ రాసి, అయ్యా మోదీ గారు రాజధానిని మార్చండి, రాజధాని అన్నది మధ్యలో ఉండాలి అనేది థియరీ అని రాసి పంపమని అడుగుతున్నాను.

(సభలో వీడియోను ప్రదర్శన కొనసాగింపు)

తమిళనాడు రాజధాని చెన్నై ఎక్కడుందో ఒకసారి గమనించాలి. మన రాష్ట్రం పక్కనున్న కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరును చూస్తే దక్షిణాన ఉంది, హైదరాబాదు, మహరాష్ట్ర రాష్ట్ర రాజధానులు ఎక్కడున్నాయో ఒకసారి గమనించాలి. ముంబై ఒక మూలన ఉంది, అందులో ఇంకో మూలన ఉన్న జిల్లాలకు సంబంధించిన పరిస్థితిని ఒకసారి గమనించాలి. మన ఆంధ్ర రాష్ట్రానికి సంబంధించి ఒడిశా, భువనేశ్వర్, జైపూర్ బార్డర్స్ ఎక్కడున్నాయో చూడాలని అడుగుతున్నాను.

రాజధానులు మధ్యలో ఉండాలని ఎవరూ కూడా కొలతలు వేసుకొని latitudes, longitudes చూసుకొని ఎవరూ ఆలోచన చేయరు. రాజధానిని ఎక్కడ పెడితే తక్కువ ఖర్చు అవుతుంది, ఎక్కడ పెడితే జనాభా నెక్స్ట్ స్టేజీలోకి పోవడానికి ఉపయోగపడుతుంది, ఎక్కడ పెడితే రాష్ట్ర రాబడులు పెరుగుతాయి, ఎక్కడ పెడితే అభివృద్ధివేగంగా ముందుకు పోగలుగుతుంది అన్న ఆలోచనలతో రాజధానిని ఆ ప్రాంతంలో పెడతారు. కానీ చంద్రబాబు నాయుడు గారికి ఆ థియరీలు అర్థం కావు, వారు కొనుకున్న భూములు వారికి గుర్తుకొస్తున్నాయి తప్ప ఏమీ కనపడడం లేదు.

అమరావతి ప్రజలకు, రైతులకు భరోసాను ఇవ్వదలచుకున్నాను. We are not against. మేము రాజధానిని మారుస్తున్నామన్న చంద్రబాబు నాయుడు గారి మాట వాస్తవం కానే కాదు. రాజధానిని మేము మార్చడం లేదు. రాజధాని ఎక్కడికీ పోవడం లేదు. ఈ ప్రాంతానికి అన్యాయం చేయడం లేదు, మిగిలిన ప్రాంతాలకు న్యాయం చేస్తున్నాం.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

ఇక్కడే Legislative Capital ఉంటుంది, అసెంబ్లీ ఇక్కడే ఉంటుంది, ఇక్కడే చట్టాలు చేస్తాం, చట్టసభలు కూడా ఇక్కడే జరుపుతాం. ఎక్కడికీ పోదు. కాకపోతే దీనితోపాటు రెండు రాజధానులను యాడ్ చేస్తున్నాం. Executive Capital కింది విశాఖపట్నం పెడుతున్నాం, అక్కడ Secretariat, Head of the Departments పెడుతున్నాం. Judicial Capital గా జుడీషియల్ ఫంక్షన్స్ అన్నీ కర్నూల్లో జరిగేటట్లు చేస్తున్నాం. ఎక్కడా కూడా ఒకరికి అన్యాయం జరగడం లేదు. ఇక్కడ న్యాయం చేస్తూ, మిగిలిన ప్రాంతాలకు కూడా న్యాయం చేసే కార్యక్రమం మాత్రమే చేస్తున్నామని తెలియజేస్తున్నాను.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

మా హయాంలో అమరావతి రైతులకు ఎటువంటి అన్యాయం జరగదు. రైతు పక్షపాతిగా చరిత్రలో ఏ ప్రభుత్వం చేయనంతగా, రైతుకు అండగా నిలబడుతున్న ప్రభుత్వం మాది, 13 జిల్లాల్లో ఏ రైతుకు అన్యాయం జరగనివ్వను, అమరావతిని కూడా న్యాయమే చేస్తానని గట్టిగా చెబుతున్నాను.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

అమరావతి Legislative Capitalగా ఉంటుంది. ఇక్కడే చట్టాలు చేస్తాం, చట్టసభలు కూడా ఇక్కడే జరుపుతాం. ఇక్కడి రైతులకు యాన్యుటీగా ఇస్తున్న ముప్పై వేలు, యాభై వేల రూపాయల పరిహారాన్ని ఇంతకు ముందు చట్టాల ప్రకారం పది సంవత్సరాల వరకు, ఆ పది సంవత్సరాలను పదిహేను సంవత్సరాలకు పెంచుతూ యాన్యుటీను ఇస్తామని తెలియజేస్తున్నాను.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

అమరావతిలో 29 గ్రామాల్లో భూమి లేని పేదలకు జీవన భృతి కింద రూ.2,500 పెన్షన్ ఇస్తున్నారు. వారి బాధను కుడా అర్థం చేసుకొని దానిని రూ.5,000 లకు పెంచుతున్నాం.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

దీనివల్ల 21 వేల కుటుంబాలకు మేలు జరుగుతుంది. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు, పేదవారు అసైన్డ్ భూములను చంద్రబాబు నాయుడు గారి హయాంలో బలవంతంగా తీసుకొని మిగిలిన రైతులు ఇచ్చిన పట్టా భూములతో సమానంగా ఇవ్వకుండా వ్యత్యాసం చూపించి వారికి తక్కువ స్థలాలు కేటాయించారు. వాటిని కూడా మారుస్తూ బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీలు, పేదవారు అసైన్డ్ భూములు ఇచ్చిన వారందరికి కూడా పట్టా భూములతో సమానంగా ఇంటి స్థలాలు, కమర్షియల్ స్థలాలు పూర్తిగా match చేస్తున్నాం.

అమరావతిని అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తాం. సహజరీతిలోనే అమరావతి ఒక గొప్ప నగరంగా రూపుదిద్దుకునేలా చేయాల్సినదంతా చేస్తాం. చంద్రబాబు నాయుడు గారి మాదిరిగా మోసాలు చేయం, గ్రాఫిక్స్ చూపించం, సత్యదూరమైన మాటలతో భ్రమ కల్పించం. చేయాల్సినదంతా కచ్చితంగా చేస్తాం. అమరావతి అనేది natural speed లో ఒక గొప్ప నగరంగా తయారవుతుంది. దానికి పూర్తి సహాయ సహకారాలు మా ప్రభుత్వం ఇస్తుంది.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

అన్ని జిల్లాలు, అన్ని ప్రాంతాలు, అన్ని కులాలు, అన్ని మతాలు బాగుండాలి. అందరికీ మంచి జరగాలి, మంచి చేయాలనేదే నా విధానం. కులాల మధ్య, మతాల మధ్య, ప్రాంతాల మధ్య వ్యత్యాసం నేను చూపించను, అలాంటి మనస్తత్వం నాది కాదు. గొప్ప సహచరులు నాకు ఉన్నారు. కొడాలి నాని ఇక్కడే ఉన్నాడు, నా ప్రోగ్రామ్స్ అన్నీ చూసేది తలశీల రఘురాం, వీరు కమ్మలు కాదా! కమ్మలు, కాపులు బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీలు, రెడ్లు అందరూ కలిపి ఓటు వేస్తేనే నాకు 151 స్థానాలు వచ్చాయి.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

ఎక్కడా కూడా వాళ్ల ఓట్ బ్యాంక్ కోసం, ఓట్ బ్యాంక్‌ను కాపాడుకునేందుకు కులాల మధ్య చిచ్చుపెట్టి, ఆ కమ్మ కులాన్ని వారు ఓన్ చేసుకోడానికి జగన్ కమ్మలకు వ్యతిరేకం, జగన్ అందుకే అమరావతిని తీసేస్తున్నాడు అని తప్పుడు ప్రచారం చేస్తున్నారు.

కాసేపు కిందట నాని మాట్లాడుతూ ఒక మాట అన్నాడు విశాఖపట్నంలో కమ్మలు లేరా! విశాఖపట్నంలో మా పార్టీకి చెందిన ఎంపీనే కమ్మ. విశాఖపట్నంలో గతంలో నాలుగైదుసార్లు గెలిచిన ఎంపీలు కమ్మలు.

రా.10.40

అటువంటప్పుడు వాళ్లు ఏరకంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారో నాకు అర్థం కావడం లేదు. కేవలం వీళ్ల ఓట్ బ్యాంక్ కాపాడుకోవడం కోసం కమ్మారిలో అభద్రత భావం కల్పించి దుష్ప్రచారం చేయడం కోసం చంద్రబాబునాయుడు గారు నీచమైన స్థాయికి దిగజారుతున్నారు. చివరికి చంద్రబాబునాయుడిగారి పార్టీ ఏస్థాయిలోకి వెళ్లిందంటే చంద్రబాబునాయుడు గారికి బాకా మోగించే కొన్ని పసుపు పచ్చ మీడియా పత్రికలు, టీవీలు ఉన్నాయి. వీళ్లంతా ఎలా తయారయ్యారంటే చంద్రబాబునాయుడు గారు, తెలుగుదేశం పార్టీ అయితే కమ్మవారు అంతా మంచివాళ్లు లేదంటే ఆ కమ్మవారిని బహిష్కరిస్తారు. వీళ్లు అంతా ఆ స్థాయికి దిగజారిపోయారు. కేవలం రాజకీయాల కోసం కులాలను వాడుకునే నీచమైన స్థాయికి వారి పార్టీ దిగజారిపోయింది. ఆ పార్టీకి బాకా ఊదే పత్రికలు, టీవీ ఛానళ్లు ఆ స్థాయికి దిగజారిపోయాయి. అందుకనే చెబుతున్నాను. అన్ని జిల్లాలు, అన్ని ప్రాంతాలు, అన్ని కులాలు, అన్ని మతాలు బాగుండాలి. అందరికీ మంచి చెయ్యాలి. ఇదే నా విధానం. ఇంటింటికి అభివృద్ధి ఫలాలు అందాలి. గ్రామ పరిపాలన నుంచి జిల్లాల్లో పరిపాలన వరకూ అన్నింటా సంస్కరణలు కొనసాగుతాయని కచ్చితంగా చెబుతున్నాను. గ్రామ సచివాలయాల నిర్మాణం నుంచి రాష్ట్ర సచివాలయ నిర్మాణం వరకూ భావితరాల భవిష్యత్తు, మన రాష్ట్ర భవిష్యత్తు, మన ప్రాంతాల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకునే మేం నిర్ణయాలు తీసుకుంటామని మరొక్కసారి నేను తెలియజేస్తున్నాను. దీంట్లో భాగంగానే దీని కోసమే వికేంద్రీకరణకు ఓటు వేస్తున్నామని ఈ వేదిక నుంచి చెబుతున్నాం. విశాఖలో కార్య నిర్వాహక రాజధాని. విశాఖను ఎగ్జిక్యూటివ్ కేపిటల్‌గా చేస్తున్నాం (బల్లలు చరిచారు). అధ్యక్షా, అమరావతిని శాసన నిర్మాణ రాజధానిగా అంటే లెజిస్లేటివ్ కేపిటల్‌గా పెడుతున్నాం. (బల్లలు చరిచారు) కర్నూలు అన్యాయానికి గురైన ప్రాంతం. శ్రీబాగ్ ఒప్పందం పెద్ద మనుషులు చేసుకున్న ఒప్పందం. ఈరోజు వరకూ న్యాయం జరగలేదు కానీ ఈరోజు నా హయాంలో న్యాయం చేసే అవకాశం దేవుడు నాకు ఇచ్చినందుకు సంతోషపడుతున్నానని కూడా సగర్వంగా ఈ వేదిక మీద నుంచి మీకు తెలియజేస్తున్నాను. (బల్లలు చరిచారు) కర్నూలును న్యాయ రాజధానిగా చేయడానికి మా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటోందని నేను సగర్వంగా ఈ వేదిక నుంచి మీకు తెలియజేస్తున్నాను. వీటికి మద్దతు పలకాల్సిందిగా రాష్ట్రంలో ప్రతీ కుటుంబాన్ని, ప్రతీ మనిషిని కూడా నేను కోరుకుంటున్నాను. న్యాయం చేస్తున్న ప్రభుత్వం మీద రాళ్లు వేయాలి అనే నిర్ణయం చేసుకున్న చంద్రబాబునాయుడుగారిని కూడా వాళ్ల మనసులు మారాలి అని దేవుడిని కూడా ప్రార్థిస్తున్నాను. ఇక్కడ మరొక్క మారు చెబుతున్నాను. ఈ ప్రాంతానికి అన్యాయం చేయడం లేదని మరొక్కసారి చెబుతున్నాను. మిగిలిన ప్రాంతాలకు కూడా న్యాయం చేస్తున్నామని మాత్రమే చెబుతున్నాను. అమరావతిలో లెజిస్లేటివ్ కేపిటల్ ఉంటుంది. విశాఖలో ఎగ్జిక్యూటివ్ కేపిటల్ ఉంటుంది. కర్నూలులో జుడిషియల్ కేపిటల్ ఉంటుందని మరొక్కసారి చెబుతూ, అన్ని ప్రాంతాలకు సమాన న్యాయం చేస్తూ అందరికీ మంచి చేసే ప్రయత్నానికి మీ మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

(అధికారపక్షసభ్యులు జై జగనన్న అని బల్లలు చరుస్తూ అనసాగారు)

అధ్యక్షా, ఇక్కడ మా శ్రీకాంత్‌రెడ్డి ఒక విషయం మర్చిపోయారు అని చెప్పి నాకు ఒక పేపర్ ఇచ్చారు. ఇక్కడ ఇదే పెద్ద మనిషి చంద్రబాబునాయుడు గారు మోదీ గారు వచ్చారు, మోదీ గారు ఇది చెప్పారు, అది చెప్పారు అని చెప్పి మోదీ గారి మీద ఏవేవో అభాండాలు చంద్రబాబునాయుడు గారు చెప్పడం జరిగింది. ఒకసారి ఇదే బీజేపీ మేనిఫెస్టో 2019 అంటే మోదీ గారి మేనిఫెస్టో ఆంధ్రరాష్ట్రానికి సంబంధించి 2019 వాళ్లు ఏమి చెప్పారనేది ఒక్కసారి స్క్రీన్ మీద వేయమని నేను అడుగుతున్నాను.

(2019 బీజేపీ మేనిఫెస్టోను సభకు చూపిస్తూ)

బీజేపీ మేనిఫెస్టో చంద్రబాబునాయుడు గారు వక్రీకరిస్తూ వాళ్ల గురించి చెప్పారో వాళ్లు కూడా ఇదే పెద్దమనిషి చంద్రబాబునాయుడు గారి మేనిఫెస్టో ఒకసారి చూసుకుంటే ఇందులో చాలా క్లియర్‌గా ఉంది.(సభలో ప్రదర్శించారు) AP High Court will be established on permanent basis in Rayalaseema. చాలా కేటగారికల్‌గా, చాలా క్లియర్‌గా చెప్పారు. Construction of Amaravati is presently proceeding as a real estate venture. TDP government has taken rich agricultural lands giving three crops per year through deceit. BJP immediately after coming to power will return back all the lands to those who request for it. We will rectify the injustice done to dalits in Amaravati and do justice to them. సాక్షాత్తు బీజేపీ 2019 మేనిఫెస్టోలో చెప్పిన దానిని కూడా చంద్రబాబునాయుడు గారు గొప్పగా వక్రీకరించగలుగుతారు. బీజేపీ వాళ్లు ఒక ఫిలాసఫీగా మేనిఫెస్టో ఇచ్చి ప్రజలకు చూపించి 2019 ఎన్నికలకు వెళ్లారు. తెలుగుదేశం నుంచిఎవరైతే బీజేపీకి వెళ్లిన సుజనాచౌదరి ఎంపీ తెలిసి మాట్లాడుతున్నారో, తెలియక మాట్లాడుతున్నారో వాళ్లకే తెలియాలి. బీజేపీ వాళ్లను కూడా నేను ఒక్కటే రెక్వస్ట్ చేస్తున్నాను. ఇటువంటి వ్యక్తుల్ని పార్టీ నుంచి బయటికి తన్ని పంపించండని చెబుతున్నాను.

అధ్యక్షా, పోలవరం ప్రాజెక్టు గురించి చంద్రబాబునాయుడు గారు రకరకాలుగా వక్రీకరిస్తూ మాట్లాడడం జరిగింది. ఈరోజు పోలవరం ప్రాజెక్టు గురించి నేను ఒకటే చెబుతున్నాను. పోలవరం ప్రాజెక్టులో రివర్స్ టెండరింగ్ చేశాం. దాదాపుగా రూ.830కోట్లు ఆదా చేశాం. ఆదా చేయడమే కాకుండా ప్రాజెక్టును ప్రారంభించాం. వర్షాలు తగ్గిన వెంటనే ప్రాజెక్టు పనులు కూడా మొదలు పెట్టారు. ప్రాజెక్టు పనులు 2021 జూన్ నాటికి పూర్తి చేస్తాము, నీళ్లు ఇస్తాము అని కచ్చితంగా చెబుతున్నాము.

(అధికారపక్షసభ్యులు బల్లలు చరుస్తూ తమ హర్షాన్ని వ్యక్తం చేశారు)

ప్రాజెక్టు పనులు వేగంగా జరుగుతున్నాయి. ఇప్పటిదాకా రివర్స్ టెండరింగ్ ద్వారా జలవనరుల శాఖలో రూ.1123కోట్లు ఆదా చేశాం. చంద్రబాబునాయుడు గారు టెండర్లు ఫైనలైజ్ చేస్తే ఆ టెండర్లను మేం క్యాన్సిల్ చేసి మామూలుగా టెండర్లు క్యాన్సిల్ చేసి మళ్లీ పిలిస్తే టెండర్ల రేట్లు పెరగాలి కానీ అవి పెరగకపోగా తగ్గించిన పరిస్థితి. జలవనరుల శాఖలో రూ.1123కోట్లు, పంచాయతీరాజ్ శాఖలో

రూ.196కోట్లు, ఏపి టిడ్కో హౌసింగ్‌కు సంబంధించి రూ.361కోట్లు, జెన్‌కో టెండర్లలో రూ.211కోట్లు, రూ.911కోట్లు మొత్తంగా రూ.1892కోట్లు రాష్ట్ర ప్రభుత్వానికి మిగిల్చాం. చంద్రబాబునాయుడు గారు గతంలో ఫైనలైజ్ చేసి ఈ మేరకు లంచాలు అడిగేవారు ఎవరూ లేరు కాబట్టి తక్కువ రేటుకు టెండర్లు కోట్ చేయడం వలన టెండర్లలో ప్రభుత్వానికి ఈ మేరకు మిగిలాయని కూడా గర్వంగా చెబుతున్నాను.

MR.SPEAKER: I shall now request the Chief Minister to move the resolution.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి (SRI Y.S. JAGANMOHAN REDDY): అధ్యక్షా, ఈరోజు ఈ బిల్లుతోపాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ ఒక తీర్మానం కూడా చేస్తోంది.

తీర్మానం

రాష్ట్ర ప్రజల దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను బేరీజు వేసుకుని, చారిత్రక ఒప్పందాలను గౌరవిస్తూ రాష్ట్రంలోని మూడు ప్రాంతాల ప్రజలకు సమన్యాయం జరిగే విధంగా పరిపాలన, అభివృద్ధి వికేంద్రీకరణ లక్ష్యంగా వివిధ అనుభవజ్ఞుల కమిటీల సూచనలను పరిశీలించి రాజధాని విధులను మూడు ప్రాంతాలకు విస్తరించడానికి నిర్ణయించడమైనది. ఈ నిర్ణయానికి అనుకూలంగా విశాఖపట్నం ప్రాంతంలో కార్యనిర్వాహక వ్యవస్థ కార్యాలయాలను, అమరావతి ప్రాంతంలో శాసనవ్యవస్థ కార్యాలయాలను, కర్నూలు ప్రాంతంలో న్యాయవ్యవస్థ కార్యాలయాలను ఏర్పాటు చేయడానికి తీర్మానించడమైనదని తెలియజేస్తున్నాను.

(అధికారపక్షసభ్యులు జై జగనన్న అని బల్లలు చరుస్తూ అనసాగారు)

MR.SPEAKER: Motion moved. Now, the question is

రాష్ట్ర ప్రజల దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను బేరీజు వేసుకుని, చారిత్రక ఒప్పందాలను గౌరవిస్తూ రాష్ట్రంలోని మూడు ప్రాంతాల ప్రజలకు సమన్యాయం జరిగే విధంగా పరిపాలన, అభివృద్ధి వికేంద్రీకరణ లక్ష్యంగా వివిధ అనుభవజ్ఞుల కమిటీల సూచనలను పరిశీలించి రాజధాని విధులను మూడు ప్రాంతాలకు విస్తరించడానికి నిర్ణయించడమైనది. ఈ నిర్ణయానికి అనుకూలంగా విశాఖపట్నం ప్రాంతంలో కార్యనిర్వాహక వ్యవస్థ కార్యాలయాలను, అమరావతి ప్రాంతంలో శాసనవ్యవస్థ కార్యాలయాలను, కర్నూలు ప్రాంతంలో న్యాయవ్యవస్థ కార్యాలయాలను ఏర్పాటు చేయడానికి తీర్మానించడమైనదని తెలియజేస్తున్నాను.

(PAUSE)

The Resolution was adopted.

రా. 10.50

MR.SPEAKER: The question is:

"That the Andhra Pradesh Capital Region Development Authority Repeal Bill, 2020 be taken into consideration."

(Pause)

The Motion was adopted and the Bill was Considered.

MR.SPEAKER: I shall now put the Clauses to vote. There are three non-official amendments proposed to clauses 1, 2 & 3 for deleting Clause 1, Clause 2 & Clause 3 given by Dr. Dola Sree Bala Veeranjaneya Swamy and they are before the House.

CLAUSES 1, 2 & 3

The question is:

"That Clause 1, Clause 2 & Clause 3 be deleted."

(PAUSE)

The Motion was negatived and the non-official amendments were lost.

MR.SPEAKER: The question is:

"That Clauses 1, 2 & 3 do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clauses 1, 2 & 3 were added to the Bill.

MR.SPEAKER: There are no amendments to Clauses 4 to 8, Enacting Formula and Long Title and they are before the House. The question is:

"That Clauses 4 to 8, Enacting Formula and Long Title do stand part of the Bill."

(Pause)

The Motion was adopted and Clauses 4 to 8, Enacting Formula and Long Title were added to the Bill.

MR.SPEAKER: I shall now request the Minister for Municipal Administration and Rural Development to move the motion for passing the Andhra Pradesh Capital Region Development Authority Repeal Bill, 2020.

SRI BOTCHA SATYANARAYANA (MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT): Sir, I beg to move:

"That the Andhra Pradesh Capital Region Development Authority Repeal Bill, 2020 be passed."

MR.SPEAKER: Motion moved.
Now the question is:

"That the Andhra Pradesh Capital Region Development Authority Repeal Bill, 2020 be passed."

(PAUSE)

The Motion was adopted and the Bill was Passed.

MR.SPEAKER: The question is:

"That the Andhra Pradesh Decentralisation and Inclusive Development of all Regions Bill, 2020 be taken into consideration."

(Pause)

The Motion was adopted and the Bill was Considered.

MR.SPEAKER: I shall now put the Clauses to vote.

There are no amendments to Clauses 2 to 6 and they are before the House. The Question is:

"That Clauses 2 to 6 do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clauses 2 to 6 were added to the Bill.

MR.SPEAKER: There are two non-official amendments proposed to clauses 7 & 8 for deleting Clause 7 & Clause 8 given by Dr. Dola Sree Bala Veeranjaneya Swamy and they are before the House.

Clauses 7 & 8

The question is:

"That Clause 7 & Clause 8 be deleted."

(PAUSE)

The Motion was negatived and the non-official amendments were lost.

MR.SPEAKER: The question is:

"That Clauses 7 & 8 do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clauses 7 & 8 were added to the Bill.

MR.SPEAKER: There are no amendments to Clauses 9 to 12, Clause1, Enacting Formula and Long Title and they are before the House. The Question is:

"That Clauses 9 to 12, Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill."

(PAUSE)

The Motion was adopted and Clauses 9 to 12, Clause1, Enacting Formula and Long Title were added to the Bill.

MR.SPEAKER: I shall now request the Minister for Finance & Planning, Legislative Affairs to move the motion for passing the Andhra Pradesh Decentralisation and Inclusive Development of all Regions Bill, 2020.

SRI BUGGANA RAJENDRANATH (MINISTER FOR FINANCE & PLANNING, LEGISLATIVE AFFAIRS): Sir, I beg to move

"That the Andhra Pradesh Decentralisation and Inclusive Development of all Regions Bill, 2020 be passed."

MR.SPEAKER: Motion moved.
Now the question is:

"That the Andhra Pradesh Decentralisation and Inclusive Development of all Regions Bill, 2020 be passed."

(PAUSE)

The Motion was adopted and the Bill was Passed.

MR.SPEAKER: With the permission of the House, ఈ రాష్ట్ర శాసనసభ చరిత్రలో ఇది చారిత్రాత్మకమైనటువంటి రోజు. ఈ గొప్ప నిర్ణయంలో నేను భాగస్వామిగా ఉండడం, నేను సభాపతిగా ఉన్నప్పుడు ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టి ఆమోదించడం వల్ల నా జన్మ ధన్యమైంది. అలాంటి అవకాశం ఇచ్చిన సభానాయకుడికి, ఈ సభకు శిరస్సువంచి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. ఈ నిర్ణయంతో ఆకలి లేని, పేదరికం లేని, నిరక్షరాస్యత లేని, నిరుద్యోగం లేని ఉపాధి ఉండే ఉత్తరాంధ్రను నిర్మించే మిమ్మల్ని rather than a Chief Minister, you are a great humanist అని ఈ ఛైర్ నుండి సభకు, బయట ప్రపంచానికి కూడా తెలియజేసుకుంటున్నాను. Thank you C.M sir.

The House is adjourned to meet again at 10.00 A.M tomorrow.

(The House then adjourned at 10.55p.m. to meet again at 10.00 A.M. on Tuesday, the 21st January, 2020.)

“Published under Rule 347 of the Rules Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the AP Legislative Assembly Press, Velagapudi, Amaravati.”